# ప్రభుత్వ పాలనా శాస్త్రం

## ప్రాథమికాంశాలు

BRAOU

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాదు

1992-93.

T-3478
4-12-93

## రచయితల బృందం

సంపాదకుడు

ఆచార్య వి. యస్. ప్రసాద్

రచయితలు

ఆచార్య జి. హరగోపాల్

డా|| పి. నరసయ్య

డా|| కె. మురళీమనోహర్

డా|| పి. కృష్ణమూర్తి

డా|| ఐ. రామబ్రహ్మం

సహ సంపాదకులు

డా|| పి. నరసయ్య

శ్రీ సి. వెంకటయ్య

ముఖచిత్రం

చంద్ర

Dr. BRAOU LIBRARY

LIBRARY
T-3478
Date 4-12-93
Call 350 PRA

BRAOU

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాదు

ప్రథమ ముద్రణ 1984
ద్వితీయ ముద్రణ 1986
తృతీయ ముద్రణ 1988,
చతుర్థి పరిష్కృత ప్రచురణ 1990
పంచమ ముద్రణ 1992

© 1984 ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా ఉపయోగించుకోదలుచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతిపొందాలి.

ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం పాఠ్యప్రణాళికలో ఒక భాగం.
పాఠ్యప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : డైరెక్టరు (అకడమిక్) డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
సోమాజిగూడ, హైదరాబాదు-500 482.

ముద్రణ : మహాలక్ష్మీ ఆర్ట్ ప్రింటర్స్, పంజాగుట్ట, హైదరాబాద్. 16. ఫోన్ : 222600.

# ఖండం-1: పరిచయం

ఈ అధ్యయనంలోని మొదటి ఖండంలో మూడు భాగాలున్నాయి. మొదటి భాగంలో ప్రభుత్వపాలన అర్థవివరణ, పరిధి, ప్రభుత్వ-ప్రైవేటు పాలనల మధ్య భేదాలు, పోలికలు చర్చించబడ్డాయి. ఈ మధ్య కాలంలో సమస్యల పరస్పర సంబంధం, అంతర్విషయ అధ్యయనల ప్రాధాన్యతలను గుర్తించడం వల్ల రెండవ భాగంలో ప్రభుత్వ పాలనా శాస్త్రానితో ఇతర సామాజిక శాస్త్రాలైన సాంఘిక, ఆర్థిక, రాజకీయ శాస్త్రాలతో గల సంబంధాన్ని పరిశీలించాం. సామాజిక మార్పుక్రమంలో పాలనను ఒక సాధనంగా పరిగణించడంవల్ల ఒక అధ్యయన విషయంగా, వృత్తిగా పాలన నిర్వహించేపాత్రను మూడవ ప్రపంచదేశాలలో అది కలిగియున్న ప్రాధాన్యతను మూడవ భాగంలో చర్చించాం.

BRAOU

BRAOU

## విషయసూచిక


| భాగం | పేరు | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | ప్రభుత్వ పాలనాశాస్త్రం - అర్థం, పరిధి | ... | 1 |
| 2. | ప్రభుత్వ పాలనాశాస్త్రం - ఇతర సామాజిక శాస్త్రాలతో సంబంధం | ... | 14 |
| 3. | అభివృద్ధి చెందుతున్న సమాజలలో ప్రభుత్వ పాలన ప్రాధాన్యత | ... | 23 |
| 4. | సాంప్రదాయిక దృక్పథం | ... | 37 |
| 5. | మానవ సంబంధాల దృక్పథం | ... | 47 |
| 6. | ప్రవర్తనా దృక్పథం | ... | 56 |
| 7. | ఆవరణ దృక్పథం | ... | 69 |
| 8. | తులనాత్మక దృక్పథం | ... | 81 |
| 9. | ప్రగతి దృక్పథం | ... | 91 |
| 10. | సామాజిక మానసిక దృక్పథం | ... | 104 |
| 11. | పని విభజన | ... | 115 |
| 12. | సమన్వయం | ... | 122 |
| 13. | క్రమానుగత శ్రేణి | ... | 129 |
| 14. | ఆజ్ఞా-ఏకత్వం | ... | 135 |
| 15. | నియంత్రణావధి | ... | 140 |
| 16. | లైన్, స్టాఫ్ ఏజెన్సీలు | ... | 147 |
| 17. | కేంద్రీకరణ, వికేంద్రీకరణ | ... | 158 |
| 18. | నాయకత్వం | ... | 168 |
| 19. | ప్రసారాలు | ... | 178 |
| 20. | పర్యవేక్షణ | ... | 189 |
| 21. | ప్రజా సంబంధాలు | ... | 199 |
| 22. | ప్రణాళికీకరణ | ... | 210 |
| 23. | ఉద్యోగిస్వామ్యం : మాక్స్ వెబర్ భావాలు | ... | 225 |
| 24. | ఉద్యోగిస్వామ్యం : కార్ల్‌మార్క్స్ భావాలు | ... | 236 |
| 25. | ఉద్యోగిస్వామ్యం-సామాజిక మార్పు | ... | 247 |
| 26. | పాలన - ప్రభుత్వ విధానం | ... | 259 |
| 27. | పరిపాలనపై పౌరనియంత్రణ | ... | 268 |
| 28. | పరిపాలనపై శాసనశాఖ నియంత్రణ | ... | 278 |
| 29. | పరిపాలనపై న్యాయశాఖ నియంత్రణ | ... | 287 |


B R A O U

BRAOU

# భాగం-1 : ప్రభుత్వ పాలనాశాస్త్రం-అర్థం, పరిధి

## విషయక్రమం


1.0 లక్ష్యాలు

1.1 పరిచయం

1.2 అర్థం, నిర్వచనాలు

1.3 పరిధి

- 1.3.1 ఒక కార్యకలాపంగా
- 1.3.2 ఒక అధ్యయన విషయంగా

1.4 ప్రభుత్వ పాలన మౌలిక లక్షణాలు

1.5 ప్రభుత్వ పాలన, ప్రైవేటు పాలన

- 1.5.1 భేదాలు
- 1.5.2 పోలికలు

1.6 సారాంశం

1.7 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

1.8 మాదిరి పరీక్షాప్రశ్నలు

1.9 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 1.0 లక్ష్యాలు

డిగ్రీ స్థాయి విద్యార్థులకు ప్రభుత్వ పాలనా శాస్త్రాన్ని పరిచయం చేయడానికి ఈ భాగం ప్రయత్నిస్తుంది. ఈ భాగం చదివితే మీరు క్రింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- ప్రభుత్వ పాలన నిర్వచనం
- కార్యకలాపంగా, అధ్యయన విషయంగా దాని పరిధి
- ప్రభుత్వ, ప్రయివేటు పాలనల మధ్య భేదాలు, పోలికలు

## 1.1 పరిచయం

ప్రభుత్వ పాలన, ఒక కార్యకలాపంగా, అనాది నుంచి ఉంది. అంటే మానవుడు కట్టుదిట్టమైన సామాజిక జీవనం ప్రారంభించినప్పటి నుంచి ఏదో ఒక విధంగా ప్రభుత్వ పాలన ఉందని చెప్పవచ్చు. అయితే అప్పటి ప్రభుత్వ పాలనా యంత్రాంగం కొన్ని అత్యవసర కనీస కార్యకలాపాలను మాత్రమే నిర్వర్తించేది. ఆధునిక యుగంలో అలా కాకుండా, పాలనా యంత్రాంగం రకరకాల విధులను, కార్యకలాపాలను నిర్వర్తిస్తూ పౌరుని నిత్యజీవితంలో ఎంతగానో ఆదుకొనుచున్నది. పౌరులందరికి పాలన యంత్రాంగంతో, ముఖ్యంగా అది నిర్వహించే కార్యకలాపాలతో ఏదో ఒక విధమైన సంబంధం ఉందని చెప్పడంతో అతిశయోక్తి లేదు. అయితే అధ్యయన విషయంగా (as a subject of study) ప్రభుత్వ పాలనకు పెద్ద చరిత్ర ఏమీలేదు. ఒక విధంగా ఇది ఆధునిక యుగానికి సంబంధించినదే; ఒక శతాబ్దానికి మించిన చరిత్ర దీనికి లేదు. 1970 నుంచి ప్రభుత్వ పాలనా శాస్త్రానికి అధ్యయన స్వేచ్ఛ లభించిందని చెప్పవచ్చు. (అంటే అంతకు ముందు రాజనీతి శాస్త్ర విభాగంగా లేదా అంతర్భాగ

ఉండే ప్రభుత్వ పాలనా శాస్త్రానికీ ప్రత్యేక ప్రతిపత్తి కలిగిందని అర్థము.) ఇండియాలోనే కాకుండా అనేక దేశాల్లో ఎన్నో విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వ పాలనా శాస్త్రం స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన విషయంగా అధ్యయనం చేయబడుతుంది.

## 1.2 అర్థ వివరణ, నిర్వచనాలు

ఆంగ్లంలో 'Public Administration' అనే మాటను మనం తెలుగులో 'ప్రభుత్వ పాలన' గా వ్యవహరిస్తున్నాము. 'Administration' అనే ఆంగ్లపదము 'ad' మరియు 'ministraire' అనే రెండు లాటిన్ పదాల నుంచి ఆవిర్భవించింది. ఈ పదం 'సేవ చేయడం', వ్యవహారాలను చక్కదిద్దడం లేదా నిర్వహించడం, 'ప్రజానీకాన్ని ఆదుకోవడం', వారి వ్యవహారాలను గురించి పట్టించుకోవడం వంటి అర్థాలను సూచిస్తుంది.

లక్ష్యసాధన కోసం మనుషులను, వస్తువులను వ్యవస్థీకరించి ఉపయోగించుకోవడమే 'పాలన' యని ఫెలిక్స్ ఎ. నైగ్రో (Felix A. Nigro) నిర్వచించెను. ఉమ్మడి లక్ష్యాలను సాధించుకోవడానికిగాను, సమూహాలు సహకరించుకొని చేసే కార్యకలాపాలనే, విస్తృతార్థంలో పాలనగా చెప్పవచ్చునని హెర్బర్ట్ సైమన్ (Herbert Simon) అనెను. "నిర్ణీత లక్ష్యాలను సాధించుటకు అవలంబించవలసిన పద్ధతులకు సంబంధించిన విషయ వివేచనయే పాలన" యని లూథర్ గల్లిక్ (Luther Gulick) నిర్వచించెను. ఉద్దేశించిన ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి చేసే నిశ్చిత చర్యే (determined action) పాలన అని జాన్ వెయిగ్ (John Veig) అభిప్రాయపడెను.

వివిధ నిర్వచనాలను విశ్లేషిస్తే ప్రతి పాలనయందు ఉమ్మడి ప్రయోజనం, సామూహిక కృషి తప్పక అంతర్నిహితమై (inherent) ఉంటాయని విశదమవుతుంది. ఏ కార్యకలాపంలోనైనా ఉమ్మడి ప్రయోజనముండి సామూహిక కృషి లేకున్నా, సామూహిక కృషి ఉండి ఉమ్మడి ప్రయోజనం లేకున్నా 'పాలన' లేదని చెప్పవచ్చును. ఇతర వ్యక్తులతో నిమిత్తం లేకుండా ఒక వ్యక్తి విడిగా చేసిన పని పాలన కాదు. అంటే వ్యక్తుల సమిష్టి కృషియే పాలన అవుతుంది. గ్లాడెన్ (E.N. Gladden) ఉద్దేశంలో పాలన అనేది సమాజమంతా (ప్రభుత్వ ప్రభుత్వేతర రంగాల్లో) వ్యాపించి ఉన్న సమిష్టి మానవ కృషి. ఇందులో ముఖ్యాంశము వ్యక్తులే గాని వస్తువులు కాదు. 'పాలన' అనేది ఒక మూల పదం. అంటే పాలనలో వివిధ రకాల పాలనలు- రెవెన్యూ పాలన, పోలీస్ పాలన, ప్రైవేట్ పాలన- ఉన్నాయని చెప్పవచ్చు.

ఆంగ్లంలో 'Public' అనేమాట బహుళార్థ సూచకము. 'Public' అంటే 'ప్రజలు' 'బహిరంగమైన' లేదా 'ప్రభుత్వం' అని ఏదైనా అర్థం చెప్పుకోవచ్చు. ఇది సందర్భానుసారంగా ఉంటుంది. Public Administration అనే మాటలో 'Public' అంటే ప్రభుత్వమనే అర్థంతో వ్యవహరిస్తున్నారు. ఒక విధంగా ఇది సమర్థనీయమే. ఏదైనా నిర్ణీత ప్రదేశంలో నివసించే ప్రజలందరికి ఎలాంటి మినహాయింపు లేకుండా చెందేది లేదా సంబంధించినది అక్కడి ప్రభుత్వ వ్యవస్థ మాత్రమేనని ఈ సందర్భంగా ప్రస్తావించవలెను. సాధారణ వాడుకలో 'Public Administration' (ప్రభుత్వ పాలన) అంటే కేంద్ర, రాష్ట్ర, స్థానిక స్థాయిలలో ఉండే ప్రభుత్వ పాలన అని అర్థం చెప్పుకున్నా ఇటీవలికాలంలో 'Public Administration' పరిధి (scope) కేవలం ప్రభుత్వ పాలనకే పరిమితం కాదనే అభిప్రాయాన్ని పాలనా శాస్త్రవేత్తలు వ్యక్తం చేస్తున్నారు. విస్తృతార్థంలో దీన్ని నిర్వచిస్తున్నారు. ప్రజల ఆసక్తులకు, వ్యవహారాలకు సంబంధించినదే ప్రభుత్వ పాలన అని భావించబడుతుంది. ఈ విధంగా ప్రభుత్వ పాలన ఎల్లలు విస్తరిస్తున్నాయి. 'ప్రభుత్వ పాలన' అనేమాట ఈ విస్తృతార్థాన్ని సూచించడం లేదని దాని నిజస్వరూపాన్ని ప్రతిబింబించడం లేదని చెప్పవచ్చు. కాబట్టి 'Public Administration' యొక్క విస్తరిస్తున్న పరిధిని, యదార్థ రూపాన్ని వివరించే సరియైన తెలుగు పదాన్ని ఇంకా కనుగొనవలసి ఉంది. బహుశ, 'ప్రజా వ్యవహారాల పాలన' అనేమాట సరిపోతుందేమో!

### ప్రభుత్వ పాలన అంటే?

ప్రభుత్వ పాలనా శాస్త్రాన్ని అధ్యయనం చేయడం ప్రారంభించినప్పటినుండి అది ఒక విధమైన నిర్వచన సంబంధ సంక్షోభాన్ని (Definitional crisis) ఎదుర్కొనుచున్నది. ఏది ప్రభుత్వపాలన

BRAOU

ఏది ప్రభుత్వ పాలనకాదు అనే విషయంలో శాస్త్రజ్ఞులలో ఏకాభిప్రాయం లేదు. స్థలభావం వల్ల ప్రఖ్యాత రచయితలిచ్చిన వివిధ నిర్వచనాలను ఇక్కడ పేర్కొనలేదు. ఉదాహరణ పూర్వకంగా కొన్ని నిర్వచనాలు మాత్రమే ఇక్కడ పేర్కొనడం జరిగింది. ప్రభుత్వ పాలన అంటే ఆయా పాలనా శాస్త్రవేత్తలకు ఏ విధమైన అభిప్రాయాలుండేవో ఈ నిర్వచనాలు తెలుపును.

ప్రభుత్వపాలనా శాస్త్రపితగా అభివర్ణించబడే వుడ్రోవిల్సన్ (Woodrow Wilson) ఈ విధంగా నిర్వచించెను: "ప్రభుత్వ చట్టాలను వివరణ సహితంగా (detailed), క్రమబద్ధంగా (systematic) అమలు పరచటమే ప్రభుత్వపాలన. అట్లాంటి చట్టాన్ని అమలుచేసే ప్రతిచర్య పాలన సంబంధ చర్యే అవుతుంది."

సమర్థ ప్రాధికార సంస్థ (competent authority) ప్రకటించే ప్రభుత్వ విధానాన్ని అమలు పరచడం లేదా పూర్తిచేయడం (fulfilment) లక్ష్యంగాగల అన్ని కార్యవర్తనలతో కూడినదే ప్రభుత్వపాలన యని యల్.డి.వైట్ (L.D. White) నిర్వచించెను.

ప్రభుత్వ వ్యవహారాలకు అన్వర్తించే నిర్వహణ సంబంధ శాస్త్ర, కళల (art and science of management) మిళితమే ప్రభుత్వ పాలనయని డ్వైట్‌వాల్డో (Dwight Waldo) నిర్వచించెను.

లూథర్ గలిక్ అభిప్రాయంలో పనులను జరిపించేదే పాలన. పాలనా శాస్త్రంలో ప్రభుత్వానికి సంబంధించిన విషయ విభాగాన్నే ప్రభుత్వ పాలన అంటారు. శాసన నిర్మాణం, న్యాయ శాఖలలో కూడా కొంత పాలనా వ్యవహారం ఉన్నా ముఖ్యంగా ఇది ప్రభుత్వ కార్యాన్ని చేసే కార్యనిర్వాహకశాఖ (executive branch) కు సంబంధించినది.

"మామూలు వాడుకలో, దేశ రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల్లో ఉండే కార్యనిర్వహక శాఖల కార్యకలాపాలకు సంబంధించినదే ప్రభుత్వ పాలన" అని హెర్బర్ట్ సైమన్ భావించెను.

"ప్రభుత్వ కార్యాన్ని చేసేటట్లు చూడటమే ప్రభుత్వపాలన; ఇందుకోసం, ప్రజలు తమ కార్యాలను సిద్ధింపజేసుకొనుటకు (to accomplish) కలిసికట్టుగా పనిచేయడానికి గాను వారి కృషిని సమన్వయ పరచవలసివస్తుంది... వేలాది లేదా ఒక్కొక్కసారి లక్షలాది ఉద్యోగుల కార్యకలాపాలను (activities) నిర్వహణ చేయడం (managing), నిర్దేశించడం (directing) , పర్యవేక్షించడం (supervising) ఇందులో ఇమిడి ఉంటాయి. ఎందుకంటే వారి కృషి ద్వారా కొంత మేరకు క్రమం (order), సామర్థ్యం (efficiency) చేకూరేటట్లు చూడవలె." పిఫ్నర్ (Pfiffner).

"ప్రభుత్వమంటే ఏమిటి? అది ఏవిధంగా పనిచేస్తుంది? అనే ప్రశ్నలకు సమాధానమే ప్రభుత్వ పాలనకు నిర్వచనము. ఇక్కడ ప్రభుత్వమంటే 'ఏమిటి' అనేది పాలకులు విధులు నిర్వర్తించుటకు అవసరమయ్యే సాంకేతిక పరిజ్ఞానం. 'ఏ విధంగా' అనేది సహకార కార్యక్రమాలు విజయవంతంగా నడుపుటకు అవసరమయ్యే నిర్వహణ పద్ధతులు మరియు నియమాల కలయికయే పాలన." మార్షల్ ఇ. డిమాక్ (Marshall E. Dimock)

"ప్రభుత్వ కార్యనిర్వహణ శాఖకు అప్పగించబడిన పౌరసంబంధ కార్యకలాపాలను సాఫల్యంగా నిర్వర్తించడానికి అవసరమయ్యే వ్యవస్థీకరణ, ఉద్యోగిబృందం, ఆచరణ పద్ధతులు (practices), ప్రక్రియలను (procedures) సూచించేదే ప్రభుత్వ పాలన." జాన్ వెయిగ్.

పైన పేర్కొన్న నిర్వచనాలన్నిటిని విశ్లేషిస్తే, ప్రభుత్వ విధానాలను అమలుపరచే చర్య ప్రభుత్వ పాలనయని అభిప్రాయపడవచ్చును; లేదా ప్రభుత్వ విధానాలను ముందుగానే ఆశించడం, రూపొందించడం నుంచి అమలు, నిర్వహణ వంటి వివిధ దశలలో ఉండే విస్తృత, సమగ్ర రాజకీయ, పాలనా సంబంధ ప్రక్రియగా కూడా చెప్పవచ్చు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1. ప్రభుత్వపాలనకు సంబంధించిన వివిధ నిర్వచనాల సారమేమిటో వివరించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

---

## 1.3 పరిధి

ప్రభుత్వపాలనా పరిధి ఏమిటి? అంటే ప్రభుత్వపాలనకు ఎల్లలు, పరిమితులు ఏవి? ఏది ప్రభుత్వ పాలన కాదు అనే విషయాన్ని వివరంగా తెలుసుకోవలెను. కార్యకలాపంగా, అధ్యయన విషయంగా ప్రభుత్వపాలనా పరిధిని ఇప్పుడు పరిశీలిద్దాం.

### 1.3.1 కార్యకలాపంగా

ప్రభుత్వపాలనను ఒక కార్యకలాపంగా మనం పరిశీలిస్తే అందులో ఏయే చర్యలు, అంశాలు ఇమిడి ఉంటాయి? ఈ విషయంలో రెండు రకాల దృక్పథాలు ఉన్నాయి. వాటినే 'అభిన్న దృక్పథం' (Integral view) మరియు 'నిర్వహణ దృక్పథం' (Managerial view) అంటారు. అభిన్న దృక్పథం ప్రకారం ప్రభుత్వంలో జరుగుచున్న శారీరక (manual), వ్రాతసంబంధ (clerical), సాంకేతిక (technical) నిర్వాహక విధులన్నిటిని ప్రభుత్వ పాలనలో చేర్చవచ్చును. కార్యనిర్వాహక, శాసన నిర్మాణ, న్యాయ శాఖలన్నిటిలోను ప్రభుత్వపు వివిధ స్థాయిలలో జరిగే పనులు ప్రభుత్వ పాలనా పరిధిలో చేరుతాయి. అంటే ప్రభుత్వ మూడు శాఖలలోను పైస్థాయి అధికారి నుంచి క్రిందిస్థాయి ఉద్యోగి వరకు చేసే సమస్త అధికార కార్యకలాపాలు ప్రభుత్వ పాలనా పరిధిలోకి వస్తాయి. పనులను సత్వరంగా చేయుట, ఇతరుల ద్వారా చేయించుట రెండు కూడా పాలనా విషయాలవుతాయి. యల్.డి.వైట్ ఇచ్చిన నిర్వచనాన్ని పరిశీలిస్తే, అది కొంతవరకు ఈ అభిన్న దృక్పథానికి అనుసరణీయంగా ఉందని చెప్పవచ్చు. అయితే లూథర్ గల్లిక్ నిర్వహణ దృక్పథాన్ని అనుసరించాడు. ఈ దృక్పథం ప్రకారం ప్రభుత్వ పాలనా పరిధి కార్యనిర్వహకశాఖ కార్యకలాపాలకే పరిమితమై ఉంటుంది. అది కూడా పనులను చేయించడం వరకే. విశదంగా చెప్పవలెనంటే ప్రభుత్వ పాలన అనే మాటలో "ప్రభుత్వ" పరిధి విషయంలో రెండు దృక్పథాలు-ప్రభుత్వ మూడు శాఖల కార్యకలాపాలు కలిసినది మరియు కార్యనిర్వాహకశాఖ కార్యకలాపాలు మాత్రమే వున్నాయి. అదే విధంగా, "పాలన" విషయంలో కూడా రెండు దృక్పథాలు-పైస్థాయి నుంచి క్రిందిస్థాయి వరకు వుండే వివిధ ఉద్యోగులుచేసే అన్ని కార్యకలాపాలు మరియు పైస్థాయిలో వుండే కొద్దిమంది వున్నతాధికారుల నిర్వహణ సంబంధ కార్యకలాపాలు (Managerial activities) వున్నాయి. వాస్తవంగా, ఈనాడు విధానాన్ని అమలు పరచడంలోనే గాకుండా న్ని రూపొందించడంలో కూడా ప్రభుత్వ పాలనా ప్రమేయం ఉంది. చట్టాలకు చేసే ఎన్నో సవరణలను మొదట చొరవ తీసుకొని రూపొందించేది ప్రభుత్వోన్నతాధికారులేనని మనకు తెలుసు. న్యాయస్థానాల ఆదేశాలను, తీర్పులను అమలు పరచవలసింది కూడా ప్రభుత్వ పాలనా యంత్రాంగమే. ఈ విధంగా చూస్తే ప్రభుత్వ పాలనా పరిధి ప్రభుత్వపు అన్ని కార్యకలాపాలకు విస్తరిస్తున్నది. సుఖప్రదమైన జీవనానికి ప్రజలు ప్రభుత్వాన్నుంచి ఆశించే దాన్ననుసరించి ప్రభుత్వ పాలనా పరిధి మారుతుందని చెప్పవచ్చు. కార్యకలాపంగా ప్రభుత్వ పాలనా పరిధి ప్రభుత్వ విధానం వర్తించే ప్రాంతానికి, కార్యకలాపాలకు అన్వయిస్తుంది. (The scope of public administration as an activity, embraces the area and the activities under the jurisdiction of public policy) ప్రభుత్వ విధానమంటే ప్రభుత్వం ఏమి చేయవలె, ఏమేమి చేయకూడదు అనే విషయాలకు సంబంధించినదని మనము అర్థం చేసుకోవచ్చు.

BRAOU

వాస్తవంలో ప్రభుత్వపాలనా పరిధి కేవలం ప్రభుత్వ సంస్థలకు వాటికార్యకలాపాలకు మాత్రమే పరిమితం కాలేదని నేడు భావించ బడుతుంది. ప్రజా సంక్షేమానికి తోడ్పడుచున్న సహాయాధార విద్యా సంస్థలు (aided educational institutions) అంటే ప్రభుత్వాన్నుంచి ఆర్థిక సహాయాన్ని పొందుతూ, కొన్ని విషయాల్లో ప్రభుత్వ నియంత్రణకు లోబడి పనిచేస్తున్న విద్యాసంస్థలు, సహకార సంస్థలు కూడా ప్రభుత్వపాలనా ప్రమేయానికి గురి అవుతాయి. ఒకే వాక్యంలో నిర్వచనాన్నివ్వకుండా ప్రభుత్వపాలన అంటే ఏమిటో విశదపరచిన ఫెలిక్స్ ఎ. నైగ్రోను ఇక్కడ ఉటంకించడం (quoting) సమంజసంగా వుంటుంది. అతని అభిప్రాయం మేరకు ప్రభుత్వపాలన అంటే:

1. ప్రభుత్వ ఏర్పాటులో సహకారంతో చేసే ఉమ్మడి కృషి.
2. ప్రభుత్వాంగాలైన కార్యనిర్వాహక, శాసన నిర్మాణ, న్యాయశాఖలకు, వాటి పరస్పర సంబంధాలకు సంబంధించినదై ఉంటుంది.
3. ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది; ఆ విధంగా రాజకీయ ప్రవృత్తిలో భాగంగా ఉంటుంది.
4. ప్రైవేటు పాలనకంటే ముఖ్యమైంది. ఎన్నోవిధాల దానికంటే భిన్నమైంది కూడా.
5. అధ్యయన విషయంగా, ఆచరణగా ఇటీవలి కాలంలో మానవ సంబంధాల దృక్పథం (Human Relations Approach) వల్ల ఎంతో ప్రభావితమైంది.
6. సమాజానికి సేవలు కల్పించడంలో ప్రైవేటు సమూహాలతో, వ్యక్తులతో, సన్నిహిత సంబంధం కలిగి ఉంది.

## 1.3.2 అధ్యయన విషయంగా

BRAOU

అధ్యయన విషయంగా ప్రభుత్వ పాలనా పరిధికి సంబంధించి కూడా రెండు దృక్పథాలున్నాయి. అవి 'పోస్డ్‌కార్బ్' (POSDCORB) దృక్పథం మరియు విషయసందర్భ దృక్పథం (subject matter view). 'పోస్డ్‌కార్బ్' దృక్పథం నిర్వహణ కార్యకలాపాల (managerial tasks) ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతుంది. ఇంకొక విధంగా చెప్పాలంటే, నిర్వహణ కార్యకలాపాలతో కూడుకున్నదే పాలన. హెన్రీ ఫేయల్ (Henry Fayol), లిండాల్ ఉర్విక్ (L. Urwick) వంటి వ్యాపార పారిశ్రామిక పాలనావేత్తలు ఈ దృక్పథాన్నే అవలంబించిరి. పాలనా చర్యలన్నింటిని లూథర్ గల్లిక్ అనే పాలనా తత్వవేత్త 'POSDCORB' అనే పదంలో పొందుపరిచాడు. ఈ పదంలోని ప్రతి అక్షరం ఒక్కొక్క పాలన కార్యకలాపాన్ని సూచిస్తుంది. అవి:

'P' (Planning) అంటే ప్రణాళికా రచన: ముందు చేయబోయే కార్యక్రమాలను వాటిని నిర్వహించే పద్ధతులను నిర్ణయించడం. ఇది కార్యక్రమాలను చేపట్టేముందు చేయవలసిన సన్నాహము.

'O' (Organisation) అంటే వ్యవస్థీకరణ: అనుకొన్న లక్ష్యాలను సాధించడానికి రూపొందించ బడిన చట్రమే వ్యవస్థీకరణ. ఇందులో పనివిభజన, సమన్వయం [illegible] ఉంటాయి.

'S' (Staffing) అంటే సిబ్బంది నియామకం: భర్తీ నుంచి పదవీ విరమణ వరకు వివిధ దశల్లో ఉండే వివిధ ఉద్యోగ బృంద కార్యకలాపాలకు సంబంధించింది.

'D' (Directing) అంటే నిర్దేశించడం: పనులు సాఫీగా జరిగేటట్లు చేయటానికి నిర్ణయాలు, ఆజ్ఞలు, ఉత్తరువుల ద్వారా అధీనోద్యోగులను ఆదేశించడం.

'Co' (Co-ordination) అంటే సమన్వయం: వ్యవస్థలో ప్రతిరూపణ (duplication), వివిధ గణాల మధ్య ఘర్షణలు లేకుండా నివారించి వాటి మధ్య పరస్పరావగాహన, అన్యోన్యతలను పెంపొందించడం.

'R' (Reporting) అంటే నివేదించడం: వ్యవస్థలో ఏమి జరుగుచున్నదో వాటి వివరాలను పై అధికారులకు, ఆధీనోద్యోగులకు తెలియజేయడం.

'B' (Budgeting) అంటే బడ్జెట్ వ్యవహారాలు: అమెరికన్ పదజాలం ప్రకారం విత్త పాలన యందలి వివిధ దశల్లోని కార్యకలాపాలతో కూడినది.

చాలాకాలం వరకు, ఈ 'POSDCORB' కార్యకలాపాలే ప్రభుత్వపాలనా శాస్త్రానికి మూలం (core of public administration) గా భావించడం జరిగింది. తరువాత లూథర్ గల్లిక్ జాబితా అసంపూర్ణమైందని, 'POSDCORB' కార్యకలాపాలు పాలననంతటిని గాని, దాని ముఖ్య విభాగాన్నిగాని ప్రతిబింబించడం లేదని గుర్తించబడింది. ఎందుకంటే ఇందులో నిర్వాహకుల ముఖ్య విధులని భావించబడుచున్న విధానాలను రూపొందించడం, పౌర సంబంధాలు పెంపొందించడం, పాలనా వ్యవహారాల మదింపు వంటి అనేక విధులు చేర్చబడలేదు. ఈ 'POSDCORB' కార్యకలాపాలు గృహసంబంధ కార్యకలాపాలు; లక్ష్యసాధనకు తోడ్పడే కొన్ని సాధనాలు. ఇవి కొన్ని సాధనాలు మాత్రమేనని పాలనా వేత్తలు గుర్తించారు. పాలన పరమార్థం వేరే ఉంది. విద్యపాలనలో విద్యగరపడం, రెవెన్యూ పాలనలో పన్నులు వసూలు చేయడం వంటి కార్యకలాపాలు ప్రాధాన్యత వహిస్తాయి. ఈ కార్యకలాపాలు కూడా పాలనా విషయం (subject matter of administration) ద్వారా కొంతమేరకు ప్రభావితమవుతాయి. పాలనా విషయానికి హానికరంగా సాధనాలను గురించి నొక్కి చెప్పడం పాలన యొక్క అంతరార్థాన్ని ఉపేక్షించడమే అవుతుంది.

విషయ సంబంధ దృక్పథంలో పాలనా విషయానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడింది. ఇది కూడా సరియైన పద్ధతి కాదు. ఈ దృక్పథం ప్రకారం ఎన్ని రకాల విషయాలుంటే అన్నిరకాల పాలనలుంటాయి. పాలనల సంఖ్య ఎక్కువయితే వాటి అధ్యయనంతో చిక్కులొస్తాయి.

అయితే పైన వివరించిన (POSDCORB) దృక్పథం, విషయ సంబంధ దృక్పథం పరస్పరం తొలగించుకొనేవి కావు, ఒక విధంగా అవి పరస్పర పూరకాలు (complementary to each other). ఇతర సాంఘిక శాస్త్రాల్లోవలె ఈ ప్రభుత్వ పాలనాశాస్త్ర పరిధి సిద్ధాంత విభాగం (theory part) అనువర్తిత విభాగాల (applied part) తో కలిసి ఉంది. అంటే ప్రభుత్వ పాలనా శాస్త్రాన్ని రెండు భాగాలుగా విభజించి, నిర్వహణ దృక్పథానికి ప్రాముఖ్యాన్నిస్తూ 'ప్రభుత్వ పాలన సిద్ధాంతాలు' అనే పాఠ్యభాగాన్ని, విషయ సంబంధ దృక్పథానికి ప్రాముఖ్యాన్నిస్తూ 'అనువర్తిత పాలన' అనే భాగాన్ని రూపొందించ వచ్చు. 'ప్రభుత్వ పాలనా సిద్ధాంతాలు' అనే భాగం సాధారణమైంది; ఎక్కువగా అమూర్త (abstract) మైంది. అనువర్తిత పాలనా భాగం అట్లా కాకుండా పాలనా సిద్ధాంతాలను కొన్ని నిర్ణీత పాలనా రంగాలకు ప్రత్యేకంగా అన్వయిస్తారు. నేడు ప్రభుత్వ పాలనా శాస్త్ర అధ్యయనంలో చాలావరకు ఈ పద్ధతినే అనుసరించడం జరుగుతుంది.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

1. ప్రభుత్వ పాలన పరిధికి సంబంధించిన వివిధ అభిప్రాయాలను వివరించండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

2. పాలనా చర్యల నన్నింటిని 'POSDCORB' పదంలో జాబితా వేసిన తత్త్వవేత్త ఎవరు?

   (అ) లిండాల్ ఉర్విక్

   (ఆ) లూథర్ గల్లిక్

   (ఇ) మాక్స్ వెబర్

## 1.4 ప్రభుత్వ పాలనా మౌలిక లక్షణాలు

ప్రభుత్వ పాలనా స్వభావాన్ని తెలుసుకోవాలంటే దాని ముఖ్య లక్షణాలను తెలుసుకోవలె. ఎందుకంటే ముఖ్య లక్షణాలతో కూడినదే కదా స్వభావము! ప్రభుత్వ పాలనలో మనకు ప్రస్ఫుటంగా కనిపించే కొన్ని ముఖ్య లక్షణాలను గురించి చర్చించడం ఎంతో సమంజసంగా ఉంటుంది.

ఆధునిక యుగంలో ప్రభుత్వ పాలన ఎంతో విస్తృతమైన భారీ వ్యవస్థ (large scale organisation) యని చెప్పవచ్చు. ప్రభుత్వ పాలనా యంత్రాంగం నిర్వహించే విధులు, చేపట్టే కార్యకలాపాలు, సంఖ్య, శ్రేణి (range), పరిమాణం (volume)లో అద్భుతమైన పెరుగుదల కనిపిస్తుంది. చేపల పెంపకం, పట్టు పురుగుల పెంపకం, వన్యప్రాణుల సంరక్షణ వంటివి కూడా నేడు ప్రభుత్వ పాలన నిర్వహిస్తున్న విధులే. కొన్ని దేశాల్లో ప్రభుత్వ పాలనా యంత్రాంగంలో నియుక్తులైన ఉద్యోగుల సంఖ్య లక్షల్లో ఉంది. మన ఆంధ్రప్రదేశ్‌లోనే సుమారు 6 లక్షలమంది ప్రభుత్వోద్యోగులు ఉన్నట్లు సాధారణంగా ప్రస్తావించబడుతుంది. అంటే ఉద్యోగుల సంఖ్య విషయంలో ప్రభుత్వ పాలన భారీవ్యవస్థేనని చెప్పకతప్పదు. నికోలస్ హెన్రీ (Nicholas Henry) చెప్పినట్లు విపరీతంగా లావెక్కుతున్న ఉద్యోగి స్వామ్యం (burgeoning bureaucracy) నేటి ప్రభుత్వ పాలనలో ప్రస్ఫుటంగా కనిపించే అంశం.

ప్రభుత్వ పాలనకు గుత్తస్వామ్య లక్షణం (monopolistic character) ఉందని చెప్పవచ్చు. సాధారణంగా ప్రభుత్వ పాలన నిర్వర్తించే కార్యకలాపాల్లో దానికి పోటి ఉండదు. తంతి తపాలా, పోలీసు, కరెన్సీ నోట్లు నాణేల ముద్రణ, జీవిత భీమాలకు సంబంధించిన కార్యకలాపాల్లో ప్రభుత్వ పాలనకు పోటీలేదు.

కనీసం ఆశయరీత్యానైనా ప్రభుత్వ కార్యకలాపాలు ఎంతో జరూరుగా (Urgently) నిర్వహించవలసినవి; వీటి నిర్వహణలో జాప్యానికి (delay) తావుండకూడదు. ప్రభుత్వ కార్యాలయాల్లో చాలా ఫైళ్ళ (Files) మీద 'జరూరు' 'అతి జరూరు' అని వ్రాసి ఉండడం మనకు తెలిసిన విషయమే.

విధుల నిర్వహణలో ప్రభుత్వ పాలన పౌరులందరిని సమదృష్టితో, ఒకే విధమైన ఏక రూపత (uniformity) తో చూడవలెను. కావాలనుకున్న కొంతమంది విషయంలో పక్షపాత దృష్టితో వ్యవహరించడం, వారికి ప్రత్యేక సేవలందించటం ప్రభుత్వ పాలనా స్వభావానికి విరుద్ధమని చెప్పవచ్చు. వాస్తవంగా ఇలాంటి పక్షపాత ధోరణులను మనం ప్రభుత్వ పాలనల్లో చూస్తున్నాము. వీటిని అరికట్టవలసిన అవసరమెంతైనా ఉంది.

ప్రజలకు జవాబుదారి (public accountability) వహించడం ప్రభుత్వ పాలనా లక్షణాల్లో ఎంతో ముఖ్యమైంది. విధానాన్ని రూపొందించడంలో, దానిని అమలుపరచడంలో ఈ విధమైన పాలనా సంబంధ జవాబుదారీ అంతర్నిహితమై ఉందని చెప్పవచ్చు.

ప్రభుత్వపాలనా కార్యకలాపాలు విస్తృత నియమ నిబంధనల ప్రకారం నిబంధించ (regulate) బడ్డాయి అందువల్ల రికార్డులను భద్రపరచడం, పూర్వనిదర్శనల(precedents)కు ప్రాముఖ్యాన్నివ్వడం అవసరమయింది.

ప్రభుత్వపాలనా ధ్యేయం ప్రజాసేవ, అదే దాని పరమావధి. సమాజసేవ చేయాలనే ఈ ఆకాంక్ష ప్రభుత్వ పాలనను ప్రజోన్ముఖమైన (people - oriented) పాలనగా చేయడానికి తోడ్పడుచున్నదని చెప్పవచ్చు. ఈ విధంగా ప్రజాహితం (public interest), ప్రజా సంక్షేమాలే ప్రభుత్వ పాలన ప్రధాన లక్ష్యాలు.

ప్రభుత్వపాలనా ఒకవిధంగా రాజకీయ స్వభావం కలిగిఉంది. ఎందుకంటే పాలనా యంత్రాంగం రాజకీయ నిర్దేశత్వానికి లోబడి పనిచేస్తుంది. ఈ విషయం ఇంకొకచోట విపులీకరించబడింది. చివరిగా, ప్రభుత్వ పాలన ఉమ్మడి కృషి లక్షణంగా గల సార్వజనీక ప్రవృత్తియని చెప్పవచ్చు. వర్ధమాన దేశాల్లోగాని, అభివృద్ధి చెందిన దేశాల్లోగాని, పాలనావ్యవస్థ లేనిదే ప్రభుత్వం మనుగడ సాగించజాలదు.

B R A O U

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

1. ప్రభుత్వపాలన ముఖ్య లక్షణాలను జాబితా వేయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 1.5 ప్రభుత్వ పాలన, ప్రైవేటు పాలన

ప్రభుత్వ ఆధ్వర్యంలో, ఆధీనంలో పని చేస్తూ విధులను, కార్యకలాపాలను నిర్వర్తించేదే ప్రభుత్వ పాలన. అంటే పాలనలో ప్రభుత్వపాలన ఒక భాగమని చెప్పవచ్చు. ప్రభుత్వేతర రంగంలో ప్రైవేటు వ్యక్తులుగాని, వ్యక్తుల సమూహాలుగాని ఉదా: కంపెని, కార్పొరేషన్, తమతమ వ్యవహారాలను నిర్వహించుకోవడం లేదా పాలించుకోవడమే ప్రైవేటు పాలన నిర్వచించవచ్చు. ఇంకా విశదంగా చెప్పాలంటే, ప్రభుత్వపాలన కానిది (non-Public administration) ప్రైవేటు పాలనగా మనం నిర్వచించుకోవడంలో తప్పేమీలేదు. పరిధి, స్వభావం, పాలనా ప్రమాణాలు (administrative norms), జవాబుదారిల విషయాల్లో ప్రభుత్వపాలన, ప్రైవేటు పాలనలు భిన్నమైనవి. అయితే, వాటి మధ్య ఎన్నో పోలికలుండి అవి ఉమ్మడి లక్షణాలను కలిగి వున్నాయని చెప్పవచ్చు. ముందుగా వాటి మధ్యగల భేదాలను చర్చించడం సమంజసంగా ఉంటుంది.

### 1.5.1 భేదాలు

ముఖ్యంగా మూడు విషయాల్లో ప్రభుత్వపాలన ప్రైవేటు పాలనకంటే భిన్నమైందని పాల్ ఆప్లీబీ (Paul Appleby) పేర్కొనెను. అవి (1) విశాల పరిధి, ప్రభావం మరియు ఆశయం కలిగి ఉండడం; (2) ప్రజలకు జవాబుదారి వహించడం; (3) రాజకీయ స్వభావం కలిగి ఉండడం. ఇవే కాకుండా, మరికొన్ని భేదాలున్నాయి. వీటన్నింటిని గూర్చి కొంత వివరంగా తెలుసుకుందాం.

ప్రథమంగా, ప్రభుత్వపాలనా యంత్రాంగం రాజకీయ నిర్దేశకత్వానికి లోబడి పని చేయడాన్ని గురించి ప్రస్తావిద్దాం. విధానాలను, ప్రజా ప్రతినిధులతో కూడిన శాసనసభ, రాజకీయ నాయకులైన మంత్రులు రూపొందిస్తారు; అయితే ఈ విషయంలో వారికి పౌర ఉద్యోగిబృందము ముఖ్యంగా కార్యదర్శులవంటి ఉన్నతాధికారులు ఎంతగానో తోడ్పడుతారు. విధాన నిర్ణయంలో, పాలన శక్యత (administrative feasibility), ఆర్థిక వనరుల లభ్యతలకంటే రాజకీయ కారణాలకు (ప్రయోజనాలకు కూడా) ఎక్కువ ప్రాముఖ్యాన్నివ్వడం సాధారణంగా జరుగుచున్నదే. బడి పిల్లలకు ఉచిత మధ్యాహ్న పథకం, దూరదర్శన్ అభివృద్ధికై రూపొందించిన అత్యవసర పథకం వంటి ఉదాహరణలను ఈ సందర్భంగా పేర్కొనవచ్చును. పాలనాయంత్రాంగంలో ఉన్నతస్థాయి పదవులకు అధికారులను ఏంపిక చేయడంలో రాజకీయ ప్రభావం కూడా ఉంటుంది. కొన్ని కొన్ని సమస్యలకు రాజకీయపరమైన పరిష్కారం కుదరందే పాలనా సంబంధంగా ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా సరియైన ఫలితం వుండబోదని వాస్తవాలు నిరూపిస్తాయి. పంజాబులో ఇటీవలి కాలంలో ప్రబలిన ఉగ్రవాదుల చర్యలు ఇందుకు మంచి ఉదాహరణ. ప్రైవేటు పాలన రాజకీయేతర (non-political) స్వభావం ఉన్నట్లుగా చెప్పకోవచ్చు.

ప్రభుత్వ పాలనా పరిధి విస్తృతమైంది. క్రియాశీలకమైన మొత్తం ప్రభుత్వమే ప్రభుత్వపాలన (Public administration is the whole government in action) అని చెబుతారు. ప్రైవేటు పాలనా పరిధి ఇటీవలకొంత మేరకు పెరిగినప్పటికీ, ప్రజా జీవనంలో దాని పాత్ర అంత విస్తృతమైంది కాదని, దాని కార్య కలాపాలు అంత విస్తారమైనవి కావని చెప్పవచ్చు. ప్రభుత్వపాలన ప్రధానలక్ష్యం,

మార్గదర్శక సూత్రం ప్రజా సంక్షేమమే. కాని ప్రైవేటు పాలనలో లాభాపేక్షయే ముఖ్యాశయమై వుంటుంది. ప్రైవేటు పాలన నిర్ణయీకరణ వ్యవస్థల్లోగాని, వాటి పాలకుల ప్రవర్తనా సరళిలోగాని ప్రజా సంక్షేమం గురించి ఎక్కువగా పట్టించుకొన్నట్లు కనిపించదు. ప్రజలకు జవాబుదారివహించడం ప్రభుత్వపాలన ముఖ్య లక్షణమని ఇంతకుముందే ప్రస్తావించడం జరిగింది. శాసన సభల్లో ప్రశ్నోత్తరాలు, వాయిదాతీర్మానాలు, చర్చలు, శాసనసభా సంఘాలద్వారా నియంత్రణ, ఆడిట్ వంటి పద్ధతులు ప్రక్రియల ద్వారా జవాబుదారి వహిస్తుంది. ప్రైవేటుపాలన ఇదే మోస్తరుగా ప్రజలకు బాధ్యత వహించదు. ప్రభుత్వపాలన విత్తవ్యవహారాల్లో బాహ్య నియంత్రణకు గురిఅవుతుంది. ప్రజాస్వామిక దేశాల్లో శాసనసభ ఆమోదంలేనిదే ఒకపైసా కూడా (ప్రభుత్వ ధనాన్ని) వ్యయం చేయడానికి వీల్లేదు. ప్రైవేటుపాలన ఇట్లాంటి బాహ్య నియంత్రణకు గురికాదు.

ఇంతేకాకుండా, ప్రభుత్వపాలనా ప్రక్రియల్లో అనుగుణ్యత (consistency), ఏకరూపత (uniformity) ఉండాలి. పైగా ప్రజలను ఆదరించడంలో, వారితో వ్యవహరించడంలో ఏకరూపత అంటే పక్షపాత రహిత ధోరణిలో వ్యవహరించవలెను. ప్రైవేటు పాలనలో అలాకాకుండా కావాలనుకున్న కొద్దిమందికి ప్రత్యేక సదుపాయాలు, రాయితీలు కల్పించవచ్చు. ఇందులో అనుగుణ్యత కచ్చితంగా వుండాలనే నిబంధన ఏదీలేదు.

ఉద్యోగిస్వామ్య ప్రవర్తనాసరళి (Bureaucratic behaviour pattern) ప్రభుత్వపాలనలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఇది దాని ముఖ్య లక్షణమని కూడా చెప్పవచ్చును. విశదీకరించాలంటే, అసలు విషయం కంటే పద్ధతులకు, ప్రక్రియలకే ఎక్కువ ప్రాధాన్యతను కలిగించడమే ఉద్యోగిసామ్య లక్షణమని చెప్పవచ్చును. ఉద్యోగిస్వామ్య ప్రవర్తనారీతివల్ల జాప్యంవంటి అనేక దుష్ఫలితాలు కలుగుతాయి. ప్రైవేటుపాలనలో ఉద్యోగిస్వామ్య ప్రవర్తనా సరళిగాకుండా వ్యాపార సరళి ప్రవర్తన బాగా కనిపిస్తుంది. అందుకే వ్యాపార సమర్థత (business efficiency) అనేమాట ప్రైవేటు పాలనా లక్షణంగా వాడుకలో వుంది. వస్తువుల కొనుగోళ్ళు, నిర్మాణాలకు టెండర్లను పిలవడం వంటి విషయాల్లో ప్రభుత్వపాలనలో ఎన్నో నిబంధనలను పాటించవలసి వుంటుంది. ప్రైవేటు పాలనలో ఇటువంటి విషయాల్లో ఎంతో స్వేచ్ఛగా వుంటుంది. ఇంతకు ముందు ప్రస్తావించినట్లుగా ప్రభుత్వ పాలనా విధులు, కార్యకలాపాలు గుత్తస్వామ్య లక్షణం కలిగి ఉంటాయి. కార్యకలాపాల నిర్వహణలో ప్రైవేటుపాలన ఎంతో పోటీకి తట్టుకోవలసి వుంటుంది. పోటీని సమర్థవంతంగా తట్టుకోగలిగితేనే, ప్రైవేటు సంస్థ నిలదొక్కుకుంటుంది. లేకుంటే, ఆ సంస్థను మూసివేయవలసి వస్తుంది. ప్రభుత్వ పాలనలో అధికారులు తమ కార్యకలాపాలను, వారి పేర్లను బయటకి వెలువరించకుండా (అంటే వారి అధికారిక హోదాతోనే) నిర్వర్తించవలసి వుంటుంది. పైగా స్వయం ప్రచారం చేయకూడని కార్యం. ప్రైవేటు పాలనలో అట్లాంటి నిబంధనలేదు. చివరగా, ప్రైవేటు పాలన కంటే ఎన్నో విధాల ప్రభుత్వపాలనకు సాంఘికహోదా, పరిగణన వున్నాయి. వాటి కార్యవర్తనలు ఎంతో ముఖ్యమైనవి, అవసరమైనవి.

## 1.5.2 పోలికలు

విశదంగా పరిశీలిస్తే ప్రభుత్వ పాలన, ప్రైవేటు పాలనల మధ్య గల భేదాలు లేదా వ్యత్యాసాలు శ్రేణికి సంబంధించినవేగాని రీతికి సంబంధించినవి కావని (differences are one of degree rather than kind) బోధపడుతుంది. ఈ సందర్భంగా కొన్ని ఉదాహరణలను ప్రస్తావించవచ్చు. ప్రైవేటు పాలనలో కూడా నేడు టాటా, బిర్లాలవంటి ఎన్నో భారీ సంస్థలున్నాయి. వాటి కర్మాగారాల్లో, పాలనలో వేలాదిమంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు. వాటి ఉత్పత్తి పరిధి విస్తరించింది. అట్లాంటి సంస్థలు కొంత మేరకు ఉద్యోగిస్వామ్య లక్షణాలను గూడా సంతరించుకొన్నాయని చెప్పవచ్చు. ప్రైవేటు పాలనకు సంబంధించిన సంస్థల్లో కూడా రాజకీయ వత్తిడులు, రాజకీయ సంబంధ ఆశయాలు లేకపోలేదు. ప్రైవేటు రంగంలో పారిశ్రామిక లైసెన్సులను జారీచేసేటప్పుడు రాజకీయ వత్తిడులు, ఇతర రాజకీయ ప్రభావాలు ఉన్నాయని నేడు ఎక్కువగా వస్తున్న విమర్శ. ప్రభుత్వరంగ సంస్థల్లో కూడా లాభాపేక్ష ఉంది; అయితే అదే పరమావధి కాదు. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎక్కువభాగం నష్టాల ఊబిలో ఉన్నాయని, వాటిని సమర్థవంతమైన లాభసాటి సంస్థలుగా నడుపవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వాలు, శాసనసభల సంఘాలు పదే

BRAOU

పదే నొక్కి చెబుతున్నాయి. ఈ విధంగా చూస్తే, వాటి మధ్యగల సన్నిహిత సంబంధాలను, వాటి పోలికలను గురించి చెప్పవలసిన అవసరముంది. ప్రభుత్వ పాలన, ప్రైవేటు పాలనల్లో అవసరమయ్యే అక్కౌంటింగ్, గణాంకాల (statistical), నిర్వహణ సంబంధ పద్ధతులు (techniques) రెండింటిలో దాదాపు ఒకేరకమైనవి. ఈ రెండింటి మధ్య ఉద్యోగుల మార్పిడికూడా జరుగుచున్నది. పదవీ విరమణ చేసిన ప్రభుత్వాధికారులు ప్రైవేటు పాలనలో ఉన్నత పదవులు చేబడుతున్నారు. (దీనికి ఇతర కారణాలు కూడా వున్నాయి). అట్లాగే, ముఖ్యంగా అమెరికా వంటి దేశాల్లో ప్రయివేటు రంగంలో అనుభవం గడించినవారు ప్రభుత్వ పాలనలో ఉన్నతాధికారులుగా వచ్చి పనిచేస్తున్నారు.

కార్యాలయ నిర్వహణ (Office Management). ప్రభుత్వరంగ సంస్థలను (పబ్లిక్) లేక గవర్న మెంట్ కార్పోరేషన్, కంపెనీ వ్యవస్థల ద్వారా నిర్వహించడం వంటి విషయాల్లో, వ్యాపార పద్ధతులు, ప్రమాణాలు ప్రభుత్వ పాలనను ఎంతో ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ అంశం కూడా వాటి కుండే పోలికలను బలపరుస్తుందని చెప్పవచ్చు.

ప్రైవేటు పాలన అంతా ప్రభుత్వేతర పద్ధతులలో కొనసాగుతుందని చెప్పడానికి వీల్లేదు. ఉద్యోగి బృంద పాలన (ముఖ్యంగా, జీతభత్యాలు, యాజమాన్యం-శ్రామిక సంబంధాలు వంటి విషయాల్లో ప్రభుత్వ సంస్థలు పెట్టుబడులు, ఆర్థిక సహాయం తోడ్పాటు, ఉత్పత్తి చేసే వస్తువుల నాణ్యతకు సంబంధించిన నియంత్రణ, వాటి ధరలు వంటి విషయాల్లో ప్రభుత్వ పాలనా ప్రమేయం, అజమాయిషి (పర్యవేక్షణ) ఎక్కువవుతున్నాయి. ఈ జోక్యాన్ని ప్రైవేటు పారిశ్రామిక వర్గాలు విమర్శిస్తున్నాయి.

భేదాలు, పోలికలకు సంబంధించిన విశ్లేషణ వల్ల ఒక విషయం తేటతెల్లమవుతుంది. అది ప్రభుత్వ పాలన, ప్రైవేటు పాలనల మధ్య ఉండే భేదాలు సిద్ధాంతానికి, ఆచరణకు సంబంధించినవి కావు; ఏయే ప్రయోజనాలకోసం వాటిని వుపయోగిస్తున్నారనే అంశంపై ఆధారపడి వుంటుంది. వాటి ప్రత్యేక లక్షణాలలో కనిపించే తేడా కూడా పెద్దదేమీ కాదు. ఈ రెండింటిలో ఒక్కొక్క దానికి ప్రత్యేకమైన విలువలు వున్నాయి. ఈ కారణంగా అవి ప్రత్యేక స్వభావాన్ని సంతరించుకొన్నాయి.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

1. ఉద్యోగిస్వామ్య ప్రవర్తన అంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

2. ప్రభుత్వ పాలన రాజకీయ నిర్దేశానికి ఎలా గురికాబడుతుందో వివరించండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 1.6 సారాంశం

విధానాన్ని రూపొందించడంలో, దాన్ని అమలుపరచడంలో ప్రభుత్వ పాలనా పాత్ర నానాటికి పెరుగుతుంది. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా ప్రజా సంక్షేమానికి, ప్రజా హితానికి అది కృషి సల్పుతుంది. కార్యకలాపంగా దాని ఎల్లలు విస్తరిస్తున్నాయి. తెలుగులో 'ప్రభుత్వ పాలన' అనే మాట దాని నిజస్వరూపాన్ని ప్రతిబింబించనందున కొత్తపదాన్ని కనుగొనవలసిన అవసరం ఏర్పడింది. అధ్యయనవిషయంగా ప్రభుత్వ పాలనా పరిధి సిద్ధాంత విభాగం, అనువర్తిత విభాగం అనే రెండు విభాగాలతో కలిసి ఉంది. సిద్ధాంత విభాగంలో నిర్వహణ కార్యకలాపాలను, అనువర్తిత విభాగంలో పాలనా సిద్ధాంతాలను కొన్ని నిర్ణీత పాలనా రంగాలకు అన్వయించి అధ్యయనం చేస్తారు. ప్రభుత్వ పాలనకు దాని స్వభావాన్ని తెలిపే కొన్ని విశేష లక్షణాలు-భారీ వ్యవస్థ, గుత్తస్వామ్య లక్షణం, పౌరులను సమదృష్టితో చూడడం, రాజకీయ పరమైన స్వభావం, ప్రజలకు జవాబుదారీ వహించడం, బాహ్యనియంత్రణ, ప్రజాసేవధ్యేయం వంటివి-ఉన్నాయి. ప్రభుత్వ పాలనకు,ప్రైవేటు పాలనకు ఎన్నో భేదాలున్నాయి. అయితే ఇవి శ్రేణికి సంబంధించినవే కాని రీతికి సంబంధించినవికావు. వాటికి పోలికలెన్నో ఉన్నాయి. ఉమ్మడి అంశాలు కూడా ఉన్నాయి. ప్రభుత్వపాలన నేడు సార్వజనిక ప్రవృత్తి. అదిలేనిదే ఏ దేశంలోనైనా ప్రభుత్వం మనుగడ సాగించజాలదు.

నికొలస్ హెన్రీ ప్రభుత్వపాలనా లక్ష్యాన్ని, విస్తరిస్తున్న దాని స్వభావాన్ని చక్కగా చెప్పాడు. ఆయన అభిప్రాయం ప్రకారం. ప్రభుత్వ పాలన విశాల పరిధి కలిగి, నిర్ణీత ఆకారం లేకుండా సిద్ధాంత, ఆచరణల మిళితమై ఉంది. ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య సరియైన అవగాహనను పెంపొందించడం దాని లక్ష్యం. అంతేకాకుండా, ప్రభుత్వ విధానాలు సాంఘిక అవసరాలకు ఎక్కువగా ప్రతిబింబించేటట్లు ప్రోత్సహించడం, సమర్థత, సాఫల్యత (effectiveness), పౌరుల మానసిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని నెరవేర్చడానికి నిర్వహణ పద్ధతులను ప్రవేశపెట్టడం దాని ఇతర లక్ష్యాలని ఆయన అభిప్రాయపడ్డాడు.

BRAOU

## 1.7 మీ అవగాహనను పరీక్షించుకోండి- జవాబులు

### అభ్యాసం 1

1. ప్రభుత్వ పాలనకు సంబంధించిన వివిధ నిర్వచనాలను విశ్లేషిస్తే "ప్రభుత్వ విధానాలను అమలు పరిచే చర్య, లేదా ప్రభుత్వ విధానాలను ముందుగానే ఆశించడం, రూపొందించడం నుండి అమలు, నిర్వహణ వంటి వివిధ దశలతో ఉండే విస్తృత, సమగ్ర రాజకీయ, పాలనా సంబంధ ప్రక్రియనే ప్రభుత్వ పాలన" అని చెప్పవచ్చు.

### అభ్యాసం 2

1. ప్రభుత్వపాలనా పరిధికి సంబంధించి రెండు అంశాలున్నాయి. అవి (1) కార్యకలాపంగా, (2) అధ్యయన విషయంగా ప్రభుత్వపాలన భావించబడుతుంది. పాలనను ఒక కార్యకలాపంగా పరిశీలిస్తే ఇందులో రెండు దృక్పథాలుగా ఉన్నాయి. అవి (1) 'అభిన్న దృక్పథం' అంటే ప్రభుత్వంలో జరుగుతున్న శారీరక, వ్రాత సంబంధ, సాంకేతిక నిర్వహణ విధులకు సంబంధించింది, (2) నిర్వహణ దృక్పథం అంటే పాలన పరిధి కార్యనిర్వాహణ శాఖ కార్యకలాపాలకు పరిమితమై ఉండునది. ఒక "అధ్యయన విషయంగా" పాలన పరిధిలో రెండు దృక్పథాలు ఉన్నాయి. అవి (1) పోస్డ్‌కార్బ్(POSDCORB) దృక్పథం, (2) విషయ సందర్భ దృక్పథం (subject matter view). అంటే ఎన్ని విషయాలుంటే అన్ని పాలనలుంటాయని చెప్పేది. ఉదా: రెవిన్యూ పాలన, పోలీసు పాలన మొదలగునవి.

2. లూథర్ గల్లిక్

అభ్యాసం 3

1. ప్రభుత్వపాలన ముఖ్య లక్షణాలు ఏవనగా:

   (అ) ఎంతో విస్తృతమైన, భారీ వ్యవస్థ, విశాల పరిధి గలది,

   (ఆ) విధులు, కార్యకలాపాలు విస్తృతమైనవి,

   (ఇ) గుత్తస్వామ్య లక్షణం గలది,

   (ఈ) ప్రభుత్వ కార్యకలాపాలు ఎంతో ప్రాముఖ్యత కలవి,

   (ఉ) విధుల నిర్వహణలో ప్రజలయెడ సమదృష్టి, ఏకరూపత,

   (ఊ) ప్రజలకు జవాబుదారీ వహించడం,

   (ఋ) నియమనిబంధనలకులోబడి కార్యకలాపాల నిర్వహణ,

   (ౠ) ప్రజాసేవే పరమావధి, ప్రజాసంక్షేమం,

   (ఐ) రాజకీయ స్వభావం కలిగి ఉడటం.

అభ్యాసం 4

1. ప్రభుత్వపాలనలో ఉద్యోగిస్వామ్య ప్రవర్తన అంటే: అసలు విషయం కంటే పద్ధతులకు, ప్రక్రియలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం. గమ్యాల కంటే మార్గాలకే ఎక్కువ ప్రాధాన్యత చూపడం అని అర్థం.

2. విధానాలను రాజకీయ నాయకులైన మంత్రులు రూపొందిస్తారు. విధాన రూపకల్పనలో వీరికి ఉద్యోగిబృందం అంటే ఉన్నతాధికారులైన కార్యదర్శులు తోడ్పడుతారు. అలాగే ఉన్నతస్థాయిలోని ఉద్యోగుల ఎంపిక కూడా రాజకీయ నాయకులే చేస్తారు.

## 1.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయుండి.**

1. ప్రభుత్వ పాలన మౌలిక లక్షణాలను తెల్పండి.
2. ప్రభుత్వ పాలన, ప్రైవేటు పాలనకు గల భేదాలేవో తెల్పండి.
3. ప్రభుత్వ, ప్రైవేటు పాలనకు గల పోలికలు తెల్పండి.

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయుండి.**

1. ప్రభుత్వపాలన అంటే నిర్వచించి, అర్థాన్ని వివరించండి.
2. ఒక కార్యకలాపంగా ప్రభుత్వ పాలనా పరిధిని వివరించండి.
3. ఒక అధ్యయన విషయంగా పాలనాశాస్త్ర పరిధిని వివరించండి.
4. ప్రభుత్వ పాలన శాస్త్రం యొక్క రెండు నిర్వచనాలివ్వండి.
5. లూథర్ గల్లిక్ ప్రతిపాదించిన 'POSDCORB' ని విశదీకరించండి.

## 1.9 సంప్రదింపు గ్రంథాలు


1. Avasthi& Maheswari : Public Administration, Laxminarayan Aggarwal, Agra 1984.
2. M.P. Sharma & Sadhana : Public Administration; Theory and Practice, Kitab Mahal, Allahabad, 1988.
3. Nicholas Henry : Public Administration and Public Affairs, Prentice Hall, Inc, Englewood Chiffs, New Delhi, 1980.
4. Mohit Bhattacharya : Public Administration, The World Press, Calcutta, 1981.



రచయిత: పి. కృష్ణమూర్తి



BRAOU

# భాగం-2 : ప్రభుత్వపాలనా శాస్త్రం ఇతర సామాజిక శాస్త్రాలతో సంబంధం

విషయక్రమం


2.0 లక్ష్యాలు

2.1 పరిచయం

2.2 సమాజాన్ని శాస్త్రబద్ధంగా అధ్యయనం చేసే సాధనాలుగా సామాజిక శాస్త్రాలు

2.3 ఒక సాంఘిక శాస్త్రంగా ప్రభుత్వపాలనా శాస్త్రం

2.4 ఇతర సామాజిక శాస్త్రాలతో సంబంధం

2.4.1 రాజనీతి శాస్త్రంతో సంబంధం

2.4.2 అర్థశాస్త్రంతో సంబంధం

2.4.3 సమాజశాస్త్రంతో సంబంధం

2.5 సారాంశం

2.6 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

2.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

2.8 సంప్రదింపు గ్రంథాలు


## 2.0 లక్ష్యాలు

సామాజిక సంఘటనల సమైఖ్య స్వభావాన్ని అవగాహన చేసుకొని, ప్రభుత్వ పాలనకు ఇతర సామాజిక శాస్త్రాలతో గల సంబంధాన్ని వివరించడానికి ఈ భాగం దోహదం చేస్తుంది. ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు గ్రహించగలుగుతారు.

- సామాజిక సంఘటనల స్వభావం,
- ప్రభుత్వ పాలనకు, ఇతరసామాజిక శాస్త్రాలతో గల సంబంధం.

## 2.1 పరిచయం

సామాజిక సంఘటనలన్నీ సమైఖ్య స్వభావాన్ని కలిగి వుంటాయని చెప్పవచ్చు. వివిధ సామాజిక సంఘటనలు, పరిణామాలను, దేనికదే జరిగే ప్రత్యేక సంఘటనలు, పరిణామాలుగా కాకుండా, మొత్తం సామాజిక పరిస్థితులను (అంటే రాజకీయ, సాంఘిక, ఆర్థిక సంబంధ పరిస్థితులు) దృష్టిలో పెట్టుకొని పరిశీలించవలసి వుంటుంది. సమకాలీన సమాజంలో నానాటికి విజృంభిస్తున్న హింసా ప్రవృత్తిని కేవలం 'శాంతి భద్రతల' సమస్యగా పోలీసులు భావించినట్లయితే కార్యసాఫల్యంగా ఆ సమస్యను పరిష్కరించలేరు. అదే నేడు మనకు కన్పిస్తున్న పరిస్థితి. రాజకీయ అంతర్వాహినులు (Political under currents) వత్తిడులు, జోక్యాలు, సాంఘిక వుద్రిక్తతలు, ఆర్థికపరమైన పేదరికం, నిరుద్యోగం వంటి కష్టాలు, ప్రజల్లో చట్టమంటే ఏమాత్రం భయంగాని, గౌరవంగాని లేకపోవడం శాంతిభద్రతలను కాపాడడమనే సమస్యకుండే వివిధ దృక్కోణాలు. ఈ సందర్భంగా సామాజిక సంఘటనల సమైఖ్య స్వభావాన్ని ప్రతిబింబించే ఇంకొక సమస్యను ప్రస్తావించడం సమంజసంగా వుంటుంది. ప్రభుత్వ పాలనలో అంటే వివిధ స్థాయిల్లో వుండే ప్రభుత్వోద్యోగులలో నానాటికి పెరుగుతున్న అవినీతి కార్యకలాపాలు నేడు సమాజాన్ని పట్టిపీడిస్తున్న మరొక సమస్య. అవినీతి ఏ ఒక్క శాఖకో, ఏ

ఒక్క స్థాయికో పరిమితం కాలేదు. అది పాలనా వ్యవస్థలో విచ్చలవిడిగా విస్తరించింది. లోతుగా చొచ్చుకుపోయింది. కొంత మేరకు క్రమానుసారమయిందికూడా. పాలనలో యథేచ్ఛగా కనిపించే ఈ అవినీతి సమాజంలో ప్రబలుతుండే అవినీతి ప్రవృత్తి ప్రతిబింబమేనని చెప్పవచ్చు. లంచం ఇచ్చే వ్యక్తి లేకుంటే తీసుకునే వ్యక్తి వుండడుకదా; క్లిష్టమైన సామాజిక పరిణామంలో ప్రభుత్వపాలన ఒక దృక్కోణం మాత్రమేనని చెప్పవలె.

## 2.2 సమాజాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసే సాధనాలుగా సామాజిక శాస్త్రాలు

అచరణకళ, అధ్యయనం శాస్త్రమని (Art is to do and science is to know) సుప్రసిద్ధ గ్రీకు తత్త్వవేత్త ఆరిస్టాటిల్ ఎన్నో శతాబ్దాల క్రితమే చెప్పెను. విశదంగా చెప్పాలంటే నేర్పరితనంతో క్రమబద్ధంగా చేసే ఆచరణయే కళయని, క్రమబద్ధం చేసిన పరిజ్ఞానమే శాస్త్రమని నిర్వచించవచ్చు. శాస్త్రీయ పద్ధతిలో పరిజ్ఞానాన్ని సంతరించుకోవడమే శాస్త్రము. మొదట్లో విజ్ఞానమంతా ఒకటిగానే ఉండేది. అధ్యయన సౌలభ్యం కోసం విజ్ఞానమంతా కొన్ని శాఖలు (branches)గా, అధ్యయన విషయాలుగా విభజించడం జరిగింది. భౌతిక శాస్త్రాలు, జీవశాస్త్రాలు, సాంఘిక శాస్త్రాలు అనే వర్గీకరణ ఉండటం మనకు తెలుసు. ప్రత్యేకీకరణ (specialisation) పెరగడంవల్ల శాస్త్రాల పునర్వర్గీకరణ జరుగుతుంది. ఒకశాస్త్రం నుంచి కొన్ని శాస్త్రాలు విడిపోయి శాస్త్రాల సంఖ్య కూడా పెరుగుతుంది. భౌతిక శాస్త్రాలు జీవరహిత పదార్థాలకు సంబంధించినవికాగా, జీవశాస్త్రాలు జంతు, వృక్ష సంబంధ ప్రాణికోటికి సంబంధించినవై ఉన్నాయి. సాంఘిక శాస్త్రాలు అట్లాకాకుండా సామాజిక రంగంలో మానవ ప్రవర్తనా సరళికి సంబంధించినవని చెప్పవచ్చును. చరిత్ర, అర్థశాస్త్రం, రాజనీతిశాస్త్రం, మనస్తత్వశాస్త్రం (psychology), సమాజశాస్త్రం, నీతి శాస్త్రం (ethics), ప్రభుత్వపాలనా శాస్త్రం, నిర్వహణ శాస్త్రం (management science) వంటివి సాంఘిక శాస్త్రాలు. వివిధ సాంఘిక శాస్త్రాలు ఒక దానికొకటి పరస్పరాధారాలు, పూరకాలని (complementary) ప్రవర్తనాశాస్త్ర ఉద్యమం (Behavioural movement) వెల్లడి చేసింది. ఇది సాంఘిక శాస్త్రాల సమైక్య స్వభావాన్ని నొక్కిచెప్పడమే అవుతుంది. అందువల్లనే సాంఘిక శాస్త్రాల అధ్యయనంలో విషయాంతర దృక్పథాని (inter-disciplinary approach)కి వేగగతి (momentum) లభించింది.

శాస్త్రలక్షణాలైన నిర్దిష్టత (exactness), సంభావ్యత (predictability), సార్వజనీనతలు భౌతికశాస్త్రాలకే వర్తిస్తాయి. ఈ మూడింటి కలయిక మూలంగా ఏర్పడే సూత్రాలు శాస్త్రానికి మూలాధారాలు. సాంఘిక శాస్త్రాలకు ఈ లక్షణాలు వర్తించవు. ధరల పెరుగుదల నరికట్టడానికి ఒకే ఒక నిర్దిష్టమైన నమ్మకమైన పరిష్కార మార్గం అర్థశాస్త్రం సూచించజాలదు. రూపొందించిన ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తిచేయడానికి గల ఖచ్చితమైన సూత్రం ప్రభుత్వపాలనా శాస్త్రంలో లేదు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో 'తెలుగుదేశం' పార్టీ సాధించిన అఖండ విజయానికి రాజనీతి శాస్త్రంలోని ఏ ఒక్క నిర్దిష్టసూత్రాన్ననుసరించైంది చెప్పజాలము. సాంఘికశాస్త్రాలలో నిర్దిష్టమైన, ముందుగానే ఊహించి చెప్పగల సూత్రాలేవిలేవని బోధపడుతుంది. అంతమాత్రంచేత ఈ శాస్త్రాల్లో పేర్కొనదగిన సూత్రాలేవి లేవని చెప్పడం కూడా సరికాదు. ఒక విషయం యొక్క శాస్త్రీయ స్వభావం (scientific character)దాని సూత్రాల నిర్దిష్టత, సంభావ్యతలను బట్టిగాక, దాని అధ్యయన పద్ధతి క్రమం (methodology) పై ఆధారపడిఉంటుంది. శాస్త్రాలను అధ్యయనంచేసే పద్ధతిక్రమంలో సాధారణంగా అన్వేషణ (Investigation), పరిశీలన (observation), పట్టీకరణ (Tabulation), వర్గీకరణ (classification), సహసంబంధం (co-relationship) అనే వివిధ చర్యలుంటాయి. అయా విషయసంబంధ స్వభావాన్ని బట్టి కూడా శాస్త్రీయ లక్షణాలు ఆధారపడి ఉంటాయని చెప్పవచ్చు. వాతావరణంలో మార్పులు, భూకంపాలరాకవంటివి భౌతికశాస్త్రాలలో ఇప్పటికి నిర్దిష్టంగా చెప్పలేని విషయాలుగానే ఉన్నవి. సాంఘిక శాస్త్రాలు పరిశీలనాశాస్త్రాలే గాని ప్రయోగశాలలో ప్రయోగాలుచేసి నిరూపించదగిన శాస్త్రాలు కావు. మెకైవర్ మరియు పేగ్ (Mac Iver and Pag) అనే రచయితలు వక్కాణించినట్లు, ఒక సాంఘిక శాస్త్రానికి, ఇంకొక సాంఘిక శాస్త్రానికి ఉండే భేదం ఆసక్తికి సంబంధించిన కేంద్రాంశాన్ననుసరించి ఉంటుంది. ఒక్కొక్క సాంఘిక శాస్త్రం మానవ ప్రవర్తనావాళికి సంబంధించిన ఒక్కొక్క విభాగాన్ని ప్రత్యేకాసక్తితో అధ్యయనం చేస్తుంది. కారణంగా ఒక సాంఘిక శాస్త్రం మరొక సాంఘిక శాస్త్రానికి భిన్నంగా ఉంటుంది.

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. No: T-3478
Class No: 350 PEA
BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 1**

1. శాస్త్రం అంటే ఏమిటి? దాని లక్షణాలేమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 2.3 ఒక సాంఘిక శాస్త్రంగా ప్రభుత్వపాలన శాస్త్రం

1. ప్రభుత్వ పాలనా సంస్థల వ్యవస్థీకరణ, కార్యకలాపాల విషయాలలో ప్రభుత్వపాలనా శాస్త్రానికి ప్రమేయం ఉంది. ఇవి మానవ ప్రవర్తనావళికి సంబంధించిన విషయాలే. అందువల్ల 'ప్రభుత్వ పాలన' ను అవశ్యంగా సాంఘిక శాస్త్రమని చెప్పవచ్చు. సాంఘిక శాస్త్రాలన్నింటిలో ఇది తక్కువ వయస్సుకలది.

2. ప్రభుత్వ పాలనా శాస్త్రం పరిశీలనా సంబంధ శాస్త్రమేగాని ప్రయోగ సంబంధ శాస్త్రం కాదు. అంటే భౌతిక శాస్త్రాలలో చేసినట్లుగా, ప్రయోగాలు చేసి ఋజువు చేయడానికి ప్రభుత్వపాలనా శాస్త్రంలో, దాని స్వభావం దృష్ట్యా వీలుకాదు. అయితే అనుభవవేద్య(empirical) పరిశీలనకు, అధ్యయనానికి ఎంతో అవకాశం ఉంది. నేడు ఇట్లాంటి అనుభవేద్య అధ్యయనం (empirical study) ప్రాముఖ్యాన్ని గడించింది.

3. ప్రభుత్వ పాలన ప్రమాణబద్ధమైన శాస్త్రం (normative science) అని చెప్పవచ్చు. పరిశీలనాంతరం కొన్ని ప్రమాణాలను, సూత్రాలను సూచించడం జరుగుతుంది కనుక ప్రమాణ బద్ధమైన శాస్త్రమనడంలో అసంగతమేమీ లేదు.

4. ప్రభుత్వ పాలన ప్రవర్ధమాన శాస్త్రం (Developing Science). దాని పరిధి విస్తరిస్తున్నది. ప్రభుత్వ పాలనా సూత్రాలపై ఆఖరు పరిసమాప్తం (Finality) ఏదీ లేదు. వాస్తవాలను కొత్తగా కనుగొనడం, మరికొన్ని అనుభవాలను గడించడం దృష్ట్యా వీటిని తరచుగా మార్చవలసిన పరిస్థితి ఏర్పడింది. వీటిని మార్చరాని సిద్ధాంతాలు లేదా సూత్రాలనడం ప్రమాదకరమైన విషయం. అట్లాంటి పరిస్థితిలో పాలనా శాస్త్రాభివృద్ధి కుంటుపడుతుంది.

5. నిశ్చయాత్మకంగా గాకున్నా, నిషేదాత్మకంగానైన ఇదొక శాస్త్రం. తప్పుడు మార్గాలను, అనుసరించగూడదని పాలనా యంత్రాంగాన్ని హెచ్చరిస్తుందని చెప్పవచ్చు. ఉదాహరణగా, పాలనా నియోజనం (administrative delegation), నియంత్రణావధి (span of control) లాంటి కొన్ని పాలనా సూత్రాలను ఉల్లంఘిస్తే జరుగబోయే దుష్ఫలితాలను గురించి ప్రభుత్వ పాలనా శాస్త్రం తెలుపుతుంది. ఈ శాస్త్రభవితవ్య సూచనలు (forecasts) ఒక రకంగా ఉజ్జాయింపు (approximations) లేనని గూడా చెప్పవచ్చు.

6. పాలనా సంబంధ నిర్ణయాలను, న్యాయస్థానాలిచ్చే తీర్పుల మాదిరి జాగ్రత్తగా రికార్డు చేసినట్లయితే, అవే పూర్వ నిదర్శనాలయి, శాస్త్రాభివృద్ధికి ఉపయోగపడుతాయని కొందరు పాలనా వేత్తలు అభిప్రాయపడతారు.

7. ప్రభుత్వ పాలనను సాంస్కృతిక వ్యత్యాసాలతో ప్రభావితమయ్యే శాస్త్రమని (a science bound by cultural differences) పేర్కొనడం సమంజసంగా ఉంటుంది. సాంఘిక శాస్త్రంగా ప్రభుత్వ పాలన సర్వత్రా ఆచరణీయమైన నియమాలను రూపొందించవలెననే ఆలోచనను అంతగా పెట్టుకొనకుండా సాధారణంగా అనుసరణీయమైన మార్గదర్శక సూత్రాలను రూపొందిస్తే ప్రయోజనకరంగా ఉంటుంది.



BRAOU

## 2.4 ఇతర సామాజిక శాస్త్రాలతో సంబంధం

### 2.4.1 రాజనీతి శాస్త్రంతో సంబంధాలు

సాంఘిక శాస్త్రాలన్నింటిలో రాజనీతి శాస్త్రంతో పాలనా శాస్త్రానికి అత్యంత సన్నిహిత సంబంధం ఉందని నేడు బాగా గుర్తించడం జరిగింది. ఈ శాస్త్రాన్ని ప్రత్యేకమైన స్వతంత్ర ప్రతిపత్తిగల అధ్యయన విషయంగా నిరూపించాలనే కుతూహలంతో, ప్రారంభ దశలో పాలనా వేత్తలు రాజకీయాలు-పాలన ద్విభాగత్వ (Dichotomy of Politics and Administration) సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి బలపరిచారు. అంతేగాకుండా పాలనా వ్యవహారాల్లో, రాజకీయాల జోక్యం (Interference) ఉండకూడదని కూడా వాళ్ళువాదించేవారు. ఉదాహరణకు, ఈ 'ద్విభాగత్వ' సిద్ధాంత ప్రవేశకర్త వుడ్రోవిల్సన్ అభిప్రాయం మేరకు పాలనా రంగం కార్యరంగం; రాజకీయాల్లో ఉండే తొందరపాటుతనం, కలహించే స్వభావాలతో దానికి (పాలనకు) ప్రమేయం ఉండదు. పాలనలో ఎక్కువ భాగానికి రాజకీయాలకు పొంతెన (connection) లేదని, అందువల్ల పాలనను పూర్తిగాగాకపోయినా ఎక్కువభాగాన్నైనా, రాజకీయ పక్షాల నియంత్రణ బారినుండి తొలగించవలెనని, ద్విభాగత్వసిద్ధాంతం మరొక మద్దతుదారైన ప్రొఫెసర్ గుడ్ నోవ్ (Prof. Goodnow) వక్కాణించాడు. (గత శతాబ్దంలో) అమెరికాలో జరిగిన సంఘటనలు అంటే ప్రభుత్వ పాలనలో 'విజేతృభాగ నిర్ణీయ పద్ధతి' (spoils system) ద్వారా అవినీతికి దారితీసిన రాజకీయ దుష్ప్రభావం, వారీ అభిప్రాయానికి రావడానికి తోడ్పడ్డాయని చెప్పవచ్చు. అయితే కొద్దికాలానికే ఈ రాజకీయాల వ్యతిరేక దృక్పథం యొక్క నిరర్థకతను శాస్త్రజ్ఞులు గుర్తించినందున ప్రభుత్వ పాలనా శాస్త్రానికి రాజనీతి శాస్త్రానికి ఉండే సన్నిహిత స్వభావాన్ని సర్వత్రా గుర్తించడం జరిగింది.

సాంఘిక శాస్త్రాలన్నింటిలో రాజనీతిశాస్త్రంతో ప్రభుత్వ పాలనా శాస్త్రానికి సన్నిహిత సంబంధం వుందని ఇంతకుముందే ప్రస్తావించడం జరిగింది. ఇటీవలికాలం వరకు ఇది రాజనీతి శాస్త్రపు అంతర్భాగమే. వాస్తవంగా, ఇది రాజనీతి శాస్త్రం నుంచి ఆవిర్భవించిందని చెప్పవచ్చు. ఇప్పటికీ మనదేశంలో ఎన్నో విశ్వవిద్యాలయాలలో, పాలనాశాస్త్రాన్ని రాజనీతి శాస్త్ర అంతర్భాగంగా అధ్యయనం చేస్తున్నారు. ప్రభుత్వ పాలనా శాస్త్రాన్ని స్వతంత్ర ప్రతిపత్తిగల విషయంగా అధ్యయనం చేసే విశ్వవిద్యాలయాలలో కూడా రాజనీతి శాస్త్ర సంబంధ విషయాలెన్నింటినో ప్రభుత్వ పాలనా శాస్త్ర పాఠ్య ప్రణాళికలో చెప్పించడం గమనార్హం.

ఈ రెండింటిని సాంఘిక శాస్త్రాలుగా పరిశీలిస్తే అవి ఒకే మూలం నుంచి ఉద్భవించిన రెండు జాతులుగా గోచరిస్తాయి. ప్రభుత్వపాలనా శాస్త్ర పూర్వరంగం (background) రాజనీతి సిద్ధాంతం వ్యవస్థలతోనూ, ముఖ్యరంగం (fore front) శాఖలు ఇతర పాలనా సంస్థల వ్యవస్థీకరణ సమస్య ఉద్యోగిబృందపాలన, జవాబుదారి వంటి విషయాలతోను వుంటుంది.

పాలనా వ్యవస్థకు ఆ దేశ రాజకీయ వ్యవస్థ ఏదో బాహ్యమైందికాదు; దానితో కలిసి పోయిన భాగమే. ఒక దేశపు రాజకీయ వ్యవస్థ పాలనా వ్యవస్థకు సుసంగీతమైంది. ప్రొఫెసర్ సైమన్ చెప్పినట్లుగా ప్రభుత్వ ప్రవృత్తి అంతా నిర్ణయీకరణలతో కూడినదే. ఇంకొక విషయమేమిటంటే, ఒక దేశపు రాజకీయ వ్యవస్థలో ఆ దేశన్యాయ-రాజ్యాంగ కార్యచట్రం (legal constitutional frame work) మాత్రమే కాకుండా, రాజకీయ పక్షాల వాస్తవ కార్యకలాపాలు కూడా ఇమిడి వున్నాయి. పాలనా వ్యవస్థ, అది వ్యవహరించవలసిన తీరు న్యాయ రాజ్యాంగ కార్యచట్రానుసారం వుండాలి. అయితే దేశంలో వుండే రాజకీయశక్తుల కార్యకలాపాలు, రాజకీయ అంతర్వాహినుల ప్రభావం పాలనా వ్యవస్థ కార్యవర్తనల (operations) పై పడుతుంది. ఈ కారణంగానే మన దేశంలో కొన్ని విశ్వవిద్యాలయాలలో భారతదేశ ప్రభుత్వ పాలన అనే అధ్యయన విషయంలో రాజకీయ కార్యచట్రం (political frame work) విషయం కూడా చేరుస్తారు. ఒక దేశపు పాలనా వ్యవస్థ స్వభావం, తీరులపై ఆదేశ రాజకీయాల ప్రభావం వుంటుందని చెప్పవచ్చు. ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థవుండే దేశాల్లో ఉద్యోగిబృందం

B R A O U

నియతకాలికం (periodically) గా మారే రాజకీయ పక్షాల అధ్వర్యంలో పనిచేయడానికి సిద్ధపడి వుండవలె. అదేవిధంగా పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ వున్నట్లయితే కూడా దాని ప్రభావం పాలనపై పడుతుంది.

రాజనీతి శాస్త్ర విషయాలు లేదా అంశాలు ప్రభుత్వ పాలనాశాస్త్రానికి కూడా ఎంతో ఆసక్తిగా వుంటాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానం, స్థానిక ప్రభుత్వం (local government) రాజ్యాంగం, అంతర్జాతీయ సంబంధాల (International relations) వంటి విషయాలను పేర్కొనవచ్చు.

ప్రభుత్వపాలనా పరిధి ఎంతో విస్తరించిందని ఇంతకుముందే ప్రస్తావించడం జరిగింది. ప్రభుత్వ పాలన కేవలం యాంత్రికమైన కార్యకలాపాలతో కూడినదని కాకుండా ప్రతిష్ఠాయిలో వివేచనగలిగిన చైతన్య ప్రవృత్తియని నేడు భావించడం జరుగుచున్నది. అందువల్ల ప్రభుత్వ పాలనా శాస్త్రఅధ్యయనంలో విధానాన్ని రూపొందించడంలో వుండే అన్ని ప్రక్రియలు అంటే, రాజకీయాలు, పార్టీలు, ప్రజాభిప్రాయం వంటి అంశాలు ఇమిడి వున్నాయి. ఈ అంశాల అధ్యయనంలో కూడా రాజనీతి శాస్త్ర అధ్యయనంలో వుపయోగించే పద్ధతులను మెలకువలను ఉపయోగించాలి. అంటే ప్రవర్తనా సరళి లేదా అనుభవవేద్య పరిశోధన. ప్రభుత్వపాలనా శాస్త్ర ఉనికిని గురించి నేడు దాదాపు ఏకాభిప్రాయం వుందని చెప్పవచ్చు. అవి ప్రభుత్వ విధానం, ప్రజాసంక్షేమం, ప్రజాహితం ఇవన్నీ రాజకీయాలతో ముడిపడి వున్నాయి. అందువల్లనే మన కాలంలో పాలనా సిద్ధాంతంలో రాజకీయ సిద్ధాంతం కూడా కలిసి వున్నట్లు జాన్ యమ్. గాస్ (John M. Gaus) పేర్కొన్నాడు. రాజకీయాల అవగాహన ప్రభుత్వపాలనా అవగాహనకు కీలకమని, రాజకీయాలు, పాలన నాణానికి రెండు పార్శ్వాల వంటివని డిమాక్ అండ్ డిమాక్ (Dimock & Dimock) అనే ఇద్దరు పాలనా శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు.

వీటి మధ్య వుండే భేదం బ్లన్‌షెలి (Bluntschli) చెప్పినట్లుగా 'తర తమ'మైంది కాదు. వీటిమధ్యగల భేదము 'ఏమేమి' (what), 'ఎందుకు' (why) చేయాలనేదానికి 'ఏ విధంగా' (how) చేయాలనే దానికి గల భేదమే. అంటే ఏమి చేయాలి, ఎందుకు చేయాలి అనే విషయాలు రాజకీయాల ఆసక్తికి సంబంధించినవి. ఏ విధంగా వాటిని కార్యరూపంలోకి తేవలసింది పాలనా రంగానికి సంబంధించినవని చెప్పవచ్చు.

పాలనారీత్యా శక్యమవునా కాదా అనే అంశాలను రాజకీయాలు విస్మరిస్తే ఆకాశంలో కోటలు కట్టినట్లుగా, రాజకీయాంశాలకు అతీతంగా వ్యవహరించే పాలన శూన్యమైందని చెప్పవచ్చు. దీనిని బట్టి రాజనీతి శాస్త్రం, పాలనా శాస్త్రం పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయని చెప్పాలి.

## 2.4.2 అర్థశాస్త్రంతో సంబంధాలు

ప్రభుత్వ పాలనా శాస్త్రానికి అర్థశాస్త్రానికి సన్నిహిత సంబంధాలున్నాయి. వాటికి సంబంధించిన ఉమ్మడి అంశాలెన్నో ఉన్నాయి. అర్థికాభివృద్ధికి తలపెట్టిన విధానాలు, పథకాలను అమలు పరచడంలో పాలకుల ప్రమేయం ఎక్కువగుచున్నది. దేశంలో ఎంతమేరకు పేదరికం వ్యాప్తిచెందింది. అక్షరాస్యత శాతం, వ్యవసాయ శీతోష్ణస్థితి పరిస్థితుల వంటివి పాలనా వ్యవస్థ కార్యవర్తనను ప్రభావితం చేస్తాయి. పారిశ్రామిక విప్లవం తరువాత ఫ్యాక్టరీల చట్టాన్ని అమలు పరచడంలో శ్రామికవర్గ ప్రయోజనాల పరిరక్షణ వంటి విషయాల్లో ప్రభుత్వపాలనా కార్యకలాపాలు విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ పాలనా కార్యకలాపాలు ఎక్కువగా అర్థికోన్ముఖత (economic orientation) ను సంతరించుకున్నాయి. సంక్షేమ రాజ్యస్థాపన (establishment of welfare society) ఆశయాన్ని అమలు పరచడానికి నిర్ణయించడం సోషలిస్టు సమాజాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు అమలు పరచడం వంటి కారణాల మూలంగా పారిశ్రామిక వ్యాపార తత్సంబంధిత రంగాలలో ప్రభుత్వం ప్రవేశించడం అనివార్యమైంది. ప్రభుత్వరంగ సంస్థ నిర్వహణలకు కార్పొరేషన్, కంపెనీ వంటి కొత్త నిర్వహణ ఏర్పాటు చేయవలసిన ఆగత్యం ఏర్పడింది. ఉత్పత్తి, పంపిణీ, సరఫరా (supply) రంగాల్లో ఎంతో మంది సీనియర్ పాలనాధికారులు అర్థిక కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఈ అధికారులు, పన్నుల విధింపు (Taxation), ఎగుమతులు, దిగుమతులు, పొదుపు, పెట్టుబడులవంటి విషయాల్లో విధానాన్ని రూపొందించడంలో ప్రముఖపాత్ర వహిస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను సమర్థవంతంగా నిర్వహించడం



BRAOU

ఎన్నో చిక్కుసమస్యలతో, ఒక్కొక్కసారి పరస్పర విరుద్ధమైన సమస్యలతో కూడినది. ఈ విధంగా అర్థిక పాలన (economic administration) అనే కొత్త పాలనా విభాగం ఏర్పడినట్లుగా చెప్పవచ్చు.

చాలా వర్ధమాన దేశాల్లో అర్థిక ప్రణాళిక రచన (economic planning) మూలంగా పాలనా వ్యవస్థ పెద్ద సవాళ్ళనెదుర్కొనవలసి వచ్చింది. సత్వర అర్థికాభివృద్ధి సాధించటానికి సాంఘిక న్యాయాన్ని (Social justice) చేకూర్చడానికి, లభ్యమయ్యే వనరులను సద్వినియోగపరచడానికి ప్రణాళిక రచన తప్పనిసరి. పేదరికం, నిరక్షరాస్యత, అర్థిక, సాంఘికపరమైన అంతరాలతో మ్రగ్గుతున్న భారతదేశం వంటి పరదేశాల్లో ప్రణాళికా రచన అవసరమైన ప్రాముఖ్యాన్ని సంతరించుకొంది. మనదేశంలో పంచవర్ష ప్రణాళికలను విజయవంతంగా అమలుపరచడం పాలనా వ్యవస్థ బాధ్యతే. ఈ విషయంలో పాలనా వ్యవస్థ యొక్క ప్రముఖ పాత్రను ప్రణాళికా సంఘము మొదటి నుంచి నొక్కిచెబుతూనే వుంది. లభ్యమయ్యే వనరులను అభిలాషణీయంగా వుపయోగించడం వివిధ పథకాలను, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడం, అనుకున్న లభాలను సాధించడం, పాలనా వ్యవస్థ వివిధ విభాగాల కార్యకలాపాలలో సమన్వయాన్ని సాధించడం, ఇంతకు ముందెన్నడూ లేనంత ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. పంచవర్ష ప్రణాళికలను రూపొందించడంలో, వార్షిక ప్రణాళికలకు తుదిరూపం ఇవ్వడంలో, కావలసిన దత్తాంశాన్నిచ్చి, రూపకల్పనలు (Designs), అంచనాలు తయారుచేయడంలో పాలనా వ్యవస్థ ప్రముఖ పాత్ర వహిస్తున్నది.

వర్ధమాన దేశాలలో పేదరిక నిర్మూలన సంబంధ పథకాల తయారి, అమలుచేయడంలో పాలనా వ్యవస్థ కృషి చేస్తున్నది. ఈ విషయంలో పాలకులకు నిబద్ధత (commitment) వుండవలసిన అవసరముంది. రేషనింగ్, ధరలను అదుపులో పెట్టడం, ప్రభుత్వ వర్తకం (State trading), ఆహార ధాన్యాలవంటి కొన్ని వస్తువులను గుత్తస్వామ్యంగా సేకరించడం (monopoly procurement) వంటివి పాలనావ్యవస్థచేపట్టిన ఇతర అర్థిక కార్యకలాపాలు. ఈ విధంగా పాలనా వ్యవస్థపై అర్థిక సంబంధ వత్తిడి లేదా కార్యభారం ఎక్కువైంది. ఉన్నతాధికారులకు అర్థిక వ్యవహారాల పరిజ్ఞాన అవశ్యకత ఎంతైనా వుందని చెప్పవచ్చు. ఇందుకు సంబంధించిన శక్తి సామర్థ్యాలు, నిపుణతలు వాళ్ళు గడించాలి. ఎంపిక చేసిన కొంతమంది ఉన్నతాధికారులను ఈ సందర్భంగా శిక్షణ పొందడానికి మేనేజ్‌మెంట్ సంస్థలకు పంపబడుతున్నారు. పైగా, ప్రారంభదశలోనే అఖిల భారత, కేంద్ర సర్వీసుల (క్లాసు 1) ప్రొబేషనర్లకు ఇచ్చే ప్రాతిపదిక (foundation)శిక్షణా కోర్సులో భారత అర్థిక వ్యవస్థ, పంచవర్ష ప్రణాళికలు ముఖ్యాంశాలుగా వున్నాయి. ఇవన్నీ కూడా నేటి పరిస్థితిలో ప్రభుత్వ పాలనా శాస్త్రానికి అర్థిక శాస్త్రానికి వుండే సంబంధాల ప్రాముఖ్యాన్ని నొక్కిచెబుతున్నాయి. ఈ రెండు శాస్త్రాలమధ్య గొప్ప సాదృశ్యాన్ని వ్యాపార పాలన (Business administration) వల్ల తెలుసుకోవచ్చు.

### 2.4.3 సమాజ శాస్త్రంతో సంబంధాలు

సమాజ మందలి వ్యక్తిగా మానవుని ప్రవర్తనా సరళితో సమాజ శాస్త్రానికి సంబంధం వుంది. అంటే, సమాజం, సామాజిక ప్రవర్తనలను సమాజ శాస్త్రం అధ్యయనం చేస్తుంది. పాలన సామాజిక సమూహ కృషేనని ఇంతకుముందే ప్రస్తావించడం జరిగింది. అందువల్ల పాలనకూడా ఒక సాంఘిక వ్యవస్థేనని చెప్పవచ్చు. సామాజిక పరిసరం, సాంస్కృతిక వ్యవహారాల తీరుతెన్నుల ప్రభావానికి ప్రభుత్వపాలన గురౌతుంది. ఏ సమాజంలో ప్రభుత్వ పాలన తన కార్యకలాపాలను నిర్వర్తిస్తుందో ఆ సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని అధ్యయనం చేస్తే ప్రభుత్వపాలన బాగా అవగాహన అవుతుంది.

వివిధ సామాజిక సమూహాలు (Social groups) వాటి ఉపసమూహాలు ఏయే సందర్భాల్లో ఏ విధంగా వ్యవహరిస్తాయో, ఆయా సమూహాల సభ్యులను ఏ విధంగా ప్రభావితం చేస్తాయో ప్రభుత్వ పాలనకు సుసంగతమైన (relevant) విషయం. ఉదాహరణగా గ్రామీణాభివృద్ధి, గిరిజన సంక్షేమాల కోసం వుద్దేశించిన పథకాల నిర్వహణలో నిమగ్నమైన ప్రభుత్వాధికారులకు ఆయా సమూహాల లేదా వర్గాల జీవన పరిస్థితుల పరిజ్ఞానం వారి కార్యవర్తనలో ఎంతగానో తోడ్పడుతుంది. ఉదాహరణకు అదిలాబాద్ జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో పనిచేసే ప్రభుత్వాధికారులకు 'గోండుల' ఆచార వ్యవహారాలు, ప్రవర్తనా సరళులను తెలుసుకోవడం వారి కార్యనిర్వహణలో తోడ్పడుతుంది. సమాజశాస్త్రం సమూహాల



BRAOU

ప్రవర్తనా సరళికి చెందిన పరిజ్ఞానాన్ని అందజేయడమే గాకుండా పాలనా సమస్యల అంతర్‌దృష్టి (in sight) ని కలుగజేస్తుంది. కొన్ని ప్రత్యేక ఆచారాలు సాంఘిక కట్టుబాట్లు కలిగి ఒక ప్రదేశంలో నివసించే ప్రజలు ఏ రకమైన పాలన కావాలని అనుకుంటారో, ఆ ప్రదేశంలో అటువంటి పాలనే ఏర్పడుతుందని విశ్లేషించవచ్చు.

సామాజిక పరివర్తనలో, ప్రభుత్వపాలన ముఖ్యసాధనం. సామాజిక పరివర్తనలలో శీఘ్రసాధనమే గాకుండా సామాజిక శాంతి, మత సామరస్యాలను కాపాడడంలో ప్రభుత్వ పాలన ఇతోధిక కృషిసల్పుతోంది.

సామాజిక పరివర్తనలో, వివిధ రకాల సమూహాల పరస్పర సంబంధాల సరళులను మార్పుచెందుతున్న సామాజిక లక్షణాల కనుగుణంగా మార్చడంలో, రూపొందించడంలో పాలనావ్యవస్థ ఎంతో తోడ్పడుతుంది. అంటరానితనం నిర్మూలించడంలో పాలనావ్యవస్థ ఏ విధంగా తోడ్పడుతుందో ఈ సందర్భంలో ఉదాహరణగా పేర్కొనవచ్చు.

పాలనాధికారులకు అవసరమైన సామాజిక వివరాలను సమాజశాస్త్రం అందజేస్తుంది. ఉదాహరణకు హోదా, వర్గం, కులం, కుటుంబం, అధికారం, వృత్తి వంటి విషయాల్లో సమాజశాస్త్ర అధ్యయనాలు ప్రభుత్వపాలనకు ఎంతో ఆసక్తికరమైనవే కాకుండ వుపయోగకరమైనవి కూడా. ప్రజల సామాజిక పూర్వరంగం, వారు నివసించే పరిసర స్వభావాల పరిజ్ఞానం మూలంగా పాలకుడు అంటే పాలనాధికారి తన కార్యంలో నమ్మకంగా ముందుకు సాగగలడు. హైదారబాదులో వుండే జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (National Institute of Rural Development) సామాజిక స్వభావానికి సంబంధించిన ఎన్నో అధ్యయనాలను నిర్వహించింది. ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ప్రజలు ఎంతమేరకు లాభం పొందారో తెలుసుకోవడం ఈ అధ్యయనాల లక్ష్యం. ఈ అధ్యయనాల పరిశీలనలు (findings), ఈ పథకాల్లో ఉండే లోటుపాట్లను, ప్రజల ఇబ్బందులను తెలియజేయడం ద్వారా, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో నిమగ్నమైన అధికారులకు, విధాన నిర్ణేతలకు వుపయోగకరంగా వుంటాయి.

జర్మన్‌దేశ సమాజ శాస్త్రజ్ఞుడు మాక్స్‌వెబర్ (Max Weber) వుద్యోగిస్వామ్యం (Bureaucracy) పై వ్రాసిన వ్యాసం ప్రభుత్వపాలనాశాస్త్ర అధ్యయనం, ఆచరణలను ప్రభావితం చేసిందని చెప్పవచ్చు. మాక్స్‌వెబర్ వుద్యోగిస్వామ్యాన్ని ఆదర్శన్యాయ-హేతుబద్ధ వ్యవస్థగా నిర్ధారించాడు. సమిష్టికృషికి ఆధారమైన అధికార స్వభావాన్ని, దాని ఆధారాలను పేర్కొన్నాడు. ప్రభుత్వ పాలనాశాస్త్రఅధ్యయనంలో, ముఖ్యంగా వుద్యోగిస్వామ్యానికి సంబంధించి మాక్స్‌వెబర్ చేసినది గొప్ప కృషి (pioneering effort)యని చాల మంది భావిస్తారు. వెబర్ వుద్యోగిస్వామ్యాన్ని అత్యంత సమర్థవంతమైన వ్యవస్థగా పేర్కొన్నాడు. ఎందుకంటే పరిజ్ఞానం ఆధారంగా నియంత్రణ (control through knowledge) అనే సూత్రం ఆధారంగా వుద్యోగిస్వామ్య మేర్పడింది అని వెబర్ వాదన. వెబర్ అభిప్రాయాలకు విరుద్ధంగా వివిధ రచయితలు ఎందరో తమ అభిప్రాయాలు వ్యక్తంచేశారు. వాటిని తర్వాతి పాఠాలలో చర్చిస్తాం.

ప్రభుత్వపాలనా శాస్త్రాన్ని, ప్రవర్తనా సంబంధ పరిసర సంబంధ దృక్పథాల్లో అధ్యయనం చేస్తున్న నేటి పరిస్థితుల్లో, ప్రభుత్వపాలనా శాస్త్రానికి సమాజ శాస్త్రానికి సన్నిహిత సంబంధం వుందని చెబుతూ ఈ చర్చను ముగిద్దాం. ఆధునిక కాలంలో తన కార్యవర్తనలో పాలకుడే సమాజ శాస్త్రజ్ఞుడని చెప్పడంలో ఎంతో యధార్థం ఉంది.

**మీ అవగాహనను పరీక్షించుకొండి-అభ్యాసం 2**

1. పాలనా-రాజకీయాల ద్విభాగత్వాన్ని మొదటి సారిగా సూచించింది ఎవరు?

   (అ) హెన్రీ ఫేయల్

   (ఆ) ఉడ్రోవిల్సన్

   (ఇ) గుడ్నోవ్

2. పాలనా రాజకీయ ద్వీభాగత్వాన్ని (రాజకీయాల నుండి పాలనను వేరుచేయడాన్ని) విమర్శకులను కొందరిని పేర్కొనండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3. పేదరిక నిర్మూలన కార్యక్రమాలలో పాలన నిర్వహించే పాత్ర ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

4. సమాజ శాస్త్రానికి పాలనకు మధ్యగల సంబంధం ఎట్టిదో వివరించండి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 2.5 సారాంశం

సామాజిక సంఘటనలన్నీ సమైఖ్య స్వభావాన్ని కలిగి వుంటాయి. సాంఘిక శాస్త్రాలు సామాజాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసే శాస్త్రాలు. ఒక్కొక్క సాంఘిక శాస్త్రం మానవ ప్రవర్తనావళికి సంబంధించిన ఒక్కొక్క విభాగాన్ని ప్రత్యేకాసక్తితో అధ్యయనం చేస్తుంది. సాంఘికశాస్త్రాలు పరిశీలనా శాస్త్రాలేకాని ప్రయోగంద్వారా నిరూపించే శాస్త్రాలు కావు. ప్రభుత్వపాలన సాంస్కృతిక వ్యత్యాసాలతో ప్రభావితమయే ప్రవర్ధమాన శాస్త్రమని చెప్పవచ్చు.

సాంఘిక శాస్త్రాలన్నింటిలో రాజనీతి శాస్త్రంతో ప్రభుత్వపాలనా శాస్త్రానికి సన్నిహిత సంబంధం ఉంది. రాజకీయ, పాలనా ప్రవృత్తులు పరస్పరాధారాలే గాకుండా పూరకాలుకూడా. అర్థశాస్త్రంతో గల సంబంధాల విషయంలో, పాలనా కార్యకలాపాల ఆర్థికోన్ముఖత నానాటికి పెరుగుతున్నది. పాలనాకార్య సాఫల్యత, ఆర్థిక పథకాలను విజయవంతంగా కార్యరూపంలో తేవడంపైనే ఎక్కువగా ఆధారపడిఉంది. పాలనా వ్యవస్థపై ఆర్థిక సంబంధ కార్యకలాపాల ఒత్తిడి ఎక్కువైంది. ప్రవర్తనా సంబంధ, పరిసర సంబంధ దృక్పథాల ననుసరించి ప్రభుత్వ పాలనా శాస్త్రాన్ని అధ్యయనం చేయడం కారణంగా, ప్రభుత్వపాలనా శాస్త్రానికి సమాజశాస్త్రంతోగల సంబంధాలు ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. ఉద్యోగిస్వామ్య ప్రవర్తనా రీతులను గురించిన అధ్యయనంతో సమాజ శాస్త్రం ఉపయోగకరమైన అంతర్ దృష్టిని లభింపజేస్తుంది.

## 2.6 మీ అవగాహనను పరీక్షించుకొండి-జవాబులు

**అభ్యాసం-1**

1. క్రమబద్ధం చేసిన పరిజ్ఞానమే శాస్త్రం (Science is the systematised body of knowledge). నిర్దిష్టత (exactness), సంభావ్యత (predictability), సార్వజనీనత (universality) అనే శాస్త్ర లక్షణాలు.

BRAOU

అభ్యాసం-2

1. ఉడ్రోవిల్సన్,
2. లేషి లిప్సన్ (Leshie Lipson), జాన్ గాస్ (John M Gaus), వాల్డో (Waldo), డిమాక్ మరియు డిమాక్ (Dimock and Dimock) లు పాలనా రాజకీయాల ద్విభాగత్వాన్ని విమర్శించిన వారిలో కొందరు.
3. జవాబుకోసం 2.4.2 చూడండి
4. జవాబు కోసం 2.4.3 చూడండి

## 2.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయుండి.**

1. సామాజిక శాస్త్రాలు సమాజాన్ని శాస్త్రయుక్తంగా ఎలా అధ్యయనం చేయగలవో వర్ణించండి.
2. సామాజిక శాస్త్రాలలో ప్రభుత్వపాలన కూడా ఒక అధ్యయన విషయం అని లక్షణయుతంగా నిరూపించండి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయుండి.**

1. పాలనా-రాజకీయాల ద్విభాగత్వాన్ని వివరించండి.
2. పాలనకు-అర్థశాస్త్రానికి మధ్యగల సంబంధాన్ని తెలపండి.

## 2.8 సంప్రదింపు గ్రంథాలు


1. M.P. Sharma & Sadhana : Public Administration : Theory and Practice.
2. Avasthi & Maheswari : Public Administration.
3. Mohit Bhattacharya : Public Administration


రచయిత: పి. కృష్ణమూర్తి

BRAOU

# భాగం-3 : అభివృద్ధి చెందుతున్న సమాజాలలో ప్రభుత్వపాలన ప్రాధాన్యత

విషయక్రమం


**3.0** లక్ష్యాలు

**3.1** పరిచయం

**3.2** అభివృద్ధి చెందుతున్న సమాజాలలో ప్రభుత్వపాలన లక్షణాలు

**3.3** అభివృద్ధి చెందుతున్న సమాజాలలో ప్రభుత్వపాలన ప్రాధాన్యత

  **3.3.1** రాజ్య కార్యకలాపాలు పెరగడం

  **3.3.2** సంక్షేమ రాజ్య భావన

  **3.3.3** ప్రజాస్వామ్య వ్యవస్థ

  **3.3.4** స్థిరీకరణ శక్తి

  **3.3.5** సామాజిక మార్పు సాధనం

**3.4** అధ్యయన విషయంగా ప్రభుత్వపాలన పరిణామం

  **3.4.1** ఒక ప్రాధ్యాన్యత గల అధ్యయనంగా

  **3.4.2** ఒక వృత్తిగా

**3.5** సారాంశం

**3.6** మీ అవగాహనను పరీక్షించుకోండి – జవాబులు

**3.7** మాదిరి పరీక్షా ప్రశ్నలు

**3.8** సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 3.0 లక్ష్యాలు

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వ పాలన ప్రాధాన్యతను వివరించడానికి ఈ భాగం ప్రయత్నిస్తుంది. ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- అభివృద్ధి చెందుతున్న సమాజాలలో ప్రభుత్వపాలన ముఖ్యలక్షణాలు,
- భారతదేశంలాంటి దేశాలలో పాలన నిర్వహించాల్సిన పాత్ర.

## 3.1 పరిచయం

రెండవ ప్రపంచ యుద్ధకాలం నుంచి ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల్లో స్వాతంత్ర్యం పొందిన బీదదేశాలను వర్ధమాన సమాజాలంటారు. 'వర్ధమాన సమాజాలు' 'వర్ధమాన దేశాలు' అభివృద్ధి చెందుతున్న లేక "మూడవ ప్రపంచం" (Third World) "బడుగు దేశాల" నే పదాలను నేడు సర్వత్రా వుపయోగించడం జరుగుచున్నది. ఈ మాటలకు ఉండే అర్థాల్లో కొద్ది వ్యత్యాసమున్నా, వాటిని ఏకార్థ సంబోధకాలుగా వాడుచున్నారు. సామాజిక, ఆర్థిక పరిస్థితుల విషయాల్లో వాటి మధ్య ఎన్నో వ్యత్యాసాలున్నాయి. ఆర్థికంగా వెనకబడి వుండడమనేది వాటి సామాన్య లక్షణముని చెప్పవచ్చు. ప్రపంచ దేశాలను 'అభివృద్ధి చెందిన దేశాలని' (ఉదా : అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు

జపాను వంటి సుమారు పన్నెండు దేశాలు) 'అభివృద్ధి చెందుచున్న దేశాలు లేదా వర్ధమాన దేశాల' (Developing Countries)ని రెండు రకాలుగా వర్గీకరిస్తారు. అభివృద్ధి చెందిన వివిధ దశలననుసరించి ఈ దేశాలనుకొందరు "పెట్టుబడిదారీ ప్రపంచం" (Capitalist World), "కమ్యూనిస్టు ప్రపంచం" అని వర్గీకస్తున్నారు. తృతీయ ప్రపంచ దేశాల్లో ప్రజల జీవన ప్రమాణాలు (Standard of living) అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే తక్కువే. ఈ కారణంగా ఆర్థిక, రాజకీయ రంగాల్లో మార్పులకోసం ఈ దేశాలు కృషి చేస్తున్నాయి. ఏ దేశంలోనైనా మార్పు అనేది సహజం, అనివార్యమని చెప్ప-వచ్చు. అభివృద్ధి చెందిన దేశాల్లో సాధించిన అభివృద్ధిని నిలుపుకోవడానికి ఎక్కువ శ్రద్ధ వహిస్తారు. అభివృద్ధి చెందుచున్న దేశాల్లో అంటే వర్ధమాన సమాజాల్లో అభివృద్ధిని సాధించడం, అసమానతలను తొలగించడమనే రెండు లక్ష్యాలకు ప్రాధ్యానత ఇవ్వవలసి వస్తుంది. "అభివృద్ధితో సాంఘిక న్యాయం" (growth with social justice) అనేది ఈ దేశాలు ఎదుర్కొనే ముఖ్య సమస్య. అందువల్లనే ఈ సమాజాల్లో మార్పు పరిమాణం(volume), వేగగతులు(velocity) ఎక్కువ.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రధాన లక్ష్యాలు ఏమిటి?

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

## 3.2 అభివృద్ధిచెందుతున్న సమాజాల్లో ప్రభుత్వ పాలన లక్షణాలు

BRAOU

రాజకీయ, ఆర్థిక రంగాల్లో వస్తున్న మార్పుల కనుగుణంగా ఈ దేశాల్లోని పాలనా వ్యవస్థలను కూడా మలచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఆర్థిక సంబంధమైన అంతరాలను తొలగించటమే ముఖ్యమైన సమస్యకాగా, వర్ధమాన దేశాల్లో ఉత్పత్తిని పెంచడమే గాకుండా, అంతరాలను తొలగించడం కూడా అదే ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నాయి. సహజంగానే, ప్రభుత్వపాలనా యంత్రాంగం విపరీతభారాన్ని మోయవలసి వస్తున్నది. పెరుగుదల, అభివృద్ధులతో పాటు సాంఘిక న్యాయాన్ని కూడా సాధించడం ఈ దేశాల్లో పాలనావ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సవాలు. పైగ ఈ వర్ధమాన దేశాలు తమ పాలనా వ్యవస్థ చట్రాలను, పద్ధతులను ఇంతకుముందు ఆయా దేశాలను పాలించిన వలసరాజ్య యాజమాన్యాలనుంచి "వారసత్వం" గా సంక్రమింపజేసుకున్నాయి. ఈపాలనా వ్యవస్థలు క్రమబద్ధం చేయడానికి, ముఖ్యంగా వారి వలసరాజ్య-పాలనను గట్టిపరచుకోవడానికి వారి రాజకీయ, ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చుకోడానికి ఉద్దేశింపబడినవే. సంక్షేమ అభివృద్ధి సంబంధ కార్యకలాపాలను నిర్వర్తించడానికి ఈ పాలనా వ్యవస్థలు యుక్తమైనవికావని అనుభవ రీత్యా కనుగొనబడింది.

ఈ సందర్భంగా, వర్ధమాన దేశాల్లో ప్రభుత్వపాలనా విశేష లక్షణాలను ఇప్పుడు చర్చిస్తాం. పెరుగుతున్న ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వర్తించడానికి ఇప్పటి ప్రభుత్వ పాలనా యంత్రాంగం పౌర వినియామక, శాంతిభద్రతలను కాపాడడం వంటి కార్యకలాపాలు గూడా విపరీతంగా పెరిగాయి. పాలనా యంత్రాంగం మీద ఒక విధంగా మోయలేని భారాన్ని వేయడం జరిగింది. కార్యకలాపాలు పెరిగిన నిష్పత్తిలో ఉద్యోగుల సంఖ్య పెరగలేదు. అంతంత మాత్రంగా ఉన్న పాలనా సామర్థ్యం మరింత దెబ్బతిన్నదని కూడా చెప్పవచ్చు. ఈ కారణంగా 'ఆశయానికి' 'ఆచరణ' లకు మధ్య పెద్ద అగాధ మేర్పడింది. ఈ అగాధమే ప్రజల్లో నిరాశ నిస్పృహలు పెరగడానికి, యువతలో కొంత మేరకు హింసా ప్రవృత్తి పెరగడానికి కారణభూతమైందని చెప్పవచ్చు. పాలనాసామర్థ్యం దెబ్బతినడానికి మరికొన్ని కారణాలు లేకపోలేదు. భర్తీ, పదోన్నది వంటి ఉద్యోగబృందం పాలనా పద్ధతులలో నియమాలకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే పాత సాంప్రదాయిక పద్ధతులే ఇప్పటికే అమల్లో ఉన్నాయి.

యోగ్యత (Merit) కు తగిన గుర్తింపు, ప్రోత్సాహం లేవని చెప్పవచ్చు. ఈ దేశాలలో తెలివితేటల్లో మధ్యరకమైన వారే(Mediocres) ఎక్కువభాగం పాలనా యంత్రాంగాన్ని నడుపుచున్నారని, ఈ మధ్యరకమైన వారే కీలక పదవులు నిర్వహిస్తున్నారని చెప్పవచ్చును. పాలనా యంత్రాంగ వివిధ విభాగాలలో శిక్షణ పొందిన ఉద్యోగుల కొరత ఉంది. పైగా చాలా ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడంలో సాంప్రదాయికమైన పనిచేస్తూ తనే స్వయంగా నేర్చుకొనే 'అనుభవ పూర్వక శిక్షణా పద్ధతి' తోనే తృప్తిపడుతున్నారు. ఇప్పుడు నియత శిక్షణా ప్రాముఖ్యాన్ని కొన్ని దేశాలలో గుర్తించడం జరుగుచున్నది. ఇంతేకాకుండా పాలనా వ్యవస్థలో 'జనరలిస్టుల' (Generalists) ప్రాబల్యం ఎక్కువ. సెక్రటేరియట్ లో, శాఖాధిపతుల స్థాయిలో కీలక పదవులు 'జనరలిస్టుల' కిందే ఉంటాయి. (పూర్వ రంగంలో ప్రత్యేక పరిజ్ఞానం లేకుండా ప్రభుత్వ శాఖల్లో దేనిలోనైనా పాలనా సంబంధ పదవికి సులభంగా బదలీచేయడానికి వీలుండే పాలనాధికారులను జనరలిస్టులంటారు.) ఒక వంక పాలనాయంత్రాంగంలో పాలనా నియోజనం (administrative delegation), వికేంద్రీకరణ(decentralization) చేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నా, మరొక వంక నిర్ణయీకరణలో కేంద్రీకరణ ఎక్కువౌతోంది. అధికారాలు తమ తమ అధికారాలను బలపరచుకోవాలనేతత్వం, క్రిందిస్థాయి ఉద్యోగులపై గట్టి నమ్మకం లేకపోడమే ఇందుకు కారణాలని చెప్పవచ్చు. ప్రభుత్వపాలనలో రాజకీయనాయకుల జోక్యం ఎక్కువ అవుతోంది. విధాన సంబంధమైన విషయాలలో కంటే దైనందిన పాలనా వ్యవహారాలలో పెరుగుతున్న వీరి జోక్యం అనేక అనర్థాలకు దారితీస్తున్నది. ఎన్నో వర్ధమాన దేశాలలో అవినీతి విశృంఖలంగా పెరుగుచున్నది. విధానాన్ని రూపొందించి నిర్దేశత్వాన్ని కలుగజేసే రాజకీయ నాయకులైన మంత్రులు, విధానరూపకల్పనలో సహాయపడి నిర్ణయాలను అమలుపరచే ప్రభుత్వాధికారుల మధ్య ఉండవలసిన మేరకు సత్సంబంధాలు లేవని చెప్పవచ్చు.

ఈ విధంగా ప్రజాసంక్షేమం, సాంఘికన్యాయం వంటి లక్షణాలను ప్రతిబింబించడానికి భిన్నంగా పాలనా వ్యవస్థలో ఎన్నో అస్తవ్యస్తాలు(distortions) ఏర్పడిన విషయం అందరికి తెలిసిందే. పౌర ఉద్యోగి సర్వీసులను(Civil Services) సమాంతరంగా వర్గీకరించడం (అంటే గజెటెడ్, నాన్ గజెటెడ్ లాగా), పరాయి భాషలో పాలనావ్యవహారాలను ఎక్కువగా నడపడం, ఎక్కువ మంది ప్రభుత్వోద్యోగులు పట్టణప్రాంతాల వారై ఉండడం ఈ అస్తవ్యస్తాలకు మరికొన్ని ఉదాహరణలు. గణనీయమైన సంఖ్యలో ప్రభుత్వోద్యోగులలో అభివృద్ధి, సాంఘిక న్యాయాలంటే నిశ్చయాత్మకమైన దృక్పథం లేక పోవడం, బడుగు వర్గాలంటే కొంచెమైనా సానుభూతి లేకపోవడం మనం గమనిస్తున్నాం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి – అభ్యాసం 2**

1. అభివృద్ధి చెందుతున్న లేదా వర్ధమాన సమాజాల లోని పాలన లక్షణాలను జాబితా వేయండి.

......................................................................................................

......................................................................................................

......................................................................................................

## 3.3 అభివృద్ధిచెందుతున్న సమాజాలలో ప్రభుత్వపాలన ప్రాధాన్యత

అభివృద్ధి చెందిన సమాజాలు, అభివృద్ధి చెందుతున్న సమాజాలు రెండింటిలో ప్రభుత్వపాలనా ఇతోధిక ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నా, అభివృద్ధి చెందుచున్న సమాజాల్లో పాలనా ప్రాముఖ్యాన్ని విశదీకరించి నొక్కి చెప్పవలసిన అవసరమెంతైనా వుంది.

### 3.3.1 రాజ్యకార్యకలాపాలు పెరగడం

ఒకటే, విచ్చల విడిగా ప్రబలిన దారిద్ర్యం, నిరక్ష్యరాశ్యత, రోగబాధలను నివారించుటకుగాను ఈ వర్ధమానదేశాలు బ్రహ్మాండమైన అభివృద్ధి కార్యకలాపాల్లో నిమగ్నమైవున్నాయి. శీఘ్రంగా అభివృద్ధిని



BRAOU

సాధించడానికి పాలనా వ్యవస్థ ప్రముఖ పాత్ర వహిస్తుంది. రెండు, త్వరితంగా అభివృద్ధిని సాధించడానికి, పాలన ముందుచూపు కలదిగా, ఫలితోన్ముఖమైంది(result-oriented) గా వ్యవహరించవలసి ఉంటుంది. ఇంతేగాకుండా పాలనా వ్యవస్థ వెనుకబడిన, బడుగువర్గాల సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఇంకా ఎక్కువ సామాజిక స్పృహను కలిగి ఉండాలి. రాజకీయ ప్రవృత్తుల విషయంలో కొంతమేరకు అనుకూల వైఖరి గలిగి ఉండాలి. సరియైన విధానాలు, కార్యక్రమాలను కార్యసాఫల్యంగా అమలు పరచడం ద్వారా పాలనా సామర్థ్యం నిర్ణయిస్తారు. అంటే కార్యక్రమాల విలువలపైనే పాలన దృష్టిని కేంద్రీకరించాలి. మూడు, కోరుకున్న మార్పులను తేవడానికి పాలనా వ్యవస్థ కార్యక్రమాలను నిర్వహించడానికి, సులభం చేయడానికి ప్రజలలో ప్రేరణను, చైతన్యాన్ని కలుగచేయాలి. నాలుగు, ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు ప్రజాబాహుళ్యంతో సర్దుకుపోయే స్వభావం కలిగి, కలిసి మెలిసి ప్రవర్తించే విధంగా వ్యవహరించాలి. ప్రజల కోరికలు, అభిలాషల విషయంలో తమకేమీ పట్టనట్లుగాకుండా ఓపిగ్గా అర్థం చేసుకొని జవాబులిచ్చే వైఖరిని కలిగియుండాలి. ఐదు, వర్తమాన సమాజ ప్రభుత్వ పాలనలలో కార్యసాఫల్యమైన, సమూహ నిర్వర్తన (group performance), సమన్వయాలకు వాటికుండే ప్రాముఖ్యం ఉండనే ఉంది. చివరిగా, ప్రభుత్వ పాలనా వ్యవస్థలో వివిధ ప్రాంతాలు, మతాలు, కులాలు, వర్గాలకు చెందినవారు పనిచేస్తుంటారు. గనుక జాతీయ స్వభావాన్ని, జాతీయ సమైక్యత పెంపొందించడానికి దోహదం చేస్తుంది. భారతదేశంలోనూ, ఆఫ్రికా ఖండంలో, ఎన్నో ఇతర దేశాలలో దీని ఆవశ్యకత ఎంతైనా ఉంది.

### 3.3.2 సంక్షేమ రాజ్య భావన

ఆధునిక కాలంలో ప్రభుత్వ పాలనా ప్రాముఖ్యాన్ని గురించి ఎక్కువగా నొక్కి చెప్పవలసిన అవసరంలేదు. ప్రభుత్వ పాలనా యంత్రాంగపు కార్యవర్తనల స్థాయిలను బట్టే ప్రజల క్షేమం (Public Welfare) ఎక్కువగా ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. రాజ్య ఆదర్శాలు (అంటే భారత రాజ్యాంగంలో పేర్కొన్న ఆదేశిక సూత్రాలవంటివి) ఎక్కువగా ధ్వనించే ప్రభుత్వ విధానాలు, కార్యకలాపాలను (ప్రధానమంత్రి 20 సూత్రాల వంటివి) ప్రభుత్వ పాలనా యంత్రాంగపు కార్యసాఫల్య కార్యవర్తనల ద్వారా నెరవేర్చవలసి ఉంటుంది.

BRAOU

పాలనా కార్యకలాపాల శ్రేణి, పరిమాణం ఎన్నో రేట్లు పెరిగింది. పారిశ్రామిక విప్లవం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో సాధించిన ప్రగతి, ప్రజాస్వామ్య, సంక్షేమ, సోషలిస్టు ఆదర్శాల సాధనకై కృషి ఈ పెరుగుదలకు ముఖ్యకారణాలని చెప్పవచ్చు. పాలనా యంత్రాంగం నిర్వర్తించే విభిన్న కార్యకలాపాలు, అవి విస్తృత శ్రేణిలో మనకు కలుగ జేస్తున్న సేవలతో మనకు అనుక్షణం సంబంధం ఉంది. పాలనా కార్యకలాపాలతో ప్రజాబాహుళ్యానికి దైనందిన జీవితంలో ఏ విధంగా సన్నిహిత సంబంధం ఉండేది కొన్ని ఉదాహరణల ద్వారా విశదీకరించవచ్చు. ట్రాఫిక్ నిబంధనలను అనుసరించడం, ప్రభుత్వ రవాణా సంస్థ వాహనాల్లో ప్రయాణించడం, వెనుకబడ్డ కులాల విద్యార్థులు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లను పొందడం, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా కలుగజేసే వైద్యసదుపాయాలను పొందడం, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే నిత్యావసర వస్తువులను పొందడం వంటి విషయాలను ఈ సందర్భంగా ప్రస్తావించవచ్చు. పాలనా వ్యవస్థ కార్యకలాపాలతో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధంలేని మానవ కార్యకలాపం ఏది లేదనేది అతిశయోక్తికాదు. ఆర్డ్వే టెడ్ (Ordway Tead) చెప్పినట్లుగా, ముఖ్యంగా పట్టణ వాసులు, పాలనా కార్యకలాపాలను నిర్వర్తించేవారుగా గాని, వారి వ్యవహారాలను నిర్వర్తింపచేసుకొనేవారుగాగాని, వాటి ప్రయోజనాలను పొందేవారుగా గాని ఉంటారు.

క్రమబద్ధ సంక్షేమం, అభివృద్ధులకు సంబంధించిన కార్యవర్తనల్లో ఉండే ప్రబల మైన పాత్రల వల్ల ప్రభుత్వపాలన నాగరిక సమాజంలో ఆవశ్యక విభాగమైంది. ఈ రీత్యా, 'పాలనా రాజ్యం' (Administrative State) సమర్థవంతంగా పనిచేయడంపై ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. నాగరిక సమాజం ఎప్పుడైనా అంతరించితే, అది ముఖ్యంగా పాలనా వ్యవస్థ స్తంభించి పోవడంవల్లే అవుతుందనే డబ్ల్యు బి. డన్‌హామ్ (W.B. Donham) వాక్కు యదార్థమేననిపిస్తుంది.

## 3.3.3 ప్రజాస్వామ్యవ్యవస్థ

ప్రజాస్వామిక దేశాల్లో ఎన్నికలను నిర్వహించడంలో, ఎన్నికైన కార్యనిర్వాహక వర్గాల విధానాలను, కార్యక్రమాలను నమ్మకంగా అమలుపరచడంలో పాలనా వ్యవస్థపాత్ర కీలకమైనదని చెప్పవచ్చు. విధానాన్ని రూపొందించడంలో శాసనసభలు, మంత్రులకు పాలనా యంత్రాంగం ఎంతగానో తోడ్పడుతుంది. విధానాలకు సంబంధించిన ఆర్థిక, పాలనా, న్యాయసంబంధ అంతర్నిహితాలను (implications) వారికెరుక పరచి వారి నిర్దేశకత్వంలో విధానాన్ని రూపొందించడం జరుగుతుంది. కొంతమంది పాలనా వేత్తల దృష్టిలో ఈ ఇరవయ్యో శతాబ్దంలో ప్రభుత్వ విధాన రూపకల్పనలో ప్రభుత్వోద్యోగిసామ్యందే కేంద్రస్థానం. సమాజమందలి ఏ ప్రత్యేక వర్గానికో లేదా విభాగానికో సంబంధించినది గాకుండా ప్రజలందరి క్షేమం కోసమే ప్రభుత్వ పాలనా యంత్రాంగం కృషిచేస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో పీడితవర్గాల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధాశక్తులు కనబరచటం అసంగతమైన విషయం కాదు. ప్రజాభిప్రాయానికి జవాబు చెప్పే స్వభావం కలిగి వారి హక్కులను కాపాడడానికి కృషిసల్పుతుంది. శాసనసభకు బాధ్యత వహించే మంత్రుల అధీనంలో పాలనా యంత్రాంగం పనిచేస్తుంది. స్థూలంగా పాలనాయంత్రాంగం సమాజంలో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించే సంస్థగా ఉండాలి: దాన్నే ప్రాతినిధ్య ఉద్యోగి సామ్యం (Representative Bureaucracy)గా పేర్కొంటారు.

## 3.3.4 స్థిరీకరణ శక్తి

సమాజంలో ప్రభుత్వపాలన గొప్ప 'స్థిరీకరణ శక్తి' (stabilizing force) అని చెప్పవచ్చు. అందుకే కాబోలు బ్రిటిష్ యుగంలో, ఐ.సి.యస్ (ఇండియన్ సివిల్ సర్వీస్) ను 'ఇండియాలో బ్రిటిష్‌వారి ఇనుప చట్రం(Steelframe of the British in India)' అని అనే వారు.

స్వతంత్రం వచ్చిన వెంటనే, మన దేశం శరణార్థుల పునరావాసం, స్వదేశీ సంస్థానాల విలీనం, ఆహారధాన్యాల కొరత, కరువు, యుద్ధానంతర పునర్నిర్మాణం వంటి మహత్తర సమస్యల నెదుర్కొనవలసి వచ్చింది. వీటిని కార్యసాఫల్యమైన పాలనా సంబంధ ప్రమేయాల వల్ల విజయవంతగా పరిష్కరించగలిగామని చెప్పవచ్చు. పాలనా వ్యవస్థ తన 'స్థిరీకరణపాత్ర' నిర్వహించకపోయినట్లయితే అసలు అరాచకత్వానికి దారితీసి ఉండేది. ప్రభుత్వంలో నియతకాలికంగా మార్పులు సంభవించినా, పాలనా వ్యవస్థ ప్రభుత్వానికి నిరంతరతను కలుగచేస్తుంది. పాల్ పిగర్ (Paul Pigors) అభిప్రాయం ప్రకారం కొత్తమార్గాల్లో పోవడానికి, తొందరపడకుండా ప్రస్తుతమున్న పద్ధతిని కొనసాగించడానికే పాలన తోడ్పడుతుంది. పాలకులు సంప్రదాయాల సంరక్షకులని కూడా ఆయన అభిప్రాయపడ్డాడు. ప్రభుత్వపాలన విఫలమయితే దానికి ప్రత్యామ్నాయం అరాచకం లేదా విప్లవమేనని చెప్పవచ్చు.

## 3.3.5 సామాజిక మార్పు సాధనం

ఇదే సమయంలో సామాజిక మార్పునకు ప్రభుత్వపాలన మంచి సాధనమని కూడా చెప్పక తప్పదు. అస్పృశ్యతను నిర్మూలించడంలో, సాంఘిక ఉద్రిక్తతలను, సంఘర్షణలను తగ్గించడంలో పాలన గణనీయమైన పాత్ర నిర్వహించిన విషయం ఇక్కడ ప్రస్తావించాలి. విద్యార్థులకు ఉచిత మధ్యాహ్నభోజన పథకాన్ని అమలుచేయడం ద్వారా వారిలో కులతత్వ దృక్పధాన్ని నిర్మూలించడంలో పాలన ఎంతో కృషి చేస్తున్నది. పాలనా యంత్రాంగంలో వివిధ మతాలు, కులాలు, వర్గాలకు చెందినవారున్నారు. విధుల నిర్వహణలో వారంతాకలిసి కట్టుగా పనిచేస్తారు. సమాజంలో వ్యక్తమయ్యే ధోరణుల ప్రభావం పాలనపై ఉంటుందని చెప్పక తప్పదు. ప్రజలకు సూచనలివ్వడమే గాకుండా ప్రజల నుంచి వచ్చే సూచనలందు కోవాలి. పాలన మహోత్తర ఐక్యసాధనకు అంకితమైన అవశ్యక ప్రవృత్తియని చెప్పవచ్చు. జాతి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక జీవనంలో పాలన ఒక భాగం; జాతి జీవన సరళిలో అది ఒక శాశ్వతశక్తి. మానవ కళ్యాణాన్ని పెంపొందించడానికి జీవితాన్ని మరింత అర్థవంతంగా, సంతోషంగా మలచడానికి గాను పాలన నిర్వర్తించే వివిధ కార్యకలాపాలు మెచ్చుకోతగినవి. వాస్తవంగా, అది మానవాళి సంక్షేమమే ఆదర్శంగా పెట్టుకొని కృషిచేసే గొప్ప సృజనాత్మక శక్తియని చెప్పవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రభుత్వపాలన ముఖ్యలక్షణాలు ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

2. పాలనా కార్యకలాపాలు పెరగడానికి గల కారణాలు ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3. ప్రభుత్వ పాలన ఒక సామాజిక మార్పు సాధనమని ఎలా చెప్పగలవు?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 3.4 అధ్యయన విషయంగా ప్రభుత్వపాలన పరిణామం

ఇంతకు ముందు ప్రస్తావించినట్లు ప్రభుత్వపాలన అధ్యయన విషయంగా ఇటీవలే ప్రాముఖ్యం నంతరించుకుంది. దీనికి సుమారు నురేండ్లకుమించిన చరిత్రలేదని చెప్పవచ్చు. ఆధునికి పారిశ్రామిక నాగరికత(Industrial civilisation) పెచ్చిన కొద్దీ వినిమాయక మరియు కొన్ని సంక్షేమ కార్యకాలాపాలను చేపట్టడానికి సంక్లిష్ట (complex) మైన వ్యవస్థాక్రమం ఆవశ్యకత ఏర్పడింది. ఈ సందర్భంలోనే ప్రభుత్వపాలన ఒక అధ్యయన విషయంగా విస్పారిందని చెప్పవచ్చు. 1887లో అమెరికన్ రాజనీతిశాస్త్రత్రైమాసిక పత్రికలో వుడ్రోవిల్సన్ (Woodrow Wilson) ప్రభుత్వపాలన అధ్యయనం విషయమై రాసిన వ్యాసంలో ప్రభుత్వ పాలనాశాస్త్ర అధ్యయనం ప్రారంభమైందని చెప్పవచ్చు. నిజంగా వుడ్రోవిల్సన్ దాని అధ్యయనానికి వరవడిపెట్టిన పథనిర్మాత. ఇంతకముందు చర్చించినట్లుగా, ఆయన "రాజకీయాలు-ప్రభుత్వపాలన" ద్విభాగత్వాన్ని నొక్కి చెప్పాడు. 1926లో యల్. డి. వైట్ రచించిన The Introduction to the Public Administration, తరువాత విల్లొబి (Willoughby) రచించిన "Principles of Public Administration" అనే గ్రంథాలను ప్రచురించడంతో ప్రభుత్వ పాలనా సూత్రాలను రూపొందించడం మొదలు పెట్టినట్లుగా చెబుతారు. ఈ కాలంలో ప్రభుత్వపాలనా శాస్త్రం కీర్తి శిఖరాన్ని చేరుకొన్నట్లుగా భావిస్తారు. 1946లో యఫ్. యమ్. మార్క్స్ (F.M.Marx) రచించిన "Elements of Public Administration" అనే గ్రంథం "రాజకీయ-పాలన" ద్విభాగత్వ సిద్ధాంతాన్ని పూర్తిగా తుడిచివేసింది. రాజకీయాలకు, ప్రభుత్వ పాలనకున్న సన్నిహిత సంబంధాన్ని గుర్తించడం జరిగింది. 1956-70 కాలంలో ప్రభుత్వ పాలనను ఒక పాలనాశాస్త్రం (Administrative Science) గా వ్యవహరించడం జరిగింది. ప్రభుత్వపాలన, ప్రైవేటుపాలనా అని కాకుండా పాలనా యొక్క సార్వజనీనతా స్వభావాన్ని తెలుసుకున్నారు. 1970 తర్వాత ప్రభుత్వపాలన తనకొక

BRAOU

ప్రత్యేక స్వభావాన్ని ఏర్పరచుకొని, అధ్యయన విషయంగా సముతుల్యమైన స్థానాన్ని పొందింది. ఒక ప్రత్యేకమైన అధ్యయన విషయంగా రూపొందింది. దాని ఉనికి (Locus), దాని అధ్యయన దృష్టిని అనేక మంది పాలనా తత్వవేత్తలు చర్చిస్తున్నారు. నికొలస్ హెన్రీ అభిప్రాయం మేరకు పాలనా పరిధిని నిర్వహించే మూడు స్తంభాలున్నాయి. అవి : ప్రభుత్వసంస్థలో వ్యవస్థా సంబంధ ప్రవర్తన అందలి, వ్యక్తుల ప్రవర్తన నిర్వహణకు సంబంధించిన సాంకేతిక ప్రావీణ్యం, వ్యక్తిగత నైతికాభీష్టానికి సంబంధించిన ప్రజాహితం, ప్రజా వ్యవహారాలు.

ఇండియాలో 1950లో నాగపూర్ విశ్వవిద్యాలయంలో పూర్తి హంగులతో "ప్రభుత్వపాలన, స్థానిక స్వపరిపాలన" అనే శాఖను ఏర్పాటుచేయడాన్ని, ప్రభుత్వ పాలనను స్వతంత్ర ప్రతిపత్తిగల విషయంగా అధ్యయనం చేయడంలో ప్రారంభ చర్యగా మనం చెప్పుకోవచ్చు. ఆ తర్వాత ఉస్మానియా, లక్నో, రాజస్థాన్, పంజాబ్, కాకతీయ దక్షిణ గుజరాత్ యూనివర్సిటీల్లో ప్రభుత్వ పాలనాశాస్త్రా అధ్యయనానికిగాను ప్రత్యేక శాఖలు ఏర్పాటు చేసినారు. వీటిలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ స్థాయిలలో బోధనకు, యం. ఫిల్, పి.హెచ్.డి స్థాయిలలో పరిశోధనకు అవకాశం కల్పించినారు. చాలా యితర యూనివర్సిటీల్లో ఒక ఐచ్ఛిక విషయంగా గాని లేదా రాజనీతి శాస్త్రంలో విభాగంగా గాని ఈ శాస్త్రాన్ని అధ్యయనం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవలె ఇంటర్మీడియట్ (10+2) దశలో కూడా పౌరనీతి (Civics) లో భాగంగా గాని లేదా స్వతంత్ర్యంగా గాని అధ్యయనం చేస్తున్నారు. ప్రభుత్వపాలనా శాస్త్రానికి సంబంధించిన విషయాల్లో అంటే ఉద్యోగి బృందపాలనా, గ్రామీణాభివృద్ధి, ఆఫీస్ మేనేజ్‌మెంట్, స్థానిక ప్రభుత్వపాలనలో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లోమా కోర్సులను కొన్ని యూనివర్సిటీల్లో ప్రారంభించారు. ప్రభుత్వపాలనా విషయాన్ని ఆధునీకరించి వృత్తిపరమైన విషయంగా మార్చే చర్యలో భాగంగా సౌత్ గుజరాత్, ఉస్మానియావంటి యూనివర్శిటీల్లో ఈ విషయానికి నిర్వహణోన్ముకత(Management Orientation) ను కలుగజేశారు. కొన్ని ఇతర యూనివర్సిటీల్లో ప్రభుత్వ పాలనా కోర్సుల్లో, ప్రభుత్వ పాలనా సిద్ధాంతం, ఉద్యోగి బృందపాలన, భారత ప్రభుత్వపాలన, మేనేజ్‌మెంట్ శాస్త్రం, తులనాత్మక పాలన(Comparative Administration) వంటి విషయాలుంటాయి. కొన్ని ఇతర యూనివర్సిటీల్లో రాజనీతి శాస్త్ర అంశాలను ఇందులో ఎక్కువగా చెర్పించారు.

1950 నాటి నుంచి భారతీయ రచయితలు భారతదేశ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాలనపై ఎన్నో ప్రమాణ గ్రంథాలను వెలువరించారు. యమ్.రత్నస్వామి రచించిన "Principles of Public Administration" యం. పి. శర్మ రచించిన "Public Administration: Theory and Practice" ప్రారంభంలో వెలువడ్డ గ్రంథాలు. తరువాత కాలంలో ప్రభుత్వ పాలనా సిద్ధాంతాల పైనే గాకుండా అనువర్తిత పాలనకు సంబంధించిన ఇతర అంశాలపై ఎన్నో ప్రామాణిక గ్రంథాలు వెలువడ్డాయి. యస్. యస్. ఖేరా రచించిన 'జిల్లా పరిపాలన', ఎ. అవస్తి రచించిన 'కేంద్ర పరిపాలన', యం.జె. కె. త్యాగరాజ్ రచించిన "Financial Administration in India" వంటి గ్రంథాలను ముఖ్యంగా పేర్కొనాలి. ఇవికాక పరిశోధకులు ఆయా విశ్వవిద్యాలయాలకు సమర్పించిన పరిశోధనా గ్రంథాలు (Thesis) కొన్ని అచ్చయినాయి. ఇవన్నీ ప్రభుత్వ పాలనాశాస్త్ర అధ్యయన అభివృద్ధికి చాలామేరకు తోడ్పడ్డాయి. 1954లో పాల్ అప్లిబీ సిఫారసుల మేరకు ఢిల్లీలో భారత ప్రభుత్వ పాలనాసంస్థను ఏర్పాటు చేయటం ఈ శాస్త్ర అధ్యయనంలో మరొకమెట్టు. ప్రామాణికమైన ఒక త్రైమాసిక పుస్తకాన్ని ప్రచురించడమే గాకుండా, పౌర ఉద్యోగులకు [కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులకు చెందిన వివిధ అధికారులకు] ఎన్నో శిక్షణా కార్యక్రమాలను గూడా ఈ సంస్థ చేపట్టింది. లాల్‌బహదూర్‌శాస్త్రి జాతీయ పరిపాలనా అకాడమి, ముస్సోరిలోనూ, హైదరాబాద్‌లోనున్న జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ వంటి సంస్థలు తమ శిక్షణా కార్యక్రమాలు, ప్రచురణల ద్వారా ప్రభుత్వపాలనా శాస్త్ర అధ్యయానికి ముఖ్యంగా అనువర్తిత పాలనా విషయాలకు సంబంధించి ఎంతో కృషి చేస్తున్నాయి. ఈ విధంగా ప్రభుత్వ పాలనా శాస్త్రం బాల్యదశ దాటి యౌవన ప్రాయంలో అడుగుపెట్టి ముందుకు సాగుతోంది. ఇదే కాకుండా పాలనావేత్తలు, పరిపాలకుల మధ్య పరస్పర చర్చలు, సంబంధాలు, పెరుగుతున్నాయి. వారు తమతమ అభిప్రాయాలు, అనుభవాలు పరస్పరం చర్చించుకొని, పాలనాశాస్త్ర పురోగతికి ఇంకా కృషి సలుపుతారని ఆశిద్దాం.

BRAOU

### 3.4.1 ఒక ప్రాధాన్యత గల అధ్యయనంగా

ప్రభుత్వపాలన అధ్యయనానికి ఉండవలసిన ప్రాముఖ్యత ఉండనే ఉంది. ఈ శాస్త్రాన్ని క్రమబద్ధంగా అధ్యయనం చేయడంవల్ల, పాలనా యంత్రాంగం చేపట్టే ఎన్నో కార్యకలాపాల గురించి పరిజ్ఞానం కలుగుతుంది. పాలనాకార్య క్రమాలను విజయం చేయడంలో ప్రజలు సహకరించి పాల్గొనడానికి ఈ విధమైన పరిజ్ఞానం తోడ్పడుతుంది.

వర్ధమాన సమాజాలలో ఎన్నోవర్గాల ప్రజల ఉద్ధరణకు, సంక్షేమానికిగాను ప్రభుత్వపాలన చేపట్టి నిర్వర్తిస్తున్న కార్యక్రమాలను గురించి చాలా మందికి సరిగా తెలియదు. ప్రభుత్వపాలనా శాస్త్రఅధ్యయనం ఈ లోటును కొంతవరకు పూర్తిచేస్తుంది. ఇంకా పాలనాసంబంధ ప్రక్రియలు, నియమనిబంధనలతో, జాప్యంతో ప్రజలు ఎంతో విసుగు చెందుతున్నారు. వ్యవస్థీకరణ చట్రాలు, ప్రక్రియల వివరాలు వాటి అంతర్యాలు, న్యాయ ఆర్థిక సంబంధ అవసరాలు, పరిమితులు వంటి విషయాలను అవగాహన చేసుకుంటే ప్రజల్లో ప్రబలిన నైరాశ్యాన్ని కొంతమేరకు తగ్గించవచ్చు. ఇది ప్రభుత్వ పాలనా శాస్త్ర అధ్యయనం ద్వారా సాధ్యమవుతుంది. వర్ధమాన సమాజాలలో ప్రభుత్వపాలనకు సంబంధించిన సాహిత్యం కొరతగూడ వుంది. ఈ దేశాలకు లభ్యమయ్యే ప్రభుత్వ పాలనా సాహిత్యం ఎక్కువగా విదేశీ రచయితలు ఆయాదేశాలలోని పరిస్థితుల ఆధారంగా వ్రాసిన గ్రంథాలతో కూడినదే. దీని అధ్యయనం మూలంగా ఈ శాస్త్రాన్ని ఇంకా బాగా అధ్యయనం చేసి పరిశోధన జరపడానికి ఉత్తేజాన్ని కలిగిస్తుందని చెప్పవచ్చు. ఈ రీత్యా అనువర్తిత పాలనా సంబంధ సాహిత్యం పెరగడమేగాక, పాలనావ్యవస్థలోని అస్తవ్యస్తాలు, లోటుపాట్లుబాగా తెలుసుకొని వాటిని తొలిగించేందుకు పాలనా సంస్కరణలకు దోహదం చేస్తుదని చెప్పవచ్చు.

ప్రభుత్వ పాలనా పరిజ్ఞానం, ఒక విధంగా పాలనపైప్రజల నియంత్రణకు తోడ్పడుతుందని చెప్పవచ్చు. రాజకీయ నాయకులకు, శాసన సభ్యులకు పాలనాయంత్రాంగ పరిజ్ఞానం ప్రభుత్వాధికా-రులపై నియంత్రణ చేయడానికి ఎంతో ఉపయోగిస్తుంది. ఈ విధంగా ప్రజల మొరలు ఆలకించి సరియైన జవాబు చెప్పడానికి ప్రజా సమస్యలపై స్పందించడానికి ప్రజా ప్రతినిధులకు ఈ పాలనా శాస్త్ర పరిజ్ఞానం ఉపయోగపడుతుందని చెప్పవచ్చు. తమతమ పాత్రలను ఎక్కువ సమర్ధవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వోద్యోగులకే దీని పరిజ్ఞానం ఉపయోగిస్తుంది. ఈ శాస్త్ర అధ్యయనం ప్రైవేటు పాలనకు గూడా సహాయకారిగా ఉంటుందని చెప్పవచ్చు. ఎందుకంటే వీటి మధ్య ఎన్నో పోలికలున్నాయి. కార్యనిర్వహణ పద్ధతులను అనుభవవేద్య ప్రయోగాల గందరగోళం, వ్యవహారాల భారినుంచి తప్పించి స్థిరసూత్రాన పునాది నిర్మించడమే పాలనా అధ్యయన లక్ష్యమని వుడ్రోవిల్సన్ వక్కాణించెను. సాధారణంగా అనుసరించే ప్రయత్న-దోషజ్ఞాన పద్ధతి అంటే తప్పుచేసి సరిదిద్దుకొనే పద్ధతికి బదులు కొన్ని స్థిరసూత్రాలను అనుసరించి పాలనా సామర్ధ్యాన్ని మెరుగుపరచవచ్చు.

విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడి, వారిని పరిశోధనకు ప్రోత్సహిచడమే గాకుండా, వారిని ప్రభుత్వోద్యోగాల్లో చేరడానికి తయారుచేయడం కూడా విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో ప్రభుత్వ పాలనా శాస్త్ర అధ్యయన లక్ష్యాలని చెప్పవచ్చు. ఒక శాస్త్ర పురోగతి దాన్ని గట్టిగా శ్రద్ధగా అధ్యయనం చేయడం, పరిశోధించడంపైనే ఆధారపడి ఉంది. వాస్తవంగా, ప్రభుత్వోద్యోగాల్లో ప్రవేశించేవారికి, ముఖ్యంగా ఉన్నత పాలనోద్యోగులకు, ప్రభుత్వపాలనా ప్రాథమికాంశాలు, అవి భారత ప్రభుత్వ పాలనకు ఏ విధంగా అన్వర్తిస్తాయో అందుకు సంబంధించిన విషయ పరిజ్ఞానం తప్పనిసరి చేయవలసి అవసరం ఉందని ఈ సందర్భంలో పేర్కొనాలి.

సమకాలీన నాగరిక సమాజంలో ప్రభుత్వ పాలనను కీలకమైన శాస్త్రంగా ఛార్లెస్ ఎ. బీర్డ్. భావించారు. ఆయన అభిప్రాయంలో "ప్రభుత్వపాలనా విషయం కంటే ప్రాముఖ్యం కలిగిన మరొక విషయం మరేది ఏదీ లేదు. నా దృష్టిలో నాగరికత భవిష్యత్తే, నాగరిక సమాజంలో ప్రభుత్వ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వర్తించడానికి అవసరమైన పాలనా శాస్త్రాన్ని, తత్వాన్ని వృద్ధిచేయడం పైనే ఉంది."

### 3.4.2 ఒక వృత్తిగా

న్యాయ, వైద్య, ఇంజనీరింగ్, అక్కౌంటెన్సీ రంగాల్లో ఇప్పటికే బాగా స్థిరీకరించబడి, గుర్తించబడిన వృత్తులున్నాయి. ప్రభుత్వపాలన కూడా ఇటువంటి వృత్తేనా? ఈ విషయాన్ని పరిశీలించే ముందు

BRAOU

వృత్తంటే ఏమిటో, దాని లక్షణాలేవో తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇతరులకు బోధించడానికి మార్గదర్శికంగా ఉండడానికీ లేదా సలహా లివ్వడానికి ఉపయోగపడే పరిజ్ఞానాన్ని సంపాధిచడానికి పాటుపడడమే వృత్తియని నిర్వచించడం జరిగింది. ఇంకా చెప్పాలంటే ఉపాధికి లేదా ఉద్యోగానికి ఉపయోగపడే అభ్యసనాన్నే వృత్తిగా పేర్కొనవచ్చు. ఒక వృత్తిగా పాలన ముఖ్యలక్షణాలు ఏమనగా:

1. చాలా కాలం నియత విద్యను అభ్యసించడం లేదా శిక్షణ ద్వారా ప్రత్యేక పరిజ్ఞానాన్ని పొందడం,

2. అట్టి పరిజ్ఞానాన్ని ఇతరుల అవసరాలకి వినియోగించాలనే దీక్ష కలిగి ఉండడం,

3. వృత్తిపరమైన బాధ్యత కలిగి ఉండడం,

4. ఉమ్మడి విలువలు వైఖరులు కలిగి ఉండడం,

5. ప్రమాణాలు, ఆచరణలను నిర్ణయించడానికి గాను వృత్తిపరమైన సంస్థ ఆవశ్యకత. వృత్తిని ఆచరించే వారిపై ఆ సంస్థ నియంత్రణ చేయగలగడం,

6. సమర్థత, ప్రవర్తనలకు నిర్ణయ ప్రమాణాలు ఉండడం,

7. వృత్తికి సంబంధించిన విషయాల్లో బోధన, శిక్షణలకు సంబంధించిన పాఠ్యాంశాలను నిర్దేశించడానికి వృత్తిపరమైన సంస్థలు ఉండడం,

8. క్రమబద్ధం చేయబడిన శాస్త్రీయమైన పరిజ్ఞానం ఉండడం.

పై లక్షణాల ఆధారంగా చూస్తే, ప్రభుత్వ పాలన ఇంకా వృత్తిగా ఎదగలేదని చెప్పాలి. దీని అధ్యయనాన్ని వృత్తిపరమైనదిగా రూపొందించడానికి కృషి ఇంకా జరగాల్సి ఉంది. అంటే అందులో కోర్సును పూర్తిచేసినవారు నేరుగా ప్రభుత్వోద్యోగాల్లోని వివిధ స్థాయిలో చేరేటట్లు ఉండాలి. అయితే దీనికంటే ముందు ప్రభుత్వ పాలనారంగాలకు సంబంధించి పరిశోధనా కృషి ఎక్కువచేసి దాని పరిజ్ఞానాన్ని ఇంకా క్రమబద్ధం చేయాల్సి ఉంది. ప్రత్యేక అధ్యయనాలను ఇంకా ఎక్కువ చేయవలసిన అవసరం ఉంది. పాలనా శాస్త్రవేత్తలకు, పరిపాలకులకు మధ్య ఉండే సాన్నిహిత్యం ఇంకా పెరగాలి. ఇరువురు తమ అభిప్రాయాలను, అనుభవాలను తెలియచేసుకొని శాస్త్రసూత్రాలను మలచడానికి కృషి చెయ్యవలసి ఉంది. బ్రిటిష్ పాలకుల ఇండియన్ సివిల్ సర్వీస్ (ICS) ను ఒక వృత్తి పరమైన ఉద్యోగి బృందంగా ఏర్పాటు చేద్దాం అనిసంకల్పించినా, ఈ సర్వీసు ఒక వికాస వర్తనగా, ఆచరణాత్మక కళగానే అభివృద్ధి చెందింది. న్యాయవాద, వైద్య వృత్తులవలె అభివృద్ధి చెందలేదు. అయితే కొన్ని అనుకూల ధోరణులు ఈ మధ్య కన్పిస్తున్నాయి. ఉదాహరణకు ప్రభుత్వ పాలన మేనేజిమెంటుకు సంబంధించి వివిధ శిక్షణా శిబిరాలు, కోర్సులు ఏర్పాటవటం, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ వంటి వృత్తిపరమైన సంస్థల పెరుగుదల అనువర్తిత ప్రభుత్వపాలనకు సంబంధించిన పరిశోధనా ఉత్పాదితము పెరుగుదల మొదలైనవి ప్రభుత్వ పాలన ఒక వృత్తిగా మారడానికి ఎంతోకాలం పట్టదని చెప్పవచ్చు.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి — అభ్యాసం 4

1 ఒక అధ్యయన విషయంగా భారతదేశంలో ప్రభుత్వ పాలనా శాస్త్ర పరిణామాన్ని తెలపండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

2 ప్రభుత్వపాలన అధ్యయన ప్రాధాన్యతను వివరించండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

3. "ప్రభుత్వపాలనా శాస్త్రం ఇంకా ఒక వృత్తిగా రూపొందలేదు" వ్యాఖ్యానించండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 3.5 సారాంశం

ఆర్థికంగా వెనుకబడి ఉండటం వివిధ దశలలో అభివృద్ధి చెందుతున్న వర్ధమాన, అభివృద్ధి చెందుతున్న సమాజాల ఉమ్మడి అంశం. సాంఘిక న్యాయంతో బాటు ఆర్థికాభివృద్ధిని శీఘ్రంగా సాధించడమే ఈ దేశాల్లో ప్రభుత్వ పాలన ఎదుర్కొంటున్న సవాలు. కోరుకున్న మార్పులు సాధించడానికి పాలనా వ్యవస్థ ముఖ్యంగా పాలనాధికారులు వివిధ పాత్రలను పోషించవలసి ఉంటుంది గనుక పాలనా ప్రాముఖ్యాన్ని గురించి చెప్పవలసి వుంటుంది. ఈ దేశాల్లో పాలనా వ్యవస్థలో సంస్కరణలు చేసి దాన్ని పునర్నిర్మించవలసిన ఆవశ్యకత ఉంది. ఆధునిక కాలంలో మానవాళి సంక్షేమమే ఆదర్శంగా పెట్టుకొని కృషిచేసే ప్రభుత్వపాలన గొప్ప సృజనాత్మక శక్తి అని చెప్పవచ్చు. ఈ విధంగా కాకుండా పరిజ్ఞాన సంబంధ పునాదివల్ల ప్రభుత్వ పాలన ఇతోధిక ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. ప్రభుత్వపాలనా పరిశోధన పెరుగుతోంది. ప్రభుత్వ పాలనా అధ్యనం ప్రభుత్వోద్యోగులకు, శాసన సభ్యులకు, సామాన్య పౌరులకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ఇంకా ఖచ్చితమైన 'వృత్తి' కాకున్నా వృత్తిగామారే దశలోకి ప్రవేశిస్తున్నట్లుగా చెప్పవచ్చు.

B R A O U

## 3.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

1 అభివృద్ధి చెందుతున్న సమాజాల ప్రధాన లక్ష్యాలు ఏవనగా:
(అ) ఆర్థికాభివృద్ధిని సాధించడం, (ఆ) అసమానతలను తొలగించడం, (ఇ) సాంఘిక న్యాయం చేకూర్చడం.

### అభ్యాసం 2

1 అభివృద్ధి చెందుతున్న భారతదేశంలాంటి సమాజాలలో ప్రభుత్వపాలన లక్షణాలు ఏవనగా:

(1) పాలనపై భారం అధికంగా ఉండటం,

(2) ఉద్యోగుల సంఖ్య తక్కువగా ఉండటం,

(3) ఆచరణ, ఆశయానికి మధ్య అగాధం ఉండటం,

(4) ఉద్యోగిబృంద పద్ధతులలో సీనియారిటికి ప్రాధాన్యత నివ్వడం,

(5) యోగ్యతకు తగిన గుర్తింపు లేక పోవడం,

(6) శిక్షణ పొందిన ఉద్యోగుల కొరత,

(7) పాలనలో సాధారణోద్యోగుల(Generalists) ప్రాబల్యం అధికంగా ఉండటం,

(8) పాలనలో కేంద్రీకరణ ధోరణులు అధికంగా ఉండటం,

(9) పాలనలో రాజకీయ జోక్యం ఉండటం,

(10) విశృంఖలంగా పెరిగే అవినీతి,

(11) ఉద్యోగి సర్వీసులను సమాంతరంగా వర్గీకరించడం,

(12) పాలనా వ్యవహారాలు పరాయి భాషలోనడపడం,

(13) ఉద్యోగులు చాలా వరకు పట్టణవాసులై ఉండటం.

**అభ్యాసం 3**

1 జవాబు కోసం 3.2 చదవండి

2 పాలనాకార్యకలాపాలు పెరగడానికి గల కారణాలలో :

(అ) పారిశ్రామిక విప్లవం,
(ఆ) శాస్త్రసాంకేతిక రంగాలలో ప్రగతి సాధించడం,
(ఇ) సంక్షేమ, ప్రజాస్వామ్యభావనలకు కట్టుబడి ఉండటం,
(ఈ) ప్రగతిపాలకుల ఆవశ్యకత,

3 జవాబు కోసం 3.3.5 చూడండి

**అభ్యాసం 4**

1 జవాబుకోసం 3.4.1 చూడండి

2 ప్రభుత్వ పాలన ప్రజలలో అవగాహనను కలుగచేస్తుంది. పాలనా పరిజ్ఞానానికి సంబంధించిన అవగాహన ప్రజలలో లేనియెడల తమ ప్రయోజనాలకోసం ఉద్దేశించిన కార్యక్రమాలు సఫలం కావు. కాబట్టి ప్రభుత్వ పాలన అధ్యయనం వల్ల పాలన పై నియంత్రణ కలిగి ఉండటానికి సాధ్యమవుతుంది.

3 జవాబుకోసం 3.4.2 చూడండి

## 3.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయుండి

1. వర్ధమాన సమాజాల లేక అభివృద్ధి చెందుతున్న సమాజాల పాలన విశేష లక్షణాలేవోతెల్పండి.
2. అభివృద్ధిచెందుతున్న దేశాలలో ప్రభుత్వ పాలనా ప్రాముఖ్యాన్ని, విశదీకరించండి
3. ప్రభుత్వ పాలనాశాస్త్ర అధ్యయనం వల్ల కలిగే ప్రయోజనాలేవి.

### II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయుండి

1. ఒక వృత్తిగా ప్రభుత్వపాలన ప్రాధాన్యతను వివరించండి.
2. ప్రభుత్వపాలన అధ్యయనం వల్ల ప్రయోజన మేమి?

BRAOU

## 3.8 సంప్రదింపు గ్రంథాలు


| | | |
|---|---|---|
| 1. Mohit Bhattacharya | : | Public Administration |
| 2 M.P. Sharma & Sadhana | : | Public Administration: Theory and Practice |
| 3. Avasthi & Maheswari | : | Public Administration |


రచయిత: పి. కృష్ణమూర్తి

BRAOU

# ఖండం 2

## ప్రభుత్వపాలనాశాస్త్రం - వివిధ దృక్పథాలు

ఈ ఖండంలో ఏడు భాగాలున్నాయి. ఇది ముఖ్యంగా ప్రభుత్వపాలనకు సంబంధించిని వివిధ దృక్పథాలను చర్చించడంపై దృష్టి కేంద్రీకరిస్తుంది. ఇందులోని సాంప్రదాయిక దృక్పథం వ్యవస్థ నిర్మితిపై దృష్టి కేంద్రీకరిస్తే, మానవ సంబంధాలు దృక్పథం వ్యవస్థ అంతర్గత సంబంధాలు అంటే లాంచన ప్రాయం కాని సంబంధాలపై, ప్రవర్తన దృక్పథం వ్యవస్థలోని వ్యక్తుల ప్రవర్తనలు, ఆజ్ఞలు ఒప్పుకునే సందర్భాలపై దృష్టి కేంద్రీకరిస్తాయి. ఆవరణ దృక్పథం పాలనపై పరిసరాలు ఎలా ప్రభావం కలిగి ఉంటాయి అనేది పరిశీలిస్తుంది. పాలనలో సార్వజనీకతను కల్పించి, మూడవ ప్రపంచ దేశాల కాలపరిస్థితులకు అనుగుణమైన పాలనానమూనాలను, పద్ధతులను రూపొందించుటకు తులనాత్మక దృక్పథం ప్రయత్నిస్తుంది. ప్రగతి దృక్పథం అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రగతి సాధనకు గల అడ్డంకులను చర్చిస్తుంది. చివరి భాగమైన సామాజిక మానసిక దృక్పథం వ్యవస్థలోని వ్యక్తులు ఎట్టి పరిస్థితులలో పనిచేయడానికి సిద్ధంగా ఉంటారు? వారి కోరికలు, మానసికాంశాలు ఎలా ఉంటాయినేది పరిశీలిస్తుంది. ఆవిధంగా ఈ ఖండంలో వ్యవస్థ అంతర్గత విషయాలకు సంబంధించిన, వివిధ దృక్పథాలపై దృష్టికేంద్రీకరింపబడింది.

BRAOU

BRAOU

# భాగం-4 : సాంప్రదాయిక దృక్పథం

విషయక్రమం


4.0 లక్ష్యాలు
4.1 పరిచయం
4.2 పరిణామం
4.3 వ్యవస్థ నియమాలు
4.3.1 వ్యవస్థ నిర్మాణ ప్రాధాన్యత
4.3.2 అనుభవం సార్వజనీనత
4.3.3 పరిశీలనల శాస్త్రీయ ప్రయోజనం
4.4 విమర్శనాత్మక పరిశీలన
4.4.1 సూత్రాలలో సందిగ్ధత
4.4.2 శాస్త్రీయ ప్రయోజన లోపం
4.4.3 భవిష్యత్తును తెలిపే సామర్థ్యలోపం
4.4.4 యాంత్రిక దృక్పథం కలిగిఉండుట
4.4.5 పెట్టుబడి దారీ విధానానికి అనుకూలత
4.4.6 నిర్వహణ అనుకూలవైఖరి
4.4.7 తాత్వికత లోపించడం
4.5 సారాంశం
4.6 మీ అవగాహనను పరీక్షించుకోండి--జవాబులు
4.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు
4.8 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 4.0 లక్ష్యాలు

ప్రభుత్వపాలనా శాస్త్ర వివిధ దృక్పథాలలో ఒకటైన సాంప్రదాయిక దృక్పథం ప్రధాన భావనలను ఈ భాగం వివరిస్తుంది. ఇది చదివితే మీరు క్రింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- సాంప్రదాయిక దృక్పథం పరిణామం,
- సాంప్రదాయిక దృక్పథం ప్రధాన భావనలు,
- ఈ దృక్పథం పై గల ప్రధాన విమర్శ,
- ఈ దృక్పథం ప్రయోజనం.

## 4.1 పరిచయం

ప్రతి మానవ వ్యవస్థ ఒక లక్ష్యాన్ని కలిగి ఉంటుంది. ఒక లక్ష్యసాధనకోసం కొంత మంది వ్యక్తులు సమిష్టిగా పనిచేయుటమనేది వ్యవస్థలు అవిర్భవించడానికి దోహదం చేస్తుంది. ఉర్విక్ అభిప్రాయం ప్రకారం, "ఒక లక్ష్యానికి అవసరమయ్యే కార్యకలాపాలను నిర్ణయించు కొని, వాటిని విభజించి వివిధ వ్యక్తులకు అప్పగించడమే" వ్యవస్థ. ఒక పనిని ఒకే వ్యక్తి మొదటి నుండి చివర వరకు

చేయగల్గినట్లయితే వ్యవస్థ యొక్క అవసరమేర్పడేది కాదు. మానవ చరిత్ర ఆహారము పోగుచేసుకొనే దశలను అధిగమించ వలసి వచ్చింది. ప్రారంభ దశలలో జీవితం సామాన్యంగా ఉండి మానవుడు కేవలం తన మనుగడకోసమే పోరాటం సాగించేవాడు. అలాంటి పరిస్థితులలో అతని జీవితానికి చెప్ప కోదగ్గ ఆశలు, ఆశయాలేవి ఉండేవికావు. ఆదశలో వ్యవస్థలు కూడా సాధారణ స్థాయిలో ఉండెడివి. పారిశ్రామిక విప్లవం సంక్లిష్టమైన వ్యవస్థలకు నాంది పలికాయి. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాభివృద్ధి ద్వారా ఉత్పత్తిని అధికం చేయాలనే వివిధ అంశాలు కలిగిన లక్ష్యాలతో ఈ సంక్లిష్టత ప్రారంభమైంది. ఉత్పత్తిలో పెరుగుదల మానవ విలువలలో మార్పును తీసుకురావడమే కాకుండా కొత్తరకమైన సంక్షోభ పరిస్థితులను దాటి వ్యవస్థస్వరూప స్వభావం ఈ స్థాయికి చేరుకుంది. ఈ పరిస్థితే వ్యవస్థ వివరణాత్మకమైన అధ్యయనాలకు దారితీసింది. ఈ అధ్యయనాల ద్వారా వ్యవస్థ గురించి ఇంకా విశదంగా తెలుసుకోవడానికేగాక, నిర్ణయించిన లక్ష్యాలను సాధించడానికి విజ్ఞానాన్ని సరియైన పంథాలో ఉపయోగించుకుని సక్రమమైన వ్యవస్థలను రూపొందించుకోవడానికి కూడా వీలుగలుగుతుంది.

వ్యవస్థల గురించి ఒక క్రమబద్ధమైన, శాస్త్రీయమైన అధ్యయనం 20వ శతాబ్దపు ఆరంభంలోనే జరిగినట్లు చెప్పవచ్చును. టేలర్ శాస్త్రీయ నిర్వహణపై జరిపిన ఎన్నో అధ్యయనాలు పనిని క్రమబద్ధంగా అర్థం చేసుకోవడానికి మార్గదర్శకమైనవని చెప్పడంలో సందేహంలేదు. టేలర్ మరియు ఫేయల్‌లు కొన్ని వ్యవస్థాపూర్వక ప్రతిపాదనలను రూపొందించడంలో దాదాపు మొదటి వారనే చెప్పవచ్చు. తరువాత వీటిని లూథర్ గల్లిక్, లిండాల్ ఉర్విక్ సాంప్రదాయిక దృక్పథంతో కూడిన వ్యవస్థ అధ్యయానికి ప్రాతిపదికగా వున్న సూత్రాలను వృద్ధిపరిచారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

(1) లూథర్ గల్లిక్ ప్రకారం వ్యవస్థ అంటే ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 4.2 సిద్ధాంత పరిణామం

సాంప్రదాయిక సిద్ధాంతం ప్రధానంగా మిలిటరీ, పారిశ్రామిక వ్యవస్థల అనుభవాన్ని ఆధారంగా తీసుకొని రూపొందించబడింది. ఈ సిద్ధాంతం 1930 సంవత్సర ప్రాంతంలో ఒక నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకొంది. ఈ కాలంలోనే ప్రారిశ్రామిక విప్లవం సంభవించింది. ఈ రెండు కారణాలే కాకుండా ప్రపంచ ఆర్థిక రంగంలో అమెరికా గొప్ప ఆర్థిక స్థోమత కలిగి ఒక ప్రపంచశక్తిగా ఏర్పడటం కూడా ముఖ్యమైన పరిణామంగా చెప్పవచ్చు. ఉత్పత్తిశక్తుల పూర్తి స్వేచ్ఛపై ఆధారపడి ఉన్న పెట్టుబడిదారి విధానం బలిష్టం కావడం మొదలైంది. ఈ పెట్టుబడిదారీ వ్యవస్థయొక్క అవసరాలు, దాని సంక్లిష్ట వ్యవస్థలు, వ్యవస్థా సూత్రాలపై చర్చను లేవనెత్తడానికి బలమైన ప్రోత్సాహకాలుగా పని చేసినాయి.

సాంప్రదాయిక దృక్పథం ప్రధానంగా ఒక వ్యవస్థ యొక్క నిర్మాణంపై శ్రద్ధ వహిస్తుంది. ఒక వ్యవస్థలో పనిచేసే వ్యక్తులకు కొంతపనిని అప్పగించి వారిమధ్య లాంఛన ప్రాయమైన సంబంధాలను కలిగించే ప్రక్రియనే నిర్మాణము అంటారు. సాంప్రదాయిక దృక్పథం ప్రకారము ఒక వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయడం అనేది అందులో పనిచేసే వ్యక్తులు ఏర్పాటు చేసుకొని, అచరిస్తున్న నిర్మాణ పద్ధతులపై ఆధారపడి ఉంటుంది. ఉర్విక్ నిర్మాణము యొక్క అవసరాన్ని గురించి చెపుతూ "నిర్మాణము లేకుండా ఒక పనిని ప్రారంభించడం సమంజసం కాదు. ఎందుకనగా, ఒక మంచి ఇంజనీరింగ్ కార్యక్రమనిర్వహణకు నమూనా ముందు తయారుచేయబడుతుంది. అదే విధంగా ఒక మంచి సామాజిక లక్ష్యనిర్వహణకు కూడా నమూనా ముందు తయారుచేయవలెనని అన్నాడు. అంతే

కాకుండా, " ఏ పదవికి అంటియున్న బాధ్యతలు, సంబంధాలు; ఆ పదవిపై వెచ్చించే పెట్టుబడికి ఆశిస్తున్న ప్రతిఫలం వీటన్నిటి గురించి సరియైన అవగాహన లేకుండానే ఏ వ్యక్తిని కూడా ఒక పెద్దవేతనం గల పదవికి ఎంపిక చేయుడం సహేతుకమైనది కాదని" కూడా అన్నాడు. "ఒక విలువైన యంత్రాన్ని ఎక్కడ అమర్చాలో తెలియకుండానే దానిని కొనడానికి ప్రయత్నించడం తెలివి తక్కువ పని" అని అతడు చెప్పినాడు. కావున మంచి వ్యవస్థల నిర్మాణానికి తోడ్పడగలిగే కొన్ని సూత్రాలను రూపొందించడమనేది ముఖ్యాన్వేషణ. ఈ సూత్రాలు వ్యవస్థ నిర్మాణానికి కావలసిన పరిజ్ఞానాన్ని అందజేయడమే కాకుండా వ్యవస్థ నిర్ణయించుకొన్న లక్ష్యాలను సాధించుటలో, దాని శక్తి–సామర్థ్యాలను తెలియ పర్చే సాధనంగా కూడా పనిచేస్తాయి. ఈ సూత్రాలను మొట్టమొదటిసారిగా క్రమబద్ధంగా అభివృద్ధిపరచి లూథర్ గల్లిక్, ఉర్విక్‌ల సంపాదకత్వంలో వెలువడిన "పేపర్స్ ఆన్ సైన్స్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్" అనే పుస్తకంలో పొందుపరిచారు.

ఏ కారణము వలన మానవులు వ్యవస్థను నెలకొల్పవలసి వచ్చిందనేది తెలుసు కోవడమే ఈ వ్యాసాలలో చేసిన ప్రధానమైన కృషి. లూథర్ గల్లిక్ " పని విభజనయే వ్యవస్థ ఆవిర్భవించడానికి ప్రధానకారణమని" వాదించాడు. ప్రతి భారీతరహా లేదా సంక్లిష్టవ్యాపార సంస్థ పని సక్రమంగా జరగాలంటే చాలా మంది మనుష్యుల అవసరం ఏర్పడుతుంది. ఈ విధంగా చాలామంది మనుష్యులు కలిసి పనిచేసేటప్పుడు, ఈ వ్యక్తుల మధ్య పని విభజన జరిగేటప్పుడు సరియైన ఫలితాలను పొందుటకు సాధ్యమవుతుందని అతడు చెప్పినాడు. అతని పరిశీలన ప్రకారం "పనివిభజనయే వ్యవస్థకు మూలాధారం, వాస్తవంగా పని విభజనకోసమే వ్యవస్థ ఏర్పడింది." పనినంతా ఒకే వ్యక్తి చేయలేని కారణంగా దానిని విభజించవలసిన అవసరం ఏర్పడి, ఆ పని విభజనయే వ్యవస్థ ఆవిర్భవించుటకు కారణమైందని గల్లిక్ అభిప్రాయబడ్డాడు.

### మీ అవగాహనను పరీక్షించుకోండి—అభ్యాసం 2

1. పని విభజన వ్యవస్థల ఆవిర్భావానికి ప్రధాన కారణమని చెప్పింది ఎవరు?

   (అ) లిండాల్ ఉర్విక్

   (ఆ) మాక్స్ వెబర్

   (ఇ) లూథర్ గల్లిక్

2. సాంప్రదాయిక దృక్పథం యొక్క ప్రధాన ప్రమేయాలు ఏమిటి.

   ..................................................................................................

   ..................................................................................................

   ..................................................................................................

   ..................................................................................................

## 4.3 వ్యవస్థ నియమాలు

మూని, లూథర్ గల్లిక్ వాదనకు భిన్నంగా, "పేపర్స్ ఆన్ సైన్స్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్" అనే పుస్తకంలో పొందుపరచిన తన వ్యాసంలో ఏ మానవ వ్యవస్థలలోనైనా సమన్వయమనేది మూలాధారమైన సూత్రమని పేర్కొన్నాడు. మూనీ మానవులు కలిసి చేసే ప్రతి పనిలో వ్యవస్థ మరియు దాని సూత్రాలు ఇమిడి ఉంటాయని అన్నాడు. ఇద్దరు వ్యక్తులు చేసే పనిలో కూడా ఇది ఇమిడి ఉంటుందన్నాడు. ఉదాహరణకు ఇద్దరు వ్యక్తులు కలిసి ఒక బండను లేపడం ప్రారంభించినట్లయితే ఒకరు పని ప్రారంభించడానికి సంజ్ఞచేస్తే, ఇంకొకరు దానిని అనుసరించవలసి ఉంటుంది. ఈ విధంగా ఇద్దరు వ్యక్తులు చేసే ఒక చిన్న పనిలో కూడా వ్యవస్థ అనేది ఉన్నట్లు తెలుస్తుంది. ఈ కలిసి పనిచేసే చర్యలోనే ఒక నిర్ణీత లక్ష్యంకోసం మానవ వ్యవస్థ ఏర్పడిందనే వాస్తవం మనకు



B R A O U

తెలుస్తుంది. లక్ష్య సాధనకోసం అవసరమగు సూత్రాలలో వ్యవస్థ యొక్క ప్రధానమైన సూత్రాలను తెలుసుకొనడం జరిగింది. ఉదాహరణకు బండను ఎత్తే కార్యక్రమంలో ఇద్దరు వ్యక్తులు దానిని ఒకేసారి ఎత్తవలసి వుంటుంది. ఈ ఇద్దరు తమ ప్రయత్నాన్ని కలిపి చేయనట్లయితే తాము పెట్టుకున్న లక్ష్యాన్ని సాధింపలేరు. దీన్ని బట్టి మనకు సమన్వయమే వ్యవస్థ యొక్క మొదటి సూత్రంగా తెలుస్తుంది.

ఈ చర్చ ద్వారా పని విభజన, సమన్వయం వ్యవస్థ ప్రధాన సూత్రాలుగా తెలుస్తుంది. ఈ రెండు ముఖ్యమైన సూత్రలే కాకుండా, సాంప్రదాయిక దృక్పథంలో ఇంకా కొన్ని సూత్రలను పేర్కొనడం జరిగింది. వీటిలో కొన్నింటిని టేలర్ మరియు ఫేయల్ లు రూపొందించగా, లూథర్ గల్లిక్ మరియు ఉర్విక్ లు వాటిని వివరంగా చర్చించారు. సాంప్రదాయిక దృక్పథంలో రూపొందించిన సూత్రాలు ఇవి: క్రమానుగత శ్రేణి, ఆజ్ఞ ఏకత్వం, నియంత్రణావధి, శాఖీయ వ్యవస్థీకరణ ఆధారాలు, లైన్ మరియు స్టాఫ్, వికేంద్రీకరణ మొదలగునవి. ఈ సూత్రాల ద్వారా వ్యవస్థలోని వివిధ స్థాయిలలో పనిచేసే ఉద్యోగుల మధ్య సంబంధాలను కల్పించే వీలు కలుగుతుందని భావించబడింది. అంతేగాక, ఈసూత్రలు ఉద్యోగుల శారీరక, మానసిక పరిమితులను కూడా పరిగణలోనికి తీసుకొంటాయి.

వ్యవస్థ సామర్థ్య స్థాయిని పెంపొందించడమే ప్రతి సూత్రం యొక్క ప్రధాన ఉద్దేశం. దీనికోసం వ్యక్తులను వ్యవస్థీకరించవలసిన అవసరం ఏర్పడింది. ఈ ప్రవృత్తిలో 'క్రమానుగత శ్రేణి' అను సూత్రం వ్యక్తులను వివిధ స్థాయిలలో నిర్ణయించడమే కాకుండా వ్యవస్థలో ఒక వ్యక్తి స్థానాన్ని, అతని నేర్పరితనాన్ని బట్టి పనిని వివిధ వ్యక్తుల మధ్యన విభజించడంలో ఈ సూత్రాలు తోడ్పడతాయి. వ్యవస్థలో ప్రత్యేకీకరణ ఎక్కువ కల్గిఉన్నవారు ఉన్నతస్థానాలను, తక్కువ ప్రత్యేకీకరణఉన్నవారు క్రింది స్థానాలను పొందడం జరుగుతుంది. క్రమానుగతశ్రేణి అను సూత్రం పనివిభజన ఆధారంగా ప్రారంభంకావడమే కాకుండా వ్యవస్థలో పనిచేసే వివిధ వ్యక్తుల మధ్య సమర్థవంతమైన సంబంధాల ఆవశ్యకతనుండి కూడా ప్రారంభమవుతుందని చెప్పవచ్చు. 'నియంత్రణావధి' అను సూత్రం, మానవ స్వభావం యొక్క పరిధులపై ఆధారపడి వున్నది. లూథర్ గల్లిక్ తెలియపర్చినట్లుగా, ఏ విధంగానైతే ఒక వ్యక్తి సంగీతపు సాధనం మీద తన చేతిని కొంత వరకు మాత్రమే ఆడించగలడో, అదే విధంగా మానవుని మెదడు, అతని శారీరకశక్తి అతని అజమాయిషిలో నిర్వహింపబడుతున్న కొన్ని కార్యకలాపాలను (సంబంధాలను) మాత్రమే చూడగలవు. ... అతడు ఇంకా ఈ విధంగా తెలియపర్చినాడు. "నియంత్రణ పరిధి అనేది విజ్ఞాన పరిధికి సంబంధించినదే అయినప్పటికీ, కాలము, శక్తి యొక్క పరిధులు కూడా నియంత్రణా పరిధిని ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. అందువలన, ఏ సంస్థకార్య నిర్వాహకుడైనా వ్యక్తిగతంగా కొంతమందిని మాత్రమే అజమాయిషీ చేయగలడు. మిగిలిన వారిని అజమాయిషీ చేయుటకు తన క్రింద పనిచేస్తున్న వారిపై ఆధారపడవలసి వస్తుందని" గల్లిక్ అభిప్రాయపడినాడు. అదే విధంగా పలురకాలైన ఆజ్ఞలవల్లక పనిజరగక పోవడమేగాక, గందరగోళం ఏర్పడుతుందని 'ఆజ్ఞ ఏకత్వ' మను సూత్రం విశదపరుస్తుంది. లూథర్ గల్లిక్ చెప్పినట్లు "ఒక వ్యక్తి ఏకకాలంలో ఇద్దరు యజమానులకు సేవ చేయలేడు" అతడు ఈ సూత్రాన్ని గూర్చి తెలియపరుస్తు ఇలా అన్నాడు. "ఒక పనివాడు చాలామంది పర్యవేక్షకుల ఆజ్ఞలను పాటించవలసివస్తే అతడు గందరగోళంలో పడడమే కాకుండా, అసమర్థుడుగా మరియు భాధ్యతారహితంగా తయారవుతాడు. కాని ఒక పనివాడు ఒకే పర్యవేక్షకుని ఆజ్ఞలకు పరిమితుడైతే అతడు పద్ధతి ప్రకారంగా ఆజ్ఞ--ఏకత్వం, ఆజ్ఞలను పాటించే వారికి సంబంధించినదేకాని ఆజ్ఞలను జారీచేసే వారికి సంబంధించిందికాదు."

సాంప్రదాయిక సిద్ధాంతము మూడు ప్రధాన విషయాలపై ఆధారపడి ఉన్నట్లు పై చర్చద్వారా విశదమౌతుంది. అవి : 1. వ్యవస్థ నిర్మాణ ప్రాధాన్యత; 2. అనుభవం సార్వజనీనత; 3 పరిశీలనల శాస్త్రీయ ప్రయోజనం.

## 4.3.1 వ్యవస్థ నిర్మాణ ప్రాధాన్యత

ఒక మానవ సమూహం యొక్క సామర్థ్యం వారు పనిచేసే వ్యవస్థపై ఆధారపడి ఉంటుందనే భావనపై సాంప్రదాయ సిద్ధాంతం దృష్టిని కేంద్రీకరిస్తుంది. ఏ సామూహిక కృషికైనా నిర్మాణమే ఆధారమని ఈ సిద్ధాంతికుల భావన. వ్యవస్థ నిర్మాణానికి మానవస్వభాంలో గల భిన్నత్వాన్ని తగ్గించ



BRAOU

గలశక్తి ఉండడమేగాక వ్యవస్థ అవసరాలకు, ఆశయాలకు తగినట్లుగా వ్యక్తిని మలచుకొనే శక్తికూడా ఉందని వారు భావించారు. వ్యక్తి తనంతట తాను వ్యవస్థ అవసరాలకు, ఆశయాలకు కట్టుబడి వాటికి అనుగుణంగా నడుచుకుంటాడని వీరి నమ్మకం. అందుకోసం, వ్యక్తిని వ్యవస్థ ఆశయాలకు అనుగుణంగా నడుచుకొనేటట్లు చేసేశక్తి కలిగిన నియమనిబంధనలు రూపొందించడం జరిగింది. ఉర్విక్ పరిశీలన ప్రకారం, "నిర్మాణం లేకపోవడం నిర్హేతుకమైనది, క్రూరమైనది, వృధా అయినటు వంటిది, అసమర్ధమైనది." నిర్మాణము లేకుండా ఏ వ్యవస్థ గురించి కూడా తెలిసికోవడం సాధ్యం కాదు. కావున నిర్మాణం లేకపోవడం నిర్హేతుకం. నిర్మాణం లేక పోవడం వలన వ్యవస్థలో పనిచేసే వారే ఇబ్బందులకు గురవుతారు. కావున ఇది క్రూరమైనది. ఉద్యోగి నిర్వహించవలసిన విధులగూర్చి యజమాని సరియైన అవగాహన లేనప్పుడు, అతని అస్పష్టమైన ఊహలకు తగిన ఫలితాలు రానప్పుడు అతడు ఉద్యోగిని నిందించే అవకాశం ఉంది. విధుల ప్రత్యేకీకరణ ప్రకారం పనులను రూపొందించక కొత్తగా చేరిన వారికి శిక్షణ ఇవ్వడం సాధ్యపడదు. కనుక వృధా అయినటువంటిది. అంతేకాకుండా పనిని, వ్యక్తులను సరిగా వ్యవస్థీకరించనప్పుడు అనవసరమైన చర్చలతో ఎంతో సమయం వృధా అవుతుంది. ఒక వేళ ఏదేని వ్యవస్థ సూత్రాల ఆధారంగా ఏర్పడనట్లయితే నిర్వాహకులు వ్యక్తుల వ్యక్తిత్వాల మీద తప్ప ఆధారపడడానికి ఏమీ ఉండదు. కనుక ఇది అసమర్ధమైనది. వ్యవస్థలోని వ్యక్తులందరు అర్థం చేసుకొని, ఆధారపడగల సూత్రాలు లేనంతవరకు వ్యవస్థలో అవాంఛనీయమైన పద్ధతులెన్నో చోటుచేసుకొంటాయి.

### 4.3.2 అనుభవం సార్వజనీనత

ఈ సూత్రాలకు సర్వజన అంగీకారము ఉందనే నమ్మకమే సాంప్రదాయిక దృక్పథానికి సైద్ధాంతిక హోదాకలదను వాదనకు దారితీసింది. మూనీ పరిశీలన ప్రకారం అన్ని రంగాల మాదిరిగానే పారిశ్రామిక వ్యవస్థలో కూడా సూత్రాలేమీలేవు. అయితే పురాతనమైన నమూనాలోగల వ్యవస్థాసూత్రాలను పారిశ్రామిక నిర్వాహకులు అరువుతెచ్చుకొన్నారని భావించడం పొరపాటు. అతడు దీనిని గురించి నొక్కి చెప్తూ, "ఒక సూత్రం వాస్తవంగా సూత్రమే అయినట్లయితే దానికి సార్వజనీనత ఉంటుంది. కావున సార్వజనీనత కల్గిన సూత్రాన్ని అరువుతెచ్చుకోవడమనేది ఉండదు. ఇది కేవలం మనకు దాన్ని ఏ పేరుతో పిలవాలనిపిస్తే ఆ పద్ధతిలో ప్రయోగించడమే అవుతుందని" కూడా అన్నాడు. సాంప్రదాయిక దృక్పథం సాంస్కృతిక, రాజకీయ, సామాజిక మరియు చారిత్రక అంశాలను ఆలోచనలోనికి తీసుకొనకపోవడానికి గల కారణాలలో ఇది కూడా ఒక కారణమై ఉండవచ్చును. ఒక వేళ నిర్మాణం సంస్కృతికి లోబడనిదైనప్పుడు ఈ సూత్రాలను ఒక వ్యవస్థ నుండి మరొక వ్యవస్థకు అనుగుణంగా మలచుకోవలసిన అవసరమేర్పడుతుంది. ఇలాగాక సంప్రదాయ దృక్పథకం, వ్యవస్థ నిర్మాణములో గల ప్రవృత్తులు దాని నడవడిలో మార్పురాకుండా, ఎప్పుడూ ఒకే మాదిరిగా వుంటాయనే ఉద్దేశ్యంతో సూత్రాలను రూపొందించి, వాటికి సార్వజనీనత కలదని భావించింది. అంతేగాక, వ్యవస్థలోని ఒక నిర్ణీతమైన భాగాన్ని దాని పరిసరాల సంబంధం నుండి విడదీసి సర్వజనులు ఉపయోగించుకొనే విధంగా అభివృద్ధి పరచుకోవచ్చుని భావించబడింది. ఈ దృక్పథాన్ని సమర్థిస్తూ తరచుగా చెప్పుకొనే ఒక ఉదాహరణ, రష్యా పారిశ్రామికాభివృద్ధికి టేలర్ యొక్క శాస్త్రీయ పరమైన కొన్ని పద్ధతులను లెనిన్ బహిరంగంగా ఒప్పుకోవడం. పెట్టుబడిదారి విధానాన్ని అభివృద్ధి పర్చుటకు రూపొందించిన కొన్ని పద్ధతులు కమ్యూనిస్టు సమాజానికి కూడా ఉపయోగపడే విధంగా ఉండడమే ఈ వ్యవస్థా సూత్రాల యొక్క సార్వజనీనతకు, వాటి ఉపయోగానికి ఒక నిదర్శనమని వాదింపబడుతుంది.

### 4.3.3 పరిశీలనల శాస్త్రీయ ప్రయోజనం

మిలిటరీ మరియు పారిశ్రామిక వ్యవస్థలలో గడించిన అనుభవం ఆధారంగా ఈ వ్యవస్థా సూత్రాలను అభివృద్ధిపర్చడం జరిగింది. వివిధ రకాలైన వ్యవస్థలలో విస్తృతమైన అనుభవం ఉన్నవారే ఈ సూత్రాలను ప్రతిపాదించారు. వారు మానవ వ్యవస్థల తీరుతెన్నులను నిశితంగా పరిశీలించిన మీదటే ఈ సూత్రాలను రూపొందించారు. వేరొకరంగా చెప్పాలంటే ఈ సూత్రాలను తాత్విక చింతనల నుండిగాని, ఊహాజనిత జ్ఞానమునుండిగాని రూపొందించబడ్డవిగాక ఎన్నో తీవ్ర వాస్తవిక పరిశీలనల నుండి రూపొందించబడ్డాయి. ఈ అంశాలే వ్యవస్థా సూత్రాలకు కావలసినంత బలాన్ని

చేకూర్చాయి. ఈ విధంగా ఈ సూత్రాలు శాస్త్రీయ ప్రయోజనాన్ని కలిగి ఉన్నాయనే భావనపై సాంప్రదాయిక దృక్పథం ఆధారపడి ఉంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-- అభ్యాసం3**

1. లూథర్ గల్లిక్ ప్రతిపాదించిన వ్యవస్థా నియమాలను జాబితా వేయండి.

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

2. టేలర్, ఫేయల్ ల గూర్చి మీకు తెలిసింది ఏమిటి?

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

3. వ్యవస్థా నిర్మాణ ప్రాధాన్యత ఎట్టిది?

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

BRAOU

## 4.4 విమర్శనాత్మక పరిశీలన

వ్యవస్థా సూత్రాలు పైన చెప్పబడిన విషయాలపై ఆధారపడి ఉన్నప్పటికీ, అవి ఎన్నో విమర్శలకు గురియైనాయి. అంతేకాకుండా వీటిని నిరుపయోగమైన ప్రతిపాదనలుగా పిలువబడ్డాయి. వ్యవస్థ నిర్మాణం నుండి మానవ ప్రవర్తన పైకి దృష్టి మరల్చుటకు కారకుడైన హెర్బర్ట్ సైమన్‌ను ఈ సాంప్రదాయిక దృక్పథ విమర్శకులలో మొదటి వ్యక్తిగా చెప్పవచ్చును. సంప్రదాయ దృక్పథం పై చేసిన ప్రధానమైన విమర్శ ఈ క్రింది అంశాలపై దృష్టిని కేంద్రీకరించినది. అవి: (అ) సూత్రాలలో సందిగ్ధత, (ఆ) శాస్త్రీయ ప్రయోజనం లోపించడం, (ఇ) భవిష్యత్తును తెలియజేయు సమర్థత లేకపోవడం, (ఈ) యాంత్రిక దృక్పథాన్ని కలిగి ఉండడం, (ఉ) పెట్టుబడిదారి విధానానికి అనుకూలత, (ఊ) నిర్వహణ అనుకూల వైఖరి, (ఋ) తాత్వికభావం లోపించడం.

### 4.4.1 సూత్రాలలో సందిగ్ధత

వ్యవస్థా 'సూత్రాలు' గా చెప్పబడే ఈ సూత్రాలలో ఎంతో సందిగ్ధత మరియు యెన్నో వైరుధ్యాలున్నట్లు చెప్పవచ్చును. వాస్తవానికి సైమన్ ఈ ప్రతిపాదనలు సూత్రాలుకావని, అవి కేవలం సామెతలని వాదించినాడు. సైమన్ విమర్శ ముఖ్యంగా ఈ సూత్రాలలోని ఒక సూత్రానికి ఇంకొక సూత్రానికి వైరుధ్యమున్నట్లు ఎవరికైనా తెలుస్తుందని సైమన్ అభిప్రాయపడినాడు. అతని అభిప్రాయం ప్రకారం ఒక సూత్రము ప్రధానంగా సార్వజనీన ప్రయోజనాన్ని కలిగిఉండాలి. ఆవిధం

కాకుండా ఈసూత్రాలు సందర్భోచిత ప్రయోజనాన్ని కలిగిఉన్నాయి. "నియంత్రణావధి చిన్నదిగా ఉండవలెను, కాని వ్యవస్థలోని క్రమానుగత శ్రేణి స్థాయిలసంఖ్య తక్కువగా ఉండవలె" నని సైమన్ తెలియపర్చినాడు. "ఈ రెండు సూత్రాలు– నియంత్రణావధి, క్రమానుగత శ్రేణి జతలుగా కనిపించినప్పటికీ అవి ఖచ్చితంగా వ్యతిరేక ఫలితాలకు దారితీస్తాయని, అన్వయింప జేసుకోవడానికి ఏది ఉపయుక్తమైనది చెప్పే విషయం సిద్ధాంతములో ఏమీలేదని" కూడా అతడు చెప్పినాడు. ఈ సూత్రాల స్వభావంలోనే వ్యతిరేకత ఉండడంవలన విరుద్ధమైన పర్యవసానాలకు దారి తీయడమే కాకుండా పరిస్థితులను మెరుగుపర్చడం కష్టమవుతుంది. ఈ కారణం వల్లనే సైమన్ ఈ సూత్రాలను సామెతలుగా వర్ణించినాడు. సామెతలలో "ఆలశ్యం అమృతం విషం" మరియు "నిదానమే ప్రధానము" అను రెండు సామెతలను తీసుకొన్నప్పుడు ప్రతిసామెతలో కొంత వాస్తవం ఉన్నప్పటికీ, మొదటిది రెండవదానికి పూర్తి విరుద్ధంగా కనబడుతుంది. ప్రతి సామెత పరిస్థితిని బట్టి కొంతవరకు వర్తించవచ్చును. ఒక పనిని అతి తక్కువ సమయంలో నిర్వహించవలసిన పరిస్థితిలో "ఆలస్యం అమృతం విషం" (అంటే ఆలస్యం చేస్తే అమృతం కూడా విషమౌతుంది) అను సామెత కొంత సమంజసంగా కనిపించవచ్చును. అదే విధంగా ఒక పనిని నిర్వహించడానికి కావలసినంత సమయమున్నప్పుడు "నిదానమే ప్రధానమనే" సామెత నిర్వర్తించవచ్చును. అదేవిధంగా ఈ సూత్రాలు కూడా సందర్భానుసార ప్రయోజనాన్ని కల్గి ఉన్నాయేగాని, సార్వజనీన ప్రయోజనాన్ని కలిగి లేవని విమర్శించడం జరిగింది.

### 4.4.2 శాస్త్రీయ ప్రయోజన లోపం

ఈ సూత్రాలలో శాస్త్రీయ ప్రయోజనం లోపించినదని విమర్శించడం జరిగింది. వాస్తవానికి సాంప్రదాయిక దృక్పథంలో ఉపయోగించిన పదాలలో సందిగ్ధత ఉందని సైమన్ తెలియపర్చినాడు. ఒక శాస్త్రం కొన్ని సూత్రాలను అభివృద్ధి పర్చడానికి ముందు అది కొన్ని భావనలను కలిగి ఉండాలని అన్నాడు. అందువలన, సిద్ధాంతానికి అవసరమగు వివరణలను ఆహ్వానించగల కొన్ని భావనలను అభివృద్ధి చేయడమే పాలనా సిద్ధాంతము యొక్క ప్రధాన కర్తవ్యం కావాలి. శాస్త్రీయ ప్రయోజనాన్ని కలిగి ఉండాలంటే, ఇవి ఆచరణ యోగ్యంగా ఉండాలి. "వాటి భావాలు వాస్తవాధారితంగా, పరిశీలించగలవిగా, లేదా సందర్భాలకు సరిపడునట్లుగా ఉండవలెను. ఈ సూత్రాలు వ్యవస్థా పరిస్థితుల పరిశీలనపై ఆధారపడి రూపొందించినట్లుగా లేవనికూడా స్పష్టమౌతున్నది. ఈ సూత్రాలు చూచాయగా ఉన్నాయికాని శాస్త్రీయ ప్రయోజకతను కలిగిలేవు.

### 4.4.3 భవిష్యత్తును తెలియజేయు సమర్థత లేకపోవడం

ఈ సూత్రాలకు శాస్త్రీయ ప్రయోజనం లోపించడంవల్ల వీటికి భవిష్యత్తును తెలియజేయు శక్తి కూడా చాలా తక్కువగా ఉంది. ఒక శాస్త్రీయ సూత్రం కేవలం కార్యకారణ సంబంధాలను తెలియపర్చడమేగాక, భవిష్యత్ పరిణామాలను, ఫలితాలను ఊహించేదిగా ఉండాలి. ఉదాహరణకు. $H_2O$ అను సూత్రం ప్రకారం రెండు అణువులు హైడ్రోజన్ మరియు ఒక అణువు ఆక్సిజన్ కలిసి నీటిని ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏ ప్రదేశంలో, ఏ పరిస్థితులలో చేసినా ఫలితాలు ఒకే విధంగా వస్తాయి. వ్యవస్థా సూత్రాలలో ఈ రకమైన శక్తి లేదు. ఉదాహరణకు, మానవస్వభావం యొక్క పరిధులను గురించి తెలియపరచే సూత్రమైన 'నియంత్రణావధి' ఈ పరిధిని దాటిపోదు. మానవ స్వభావానికి ఉన్న పరిధులు ఏ విధంగా నిర్ణయించాలి? ఈ పరిధులను కొలవడానికి ఏమైనా పద్ధతులున్నాయా? అను ప్రశ్నలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఫలితంగా ఒక వ్యవస్థలోని నియంత్రణావధిని తెలుసుకోవడం చాలా కష్టమౌతుంది. ఈ విధంగా ఈ సిద్ధాంతానికి భవిష్యత్తును తెలియజేయు శక్తి లేదని చెప్పవచ్చును.

### 4.4.4 యాంత్రిక దృక్పథం కల్గి ఉండటం

వ్యవస్థ నిర్మితి అనేది ఒక క్లిష్టమైన కారకమని భావించే విధంగా సాంప్రదాయిక దృక్పథం నిర్మాణము గురించి నొక్కి చెప్పడం జరిగింది. వేరొక రకంగా చెప్పాలంటే వ్యవస్థలను ప్రాణంలేని యంత్రాలుగాను, అందులో పనిచేసే వ్యక్తులను యంత్రభాగాలుగాను పరిగణించారు. వాస్తవంలో మాన

B R A O U

వులు యంత్రపు భాగాలుగా ప్రవర్తించడానికి నిరాకరిస్తారు. మానవ ప్రవర్తన క్లిష్టమైనదేకాకుండావారు, వారి భావాలకు, ఇష్టాయిష్టాలకు, అభిరుచులకు, మరియు కోరికలకు బద్ధులైప్రవర్తిస్తారు. ఇద్దరు వ్యక్తులు ఒకే మాదిరిగా పనిచేయజాలరనేది వేరే చెప్పనక్కరలేదు. ఈ వాస్తవం ద్వారా వ్యవస్థల సాంప్రదాయిక దృక్పథాన్ని వ్యతిరేకించడం జరిగింది. సాధారణ అనుభవాన్ని బట్టి తెలిసేదేమంటే ప్రతి లాంఛన ప్రాయమైన వ్యవస్థలో స్నేహసంబంధాలు, విశ్వాసాలు మొదలైన వాటితో కూడిన లాంఛన ప్రాయంకాని సంబంధాలు కూడా పనిచేస్తాయి. ఈ విధమైన లాంఛన ప్రాయంకాని వ్యవస్థలను నిర్లక్ష్యం చేసిన వారెవ్వరుకూడా సామూహిక కృషి యొక్క భావాన్ని అంచనావేయలేరు.

సైమన్ ఈ విషయం గురించి తెలియపరుస్తూ, వ్యవస్థా ప్రవర్తనలో మానవ విలువలను క్లిష్టమైన అంశంగా పరిశీలించాడు. అతడు వ్యవస్థ నడవడి అంటే నిర్ణయాకరణ అని అన్నాడు. అతని ఉద్దేశం ప్రకారం అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాలలో ఒక సరియైనదాన్ని ఎంపిక చేసుకోవడమే నిర్ణయాకరణ. ప్రతినిర్ణయం ఒక సర్దుబాటు అని కూడా అన్నాడు. నిర్ణయం తీసుకొనే వారి వ్యక్తిగత విలువలపై కూడా ఈ సర్దుబాటు చేసుకోవడం ఆధారపడి ఉంటుంది. అంతేకాకుండా, నిర్ణయమనే భావన ఒక వాస్తవధారిత సిద్ధాంతము కాగలదని సైమన్ భావించినాడు. నిర్ణయమే అధ్యయన లక్ష్యంగా ఉండాలికాని, అస్పష్టమైన భావనలతోకూడి, మానవ ప్రవర్తనపై దృష్టిలేని 'సూత్రాలు' కాదని అతడు భావించినాడు.

### 4.4.5 పెట్టుబడిదారి విధానానికి అనుకూలత

ఇంతకుముందు వివరించిన సూత్రాలు చాలవరకు పాశ్చాత్య సమాజాలు పెట్టుబడిదారి సమాజాలుగా పరిణామం చెందుతున్న దశలో రూపొందించబడినట్టివి. పెట్టుబడిదారి విధానం ఉత్పత్తి శక్తులకు స్వేచ్ఛకల్పిస్తుందే తప్ప మానవ పెరుగుదల ప్రాధాన్యతను నిర్లక్ష్యపరుస్తుంది. ఇది వ్యక్తిని ఒక ఉపయోగించుకొనే వస్తువుగా చూసే స్వభావాన్ని కలిగిఉంటుంది. ఫలితంగా ఈ భావనలన్నీ ఉత్పత్తికి సంబంధించినవేగాని, ఉత్పత్తికోసం పనిచేసే శ్రామికుల బాధలకు సంబంధించినవి కాదు. ఈ భావనలో శ్రామికుల వ్యక్తిత్వాన్ని తెలియపర్చే అవకాశం కల్పించబడలేదు.

### 4.4.6 నిర్వాహక అనుకూల వైఖరి

ఈ సూత్రాలు వ్యవస్థను నిర్వహణ దృష్టి నుండి చూసినాయి కాని, శ్రామికుల దృష్టినుండి కాదు. ఈ సూత్రాలు పూర్తిగా పర్యవేక్షణ, నియంత్రణ మరియు సమన్వయంపైననే దృష్టి కేంద్రీకరించాయి కాని పని పరిస్థితులు, న్యాయమైన పని విభజన, వ్యక్తుల అభిరుచులు, పనికి ప్రతిబద్ధత, పనివారి సంక్షేమం మొదలగు అంశాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. శ్రామికులు లేదా ఉద్యోగుల సృజనాత్మక శక్తికి, వ్యవస్థకు సంబంధించిన వారి దృక్పథానికి ఈ సాంప్రదాయిక దృక్పథంలో స్థానం కల్పించబడలేదు. ఉదాహరణకు 'నియంత్రణావధి' అను సూత్రం పర్యవేక్షకుల శక్తిని గురించి మరియు 'ఆజ్ఞా--ఏకత్వ' మను సూత్రం పైనుండి ఆజ్ఞాపించడం గురించి చర్చించడం జరిగింది. కాని పనివాడు, పని పరిస్థితుల గురించి ఎక్కడా చర్చించబడలేదు. ఒక్కమాటలో చెప్పాలంటే వ్యవస్థను నిర్వాహకుల దృష్టినుంచి చూడడం జరిగింది కాని, నిర్వహింపబడేవారి దృష్టినుండి కాదు.

### 4.4.7 తాత్విక భావం లోపించడం

ఏ సైద్ధాంతిక భావన అయినా ఒక దృగ్గోచర విషయంలో ఇమిడి ఉన్న కార్యకారణ సంబంధాలను అవగాహన చేసుకొనుటకు చేయు ఒక ప్రయత్నమని చెప్పవచ్చును. అంతర్గతానుగుణంగా ఉండి తగిన విధంగా ఐక్యత సాధించగల్గినదాన్నే ఒక మంచి సిద్ధాంతమని చెప్పవచ్చు. సంప్రదాయ దృక్పథ సూత్రాలలో పై గుణాలు లోపించడమే గాక, వీటిని అసంపూర్ణంగా వివరించడం జరిగింది. భావనలు వాస్తవప్రపంచాన్ని చూపించేవిగా ఉండి అనుభవాన్ని తగినంతగా వివరించగలిగినప్పుడే సిద్ధాంత హోదా స్థిరపడుతుంది. ఈ భావనలో సమగ్రత లోపించి విషయాన్ని వేరువేరుగా మరియు పొందిక లేనివిధంగా సమర్పించడం జరిగింది. సంక్షిప్తంగా చెప్పాలంటే ఒక మంచి సిద్ధాంత లక్షణాలను తెలియజేయు తాత్విక భావన ఈ దృక్పథంలో లోపించింది.



BRAOU

మీ అవగాహనను పరీక్షించుకోండి– అభ్యాసం 4

(1) సాంప్రదాయిక దృక్పథం పైగల ప్రధాన విమర్శను సంక్షిప్తంగా వివరించండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 4.5 సారాంశం

పాశ్చాత్య దేశాలలో పెరుగుతున్న పెట్టుబడిదారి విధానానికి సంబంధించి ఏర్పడినదే ఈ సాంప్రదాయిక దృక్పథం. ఉత్పత్తిని పెంచడంకోసం, సమర్థతను మరియు పొదుపరితనాన్ని సాధించడానికిగాను దీనిని ప్రతిపాదించడం జరిగింది. దీనిని మానవ వ్యవస్థాపరమైన అనుభవాన్ని క్రమబద్ధమొనర్చే ప్రయత్నంగా చెప్పవచ్చు. వాస్తవాధారిత పరిశోధన ద్వారా ఈ వ్యవస్థా సూత్రాలను రూపొందించడం జరిగింది. నిర్మాణానికి ఆధారంగా ఏర్పడిన ఈ సూత్రాలు సామూహిక కృషిని ఒక క్రమబద్ధమైన రీతిలో వ్యవస్థీకరించుటకు రూపొందించబడ్డాయి. ఒక నిర్మాణం లేకుండా ఏ లక్ష్యసాధనకై చేసిన మానవ కృషి వ్యర్థమవుతుందనే ముఖ్యమైన విషయాన్ని ఈ దృక్పథం తెలియజేస్తుంది. ఒక వ్యవస్థ అస్తవ్యస్తమైన పరిస్థితులలో పడే అంశాలపైన కూడా ఇది శ్రద్ధ వహించడం జరిగింది. ఈ క్రమబద్ధమైన పరిశోధన ఏ సామూహిక కృషినైన వ్యవస్థీకరించడంలో ఉపయోగపడు కొన్నిసూత్రాలను రూపొందిచడానికి దారి తీసింది. ఈ సూత్రాల సార్థకత అనేది యదార్థము, మామూలు పరిశీలన, నిత్యజీవితానుభవము అనే అంశాల ప్రవృత్తులపై ఆధారపడి ఉంటుంది. వాటిలో సార్వజనీక ప్రయోజనం మరియు సైద్ధాంతికత లోపించినప్పటికీ, అవి లేనిదే ఏ వ్యవస్థలో కూడా పని సక్రమంగా జరగదు. ఈ సంప్రదాయ దృక్పథంలో వ్యవస్థ అనుభవాన్ని క్రమబద్ధం చేసి సైద్ధాంతిక ప్రగతిలో వచ్చే మార్పులకు దారి చూపడమే కాకుండా నిరంతర చర్చకు కూడా అవకాశం కల్పించారు. ఈ విధంగా పాలనాధ్యయనంలో సాంప్రదాయిక దృక్పథానికి ఎంతో ప్రాధాన్యత కలదు.

## 4.6 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

BRAOU

**అభ్యాసం1**

1 "ఒక లక్ష్యానికి అవసరమైన కార్యకలాపాలను నిర్ణయించుకొని, వాటిని విభజించి వివిధ వ్యక్తులకు అప్పగించడమే " వ్యవస్థ అని లూథర్ గల్లిక్ అభిప్రాయం.

**అభ్యాసం 2**

1 లూథర్ గల్లిక్

2 సంప్రదాయ దృక్పథం మూడు ప్రధాన ప్రమేయాలపై ఆధారపడి ఉంది. అవి (1) వ్యవస్థ నిర్మాణ ప్రాధ్యాన్యత (2) అనుభవం సార్వజనీనత (3) పరిశీలనల శాస్త్రీయ ప్రయోజనం.

**అభ్యాసం 3**

1. వ్యవస్థీకరణకు సంబంధించి లూథల్ గల్లిక్ పదినియమాలను ప్రతిపాదించాడు. అవి:

(1) ఆజ్ఞాఏకత్వం
(2) క్రమానుగతశ్రేణి ద్వారా సమన్వయం

(3) నియంత్రణావధి
(4) పనివిభజన, ప్రత్యేకీకరణ
(5) కమిటీల ద్వారా సమన్వయము
(6) లైన్, స్టాఫ్ ఎజెన్సీలు
(7) ఉద్దేశ పూర్వక సమన్వయం
(8) వికేంద్రీకరణ
(9) అధికార దత్తత
(10) నాలుగు రకాల ఆధారాలతో శాఖా వ్యవస్థీకరణ

2. నిర్వహణాశాస్త్రజ్ఞులైన ఫేయల్, టేలర్‌లు వ్యవస్థీకరణకు సంబంధించి కొన్ని నియమాలు రూపొందించారు. (వీరిలో టెలర్ శాస్త్రీయ నిర్వహణ -Scientific Management- గూర్చి వివరించాడు.) వీరి నియమాల ఆధారంగానే లూథర్ గల్లిక్ వ్యవస్థీకరణకు సంబంధించిన పది నియమాలు రూపొందించారు.

3. సాంప్రదాయిక సైద్ధాంతికులు వ్యవస్థ నిర్మాణానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. వారి ప్రకారం సక్రమంగా రూపొందించుకున్న వ్యవస్థ నిర్మాణం తనకు కావలసిన వ్యక్తులను అదే నియమించు కొంటుంది. వీరి ప్రకారం వ్యవస్థకు నిర్మాణం ముఖ్యం కాని వ్యక్తులు ముఖ్యం కాదు. లిండాల్ ఉర్విక్ వ్యవస్థ నిర్మాణ ప్రాధాన్యతను వివరిస్తూ "నిర్మాణం లేకుండా వ్యవస్థలను ఊహించలేమని, నిర్మాణం లేకపోవడం నిర్హేతుకం, క్రూరమైనది, వృధా, అసమర్థమైనదని భావించాడు.

**అభ్యాసం 4**

1. జవాబు కోసం 4.4 చూడండి.

## 4.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటిని 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. వివిధ వ్యవస్థీకరణ సూత్రలను విమర్శనాత్మకంగా పరిశీలింపుము.
2. పని విభజన, సమన్వయాల పైగల వివాదాన్ని చర్చింపుము.
3. నిర్మాణాత్మక దృక్పథం ముఖ్య లక్షణాలను తెలుపుము.
4. నిర్మాణాత్మక దృక్పథం పై గల విమర్శను తెలుపుము.

**II. క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. సాంప్రదాయిక సిద్ధాంత పరిణామాన్ని చర్చింపుము
2. వ్యవస్థ సూత్రాలు శాస్త్రీయంగా ప్రయోజనకరమైనవి కావని ఎందుకు భావించబడింది.
3. ఈ సూత్రాలలో పెట్టుబడి విధానాన్ని సమర్థించే అంశాలేవి.

## 4.8 సంప్రదింపు గ్రంథాలు


1. Fred Luthans : Organisation Behaviour, McGraw Hill Book co, New Delhi, 1987

2. D. Ravindra Prasad, V. S. Prasad, & P. Satyanarayana : Administrative Thinkers, Sterling Publishers, New Delhi, 1989.


**రచయిత: జి. హరగోపాల్**

BRAOU

# భాగం-5 : మానవ సంబంధాల దృక్పథం

విషయక్రమం

5.0 లక్ష్యాలు
5.1 పరిచయం
5.2 ప్రధాన అధ్యయనాలు
5.2.1 బట్టలమిల్లులోని అధ్యయనాలు
5.2.2 హాథార్న్ ప్రయోగాలు
5.3 మానవ వైఖరులపై వ్యవస్థ ప్రభావం
5.4 మానవ సంబంధాల ఉద్యమ లక్షణాలు
5.5 తరువాత జరిగిన అభివృద్ధి
5.6 విమర్శనాత్మక పరిశీలన
5.6.1 స్తబ్ధ భావన గలది
5.6.2 సంస్థాగత శక్తులను నిర్లక్ష్యపర్చడం
5.6.3 విశాలమైన సాంఘిక, ఆర్థిక శక్తులను విస్మరించడం
5.6.4 అశాస్త్రీయ నిర్వహణ కారకాలపై దృష్టి సారించడం
5.6.5 అక్రమపద్ధతి
5.7 సారాంశం
5.8 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు
5.9 మాదిరి పరీక్షాప్రశ్నలు
5.10 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

## 5.0 లక్ష్యాలు

మానవ సంబంధాల దృక్పథం ప్రధాన భావనలను వివరించడం ఈ భాగం ముఖ్యోద్దేశం. ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- మానవ సంబంధాల ఉద్యమానికి దారి తీసిన పరిస్థితులు,
- మానవ సంబంధాల విషయంలో చేసిన ప్రయోగాలు,
- మానవ సంబంధాల ఉద్యమంపై గల విమర్శ.

## 5.1 పరిచయం

పాలన అధ్యయానికి సంబంధించిన ముఖ్యమైన దృక్పథాలలో మానవ సంబంధాల దృక్పథం ఒకటి. ఈ దృక్పథం, నిర్మాణ లేదా సాంప్రదాయిక దృక్పథంతో పాటే అభివృద్ధి చెందినది. నిర్మాణ దృక్పథం వ్యవస్థలోని కొన్ని సూత్రాలపై ఏర్పడిన లాంఛనప్రాయమైన సంబంధాలపైన దృష్టిని కేంద్రీకరించగా, మానవసంబంధాల దృక్పథం వ్యవస్థలోని వ్యక్తిపైన, వ్యవస్థ కార్యక్రమాన్ని ప్రభావితం చేసే లాంఛనప్రాయంకాని సంబంధాలపైన దృష్టి కేంద్రీకరిస్తుంది. మానవ సంబంధాల దృక్పథం ప్రధానంగా పారిశ్రామిక సంస్థల యొక్క ఉత్పత్తులను పెంచి వాటి అవసరాలను తీర్చేక్రమంలో

ఉద్భవించినట్లుగా చెప్పవచ్చును. వ్యవస్థ సామర్థ్యం, దాని ఉత్పత్తిస్థాయి అనే అంశాలు కేవలం సరియైన విధంగా రూపొందించుకొన్న నిర్మాణంపైన మాత్రమే ఆధారపడిఉండవనే సత్యాన్ని అనుభవం ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఈ వాస్తవమే మానవ సంబంధాల ఉద్యమ ఆవిర్భావానికి దోహదం చేసింది.

ఎల్టన్ మేయో మానవ సంబంధాల ఉద్యమ మార్గదర్శకుడుగా, పితగా భావింపబడ్డాడు. అతడు పారిశ్రామిక వ్యవస్థలపై జరిపిన ప్రయోగాలు వ్యవస్థలో మానవ అంశాన్ని సక్రమమైన రీతిలో అవగాహన చేసుకొనుటకు ఎంతగానో తోడ్పడ్డాయి. అతడు మానవ సంబంధాల గురించి జరిపిన అధ్యయనాలు వ్యవస్థ నడవడిలో ఎంతో పరిజ్ఞానాన్ని అందించినాయి. ఒక వ్యక్తి పనిచేయడం అనేది అతని స్వంత ప్రేరణ మరియు మానసికభావాలపైననే ఆధారపడి ఉంటుందనే విషయంపై మేయో విశ్లేషణ పూర్తిగా ఆధారపడి ఉంది. అంతేగాక కేవలం సూత్రాలుగాని, ఆర్థిక ప్రేరణలు గాని మానవ దృక్పథాలను ప్రభావితం చేయజాలవనే విషయాన్ని గుర్తించడం జరిగింది. ఈ మానవ అంశం అన్వేషణే యావత్ మానవ సంబంధాల ఉద్యమానికి ప్రేరణ కలిగించింది.

మేయో, పనిని ఒక క్రమబద్ధంగా మరియు శాస్త్రీయంగా ఏర్పాటు చేసినప్పుడు మనిషి సమర్థ వంతంగా పనిచేయగలడని చెప్పినాడు. పని విభజన ద్వారా పనిని వివిధ వ్యక్తుల మధ్య విభజించి వివిధ వ్యక్తులకు అప్పచెప్పడంతో సరిపోదు. అంతేకాకుండా పనివారిపై పర్యవేక్షణ విభాగాల ద్వారా పర్యవేక్షించినంత మాత్రాన కూడా సరిపోదు. పనిని సరియైన పద్ధతిలో ఏర్పాటుచేయడం ఎంత ముఖ్యమో ఆ పనిని వ్యక్తి ఎట్లా స్వీకరిస్తాడో, ఏ విధంగా చేస్తాడో చూడడం కూడా అంతే ముఖ్యమని చెప్పవచ్చును. ఈ కారణం చేతనే నిర్మాణ దృక్పథం సమర్థవంతంగా పనిచేయలేకుండా పోయిందని చెప్పవచ్చును. పరిశ్రమలలో అలసటకు, ప్రమాదాలకు ప్రధాన కారణం అందులోని మానవ వైఫల్యాలే కాని, వ్యవస్థ నిర్మాణ వైఫల్యం కాదని మేయో పరిశోధనలో తెలియపర్చాడు. ఇలాంటి ప్రమాదాలు ముఖ్యంగా పని పరిస్థితులు మరియు పారిశ్రామిక కార్మిక సంబంధాలు సరిగా లేకుండుటవలన జరుగుతాయని భావించాడు. అందుచేత మేయో పారిశ్రామికసంస్థలో మానవ సంబంధాల అంశాన్ని నొక్కి చెప్పినాడు.

మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 1

1. మానవ సంబంధాల ఉద్యమానికి మార్గదర్శకుడెవరో సూచించండి.

   (అ) ఉడ్రోవిల్సన్

   (ఆ) యఫ్.డబ్ల్యు. టేలర్

   (ఇ) ఎల్టన్ మేయో

## 5.2 ప్రధాన అధ్యయనాలు

మానవ సంబంధాల ఉద్యమంలో భాగంగా వ్యక్తులు ఎలాంటి పరిస్థితులలో ఎక్కువపనిచేయడానికి ఇష్టపడతారో తెలుసుకోవడానికి ఎన్నో అధ్యయనాలు చేశారు. వాటిలోని కొన్నింటిని తెలుసుకుందాం.

### 5.2.1 బట్టల మిల్లులోని అధ్యయనాలు

మేయో నాయకత్వంలో 1923లో ఫిలడెల్ఫియా దగ్గర ఒక బట్టల మిల్లులో మానవ సంబంధాలపై పరిశోధన ప్రారంభించబడింది. ఈ పరిశ్రమలో చాలా విభాగాలు ఉన్నప్పటికి, నిర్వాహకులు నూలువడికే విభాగంలో కొన్ని ప్రత్యేక సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. అన్ని విభాగాలలో కార్మికులు పనిలోనుండి వెళ్ళిపోవుట లేదా మిల్లును విడిచి వెళ్ళుట అనేది 5 నుండి 6 శాతం ఉండగా ఒక్క నూలు వడికే విభాగంలో మాత్రమే 250 శాతం ఉండెడిది. పరిస్థితి మెరుగుపడ లేదు. ఎల్టన్ మేయో అధ్యక్షతన ఏర్పడిన పరిశోధనాబృందం ఎన్నో పరిశోధనలు జరిపి సమస్యలకు



BRAOU

కారణం మరియు పరిష్కారమార్గాలను కనుగొన ప్రయత్నించింది. ఈ నాలు విభాగంలోని పని అపాయకరమైందే కాకుండా శారీరకంగా చాలా కష్టంతో కూడుకొన్నదగుటవలన కార్మికులు శారీరకంగా శ్రమించి, అలసటచెంది, పనికి ప్రతికూల దృక్పథాన్ని ఏర్పరచుకుంటున్నారని ఈ పరిశోధనా బృందం అభిప్రాయపడింది. మేయో భౌతిక పరిస్థితులను మెరుగుపర్చాలనే కాకుండా విశ్రాంతి వేళలను ప్రవేశపెట్టాలని కూడా సూచించాడు. ఈ విశ్రాంతి సమయం పది నిమిషాల చొప్పున ఉదయం రెండుసార్లు, సాయంత్రం రెండుసార్లు ఇవ్వాలని సూచించాడు. ఈ విశ్రాంతి సమయాలు శారీరకమైన అలసటను తీర్చుకోవడానికి వీలుగా ఉంటాయని భావించబడింది. అతడు కార్మికులకు లాభంలో భాగం ఇచ్చే పద్ధతిని కూడా ప్రవేశపెట్టాడు. దీనివల్ల కార్మికులు తమ సమయాన్ని పూర్తిగా పనికి ఉపయోగించుకొనే అవకాశం ఏర్పడుతుంది. ఈ పద్ధతి వలన తమ సమస్యలలో చాలావరకు పరిష్కరించబడ్డాయి. కాని ఈ పరిష్కారమార్గం మరొక ఆసక్తికరమైన సమస్యకు దారితీసింది. అదేమంటే కార్మికులు విశ్రాంతి పొందుతున్నారనే నెపంతో పర్యవేక్షక సిబ్బందిలో అసూయ తలెత్తడం జరిగింది. దానితో కార్మికులు, పర్యవేక్షకులు అందరూ కలిసి విశ్రాంతి పొందే మాదిరిగా నిర్ణయించవలసిన అవసరం నిర్వాహకులుకు ఏర్పడింది. ఈ ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉండుటవలన ఎల్టన్ మేయో మరియు అతని బృందం మానవ సంబంధాలకు సంబంధించిన ఎన్నో పరిశోధనలు చేపట్టినారు. ఆ పరిశోధనలో హాథార్న్ అధ్యయనాలు ప్రధానమైనవే కాకుండా చాలా ప్రయోజనకరమైనవి.

## 5.2.2 హాథార్న్ ప్రయోగాలు

వెస్టర్న్ ఎలక్ట్రిక్ కంపెనీలో భాగమైన హాథర్న్‌ప్లాంట్‌లోని పనివారిపై జరిపిన ప్రయోగాలు మిక్కిలి ప్రయోజనం చేకూర్చేవిగా భావించవచ్చును. ఈ అధ్యయనాల ద్వారా పనియొక్క భౌతిక పరిసరాలకు మరియు పనివారిశ్రేయస్సుకే కాకుండా వారి ఉత్పాదకతకు కూడా చాలా సంబంధాలు ఉన్నట్లు తెలిసింది. ఈ ప్లాంట్‌లో వెలుతురు (కాంతి) మీద ఒక పరిశోధన చేయబడింది. కార్మికుడు పని చేసే స్థలంలో ఉండే వెలుతురు లేదా కాంతియొక్క స్థాయి కార్మికుని సమర్థతను ప్రభావితం చేస్తుందనే ఉద్దేశంతో ఈ కాంతి పరిశోధన చేపట్టడం జరిగింది. ఈ పరిశోధనకోసం రెండుగణాలుగా స్త్రీలను ఎంపిక చేసి రెండు వేరువేరు గదులలో వారికి పని కల్పించబడింది. కాంతికి, ఉత్పత్తికి మధ్యఉన్న సంబంధాన్ని తెలుసుకోవడానికి పై రెండు గణాల యొక్క పని పరిస్థితులు మరియు పని పరిసరాలను నిరంతరం మార్చి పరిశీలించడం జరిగింది. పరిశోధనా బృందం ఊహించిన దానికి భిన్నంగా కాంతికి, ఉత్పత్తికి మధ్యన సమగ్రమైన సంబంధం ఉందని తెలుసుకోబడింది. అయితే ఈ పరిశోధనలో ఆశించిన విధంగానే కాంతిని పెంచితే ఉత్పత్తి కూడా పెరిగింది. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే కాంతిని తగ్గించినప్పటికి ఉత్పత్తి తగ్గిపోవడం జరగలేదు. మేయో మరియు అతని బృందం ఈ పరిశోధనా ఫలితాలను చూసి విభ్రాంతి చెందారు. ఈ పరిశోధనా ఫలితాలే వారిని వ్యవస్థ యొక్క సామాజిక అంశంపై కూడా దృష్టి మరల్చడానికి ప్రోత్సహించింది. పర్యవేక్షకులకు, పనివారికి మధ్యన ఏర్పడిన లాంఛనప్రాయం కాని సంబంధాలు, స్త్రీ ఉద్యోగులకున్న స్వేచ్ఛ, వ్యక్తికి మధ్యన ఉన్న అనుబంధాలు, కార్మికులు నిర్వహణలో పాల్గొనుటకున్న ప్రోత్సాహము, సమస్యలగురించి, స్వేచ్ఛగా చెప్పుకొనే అవకాశం ఉండడము, అతని వ్యవస్థ సామర్థ్యస్థాయిని పెంచడంలో చాలావరకు సహకరిస్తాయని పై పరిశోధనల ద్వారా తెలుసుకోబడింది. వ్యవస్థ లేదా వ్యవస్థ అభివృద్ధిలో అప్పటివరకు ఈ అంశాలకున్న ప్రాముఖ్యత గురించి తెలియదు. అందువలన మానవ సంబంధాల మీద దృష్టిని కేంద్రీకరించడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడినాయి. పర్యవేక్షణ, సుస్థితి మరియు ఉత్పత్తికి మధ్యన ఉన్న సంబంధమే ఈ మానవ సంబంధాల ఉద్యమానికి పునాది రాయి అయిందని చెప్పవచ్చు. ఎందుకంటే, ఇది పారిశ్రామిక సంబంధాల్లోని ఎన్నో కొత్త విషయాల మీద దృష్టి కేంద్రీకరించినందున, ఈ ప్రయోగాన్ని ఒక పెద్ద మైలురాయిగా చెప్పుకోవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. భౌతిక పరిసరాలలో ఎలాంటి మార్పు లేకున్న ఉత్పత్తి పెరగడానికి గల కారణాలు ఏమిటి?

........................................................................................................

........................................................................................................

BRAOU

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. మానవ సంబంధాల ఉద్యమంలో హాథార్న్ ప్రయోగాలను ఒక పెద్ద మైలురాయిగా ఎందువల్ల పేర్కొనబడింది.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 5.3 మానవ వైఖరులపై వ్యవస్థ ప్రభావం

ఎల్టన్ మేయో మరియు అతవి పరిశోధనా బృందం వ్యవస్థపై మానవ వైఖరులు వారి అభిప్రాయాలు ఎంతవరకు ప్రభావం చూపుతాయనేది తెలుసుకొనేటందుకు ఎన్నో ప్రయోగాలు (1928-31) జరిపారు.

మేయో మరియు అతని బృందం లాంఛన ప్రాయమైన వ్యవస్థనుండి ఆవిర్భవిస్తున్న సాంఘిక వ్యవస్థల గురించి కూడా ఒక ముఖ్యమైన పరిశోదన జరిపినారు. వీటికి సంబంధించిన ఎన్నో ప్రయోగాలలో ఫలితాలను శ్రద్ధగా పరిశీలించడం జరిగింది. ఈ పరిశోధనా బృందానికి కార్మికులతో లాంఛనప్రాయం కాని సంబంధాలు ఏర్పరచుకోడానికి అనుమతి లభించడమే కాకుండా వారి సలహా ప్రకారమే ఉద్యోగులవేతనాలు నిర్ణయించడానికి కూడా అనుమతి లభించింది. కార్మికుల సామర్థ్యస్థాయిని పెంపొందించుటలో ఈ లాంఛన ప్రాయంకాని వ్యవస్థల యొక్క పాత్ర ఎంతగానో ఉందని పై పరిశోధన వల్ల తెలిసింది. అంతే కాకుండా కొంతమంది వ్యక్తులు ఆయా బృందాలకు నాయకులుగా తయారయ్యే లక్షణాలు ఉన్నాయని కూడా తెలిసింది. లాంఛనప్రాయంకాని వ్యవస్థనాయకుల నాయకత్వ లక్షణాలు, లాంఛనప్రాయమైన వ్యవస్థలలోని పర్యవేక్షకులు అలవర్చుకోవడంలో ప్రాముఖ్యత గలవిగా భావించబడింది. వేరొక విధంగా చెప్పాలంటే లాంఛనప్రాయమైన వ్యవస్థలో లాంఛనప్రాయంకాని వ్యవస్థ ఉనికిని, మానవసంబంధాలను సరిగ్గా అర్థం చేసుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడ్డాయని పై ప్రయోగం ద్వారా తెలిసింది.

BRAOU

## 5.4 మానవ సంబంధాల ఉద్యమ లక్షణాలు

రెండు దశాబ్దాల కాలం వరకు కొనసాగిన మానవ సంబంధాల ఉద్యమం కొన్ని లక్షణాలను కలిగియున్నది. లాంఛనప్రాయం కాని సంబంధాల పట్ల సంకుచిత దృష్టి కల్గియున్న శాస్త్రీయ నిర్వహణ, నిర్మాణ దృక్పథాల నుండి జరిగిన పరివర్తనే మానవ సంబంధాల ఉద్యమ ప్రధాన లక్షణంగా చెప్పవచ్చు. మానవ సంబంధాల దృక్పథం సామాజిక శాస్త్రాలన్ని విజ్ఞానాన్ని ఉపయోగించుకొని నేటి వ్యవస్థల రోజువారి సమస్యలకు పరిష్కారం కనుగొనే అవకాశం కల్పించినందున ఇది ఒక అంతర్ విషయ దృక్పథంగా పరిగణించబడింది. ఒక పరిశీలకుడు భావించినట్లుగా "ఈ మానవ సంబంధాల దృక్పథం వలన భవిష్యత్ లో సామాజిక శాస్త్రాల అవగాహన మీద మరియు సామాజిక సమస్యలకు అవి సూచించే పరిష్కారాలమీద నమ్మకం ఏర్పడుతుంది. ఇది ఘర్షణలను తగ్గించి లాభాలను పెంచడానికి కూడా తోడ్పడుతుంది.

# పరిచయం

ఆధునిక సంక్లిష్ట సమాజాల్లో ఒక కార్యకలాపంగా, ఒక ఆధ్యయన విషయంగా ప్రభుత్వ పాలనా శాస్త్రానికి ప్రాముఖ్యం ఉంది. ప్రభుత్వ పాలనా శాస్త్రం ప్రాథమికంగా ప్రజా వ్యవహారాల పాలన అధ్యయనానికి సంబంధించినది. వ్యవస్థీకృత సమాజాల ఆవిర్భావం వల్ల మానవ జీవనానికి చెందిన అన్ని కార్యకలాపాలలోను రాజ్యం జోక్యం చేసుకోవడం మూలంగా ప్రభుత్వ పాలనాశాస్త్రం అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఈ పుస్తకం ప్రభుత్వ పాలనాశాస్త్ర మౌలిక అంశాలపై అవగాహన కల్గించడానికి ప్రయత్నిస్తుంది. ఇందులో ప్రభుత్వ పాలనా శాస్త్రం అంటే ఏమిటి? దాని పరిధి ఎంత? దాని ప్రాముఖ్యం ఏమిటి? ఇతర సామాజిక శాస్త్రాలతో దాని సంబంధం ఏమిటి? అనే విషయాలకు సంబంధించిన చర్చ, ప్రభుత్వ పాలనా శాస్త్రం విభిన్న దృక్పథాలు, వ్యవస్థీకరణ ముఖ్యసూత్రాలు, ఉద్యోగిస్వామ్యం, ప్రభుత్వ జవాబుదారి (Public Accountability) భావనలు మొదలగు అంశాలు ఇమిడి ఉన్నాయి.

ఈ పుస్తకం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, ప్రభుత్వ పాలనా శాస్త్రం రెండవ సంవత్సరం కోర్సు పాఠ్యప్రణాళికలో పొందుపరచిన అంశాలగూర్చి వివరిస్తుంది. సాధారణంగా ఈ అంశాలన్ని మూడేండ్ల డిగ్రీ కోర్సులోని రెండవ సంవత్సరపు అధ్యయన విషయాన్ని గూర్చి వివరిస్తాయి. సౌలభ్యం కోసం పాఠ్యప్రణాళికను ఖండాలుగా, వీటిని వివిధ భాగాలుగా విభజించాం. ప్రతి ఖండం సాధారణంగా ఒక ప్రత్యేక విషయానికి చెందిన అంశాల వివరణను కలిగి ఉంటుంది. విద్యార్థి భాగాలు చదివి అర్థం చేసుకోవడంలో ఎక్కువ కష్టంగాలేకుండా భాగాలను నియమానుసారం ప్రత్యేక నిపుణులచే తయారుచేయబడ్డాయి. ప్రతి భాగం దానిలోని చర్చనీయాంశాలను సంగ్రహంగా వివరించడంతో ప్రారంభమవుతుంది. భాగం మధ్యలో విద్యార్థిఅర్థం చేసుకున్నది పరిశీలించడానికి అవగాహన ప్రశ్నలు వేయడం, భాగం చివరిలో ప్రశ్నలకు జవాబులు ఇవ్వడం, మాదిరి పరీక్షా ప్రశ్నలు అడగడంతో ప్రతిభాగం ముగుస్తుంది.

ప్రభుత్వ పాలనా శాస్త్ర విశిష్ట గుణాత్మకతను, దాని ప్రాముఖ్యాన్ని తెలిపే ప్రధాన సమస్యలను విద్యార్థి సరియైన విధంగా అవగాహన చేసుకోవడంలో ఈ పుస్తకం దోహదపడగలగదని విశ్వవిద్యాలయం ఆశిస్తోంది.

BRAOU

BRAOU

అరెన్స్‌బర్గ్ పరిశీలన ప్రకారము మానవ సంబంధాల పరిశోధనా ప్రవృత్తి అభివృద్ధి యొక్క ఒక నిర్ణీతమైన నమూనాను ఎంచుకోవడం జరిగింది. అవి : (1) నిర్వాహక చొరవను పెంపొందించుట,(2) దానితోపాటు పనివారి మధ్య సమాచారాన్ని పెంపొందించుట, (3) దీనికి తోడుగా పనికి సంబంధించి విషయాలలో పర్యవేక్షకులకు శ్రామికులు సలహాలివ్వడం, (4) నిర్వాహకులు అన్ని విధాల సరియైన నిర్ణయం తీసుకోవడానికి దోహదం చేయడం, (5) వ్యక్తిగత అభిప్రాయాల పరస్పర మార్పిడి, (6) వ్యక్తిగత అభిప్రాయాలు సామూహిక అభిప్రాయాలుగా వ్యక్తపరిచేస్థాయికి చేరడం, (7) దీని వలన ఒకరి మీద ఒకరికి లాంఛనప్రాయం కాని సమ్మతిని సంపాదించుకొనుటకు వీలవుట, (8) కార్మికుడు తన అదనపు శక్తిని ఉత్పత్తివైపు మళ్ళించి, ఉత్పత్తిని పెంచడానికి తోడ్పడుట.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యసం 3**

1. మాన సంబంధాల ఉద్యమ ముఖ్య ఫలితాలను వివరించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 5.5 తరువాత జరిగిన అభివృద్ధి

ఎల్టన్ మేయో మరియు రోథ్లిస్‌బర్గర్‌లను పరిశీలించినట్లయితే ఈ మానవ సంబంధాల ఉద్యమంపై జరిగే పరిశోధన నిరంతరం ఒక ముఖ్యమైన రంగంగా ఉంటుందని చెప్పవచ్చును. వ్యవస్థ పెరుగుదల, పెరుగుతున్న ప్రత్యేకీకరణ, మరియు పనిలోగల చిన్న సమస్యలు ఒక దానిపై ఒకటి ఒత్తిడిలను ఏ విధంగా కలుగజేస్తాయో తెలియపర్చడానికి 1948లో వైట్ ఎన్నో అధ్యయనాలు జరిపినాడు. ఇతని ఉద్దేశ్యం ప్రకారం ముందు జరుగబోవు దాన్ని సరిగ్గా అంచనా వేయగల్గి, దాని ప్రకారం నడుచుకొన్నట్లయితే వివిధ వ్యక్తుల మరియు పర్యవేక్షక నేర్పు సమర్థవంతమవుతుంది. హార్బిసన్ మరియు డూబిన్ 1919లో జనరల్ మోటర్స్ మరియు స్టడ్ బేకర్స్ యొక్క సమిష్టి బేరమాడే సంబంధం మీద జరిపిన అధ్యయనంలో, భాగస్వాముల యొక్క దృష్టి అంతా అధికారంపై కేంద్రీకరించి ఉండడమే కాకుండా ఎన్నో ఒత్తిడిలచేత వారి ప్రవర్తన ప్రభావితం అవుతుందని వెల్లడైంది.

రెన్సిస్ లికర్ట్, మరికొందరు ఉద్యోగి సుస్థితిపై పర్యవేక్షక పద్ధతుల ప్రభావాన్ని గురించి అధ్యయనం జరిపారు. ఈ అధ్యయనాలు, చిన్న సమూహాలలో ప్రజాస్వామిక నాయకత్వంపై కుర్ట్‌లెవిన్ జరిపిన అధ్యయనాలను పోలివున్నాయి. ఈ అధ్యయనంలో వ్యవస్థ కార్యక్రమాలలో పాల్గొనే భావనను ప్రోత్సహించు ప్రజాస్వామిక నాయకత్వం పని పద్ధతులలోని మార్పులను శ్రామికులు తమంతట తాముగా ఒప్పుకొనే విధంగా ఎట్లా తయారుచేస్తున్నదో తెలియపర్చబడింది.

ఉద్యోగులు తాముచేస్తున్న పనిలో తృప్తిని పొందినప్పుడే వారు వారి పనిని సమర్థవంతంగా నిర్వహించగలరనే ముఖ్యాంశాన్ని ప్రేరణపై జరిపిన మానవ సంబంధాల పరిశోధన ద్వారా బహిర్గతమవుతుంది. పారితోషికాలివ్వడం లేదా శిక్ష విధిస్తామని జులిపించడంకంటే కూడా కార్మికులు తాము చేస్తున్న పని ద్వారా పొందే సంతృప్తి అనేది అతి శక్తివంతమైన కారకమని ఈ పరిశోధనలు వెల్లడించాయి.

అర్గిరిస్ 1957లో మానవ సంబంధాలపై జరిపిన అధ్యయనాలలో పనివారిని ప్రేరేపించుటలో నేటి వ్యవస్థలు విఫలమైనాయని, పనిలో పోటీపడే లక్షణం లోపించడం మరియు పర్యవేక్షకుల అధికార దర్పం ఈ వైఫల్యానికి ప్రధాన కారణాలని కూడా తెలియపర్చడం జరిగింది. శ్రామికులు ఒకవైపు ఉద్యోగాలలో పదోన్నతికి అవకాశం లేక పోవడం, మరోవైపు ఫోర్‌మెన్ యొక్క అధికారయుత పర్యవేక్షక పద్ధతులతోను విసుగు చెందినారని తెలిపినాడు.

లారెన్స్ పారిశ్రామిక నిర్వహణపై సాంకేతిక పరమైన మార్పుల ప్రభావాల గురించి జరిపిన అధ్యయనాలలో నిర్వాకుల సంబంధాల నిర్మాణంలో జరిగే మార్పు వలన అభిప్రాయాలలో మార్పులు ఏవిధంగా ఏర్పడుతున్నాయో తెలుపడం జరిగింది.

'మానవ సంబంధాల' దృక్పథ ప్రభావం 1960 నుండి తక్కువైందని చెప్పవచ్చును. తరువాత కాలంలో వ్యవస్థా దృక్పథంలో ఒక విధమైన మార్పు రావడం జరిగింది. ఈ మార్పు మానవ సంబంధాలపై నుండి 'వ్యవస్థ ప్రవర్తన' మరియు 'మానవ వనరులు' పైకి దృష్టిని మళ్ళించడానికి దారి తీసింది. పైచర్చనుండి రెండు ధోరణులు బహిర్గతమవుతున్నాయి. వీటిలో ఒకటి మనస్తత్వ శాస్త్రం నుండి ఉద్భవించినట్లుగా తెలుస్తుంది. ఒక వ్యక్తి చేసే పనిలో తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచే అవకాశాలు ఉండడం, పనిలో భాగం పంచుకొనే పర్యవేక్షణ మరియు వ్యవస్థ లక్ష్యాల గురించి తెలియపర్చే శిక్షణ అను విషయాల ప్రాముఖ్యత ఈ పరిశోధకులు నొక్కి చెప్పినారు. అందువలన వీరు ఎన్నో శిక్షణా పథకాలను అభివృద్ధి పర్చడం జరిగింది. రెండవది పనివారి ప్రవర్తనపై వ్యవస్థ నిర్మాణము, నియంత్రణ, సాంకేతిక పరిజ్ఞానాల ప్రభావాన్ని తెలియపర్చే వాస్తవాధారిత పరిశోధనల ప్రాముఖ్యతను తెలియపర్చుతుంది.

1920ల ప్రారంభంలో మొదలైన మానవ సంబంధాల ఉద్యమం ఎల్లప్పుడునూ ఒక ముఖ్యమైన పరిశోధనాంశంగా ఉండగలదని చెప్పవచ్చు. పరిశోధన దృష్టిని కేంద్రీకరించడంలో మరియు ధోరణులలో కొన్ని మార్పులు రావడం జరిగింది. దీనితో ప్రధానమైనది ఈ ఉద్యమం పూర్తిగా పరివర్తన చెంది క్లిష్టమైన ప్రవర్తన విశ్లేషణలోనికి ప్రవేశిస్తున్నట్లుగా చెప్పవచ్చును.

**మీ అవగాహనను పరీక్షించుకోండి—అభ్యాసం 4**

1. మానవ సంబంధాల ఉద్యమంలో ఎల్టన్ మేయో తరువాత జరిగిన కొన్ని ప్రయోగాలను సూచించండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 5.6 విమర్శనాత్మక పరిశీలన

ఉత్పత్తిపై గణనీయమైన ప్రభావం కలిగియుండటం వల్ల మానవ సంబంధాల దృక్పథాన్ని అంగీకరించినప్పటికీ, ఈ భావన అనేక విమర్శలకు కూడా గురియైందని చెప్పవచ్చు. మానవ సంబంధాల దృక్పథం పైగల ప్రధాన విమర్శలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. అవి :

### 5.6.1 స్థబ్ధ భావన కలది

కెల్ మరియు ఫిషర్ అను విమర్శకులు మానవ సంబంధాల సిద్ధాంతం సంఘర్షణలను విస్మరించిందని, విశ్వాస్వాన్ని 'స్వేచ్ఛగా' పరిగణించిందని, వ్యవస్థ మారని స్థితినే కాంక్షించి, అభిన్న నిర్మాణాన్ని పరిరక్షించే స్థిరమైన హోదాలు, కలవరపరచు నియంత్రణలతో కూడిన స్తబ్ధమైన, సంకుచిత సమాజాన్నే ప్రశంసించిందని తెలిపారు.

### 5.6.2 సంస్థాగత శక్తుల నిర్లక్ష్య పరుస్తుంది

మానవ సంబంధాల దృక్పథం సంస్థాగత శక్తులను విస్మరించడమేగాక, అధికార విభేదాలను మరియు అధికారాభిలాషలను విశ్లేషించడంలో కూడా విఫలమైంది. ఈ భావన వ్యక్తికి-వ్యక్తికి మధ్యన ఉండవలసిన సంబంధాలపైననే ఎక్కువ శ్రద్ధ వహించినట్లుగా విమర్శకులు భావించారు. వ్యవస్థలోని మానవ సంబంధాలపై మార్కెట్ శక్తుల, వ్యాపార చక్రాల మరియు లాభాల ప్రభావం

BRAOU

## 6.1 పరిచయం

పాలనా అధ్యయనానికి సంబంధించిన సాంప్రదాయిక దృక్పథం వ్యవస్థ యొక్క లాంఛనప్రాయ అంశమైన నిర్మాణముపై దృష్టిని కేంద్రీకరించగా, మానవ సంబంధాల దృక్పథం లాంఛనప్రాయంకాని అంశాలపై దృష్టిని కేంద్రీకరించింది. ఈ రెండు దృక్పథాలు వ్యవస్థ 'అంతర్'భాగం పైననే శ్రద్ధ వహించాయి. లాంఛనప్రాయమైన, లాంఛనప్రాయంకాని అంశాలు వ్యవస్థకు ప్రధానమైనవే అయినప్పటికి, వ్యవస్థలో మానవప్రవర్తన, పనిచేయువారి విలువలు వారి వైఖరిని, వ్యవస్థనడవడిని నిర్ణయిస్తాయి, మానవ సంబంధాల దృక్పథం, ప్రవర్తనా దృక్పథం సాధారణంగా మానవునిపైననే ద్రుష్టిని కేంద్రీకరించాయి. మానవ సంబంధాల ద్రక్పథం వ్యవస్థలో పనిచేసే వ్యక్తుల మధ్య సంబంధాల గురించి చర్చిస్తే, ప్రవర్తనా దృక్పథం ఒక వ్యవస్థ పనిలో మానవ విలువలు మరియు హేతుబద్ధతలపై దృష్టిని నిలుపుతూ, మానవుని 'అంతర్గత' విషయాల గురించి చర్చిస్తుంది. వ్యవస్థ 'అంతర్'భాగం యొక్క అవగాహన ఎంతముఖ్యమో మనిషి 'అంతర్గత' విషయాల అవగాహన కూడా అంతే ముఖ్యం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 1**

1. మానవ సంబంధాల దృక్పథానికి, ప్రవర్తనా ద్రక్పథానికి మధ్యగల బేధం ఏమిటి?

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

## 6.2 ప్రవర్తన ఉద్యమం పుట్టుక

ప్రవర్తనావాద ఉద్యమం ప్రధానంగా రెండవ ప్రపంచ యుద్ధానంతరం మొదలైంది. ఏదో ఒక మాదిరిగా ఇది అన్ని సామాజిక శాస్త్రాలను ప్రభావితం చేసింది. ప్రభుత్వ పాలన విషయంలో చెస్టర్ ఐ. బెర్నార్డ్ మరియు హెర్బర్ట్ ఏ. సైమన్‌లను ఈ ఉద్యమ మార్గదర్శకులుగా పరిగణింపవచ్చును. వారిలో సైమన్ నిర్ణయీకరణ నమూనాను ప్రవర్తన విశ్లేషణకు పునాదిగా పరిగణింపవచ్చును. అతడు 1940ల మధ్య కాలంలో పాలనా ప్రవర్తనపై జరిపిన అధ్యయనాలు వ్యవస్థ ప్రవర్తనా దృక్పథ ఆరంభాన్ని సూచిస్తున్నాయి.

## 6.3 బర్నార్డ్ కృషి

చెస్టర్ బెర్నార్డ్ యొక్క లాంఛనప్రాయంకాని వ్యవస్థల విశ్లేషణ మరియు వ్యవస్థలు నిర్వహించుటలో అధికారం పాత్ర అనేవి ఈ ఉద్యమానికి ఎంతగానో తోడ్పడ్డాయి. అతడు వ్యవస్థను "ఇద్దరు లేదా ఎక్కువ మంది వ్యక్తుల చర్యలను, అంతర్ చర్యలను చేతనాత్మకంగా సమన్వయపరిచే పద్ధతిగా" నిర్వచించాడు. బెర్నార్డ్ సంస్థ పనిచేయడానికి తోడ్పడుటకుగాను, కొందరు ప్రజలు ఒక సాధారణ లక్ష్యంతోనూ, ఒకరికొకరు విషయాలను తెలియజేసుకోగల సమర్థత కలిగి ఉండడమే వ్యవస్థ అని భావించినాడు. 'బెర్నార్డ్' ఆర్థిక మానవుడు అనే భావనను త్రోసిపుచ్చి మానవ సంబంధాల ప్రాముఖ్యాన్ని అంగీకరించినాడు. అతడు వ్యక్తి కృషికి, పొందే సంతృప్తికి మధ్య సమతౌల్యాన్ని గురించి నొక్కి చెప్పినాడు. బెర్నార్డ్ సంతృప్తికి ఆధారాలైన నాలుగు ప్రోత్సాహకాలను సూచించినాడు. అవి: (1) వస్తుపర ఆకర్షణలు, (2) వ్యక్తిగత ఆధిక్యత, హోదా మరియు అధికారం, భౌతికపరంకాని ప్రోత్సాహాలు, (3) పనిలో వాంఛనీయమైన భౌతిక పరిసరాలు, (4) పనిచేస్తున్నందుకు గర్వపడడం పనిలో గొప్పతనం సేవాతత్పరత వంటివి. అతడు నాలుగు రకాలైనా సాధారణ ప్రోత్సాహకాలను కూడా సూచించినాడు. అవి: (1) సహచరులతో పోటీపడి పనిచేయడంలో కూడిన సహకార్యపుఆకర్షణ,

BRAOU

(2) పని పరిస్థితులకు, పద్ధతులకు అలవాటుపడుట, (3) వివిధ సంఘటనలలో పాల్గొనుటకు విస్తృత అవకాశం ఉండుట, (4) సహచర్యానికి తగిన పరిస్థితులుండుట, అంటే సామాజిక సంబంధాల పెంపుకు తగిన అవకాశం ఉండుట. ఈ విధంగా, బెర్నార్డ్ మానవ ప్రవర్తనలోని ముఖ్య పాంగులపై మరియు సహకార వ్యవస్థలో వాటి పాత్రపై దృష్టిని కేంద్రీకరించినాడు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 2**

1. ప్రవర్తన దృక్పథం అభివృద్ధి చెందడానికి కృషిచేసిన సైద్ధాంతికుల పేర్లను సూచించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

2. బెర్నార్డ్ సూచించిన సంతృప్తికి ఆధారాలైన ప్రోత్సాహకాలను వివరించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 6.4 అధికార భావన

బెర్నార్డ్ మరింత ముందుకు వెళ్ళి సంస్థలను విశ్లేషించి, అధికారంపై ఆధారపడి సంస్థలు పని చేస్తాయనే సాధారణ నమ్మకాన్ని ప్రశ్నించాడు. అధికార మనేది ఒక 'ఊహ' లేదా 'కల్పన' అని బెర్నార్డ్ భావించినాడు. అతని ప్రకారం అధికారాన్ని ఒప్పుకోవడం అనేది నాలుగు పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అవి :

1. తెలియజేసే అంశం ఎదుటి వారికి అర్థమయ్యేదిలా ఉన్నప్పుడు,
2. ఆజ్ఞలు వ్యవస్థ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నప్పుడు,
3. వ్యక్తుల అభిరుచులకు అనుగుణంగా ఉన్నప్పుడు,
4. సంబంధిత వ్యక్తి శారీరకంగాను, మానసికంగాను ఆ ఆజ్ఞలను పాటించగల సమర్థుడై ఉన్నప్పుడు.

పై అంశాలలో ఏది విఫలమైనప్పటికీ అధికారం విఫలమవుతుంది. అధికారం చెలాయించినంత మాత్రాన సరిపోదని, దానిని ఒప్పుకోవడమనేది ముఖ్యమని పై అంశాలవల్ల తెలుస్తుంది. దీనిని బట్టి 'అధికారం' దానిని చెలాయించే వాని వద్దగాక, ఒప్పుకొనే వాని వద్ద ఉంటుందనే ప్రక్రియను సూచిస్తుంది. బెర్నార్డ్ ఇంకా చాలా సమయాలలో అధికారాన్ని ఒప్పుకోవడం మనేది "అనాసక్తత పరిధి" (Zone of Indifference) పై ఆధారపడిఉంటుందని చెప్పినాడు. అనసక్తత పరిధితో ఉన్నంత వరకు వ్యక్తులు అధికారాన్నిఒప్పుకొంటూనే ఉంటారు. ఈ పరిధిలో ఉన్నంతవరకు వారు అధికార స్వభావాన్ని గురించి పట్టించుకోరు. సంస్థలన్నీ కూడా తమ అవసరాలకు ఉపయోగపడుతున్నందున ఈ 'కల్పిత అధికారాన్ని' కాపాడుతుంటాయి.

'సహకార పద్ధతి' మరియు 'అనానక్తత పరిధి' అనే భావాలు వ్యవస్థలో ప్రవర్తనా ప్రాముఖ్యాన్ని వెల్లడించినాయి. బెర్నార్డ్ చేసిన ఈ కృషి ప్రభావం హెర్బర్ట్ సైమన్ పై చాలా పడింది. హెర్బర్ట్ సైమన్ పుస్తకమైన "పాలనా ప్రవర్తన : పాలనా వ్యవస్థలో విధాన నిర్ణయ ప్రక్రియపై ఒక అధ్యయనం" అనే గ్రంథానికి బెర్నార్డ్ పీఠిక వ్రాయడం దీనికి తార్కాణంగా చెప్పవచ్చును. సైమన్

BRAOU

సూచనలు అన్ని రకాల సంస్థలలోనూ పాలనా ప్రవర్తనను వివరించడానికి ఉపకరించేవిగా బెర్నార్డ్ గుర్తించారు. అందుకే ఈయన సైమన్ కృషిని చాలా ఉత్కృష్టమైన కృషిగా వర్ణించినాడు. బెర్నార్డ్ తను వ్రాసిన పీఠికలో ముగింపుగా, సైమన్ కృషివంటి అధ్యయనాలు తప్పనిసరిగా వ్యవస్థా సార్వజనీన నియమాలకు దోహదం చేస్తాయని వివరించాడు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి--అభ్యాసం 3**

1. బర్నార్డ్ ప్రకారం అధికారాన్ని ఒప్పుకునే పరిస్థితులు ఏవో సూచించండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. అనాసక్తపరిధి అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 6.5 సాంప్రదాయిక దృక్పథంపై సైమన్ విమర్శ

సైమన్ నిర్మాణ దృక్పథాన్ని నిశితంగా విమర్శించాడు. ఈ విషయాన్ని సాంప్రదాయిక ద్రక్పథంలో వివరించడం జరిగింది. ఇతడు వ్యవస్థా నియమాలను విమర్శించి, వాటిని సామెతలుగా వర్ణించాడు. ఈ నియమాలు పరస్పర విరుద్ధాలేగాక, అంతర్గతంగా నిలకడ లేనివిగా విమర్శించాడు. ఈ నియమాలకు శాస్త్రీయ ప్రయోజనం మరియు సార్వత్రిక అనుగుణ్యత లేదు. ఈ ప్రాతిపదికపైననే వ్యవస్థా ప్రక్రియలను వివరించగల సైద్ధాంతిక ఆధారం వాటికి లేదని విమర్శించడం జరిగింది. ఏ సైద్ధాంతిక నిర్మాణానికైనా సార్వజనీన ప్రయోజనం ఉండాలనే అంశమే అధికారం మరియు నిర్ణయాకరణలపై ప్రత్యేక దృష్టిని వహించే పాలనా ప్రవర్తనా అధ్యయనానికి దారితీసింది. సందర్భానుసారంగా ఉపకరించే నియమాలవలెగాక, సైమన్ ఉద్దేశంలో, నిర్ణయాకరణ ప్రక్రియ అనేది సార్వత్రికం మరియు వ్యవస్థా విశ్లేషణకు ఆధారంగా పనిచేస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 4**

1. వ్యవస్థ నియమాలను సామెతలతో పోల్చింది ఎవరో సూచించండి.

(అ) చెస్టర్ బెర్నార్డ్

(ఆ) హెర్బర్ట్ సైమన్

(ఇ) లూథర్ గల్లిక్

## 6.6 నిర్ణయాకరణ స్థానం

సైమన్ ఉద్దేశంలో పాలన అనగా సాధారణంగా "పనులు జరిగేటట్లు చూసేకళ"గా గుర్తించబడుతుంది. ఈ దృక్పథంలో చర్యలకు దారితీసే ప్రక్రియలు-పద్ధతులకు మాత్రమే ప్రాధాన్యత

నివ్వడం జరిగింది. పాలనపై జరిగిన చర్చలో చర్యలకు దారితీసే ఎంపికకు ప్రాధాన్యత నివ్వడం జరుగలేదు. పనిచేయడం కంటే ఏ పని చేయాలని నిర్ధారించడం చాలా ముఖ్యం. నిర్ణయీకరణ లేదా ప్రవర్తనా దృక్పథం చర్యలకు దారితీసే ఎంపిక ప్రక్రియను గురించి వివరిస్తుంది. మానవ ప్రవర్తనలో ముఖ్యాంశమైన ఈ ప్రక్రియను అర్థం చేసుకోనిచో పాలనా అధ్యయనం అసంపూర్ణంగానే మిగిలిపోతుంది. ప్రవర్తనా దృక్పథంలో చర్యలకు దారితీసే ప్రక్రియను మొదట అర్థం చేసుకోవాలి. ఈ ప్రక్రియను, నిర్ణయీకరణ ప్రక్రియ అని అంటారు. వ్యక్తి ముందు వివిధ ప్రత్యామ్నాయాలు లేదా వివిధ పనివిధానాలు ఉన్నప్పుడు మాత్రమే నిర్ణయీకరణ ప్రశ్న ఉదయిస్తుంది. వివిధ ప్రత్యామ్నాయాలున్నప్పుడు ఒకటి కంటే ఎక్కువ ఎన్నుకోలేము. కావున కొన్ని ప్రత్యామ్నాయాలను వదిలేస్తూ ఏదో ఒకదానిని ఎన్నుకోవాలి. అందుకే నిర్ణయీకరణను, సాధారణ పరిభాషలో వివిధ ప్రత్యామ్నాయాలలో ఒకదాన్ని ఎన్నుకోవడంగా నిర్వచింపవచ్చు. తక్కువ ప్రతికూల ఫలితాలు గలిగి అత్యధిక అనుకూల ఫలితాల నివ్వగల ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకోవడంలోనే మానవుని హేతుబద్ధత ఉంటుంది. ఏ సమిష్టి కృషి సామర్థ్యం అనేది, సమర్థవంతంగా పనిచేయుగల సంస్థ మీదనేకాక, సమర్థవంతంగా పనిచేయుటకు దారితీసే సరియైన నిర్ణయాలమీద కూడా ఆధారపడి ఉంటుంది.

ప్రవర్తనా దృక్పథం ప్రకారం, వ్యవస్థలో నిర్ణయాలు తీసికొనేది పైస్థాయిలో కాబట్టి పైస్థాయిలు చాలా ముఖ్యమైనవి. ఈ సందర్భంగా చెప్పే తర్కవాద మేమంటే పనిచేయడమే ముఖ్యమైనదైతే, వ్యవస్థాక్రమానుగత శ్రేణిలో దిగువస్థాయిలో ఉండే పనిచేసే వ్యక్తులకీ, పైస్థాయి పర్యవేక్షకులకంటే ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి.. ఉదాహరణకు యుద్ధరంగంలో సైనికులే శత్రువులతో పోరాడుతారు. వీరుకూడా వీరిస్థాయిలో జనరల్స్ యొక్క వ్యూహాల కనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు. అవికూడా యుద్ధ ఫలితాలను నిర్ధారిస్తాయి. అట్లే ఒక కార్ల కంపెనీలో ఉత్పత్తి అయ్యేకారును సాంకేతిక పనివారు వివిధ యంత్రభాగాలను పొందుపర్చడంద్వారా తయారుచేస్తారేగాని, ఇంజనీర్లు కార్యనిర్వాహకులు కాదు. అయినా ఇంజనీర్లకు, కార్యనిర్వాహకులకు ప్రముఖ స్థానం ఉంటుంది. ఇంకొక ఉదాహరణ అగ్ని మాపక శాఖ, ఇచ్చట కూడా మంటలార్పేది పరివారల బృందమేకాని ముఖ్య అగ్నిమాపకాధికారి కాని, కెప్టెన్ కానికాదు. అట్లాగని దిగువస్థాయిలో పనిచేసేవారికి ప్రాధాన్యత లేదనికాదు. వారుకూడా నిర్ణయాలు తీసికొంటారు. అయితే తేడా ఏమిటంటే, పై స్థాయిలో తీసికొనే నిర్ణయాల ప్రభావం వ్యవస్థా ప్రయత్నాల ఫలితంపై, దిగువస్థాయిలో తీసుకొనే నిర్ణయాల కంటే ఎక్కువగా ఉంటుంది. చిన్న సంస్థలలో పైస్థాయి ఉద్యోగుల నిర్ణయాల ప్రభావం ప్రత్యక్షంగా ఉండగా, పెద్ద సంస్థలలో వారి నిర్ణయాల ప్రభావం పరోక్షంగా ఉంటుంది. ఈ కారణాలవల్ల ప్రవర్తనా దృక్పథం, నిర్ణయీకరణ మరియు ఉద్యోగుల ప్రవర్తనను విశ్లేషించడం ద్వారా వ్యవస్థ యొక్క నిర్మాణాన్ని-విధులను అర్థం చేసుకోగలమనే దృక్పథాన్ని కలిగి ఉంటుంది.

### 6.6.1 ఎంపిక, ప్రవర్తన

మానవ ప్రవర్తన అంతా చేతనంగానో, అచేతనంగానో అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాల నుండి ఒక దానిని ఎన్నుకోవడం లేదా శారీరకంగా సాధ్యమైన దానిని మరియు వ్యవస్థాపరంగా వీలైనదానిని ఎన్నుకోవడానికి సంబంధించినదై ఉంటుంది. ఒక ప్రత్యేక చర్యను ఎన్నుకోవడమంటే ఇతర చర్యలన్నింటిలో దానికి ప్రాధాన్యత నిచ్చినట్లుగా చెప్పవచ్చును. ఏ యాంత్రిక చర్యలోనైనా ఎంపికకు, చర్యకు దగ్గరి సంబంధం ఉంటుంది. ఒక టైపిస్టు ప్రత్యేక అక్షరాన్ని తట్టుతున్నాడంటే, కీబోర్డులోగల ఆ అక్షరానికి, ముద్రిత కాగితంపై ఉండే అదే అక్షరానికిగల సంబంధం ముందే నిర్ధారించబడింది. ఇచ్చట చర్య హేతుబద్ధమైనదే అయిననూ దానిలో చేతనత్వానికి తావులేదు. ఇతర చర్యలలో అయితే ఎంపిక అనేది, ప్రణాళిక లేదా చర్యల డిజైన్ అనే సంక్లిష్ట కార్యకలాపాల పరంపరల ఫలితంగా జరుగుతుంది. దీనిని ఒక వంతెన నిర్మాణంలో చూడవచ్చును. ఎందుకంటే వంతెన నిర్మాణంలో ఒక ఇంజనీరు నమూనా తయారుచేయగా, మిగతా కార్యకలాపాలన్నీ నమూనా(డిజైన్)కు అనుగుణంగా జరుగవలసిఉంటుంది. చేతనంగా మరియు అచేతనంగా ఎంచుకునే చర్య ఏదైనా తప్పనిసరిగా లక్ష్యానుగుణంగా ఉండాలి. ఒక చర్య యొక్క సమర్థత, నిర్ణీత లక్ష్యాన్ని చేరగల నిర్ణయీకరణయొక్క సమర్థతపై ఆధారపడి ఉంటుంది. సరియైన అంశాన్ని ఎంపిక చేయడమనేది వ్యక్తి ఇచ్చే ప్రాధాన్యతపై ఆధారపడి ఉంటుంది. ఈ సమాచారం అనేది యదార్థాలకు సంబంధించింది.

BRAOU

### 6.6.2 నిర్ణయీకరణలో యదార్థాలు, విలువలు

సంస్థలోని వ్యక్తుల ప్రవర్తన కొంతవరకు ఆ సంస్థ ఉద్దేశాలపై ఆధారపడి ఉంటుంది. ప్రవర్తనకు ఒక ఉద్దేశం ఉండాలి. అట్టి ఉద్దేశమే వ్యవస్థ ప్రవర్తనా సరళిలో సమైక్యతను తీసుకవస్తుంది. ఉద్దేశంలేని వ్యవస్థ అర్థరహితం. కొందరు వ్యక్తుల సమూహంచే సమిష్టిగా పనులు జరిగేలా చూడడమే పాలన. ఉద్దేశం, ఒక ఆలోచనా చట్రాన్ని ఏర్పరచి ఏ పనిచేయాలో, ఏపనిచేయకూడదో నిర్ధారిస్తుంది. ఈ క్రమంలో, ప్రతిచిన్న నిర్ణయంకూడా సంస్థ లక్ష్యాల కనుగుణంగా తీసుకొనే విశాల నిర్ణయాలకు సంబంధించి ఉంటుంది. దీనికి సైమన్ ఒక యాంత్రిక ప్రక్రియ అయిన 'నడుచుట'ను ఉదాహరణంగా చెప్పినాడు. ఇతడు ప్రక్రియను ఈ విధంగా వివరించినాడు. "నడిచేవ్యక్తి ప్రతి అడుగు వేసే ముందు తనకాలి కండరాలను సంప్రదిస్తాడు. అతడు వేసే అడుగు అతడు చేరవలసిన స్థలానికి అనుగుణంగా ఉంటుంది. అతడు ఒక ఉత్తరం వేయుటకుగాను, ఒక తపాల పెట్టెవద్దకు పోతున్నాడు." ప్రతి నిర్ణయం ఒక లక్ష్యంతోను, దానికి సంబంధించిన ప్రవర్తనలతోను కూడుకొని ఉంటుంది. ఈ లక్ష్యం దానికి సంబంధించిన మరొక సుదీర్ఘలక్ష్యానికి మధ్యస్తంగా ఉంటుంది. అదేవిధంగా చివరి లక్ష్యం చేరేదాకా మధ్యలోని ఒక లక్ష్యం ఇంకొక లక్ష్యంతో సంబంధం గలిగి వుంటుంది. చివరి లక్ష్యం చేరేదాకా తీసుకొనే నిర్ణయాలన్నీ "విలువలతో కూడిన నిర్ణయాలు"గాను; ఆ లక్ష్యాల అమలుకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలను "యదార్థాలతో కూడిన నిర్ణయాలు" గాను, ప్రవర్తనా దృక్పథం వివరిస్తుంది. ఉదాహరణకు, పంచాయతీ సమితి లేదా మున్సిపల్ కార్పోరేషన్‌లో ఏ అంశానికి ఎంత మొత్తం కేటాయించాలో నిర్ణయించవలసి వుంటుంది. ఈ కేటాయింపులు వివిధ అంశాలకు ఇచ్చే ప్రాధాన్యతల మీద ఆధారపడి వుంటుంది. అయితే రోడ్లకు ఎక్కువడబ్బు కేటాయించాలా, వుద్యానవనాలకు, విద్యకు ఎక్కువ కేటాయించాలా, ఆరోగ్యానికా అనేది "విలువలతో కూడిన నిర్ణయం. ఈ ప్రాధాన్యతల నిర్ణయం తరువాత, వాటి అమలు యెక్కువగా, యదార్థాలతో కూడిన నిర్ణయం" పై ఆధారపడి వుంటుంది. ఉదాహరణకు, రోడ్డుపొడవు, రోడ్డు రకం, రోడ్డు కలయికలు మున్నగునవి యదార్థాలకు సంబంధించిన నిర్ణయాలు.

### 6.6.3 నిర్ణయాల పరంపర

ఉద్దేశ పూర్వక భావనలో నిర్ణయాలు పరంపర అనుభవం ఇమిడిఉంది. క్రమానుగత శ్రేణిలోని దిగువస్థాయిలో తీసికొనే ప్రతి నిర్ణయం లేదా పని, తక్షణ పైస్థాయి యొక్క లక్ష్యాల అమలుకు అనుకూలంగా ఉంటుంది. సంస్థ నిర్ణయించిన లక్ష్యాలను చేరగలిగితే ప్రత్యామ్నాయాలనుండి చేసిన ఎంపిక హేతుబద్ధమే. అయితే సైద్ధాంతికంగా ఇది చాలా బాగానే కనిపించినప్పటికీ, అచరణలో దీనికి చాలా ఇబ్బందులు కలవు. ఏ సంస్థకూడా ఏకైక లక్ష్యంతో పనిచేయక పోవడంవల్ల ఇబ్బందులు యెదురవుతాయి. ప్రభుత్వ సంస్థలు యెన్నో లక్ష్యాలను సాధించాలని చూస్తాయి. వాటిలో క్లిష్టతవల్ల వాటి సమైక్యత కష్టమవుతుంది. అయినప్పటికీ, కొంతమేరకు సమైక్యత సాదించవలసి ఉంటుంది. ఎందుకంటే సమైక్యత లేనిచో ఉద్దేశం నెరవేరజాలదు.

పై చర్చలవల్ల మనకు ప్రవర్తనా దృక్పథంలో రెండు ముఖ్యాంశాలు కనిపిస్తున్నాయి. అవి: (1) విధానాల నిర్ణయం, దాని అమలు, (2) నిర్ణయీకరణలో యధార్థాలు, విలువలు ఇమిడి ఉండడం. అంతేగాక పైస్థాయి నిర్ణయాలు ఎక్కువభాగం యదార్థాలతో కూడిఉంటాయని తెలుస్తుంది. నిర్ణయీకరణ ప్రక్రియలో గమ్యాలను ఎన్నుకోవడమంటే, ప్రత్యామ్నాయాలను విలువల పరమైన నిర్ణయం ఆధారంగా ఎన్నుకోవడం అవుతుంది. అట్లే, ఆ గమ్యాన్ని చేరడానికి గల సాధనాలను ఎన్నుకోవడం యదార్థాల నిర్ణయంపై అధారాపడి ఉంటుంది. నిర్ణయీకరణలో హేతుబద్ధత ఎక్కువగా విలువలు, యదార్థాల బేరీజుపై అధారపడిఉంటుంది.

### 6.6.4 నిర్ణయీకరణలో హేతుబద్ధత

నిర్ణయీకరణ ప్రక్రియ చాలా క్లిష్టమైనది. ఇది ఒక నిర్ణయానికి మరొక నిర్ణయానికి సంబంధం ఉండే నిర్ణయాల పరంపర. సాధారణ నిర్ణయీకరణ ప్రక్రియలో నిర్ణయాలు హేతుబద్ధంగానే ఉంటాయి.



BRAOU

ఒక సాధారణ పరిస్థితిలో అంటే చిన్న వ్యవస్థలకు సంబంధించి నిర్ణయీకరణ పరంపరను శించడం సులభమేగాక సక్రమ నిర్ణయీకరణ కూడా సాధ్యమౌతుంది. పెద్ద సంస్థలలో వివిధ స్థాయీలలో నిర్ణయీకరణ అవసరమయ్యే సంక్లిష్ట పరిస్థితులలో నిర్ణయీకరణలో హేతుబద్ధతను ఆశించడం కష్టమవుతుంది. మొదటి దశలో తీసుకొన్న నిర్ణయాలు అనుకూల ఫలితాల నిచ్చేవిగా ఉన్నను, తరువాత దశలో తక్కువ ఫలితాలనివ్వడం, అంతేగాక నాల్గవ మరియు అయిదవ దశలలో వ్యతిరేక ప్రభావాన్ని కూడా చూపడం జరగవచ్చు. ఈ ప్రక్రియలో ఒక దశలో హేతుబద్ధకంగా తోచిన నిర్ణయాలు తరువాత దశలో హేతుబద్ధంగా పని చేయక చివరికి నిర్హేతుక ఎంపికకు దారి తీయవచ్చును. ఉదాహరణకు పరీక్ష వ్రాస్తున్న ఒక విద్యార్థి మొదటి తరగతిలో ఉత్తీర్ణుడు కావాలనే లక్ష్యం పెట్టుకోవచ్చు. అందుకు అతనికున్న ప్రత్యామ్నాయాలు కష్టపడి చదవడమో లేదా పరీక్షలో కాపీ కొట్టడమో చేయాలి. రెండు మార్గాలు అతనికి మొదటి తరగతిని సంపాధించి పెట్టవచ్చు. కాని కాపీ కొట్టినావైన విద్యార్థి ఉద్యోగంకోసం పెట్టిన పరీక్షకు తట్టుకోలేకపోవచ్చును. ఫలితంగా అతనికి మొదటి తరగతి సంపాదించుటకు తోడ్పడ్డ కాపీ కొట్టడం ఉద్యోగం సంపాదించడం అనే ముఖ్య లక్ష్యానికి తోడ్పడదు. అదేవిధంగా, పెద్ద ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టినదేశం తాత్కాలికంగా బాధలకు గురియైనా దీర్ఘకాలంలో లాభపడుతుంది. ఇచ్చట మొదటి స్థాయిలో వ్యతిరేక ఫలితాలనిచ్చి నిర్హేతుకం అనిపించిన నిర్ణయం తరువాత స్థాయిలో హేతుబద్ధకంగా మారి మంచిఫలితాల నివ్వవచ్చు. అందుకే నిర్ణయం ఎంపిక అనేది ప్రధాన్యత వహిస్తుంది. ఎంపిక నిర్ణయం తీసుకొనేవ్యక్తి విలువలపై ఆధారపడి ఉంటుంది. విలువలు ప్రవర్తనకు ఆధారాలు. అందుకే ప్రవర్తనా దృక్పథం ప్రాముఖ్యం వహిస్తుంది.

## 6.6.5 నిర్ణయీకరణ, పాలనా ప్రవృత్తి

ప్రత్యేక పాలనా సందర్భాలకు వర్తించే ప్రవర్తనా దృక్పథానికి కొన్ని ప్రత్యేక లక్షణాలు కలవు. పాలనా చర్య అనేది ఒక సమిష్టచర్య. ఇది సుదీర్ఘమైన నిరవధిక చర్య. ఒక వ్యక్తి లేదా కుటుంబం విషయంలో నిర్ణయీకరణవలెగాక, పాలనలో ఇది క్రమబద్ధంగా ఉండవలసి ఉంటుంది. అందుకే, వ్యవస్థ విధాన నిర్ణయ ప్రక్రియలోని కొన్ని అంశాలను విభజించి, వేరుపరచి క్రమబద్ధమైన వ్యవస్థా పద్ధతులను నెలకోల్పుటకు ప్రయత్నం చేయబడింది. ఈ ప్రక్రియలోని వ్యవస్థ వ్యక్తుల వ్యక్తిగత నిర్ణయస్వేచ్ఛ కొంత హరింపబడింది. దాని స్థానంలో వ్యవస్థా నిర్ణయీకరణ ప్రక్రియ ఆక్రమిస్తుంది. ఈ ప్రవృత్తిలో భాగంగానే వ్యవస్థ ఎన్నో రకాల ఆచరణలు రూపొందించబడ్డాయి. ప్రవర్తనా ఎంపిక రూపకల్పన నుండి ఉద్భవించే కొన్ని ఆచరణలను క్రింద తెలియజేయపడ్డాయి.

శ్రమ విభజన : ప్రత్యేకీకరణ సంస్థల ముఖ్య లక్షణం. పాలన ప్రత్యేకీకరణతో కూడుకొన్నది. ముఖ్యంగా వ్యవస్థలోని ప్రత్యేకభాగాలకు పనులు అప్పగించబడుతాయి. ఈ ప్రత్యేకీకరణ పని విభజనకు దారితీస్తుంది. వ్యవస్థలో క్రమానుగత శ్రేణి ఏర్పరచి, విధాన నిర్ణయ ఎంపిక క్రమాన్ని నిర్ధారిస్తుంది.

సమన్వయం : సమూహ ప్రవర్తనకు సరైన నిర్ణయాన్ని ఎంచుకోవడం అవసరం. ఆ నిర్ణయాన్ని సమూహంలో వ్యక్తులందరూ అంగీకరించాలి. ఉదాహరణకు పదిమంది కలిసి ఒక ఇల్లు కట్టాలనుకున్నప్పుడు, ఇల్లు నిర్మాణంపై ఒక్కొక్కడికి ఒక్కొక్క ప్రణాళిక ఉండి, వారు ఒకరి ప్రణాళికను మరొకరికి తెలియజేయనిచో, ఒక మంచి ఇల్లు కట్టే అవకాశం తగ్గిపోతుంది. ఆ నమూనా ఎటువంటిదైనను అందరూ ఒప్పుకున్న ఒక నమూనా ప్రకారం ఇల్లు నిర్మిస్తే అది మంచి ఫలితాలనిస్తుంది.

నిపుణత : పాలనా వ్యవస్థలో క్షేత్రస్థాయిలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన వక్తులు అవసరం. వ్యవస్థలోని మొత్తం పనిని ఉప విభాగాలుగా విభజించి ప్రత్యేక నైపుణ్యం కలిగిన వ్యక్తులకే ఆయా పనులను అప్పగించడం అవసరం. అట్లే, నిర్ణయీకరణలో ఒక ప్రత్యేక నైపుణ్యం కలిగిన వ్యక్తులకే ఆ విధులకు సంబంధించన నిర్ణయాలు తీసుకొనే బాధ్యత అప్పగించాలి.

బాధ్యత: నిర్ణయించిన నియమాలకు కట్టుబడి వ్యక్తులు పని చేయాలని పాలనా వ్యవస్థ ప్రయత్నిస్తుంది. అధీన ఉద్యోగల వివేచనా శక్తి పాలనా క్రమానుగత శ్రేణిలో పై స్థాయిలో గల వ్యక్తుల

BRAOU

విధానాలచే పరిమితం చేయబడుతుంది. అందుకే విధాన నిర్ణయ స్వేచ్ఛ వివిధ స్థాయిలలో పరిమితం చేయబడటి, బాధ్యతలను అప్పగించడం జరుగుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 5**

1. సైమన్ ప్రకారం నిర్ణయీకరణ అంటే ఏమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

2. విలువలతో కూడిన నిర్ణయాలు, యదార్థాలతోకూడిన నిర్ణయాలు అంటే ఏమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

3. నిర్ణయీకరణలో హేతుబద్ధత అంటే ఏమిటో వివరించండి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 6.7 వ్యవస్థా ప్రభావరీతులు

నిర్ణయీకరణ ప్రక్రియను ప్రభావితం చేయుటకు పాలనావ్యవస్థ కొన్ని రీతులను, పద్ధతులను రూపొందించుకొంది. ఇంకొక విధంగా చెప్పాలంటే సంస్థ వ్యక్తి యొక్క ప్రవర్తనా ఎంపికను పరిమితంచేసి, విధాన నిర్ణయ స్వేచ్ఛను తగ్గించాలని చూస్తుంది. ఇది కొంతవరకు వ్యవస్థ నిర్మాణం ద్వారా, మరికొంత వ్యక్తిగత ప్రవర్తనపై ఒక పద్ధతిప్రకారం ప్రభావాన్ని చూపడం ద్వారాను చేయడం జరుగుతుంది. ప్రవర్తనను ప్రభావితం చేసే రీతులు ముఖ్యంగా ఐదు రకాలు. అవి : (1) అధికారం, (2) వ్యవస్థా విధేయత, (3) సామర్థ్యం, (4) సలహా, సమాచారం, (5) శిక్షణ.

### 6.7.1 అధికారం

చెస్టర్ బెర్నార్డ్ అధికార భావనపై చాలా దృష్టిని కేంద్రీకరించినాడు. వ్యవస్థాసంస్కృతి అధికార మిథ్యను నిర్మించి, అధీనోద్యోగి పైస్థాయినుండి వచ్చే ఆజ్ఞలను ప్రశ్నించకుండా పాటించేటట్లు చేస్తుంది. పైస్థాయి ఉద్యోగి, అధీనోద్యోగిని ఒప్పించకుండనే అతను తన ఆజ్ఞలను పాటించాలని ఆశిస్తారు. బెర్నార్డ్ అధికారం, దానిని ఒప్పుకొనే అధీనోద్యోగులలో ఉంటుందికానీ, దానిని చెలాయించే పైస్థాయిలలో కాదని చెప్పినాడు. ఈ అధికార మిథ్యయే చాలావరకు ప్రవర్తనను ప్రభావితం చేస్తుంది.



BRAOU

### 6.7.2 వ్యవస్థా విధేయత

ఒక వ్యష్టీకృత సమూహంలో వ్యక్తి తను కూడా ఒకనిగా గుర్తించబడాలని చూడడం మానవ ప్రవర్తనలోని లక్షణం. ఆ వ్యవస్థా విధేయతే ఒక నిర్ణయం తీసికొనే ముందు ఆ నిర్ణయ ప్రభావం సమూహం మీద ఎలా ఉంటుందో ఆలోచించేలా చేస్తుంది. వ్యవస్థలో ఒకనిగా గుర్తింపబడటంవల్ల ఆ వ్యవస్థకు ఏది మంచిదో, ఏదిచెడో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుంది. వ్యవస్థకు మంచి జరగాలనే చైతన్యం ఆ వ్యవస్థలోని వ్యక్తులపై ఆధిపత్యం కలిగిఉంటుంది. ఆ భావమే అతన్ని వ్యవస్థకు విస్వాస పాత్రుణ్ణిచేసి వ్యవస్థకు మంచి జరిగే నిర్ణయాలనే అతడు తీసుకొనేలా చేస్తుంది. ఈ విధంగా, వ్యవస్థా విధేయతవల్ల అతని ప్రవర్తనా ఎంపికను సంకుచిత పర్చి, సామూహిక కృషి సాధ్యమయ్యేలా ప్రవర్తనలో ఏకత్వానికి కావలసిన సౌలభ్యాన్ని కలిగిస్తుంది.

### 6.7.3 సామర్థ్యం

సంస్థల ద్వారా వ్యక్తుల విలువాంశాలను ప్రభావితమొనర్చుటకు అధికార వినియోగం, వ్యవస్థ విశ్వాసాల అభివృద్ధి అనేవి మంచి సాధనాలుగా ఉపయోగపడుతాయి. కాని ప్రతి విధాన నిర్ణయంలోను, యదార్థధార నిర్ణయాలు కూడా ఉంటాయి. ఇవి సామర్థ్యంపైన గల విమర్శద్వారా ప్రభావితం చేయబడ్డాయి. అంటే తక్కువకాలంలో, తక్కువ ఖర్చులతో లక్ష్యాలను చేరడం అనుభావన కలదు. ఏ లక్ష్యాలను సాధించాలి అన్నప్పుడు సమర్థత కారకం తటస్థంగా ఉంటుంది. "సమర్థవంతంగా చెయ్యి" అని ఇచ్చే ఆజ్ఞ పాలనా వ్యవస్థలోని వ్యక్తుల నిర్ణయాలపై బాగా ప్రభావాన్ని చూపిస్తుంది.

### 6.7.4 సలహా, సమాచారం

విధాన నిర్ణయ ప్రక్రియకు ఒక రూపాన్నివ్వడంలో సమాచారం పాత్ర చాలా ఉంటుంది. "యదార్థ నిర్ణయాలు" చేయడంలో అందుబాటులోఉన్న సమాచారం ముఖ్యపాత్ర వహిస్తుంది. సమర్థవంతంగా సమాచారానివ్వగల సంస్థ వ్యక్తుల ప్రవర్తనను నియంత్రించడమేకాక, నిర్ణయాలు, చర్యలలో ఏకత్వాన్ని సాధించగలదు.

### 6.7.5 శిక్షణ

శిక్షణ ఒక వ్యక్తి మానసికంగా సంసిద్ధుడై ఒక సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా ఆలోచించడానికి, పనిచేయడానికి సాధనంగా పనిచేస్తుంది. సమర్థవంతమైన శిక్షణవల్ల వ్యక్తి సంస్థ లక్ష్యాలు, నమూనాల కనుగుణంగా తన వివేచననుపయోగించి పనిచేయడానికి కావాలసిన సౌలభ్యాన్ని కలిగిస్తుంది. కావలసిన సమాచారాన్ని, సంస్థ లక్ష్యాలను వ్యక్తులకు తెలియజేసి వారికి వ్యవస్థకు కావలసిన మంచి నిర్ణయాలు తీసికొనుటలో శిక్షణ తోడ్పడుతుంది.

పై చర్చలవల్ల మానవ కార్యకలాపాలలో ప్రవర్తనా ప్రాముఖ్యం ఏమిటో తెలుస్తుంది. ప్రత్యేకంగా, పాలనా వ్యవస్థలో దానికి ప్రత్యేక లక్షణాలు కలవు. ఈ చర్చలో ఇంకా తెలిసేదేమిటంటే, వ్యవస్థా విశ్లేషణలో దాని నిర్మాణం, అందులోని మానవసంబంధాలో కాకుండా నిర్ణయీకరణ ప్రధాన అంశంగా ఉండాలి.

ఈ చర్చలో క్రమానుగతశ్రేణి, సమన్వయం, పని విభజన, ప్రత్యేకీకరణలవంటి కొన్ని నియమాలకు నిర్ణయీకరణ ప్రక్రియతో ఎలా సంబంధం కలవనేది తెలియజేయడం జరిగింది. వ్యవస్థానిర్మాణానికి కావలసిన ప్రయత్నాలను కూడా చర్చించడం జరిగింది. నిర్మాణ నిర్ధారణాంశాలైన అధికారం, విధేయత, సమర్థత, శిక్షణ మున్నగునవి ప్రవర్తనా ఎంపికను పరిమితంచేసి, సామూహిక సమిష్టి కృషిని పెంపొందించుటకు ఉద్దేశించబడ్డాయి. ఒక వేళ సంస్థలోని ప్రతివ్యక్తిని తన ఇష్టంవచ్చినట్లు ప్రవర్తించ అనుమతిస్తే, సామూహిక కృషి సాధ్యంకాదు. అందుకే వ్యవస్థా నిర్మాణం అవసరమైంది. మానవ ప్రవర్తన మరియు నిర్మాణంతో దానికి గల అంతర్గత సంబంధాలు, సమూహ కృషి వ్యవస్థా అధ్యయనంలో ప్రవర్తనా దృక్పథానికి ముఖ్య ఆధారాలను కల్పించాయి.



B R A O U

## మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 6

1. బర్నార్డ్ ప్రకారం అధికారం అంటే ఏమిటి ?

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

2. వ్యవస్థ విధేయత అంటే ఏమిటి ?

..................................................................................................

..................................................................................................

..................................................................................................

..................................................................................................

## 6.8 విమర్శనాత్మక పరిశీలన

ప్రవర్తనా దృక్పథం కూడా ఎంతో విమర్శకు గురి అయింది. దానిలో ముఖ్యమైనవి :

### 6.8.1 దీనికి తగినంత సైద్ధాంతిక ఆధారం లేదు

సాంప్రదాయిక దృక్పథం అసందర్భంగాను, అంతర్గత ఘర్షణలతోనూ కూడుకొని ఉన్నదని విమర్శించిన ఈ ప్రవర్తనా దృక్పథం కూడా వ్యవస్థా ప్రవృత్తిని వివరించుటకు తగిన సైద్ధాంతిక పునాదులను ఏర్పర్చలేదు. దీని విశ్లేషణ అంతా కేవలం సంస్థలో మానవుని 'అంతర్గత' విషయాలకే పరిమితం అయింది. ఈ దృక్పథం, వ్యవస్థ పనిచేసే వ్యార్తి సామాజిక పరిస్థితిని దృష్టిలోకి తీసికోలేదు. సామాజిక, చారిత్రిక, రాజకీయ, అర్థిక, భౌగోళిక, సాంస్కృతిక కారకాలను దృష్టిలోకి తీసుకోకపోవడం, వ్యవస్థను దాని విశాల సామాజిక వ్యవస్థ నుండి వేరుచేసినట్లుఅవుతుంది. ఇది ఈ దృక్పథంపై పెద్ద పరిమితిగా పనిచేసింది.

### 6.8.2 ఇది రాజకీయాలకు దూరం

పాలనా వ్యవస్థ రాజకీయ వ్యవస్థలో ఒక ఉపవ్యవస్థ మాత్రమే. రాజకీయాలు, రాజకీయాధికారమే పాలనావ్యవస్థయొక్క లక్ష్యాలను నిర్ణయిస్తుంది. ఇది ఎక్కువగా రాజకీయ ప్రక్రియ ప్రభావంతో పనిచేస్తుంది. పాలనా సంస్థలు రాజకీయ వ్యవస్థనుండి స్వతంత్రమైనదిగా భావించి, ఈ దృక్పథం సాంప్రదాయిక దృక్పథం వలనే రాజకీయాలతో సంబంధం లేదనే దృష్టితో పనిచేసింది. విలువలకు ప్రాధాన్యాన్నిచ్చే ఈ దృక్పథం ప్రజాసంస్థల విలువలపై ప్రభావాన్ని చూపే రాజకీయప్రక్రియను విస్మరించుట కొంత వరకు ఆశ్చర్యకరమే.

### 6.8.3 విలువలతో కూడిన తటస్థ దృక్పథం

ఈ దృక్పథం ఒకవైపు విలువల ఆధార నిర్ణయాలను విశ్లేషిస్తూనే హేతుబద్ధభావనను వివరించుటలో నైతిక అంశాన్ని ముట్టుకోనేలేదు. ఈ దృక్పథం, లక్ష్యాలను చేరడానికి తగిన సాధనాలను ఎన్నుకోవడంలోనే హేతుబద్ధత ఉంటుందని చెపుతుంది. సమాజంలోని అధిక సంఖ్యాక ప్రయోజనార్థం ఏది కావాలో, ఏది అవసరం లేదనే అంశాలను విమర్శనాత్మకంగా చూడలేని దృక్పథం సరైన అభివృద్ధిని తీసుకురాజాలదు, మరియు సరైన దృక్పథాన్ని కూడా ఇవ్వలేదు. ఈ దృక్పథం ప్రకారం చూస్తే సమాజంలోని నైతిక విలువలకు సరిపోని పనులను కూడా హేతుబద్ధమైనవిగా చూసే

ప్రమాదం ఉంది. ఉదాహరణకు ఒక దొంగ తను ఎన్నుకొన్న సాధనాలద్వారా దొంగతనం చేసి తన లక్ష్యాన్ని చేరగలిగితే అది హేతుబద్ధమే అవుతుంది. నిష్పాక్షిక లేదా తటస్థ దృక్పథంలోగల ఈ ప్రమాదాన్ని ప్రవర్తనా దృక్పథం గుర్తించలేదు.

### 6.8.4 ఈ దృక్పథం ఆచరణాత్మకంగా లేదు

ఈదృక్పథంపై గల మరొక విమర్శ ఏమంటే వ్యవస్థను అర్థం చేసుకొనుటకు ఇది సైద్ధాంతిక స్థాయిలో ఒక సాధారణ వివరణను మాత్రమే ఇవ్వగలిగింది. సంస్థను ఎలా అభివృద్ధి చేయాలనే విషయంలో ఒక పరిపాలకునికి ఇది ఏ విధంగానూ సహాయపడదు. సాధారణ వివరణ మాత్రమే ఇచ్చినందున, వ్యవస్థలో విధాన ప్రక్రియను మెరుగుపర్చుటకు గాని, లేదా వ్యవస్థ పని తీరును మెరుగుపర్చుటకుగానీ నిర్దిష్ట సలహాలను ఇవ్వలేకపోయింది.

### 6.8.5 ఆదర్శ ప్రాయం

అధికారం, హేతుబద్ధతా భావనలు మానవ ప్రవర్తనను ఆదర్శమైన దృష్టితో వివరించాయి. మానవ ప్రవర్తనను నియంత్రించే భౌతిక, చారిత్రక పరిస్థితులను దృష్టిలోకి తీసుకోలేదు. "వ్యవస్థా మనిషిని", 'అర్థిక మనిషి'తో పోల్చడం జరిగింది. ఈ రెండు అంశాల మధ్యనున్న బేదం తీవ్రమైనది. అర్థిక మానవుని మీది చర్చంతా, అతని భౌతిక ప్రవర్తనకు చెందినది. ఈ అంశం 'పాలనా మానవుని'పై జరిగిన చర్చలో కనిపించలేదు. ఉత్పత్తి ప్రక్రియలు, సాధారణ మానవ సంబంధాలు, విలువల పర నిర్ణయాలు మరియు ప్రవర్తనా ఎంపికను నిర్ధారిస్తాయనే విషయం ఈ దృక్పథంలో పూర్తిగా విస్మరించబడింది. ఆదర్శమైన వివరణ సైద్ధాంతిక పరంగా బాగానే ఉన్నట్లు కనిపించింది ఇది అచరణకు పనికిరాదు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 7**

1. ప్రవర్తన దృక్పథంపై గల ప్రధాన విమర్శను సంక్షిప్తంగా వివరించండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 6.9 సారాంశం

వ్యవస్థా సిద్ధాంతంలో ప్రవర్తనా దృక్పథం ఒక పెద్ద మలుపును తీసుకవచ్చింది. వ్యవస్థా అధ్యయనానికి, ఈ దృక్పథం చేసిన కృషి చాలా చెప్పుకోదగ్గది. ఇది వ్యవస్థా అధ్యయాన్ని, దాని సాంకేతిక సూత్రాల మరియు నిర్మాణాల అధ్యయనం నుండి ఇంకా ముందుకు తీసుకవెళ్ళింది. ఇది విలువలతో కూడిన నిర్ణయ ఆధారమైన ప్రవర్తనను అధ్యయనంలోకి తీసుకవచ్చింది. ఇది వ్యవస్థలను నిర్ణయీకరణవంటి కొత్తదృక్కోణంలో అర్థంచేసుకోనుటకు వీలు కల్పించింది. ఈ దృక్పథం "అనాసక్త పరిధి", హేతుబద్ధత, గమ్యాలు-సాధనాలు వంటి తాత్విక విషయాలను కూడా సిద్ధాంతంలో చేర్చడం జరిగింది. ఇందులో సాంప్రదాయ సిద్ధాంతపు నియమాలను నూతన దృష్టితో వివరించడం జరిగింది. వ్యవస్థా నిర్ధారకాలైన నిర్మాణం, ప్రవర్తన, మరియు వ్యవస్థా ప్రభావ రీతులపై జరిగిన చర్చ పాలనను అర్థం చేసుకోవడానికి ఎంతగానో తోడ్పడుతాయి. నిజానికి, తరువాత కాలంలో సైమన్ అర్థిక వ్యవస్థపై కృషిచేయడం, పాలనా వ్యవస్థ అధ్యయానానికి నష్టంగా పరిగణించవచ్చును. విమర్శకుల ఉద్దేశంలో, సైమన్ అదే రంగంలో తన పరిశోధనను ఇంకా కొనసాగించినచో పాలనా అధ్యయనం ఒక శాస్త్రంగా చాలా లాభపడేది. ప్రవర్తనా దృక్పథం సైద్ధాంతిక పరిధిని విస్తృతం చేయడమేకాక, వ్యవస్థపైన, ప్రత్యేకంగా వ్యవస్థాప్రవర్తనపై ఎంతో చర్చను పరికొల్పిందనడంలో సందేహం లేదు.



B R A O U

## 6.10 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

**అభ్యాసం 1**

1. రెండు దృక్పథాలు ప్రాథమికంగా మానవుని పైననే దృష్టి కేంద్రీకరించినప్పటికి మానవ సంబంధాలు దృక్పథం వ్యవస్థలో పనిచేసే వ్యక్తుల మధ్య సంబంధాల గూర్చి చర్చిస్తే, ప్రవర్తన దృక్పథం ఒక వ్యవస్థపనిలో మానవ విలువలూ, హేతుబద్ధతలపై దృష్టి కేంద్రీకరిస్తూ మానవ **అంతర్గత** సంబంధాల గూర్చి చర్చిస్తుంది.

**అభ్యాసం 2**

1. చెస్టర్ ఐ. బర్నార్డ్, హెర్బర్ట్ ఎ. సైమన్‌లు
2. బర్నార్డ్ సంతృప్తికి ఆధారాలైన నాలుగు ప్రోత్సాహకాలను సూచించాడు. అవి: (1) వస్తుపర ఆకర్షణలు, (2) వ్యక్తిగత ఆధిక్యత, హోదా, అధికారం, భౌతిక పరంకాని ప్రోత్సాహకాలు, (3) పనిలో వాంచనీయమైన భౌతిక పరిసరాలు, (4) పనిచేస్తున్నందుకు గర్వపడడం.

**అభ్యాసం 3**

1. బర్నార్డ్ ప్రకారం అధికారం ఒప్పుకోబడటానికి నాలుగు రకాల పరిస్థితులుండాలి. అవి:
   - (అ) తెలియజేసే అంశం ఎదుటి వారికి అర్థమయ్యేలా ఉండాలి,
   - (ఆ) ఇచ్చేఆజ్ఞలు వ్యవస్థ లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలి,
   - (ఇ) ఆజ్ఞలు వ్యవస్థలోని వ్యక్తుల అభిరుచులకు అనుగుణంగా ఉండాలి,
   - (ఈ) సంబంధిత వ్యక్తి శారీరకంగానూ, మానసికంగానూ ఆజ్ఞలను పాటించగల సమర్ధుడై ఉండాలి.
2. **అనాసక్త** పరిధి(Zone of Indefference) అంటే : బర్నార్డ్ అధికారం ఒప్పుకునేదానిపై ఆధారపడి ఉంటుందని చెప్పాడు. వ్యక్తులు కొన్ని మానసిక పరిధులను నిర్మించుకుంటారని, ఆ పరిధికి బయట ఉన్న ఆజ్ఞలు తిరస్కరించబడుతాయని దానిని అనాసక్త పరిధి అని, కాబట్టి ఆజ్ఞలు ఒప్పుకోబడాలంటే ఆసక్త పరిధులు కల్పించబడాలని, ఈ పరిధిలోకి వచ్చేటట్లు చేస్తే ఆజ్ఞలను తప్పక పాటిస్తారని సూచించాడు.

BRAOU

**అభ్యాసం 4**

1. (అ) హెర్బర్ట్ సైమన్

**అభ్యాసం 5**

1. సైమన్ ప్రకారం నిర్ణయీకరణ అంటే వివిధ ప్రత్యామ్నాయాలలో ఒక దానిని ఎంపిక చేసుకోవడం అని అర్థం.
2. చివరి లక్ష్యం చేరేదాకా తీసుకున్న నిర్ణయాలన్ని విలువలతో కూడిన నిర్ణయాలుగానూ, ఆ లక్ష్యాల అమలుకు సంబంధించి తీసుకున్న నిర్ణయాలన్ని యదార్థాలతో కూడిన నిర్ణయాలని ప్రవర్తనా దృక్పథం వివరిస్తుంది.
3. నిర్ణయీకరణలో హేతుబద్ధత అనేది విలువలు యదార్థాలను బేరీజు వేసుకోవడంపై ఆధారపడి ఉంటుంది. అయితే యదార్థాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకోవడాన్నే హేతుబద్ధమైన నిర్ణయాలు అంటారు.

అభ్యాసం 6

1. జవాబు కోసం 6.7.1 చూడండి.
2. జవాబు కోసం 6.7.2 చూడండి.

అభ్యాసం 7

1. ప్రవర్తన దృక్పథంపై గల ప్రధాన విమర్శ ఏమంటే :

(అ) వ్యవస్థా ప్రవృత్తిని వివరించుటకు తగిన సైద్ధాంతిక ప్రాతిపదికను ఏర్పరచుకోలేదు,

(ఆ) పాలనను రాజకీయాలతో సంబంధం లేనిదిగా భావిస్తుంది,

(ఇ) విలువతో కూడిన, తటస్థ దృక్పథం,

(ఈ) ఇది ఆచరణాత్మకం కాదు, ఆదర్శవంతమైనది మాత్రమే.

## 6.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయుండి.

1. ప్రవర్తనా ఉద్యమానికి బెర్నార్డ్ చేసిన కృషిని చర్చించండి.
2. వ్యవస్థా అధ్యయనంలో నిర్ణయీకరణ ప్రాముఖ్యాన్ని వివరించండి.
3. నిర్ణయీకరణలో హేతుబద్ధత పాత్రను చర్చించండి.
4. పాలనా ప్రక్రియలోని నిర్ణయీకరణ ఎలా భేదాన్ని కలిగియుందో చర్చించండి.
5. నిర్ణయీకరణలో గల వివిధ వ్యవస్థా ప్రభావ రీతులను తెలుపండి.
6. ప్రవర్తనా దృక్పథంపై గల విమర్శను వివరించండి.

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయుండి.

1. 'సహకార పద్ధతి' భావనను చర్చించండి.
2. నిర్మాణాత్మక దృక్పథంపై సైమన్ విమర్శను తెలుపండి.
3. నిర్ణయీకరణలో విలువల వాస్తవాల పాత్ర ఎట్టిది.
4. లాంఛన ప్రాయమైన, లాంఛన ప్రాయంకాని వ్యవస్థల మధ్య గల వ్యత్యాసాలను వివరించండి.
5. "అనాసక్త పరిధి" అంటే ఏమిటి.

## 6.12 సంప్రదింపు గ్రంథాలు


1. Herbert A. Simon : Adiministrative Behaviour

2. Chester I Barnard : The Functions of the Executive

3. D Ravindra Prasad V.S. Prasad & P. Satyanarayana : Administrative Thinkers.


రచయిత : జి. హరగోపాల్

BRAOU

# భాగం-7: ఆవరణ దృక్పథం

విషయక్రమం


7.0 లక్ష్యాలు

7.1 పరిచయం

7.2 ఆవరణ భావన

7.3 మూడు రకాల సామాజిక వ్యవస్థల నమూనాలు

7.4 పారదర్శనిక సమాజం లక్షణాలు

7.4.1 లాంఛనత్వం

7.4.2 భిన్నత్వం

7.4.3 అతివ్యాప్తి

7.5 సాల నమూనా-పారదర్శనిక సమాజంలోని పాలనా ఉపవ్యవస్థ

7.6 ఇతర ఉపవ్యవస్థలు

7.6.1 క్లెక్ట్స్

7.6.2 బజార్ క్యాంటీన్

7.7 విమర్శ

7.8 సారాంశం

7.9 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

7.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

7.11 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 7.0 లక్ష్యాలు

పాలన వ్యవస్థపై ప్రభావం కలిగి ఉండే పరిసరాలను వివరించే నేపథ్యంలో మొత్తం ప్రపంచంలోని సమాజాల లక్షణాలను వివరించడానికి ఈ భాగం ప్రయత్నం చేస్తుంది. ఈ భాగం చదివితే మీరు క్రింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- అభివృద్ధి చెందిన, వెనుకబడిన, పారదర్శనిక సమాజాలలో పాలన వ్యవస్థ లక్షణాలు
- పారదర్శనిక సమాజం లక్షణాలు

## 7.1 పరిచయం

మూడవ ప్రపంచదేశాలు ఆవిర్భవించడం, పాశ్చాత్య వ్యవస్థా సిద్ధాంతాలు పరిపాలనా అధ్యయనానికి పనికిరావనే అవగాహన పెరగడంవల్ల పాలనా అధ్యయనంలో ఆవరణ దృక్పథం యొక్క అవసరం ఏర్పడింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం స్వాతంత్ర్యం పొందినట్టి మూడవ ప్రపంచ ...లు అమెరికన్ నిపుణుల సలహాలపై ఎక్కువ ఆధారపడడం జరిగింది. అయితే వారి సలహాలను ...ించినప్పటికీ, మూడవ ప్రపంచ దేశాల రాజకీయ వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉండి, పాలనా వ్యవస్థలు ...మర్థంగా తయారైనాయి. ఈ దేశాల ఆర్థిక వ్యవస్థలు సంక్షోభంలోపడ్డాయి. ఈ పరిస్థితి

పాశ్చాత్య శాస్త్రవేత్తలను కలవరప ... పర్యావసానాలే నూతన సిద్ధాంతాలు, వివరణల ఆవిర్భావానికి దోహదం చేశాయి. ఈ ... వింది. ఈ సందర్భంలోనే ఆవరణ శాస్త్ర భావన కూడా ఉద్భవించింది.

పాలనావరణ భావన ఆవి ... ంచడానికి కారకుడైన ఫ్రెడ్ డబ్ల్యు. రిగ్స్ చైనాలో జన్మించి, అమెరికాలో శిక్షణ పొందిన శా ... స్త్రవేత్త. దేశం వెనుకబాటుతనాన్ని, మార్పు ప్రక్రియను అర్థంచేసు కొనుటకుగాను రిగ్ ... థాయిలాండ్, ఫిలిప్పైన్స్, భారతదేశాలను సందర్శించాడు. వీటి పరిశీలనలే అతను ఆవరణ భా ... న రూపొందడానికి దారితీసినాయి. రిగ్స్ పాశ్చాత్యదేశాల వ్యవస్థా సిద్ధాంతాలు అభివృద్ధి చెంద ... తున్న దేశాలకు సరిపోతాయా? అనే మౌలిక ప్రశ్నను లేవనెత్తాడు. ఈయన లేవనెత్తిన రెండవ ప్రశ్న, పాశ్చాత్య సమాజాలను వివరింపగల్గిన సిద్ధాంతాలు, మూడవ ప్రపంచ దేశాల అభివృద్ధి క్రమాన్ని ఎందుకు వివరించలేకపోతున్నాయి అనేది. ముందు జరుగబోయే చర్చ అంతా కూడా ఈ రెండు ప్రశ్నలకు సంబంధించిందే.

ప్రతి సమాజం కూడా దాని ఉప వ్యవస్థలను ప్రభావ మొనరించే కొన్ని లక్షణాలను కలిగి యుంటుందని రిగ్స్ వివరించాడు. దాదాపు పాశ్చాత్య సిద్ధాంతాలన్నియు వ్యవస్థ బహిర్గతాంశాలు అంటే సాధారణ సమాజ ఆర్థిక పరిసరాలపైననే దృష్టి కేంద్రీకరించాయిగాని వాటి వ్యవస్థలతో దాని సంబంధాన్ని గూర్చి వివరించలేవని రిగ్స్ భావించాడు. ఈ కారణంచేతనే ఈ సిద్ధాంతాలు ఆచరించవలసిన లేదా వ్యవస్థలు పనిచేయువలసిన సామాజిక, సాంస్కృతిక పరిసరాలను గుర్తించకపోయే సిద్ధాంతాల వ్యవస్థల విస్తృత ఏర్పాటు గావించబడింది. ఇతను మూడవ ప్రపంచదేశాల అవసరాలను, డిమాండులను తీర్చుటలో ఈ పాశ్చాత్య నమూనాల అసమర్థతల కారణాలను గుర్తించాడు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి– అభ్యాసం 1**

1. పాలనావరణ దృక్పథాన్ని ప్రతిపాదించిన వారు ఎవరో సూచించండి.

(అ) ఎల్టన్ మేయో

(ఆ) రిగ్స్

(ఇ) వీడ్నర్

## 7.2 ఆవరణ భావన

ఆవరణ భావన, జీవశాస్త్రంలో ఉపయోగించే ఆవరణ భావన నుండే తీసికోవడం జరిగింది. ఒక మొక్క పెరుగుదలకు తగిన వాతావరణం, నేల, తేమ, ఉష్ణోగ్రత అవసరమని జీవశాస్త్రంలో నిరూపించబడింది. ఒక ప్రత్యేక వాతావరణంలో పెరిగే మొక్క వేరేవాతావరణంలో పెరుగలేదు. అదే విధంగా, ప్రతి సమాజానికి దాని ఆర్థిక నిర్మాణం, చారిత్రక విలువలు, సాంస్కృతిక రీతులు, రాజకీయ ప్రక్రియలు మున్నగునవి ఉంటాయి. భౌతిక వాతావరణం లాగానే, సాంస్కృతిక వాతావరణం సామాజిక వ్యవస్థాలక్షణాలు అచ్చటి భావాలకు, సంస్థలకు రూపాలనిస్తాయి. ఒక మొక్క ఎలాగైతే విభిన్న వాతావరణంలో పెరగలేదో అట్లే ఒకే రకమైన సంస్థలుకూడా విభిన్న చట్రంలో మనగలగడం కష్టం.

ఇతర సిద్ధాంతాలవలెగాక, ఆవరణ సిద్ధాంతం వ్యవస్థా దృగ్విషయాన్ని అర్థం చేసుకొనుటకు, విశాల భావనాత్మక నిర్మాణాన్ని, వ్యవస్థా దృక్పథాన్ని అనుసరించి పరిశీలిస్తుంది. ఒక ఉప వ్యవస్థపై దృష్టిని కేంద్రీకరించే బదులు ఈ సిద్ధాంతము పూర్తి, వ్యవస్థను దృష్టిలోకి తీసికొంటుంది.

## 7.3 మూడు రకాల సామాజిక వ్యవస్థల నమూనాలు

రిగ్స్ స్థూలస్థాయిలో వ్యవస్థలను విశ్లేషించి ఆ లక్షణాలను సూక్ష్మస్థాయిలో గల ... ప్రయత్నించాడు. ద్వ... స్వామ్యం, మార్కెట్, సంఘంవంటి ఉపవ్యవస్థలకు అన్వయించుటకు

B R A O U

ప్రపంచ సమాజాలన్నింటిని తీసికొని వాటిని సంయోజిత, పారదర్శనిక, ప్రతిఫలన అను మూడు రకాల సమాజాలుగా విభజించినాడు. ఆవరణ సిద్ధాంతాన్ని అవగాహన చేసుకోవాలంటే ఈ మూడు నమూనాలను అర్థం చేసుకోవాలి.

### 7.3.1 సంయోజిత సమాజాలు

అనువంశిక విలువల అధిక్యతగల సంప్రదాయ సామాజిక వ్యవస్థలను సంయోజిత సమాజాలని నిర్ణయించబడింది. ఈ సమాజంలో వ్యక్తి ప్రాధాన్యతను నిర్ణయించేవి అనువంశిక విలువలేగాని అతడు సాధించిన కృత్యాలు కావు. నిర్మాణ విధుల దృక్పథం ప్రకారం, సంప్రదాయ సామాజిక వ్యవస్థలన్నీ వెనుకబడిన దేశాలే అని తెలుపబడింది. ఇచ్చట నిర్మాణాలలోను, విధులలోను ప్రత్యేకీకరణ తక్కువ స్థాయిలో ఉంటుంది. వేరేవిధంగా చెప్పాలంటే, సంయోజిత సమాజాలలో, ఒకే నిర్మాణ వ్యవస్థ ఎన్నో విధులను నిర్వహిస్తుంది. లేదా ఒకే విధిని ఎన్నో నిర్మాణ వ్యవస్థలు నిర్వహిస్తాయి. ఒకే నిర్మాణం ఒకే విధిని నిర్వహించే ప్రత్యేకీకరణ ఈ సమాజాలలో దాదాపు కానరాదు. ఈ సందర్భంగా ఈ సమాజాలలో ఒక రాజు శాసన నిర్మాణ, కార్యనిర్వాహక, న్యాయసంబంధ విధులను చేపట్టడం, అట్లే ఒక చర్చి మతపరమైన విషయాలేకాక, ప్రజాసంక్షేమం (దానధర్మాలు, విద్యావ్యాప్తి, ప్రజారోగ్యం వంటి విధులను చేపట్టడంలాంటి విషయాలను ఉదాహరణాలుగా చెప్పవచ్చు. ఈ తక్కువస్థాయి ప్రత్యేకీకరణయే సంప్రదాయ సమాజాల సంస్థలలో తక్కువ సమర్థతకు, తక్కువస్థాయి నైపుణ్యానికి కారణాలౌతాయి.

### 7.3.2 ప్రతిఫలన సమాజాలు

ప్రతిఫలన సమాజాలలో నిర్మాణాలలోనూ, విధులలోనూ అధికస్థాయి ప్రత్యేకీకరణ ఉంటుంది. ప్రతిఫలన సమాజంలో ఒక వ్యక్తిస్థానం అతడు సాధించిన కార్యాలపై ఆధారపడి ఉంటుంది. కాని అతడు ఒక ప్రత్యేక కుటుంబంలో పుట్టినంతమాత్రాన కాదు. ఇటువంటి సమాజాలలో హేతువాద, లౌకిక విలువల అధిక్యత అధికంగా ఉంటుంది.

### 7.3.3 పారదర్శనిక సమాజాలు

సంప్రదాయ సామాజిక నిర్మాణం కలిగిన అభివృద్ధి చెందుతున్న దేశాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలయొక్క సంస్థలను అరువు తెచ్చుకొన్నాయి. కాని వాటితోపాటు ఉండే నిర్మాణాలను, విలువలను వీరికి అనుకూలమైన విధంగా సమర్థవంతంగా అనుకరించలేక పోయినాయి. ఆ సంస్థలలో ఉండే ఆధునికత ఈ సామాజిక వ్యవస్థలో ఉండే ఆచార, సాంప్రదాయాలతో ఘర్షణపడడం జరిగింది. ఫలితంగా, ఆ సంస్థల బాహ్యస్వరూపం అంతర్గత ప్రక్రియల, వ్యవస్థ వాస్తవిక నడవడితో ఘర్షణ కలిగియుంది. ఈ ప్రవృత్తిని వివరించడానికి ఆవరణ దృక్పథం, భౌతిక శాస్త్రంలోని కాంతి సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకోవడం జరిగింది. ఒక సూర్యకిరణంలో ఏడు రంగులు (విబ్ జియార్) మిళితమై ఉంటాయి. ఇది ఒకే నిర్మాణంలో నిర్మాణ విధుల సమ్మేళనాన్ని సూచిస్తుంది. అదే కిరణం ఒక పట్టకం గుండా ప్రసరించినప్పుడు పరివర్తనం చెంది వివిధ రంగులను కనిపింపచేస్తుంది. ఈ రంగులు పూర్తి ప్రత్యేకీకరణ చెందిన నిర్మాణాలు, విధులను సూచిస్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలను సూర్యకిరణాన్ని పరివర్తనం చెందించు స్వభావం కలిగిన పట్టకంతో పోల్చవచ్చు. వేరే విధంగా చెప్పాలంటే, సూర్యకిరణం పట్టకంలో మార్పుచెందుతుంది. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశాలను పారదర్శనిక సమాజాలని వర్ణించబడింది.

### మీ అవగాహనను పరీక్షించుకోండి—అభ్యాసం 2

1. సంయోజిత, ప్రతి ఫలన సమాజాల మధ్యగల భేదం వివరించండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

2. అభివృద్ధి చెందుతున్న దేశాలను పారదర్శనిక సమాజాలుగా ఎందుకు పిలవబడుతున్నాయి.

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

## 7.4 పారదర్శనిక సమాజాల లక్షణాలు

అధునిక మరియు సంప్రదాయాల మధ్య జరిగే పరస్పర చర్యల వల్ల పారదర్శనిక సమాజాలు కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంటాయి. పరస్పర చర్యలవల్ల ఈ సమాజాలలో లాంఛనత్వం, అతివ్యాప్తి, భిన్నత్వం అనే లక్షణాలను కలుగజేస్తాయని ఆవరణ దృక్పథం తెలుపుతుంది. రిగ్స్ ఈ లక్షణాలను విశ్లేషించడమే కాక వాటిని సమాజంలోని ఉపవ్యవస్థలకు కూడా అన్వయింపజేశాడు.

### 7.4.1 లాంఛనత్వం

లాంఛనత్వం విషయాన్ని చెప్పడానికి, దానిని అచరించడానికి మధ్యగల అఖాతాన్ని సూచిస్తుంది. ప్రతిసమాజంలోను ఉండే లాంచనత్వపు స్థాయి అచ్చటి సామాజిక, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి నిర్ణయింపబడుతుంది. కొన్ని సమాజాలలో లాంఛనత్వస్థాయి అధికంగా ఉండగా, మరికొన్ని సమాజాలలో ఇది తక్కువగా ఉండవచ్చు. ప్రతిఫలన లేదా సంయోజిత సమాజాలతో పోల్చిచూసినప్పుడు, పారదర్శనిక సమాజాలలో లాంఛనత్వం ఎక్కువగా కనిపిస్తుంది. సంయోజిత, ప్రతిఫలన సమాజాలలో వాస్తవికత ఎక్కువగా ఉండి, చెప్పిన ఉద్దేశ్యాలకు, చేసే పనితీరుకు మధ్య తేడా దాదాపు తక్కువగా ఉంటుంది. లాంఛనత్వపు స్థా... వివరణకు పారదర్శనిక సమాజాలలో స్పష్టంగా కనిపించే అధునికత మరియు సంప్రదాయాల ... ఘర్షణలు పేర్కొనవచ్చు. మనం భారత సమాజాన్నే తీసుకుంటే, దానిలో లోతుగా వేళ్ళూ...ని వున్న లాంచనత్వానికి దాని సామాజిక, ఆర్థిక వ్యవస్థనుండే ఎన్నో ఉదాహరణ లివ్వవచ్చు.

సాంస్కృతిక విషయాన్ని తీసుకుంటే చాలామంది వరకట్నం తీసికోవడాన్ని ఖండించవచ్చు. కాని తమ స్వవిషయానికి వచ్చేసరికి వరకట్నాన్ని డిమాండ్ చేయకపోయినప్పటికీ, ఇస్తే వద్దనరు. ఆర్థిక విషయానికొస్తే, చాలా మంది దారిద్ర్య నిర్మూలన గురించి మాట్లాడినప్పటికి బీదవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. తత్ఫలితంగా, సామాజిక జీవితం చాలావరకు కృత్రిమ లేదా కపట లక్షణం కలదిగా చెప్పబడుతున్నది.

రాజకీయ విషయాన్ని పరిశీలిస్తే, రాజ్యాంగ చట్టం పనికిరాకుండా పోవడానికి ముఖ్యకారణం లాంఛనత్వమే. మన సమాజంలో రాజ్యాంగపర లాంఛనత్వం చాలా విస్తృతంగా కలదు. రాజ్యాంగపర లాంఛనత్వం అంటే, రాజ్యాంగ సూత్రాలకు, వాటి వాస్తవికతకు మధ్యగల తేడాను తెలుపుతుంది. దీనికి ఎన్నో ఉదాహరణ లివ్వవచ్చు. రాష్ట్ర ముఖ్యమంత్రి క్రమపద్ధతిలో ఎన్నుకోబడిన మెజారిటీ పార్టీ నాయకుడై ఉండాలి. అయితే అనేక సందర్భాలలో వారిని కేంద్రనాయకత్వమే నియమించడం మనం చూస్తూనే ఉన్నాం. క్యాబినెట్ పద్ధతి ప్రభుత్వం సమిష్టి బాధ్యతా నియమంపై పనిచేయవలసి ఉండగా అధికార మంతయు కేంద్రస్థాయిలో ప్రధాన మంత్రిలోనూ, రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి లోనూ కేంద్రీకరించబడుచున్నది. ఇంకొక ఉదాహరణ: రాజ్యాంగంలో శాసన నిర్మాణ శాఖకున్న స్థానం. రాజ్యాంగం ప్రకారం శాసన నిర్మాణశాఖ శాసనాలు తయారుచేస్తుంది. అయితే శాసన నిర్మాణశాఖ యొక్క కార్యక్రమాలను పరిశీలిస్తే, శాసన సభ్యులు చాలా సమయం విధానాలతో సంబంధంలేని విషయాలపైననే వెచ్చించడం జరుగుచున్నది. వారు చిన్న విషయాలపై అనవసరపు చర్చలు, విమర్శలు జరపడంతోనే కాలం వెచ్చించడం జరుగుతుంది. శాసన సభ్యులు, శాసన సభకు సన్నద్ధులైపోవడం చాలా అరుదు. అందుచే విధాన నిర్ణయశక్తిని, రాజకీయ కార్య నిర్వాహక శాఖయో లేదా ఉద్యోగి బృందమో అపహరించుకోవడం జరుగుతుంది. పై ఉదాహరణకు భారత సమాజంలో ఉన్న లాంఛనత్వాన్ని, ఆ సమాజ పారదర్శనిక లక్షణాన్ని తెలుపుతాయి.

### 7.4.2 భిన్నత్వం

పారదర్శనిక సమాజాలలో భిన్నత్వం కూడా అధిక స్థాయిలో ఉంటుంది. సమాజంలో భిన్నాభిప్రాయాలు, ఆధునిక మరియు సాంప్రదాయక విలువల మధ్యఘర్షణలవల్ల కొన్ని సార్లు సామాజిక భిన్నత్వం యెంతగా కనిపిస్తుందంటే, కొందరు అత్యాధునిక విమానాలతో ప్రయాణించగా చాలా మంది ఇంకా ఎడ్లబండ్లపై ఆధారపడుతుంటారు. సాంస్కృతికంగా చూసినా, ఒకవైపు ఆధునిక పాశ్చాత్య జీవితాన్ని గడిపే వారుండగా, మరొకవైపు పురాతన సాంప్రదాయ జీవితాన్ని గడిపేవారుంటారు. ఒకవైపు ఆధునాతన వైద్యశాలలుండగా మరొకవైపు ప్రజలు మంత్ర-తంత్రాలు, మూఢాచారాలను పాటిస్తారు. సామాజిక పరిస్థితులను అంచనావేస్తే, ఒకవైపు ఆధునిక పరిశోధనా సంస్థలుండగా, మరొక వైపు జ్యోతిషశాస్త్రంపై ఆధారపడడం జరుగుచున్నది.

ఈ విధంగా ఆలోచనా విధానంలోనూ, ఆచరణలోనూ, జీవిత విధానంలోనూ ఉండే ఘర్షణలు సమాజంలో పెరిగే అస్పష్టతలకు కారణాలవుతున్నాయి. ఈ పరిస్థితుల కారణంగానే ప్రణాళిక అసమర్థమై, ఏది ప్రధానమో, ఏది అప్రధానమో తెలియకుండా పోతుంది. అందుకే వ్యవస్థ వివిధ ఒత్తిడులకు లోనై అభివృద్ధి కార్యక్రమాల అమలులో అవకతవకలు, ఘర్షణలు ఏర్పడుతాయి. బలహీన వర్గాల ప్రగతే ముఖ్య లక్షణమని నిర్ణయించిన, కార్యక్రమాల ఫలితాలు ధనికులకు చేరుతాయి.

భిన్నత్వం బహుప్రమాణాలకు దారితీస్తుంది. బహుప్రమాణాల పరిస్థితిలో వ్యక్తులు గాని, సంస్థలు గానీ, ఏక రూపకత, స్పష్టమైన సూత్రాలకు కట్టుబడి పనిచేయవు. ఉదాహరణకు, ఒక కుటుంబములో అత్త నిర్వహించే పాత్ర మన సామాజిక పరిస్థితిని తెలియజేస్తుంది. అత్త తన కోడలు కోర్కెలను పక్కకు పెట్టి ఆమె ఉమ్మడి కుటుంబం నుండి వేరు పడడాన్ని వ్యతిరేకిస్తుంది. తన కోడలు వల్లనే కుటుంబంలో చీలికలు వచ్చినట్లు ప్రచారం చేస్తుంది. అదే తన కూతురు ఉమ్మడి కుటుంబంలో ఉండటంపట్ల అసంతృప్తిని తెలియజేస్తే ఆమెను వేరుపడమని సలహా ఇస్తుంది. వేరుపడటంలో ఉండే లాభాలను గురించి కూతురుకు, అల్లునికి బోధిస్తుంది. అత్తలో ఉండే ఈ విలువల ఘర్షణకు మూలం సమాజంలో ఉండే భిన్నత్వపు విలువలు. ఆమె విలువల సంక్షోభం కుటుంబ వ్యవస్థ, సంప్రదాయస్థితి నుండి ఆధునిక కుటుంబానికి మార్పుచెందడంవల్ల ఏర్పడుతుంది. ఆమె విలువలపట్ల ఆమెకు స్పష్టత లేక పోవడం వల్లనే తన కోడలుకు ఒక నియమాన్ని తన కూతురుకు మరొక (దానికి వ్యతిరేకమైన) నియమాన్ని వర్తింపజేస్తుంది. ఇది పారదర్శనిక సమాజంలో ఉండే ముఖ్యలక్షణంగా చెప్పవచ్చును.

BRAOU

### 7.4.3 అతివ్యాప్తి

అతివ్యాప్తి ముఖ్యంగా, సంస్థలలోనూ, వాటి విధులలోనూ ఉండే ప్రతిరూపనను తెలియజేస్తుంది. సంయోజిత సమాజాలలో ఒకే నిర్మాణం దాదాపు అన్ని రకాల విధులను నిర్వహించగా, ప్రతిఫలన సమాజాలలో ప్రత్యేకీకరణ బాగా పెరిగి ఒక నిర్మాణం ఒక విధిని మాత్రమే నిర్వహిస్తుంది. ఈ రెండు లక్షణాల కలయికవల్ల విధులనిర్వహణలో అతివ్యాప్తి ఏర్పడుతుంది. మత సంస్థలు అయిన చర్చిగానీ, దేవాలయంగానీ మతసంబంధమైన పనులను మాత్రమేగాక, విద్యాసంస్థలు, వైద్యశాలల నిర్వహణ, స్థానిక రవాణా వంటి ఇతర విధులను కూడా నిర్వహిస్తాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి– అభ్యాసం 3**

1. పారదర్శనిక సమాజం లక్షణాలు ఏమిటి?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

2. లాంచనత్వం అంటే మీరు ఏమి అర్థం చేసుకొన్నారు?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 7.5 సాలానమూనా - పారదర్శనిక సమాజంలోని పాలన ఉప వ్యవస్థ

పారదర్శనిక సమాజంలో ఉండే లక్షణాలన్నీ దాని ఉపవ్యవస్థలన్నింటిలో ప్రతిబింబిస్తాయి. అదే విధంగా ఇవి పాలనా ఉపవ్యవస్థలో కూడా కనిపిస్తాయి. పారదర్శనిక సమాజంలోని పాలనా ఉపవ్యవస్థను 'సాలా' అని రిగ్స్ పేర్కొన్నాడు. ఇంతకు ముందు వివరించినట్లుగానే సంయోజిత సమాజంలో, అనువంశిక మరియు పూర్తిగా వ్యక్తిగత విలువలే పని చేస్తుంటాయి. దీనిలోని పరిపాలనా వ్యవస్థను 'చేంబర్' అని వ్యవహరిస్తారు.

ప్రతిఫలన సమాజంలో దీనిని 'బ్యూరో' లేకా 'ఆఫీసు' (కార్యాలయం) అని పిలుస్తారు. ప్రతిఫలన సమాజంలో పరిపాలనా వ్యవస్థ అవ్యక్తిగతక్రమం మరియు ఆధునిక విలువలకు కట్టుబడి పనిచేస్తుంది. పారదర్శనిక సమాజంలో పాలనా వ్యవస్థ అనేది పైన వివరించిన రెండు విభిన్న సమాజాల ఫలితమని చెప్పవచ్చు. కనుక పారదర్శక సమాజంలోని ఆఫీసు ప్రతిఫలన సమాజంలోని పాలన వ్యవస్థను వివరించుటకు 'ఆఫీసు' అనే పదాన్ని ఉపయోగించడమనేది తప్పుడు అవగాహనకు దారి తీస్తుందని ఆవరణ దృక్పథం భావిస్తుంది. ఆధునిక ఆఫీసులను వివరించడం ద్వారా పారదర్శనిక సమాజంలోని 'ఆఫీసు' యొక్క పనిని వివరింలేము. ఇది నిర్మాణ విధుల ప్రత్యేకీకరణ తక్కువ స్థాయిలో ఉండడంవల్లను, మరియు సమాజ వ్యవస్థ ప్రభావం పాలనపైపడుటవల్లనూ జరుగుతున్నదని చెప్పవచ్చు. అందుకే రిగ్స్ దీనిని 'ఆఫీసు' అనే దానికి బదులు 'సాలా' అనే పదాన్ని వాడాలని సూచించాడు.

'సాలా' అను పదం పుట్టుకను తెలుపడానికి రెండు వాదనలు కలవు. కొందరు ఈ పదం స్పానిష్ భాషనుండి పుట్టిందని భావించారు. భాషలో ఈ పదం, ప్రభుత్వం కార్యాలయం, మతపరమైన సమావేశం, ఒక గది, ఒక ఆట స్థలం మున్నగువాటిని సూచించుటకు వాడబడుతుంది. మరి కొందరి ప్రకారం ఈ పదం సంస్కృత పదమైన 'శాల' నుండి ఉద్భవించింది. ఈ పదాన్ని వివిధ నిర్మాణాలకు, విధులను సూచించుటకు వాడుతారు. పాఠశాల, నర్తనశాల, పానశాల, మున్నగు పదాలు అన్ని రకాల నిర్మాణాలను ఒకే వివరణలో తెలుపుతాయి. రిగ్స్ విశ్లేషణవల్ల తెలిసేదేమిటంటే నిర్మాణం విధులలో ప్రత్యేకీకరణ లోపించటం వల్లనే వివిధ నిర్మాణాలకు, విధులకు ఒకే పదాన్ని వాడడం జరుగుతుంది. అందుకే ఇతడు వివిధ విధులను నిర్వహించే ఆఫీసు వ్యవస్థను 'సాలా' గా వివరించినాడు. 'సాలా' లో పారదర్శనిక సమాజాల లక్షణాలైన లాంఛనత్వం, భిన్నత్వం, అతివ్యాప్తి కనిపిస్తాయి. ఇచ్చట ఆఫీసు వ్యవస్థకు ఈ లక్షణాలను అన్వయించి చూడడం జరిగింది.

BRAOU

పారదర్శనిక సమాజంలో కనిపించే లాంఛనత్వం, దాని పరిపాలనా వ్యవస్థలో కూడా కనిపిస్తుంది. ప్రతిఫలన సమాజంలోని ఆఫీసు ఎక్కువమటుకు వెబర్ నిర్వహించిననియమాల ప్రకారం పనిచేస్తుంది. వెబర్ న్యాయబద్ధ హేతుబద్ధమైన ఉద్యోగీ స్వామ్య లక్షణాల నెన్నింటినో తెలిపినాడు. ఇతడు నియమబద్ధమైన ప్రవర్తనకు, అవ్యక్తిగత క్రమానికి ప్రాధాన్యత నిచ్చారు. అతడు భర్తీ పదోన్నతలు యోగ్యత ఆధారంగా ఉండాలని, ఉద్యోగం పూర్తికాల వృత్తిగా/ పనిగా ఉండాలని గుర్తించాడు. ఇవన్నియు ప్రతిఫలన సమాజంలోని 'ఆఫీసు' లో ఉండే లక్షణాలు. సంయోజిత సమాజంలో పరిపాలన వ్యక్తిగతమైనదై, వ్యక్తిగత విధేయుతలపై ఆధారపడి ఉంటుంది. పారదర్శనిక సమాజంలో పాలనా వ్యవస్థ పూర్తిగా నియమాల ప్రకారం లేదా పూర్తిగా వ్యక్తిగతమైనదిగా గాని ఉండదు. ఫలితంగా నిర్దేశించి నియమాలు ప్రతిఫలన సమాజంలోని ఆఫీసు లేదా 'బ్యూరో' వలె చెప్పబడి, ఆచరణలో సంయోజిత సమాజ 'చేంబర్' లాగ పనిచేస్తుంది. ఈ విధంగా చెప్పే దానికి, చేసేదానికి (నియమాలకు, ఆచరణలకు,) తేడాయే లాంఛనత్వానికి దారి తీస్తుంది.

భారత పాలనా వ్యవస్థను పరిశీలించినచో పారదర్శనిక సమాజ ఉప వ్యవస్థ లక్షణాలు గోచరిస్తాయి. భర్తీకీ, పదోన్నతికి యోగ్యతను సూత్రప్రాయంగా అంగీకరించినప్పటికి, వాటిలో ఆశ్రిత పక్షపాత ప్రభావాల పాత్ర వుంటూనే ఉంది. అదే విధంగా పాలనా వ్యవస్థ నిర్ణయించిన నియమ నిబంధనల ప్రకారంనడవదు. ఒక పరిశీలకుడు "భారతపాలనా వ్యవస్థను" ఒక ప్రయివేటు స్వర్గం,

ప్రజా అరణ్యంగా అభివర్ణించాడు. అనగా పాలనా వ్యవస్థలో వ్యక్తిగతంగా పరిచయాలున్నవారికి చాలా సులభంగానూ, వేగంగాను పనులు జరుగుతాయి. కాని పాలనా వ్యవస్థలోని వ్యక్తులతో పరిచయంలేనప్పుడు వారికిపనులు ఆలస్యంగా జరుగుతాయి లేదా జరగకుండానే పోతాయనే విషయాన్ని తెలుపుతుంది. వాస్తవంలో పాలనావ్యవస్థ నియమ - నిబంధనల ప్రకారం నడవకపోవడం వల్ల పైరవీలు, బయటి ఒత్తిడులు ఆ వ్యవస్థలో భాగంగా చోటుచేసుకున్నాయి. ఈ రకమైన ప్రత్యేక లక్షణాలు, విధుల వైరుధ్యం కలిగి ఉండటంవలన రిగ్స్ ఈ వ్యవస్థను 'సాలా' నమూనాగా వివరించాడు.

వివిధ రాకాల విలువల మధ్య ఘర్షణల ఫలితమే 'సాలా' ఆవిర్భావం. ఇది ఏ ఒక రకం నియమ నిబంధనలకు కట్టుబడి ఉండకపోవడంవల్ల బహు ప్రమాణాల పరిస్థితికి దారితీస్తుంది. 'ఆఫీసు' వ్యవస్థలో అయితే పాలనావిధులు చాలా క్రమబద్ధకంగానూ, నియమబద్ధంగాను జరుగుతాయి. అందుకు భిన్నంగా, 'సాలా' పనిలో ఏకత ఉండదు. అందుకే ఇచ్చట నియమనిబంధలు అరుదుగా పాటిస్తారే గాని తప్పనిసరిగా కాదు. భిన్నత్వం లక్షణంవల్ల కొన్నిసార్లు పరస్పర విరుద్ధమైన నియమాలు, పద్ధతులు కలిసి ఉండడం జరుగుతుంది. ఉదాహరణకు భారత 'సాలా' నమూనాలో నియమాలను ఉల్లంఘించడం సాధారణవిషయమే. ఉదాహరణకు బహిరంగపోటీ, రిజర్వేషన్ పద్ధతిని చెప్పవచ్చు. యోగ్యతను భర్తీకి ఆధారంగా ఒప్పుకుంటూనే కొన్ని సమాజిక వర్గాలకు యోగ్యతను కాదని రిజర్వేషన్ కల్పించబడుతుంది. ఇది సమాజంలో గల ఆర్థిక తారతమ్యాలు, విభజనల కారణంగా ఏర్పడింది. పాలనా వ్యవస్థ బహు ప్రమాణాల లక్షణాన్ని తెలుపుటకు ఇటువంటి ఉదాహరణలెన్నయినా ఇవ్వవచ్చును.

'సాలా' లో అతివ్యాప్తికి సంబంధించినా పాలనా అతివ్యాప్తికి ఎన్నో ఉదహరణ లివ్వవచ్చును. మనదేశంలో విద్యావ్యాప్తిని ప్రభుత్వ సంస్థలు మాత్రమేకాక, పంచాయితీరాజ్ వంటి స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మత సంస్థలు, ప్రయివేటువ్యక్తులు నిర్వహించడాన్ని బట్టి మనం గమనించవచ్చు. ప్రభుత్వ విద్యా సంస్థలలో ఆధునిక పాఠశాలల నుండి గ్రామాలలోని ఏకోపాధ్యాయ పాఠశాలల వరకు వివిధ రకాల పాఠశాలలు కలవు. అందుకే బహుత్వాన్ని 'సాలా' నమూనా లక్షణంగా చెప్పవచ్చును. భారత పాలనా వ్యవస్థలోని వివాదస్పదమైన అంశాలలో విధుల విభజనలో స్పష్టత లోపించడంవల్లనే ఆయా శాఖల అభిప్రాయాలకోసమై ఒక శాఖ నుండి మరొక శాఖకు తిప్పడం జరుగుతుంది. విధుల నిర్వహణలో గల అతి వ్యాప్తివల్లనే ఫైళ్ళు పై నుండి క్రిందికి, క్రింది నుండి పై స్థాయికి ప్రయోగించడం జరుగుతుంది. అందుకే రిగ్స్ దృష్టిలో పారదర్శనిక సమాజంలోని పాలనా వ్యవస్థ 'ఆఫీసు' పద్ధతులను పాటించక 'సాలా' నమూనా లక్షణాలను కలిగి ఉంటుంది.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి— అభ్యాసం 4**

1. భారతదేశ కార్యాలయ వ్యవస్థను రిగ్స్ 'సాలా' అని ఎందుకు వర్ణించాడో వివరించండి.
.......................................................................................................
.......................................................................................................
.......................................................................................................
.......................................................................................................

## 7.6 ఇతర ఉపవ్యవస్థలు

పాశ్చాత్య నామకరణాలు పారదర్శనిక సమాజాల సాంస్కృతిక లేదా ఆర్థిక కార్యకలాపాలను వివరించలేవని రిగ్స్ భావించాడు. అందుకే రిగ్స్ సాంస్కృతిక సంఘాలను 'క్లెక్ట్స్' గాను, మార్కెట్ వ్యవస్థ ను 'బజార్-క్యాంటిన్' నమూనాగాను వివరించాడు. ఈ రెండు ఉప వ్యవస్థల గురించి క్రింద వివరించబడింది.

### 7.6.1 క్లెక్ట్స్

ప్రతిఫలన సమాజంలో వ్యక్తుల, వృత్తి సంబంధ, సాంస్కృతిక, లేదా సామాజిక పరమైన అవసరాలను తీర్చుటకు ఎన్నో క్లబ్బులు, ఇతర వృత్తి సంఘాలు ఉన్నాయి. సంయోజిత

Dr. BRAOU LIBRARY
Acc. No: T-3478
Class No: 350 PRA

సమాజాలలో సంకుచిత, కుటుంబ విధేయుతలపై ఆధారపడి ఏర్పడే కొన్ని గణాలు ఉంటాయి. ఉదాహరణకు భారతదేశంలోని కులవ్యవస్థను ఒక గణంగా చెప్పవచ్చు. పారదర్శనిక సమాజంలో ఉండే ఆధునిక సంఘాలు చాలా వరకు ఈ గణాల ప్రయోజనాలను కాపాడేవిగా ఉన్నాయని రిగ్స్ భావించాడు. కాబట్టి అవి రూపంలో క్లబ్బులను పోలి ఉన్నప్పటికీ, పనితీరులో 'గణం' (సెక్ట్) ను పోలి ఉంటాయి. వాటిని క్లబ్బులని కాని సెక్ట్‌లనికాని పిలువలేము. అందుకే రిగ్స్ 'క్లబ్బు' (club) లో నుండి కొన్ని పదాలను (cl), 'సెక్ట్' (sect) లో నుండి కొన్ని పదాలను (ect) తీసికొని వాటిని 'క్లెక్ట్' (clect) లు అనే కొత్త పదంతో పిలిచాడు. అందువల్ల 'క్లెక్ట్' ను పారదర్శనిక సమాజంలోని ఒక సాంస్కృతిక ఉప వ్యవస్థగా చెప్పబడుతుంది.

### 7.6.2 బజార్ క్యాంటీన్

ప్రతిఫలన సమాజంలోమార్కెట్ ధరలు సప్లై, డిమాండ్‌ల ఆధారంగా నిర్ణయించబడుతాయి. ఉత్పత్తిదారులకు, అమ్మకందారులకు, వినియోగదారులకు మధ్యగల సంబంధాలు అవ్యక్తిగతంగా ఉంటాయి. కనుక ధరలు ఒక క్రమ పద్ధతి ప్రకారం నిర్ణయించబడుతాయి. కాని పారదర్శనిక సమాజంలో మార్కెట్ పాత్ర ఈ విధంగా ఉండదు. అమ్మకందార్లు కొత్తవానికి ఎక్కువ ధరకు, స్నేహితునికి తక్కువ ధరకు అమ్మవచ్చును. ఒక్కొక్కసారి వస్తుధర కొనేవాని బేరమాడే శక్తిపై ఆధారపడి నిర్ణయింపబడుతుంది. బేరమాడడం, ఒకే వస్తువుకు వ్యక్తుల బట్టి ధరలు నిర్ణయించడమనేది మార్కెట్ వ్యవస్థకు పనికిరాదు. అందుచే పారదర్శనిక సమాజంలోని మార్కెట్‌కు ప్రత్యేక లక్షణాలుండడంవల్ల దానిని 'బజార్' అని వర్ణించబడింది. ఇందుకు ఉదాహరణగా రిగ్స్ సబ్సిడి ధరలను, ఆహార పదార్థాలమ్మే కొన్ని క్యాంటీన్‌లను పేర్కొన్నాడు. కొన్ని క్యాంటీన్‌లలో సంక్షేమ కార్యక్రమాలకు గాను తాము అమ్మే పదార్థాలపై అధిక ధరలు వసూలు చేయవచ్చు. అందుకే రిగ్స్ పారదర్శనిక సమాజంలోని ఆర్థిక ఉపవ్యవస్థలు 'బజార్ క్యాంటిన్' నమూనాగా వర్ణించాడు. ఈ విశ్లేషణ మారుతున్న సమాజంలోని స్థూల ధోరణులు దాని ఉప వ్యవస్థలపై ఏ విధంగా ప్రభావాన్ని చూపిస్తాయో తెలుపుతుంది. అయినప్పటికీ ఈ సిద్ధాంతం ఎన్నో విమర్శలకు గురైె పాలనా సాహిత్యంలో దీనిపై ఎంతో చర్చ జరుగుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి– అభ్యాసం 5**

1. 'క్లెక్ట్' అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

2. పారదర్శనిక సమాజంలోని మార్కెట్‌ను బజార్ క్యాంటీన్ గా ఎందుకు పోల్చబడింది.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 7.7 విమర్శ

విమర్శకులు ఈ దృక్పథం పరిసరాలకు, పాలనపై వాటి ప్రభావానికి అనవసరమైన ప్రాధాన్యత నిచ్చినట్లు అభిప్రాయపడ్డారు. పరిపాలన సమాజ సాధారణ లక్షణాలను, సమాజంలోని పరిస్థితులను ప్రతిబింభించనిచో మార్పు ఎక్కడ నుండి వస్తుంది? ఈ దృక్పథం సమాజ వ్యవస్థకు దాని ఉపవ్యవస్థకు మధ్య సమతౌల్యం ఉన్నట్లు భావిస్తుంది. సమతౌల్య దృక్పథం గల నమూనా నిశ్చలతకు దారితీస్తుంది. కాని మార్పుకు కాదు. అభివృద్ధి చెందిన సమాజలకు సమతౌల్యం అనుకూలంగానే



BRAOU

ఉండవచ్చుగాని, సమాజమార్పును కోరే అభివృద్ధి చెందుతున్న సమాజాలలో సమతౌల్యం మార్పుకు ప్రతికూలమే గాక, విరుద్ధంగా కూడా పనిచేస్తుంది.

## (1) మార్పు వ్యతిరేక స్వభావం కలది

సమాజంలో అన్ని రంగాలలో మార్పును తీసుకురావలసిన బాధ్యత పరిపాలన వ్యవస్థలపై ఉన్నదని భావించడం జరుగుతున్నది. నిజానికి అభివృద్ధికి పాలుపడే ఉద్యోగిస్వామ్యం గురించి జరిగే చర్చ అంతా మార్పును గురించినదే. విమర్శకుల ప్రకారం, ఆవరణ దృక్పథం పాలనా వ్యవస్థను మార్పుకు ఏజంటుగా చూడడం లేదు. ఈ రకమైన విశ్లేషణ నుండి ఆవిర్భవించే సమాజ వ్యవస్థ ఎక్కువగా స్థిర ప్రభావాన్ని కలిగి ఉండడమే గాక, ఉద్యోగిస్వామ్యానికి బయట జరిగే మార్పులకు సంబంధాన్ని వివరింప లేకపోవచ్చును. ఈ సిద్ధాంతం పాలనా వ్యవస్థ పరిసరాల ప్రభావాలకు లోనౌతుందే తప్ప పరిసరాలను నియంత్రించే, మార్పే సాధనంగా పనిచేస్తుందని అంగీకరించబడుటలేదు.

## (2) నిరాశా జనకమైనది

ఉద్యోగిస్వామ్యం సమతౌల్య దృక్పథం గలది లేదా మార్పు వ్యతిరేక దృక్పథం గలదనే పై చర్చ నిరాశా జనకమైనటువంటిది. ఇది ప్రణాళికా పూర్వక ప్రయత్నం ద్వారా మార్పును తీసుకురాగల అవకాశాన్ని తగ్గిస్తుంది. ఇందులో మార్పును తీసుకరావడంలో పరిపాలన వ్యవస్థ యొక్క పాత్ర ఏమి లేనట్లుగా తలచడం జరుగుతుంది. అందుకే ఈ సిద్ధాంతాన్ని నిరాశాజనకమైనదిగా విమర్శించడం జరిగింది.

## (3) స్వజాతి భావం

సమాజాలను సంయోజిత, పారదర్శనిక, ప్రతిఫలన సమాజాలుగా వర్ణించడమనేది పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న విలువల ఆధారంగా జరిగింది. ప్రతిఫలన సమాజ లక్షణాలు పూర్తిగా పెట్టుబడిదారీ లక్షణాలే. రిగ్స్ విశ్లేషణలో ఇతర నమూనాలపై ప్రతఫలన నమూనా ఆధిపత్యం స్పష్టంగా గోచరిస్తుంది. అందుకే ఈ దృక్పథం పెట్టుబడిదారి వ్యవస్థయే గొప్పదని చెప్పే స్వజాతి భావనగల సిద్ధాంతంగా చెప్పవచ్చును.

## (4) పదాల గారడి

రిగ్స్ తన భావాలను వివరించుటకు, భౌతిక జీవశాస్త్రాలనుండి పదాలను విస్తృతంగా వాడాడు. సంయోజిత, పారదర్శనిక, ప్రతిఫలన, క్లెక్ట్‌వంటి పదాలు పాఠకున్ని చికాకుపర్చేవిగా ఉన్నాయి. అవే భావనలను సులభ మాటలతో వివరించినచో బాగుండేది. అందుకే విమర్శకులు పాలనా సిద్ధాంతానికి రిగ్స్ చేసిన కృషి, అందులో అస్పష్టతను సృష్టించడమేనని పేర్కొనడం జరిగింది.

## (5) ప్రమాణాత్మక సూచికల లోపం

ఈ సిద్ధాంతం సంయోజిత సమాజం, ప్రతిఫలన సమాజానికి మధ్యగల సమాజాలను పారదర్శనిక సమాజాలని చెపుతూ ఆ పారదర్శకత్వం ఏ స్థాయిలో ఉందో కొలుచుటకు కావలసిన సూచికలనేమీ చెప్పలేదు. సంయోజితం నుండి పారదర్శనిక స్థాయి వరకు గల రేఖపై ఒక ప్రత్యేక సమాజం ఎక్కడ ఉంటుందనేది స్పష్టంగా తెలియదు. ఒక ఖచ్చితమైన కొలమానం లేనందున ఈ దృక్పథానికి శాస్త్రీయత లోపిస్తుంది.

## (6) వ్యతిరేక భావనలు

పారదర్శనిక సమాజ లక్షణాలైన లాంచనత్వం, అతివ్యాప్తి, భిన్నత్వాలను పూర్తిగా వ్యతిరేక భావనలుగా చిత్రించబడ్డాయి. కాని వీటిని అనుకూల లక్షణాలు గల భావనలుగా కూడా గుర్తించ వచ్చు. మనం లాంచనత్వాన్ని గనుక తీసుకొన్నచో సమర్థవంతంగా పని చేయాలనుకున్న ప్రతిచోట లాంచనత్వం అవసరమవుతుంది. దీనిని ప్రజల కోరిక ద్వారానే నూతన, అత్యధిక సామర్థ్య స్థాయిని

చేరుకొనుటగా చెప్పవచ్చు. నిర్ణయించిన లక్ష్యాలు, ప్రమాణాలు ఉన్నతంగా ఉన్నప్పుడే వ్యక్తులుగాని, సంస్థలు గాని, తమ సామర్థ్యాన్ని పెంచుకోగలవు. లాంచనత్వాన్ని నిర్ణయించిన లక్ష్యాలకు, వాటిని చేరాలని సదుద్దేశంతో చేస్తున్న కృషికి మధ్యగల తేడా గా కూడా గుర్తించవచ్చును. అందుకే ఈ దృక్పథం పారదర్శనిక సమాజ లక్షణాలను వ్యతిరేక భావనతో వర్ణించడం జరిగింది.

## (7) పద్ధతుల సందిగ్ధత

ఆవరణ దృక్పథం, సమాజాలను మూడు ప్రత్యేక సమాజాలుగా విభజిస్తూనే, వీటిని సమైక్య పర్చడానికి ప్రయత్నిస్తుంది. సమాజాలను సమైక్యపరుస్తూ, అదే సమయంలో వాటిని విభజించడం పద్ధతి ప్రకారం సరియైనది కాదు. సమాజాలన్నీ కూడా పారదర్శనికాలే అని వాదించవచ్చు. ఆ విధంగా చూస్తే సంయోజిత, ప్రతిఫలన సమాజాలు ఊహాత్మకాలే అవుతాయి. అయితే ఈ ఊహాత్మక నమూనాతో యదార్థాన్ని అర్థం చేసుకోవడం ఎలా అనేది ముఖ్య ప్రశ్న. అందుకే విమర్శకులు ఆవరణ దృక్పథంలో చాలా సందిగ్ధత ఉన్నదని వాదిస్తారు.

### మీ అవగాహనను పరీక్షించుకోండి — అభ్యాసం 6

1. ఆవరణ దృక్పథంపై గల ప్రధాన విమర్శ ఏమిటో వివరించండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 7.8 సారాంశం

పాలనాశాస్త్ర అధ్యాయనానికి రిగ్స్ ఆవరణ దృక్పథం ఎంతగానో తోడ్పడింది. పాలనా సిద్ధాంపు పరిధులను విస్తృతం చేసిన వారిలో రిగ్స్ ముఖ్యుడు. పాలనా వాస్తవాన్ని సమగ్ర దృక్పథంతో చూచుటకు అనుభవం ఆధారంగాగల పాలనా సిద్ధాంతంలో రిగ్స్ సిద్ధాంతం రావడంతో మూడవ ప్రపంచ దేశాల అనుభవాన్ని కూడా ఆధారంగా తీసుకోవడం మొదలైంది.

ఆవరణ దృక్పథం, సాంప్రదాయ సమాజాల నుండి ఆధునాతన అభివృద్ధి చెందిన సమాజాల వరకు విస్తృత పరిధిని కలిగిఉంది. పారదర్శనిక సమాజ లక్షణాలైన లాంచనత్వం, భిన్నత్వం, అతివ్యాప్తిలపై మేధా పరమైన చర్చ ఉన్నత దశలో కొనసాగడం జరిగింది. ఈ లక్షణాలు అభివృద్ధి చెందుతున్న దేశాలలోని ప్రజల సాధారణ అనుభవంలోనివే. ఈ సమాజాలలో ఈ లక్షణాలు ఉండుటకు కారణం సాంప్రదాయానికి, ఆధునికతకు మధ్యగల ఘర్షణయే. అభివృద్ధి చెందుతున్న దేశాలలోని పరివర్తనను అర్థం చేసుకోవడానికి ఇది ఒక దృక్కోణాన్ని ఇస్తుంది. సమాజ లక్షణాలు దాని ఉప వ్యవస్థలైన పాలన, సాంస్కృతిక, ఆర్థిక వ్యవస్థలకు వర్తింపజేయడం సామాజిక వ్యవస్థలో అంతర్ సంబంధాలు స్పష్టమవుతున్నాయి. ఈ మధ్యకాలంలో వచ్చిన సిద్ధాంతాలలో ఆవరణ దృక్పథం వలె సృజనాత్మకంగానూ, వాస్తవికంగానూ, గల సిద్ధాంతాలూ చాలా తక్కువ. ఈ దృక్పథం విషయాన్ని అర్థం చేసుకోవడానికి ఎంతగానో తోడ్పడం మాత్రమేగాక, ప్రభుత్వపాలనా శాస్త్రం యొక్క విద్యాస్థాయిని పెంచింది.

BRAOU

## 7.9 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

1. (అ) ఎఫ్. డబ్ల్యూ. రిగ్స్

### అభ్యాసం 2

1. అనువంశిక విలువలు ఆధిక్యత గల సాంప్రదాయిక సామాజిక వ్యవస్థలను సంయోజిత సమాజాలని అంటారు. ఒకే నిర్మాణం వివిధ విధులను నిర్వహించడమో లేదా ఒకే విధిని వివిధ నిర్మాణాలు (వ్యవస్థలు) నిర్వహించడం ఈ సమాజాలలో కనిపించే సాధారణ లక్షణం. ఈ విధంగా కాకుండా ప్రతిఫలన సమాజాలలోని నిర్మాణాలు, విధులలోను ఎక్కువ ప్రత్యేకీకరణ ఉంటుంది.

2. జవాబు కోసం 7.3.3 చూడండి.

### అభ్యాసం 3

1. లాంఛనత్వం, భిన్నత్వం, అతివ్యాప్తి.

2. చెప్పేదానికి, వాస్తవంలో చేసేదానికి మధ్యగల అగాధాన్నే లాంఛనత్వం అంటారు.

### అభ్యాసం 4

1. పారదర్శనిక సమాజంలోని పాలనా ఉపవ్యవస్థను 'సాలా' అంటాడు రిగ్స్. సంయోజిత సమాజంలోని పాలనా ఉపవ్యవస్థ అయిన చెంబర్ లక్షణాలు, ప్రతిఫలన సమాజంలోని 'బ్యూరో' లక్షణాలు 'సాలా' లో ప్రతిబింబిస్తాయని ఇతని అభిప్రాయం. తక్కువ స్థాయీ నిర్మాణ విధుల ప్రత్యేకీకరణ, పాలన పై సామాజిక వ్యవస్థ ప్రభావం పడటం వల్ల రిగ్స్ ఈ సమాజంలోని పాలనా ఉపవ్యవస్థను సాలా అని పేర్కొన్నాడు. ఇందుకు భారతదేశ పాలనా వ్యవస్థను ఉదాహరణగా చుపించాడు.

### అభ్యాసం 5

1. సంయోజిత సమాజంలోని 'గణం' (sect) లక్షణాలు, ప్రతిఫలన సమాజంలోని క్లబ్బు (club) లక్షణాలు కలిగిన వ్యవస్థలు పారదర్శనిక సమాజంలో ఉన్నందున, వీటిని (club) లోని 'cl' ను (sect) లోని (ect) లను కలిపి "clect" (క్లెక్టు) అని పేర్కొన్నాడు.

2. మార్కెట్‌లో వస్తుధరలు సప్లై, డిమాండ్‌ల ఆధారంగా నిర్ణయించబడాలి. కాని పారదర్శనిక సమాజంలోని మార్కెట్ ధరలు కొనేవాడి బేరమాడే శక్తిపై ఆధారపడి ఉండటం, కొత్తవారికి, స్నేహితులకు రెండు రకాల ధరలు అమలులో ఉండటం వల్ల ఈ సమాజాలలోని మార్కెట్ లేదా 'ఆర్థిక ఉపవ్యవస్థ' ను 'బజార్ క్యాంటీన్' గా వర్ణించాడు రిగ్స్.

### అభ్యాసం 6

1. జవాబు కోసం 7.7 చూడండి.

BRAOU

## 7.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. పారదర్శనిక సమాజం లక్షణాలను వివరించండి.
2. 'సాలా' నమూనా అంటే ఏమిటి? ఈ నమూనాలోని పారదర్శనిక లక్షణాలు వివరించండి.
3. పారదర్శనిక నమూనా పైగల ప్రధాన విమర్శ ఏమిటి?

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. ఆవరణ అంటే ఏమిటో వివరించండి.
2. 'క్లెక్ట' భావనను తెలపండి.
3. బజారు క్యాంటీన్ నమూనాను వివరించండి.
4. సంయోజిత సమాజం లక్షణాలు పేర్కొనండి.

## 7.11 సంప్రదింపు గ్రంథాలు


1. Ramesh K. Arora(Ed) : Perspectives in Administrative Theory
2. Sachdeva D. R. & Meena Sogani : Public Administration: Concepts and Application, Associated Publishing House, New Delhi, 1980.
3. Mohit Bhattacharya : Public Administration, The World Press, Calcutta, 1981.
4. D.Ravinda Prasad, V.S. Prasad, & P. Satyanarayana : Administrative Thinkers, Sterling Publishers, New Delhi, 1989.


BRAOU

రచయిత : జి. హరగోపాల్

# భాగం-8 : తులనాత్మక దృక్పథం

విషయక్రమం


8.0 లక్ష్యాలు
8.1 పరిచయం
8.2 ప్రాధాన్యత
8.3 తులనాత్మక పాలనకు ఆధారాలు
8.3.1 విధాన పరప్రోత్సాహకాలు
8.3.2 మేధా సంబంధ ప్రోత్సాహకాలు
8.3.3 ప్రవర్తనా దృక్పథ ఉద్యమం
8.3.4 తులనాత్మక రాజనీతి ఉద్యమం
8.4 తులనాత్మక పాలనా సంఘం పాత్ర
8.5 తులనాత్మక పాలన - కొన్ని సైద్ధాంతిక దృక్పథాలు
8.5.1 ఉద్యోగిస్వామిక వ్యవస్థా దృక్పథం
8.5.2 సాధారణ వ్యవస్థల దృక్పథం
8.5.3 ప్రగతి దృక్పథం
8.6 విమర్శనాత్మక పరిశీలన
8.7 సారాంశం
8.8 మీ అవగాహనను పరీక్షించుకోండి - బవాబులు
8.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
8.10 సంప్రదింపు గ్రంథాలు


B R A O U

## 8.0 లక్ష్యాలు

ఈ భాగంలో తులనాత్మక ప్రభుత్వ పాలన ప్రధాన భావనలు వివరించబడ్డాయి. ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు గుర్తించ గలుగుతారు.

- తులనాత్మక ప్రభుత్వపాలన ఉద్యమం ప్రాధన్యత,
- తులనాత్మక ప్రభుత్వపాలన నష్టాలు.

## 8.1 పరిచయం

ప్రభుత్వ పాలన అధ్యయనంలో ఆవరణ దృక్పథంతో పాటే తులనాత్మక దృక్పథంకూడా వృద్ధి చెందింది. పరిపాలనా ప్రక్రియకు సార్వజనీన ఆధారాలను కనుగొనాలనే మేధాపూర్వక తపనే ఈ దృక్పథ ఆవిర్భావానికి కారణమైంది. ఏ అధ్యయన విషయమైన శాస్త్రస్థాయిని పొందాలంటే, దానికి సార్వజనీన గుణం ఉండాలి. ప్రభుత్వ పాలనాశాస్త్రానికి సంబంధించి అపరిష్కృతంగా ఉన్న ప్రశ్న ఏదంటే పాలనకు శాస్త్రీయత ఉందా అనేది. పరిపాలనకు శాస్త్రీయ ఆధారాలను వెతకడం అన్ని ప్రయత్నాలలో కంటే ముఖ్యమైనదని భావించబడింది. ప్రభుత్వ పాలనను శాస్త్రంగా అభివృద్ధిచేయుటకుగల అడ్డంకులలో ముఖ్యమైనవి పరిసరాలకు సంబంధించినవి. రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో, అభివృద్ధి చెందుతున్న దేశాలలోని పాలనను సంస్కృతి విలక్షణమైందిగా

భావించబడింది. తత్ఫలితంగా, ప్రతివ్యవస్థ దేనికదే ప్రత్యేకమైన వ్యవస్థలుగా రూపొందాయని భావించ బడింది. ఈ భావనే పాలన జాత్యాంతర, సంస్కృతాంతర దృక్పథంతో పరిశీలించుటకు దోహదం చేసింది. ఈ ఉద్దేశంతోనే క్రమబద్ధమైన తులనాత్మక విశ్లేషణ గావించవలసిన అవసరం ఏర్పడినది. ప్రయత్నమంతా కూడా విశాల ప్రాపంచిక అనుభవ ఆధారంగా ఒక సాధారణ పాలనా సిద్ధాంతాన్ని రూపొందించుటకేనని చెప్పవచ్చు.

## 8.2 ప్రాధాన్యత

తులనాత్మక దృక్పథంలో సామాజిక ప్రవృత్తిని అర్థం చేసుకొనుట కొత్తేమీ కాదు. క్రమ పద్ధతిలో విజ్ఞాన నిర్మాణం చేపట్టడం మొదలైనప్పటి నుండి ఏదో ఒక రూపంలో తులనాత్మక దృక్పథం ఉన్నదని చెప్పవచ్చును. మానవుడు విషయాన్ని కూలంకషంగా పరిశీలించి క్షుణ్ణంగా అర్థం చేసుకొనుటకు తులనాత్మక దృక్పథం తప్పనిసరి అయింది. ఆధునిక ప్రసారాలు, రవాణా సౌకర్యాల ద్వారా వివిధ సమాజాల మధ్య సంబంధాలు ఏర్పరచి మానవ సమస్యలను ప్రపంచ దృష్టితో పరిష్కరించుటకు కూడా తులనాత్మక విశ్లేషణ అవసరమైంది. ఈ పరిణామాల మూలంగానే వివిధ జాతుల మధ్య, వివిధ సంస్కృతుల మధ్య, ఆయా సంస్కృతులు, జాతులలోని ఉప సంస్కృతులమధ్య, ఉపజాతుల మధ్య తులనాత్మక అధ్యయనాలు మొదలైనాయి. “ఏదైనా ఒక విచారణలో వివిధ సమాజాలను శాస్త్రయుక్తంగా తులనాత్మక దృష్టితో పరిశీలించినప్పుడు వాటిలోని ఏకత్వాన్ని, విభేదాలను అసమ ధోరణులను బహిర్గతంచేసి, విశదీకరించుటను తులనాత్మక అధ్యయనం” అని ఎడ్వర్డ్ షిల్స్ భావించాడు. అంటే ఇతను విశ్లేషణ పద్ధతి, క్రమబద్ధంగా పోల్చిచూచుట, ఒకే రకమైన కారకాలు మరియు ఆ సమాజాల పోలికలు. ప్రత్యేకతలు అనే అంశాలపై దృష్టిని కేంద్రీకరించాడు. ఏ తులనాత్మక విశ్లేషణకైనా ఈ అంశాలే చాలా ముఖ్యమైనవి.

తులనాత్మక భావనకు సుదీర్ఘమైన చరిత్ర ఉన్నప్పటికీ ఈ మధ్యకాలంలో దానిపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించడం జరిగింది. ఇతర సామాజిక శాస్త్రాలలో కూడా మనం ఈ ధోరణిని చూడ వచ్చు. ఉదాహరణకు, తులనాత్మక అర్థశాస్త్రం, తులనాత్మక సమాజశాస్త్రం, తులనాత్మక రాజనీతి శాస్త్రం, తులనాత్మక చరిత్ర మున్నగునవి. ఈ ధోరణిని ప్రభుత్వ పాలనలో కూడ గుర్తించబడింది. ప్రభుత్వపాలనాశాస్త్ర అధ్యయన ప్రగతికి వివిధ సమాజాల మధ్య సిద్ధాంతాలు, అనుభవాల మార్పిడి అవసరమని ఉడ్రోవిల్సన్ తన వ్యాసంలో పేర్కొన్నాడు. టేలర్ శాస్త్రీయ నిర్వహణను లెనిన్ అహ్వానించడంవల్ల తులనాత్మక దృక్పథంపై శ్రద్ధాశక్తులు ఎక్కువైనాయి. టేలర్ కృషిని లెనిన్ మెచ్చుకోవడం వ్యవస్థాగత శాస్త్ర పరిణామంలో ముఖ్యాంశంగా పేర్కొనవచ్చు. పెట్టుబడిదారి వ్యవస్థ రూపుదిద్దుకొంటున్న సందర్భంలో రూపొందించబడిన సిద్ధాంతం, దానికి పూర్తిగా విరుద్ధమైన పెట్టుబడిదారి వ్యతిరేక రాజకీయ భావనకు కూడా అనుకూలంగా కనిపించడం గమనించదగిన విషయం. సాంప్రదాయిక పాలనా అధ్యయన దృక్పథాలన్నీ పాశ్చాత్య దేశాల అనుభావాలకే అయినప్పటికీ, పరిమితమైనాయి. అవన్నీ కూడా, సంస్కృతిక పరిధులు కలిగినవి, ప్రమాణికమైనవి, లాంఛనపరమైనవి, నియమబద్ధమైనవి, వివరణాత్మకమైనవి. ఈ సిద్ధాంతాలన్నీ కూడా స్వజాతీయ అధిపత్యాన్ని కలిగి ఉంటాయనేది వాటిపెగల ముఖ్యవిమర్శ. ఈ పరిమితుల కారణంగా, పాలనా అధ్యయనం ఒక శాస్త్రంగా వృద్ధిచెందడం కష్టతరమౌతున్నది. తులనాత్మక దృక్పథం ఈ పరిమితుల నదిగమించి పాలనా సిద్ధాంతాధారాలను విశాలతరం చేయాలని నమ్ముతుంది.

### అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1 తులనాత్మక అధ్యయనం అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

BRAOU

## 8.3 తులనాత్మక పాలనకు ఆధారాలు

తులనాత్మక ప్రభుత్వ పాలనా ఉద్యమానికి నాలుగు ఆధారాలు ఉన్నాయి. అవి: (అ) విధానపర ప్రోత్సాహకాలు, (ఆ) మేధా సంబంధ ప్రోత్సాహకాలు, (ఇ) ప్రవర్తనా దృక్పథ ఉద్యమం, (ఈ) తులనాత్మక రాజనీతి ఉద్యమం. వీటిని గూర్చి తెలుసుకుందాం.

### 8.3.1 విధానపర ప్రోత్సాహకాలు

సంక్షేమ దృక్పథంగల ఆధునికి రాజ్యాలు ఎన్నో విధాన రూపకల్పనలు చేసి, వాటి ప్రాధాన్యతలను నిర్ణయిస్తాయి. ప్రస్తుత క్లిష్టమైన సామాజిక, అర్థిక పరిస్థితులలో విధాన రూపకల్పన చాలా కష్టమైనది. దీనికి విస్తృత సమాచారం, చాలా అనుభవం కావలసి ఉంది. దీనిని వివిధ సమాజాల అనుభావాల నుండి సేకరించవలసియుంటుంది. ఎక్కడైతే ఇతరుల అనుభవాలు ఉపయోగపడుతాయో అక్కడ వనరులు, కాలాన్ని వృధా చేయనక్కరలేదు. ఎందుకంటే, ప్రతికొత్త ప్రయత్నం అనేది తప్పులు చేసి, సరిదిద్దుకోవడం మీదనే ఆధారపడియుంటుంది. తులనాత్మక దృక్పథం ఒక సమాజ అనుభవాలను మరొక సమాజానికి ఉపయోగపడేటట్లు చూడటంలో తప్పులు జరుగకుండా ఉండేటట్లు చూస్తుంది/) ప్రయత్నిస్తుంది. అందుకే విధాన రూపకల్పన ప్రక్రియకు తులనాత్మక దృక్పథం ఉపయోగకరంగా ఉంటుంది. నిజానికి విధాన రూపకల్పన అవసరాలు తులనాత్మక ప్రభుత్వపాలనా ఉద్యమానికి మంచి ప్రోత్సాహకాలుగా పనిచేస్తాయి.

### 8.3.2 మేధా సంబంధ ప్రోత్సాహకాలు

సాధారణ విషయాలను గురించి తెలుసుకోవాలనే ఉత్సుకత మానవునిలో ఏనాటి నుండో ఉన్నది. మానవ అనుభవాల ప్రత్యేకత, సంక్లిష్టత, వాటి విస్తరణల దృష్ట్యా ఆధునిక కాలంలో ఈ ఉత్సుకత ఇంకా ఎక్కువైంది. ఆధునిక పరిస్థితులే మానవ ఉత్సుకతకు పెద్ద సవాలుగా తయారయింది. మానవ అనుభవస్థాయి ప్రపంచ సూత్రాలపట్ల అస్పష్టతను ఏర్పరచి, నూతన పరిశీలనకు దారితీస్తుంది. ఈ మౌలిక సూత్రాలను తెలిసికొనుటకు జరిగే ప్రయత్నమే తులనాత్మక ప్రభుత్వ పాలనా ఉద్యమానికి తోడ్పడింది.

### 8.3.3 ప్రవర్తనా దృక్పథ ఉద్యమం

పాలనా అధ్యయనాలు మొదట నిర్మాణాలను అర్థంచేసుకోవడం వరకే పరిమితమయ్యాయి. వ్యవస్థ తీర్మాణాలను వివరణాత్మకంగా పోల్చిచూడడం జరిగేది. అయితే ఈ అధ్యయనాలు ఆశించినంత సైద్ధాంతిక దృక్పథాన్ని అందివ్వలేదు. అవి సమాచారాన్ని ఇచ్చేవిగా మాత్రం ఉండేవి. నిర్మాణ దృక్పథ వైఫల్యమే ప్రవర్తనా దృక్పథానికి దారితీసింది. మానవ ప్రవర్తనను ప్రభావితం చేసే అంశాలు పాలనా ధ్యయనం ముఖ్యాంశంగా తయారైంది. ప్రవర్త... దృక్పథం అంతకుముందున్న సిద్ధాంతాలకు సవాలుగా నిలిచి నూతన విజ్ఞానానికి పిలుపునిచ్చింది. మానవ ప్రవర్తనలోని ప్రత్యేకతయే తులనాత్మక దృక్పథాన్ని అవసరమైనదానిగాను, ముఖ్యమైనదానిగానూ, కష్టతరమైందిగానూ తయారుచేసింది. అంతేకాక, పాలనా అధ్యయనంలో ప్రవర్తనా ఉద్యమం తులనాత్మక దృక్పథం ఆవిర్భవానికి దారితీసింది.

### 8.3.4 తులనాత్మక రాజనీతి ఉద్యమం

ప్రభుత్వ పాలనా శాస్త్రం మొదటినుండే రాజనీతి శాస్త్రంలో భాగంగా ఉంటూనేఉంది. అభివృద్ధి చెందిన దేశాల రాజకీయ వ్యవస్థలు అస్థిరంగా మారడం ఒక గొప్ప సవాలుగా తయారైంది. ఇది ఒక పెద్ద సమస్యగా తయారై, రాజకీయ వ్యవస్థను సంపూర్ణంగా విశ్లేషణ చేయవలసిన అవసరం ఏర్పడింది. రాజనీతి శాస్త్రంలో పెద్ద మార్పు జరిగి రాజకీయ సంస్థల అధ్యయనం నుండి రాజకీయ ప్రవర్తనా అధ్యయనానికి దారి తీసింది. అయితే రాజకీయ ప్రవర్తనా అనేది కూలంకషమైన తీవ్ర తులనాత్మక విశ్లేషణలతో కూడుకొని వుంది. ఈ తులనాత్మక రాజనీతి ఉద్యమమే అదే కాలంలో తులనాత్మక ప్రభుత్వపాలన ఉద్యమానికి తోడ్పడింది.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

1. తులనాత్మక ప్రభుత్వ పాలన ఉద్యమానికి గల ప్రధాన ఆధారాలను పేర్కొనండి.

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

## 8.4 తులనాత్మక పాలనా సంఘం పాత్ర

అమెరికా ప్రభుత్వ పాలనా సంఘం వారు 1963లో తులనాత్మకపాలనాసంఘం అను కమిటీని నియమించినారు. చాలాకాలం వరకు ఈ కమిటీ ఫ్రెడ్. డబ్ల్యు. రిగ్స్ అధ్యక్షతన కొనసాగింది. ఈ కమిటీ మూడు లక్ష్యాలతో ఒక కార్యక్రమాన్ని రూపొందించింది. అవి: (1) పరిశోధనను ప్రోత్సహించుట, (2) భోదనను ప్రోత్సహించుట, (3) ప్రగతి పాలనలో సమర్థవంతమైన విధాన రూపకల్పనకు తోడ్పడుట. తులనాత్మక ప్రభుత్వ పాలనపై చర్చను ప్రోత్సహించుటకు ఈ కమిటీ ఎంతో కృషి చేసింది. ఈ కమిటీ ప్రగతి పాలనకు సంబంధించిన విద్యావేత్తలు, పరిపాలకుల మధ్య వారధిగా పనిచేసింది. మొత్తంమీద ఈ కమిటి ప్రభుత్వ పాలన పరిధిని విస్తృతం చేసింది. ఇది అన్ని రకాల సామాజిక శాస్త్రవేత్తలు ప్రభుత్వ పాలనా శాస్త్రంపై దృష్టి కేంద్రీకరించేటట్లు చేసి, ప్రగతి పాలన సమస్యలలో వివిధ విద్యావేత్తలకు శ్రద్ధాశక్తులను కలుగజేసింది. పాలనాప్రవర్తనకు సంబంధించిన విజ్ఞాన సముదాయంలో సార్వజనీనతను తీసుకురావడం తులనాత్మక ప్రభుత్వ పాలనా ఉద్యమ ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు.

## 8.5 తులనాత్మక పాలన - కొన్ని సైద్ధాంతిక దృక్పథాలు

తులనాత్మక ప్రభుత్వపాలనా సైద్ధాంతిక దృక్పథానికి దిగువ ఉద్దేశ్యాలు కలవు: (1) ఒక ప్రత్యేక వ్యవస్థ లేదా వ్యవస్థల సమూహ విశిష్ట లక్షణాలను తెలుసుకోవడం, (2) ఉద్యోగిస్వామ్య ప్రవర్తనలో ఒక జాతికి వేరొక జాతికి, ఒక సంస్కృతికి వేరొక సంస్కృతికి మధ్య గల భేదాలకు కారణాలను వివరించడం, (3) ప్రత్యేక పాలనా వ్యవస్థ సఫలతకు లేదా వైఫల్యానికి గల కారణాలను పరిశీలించడం, (4) పాలనా సంస్కరణల వ్యూహాలను అవగాహన చేసుకొనుట.

రిగ్స్ తులనాత్మక ప్రభుత్వ పాలనా అధ్యయన పద్ధతిలో వచ్చిన ప్రామాణిక మార్పులను మూడు రకాలుగా గుర్తించాడు. అవి: (1) ప్రమాణదృక్పథం నుండి అనుభవపూర్వక దృక్పథంలోకి, (2) ప్రత్యేక దృక్పథం నుండి సార్వజనీన దృక్పథంలోకి, (3) ఆవరణేతర దృక్పథం నుండి ఆవరణ దృక్పథంలోకి. మొదటి ధోరణి ప్రకారం ఏమి చేయాలి, అని ఆలోచించే ప్రమాణ దృక్పథం గల శాస్త్రంగా గాక, ఏమి జరుగుచున్నదో తెలిపే అనుభవ పూర్వక శాస్త్రంగా ప్రభుత్వపాలనను అధ్యయనం చేయడం జరుగుతుంది. రెండవ ధోరణిలో, ప్రత్యేక దృక్పథం, ప్రత్యేక విషయాల అధ్యయనం చేయగా, సార్వజనీన దృక్పథం మానవ ప్రవర్తనకు సంబంధించిన సాధారణ విషయాలను సూత్రీకరించడానికి ప్రయత్నం చేస్తుంది. మూడవ ధోరణి ఒక ప్రత్యేక ప్రవృత్తిని విడిగా అధ్యయనం చేయడం నుండి, ఆ ప్రవృత్తిని మొత్తం సమాజంలో భాగంగా భావించి దానికి, పాలనా వ్యవస్థకు గల సంబంధాలను అధ్యయనం చేయుటలో వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. ఈ విధంగా పాలనాధ్యాయనానికి తులనాత్మక దృక్పథంలో వచ్చిన కొన్ని మౌలిక మార్పులను గుర్తించవచ్చును.

BRAOU

రిగ్స్, హీడీ, హెండర్‌సెన్‌ల చర్చలు తులనాత్మక ప్రభుత్వ పాలనలో మూడు ముఖ్య ధోరణులకు దారి తీస్తాయి. అవి : 1) ఉద్యోగి స్వామిక వ్యవస్థా దృక్పథం, 2) సాధారణ వ్యవస్థల దృక్పథం, 3) ప్రగతి దృక్పథం.

### 8.5.1 ఉద్యోగిస్వామిక వ్యవస్థా దృక్పథం

సమాజ శాస్త్రవేత్త అయిన మాక్స్ వెబర్ న్యాయబద్ధ-హేతుబద్ధ అధికార ఆధారంగా ఒక ఆదర్శ ఉద్యోగిస్వామ్య నమూనాను రూపొందించాడు. ఈ ఆదర్శ నమూనాను తులనాత్మక పాలనా అధ్యయనంలో అతి ముఖ్య భావనగా పేర్కొనవచ్చు. వెబర్ నమూనా, ఉద్యోగిస్వామ్య నిర్మాణాత్మక లక్షణాలైన క్రమానుగత శ్రేణి, ప్రత్యేకీకరణ, హేతుబద్ధ ఉద్యోగ నిర్మాణం, యోగ్యతల ఆధారంగా ఉద్యోగుల ఎంపిక, అవ్యక్తిగతక్రమం, నియమనిబంధనల ఆధిపత్యం మున్నగు అంశాలపై దృష్టిని కేంద్రీకరిస్తుంది. వెబర్ నమూనాపై ఎంతో విమర్శ కలదు. వెబర్ నమూనా కొంతవరకు సుస్థిరంగా ఉన్న పాశ్చాత్య సమాజ వ్యవస్థలకు మాత్రమే వర్తిస్తుందని ఎందుకంటే ఈ సమాజాలలో ఉద్యోగిస్వామ్యం సమాజాన్ని ఉన్నది ఉన్నట్లుగానే ఉంచుటకు తోడ్పడుతుందని ఒక విమర్శ. అందుకే ఇట్టి ఆదర్శ నమూనా త్వరితగతిన మార్పు చెందుతున్న సమాజాలకు పనికిరాదు. త్వరితగతిన మార్పుచెందుతున్న సమాజాలైన అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉద్యోగి వ్యవస్థ మార్పుకు ఏజంటుగా పని చేయాలి. ఆ దృష్టితో చూస్తే అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలను వివరించుటకు వెబర్ విశ్లేషణ సరిపోదు. వాస్తవానికి ఉద్యోగిస్వామ్యాలు ఎప్పుడూ ఆయాసమాజాల సంస్కృతులు-విలువలకు అనుకూలంగా మలచబడతాయి. పై పరిమితులు ఉన్నప్పటికీ, వెబర్ నమూనా ప్రపంచ వ్యాప్తంగా మేధావుల దృష్టిని ఆకర్షించింది. వెబర్ ఉద్యోగిస్వామ్య నమూనా దానికదే ఒక పరికరంగా పనిచేయక పోయినప్పటికీ, తులనాత్మక విశ్లేషణకు ఒక ఆలోచనా సరళిని అందిస్తుంది. తులనాత్మక ఉద్యోగి స్వామ్య అధ్యనాలు చాలా జరిగినాయి. ఈ అధ్యనాలు పాలనా ఉపవ్యవస్థకు, రాజకీయ వ్యవస్థకు మధ్యగల సంబంధాలపై దృష్టిని కేంద్రీకరించాయి. ఉద్యోగిస్వామ్యానికి సంబంధించిన తులనాత్మక దృక్పథాలు రెండురకాలు: అవి. (1) నిర్ణయీకరణ, ప్రణాళికా రచన, కార్యక్రమ రూపకల్పన వంటి ఉద్యోగిస్వామ్య వ్యవస్థ అంతర్గత ప్రక్రియల పరిశీలన, (2) వ్యవస్థకు, బయట పరిసరాలతో గల సంబంధాల పరిశీలన. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులు, ప్రజాసంస్థలపై వాటి ప్రభావాలు అనే అంశంపై దృష్టి కేంద్రీకరిస్తుంది. ఈ విధంగా వెబర్ నమూనాను తునాత్మక దృక్పథానికి ఎంతగానో ఉపయోగిస్తున్నారు.

### 8.5.2 సాధారణ వ్యవస్థల దృక్పథం

మరొక ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త అయిన టాల్‌కట్ పార్‌సన్స్ వ్యవస్థను నిర్వచిస్తూ, "సంస్థ అంతర్గత భాగాల మధ్య సంబంధాలను నిర్వహించే పరస్పర ఆధారాల సంక్లిష్టతలు, అంశాలు, ప్రక్రియలేకాక ఆ సంస్థకు, దాని పరిసరాలకుగల పరస్పర ఆధారాలను తెలిపే భావనే వ్యవస్థ అని భావించినాడు. ఈ విధంగా వ్యవస్థా దృక్పథంలో మూడు ముఖ్యాంశాలు ఇమిడి ఉన్నాయి. 1 వ్యవస్థలోని భాగాలు, 2 ఆయా భాగాల మధ్య పరస్పర చర్యలు, 3 వ్యవస్థ, దాని పరిసరాల మధ్య జరిగే పరస్పర చర్యలు. వ్యవస్థ దృక్పథంలో పరిసరాల నుండి ఉత్పాధితాలు వ్యవస్థలోకి ప్రవేశించి, ఈ ఉత్పాదన ప్రక్రియ వ్యవస్థలో ఉత్పాదనాలను ప్రత్యేక ప్రక్రియలోను చేసే దాని ఫలితాలను వ్యవస్థలో నుండి పరిసరాలలోకి ప్రవేశింపబడుతాయని భావించబడింది. ఈ ఉత్పాదిక-ఉత్పత్తి (ఫలితాల) దృక్పథం రాజనీతి శాస్త్రంలో ఎక్కువగా వినియోగించబడుతుంది. వ్యవస్థా దృక్పథాన్ని రిగ్స్ మొదటిసారిగా తునాత్మక ప్రభుత్వపాలనలో ఉపయోగించినాడు. అతడు ఒక వ్యవసాయిక, పారిశ్రామిక నమూనాను రూపొందించినాడు. వ్యవసాయిక నమూనా వెనుకబడిన సాంప్రదాయిక దేశాలను సూచించగా, 'పారిశ్రామిక' నమూనా ఆధునిక పారిశ్రామిక సమాజాలను సూచిస్తుంది. 'వ్యవసాయిక' దశ నుండి "పారిశ్రామిక" దశకు మార్పు చెందుతున్న సమాజాలకు వర్తించే ఒక "పరివర్తన" నమూనాను రూపొందించినాడు. ఈ నమూనా విమర్శకు గురికావడంతో పారదర్శనిక నమూనా రూపొందించబడింది. నమూనా నిర్మాణం, విధుల ప్రత్యేకీకరణ ఆధారంగా నిర్మించబడింది. ఈ నమూనా తులనాత్మక అంశాన్ని గలిగియుంది. అంటే సంయోజిత నమూనా నుండి ప్రతిఫలన నమూనా వరకు గల ప్రతి సమాజాన్ని రేఖపై ఏదో ఒక స్థానంవద్ద గుర్తించవచ్చు. అంటే ఈ విధంగా ఒక నమూనా తులనాత్మక విశ్లేషణకు అవకాశం కల్పిస్తుంది.



B R A O U

### 8.5.3 ప్రగతి దృక్పథం

ఇంతకు ముందు చెప్పినట్లు అభివృద్ధి చెందుతున్న దేశాలలోగల సంక్లిష్టతయే తులనాత్మక ప్రభుత్వ పాలన, ప్రగతిపాలనల అవిర్భావానికి ముఖ్యకారణమైంది. ప్రగతి దృక్పథం అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యల ప్రాధాన్యతను తెలిపినప్పటికి అది కేవలం ఆదేశాల అధ్యయనానికే పరిమితంకాదు. పారిశ్రామికంగా ప్రగతి సాధించిన దేశాలు కూడా సామాజిక మార్పు సవాళ్ళను ఎదుర్కోవలసి వస్తుందని భావించబడింది. అందుకే 'ప్రగతి' అనేది అన్ని దేశాలకు వర్తిస్తుంది. అందుకే తులనాత్మక ప్రభుత్వ పాలనలో ప్రగతి దృక్పథానికి ప్రాధాన్యత పెరిగింది. ప్రగతిపాలన అనేది లక్ష్యం, చర్యలతో కూడిన పాలనా వ్యవస్థకు సంబంధించింది. ప్రగతి పాలన భావన అనేది ఒక రకంగా అధికారికంగా నిర్ణయించిన అభివృద్ధికర రాజకీయ, ఆర్థిక, సాంఘిక లక్ష్యాల సాధనలో వ్యవస్థకు మార్గదర్శకత్వం చూపే ప్రక్రియను తెలియజేస్తుంది. (ప్రగతి పాలనకు సంబంధించిన వివరాలను తరువాత భాగంలో తెలుపబడ్డాయి.)

పైన వివరించిన మూడు దృక్పథాలు పరస్పర ఆధారాలేగాని, దేనికదే ప్రత్యేకం కావు. ఉద్యోగిస్వామ్య దృక్పథం వివిధ సంస్కృతుల, ఉద్యోగిస్వామ్యాల మధ్యగల అభివృద్ధికర సంబంధాలను అధ్యయనంచేయుటకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. పాలనా వ్యవస్థా పని తీరును దాని సామాజిక, పరిసరాల దృష్టితో అర్థం చేసుకొనుటకు సాధారణ వ్యవస్థా దృక్పథం ఉపయోగపడుతుంది. ప్రగతి పాలనా దృక్పథం పగిపాలనా వ్యవస్థకు, దాని సామాజిక పరిసరాలకు మధ్యగల పరస్పర చర్యలను అధ్యయనం చేయడంపై దృష్టికేంద్రీకరిస్తుంది. ఈ మూడు దృక్పథాల సమ్మేళనం తులనాత్మక ప్రభుత్వ పాలనను అర్థం చేసుకోవడానికి విశాల ప్రాతిపదికను కల్పిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 3**

1. తులనాత్మక పాలనా సంఘానికి మొదటి అధ్యక్షుడు ఎవరు ?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. తులనాత్మక పాలనా సైద్ధాంతిక దృక్పథానికి గల ప్రధాన ఉద్దేశాలు ఏమిటి ?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

3. తులనాత్మక పాలనా సంఘం లక్ష్యాలు ఎట్టివి ?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

BRAOU

## 8.6 విమర్శనాత్మక పరిశీలన

తులనాత్మక దృక్పథంవల్ల కొన్ని లాభాలు ఉన్నప్పటికి దానిపై విమర్శ కూడా ఉంది. వాటిలో ముఖ్యమైనవి, ఈ దృక్పథం (అ) అచరణ యోగ్యంకానిది, (ఆ) అచారిత్రకం, (ఇ) విరుద్ధ స్వభావం కలది, (ఈ) పరిణామాత్మకత లోపించుట, (ఉ) ప్రపంచ సంఘర్షణను గుర్తించక పోవడం, (ఊ) స్వజాతి భావన కలది. వీటిని గూర్చి వివరంగా తెలుసుకుందాం.

(అ) తులనాత్మక దృక్పథం అచరణ యోగ్యంకానిది : మానవ అనుభవాల సార్వజనీతను సాధించాలనే ప్రయత్నం చాలా కష్టసాధ్యమైనటువంటిది. మానవ అనుభవాన్ని లేదా పాలనా అనుభవాన్ని సాధారణీకరించాలని చేసే ప్రయత్నంలో సామాజిక వ్యవస్థ విశిష్ట లక్షణాల నెన్నింటిలో విస్మరించే అవకాశముంది. ప్రత్యేక సందర్భాలలో ఉండే రకరకాల సామాజిక యదార్థాలను లోతుగా విశ్లేషించకుండా సాధారణీకరించడంవల్ల విషయజ్ఞానం తక్కువైపోతుంది. సార్వజనీన సిద్ధాంతాలను పెంపొందించాలంటే, ప్రతి వ్యవస్థ ఉపవ్యవస్థల గురించి సరియైన సమాచారం, వాటి విశ్లేషణ అత్యవసరం.

(ఆ) అచారిత్రికం : తులనాత్మక ప్రభుత్వ పాలనపై జరిగిన చర్చ అంతా కూడా ప్రదేశాన్ని దృష్టియందుంచుకొని పోల్చి చూడడమే జరిగింది కాని, కాలాన్ని దృష్టిలో పెట్టుకోలేదు. ఒక సామాజిక వ్యవస్థలను మరొక సమాజంతో పోల్చి చూడడం కంటే చారిత్రిక దృష్టితో వ్యవస్థగత అనుభవాన్ని కూలంకుషంగా విశ్లేషించినచో ఇంకా లోతుగా అర్థం చేసుకోనుటకు వీలౌతుంది. తులనాత్మక ప్రభుత్వ పాలన విషయంలో వ్యవస్థల చారిత్రిక దృష్టిని పూర్తిగా విస్మరించబడింది.

(ఇ) సందిగ్ధమైనది : తులనాత్మక అధ్యయనం కోసం ఉపయోగించిన వివరణలైన వెబర్ ఆదర్శ ఉద్యోగి స్వామ్యం లేదా ఉత్పాదక-ఉత్పత్తి దృక్పథం, లేదా రిగ్స్ పారదర్శక నమూనా లేదా ప్రగతి ప్రక్రియ మున్నగునవి అసందర్భంగా, అసమంజసంగా ఉన్నాయేగాని, సరియైన తులనాత్మక పరిశీలనకు ఉపకరించవు. ఈ పదాలన్నీ కూడా సందిగ్ధమైనవి, విలువలతో కూడుకున్నవి. ఇట్టి నమూనాలు తులనాత్మక పరిశీలనకు ఎలా ఉపయోగపడుతాయనే ప్రశ్నకు జవాబు దొరకదు.

(ఈ) ప్రమాణాత్మకత లోపం : తులనాత్మక ప్రభుత్వపాలనచేయు విచారణలో సరియైన ప్రమాణాత్మక పరిశీలనకు మంచి పునాదిని కల్పిస్తుంది. గుణాత్మక పదాలను వాడడంతప్ప, తులనాత్మక దృక్పథంలో ప్రమాణాత్మక సాధనాలను పెంపొందించుటకు ప్రయత్నం జరుగలేదని విమర్శకుల అభిప్రాయం. ఇతర తులనాత్మక దృక్పథాల లాగే ఈ దృక్పథం కూడా లోపాలకు గురియగుచున్నది. అందుకే తులనాత్మక దృక్పథం, ఇతర దృక్పథాల కంటే ఏ విధంగానూ మెరుగైనది కాదనే విమర్శ కలదు.

(ఉ) ప్రపంచ సంఘర్షణలను విస్మరిస్తుంది : ప్రపంచ సామాజిక, అర్థిక పరిస్థితులు ఒకే రకంగా ఉంటాయని తులనాత్మక ప్రభుత్వ పాలన భావిస్తుంది. అనుభవంలో ఏకరూపం, నిరంతరత ఉంటాయనికూడా ఇది భావిస్తుంది. అర్థిక అభిరుచులలో, సైద్ధాంతిక అలోచనా ధోరణులలో పరస్పర విరుద్ధమైన దృక్పథాలు ఉంటాయనేది తులనాత్మక పాలన విస్మరిస్తుంది. సంఘర్షణలు, వైరుధ్యాలతో కూడిన ఈ ప్రపంచాన్ని ఒకరి అనుభవం ద్వారా ఒకరు నేర్చుకునే సహకార దృక్పథం గల ప్రపంచంగా భావిస్తుంది. ఈ దృక్పథంలోని ఈ లోపమే దాని శాస్త్రీయ విలువలను, యోగ్యతను తగ్గిస్తుంది.

(ఊ) స్వజాతి భావన : పోల్చి చూడడం కోసం వాడిన నమూనాలన్నీ కూడా పాశ్చాత్య పారిశ్రామిక నమూనాలే. ఈ ప్రయత్నమంతా కూడా మూడవ ప్రపంచ దేశాలను ప్రభావపరుస్తూ, అవి పాశ్చాత్య సమాజాల స్ఫూర్తి పొందేలా చేయుటకు వాటిని ప్రోత్సాహించడమే అవుతుంది. పాశ్చాత్య ప్రగతి అనుభవమే అభివృద్ధిచెందుతున్న దేశాలకు జవాబుగా నిలుస్తుందనే భావన ఒక నమూనాగా నవాళ్ళకు గురిఅవుతుంది. ఈ నమూనాలు మూడవ ప్రపంచ దేశాలకు ఎంత వరకు

BRAOU

వర్తిస్తాయనేది అనుమానాస్పదమేగాక, హానికరం కూడా. ఎందుకు హానికరం అంటే, మూడవ ప్రపంచ దేశాల ప్రజలు ప్రత్యేక లక్షణాలు కలిగిన వారి సంస్కృతుల సమస్యలకు, వారి అనుభవాలతో కూడిన దేశీయ పరిష్కారాలకు బదులు తమ అనుభవానికి సరిపోని, తమకు అవసరంలేని పాశ్చాత్య భావాలు తమ కెంతవరకు సరిపోతాయనేది ఆలోచించకుండానే అనుకరించుటకు ప్రయత్నిస్తారు. ఈ విధంగా తులనాత్మక ప్రభుత్వ పాలన మూడవ ప్రపంచదేశాల ప్రజల సృజనాత్మక ఆలోచనా శక్తిని, విమర్శనాత్మక స్పందనకు అపారమైన నష్టాన్ని కలిగిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 4**

1. తులనాత్మక దృక్పథంపైగల ప్రధాన విమర్శ ఏమిటి ?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 8.7 సారాంశం

తులనాత్మక దృక్పథం, వ్యవస్థా సిద్ధంతాన్ని ఒక కొత్తపద్ధతిలో అర్థం చేసుకోవడానికి ఉపకరించే ప్రారంభ అంశంగా చెప్పవచ్చు. తులనాత్మక దృక్పథం పాతపద్ధతే అయినప్పటికీ, గత కొద్దికాలంలో దీని ప్రాధాన్యత బాగా పెరిగింది. దీనికి కారణం, మూడవ ప్రపంచదేశాల పెరుగుతున్న సంక్లిష్టత, అధునికి కాలపు పెరుగుతున్న ఆశలు, ఆశయాలు, అభివృద్ధి చెందుతున్న సమాజాలు అనతికాలంలో వాటి ప్రజలకు సంతోషకరమైన జీవితాన్ని అందివ్వవలసి ఉంది. తులనాత్మక దృక్పథం సమాజ అనుభవాలను పోల్చిచూడడం కోసం వివిధ సైద్ధాంతిక నమూనాలను పొందుపర్చడం జరిగింది. వీటిలో ఉద్యోగిస్వామ్య దృక్పథం, సాధారణ వ్యవస్థా దృక్పథం. ప్రగతిదృక్పథం ముఖ్యమైనవి. అయినప్పటికీ, ఏ దృక్పథం కూడా ప్రపంచ స్థాయిలో తులనాత్మక పరిశీలనకు తగినవిగా నిరూపించబడలేదు. తులనాత్మక దృక్పథం స్వజాతి భావన కలదిగా విమర్శించబడింది. పాశ్చాత్య పారిశ్రామిక నమూనాలు ఏ సమాజాలలోనైన అన్వయించుకోవడానికి ఆదర్శ నమూనాలుగా చిత్రించబడుతున్నాయనే ఫిర్యాదు కలదు. సామ్యవాద ప్రపంచ అనుభవానికి ఈ నమూనాలలో అసలే స్థానం కల్పించబడలేదు. పూర్తి ఘర్షణలు వైరుధ్యాలతో కూడిన ప్రపంచంలో చాలా వరకు స్వార్థపర విలువలు, సంకుచిత పరిశీలన ద్వారా సార్వజనీన సిద్ధాంతాన్ని తులనాత్మక పద్ధతి ద్వారా రూపొందించడం సమీప భవిష్యత్తులో జరిగే పనికాదు. అయినప్పటికి ఈ దృక్పథానికి దాని ప్రయోజనం దానికుంది. ఇది ప్రభుత్వపాలనను అర్థంచేసుకొనుటకు ఉపకరించే కొత్త దృక్పథాన్ని అందిస్తుంది.

BRAOU

## 8.8 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

**అభ్యాసం 1**

1. ఎడ్వార్డ్ షీల్స్ ప్రకారం తులనాత్మక అధ్యయనం అంటే "ఏదైనా ఒక విచారణలో వివిధ సమాజాలను శాస్త్రయుక్తంగా తులనాత్మక దృష్టితో పరిశీలిస్తున్నప్పుడు అందులోని ఏకత్వాన్ని, విభేదాలను, అసమర్థోరణులను బహిర్గతం చేసి పరిశీలించడం".

**అభ్యాసం· 2**

2. తులనాత్మక పాలనా ఉధ్యమం ఆవిర్భవించడానికి నాలుగు కారణాలు దోహదం చేశాయి. అవి

   1) విధాన పరప్రోత్సాహకాలు,

   2) మేదా సంబంధ ప్రోత్సాహకాలు,

3) ప్రవర్తనా దృక్పథం,

4) తులనాత్మక రాజకీయ ఉద్యమం.

**అభ్యాసం 3**

1. ఫ్రెడ్ డబ్బ్స్. రిగ్స్
2. జవాబు కోసం 8.5 చూడండి.
3. తులనాత్మక పాలనా సంఘం ప్రధాన లక్ష్యాలు ఏవనగా :

(అ) పరిశోధనను ప్రోత్సహించటం,

(ఆ) భోదనను ప్రోత్సహించుట,

(ఇ) ప్రగతి పాలనాలో సమర్థ వంతమైన విధాన రూపకల్పనకు పాటుపడుట.

**అభ్యాసం 4**

1. తులనాత్మక దృక్పథం పైగల ప్రధాన విమర్శ ఏమనగా :

(అ) మానవ అనుభవాల సార్వజనీనతను సాధించాలనే ప్రయత్నం చాలా కష్టమైంది కాబట్టి ఇది అచరణయోగ్యం కానిది.

(ఆ) తులనాత్మక పాలనపై జరిగిన చర్చ ఒక ప్రదేశాన్ని దృష్టిలో ఉంచుకొని పోల్చిచూడడం జరిగింది కాని కాలాన్ని దృష్టిలోకి తీసుకోబడలేదు. కాబట్టి ఇది అచారిత్రికమైనది.

(ఇ) తులనాత్మక అధ్యయనం కోసం ఉపయోగించిన వివరణలు అసందర్భంగా, సందిగ్ధంగా, అసమంజసంగా ఉన్నాయి.

(ఈ) తులనాత్మక పాలనా విచారణలో గుణాత్మక పదాలను వాడడం తప్ప ప్రమాణాత్మక సాధనాలను పెంపొందించుటకు ప్రయత్నం జరుగనందువల్ల ప్రమాణాత్మకలోపమున్నట్లు విమర్శకుల అభిప్రాయం.

(ఉ) ఇది సామాజిక, ఆర్థిక పరిస్థితుల మారని స్థితినే దృష్టిలోకి తీసుకుందిగాని, ప్రపంచ సంఘర్షణలను విస్మరించింది.

(ఊ) పాశ్చాత్య పారిశ్రామిక దేశాల నమూనాలకే ప్రాధాన్యత ఇచ్చినందున ఇది స్వజాతి భావన గలది.

BRAOU

## 8.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. తులనాత్మక ప్రభుత్వ పాలనా ఉద్యమ ముఖ్యాధారాలను చర్చించుము.
2. తులనాత్మక ప్రభుత్వ పాలనకు సంబంధించిన సిద్ధాంతపర దృక్పథాలను చర్చింపుము.
3. తులనాత్మక దృక్పథంపైగల విమర్శను వివరింపుము.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయుము.**

1. పాలన అధ్యయనంలో తులనాత్మక దృక్పథ ఆవిర్భావానికి గల కారణాలు ఏమి ?
2. తులనాత్మక పాలనా సంఘ పాత్రను చర్చించుము.
3. తులనాత్మక దృక్పథంపై ఎడ్వర్డ్ షిల్స్ పరిశీలనను వివరింపుము.

## 8.10 సంప్రదింపు గ్రంథాలు


1. Ramesh K. Arora : Comparative Public Administration, Associated Publishing House, New Delhi, 1972.

2. Ferral Heady : Public Administration: A comparative perspective, Marcel Dekker Inc, New York 1984.


రచయిత : జి. హరగోపాల్

BRAOU

# భాగం-9 : ప్రగతి దృక్పథం

విషయక్రమం

9.0 లక్ష్యాలు
9.1 పరిచయం
9.2 ప్రగతి పాలన నిర్వచనంలో ధోరణులు
9.2.1 అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ ప్రక్రియగా
9.2.2 పాలనాభివృద్ధి ప్రక్రియగా
9.2.3 అభివృద్ధి చెందుతున్న దేశాల పాలన అధ్యయనంగా
9.2.4 మార్పు, సామాజిక పరివర్తనల అధ్యయనంగా
9.3 ప్రగతి పాలన లక్ష్యాలు
9.4 ప్రగతి పాలన సందర్భం
9.5 ప్రగతి పాలన సాధనాలు
9.5.1 పాలనా వ్యవస్థ
9.5.2 రాజకీయ వ్యవస్థ
9.5.3 స్వచ్ఛంధ సంస్థలు
9.5.4 ప్రజాసంఘాలు
9.6 విమర్శనాత్మక పరిశీలన
9.7 సారాంశం
9.8 మీ అవగాహనను పరీక్షించుకోండి- జవాబులు
9.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
9.10 సంప్రదింపు గ్రంథాలు

B R A O U

## 9.0 లక్ష్యాలు

ఈ భాగంలో ప్రగతిపాలన ప్రధాన లక్ష్యాలను, దాని పరిమితులను వివరించబడింది. ఇది చదివితే మీరు కింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- పాలనా వ్యవస్థ దృక్పథంగా ప్రగతి పాలనకున్న స్థానం,
- ప్రగతి పాలన సాధనాలు,
- ప్రగతి పాలనపైగల ప్రధాన విమర్శ.

## 9.1 పరిచయం

'ప్రగతి' అను పదానికి, ఉన్నతమైన, సంపూర్ణంగా పరిపక్వత చెందిన పురోభివృద్ధి స్థితి అని వివరించబడింది. ప్రగతి పాలనపై జరిగే చర్చ ప్రగతిని, పరిపక్వత చెందు చివరి దశను నిర్ణయించకుండా, ఒక దశ నుండి మరొక దశకు ఎదిగే సమాజపు ప్రగతిశీల మార్పుగా భావిస్తుంది. ఒక నిర్ణీత

లక్ష్యాన్ని చేరడం కాకుండా, ఒక స్థితిని, ఒక ధోరణిని, ఒక నిర్దేశకత్వాన్ని, ఒక ప్రత్యేక నిర్దేశనలో జరుగుతున్న మార్పు రేటును ప్రగతిగా భావించడం జరుగుతున్నది. ఇంకా, "ఆశించిన రీతిలో, ముందుగా నిర్ణయించిన లేదా ప్రమాణీకరించిన లేదా ప్రభుత్వ చర్యల ద్వారా ప్రభావితంచేయబడ్డ మార్పునే ప్రగతిగా" చెప్పడం జరుగుతుంది. వివిధ దృక్పథాలు, వివరణలు ప్రగతి భావన విశాలమైనదని, ఇది ప్రత్యేక విలువలపట్ల పక్షపాతంకలదిగా తెలిపాయి. రిగ్స్ నిర్వచనంలో ప్రగతి అనగా "సమాజ వ్యవస్థ ప్రతిఫలన స్థాయిని పెంచడం ద్వారా దాని వివేచనా శక్తిని పెంచే ప్రక్రియ". 'ప్రతిఫలన' అనేది సమాజ వ్యవస్థలోని ప్రత్యేకీకరణ, ఐక్యీకరణస్థాయిని సూచించగా వివేచనాశక్తి ప్రత్యామ్నాయాల నుండి ఒకదాన్ని ఎన్నుకోగల శక్తిని సూచిస్తుంది. రిగ్స్ ప్రతిఫలన దశనుప్రగతికి ఆవశ్యకమైనదిగా గుర్తించాడు.

### మీ అవగాహనను పరీక్షించుకోండి- అభ్యాసం 1

1. రిగ్స్ మాటల్లో ప్రగతి అంటే ఏమిటి?

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

## 9.2 ప్రగతిపాలన నిర్వచనంలోని వివిధ ధోరణులు

సిద్ధాంత స్థాయిలో ప్రగతి పరిమాణాత్మకతకు అవకాశంగల నిరపేక్షపదంగాగాక గుణాత్మక ఫలితాలనిచ్చే సాపేక్షక పదంగా చర్చించబడుతుంది. అంతేగాక, ప్రగతి అనేది బహుళార్థక గుణం కలిగి ఉండడం వల్ల, ఏది ప్రగతి అనేది నిర్ణయించడం కష్టమైన పని. ఒకవేళ ప్రగతిని ఉత్పత్తిలో పెరుగుదల అనే సంకుచిత భావంతో చూస్తే, దానిని అర్థం చేసుకోవడం, విశ్లేషించడం సులభమవుతుంది. అట్లా కాక ఉత్పత్తి, పంపిణీని కూడా దానిలో ప్రవేశపెట్టినచో దాని పూర్తి విశ్లేషణప్రక్రియ, దానిలో ఉండే విలువలు మారుతాయి. సాంస్కృతిక మార్పు సంస్థల పెరుగుదల, రాజకీయ చైతన్యం వంటి గుణాత్మక కారకాలు ప్రగతివిశ్లేషణను చాలా కష్టతరం చేస్తాయి. ఇంకొక క్లిష్ట సమస్య ఏమంటే, ఒక వ్యవస్థను ఏ స్థాయిలో ఉంటే అభివృద్ధి చెందినదిగా గుర్తించాలి, లేదా ఏ స్థాయిలో ఉంటే వెనుకబడినదిగా గుర్తించాలి అనేది. 'అభివృద్ధిచెందిన', 'వెనుకబడిన' అనే భావాలు పూర్తిగా విలువలతో కూడుకున్నవి, అశాస్త్రీయమైనవి, కృత్రిమమైనవి అనే అభిప్రాయం కూడా ఉంది. ఈ చర్చ ప్రగతి భావన యొక్క క్లిష్టస్వభావాన్ని, బహుముఖ లక్షణాన్ని తెలుపుతుంది. ప్రగతి పాలనలో దీనికి సంబంధించిన చర్చను క్లిష్టతరం చేస్తుంది. పరిపాలనా అభివృద్ధిలో ఒక అంశం మాత్రమేగాక, సమాజంలోని ఒక వాస్తవం. అందుకే ప్రగతిపాలనా సాహిత్యంలో 'ప్రగతి' అనే పదం వివిధ అర్థాలు వివరణలు ఇస్తుంది.

ప్రగతి పాలనపైగల చర్చనంతయు నాలుగు ధోరణులుగా విభజించవచ్చు. అవి:

(అ) అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ ప్రక్రియగా ప్రగతి పాలన,

(ఆ) పాలనా అభివృద్ధి ప్రక్రియగా ప్రగతి పాలన,

(ఇ) అభివృద్ధి చెందుతున్న దేశాల పాలన అధ్యయనంగా ప్రగతి పాలన,

(ఈ) సామాజిక మార్పు, పరివర్తనల అధ్యయనంగా ప్రగతి పాలన.

ఇపుడు వీటిని గూర్చి కొంత వివరంగా తెలుసుకుందాం.

BRAOU

### 9.2.1 అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ ప్రక్రియగా

ఈ నిర్వచనం ప్రకారం పాలనను ప్రగతిపాలన, వినిమాయక (Regulatory)పాలన అని రెండు రకాలుగా విభజించవచ్చు. వినిమాయకపాలన భూమిశిస్తు వసూలు, సమాజ శాంతిభద్రతల పరిరక్షణ వంటి వినిమాయక విధులనుగూర్చి తెలుపుతుంది. ఇందుకు భిన్నంగా, ప్రగతి సాధకాలైన వ్యవసాయశాఖ, పరిశ్రమలు, నీటిపారుదల శాఖ లేదా పంచాయతీరాజ్, సహకార సంఘాల వంటి సంస్థలు ఉత్పత్తిని పెంచి, సామాజిక మార్పును తీసుకురాగలవని భావించబడింది. అందుకే ఈ శాఖల లక్షణాలు వినిమాయక భాఖల లక్షణాలకు భిన్నంగా ఉంటాయి. అందుకే వీటిని ప్రత్యేక దృష్టితో అధ్యనయం చేయడం జరుగుతుంది. 'రెవెన్యూ సంస్కృతి' 'ప్రగతి సంస్కృతి' అనే పదాలు ప్రభుత్వా పాలనా రచనలలో ఉపయోగించడం జరుగుతుంది.

ప్రభుత్వ శాఖలను పై విధంగా విభజించడం కృత్రిమం, యదార్థ వ్యతిరేకమని ఈ దృక్పథం విమర్శించబడింది. అభివృద్ధిలోని ఏ దశలోనైనా, పాలనకు అప్పగించబడిన లక్ష్యాల/గమ్యాల ఆధారంగా ఆ పాలనా పాత్రను నిర్ణయించబడుతుంది. కొన్ని శాఖలు (వినిమాయక శాఖలు) నిశ్చలత కోసం, మరికొన్ని శాఖలు (అభివృద్ధి శాఖలు) మార్పుకోసం పని చేయటం అనేది సిద్ధాంతంలో వైరుధ్యం. ఈ దృక్పథంలో ఒక రకం సంస్థలు చేసే పనిని మరొక రకం సంస్థలు తటస్థం చేస్తాయి. వ్యవహారికంగా ఈ సంస్థలు విధులను అంత సులభంగా విభజించడం సాధ్యం కాదు. రెవెన్యూ శాఖ జోక్యం లేకుండా సామాజిక మార్పు కోసం చేపట్టిన భూసంస్కరణలను అమలు పర్చగలమా అనేది ముఖ్య ప్రశ్న. విధుల నిర్వహణలో ఎక్కువగా అతి వ్యాప్తి ఉన్న సమాజంలో ఈ రకమైన విభజన ఆచరణ యోగ్యం కాదు. అందుకే ప్రగతి పాలనా అధ్యయనంలో ఈ దృక్పథం అతి ప్రాచుర్యం పొందలేదు.

### 9.2.2 పాలనా అభివృద్ధి ప్రక్రియగా

ఈ దృక్పథంలో సమాజంలో అభివృద్ధి తేవడానికి ఉద్యోగి స్వామ్యాన్ని ముఖ్యసాధనంగా గుర్తించబడింది. ఈ సంస్థలు (ఉద్యోగిస్వామ్య) చాలా కాలంగా పని చేయటం చేత సంప్రదాయ విధుల నిర్వహణ కోసం ఏర్పరచబడి అవిధులనే నిర్వహిస్తున్నాయి. నేటి కాలంలో వాటి లక్ష్యాలు, అవి నిర్వహించవలసిన పాత్ర మారినప్పటికీ, వాటి నిర్మాణం, పద్ధతులలో మార్పు రాలేదు. ఈ పరిస్థితియే పాలన ఆధునీకరణకు దోహదం చేసింది. ఆధునీకరణలో వ్యవస్థ నిర్మాణ మార్పులు, వ్యవస్థీకరణ పద్ధతులు (O & M), నిర్వర్తనాధార బడ్జెట్ వంటి ఆధునిక శిల్ప పద్ధతుల వినియోగం, సమాచార నిల్వకు, శీఘ్రతరమైన ప్రసారాలకు విద్యుత్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల ఉపయోగం వంటి అంశాలు ఇమిడి ఉంటాయి. వ్యవస్థ నిర్మాణాలను మెరుగుపడేటట్లు చేసి, దాని పద్ధతులను, పరికరాలను ఆధునీకరించుటకు సంస్కరణలు ప్రయత్నంచేయుటం పాలనా సంస్కరణల ప్రక్రియ అంతా ఈ అంశాలకే చెంది ఉంటుంది. ఈ సందర్భంగా పాలనా అభివృద్ధి శిక్షణ కూడా ముఖ్య అంశమని భావించబడింది. ఆధునిక నైపుణ్యాలను, ప్రవర్తనల మార్పులకు శిక్షణ అతి ముఖ్యాంశంగా గుర్తించబడింది. ఈ ప్రయత్నాలన్ని అభివృద్ధి లక్ష్యాలను సాధించుటలో ఉద్యోగిస్వామ్య సామర్థ్యాన్ని పెంపొందించుటలో పాలన సామర్థ్యాన్ని మెరుగుపరచుటకు ఉద్దేశించబడ్డాయి.

ఈ దృక్పథం కూడా ప్రగతిపాలనను సంకుచిత దృష్టితో చూడడంవల్ల ఇది ఎక్కువ ఆదరణ పొందలేదు. పరిపాలనా మొత్తం సామాజిక వ్యవస్థలో ఒక భాగం మాత్రమేనని వాదించబడింది. కేవలం పాలనలోని మార్పులే సరాసరి అభివృద్ధికి దోహదం చేయకపోవచ్చునని భావించబడింది. రాజకీయ వ్యవస్థలో ఉద్యోగిస్వామ్య మొక ఉపవ్యవస్థ అనే వాస్తవం వల్ల ఈ భావం అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. పాలనా వ్యవస్థ లక్ష్యాలను రాజకీయ వ్యవస్థ నిర్ణయిస్తుంది. అయితే కార్యక్రమాల అమలనేది ఎన్నో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక కార్యకలాపాలపై ఆధారపడి ఉంటుంది. అందుకే మొత్తం వ్యవస్థ నుండి పాలనను వేరుచేసి కేవలం ఉపవ్యవస్థలో మార్పుల గురించి పట్టించుకొనుట వలన ప్రగతిపాలన యొక్క సమగ్రదృష్టి దెబ్బతింటుంది.

BRAOU

### 9.2.3 అభివృద్ధి చెందుతున్న దేశాల పాలనా అధ్యయనంగా

అభివృద్ధి చెందుతున్న దేశాలలోని పాలనా వ్యవస్థలు నూతన సవాళ్ళను ఎదుర్కోవటం చేత అందుకు సృజనాత్మక (నూతన) దృక్పథాల అవసరమున్నదనే అంశం అత్యంత ప్రాముఖ్యాన్ని సంతరించుకొంది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అనేక మూడవ ప్రపంచ దేశాలు స్వాతంత్ర్యాన్ని పొందాయి. వారు పాశ్చాత్య అభివృద్ధి నమూనాలను అనుకరించి అభివృద్ధి పథకాలను చేపట్టడం జరిగింది. అయితే ఈ ప్రయోగాలు అనుకొన్న ఫలితాలను సాధించకపోవటమే కాక, వ్యతిరేక ప్రభావాన్ని చూపాయి. తత్ఫలితంగా నూతన నమూనాలు కనుక్కోవలసి వచ్చింది (ఈ విషయాన్ని ఇంతకు ముందు భాగంలో కూడా చర్చించబడింది). మూడవ ప్రపంచ దేశాలపై ప్రత్యేక దృష్టి నిలుపుతూ జరిగిన చర్చలవల్ల ప్రగతి పాలనలో ఎన్నో కొత్త భావాలకు దారితీసింది. ఈ మూడవ ప్రపంచ దేశాలలోని అభివృద్ధి సమస్యల చర్చయే ప్రగతి పాలన యొక్క ప్రధానమైన ప్రక్రియగా గుర్తించబడింది.

ఈ దృక్పథం కూడా విమర్శకు గురియైంది. మూడవ ప్రపంచ దేశాలపై జరిగిన చర్చ అంతయు పాశ్చాత్య భావాలు, లక్షణాలతో కూడుకొన్నదని విమర్శించబడింది. ఈ చర్చలో మూడవ ప్రపంచ దేశాల అనుభవం కాక, పాశ్చాత్య దేశాల స్వజాతిభావన ఆధిపత్యం ఎక్కువగా ఉంది. తులనాత్మకం కోసం రూపొందించిన నమూనాలు పూర్తిగా పాశ్చాత్య నిర్మాణ విధుల నమూనాలే. ఈ నమూనాలు పెరుగుతున్న సంక్షోభాన్ని పట్టించుకోకుండా నిశ్చలత సాధింపుపై దృష్టి కేంద్రీకరించాయి. ఏ చర్యలు తీసుకోవాలి? ఏ కారకాలు నిర్మాణాత్మక మార్పులకు దోహదం చేస్తాయి? అనేది ఈ దృక్పథంలో పూర్తిగా విస్మరించబడింది.

### 9.2.4 సామాజిక మార్పు, పరివర్తనల అధ్యయనంగా

ఈ దృక్పథం సామాజిక మార్పు ప్రక్రియ, దాని గతిశీలతకు ప్రాధాన్యతనిస్తుంది. ఈ దృక్పథంలో అభివృద్ధి అనేది ఒక దశ నుండి మరొక దశకు జరిగే సమాజ సాంఘిక, ఆర్థిక కదలికలతో అంతర్గత సంబంధమేర్పరచబడి ఉంటుంది. ఈ దృక్పథం మూడవ ప్రపంచ తత్వవేత్తలైన గాంధీ, మావో, పాలో ఫేయరీ, ఫ్రాంజ్ పానన్ వంటి తత్వవేత్తల భావాల ఆధారంగా వివరించబడింది. ఈ చర్చలో ప్రగతి నిర్దేశన, ప్రజాసమీకరణ, ప్రజాచైతన్యం, ప్రజా భాగస్వామ్యం వంటి విషయాలు ప్రాధాన్యత వహిస్తాయి. ఈ దృక్పథం ప్రగతిపాలన పరిధిని విస్తృతం చేసి విశాల దృష్టిని కల్పిస్తుంది.

ఈ దృక్పథం కొన్ని పరిమితులను కలిగి ఉంది. ఇది వివిధ విజ్ఞాన శాఖల నుండి తత్వవేత్తలను, భావాలను గ్రహిస్తుంది. అందుచే దీనికి ప్రత్యేక దృష్టి అనేది లేకుండా పోతుంది. అంతేకాక, ఈ దృక్పథంలో సంయోజనం(Synthesis) ఇంకా సాధించబడలేదు. దీనికి ఇంకా మెరుగైన సైద్ధాంతిక పటిష్టత అవసరముంది. అది లోపించడం వల్ల దృక్పథంలో పటిష్టత లోపించి ఒక విషయానికి మరొక విషయానికి సంబంధం లేకుండాపోతుంది.

ఈ నాలుగు దృక్పథాలు పరస్పర విరుద్ధాలు గాక ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని గుర్తించాలి. ఈ నాల్గు దృక్పథాల సంయోజనం మనకు ప్రగతి ప్రవృత్తిని అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. సాధారణంగా అందరూ ఒప్పుకొనే విషయమేమంటే ప్రగతిపాలన సామాజిక, ఆర్థిక పరివర్తనలవల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఏర్పడిన అభివృద్ధి సమస్యల సంక్లిష్టతను ఎదుర్కోగల పటిమగల పాలనా సంస్థల నిర్మాణాన్ని దీని పరిధిగా గుర్తించబడుతుంది.

ప్రగతిపాలనపై జరిగే చర్చ పాలన "అంతర్గతంలో" జరిగే విషయాలను, పాలనకు "బహిర్గతం"లో జరిగే మార్పులతో సంబంధమేర్పరచుటకు ప్రయత్నించేయాలి. 'అంతర్గత' అనగా పటిష్టత సరళత, అనుకరణ శక్తి, పాలనా సంస్కరణ వంటి వాటిని సూచిస్తుంది. ఇవేవీ కూడా పరివర్తన చెందుతున్న సమాజాలలోని పాలనా వ్యవస్థల లక్షణాలుకావు. సాధారణ ప్రగతి నిర్దేశకత్వ రూపకల్పన పాలన 'అంతర్గత' మరియు 'బహిర్గత' అంశాలు ఒకదానినొకటి ప్రభావితం చెందించే సామర్థ్యం ఉండాలి.

అందుకే వ్యవస్థ అంతర్గత గతిశీలతలను అర్థంచేసుకోవాలి. సంప్రదాయ, మానవ సంబంధాల, ప్రవర్తనా దృక్పథాలు ఎక్కువగా వీటినే వివరిస్తాయి. ఈ దృక్పథాలు 'బహిర్గత' సామాజిక పరిస్థితుల గురించి వివరిస్తాయి. ఈ అంశాలను ఆవరణ దృక్పథం, ప్రగతిపాలనా దృక్పథం వివరిస్తాయి. ప్రగతిపాలన వీటన్నిటిని కలిపి సమగ్ర దృష్టితో పాలనను అధ్యయనం చేస్తుంది. ఈ దృక్పథం ప్రధానంగా పాలనపై దృష్టిని నిలుపుతూనే సమాజపు ఇతర అంశాలను పరిశీలిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి— అభ్యాసం 2**

1. ప్రగతిపాలన నిర్వచనాలలోని వివిధ ధోరణులను సంక్షిప్తంగా పేర్కొనండి

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. ప్రగతి పాలన (Development Administration)కు, వినిమాయక పాలన (Regulatory Administration)కు మధ్యగల భేదం ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

3. మూడవ ప్రపంచ దేశాల తత్త్వవేత్తలు ఎవరు?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 9.3 ప్రగతి పాలన లక్ష్యాలు

ప్రగతిపాలనా లక్ష్యాలు స్పష్టంగా ఉన్నప్పుడే దానిని, దాని స్వభావాన్ని అర్థంచేసుకొనుటకు వీలుంటుంది. లక్ష్యాలు ఒకవైపు మార్పు ధోరణులను, ప్రగతి లక్ష్యాలను; మరొకవైపు లక్ష్యాల సాధనకు కావలసిన వ్యవస్థా రూపాన్ని ప్రతిబింబిస్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు జాతి నిర్మాణం, సామాజిక, ఆర్థిక ప్రగతి అనే రెండు లక్ష్యాలను సాధించాలనేది సాధారణంగా అందరూ ఒప్పుకొనే అంశం. ఈ లక్ష్యాలే పాలనా లక్ష్యాలను, అభివృద్ధి స్వభావాన్ని నిర్ణయిస్తాయి.

మొదటి లక్ష్యమైన జాతి నిర్మాణము నిర్ణీత భూభాగపు సరిహద్దుల పరిధికి సంబంధించింది. జాతి రాజ్యం ఆధిపత్యంగాగల రాజకీయ వ్యవస్థ ఆధారంగా ఒక సమగ్ర రాజకీయ సమాజాన్ని ఉద్దేశపూర్వకంగా ఏర్పరచడంగా చెప్పవచ్చు. అన్ని అభివృద్ధి చెందుతున్న సమాజాలలోని రాజకీయ ప్రగతికి, ఆధునీకరణకు జాతి రాజ్యం అవసరమని అంగీకరించడం జరుగుతుంది. అభివృద్ధి చెందుతున్న సమాజాలలో కూడా రాజకీయ ప్రగతికి, ఆధునీకరణకు, జాతి రాజ్య అవసరాన్ని అందరూ ఒప్పుకుంటు

BRAOU

న్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలోని పాలన, రాజకీయ వ్యవస్థలు ప్రజల దృక్పథాలను మార్చుటకు వనరుల సమీకరణ, ఉపకరణాల నిర్మాణానికి మరియు సేవలనందించడానికి ప్రయత్నంచేయవలసి ఉంది. ఈ వ్యవస్థలు చాలా వరకు జాతి రాజ్యంలో అంతర్భాగంగానే ఉంటున్నాయి. అందువలనే ప్రగతి పాలన జాతి నిర్మాణ చర్యలకు దోహదపడే వ్యూహాలను రూపొందించాలి.

రెండవ లక్ష్యమైన సామాజిక, ఆర్థిక ప్రగతి అనేది సామాజిక ఉత్పత్తి, సామాజిక సంక్షేమంలో ఎల్లప్పుడూ నిలిచేవిధంగానూ, అందరికి చెందే విధంగా అభివృద్ధిని తీసుకురావడాన్ని గురించి తెలుపుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలు తక్కువ ఉత్పాదకత అసమతౌల్య పంపిణీలకు గురి అవుతున్నాయి. సాంకేతిక ప్రగతిద్వారా మొత్తం ఉత్పత్తిలో పెరుగుదలను సాధించే విధంగా అభివృద్ధి ప్రక్రియ రూపొందించుకోవాలి. ఉత్పత్తి పెరిగినంత మాత్రాన అది సమంగా పంచబడుతుందనే నమ్మకం లేదు. అందుకే ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ద్వారా మార్కెట్ వ్యవస్థలో ప్రభుత్వం జోక్యం కల్పించుకుని అభివృద్ధి ఫలితాలను అందరికీ పంచేలా చూడాలి. ఈ లక్ష్య సాధనలో పాలనకు చాలా ముఖ్యమైన పాత్ర ఉంది. ఇది ప్రగతి పాలన సఫలత సాధనలో ఒక కొలబద్దగా భావించబడింది.

పైన పేర్కొన్న రెండు లక్ష్యాలను విశ్లేషణ కోసమై ఇంకా కొన్ని ఉప లక్ష్యాలుగా విభజించవచ్చు. మిల్టన్ జె. ఈస్మన్ ఈ లక్ష్యాలను సాధించడానికిగల ఎన్నో ఉపలక్ష్యాలను పేర్కొన్నాడు. అందులో ముఖ్యమైనవి.

1. బయటి శక్తుల దాడి నుండి దేశ సమగ్రతను రక్షించుకోవడం, అంతర్గత శాంతి భద్రతలు కాపాడడం,
2. అధికార చట్టబద్ధతకై ఏకాభిప్రాయాన్ని ఏర్పరచి, కొనసాగించడం,
3. వివిధ రకాల జాతి, మత, సామాజిక, ప్రాంతీయ అంశాలను సమీకృతం చేసి ఒకే జాతీయ రాజకీయ సమాజంగా ఏర్పర్చడం;
4. కేంద్ర, ప్రాంతీయ, స్థానిక ప్రభుత్వ శాఖల మధ్య, ప్రభుత్వ ప్రయివేట్ రంగాల మధ్య అధికారాలను, విధులను వ్యవస్థీకృతంచేసి పంపిణీ చేయుటం;
5. స్వార్థపర సాంప్రదాయ సామాజిక, ఆర్థిక శక్తులను తొలగించడం;
6. ఆధునిక నైపుణ్యాలను, సంస్థలను అభివృద్ధి చేయడం;
7. ప్రజలకు మానసిక, భౌతిక రక్షణలను కల్పించడం;
8. పొదుపును, ఆర్థిక వనరులను సమీకరించడం;
9. సౌకర్యాలను, సేవలను సమర్థవంతంగా నిర్వహించడం;
10. అంతర్జాతీయ సమాజంలో సురక్షిత స్థానాన్ని సంపాదించడం.

ఈ లక్ష్యాలనుబట్టి తెలిసేదేమంటే, ఆధునిక కాలంలో బయటి ప్రమాదాలనుండి దేశాన్ని రక్షించుకోవడం అభివృద్ధి చెందుతున్న దేశాల ముఖ్య లక్ష్యంగా తయారయింది. రెండవది, అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతి, మత, ప్రాంతీయ, భాషా భేదాలు అధిక స్థాయిలో ఉన్నాయి. ఈ విభేదాలు అధికార చట్టబద్ధతకే ముప్పుగా తయారవడం కాకుండా ఆయా భిన్న సమూహాల మధ్య రాజకీయ అధికార పంపిణీ కూడా సమస్యగా తయారయింది. మూడవది, గట్టిగా వేళ్ళూనుకున్న

B R A O U

స్వార్థపర శక్తులవల్ల ఆధునీకరణ ప్రక్రియకు పెద్ద విఘాతం కలుగుతుంది. నాలుగవది, వనరుల సమీకరణ, తక్కువ స్థాయి నైపుణ్యం, మంచి సాంకేతిక పునాది లేకపోవడమనేది ఇతర సమస్యలను సృష్టిస్తున్నాయి. చివరగా, ప్రజలకు సౌకర్యాలు, సేవలు అందించుటకు సమర్థవంతమైన సంస్థలు లేకపోవటం కూడా మరొక సవాలుగా తయారైంది. ఈ విధంగా జాతి నిర్మాణం, సామాజిక ఆర్థిక ప్రగతి అను లక్ష్యాలు ఎన్నో ఉప లక్ష్యాలను, బాధ్యతలను పెంచుతున్నాయి. వీటిని ఎదుర్కొని నిర్వహించడమే ప్రగతి పాలన ఆశయంగా చెప్పవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి— అభ్యాసం 3**

1. ప్రగతిపాలన ప్రధాన ఆశయాలు ఏమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

2. అభివృద్ధి చెందుతున్న దేశాల నేటి ప్రధాన లక్ష్యాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 9.4 ప్రగతి పాలన సందర్భం

అభివృద్ధి చెందుతున్న దేశం ఎదుర్కొనే సవాళ్లను విశాల సామాజిక దృక్పథంతో పరిశీలించాలి. ప్రగతి పాలనను అర్థం చేసుకొనుటకు సందర్భం చాలా ముఖ్యం. సందర్భంలో చారిత్రిక, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలు ఇమిడి ఉంటాయి. పాలనా వ్యవస్థ నడవడి ఈ శక్తులచే ప్రభావితం కాబడి మలచబడుతుంది.

చారిత్రిక సందర్భం ప్రగతి క్రమాన్ని నిర్దేశిస్తుంది. చారిత్రికంగా ఏర్పడ్డ సామాజిక ఆర్థిక పరిస్థితులనుండి తప్పించుకోవడం చాలా కష్టం. కావున చరిత్ర ప్రజల ఐచ్ఛికాల ( Options)ను ఎన్నింటినో పరిమితం చేస్తుంది. చరిత్రలో ఒక ప్రత్యేక దశలో చేపట్టిన అభివృద్ధి వ్యూహాల ఫలితాలు చాలా తరువాతి కాలంలో తెలుస్తాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో 19వ శతాబ్దం మధ్య కాలంలో కృష్ణా, గోదావరి ఆనకట్టలు ఒక రకమైన అభివృద్ధికి ఆధారాలుగా మారడమే కాక, అభివృద్ధి వ్యూహం మీద దాని ప్రభావం ఈనాటికీ ఎంతగానో ఉంది. అంచేత ప్రగతి పాలనా సంక్లిష్టతను అర్థం చేసుకోవడానికి ఒక ప్రాంతం లేదా రాజ్య చారిత్రిక సందర్భాన్ని, పాలనా సంస్థల చరిత్రను అవగతం చేసుకోవడం ఎంతో అవసరం.

రాజకీయ సందర్భం కూడా ప్రగతి ప్రక్రియపై ప్రభావం చూపే మరొక ముఖ్య అంశం. ఈ సందర్భంగా, 'పరిపాలనా మెరుగు'కు ఆర్థిక సహాయంపై కొందరు అమెరికా శాస్త్రవేత్తల చర్చ వివరించడం అవసరం. కొంతమంది శాస్త్రవేత్తల వాదన ప్రకారం, పరిపాలన మెరుగుకోసం ప్రత్యేకంగా ఇచ్చే సహాయం రాజకీయ వాతావరణానికి మరియు వ్యవస్థ ప్రగతికి హానికరం. సమాజంలో బలహీనమైన రాజకీయ వ్యవస్థ ఉన్నప్పుడు, పరిపాలనా వ్యవస్థను పటిష్టం చేయడమనేది ప్రజాస్వామ్య ప్రక్రియకు

హానికరమని వీరు భావించడం జరిగింది. మరి కొందరు శాస్త్రవేత్తలు, వ్యవస్థ సామర్థ్యం అది ప్రజలకు వస్తు సేవలను అందించగల శక్తిపై ఆధారపడి ఉంటుందని వాదించినారు. ఏమి చేయకపోవటం అనేది వ్యవస్థ క్షీణతకు, పతనానికి దారి తీస్తుంది. ఈ చర్చ పాలనా వ్యవస్థకు, దాని రాజకీయ సందర్భానికి మధ్యగల కీలక సంబంధాలను తెలియపరుస్తుంది. నిజానికి, విధానాలను రూపొందించి ప్రగతికి నిర్దేశాలిచ్చేది రాజకీయ వ్యవస్థే. పాలనా వ్యవస్థ ఆవిధానాలను అమలుపర్చాలి. కావున రాజకీయ దృక్కోణం, దాని విలువ, సంస్కృతి మరియు ప్రాధాన్యతలు ప్రతి పాలనపై ప్రభావాన్ని చూపుతాయి.

ఆర్థిక సందర్భం, మొత్తం ఉత్పత్తి పెంపుదలనేగాక, దాని పంపిణీని గురించి కూడా నిర్దేశిస్తుంది. సాధారణ భౌతిక పరిస్థితులు, ఉత్పాదకస్థాయి, సాంకేతిక పరికరాల ఎంపిక మున్నగునవి ప్రగతి ప్రక్రియ నిర్ణాయక అంశాలు. రాజ్యం ఆర్థిక కార్యకలాపాలలో జోక్యం చేసుకోవడం అనేది మూడవ ప్రపంచ దేశాలలోని ప్రగతి వ్యూహంలో ఒక సమీకృత భాగంగా తయారయింది. అనేక ప్రభుత్వ రంగ సంస్థలు కలిగి వాటిలో పెద్ద మొత్తాలలో పెట్టుబడులు పెట్టడం అనేవి ఆర్థిక ప్రక్రియలో ప్రభుత్వ ప్రత్యక్ష జోక్యాన్ని తెలుపుతాయి. అంతేకాక, అసంఖ్యాకమైన చట్టాలు, పరిమితులు ఆర్థిక వ్యవస్థపై ప్రభుత్వ పరోక్ష నియంత్రణలు తెలియజేస్తాయి. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి వ్యూహం అనేది మొత్తం ప్రగతి పాలన ప్రక్రియకు నూతనత్వాన్ని కలుగజేసింది. మొత్తం అభివృద్ధి రేటు, ఉత్పత్తి శక్తుల అభివృద్ధి, న్యాయబద్ధమైన పంపిణీకి ఉపయోగించే వ్యూహాలు అన్ని కూడా, ప్రగతి పాలన స్వభావాన్ని, సందర్భాన్ని తెలియజేస్తాయి.

సామాజిక- సాంస్కృతిక సందర్భం, ప్రగతి పాలన సందర్భాలలోని మరొక ముఖ్యాంశం. ప్రతి సమాజం కూడా ఒక సంక్లిష్ట విలువల వ్యవస్థను కలిగి ఉంటుంది. కొన్ని విలువలు అభివృద్ధికి దోహదం చేయగా, మరికొన్ని అభివృద్ధికి వ్యతిరేకంగా పని చేస్తాయి. కర్మ సిద్ధాంత నమ్మకం, ప్రజలకు, ప్రత్యేకంగా అభివృద్ధి క్రమానికి హానికరమని భావించబడింది. ఇది మానవునిలో నిస్సహాయతను పెంచి, అతని ఉత్పాదక శక్తిని తగ్గించి, తన చుట్టు ఉన్న పరిసరాలను మార్చడం వల్ల అతనికి గల విశ్వాసాన్ని దెబ్బ తీస్తుంది. ఆ విధంగా, వెనుకబడిన విలువలు ఆ సమాజపు ప్రగతిని ఎలా దెబ్బ తీస్తాయో చూపడానికి ఎన్నైనా ఉదాహరణ లివ్వవచ్చు. అందుకు భిన్నంగా, శాస్త్రీయ విలువలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానంలో అచంచల విశ్వాసం, రాజకీయ చైతన్యం, మంచి సమాజాన్ని స్థాపించాలనే కోరిక, మంచి జీవితాన్ని గడపాలనే తాపత్రయం అన్నీ కూడా మార్పుకు, ప్రగతికి ప్రోత్సాహకాలుగా పనిచేస్తాయి. అందుకే సామాజిక సాంస్కృతిక పరిస్థితి కూడా ప్రగతి పాలనా స్వభావాన్ని నిర్ధారిస్తుంది.

అందుకే, ప్రగతిపాలన దాని చారిత్రిక, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక సంబంధాలచే ప్రభావితం చేయబడుతుంది. కావున ప్రగతి పాలన, పాలనా వ్యవస్థ పని చేసే బహుముఖ పరివారాలను దృష్టిలో ఉంచుకొని విశాల ప్రాతిపదికను అనుసరించాలి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి- అభ్యాసం 4**

1. ప్రగతిపాలన నిర్వచనాన్ని సామాజిక, సాంస్కృతిక సందర్భం ఎలా నిర్ణయిస్తుందో వివరించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

BRAOU

## 9.5 ప్రగతి పాలన సాధనాలు

లక్ష్యాల సంక్లిష్టతను బట్టి తెలిసేదేమంటే, ప్రగతి అనేది ఒక పాలనా వ్యవస్థపైన మాత్రమే ఆధారపడి ఉండదు. అందుకు వివిధ సాధనాలు ఉపయోగించవలసి ఉంటుంది. ప్రగతి లక్ష్యాలను సాధించడానికిగల సాధనాలను ముఖ్యంగా నాలుగు రకాలుగా చెప్పవచ్చు. అవి: 1) పాలనా వ్యవస్థ, 2) రాజకీయ వ్యవస్థ, 3) స్వచ్ఛంధ సంస్థలు, 4) ప్రజా సంస్థలు.

### 9.5.1 పాలనా వ్యవస్థ

పాలనా వ్యవస్థ పౌర మరియు సైనిక వ్యవస్థలు ప్రగతి కోసం ఉద్దేశించిన విధానాలను, కార్యక్రమాలను నిర్వహించుటకు గల అవశ్యక వ్యవస్థగా చెప్పవచ్చు. అన్ని పరివర్తన చెందుతున్న సమాజాలలో పెద్ద మొత్తంలో సంక్లిష్టమైన ఉద్యోగిస్వామ్యాలు నెలకొల్పబడుతున్నాయి. ఈ ఉద్యోగిస్వామ్యాలు, ఆధునిక ప్రభుత్వాలు చేపట్టిన ప్రత్యేక సేవలు, అనేక కార్యకలాపాలను అమలుపరుస్తాయి. ఉద్యోగిస్వామ్యం సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేసే కీలక నిర్ణయాలను తీసుకోవలసి వస్తున్నది. పాలనా వ్యవస్థలు స్వతంత్రంగా తయారై వాటంతటవే వాటి ఇష్టమున్నట్లే పని చేసే పరిస్థితి రావచ్చునని కొందరి భావన. పాలనా వ్యవస్థలు ఒడిదుడుకులకు గురి అవుతున్న కొన్ని సన్నివేశాలను గమనించినచో ఇది స్పష్టమౌతుంది. అభివృద్ధికి సరియైన మార్గదర్శకత్వాన్ని కలిగించుటకు పాలన వ్యవస్థపై సమర్థవంతమైన రాజకీయ, ప్రజా నియంత్రణల అవసరం ఉంది. అయినప్పటికీ, విస్తృత అనుభవం, ప్రత్యేక నైపుణ్యాల కారణంగా పాలనా వ్యవస్థపై ఆధారపడడం దినదినం పెరుగుతూనే ఉంది. అయితే దీనిని ఉపయోగిస్తూనే, ప్రగతి లక్ష్యాలను ఒక్క పాలనా వ్యవస్థతోనే సాధించడం కష్టతరమని ప్రగతి దృక్పథం అంగీకరిస్తుంది.

### 9.5.2 రాజకీయ వ్యవస్థ

అభివృద్ధి చెందుతున్న దేశాలలోని రాజకీయ వ్యవస్థలు విభిన్న స్వభావాలు కలిగి ఉంటాయి. అభివృద్ధి కార్యక్రమాల సఫలతకు ప్రజా సమీకరణ అవసరమని కొన్ని పార్టీలు విశ్వసించగా మరికొన్ని పార్టీలకు మద్దతు సమాజంలోని సంపన్న వర్గాల నుండి వస్తుంది. అయితే అభివృద్ధి అనేది రాజకీయ పార్టీయొక్క వ్యవస్థీకృత స్వభావం, ప్రజా మద్దతు, సిద్ధాంత నిర్దేశకత్వంపై ఆధారపడి ఉంటుంది. ఈ రాజకీయ వ్యవస్థ సామాజిక సంఘర్షణను ఎదుర్కొని, త్వరితగతిని అభివృద్ధికిదోహదం చేయాలి. అందుకే రాజకీయ పార్టీని ప్రగతికి ప్రముఖ సాధనంగాను, ప్రగతి పాలన జీవనాధార అంశంగాను చెప్పవచ్చు.

### 9.5.3 స్వచ్ఛంధ సంస్థలు

పరివర్తన చెందుతున్న క్రమంలో ఒక స్థాయిలో సంప్రదాయ సంస్థలు పనికి రాకుండా పోయి, ఇతర సంస్థలేవీ వాటికి బదులుగా రాకుండా పోయింది. నెలకొల్పబడిన సంస్థలు తమకు తామే పరిసరాలకు అనుకూలంగా మారనిచో సమాజం సంక్షోభంలో పడిపోతుంది. భారతదేశ ప్రగతి అనుభవం నుండి గుర్తించిందేమంటే కొన్ని సంప్రదాయ సంస్థలు పరివర్తనం చెంది, సమాజ మార్పును తమ ప్రయోజనానికే ఉపయోగించుకున్నాయి. ఉదాహరణకు, పైరవీకారులు- దళారులు- వ్యవస్థలో విస్తృతంగా తయారైనారు. వారు ప్రజలకు, ప్రభుత్వ వ్యవస్థకు మధ్యగల అఖాతాన్ని పూరించడానికి ప్రయత్నిస్తారు. ఈ సందర్భంలోనే స్వచ్ఛంధ సంస్థలకు అతి ముఖ్యమైన పాత్ర కలదు. వాటికి సరళ, గతిశీలత మరియు విశాల పరిధి ఉన్నందున అవి ముందు ఉండి తమ పాత్రను నిర్వహించవచ్చును. దీనిని అభివృద్ధి వ్యూహంలో భాగంగా ఉపయోగించే ఒక సాధనంగా కూడా చెప్పవచ్చు.

BRAOU

### 9.5.4 ప్రజా సంస్థలు

ప్రజా సమీకరణ కోసం, రాజకీయ పార్టీలు లేదా స్వచ్ఛంధ సంస్థలు ప్రజలను వ్యవస్థీకృతం చేయవలసి ఉన్నప్పటికీ అభివృద్ధి చెందుతున్న చాలా దేశాలలో రాజకీయ పార్టీలు బలహీనంగా ఉన్నాయి. అయితే స్వచ్ఛంధ సంస్థలు రాజకీయేతర దృష్టితో పని చేస్తున్నాయి. ప్రజాభాగస్వామ్యంలో రెండు అంశాలు ఇమిడి ఉన్నాయి. అవి: (1) ఉత్పత్తి పెంచడంలో భాగస్వామ్యం, (2) అభివృద్ధి ఫలితాలను పంచుకోవడంలో భాగస్వామ్యం. ఇందులో మొదటిదానికి నైపుణ్యం, పనిపట్ల పట్టుదల అవసరం కాగా, రెండవదానికి ప్రజా ఉద్యమం అవసరం. ప్రజా ఉద్యమాలను లేవదీసే ప్రజా సంస్థలను కూడా ప్రగతి అనుకూల కారకాలుగా గుర్తించాలి. ఇవి సామాజిక, ఆర్థిక నిర్మాణంలో మార్పుకు దోహదం చేసే నిజమైన ప్రగతికి ఆధారాలను సృష్టిస్తాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు పై సాధనాల సమ్మేళనాన్ని, త్వరితగతిని మార్పుకు తీసుకువచ్చుటకు ఉపయోగించవచ్చు. పరిస్థితుల సంక్లిష్టతను సమస్య స్వభావాన్ని బట్టి అభివృద్ధి వ్యూహం ఈ సాధనాలను ఉపయోగించుకోవలసిన అవసరం ఉంది. ప్రగతి దృక్పథం జాతి నిర్మాణం, సామాజిక ఆర్థిక పరివర్తనలకు పాలనా వ్యవస్థను ఏకైక సాధనంగా కాక, వివిధ సాధనాలలో దీనిని ఒక సాధనంగా మాత్రమే గుర్తిస్తుంది. ఈ దృక్పథం ఇతర సంస్థల లక్ష్యాలు, సామాజిక- ఆర్థిక పరిస్థితులు, సామాజిక మార్పులను దృష్టిలో ఉంచుకొని పాలనను అధ్యయనం చేస్తుంది. ఇది ప్రగతిని దాని సంస్థాగత సాధనా సంపత్తిని విశాల దృష్టితో పరిశీలిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి- అభ్యాసం 5**

1. ప్రగతిపాలన లక్ష్యాలను సాధించడానికి గల సాధనాలను పేర్కొనండి.

..............................................................................................................................
..............................................................................................................................
..............................................................................................................................
..............................................................................................................................

2. ప్రగతిపాలనలో పైరవీకార్ల పాత్రను వివరించండి

..............................................................................................................................
..............................................................................................................................
..............................................................................................................................
..............................................................................................................................

## 9.6 విమర్శనాత్మక పరిశీలన

అన్ని దృక్పథాల మాదిరిగానే, ప్రగతి దృక్పథంపైకూడా విమర్శ కలదు. వాటిలో కొన్ని విమర్శనాత్మక పరిశీలనలు క్రింద వివరించబడ్డాయి.అవి :

(అ) దీనికి నిర్వచన పర సమస్యలున్నాయి: ప్రగతి దృక్పథంపై జరిగిన చర్చలలో ప్రగతిని గురించిన ఒక సార్వజనీన నిర్వచనం ఇవ్వబడలేదు. ప్రగతి భావన సాంప్రదాయిక దృక్పథంలోని సూత్రాలవలెనే చాలా అస్పష్టంగా ఉంది. ఒక ప్రత్యేక సందర్భానికి పనికి వచ్చేదిగానే ఉంది. సంఘర్షణ పూరిత ప్రపంచంలో, సార్వజనీన నిర్వచనాన్ని రూపొందించుట చాలా కష్టం. అశాస్త్రీయమైన, ఆచరణయోగ్యంకాని నిర్వచనం వల్ల ప్రగతి భావనను ఒక సిద్ధాంత స్థాయికి తీసుకువెళ్ళడం సాధ్యం కాదు.

BRAOU

ఎంతగానో ఉంటుంది. భాగస్వాముల అభిరుచులు, వారి ప్రవర్తనపై ఆర్థిక శక్తుల ప్రభావం చాలా ఉంటుందని విమర్శకుల వాదన.

### 5.6.3 నిర్మాణ కారకాలను దృష్టిలోనికి తీసుకోకపోవడం

మానవ సంబంధాలు వ్యవస్థలోని ప్రాథమిక సమూహ సంబంధాలకు మరియు వ్యక్తుల మధ్యగల నైపుణ్యాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కాని వ్యవస్థలో లాంఛనప్రాయంకాని సంబంధాలు ఎంతముఖ్యమో వ్యవస్థ నిర్మాణం ఏవిధంగా జరిగింది, ఏ సూత్రాల ఆధిపత్యానికి వ్యవస్థ నడవడి లోబడి ఉన్నది అనేది కూడా అంతే ముఖ్యమని చెప్పవచ్చును. అంతే కాకుండా, వ్యవస్థ నిర్మాణంలో లాంఛన ప్రాయంకాని వ్యవస్థ ఒక భాగమేకాని అదే వ్యవస్థ కాదని కూడా గ్రహించాలి.

### 5.6.4 విశాలమైన సాంఘిక-ఆర్థిక శక్తులను విస్మరించడం

సంస్థలు విశాలమైన సామాజిక-ఆర్థిక వ్యవస్థలలో ఒక భాగం మాత్రమే. సామాజిక ఆర్థిక వ్యవస్థలలో వచ్చే మార్పులు సంస్థా సంప్రదాయంపై తప్పకుండా ప్రభావన్ని చూపుతాయి. కావున సామాజిక-ఆర్థిక వ్యవస్థలలో వచ్చే మార్పులకు ఈ సంస్థలు ఏ విధంగా స్పందిస్తాయనేది కూడా ఒక ముఖ్యమైన అంశమే. మానవ సంబంధాల భావన దీనిని దృష్టిలోనికి తీసికోలేదు.

### 5.6.5 శాస్త్రీయం కాని నిర్వహక కారకాలపై శ్రద్ధవహించడం

మానవ సంబంధాల దృక్పథం శాస్త్రీయ నిర్వహణను చిన్నచూపు చూడడమే కాకుండా శాస్త్రీయంకాని నిర్వహణపై శ్రద్ధ వహించింది. ఈ విధంగా శాస్త్రీయం కాని నిర్వహణపై శ్రద్ధ వహించడం వలన నిర్వహణ ఒక శాస్త్రంగా కాక కళగా పరిగణింపబడే అవకాశముంది. వాస్తవానికి ఇది నిర్వహణ శాస్త్ర అభివృద్ధినే కుంటుపరుస్తుందని చెప్పడంలో సందేహం లేదు.

### 5.6.6 యజమాని అనుకూల పద్ధతి

మానవ సంబంధాల ఉద్యమం ముఖ్యంగా పాశ్చాత్య సమాజాలలోని పెట్టుబడిదారి ఆర్థిక విధానం ఆవిర్భావ దశలో ఉద్భవించినట్లుగా చెప్పవచ్చు. పెట్టుబడిదారి విధానంలో కార్మికుడు తయారుచేసిన మిగులును పెట్టుబడిదారుడు లాభాల రూపంలో పోగు చేసుకుంటాడు. మానవ సంబంధాల భావన కార్మికుల చైతన్యాన్ని వెనక్కునెట్టి, పెట్టుబడిదారుకు లేదా యజమానికి లాభాలు చేకూర్చే ప్రవృత్తికే చేయూత నిస్తుంది. పనివారు సమర్థవంతంగా పనిచేయడానికి ఆర్థిక ప్రోత్సాహకాలు అంత ముఖ్యమైనది కాదని చెప్పవడంలోనే మానవ సంబంధాల భావన వెనక దాగి ఉన్న పెట్టుబడిదారి విధాన ప్రయోజనం స్పష్టంగా తెలుస్తుంది.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 5**

1. మానవ సంబంధాల ఉద్యమంపై గల ప్రధాన విమర్శ ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

---

## 5.7 సారాంశం

మానవ సంబంధాల ఉద్యమం వ్యవస్థలోని కొని ముఖ్యమైన అంశాలపై శర్ద వహించేలా చేసింది. ఇతర సైద్ధాంతిక భావనలు చాలావరకు వ్యవస్థలోని విషయాలను తెలియపర్చినప్పటికీ, అవి పరిస్థితిని మెరుగుపర్చడానికి ఏ మాత్రం ఉపయోగపడలేదు. కాని మానవ సంబంధాల దృక్పథం మిగతా సైద్ధాంతిక భావనలకు భిన్నంగా వ్యవస్థల నడవడి, వాటి ఉత్పాదక శక్తిపై ఎంతో ప్రభావన్ని చూపింది. ఈ భావన వాస్తవాధారిత మైనది కావడం దీని మరొక విశేషలక్షణంగా చెప్పవచ్చు. విస్తారమైన ప్రయోగాల అనంతరమే ఈ భావనలు ఒక నిర్దిష్టమైన రూపాన్ని దిద్దుకున్నాయి. ఈ

భావనలు ప్రధానంగా పెట్టుబడిదారివిధానాన్ని సమర్థించేవి అయినప్పటికీ అవి మానవుని స్వభావాన్ని అర్థం చేసుకోవడంలో, పనిలో మానవుని శ్రమను తగ్గించడంలో ఎంతో తోడ్పడ్డాయి.

రాజకీయ వ్యవస్థ, దాని సైద్ధాంతిక లక్ష్యాల మార్పులతో మానవ సంబంధాల ద్వారా పొందిన అనుభవం, మరియు పరిజ్ఞానాన్ని కార్మికుల/శ్రామికుల ప్రయోజనార్థం కూడా ఉపయోగించుకోవచ్చు.

## 5.8 మీ అవగాహనను పరీక్షించుకోండి—జవాబులు

**అభ్యాసం 1**

1. (ఇ) ఎల్టన్ మేయో

**అభ్యాసం 2**

1. లాంచనప్రాయంకాని సంబంధాలు నెలకొనడం, ఉద్యోగుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, సమస్యల గూర్చి స్వేచ్ఛగా చెప్పకొనే అవకాశముండటం, వ్యక్తికి వ్యక్తికి మధ్య నెలకొన్న సంబంధాల మూలంగా భౌతిక పరిసరాలలో మార్పులు లేకునా ఉత్పత్తి పెరగడానికి దోహదం చేసింది.

2. పారిశ్రామిక సంబంధాలలోని నూతన అంశాలపై దృష్టి కేంద్రీకరించడానికి దోహదం చేసినందున మానవ సంబంధాలలోని హాతార్న్ ప్రయోగాలను ఒక గొప్ప మైలు రాయిగా పేర్కొంటారు.

**అభ్యాసం 3**

1. ముఖ్యఫలితాలు ఏవనగా: (అ) లాంఛన ప్రాయంకాని సంబందాల ప్రాధాన్యతను గుర్తించబడటం, (ఆ) సామాజిక శాస్త్రాలలో అంతర్ విషయ దృక్పథం (Inter desciplinery approach) అల వడటం, వ్యవస్థలలో మానవ సంబంధాలకు ప్రాధ్యాన్యత ఇవ్వడం లాంటివి మానవ సంబంధాల ఉధ్యమ ముఖ్యఫలితాలు.

**అభ్యాసం4**

1. జవాబు కోసం 5.5 చూడండి

**అభ్యాసం 5**

1. జవాబు కోసం 5.6 చూడండి

## 5.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. హాతార్న్ ప్రయోగాల ప్రాధాన్యతను తెలపండి.
2. మానవ సంబంధాల ప్రధాన లక్షణాలు పేర్కొనండి?
3. మానవసంబంధాల పై గల ప్రధాన విమర్శ ఏమిటి?

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. మానవ సంబంధాల ఉద్యమానికి దారి తీసిన పరిస్థితులెట్టివి?
2. బట్టల మిల్లులోని ప్రయోగాల ప్రధాన లక్షణాలు తెలపండి.



BRAOU

## 5.10 సంప్రదింపు గ్రంథాలు

1. Fred Luthans : Organisation Behaviour

2. D. Ravindra Prasad, V. S. Prasad, P. satyanarayana. : Administrative Thinkers.

రచయిత: జి. హరగోపాల్

BRAOU

# భాగం-6 : ప్రవర్తనా దృక్పథం

విషయక్రమం

6.0 లక్ష్యాలు
6.1 పరిచయం
6.2 ప్రవర్తన ఉద్యమం పుట్టుక
6.3 బర్నార్డ్ కృషి
6.4 అధికార భావన
6.5 సాంప్రదాయిక దృక్పథంపై సైమన్ విమర్శ
6.6 నిర్ణయీకరణస్థానం
6.6.1 ఎంపిక, ప్రవర్తన
6.6.2 నిర్ణయీకరణలో విలువలు, యదార్థాలు
6.6.3 నిర్ణయాల పరంపర
6.6.4 నిర్ణయీకరణలో హేతుబద్ధత
6.6.5 నిర్ణయీకరణ-పాలనాప్రక్రియ
6.7 వ్యవస్థా ప్రభావ రీతులు
6.7.1 అధికారం
6.7.2 వ్యవస్థ విధేయతలు
6.7.3 సామర్థ్యం
6.7.4 సలహా, సమాచారం
6.7.5 శిక్షణ
6.8 విమర్శనాత్మక పరిశీలన
6.9 సారాంశం
6.10 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు
6.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు
6.12 సంప్రదింపు గ్రంథాలు

## 6.0 లక్ష్యాలు

ప్రవర్తనా దృక్పథానికి మూలమైన బర్నార్డ్, సైమన్‌ల ప్రధాన భావాలను వివరించడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- ప్రవర్తనా ఉద్యమానికి దోహదం చేసిన పరిస్థితులు,
- అధికార భావనపై బర్నార్డ్ అభిప్రాయాలు,
- నిర్ణయీకరణలో ఎంపిక-ప్రవర్తన, విలువలు-యదార్థాలు, హేతుబద్ధతల పాత్రలు.

B R A O U

(ఆ) ఈ దృక్పథం స్వజాతి భావన కలది: ఆవరణ, తులనాత్మక దృక్పథాలవలెనే, ప్రగతి దృక్పథం కూడా పాశ్చాత్య విలువలు, దృక్పథాల ఆధిపత్యాన్ని కలిగి ఉంది. వారు తమ పారిశ్రామిక నమూనా రీతిలోనే దీనిని రూపొందించిరి. ఇందులో పాశ్చాత్య సమాజాలు కూడా పరిష్కరించలేని అనేక రుగ్మతలను కలిగియున్నాయి. రాజకీయ వ్యవస్థల నిశ్చలత ప్రగతిపై దీనికున్న తాపత్రయం వారి దృక్పథానికి బలాన్నిస్తాయి. న్యాయబద్ధమైన పంపిణీ సామాజిక సంఘర్షణల సమస్యలు అనేవి నమూనా అనుకరణను తగినటువంటిదిగా, సంపూర్ణమైనదిగా చేస్తాయి. అందులో ఈ దృక్పథం పాశ్చాత్య అనుకూల అంశాలపై ఎక్కువ శ్రద్ధను చూపి దాని ప్రతికూల అంశాలను పట్టించుకోలేదు. అందుకే తన స్వజాతి భావంతో కూడుకొని ఉన్నదని విమర్శకు గురయింది.

(ఇ) ఇది సామాజిక ఘర్షణను, వైరుధ్యాలను విస్మరిస్తుంది: ఆధునిక ప్రపంచం వివిధ భిన్నత్వాలు గలది. ప్రపంచంలోని ఎన్నో ప్రాంతాలలో యుద్ధాలకు దారి తీసే సంఘర్షణలున్నాయి. ఈ సంఘర్షణలు అభివృద్ధి ప్రక్రియను నిర్ణయించే అంతర్జాతీయ ఆర్థిక క్రమాన్ని కూడా ప్రభావితం చేయగలవు. ఇంకా చాలా సమాజాలలో పరస్పర విరుద్ధ లక్ష్యాలు, గల సామాజిక, ఆర్థిక ప్రభావవర్గాలున్నాయి. ఈ పరిస్థితిలో ఒక వర్గం మరొక వర్గం ప్రగతికి అడ్డంకుగా తయారవుతుంది. ఒక వర్గానికి చెందవలసిన ఫలితాలను మరొక వర్గం అనుభవిస్తుంది. మన దేశంలోని దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలు ఇట్టి బలహీనతలనే ఎదుర్కొంటున్నాయి. ప్రగతి దృక్పథం ఇటువంటి ముఖ్యమైన సామాజిక ఘర్షణలను సరిగా వివరించలేదు.

(ఈ) ఈ దృక్పథంలో ఎట్టి నిర్దేశన లేదు: ఈ దృక్పథం ఏదేని ఒక ప్రత్యేక అంశంపై దృష్టిని నిలుపలేదు. ఇది వివరణాత్మకంగానే ఉంది కాని, విశ్లేషణాత్మకంగా లేదు. మొత్తం ప్రపంచాన్ని వివరించాలనే తహతహతో ఏ విషయాన్ని లోతుగా వివరించలేకపోయింది. ఇట్టి దృక్పథానికి ఇంకా ఎంతో సమాచారం, సుదీర్ఘ విశ్లేషణ అవసరం. ప్రపంచ అనుభవాన్ని విశ్లేషించుటకు గొప్ప సైద్ధాంతిక ఆధారం కావాలి. అందుకే ఇది ఒక సైద్ధాంతిక పదును లోపిస్తున్న దృక్పథంగా చెప్పవచ్చును.

(ఉ) దీనికి ఆచరణాత్మక అనుగుణ్యత లేదు: ఆచరణాత్మక అనుగుణ్యతయే ఏ సిద్ధాంతానికైనా చివరి పరీక్షలాంటిదని చెప్పవచ్చు. ఈ దృక్పథం అభివృద్ధి లక్ష్యాల సాధనలో సరైన ప్రగతి వ్యూహాల రచనకూ లేదా పరిపాలనా యంత్రాంగ మెరుగుకూ ఉపకరించదు. ఎప్పుడైతే ఒక దృక్పథం వాటిని సాధించుటలో విఫలమవుతుందో సిద్ధాంతం, ఆచరణల మధ్యగల అఘాతం పూడ్చడం సాధ్యం కాదు.

B R A O U

## 9.7 సారాంశం

ఆవరణ, తులనాత్మక దృక్పథాల అభివృద్దే ప్రగతి దృక్పథం. ఈ దృక్పథం కూడా మూడవ ప్రపంచ దేశాలలో పెరుగుతున్న క్లిష్టతలకు, పాశ్చాత్య తత్త్వవేత్తల ప్రతిస్పందనయేనని చెప్పవచ్చు. ఈ దృక్పథం ఎన్నోరకాల భావాలు, ఆలోచనలపై చర్చను కొనసాగించడానికి పురికొల్పింది. ఈ దృక్పథాన్ని ఇంతకు ముందున్న వివిధ దృక్పథాల సమ్మేళనంగా పేర్కొనవచ్చు. ఇదిపాలన 'అంతర్గత' అంశాలకు పాలన 'బహిర్గత' అంశాలతో గల సంబంధాలను వివరించుటకు ప్రయత్నించింది. అంతర్గత విషయాలను సంప్రదాయ, మానవ సంబంధాల, ప్రవర్తనా దృక్పథాలు, 'బహిర్గత' అంశాలను ఆవరణ, తులనాత్మక దృక్పథాలు వివరించాయి. ఈ దృక్పథం పాలనా ప్రాథమిక లక్ష్యాలు, దాని చారిత్రిక, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక సందర్భాలకు సంబంధించిన కీలక ప్రశ్నలను లేవదీసింది. ఈ విధమైన విశాల పరిధి ఈ దృక్పథాన్ని అర్థవంతం చేస్తుంది. ఈ దృక్పథం పరిపాలనను వేరు చేసి పరిశీలించక, ప్రగతికి కావలసిన, పరస్పర ప్రయోజనకరమైన సాధనాలలో ఒకటిగా గుర్తిస్తుంది. కావున మొదటిసారిగా ప్రభుత్వ పాలనలో సమతౌల్య దృక్పథాన్ని పెంపొందించుటకు ఈ దృక్పథం ప్రయత్నించిందని చెప్పవచ్చు. ఒక సార్వజనీన సిద్ధాంత రూపకల్పనలో ఈ దృక్పథం విఫలమైందని చెప్పినప్పటికే, ఇది చర్చకు విశాల ప్రాతిపదికను కల్పించిందనేది వాస్తవం. రాబోవు కాలంలో ఈ చర్చ నుండి వెలువడు సిద్ధాంత ధోరణులు మరింత విజ్ఞానవంతంగాను, ఆచరణలో అర్థవంతంగాను ఉంటాయని చెప్పవచ్చు.

## 9.8 మీ అవగాహనను పరీక్షించుకోండి- జవాబులు

### అభ్యాసం-1

1) "సమాజ వ్యవస్థ ప్రతిఫలన స్థాయిని పెంచడం ద్వారా దాని వివేచనా శక్తిని పెంచే ప్రక్రియను ప్రగతి" అని రిగ్స్ అభిప్రాయం.

### అభ్యాసం-2

1) ప్రగతి పాలనకు సంబంధించిన వివిధ నిర్వచనాలను పరిశీలిస్తే దీనిపైగల చర్చ నంతయు నాలుగు ప్రధాన ధోరణులుగా విభజింపవచ్చు. అవి: 1) అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ ప్రక్రియగా, 2) పాలనా అభివృద్ధిప్రక్రియగా, 3) అభివృద్ధి చెందుతున్న దేశాల పాలన అధ్యయనంగా, 4) సామాజిక మార్పు, సామాజిక పరివర్తనల అధ్యయనంగా చెప్పవచ్చు.

2) వినిమాయక పాలన భూమిశిస్తు వసూలు, శాంతి భద్రతల పరిరక్షణ వంటి వినిమాయక విధులకు సంబంధించినదైతే, ప్రగతిపాలన ప్రగతి సాధకాలైన వ్యవసాయశాఖ, పరిశ్రమలు, నీటి పారుదలశాఖ, పంచాయితీరాజ్, సహకార సంఘాల వంటి సంస్థలు ఉత్పత్తిని పెంచి, సామాజిక మార్పును తీసుకురాగలవని భావించబడింది.

3) మూడవ ప్రపంచ దేశాల ప్రధాన తత్వవేత్తలు గాంధీ, మావో, పాలోఫ్రెయరీ, ఫ్రాంజ్ పానన్‌లు.

### అభ్యాసం-3

1) ప్రగతి పాలన ప్రధాన ఆశయాలు ఏవనగా:

(అ) జాతి నిర్మాణం,

(ఆ) సామాజిక ఆర్థిక ప్రగతి,

(ఇ) ఆధునీకరణ,

(ఈ) ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి,

(ఉ) రాజకీయ ప్రగతి.

2) జవాబు కోసం 9.3 చూడండి

### అభ్యాసం-4

1) ప్రతి సమాజిక వ్యవస్థ కొన్ని సంక్లిష్ట నిలువలను కలిగి ఉంటుంది. కొన్ని విలువలు అభివృద్ధికి దోహదం చేయగా, మరికొన్ని అభివృద్ధికి వ్యతిరేకంగా పని చేస్తాయి. ఈ అనుకూల, ప్రతికూల విలువలు ప్రగతి పాలన స్వభావాన్ని నిర్ణయిస్తాయి.

### అభ్యాసం-5

1) ప్రగతి లక్ష్యాల సాధనకు గల సాధనలో అ) పాలనా వ్యవస్థ, ఆ) రాజకీయ వ్యవస్థ, ఇ) స్వచ్ఛంధ సంస్థలు, ఈ) ప్రజా సంఘాలు ముఖ్యమైనవి.

BRAOU

2) పైరవీకారులు ప్రజలకు, ప్రభుత్వ వ్యవస్థకు మధ్యగల అఖాతాన్ని పూరించడానికి ప్రయత్నం చేస్తారు.

## 9.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబు వ్రాయుము.

1. ప్రగతి భావనపైగల వివిధ అభిప్రాయాలను చర్చించండి
2. ప్రగతి పాలన అధ్యయనాన్ని ఎన్ని తరగతులుగా విభజింపవచ్చు
3. ప్రగతిపాలనా లక్ష్యాలను చర్చింపుము.
4. ప్రగతిపాలన భావనను విమర్శనాత్మకంగా పరిశీలింపుము.
5. ప్రగతి పాలన ప్రధాన సాధనాలను తెలుపుము.
6. ప్రగతి దృక్పథంపై గల విమర్శలు ఎట్టివి.

II. క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు వ్రాయుము.

1. జాతి- నిర్మాణం అనే భావనను చర్చింపుము
2. సామాజిక- ఆర్థిక ప్రగతి అను భావనను చర్చింపుము.
3. అభివృద్ధి పాలనకు, పాలనాభివృద్ధికిగల వ్యత్యాసాన్ని వివరింపుము.
4. ప్రగతిని నిర్వచింపుము
5. స్వజాతీయ 'అంతర్గత' పానకు 'బహిర్గత' అంశాలు అంటే ఏమిటి?8.

## 9.10 సంప్రదింపు గ్రంథాలు


1. Ramesh K. Arora : Comparative Public Administration
2. Ferral Heady : Public Administration: A Comparative Perspective


రచయిత : జి. హరగోపాల్

B R A O U

# భాగం-10 : సామాజిక మానసిక దృక్పథం

## విషయక్రమం

10.0 లక్ష్యాలు

10.1 పరిచయం

10.2 ప్రేరణ సిద్ధాంతాలు

10.2.1 మాస్లో అవసరాల క్రమానుగత శ్రేణి సిద్ధాంతం

10.2.2 హెర్జ్‌బర్గ్ ప్రేరణ-ఆరోగ్యకారకాల సిద్ధాంతం

10.2.3 మాక్‌గ్రిగర్ ఎక్స్, వై సిద్ధాంతాలు

10.3 సారాంశం

10.4 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

10.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

10.6 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

## 10.0 లక్ష్యాలు

ఈ భాగంలో ప్రేరణకు సంబంధించిన సిద్ధాంతాలు వివరించబడ్డాయి. ఇది చదివితే మీరు కింది విషయాలు వివరించగలుగుతారు.

- ప్రేరణ అంటే ఏమిటి,
- ప్రేరణ సైద్ధాంతికులు, వారి భావాలు.

## 10.1 పరిచయం

నేడు మనం ఎన్నో సంఘర్షణల్లో యిరుక్కొని ఉన్నాం. యజమాన్యానికి, కార్మికుల మధ్య సంఘర్షణ, దేశాల మధ్య సంఘర్షణ వగైరా, వగైరా. ఈ సంఘర్షణలను మనం శాస్త్రీయ పద్ధతి ద్వారా పరిష్కరించలేకపోతున్నాం. అందువల్ల మానవ ప్రవర్తనను లోతుగా పరిశీలించాల్సి వచ్చింది. ఎందుకంటే ఏ వ్యవస్థ కూడ వ్యక్తులు లేకుండా పని చేయలేదుకదా! సాంకేతిక వరంగానే గాక, మానవ ప్రవర్తనలో కూడ కుశలత్వాన్ని సాధించాల్సిన అవసరాన్ని మనం యిక్కడ గుర్తించాలి. ప్రేరణ, ప్రవర్తనకు చెందిన అధ్యయనాలు మానవ స్వభావానికి చెందిన ప్రశ్నలకు జవాబు ఇస్తాయి.

ప్రవర్తన లక్ష్యసాధనపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, ఏదో ఒక లక్ష్యసాధనకై చేసే ప్రయత్నం ప్రవర్తనను నిర్ణయిస్తుంది. అందువల్ల వ్యక్తుల ప్రవర్తనారీతులను ముందే తెలుసుకోవాలనుకుంటే, వారిని ఏ అవసరాలు, లేక ప్రేరణలు కార్యోన్ముఖులను చేస్తాయో వాటిని మనం తప్పకుండా తెలుసుకోవాలి.

మానవ ప్రవర్తనకు సంబంధించిన పరిశోధనలలో డాగ్లస్‌మెక్ గ్రెగర్, అబ్రహం మాస్లో, ఫ్రెడరిక్ హెర్జ్‌బర్గ్ తదితర సాంఘిక మనస్తత్వ శాస్త్రవేత్తలు నిర్వహించిన పరిశోధనలు మానవ ప్రవర్తనల గురించిన అధ్యయనాలకి ప్రోత్సాహాన్నిచ్చాయి.

మెక్‌గ్రెగర్ 'ఎక్స్' మరియు 'వై' అను రెండు సిద్ధాంతాలను ప్రతిపాదించాడు. 'వై' సిద్ధాంతంలో మానవుడు బహిర్గత నియంత్రణ, ఒత్తిడివల్ల పని చేస్తాడనే భావనను త్రోసిపుచ్చుతాడు. 'ఎక్స్' సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని యాజమాన్యం రూపొందించే పర్యవేక్షణ పద్ధతులు వ్యవస్థ లక్ష్యసాధనకై కృషి చెయడానికి చాలామందిని ప్రేరేపించడంలో విఫలమవుతుందని అతని భావన. అందువల్ల అతను మానవప్రవర్తనకు చెందిన 'వై' సిద్ధాంతాన్ని రూపొందించాడు. 'వై' సిద్ధాంతం మానవుడికి స్వయంప్రేరణ శక్తుందని, సరిగా ప్రేరేపించినట్లయితే వ్యవస్థ లక్ష్యసాధనకు కృషి సేస్తాడని భావిస్తుంది. అబ్రహం మాస్లో అనే మరో మానసిక శాస్త్రవేత్త 'అవసరాల క్రమానుగత శ్రేణి' అనే సిద్ధాంతంలో వ్యక్తుల అవసరాలను పేర్కొని, అవి ఒక క్రమంలో ఏర్పాటుచేయబడి ఉంటాయని, ఇవి తీర్చినట్లయితే వ్యక్తులను కార్యోన్ముఖులను చేయవచ్చని అంటారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. మానవ ప్రవర్తనపై అధ్యాయనాలు నిర్వహించిన కొందరి సామాజిక మానసిక సైద్ధాంతికుల పేర్లను సూచించండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 10.2 ప్రేరణ సిద్ధాంతాలు

BRAOU

*ప్రేరణ అంటే:* ఒక వ్యక్తి అవసరాలను, కోరికలను, వెంటాడే శక్తులను లేక ముందుకు నెట్టే శక్తినే ప్రేరణ అంటారు. ఒక వ్యక్తి ఒక విధంగా ప్రవర్తించవచ్చు. మరోవ్యక్తి మరోవిధంగా ప్రవర్తించవచ్చు. వ్యక్తుల ప్రవర్తనలోని మార్పుకు కారణం వారిలోని ప్రేరణలు. వ్యక్తిలోని చర్యకు ముఖ్యకారణం అతనిలోని ప్రేరణలు అని చాలా మంది భావిస్తున్నారు.

*ప్రేరణ శక్తి:* వ్యక్తులకు ఎన్నో అవసరాలుంటాయి. ఇవి ఒక దానితో ఒకటి పోటీపడుతూ ఉండాలి. ఒకసారి ఒకే అవసరం అతి బలిష్టంగా ఉంటుంది. దీనినే ప్రేరణ శక్తి అంటారు. బలంగా ఉన్న కోరిక వ్యక్తిని దాన్ని తీర్చుకొనుటకు పురికోల్పుతుంది. ఉదాహరణకు ఒక వ్యక్తికి ఏ,బి,సి,డి, ఇ అనే అవసరాలున్నాయనుకుందాం. మొదట 'బి' అనే కోరిక మిగతా వాటి కంటే బలిష్టంగా ఉండొచ్చు. ఈ ఉదాహరణలో 'బి' అనేది అతి బలిష్టమైన అవసరం. ఈ అవసరమే వ్యక్తి యొక్క ప్రవర్తనను నిర్ణయిస్తుంది.

*ప్రేరణ శక్తిలో మార్పు:* ఒక వ్యక్తి తనకు అత్యంతంగా కావాలనుకున్న కోరిక తీరింది అనుకుందాం. అప్పుడు దాని అవసరం శక్తి తగ్గుతుంది కదా! ఉదాహరణకి ఒక వ్యక్తికి దాహం బాగా ఉందనుకోండి, మంచినీళ్ళు తాగడం వల్ల ఆ కోరిక తీరి, దాని స్థానాన్నే మిగతా అవసరాలు ముఖ్యమైనవిగా ఉద్భవించవచ్చు. ఇలా ఒక కోరిక తీరగానే దాని స్థానంలో ఇంకొకటి ముఖ్యమైనదిగా రావడాన్నీ, 'ప్రేరణ శక్తిలో మార్పు' అని అంటారు.

వ్యక్తులకు ఒక నిర్ణీత సమయంలో వివిధ రకాల అవసరాలుంటాయని ఇంతకు ముందే చెప్పాం. ఆకలి, దప్పిక, నిద్ర మొదలైనవి ఆ అవసరాలు కావచ్చు. వారి ప్రవర్తన వారేవిధంగా వారి కోర్కెలను నెరవేర్చుకుంటారని నిర్ణయిస్తుంది. సాధారణంగా అత్యంత ముఖ్యమైన అవసరాలేమిటో మనము తెలుసుకున్నట్లయితే, వ్యక్తుల ఆ అవసరాలను తీర్చి, వారిని ప్రేరేపించి, కార్యోన్ముఖులను చేయవచ్చు. అటువంటి ప్రయత్నం వల్ల గత ప్రవర్తనను అర్థం చేసుకోవడానికి, భవిష్యత్ ప్రవర్తననూహించడానికి మార్చడానికి, నియంత్రించడానికి వీలవుతుంది.

### 10.2.1 మాస్లో అవసరాల క్రమానుగత శ్రేణి

వ్యక్తుల అవసరాల బలాన్ని తెలుసుకోవడానికి అబ్రహాం మాస్లో అనే మనస్తత్వ శాస్త్రవేత్త ఒక సిద్ధాంతాన్ని రూపొందించాడు. అతని ఉద్దేశంలో వ్యక్తుల అవసరాలను ఒక క్రమానుగత శ్రేణిలో ఏర్పాటు చేయవచ్చు. అతడు ప్రతిపాదించిన సిద్ధాంన్నే 'అవసరాల క్రమానుగతశ్రేణి' సిద్ధాంతమంటారు. వ్యక్తుల అవసరాలను ప్రధానంగా కింది వరసలో పేర్కొన్నాడు. అవి:

1. భౌతిక అవసరాలు- ఉదా: కూడు, గుడ్డ, వసతి వగైరాలు,
2. భద్రత (రక్షణ) అవసరాలు- ఉదా: భయం, జబ్బు, ప్రమాదం నుంచి రక్షణ,
3. సాంఘికావసరాలు- ఉదా: పరస్పర, వ్యక్తిగత సంబంధాలు,
4. గుర్తింపు అవసరాలు- ఉదా: ఆత్మాభిమానం, ఇతరుల గుర్తింపు, మర్యాద,
5. స్వీయ సంతృప్తి అవసరాలు- ఉదా: ఎక్కువ బాధ్యత, సవాలు చేసే పని, పెరుగుదల, అభివృద్ధి.

పైనవివరించిన మానవ అవసరాలను మాస్లో కింద చూపించిన క్రమానుగత శ్రేణిలో పేర్కొన్నాడు.

భౌతికావసరాలు
భద్రతావసరాలు
సాంఘికావసరాలు
గుర్తింపుఅవసరాలు
స్వీయ సంతృప్తిఅవసరాలు

B R A O U

మాస్లో అభిప్రాయం ప్రకారం మానవులు, మొదట భౌతికావసరాలు తీర్చుకోవడానికి ప్రయత్నిస్తారు. అవి తీరగానే మిగతా అవసరాలైన భద్రతా, సాంఘిక, గుర్తింపు, స్వీయ సంతృప్తి అవసరాలు ఆ ప్రధాన్యక్రమంలో తీర్చుకొనుటకు ప్రయత్నిస్తారు. తీరని ఒక కోరిక యింకొక కోరికను కలిగిస్తూ, అలా కొనసాగుతూనే ఉంటుందని అతని అభిప్రాయం.

భౌతికావసరాలు మానవుని కనీసావసరాలు కాబట్టి అవి కొంత తీరేవరకు అతి ఎక్కువ ప్రభావం కలిగి ఉంటాయి. అవి తీరగానే భద్రతావసరాలు ముందుకొస్తాయి. అవి భవిష్యత్తు గురించి ఆలోచింపేట్టు చేస్తాయి. ఈ క్రమంలో తరువాత సాంఘికావసరాలు, గుర్తింపు, స్వీయ సంతృప్తి అవసరాలు ముందు చెప్పినట్లు తమ ప్రాధాన్యతలతో ముందుకొస్తాయి.

ఈ అవసరాల నమూనా చాలామంది విషయంలో క్రమం తప్పకుండా కొనసాగుతుందని మాస్లో అభిప్రాయపడ్డాడు. అందుచేత, మాస్లో అవసరాల క్రమానుగత శ్రేణి సిద్ధాంతం మానవ ప్రవర్తనను కొంత వరకు అటుఇటుగా ఊహించడానికి తోడ్పడుతుంది.

## 10.2.2 హెర్జ్‌బర్గ్ ప్రేరణ- ఆరోగ్య కారకాలు

మాస్లో పేర్కొన్న మానవావసరాలలో మొదటి మూడైన, భౌతికావసరాలు, భద్రతావసరాలు, సాంఘిక అవసరాలు వ్యక్తి జీవితంలో కొంత కాలంపాటు ప్రాధాన్యత వహిస్తాయి. వ్యక్తుల విజ్ఞానార్జనతో అహంభావ, స్వీయ సంతృప్తికర అవసరాలు ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకొంటాయి. ఈ రెండు అవసరాలను ఆధారం చేసుకొని ఫ్రెడరిక్ హెర్జ్‌బర్గ్ పని ప్రేరణ *(Work Motivation)* అనే సిద్ధాంతాన్ని రూపొందించాడు. ఈ సిద్ధాంతం మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంలో ఉపయోగపడతాయని కొన్ని ప్రయోగాలవల్ల నిరూపింపబడింది. మానవ స్వభావం, ప్రేరణ అవసరాలకు చెందిన విజ్ఞానం వ్యవస్థలకు, వ్యక్తులకు ఎనలేని సేవ చేస్తుందని హెర్జ్‌బర్గ్ అభిప్రాయపడ్డాడు. "ఉద్యోగుల దృక్పథాన్ని అధ్యయనం చేయటం వల్ల పరిశ్రమలో ఉత్పత్తి పెరుగుతుంది, గైరు హాజరుతగ్గుతుంది, పని చేయడానికి వీలైన సత్సంబంధాలు నెలకొంటాయి. మంచి సుస్థితి కలిగి ఉండడానికి కావాల్సిన శక్తులేమిటో తెలుసుకోవడం వలన వ్యక్తి యింకా సంతోషాన్ని, స్వంత అనుభవాన్ని పొందగల్గుతాడు." అని పేర్కొన్నాడు.

తన పరిశోధనల ఆధారంగా హెర్జ్‌బర్గ్ వ్యక్తులకు రెండు వేరు వేరు రకాల అవసరాలుంటాయని, అవి ఒకదానితో యింకొకటి వేరని, అవి ప్రవర్తనను వివిధ మార్గాలలో ప్రభావితం చేస్తాయని తెల్పాడు. తమతమ ఉద్యోగాల్లో సంతృప్తిని కోల్పోయిన వ్యక్తులు, తాము పని చేస్తున్న పరిసరాల గురించి పట్టించుకుంటారని అతను తెలుసుకున్నాడు. వీటినతను 'ఆరోగ్య *(Hygiene)* కారకా' లన్నాడు. ఎందుకంటే యివి పరిసరాలను వివరించి, ఉద్యోగస్తులలో అసంతృప్తిని అరికడుతాయి. ఒక వేళ ఉద్యోగంలో సంతృప్తిని పొందినట్టయితే, ఆ సంతృప్తికి కారణం ఉద్యోగమే కాని మరొకటి కాదు. ఈ అవసరాలను అతను 'ప్రేరణలు' అని పేర్కొన్నాడు. ఎందుకంటే అవి వ్యక్తులను యింకా బాగాపని చేయడానికి ప్రేరేపిస్తాయి.

ఆరోగ్య కారకాలు *(Hygiene Factors)*: కంపెనీ విధానాలు, పాలన, పర్యవేక్షణ, పని పరిస్థితులు, పరస్పర సంబంధాలు, అంటే హోదా, భద్రతలను ఆరోగ్య కారకాలంటారు. ఆరోగ్యమనే పదం వైద్యశాస్త్రం నుంచి తీసుకోబడింది. దీని అర్థం 'అరికట్టడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం'. అయితే ఈ ఆరోగ్య కారకాలు ఉద్యోగి పనితనంలో పెరుగుదలకు సూచించవు. అవి పనిని నిర్బంధించడం వల్ల జరిగే నష్టాలను అరికడతాయి. అందుకని ఈ మధ్య కాలంలో హెర్జ్‌బర్గ్ వాటని "పనిని జరిపించే కారకాలని" *(maintenance factors)* పిలుస్తున్నాడు.

ప్రేరేపితాలు *(motivators)*: సాధించడం వల్ల లభించే తృప్తి, వృత్తిలో పెరుగుదల పనిలో వ్యక్తికి లభించే గుర్తింపు, అటువంటి పని చేయడంలో ఎదుర్కొనవలసి వచ్చే సవాళ్ళను 'ప్రేరణ'లంటారు. అవి సంతృప్తిని కలిగించే కారకాలు. అవి ఉద్యోగి పనిచేయడంలో సంతృప్తినిస్తాయి. అవి తరచుగా వ్యక్తి చేసే పనిలో పెరుగుదలను సూచిస్తాయి.

ఈ క్రింది పట్టికలో ప్రేరణలు, ఆరోగ్య కారకాలు ఒక పట్టిక రూపంలో యివ్వబడ్డాయి.

ప్రేరణ, ఆరోగ్య కారకాలు

| ఆరోగ్య కారకాలు | ప్రేరణలు |
|---|---|
| పరిసరాలు | ఉద్యోగం |
| విధానాలు, పాలన | సాధన |
| పర్యవేక్షణ | సాధించినందుకు గుర్తింపు |
| పని పరిస్థితులు | సవాలుచేసే పని |
| పరస్పర వ్యక్తిగత సంబంధాలు | పెరిగిన బాధ్యత |
| డబ్బు, హోదా, భద్రత | పెరుగుదల, అభివృద్ధి |

BRAOU

మాస్లో ప్రతిపాధించిన అవసరాల క్రమానుగతశ్రేణి సిద్ధాంతం వ్యక్తుల అవసరాలను, ప్రేరణలను తెలుసుకోవడానికి సహాయపడుతుంది. ఇవి తీర్చడానికి తీసుకోవాల్సిన ప్రోత్సాహకర చర్యలని హెర్జ్‌బర్గ్ ప్రతిపాధించిన 'ప్రేరణ- ఆరోగ్య' సిద్ధాంతం విశదీకరిస్తుంది.

వ్యక్తులు ఎక్కువగా కోరుకునే అవసరాలేమిటో తెలిస్తే వాటిని తీర్చడానికి అవసరమైన పరిసరాలను కలిగించి, వారిని ప్రేరేపించి, వారి ద్వారా లక్ష్యసాధనకు కృషిచేయడానికి వీలవుతుంది. అదే విధంగా, వారి అవసరాలేమిటో తెలిసినట్లయితే, వాటిలో బలిష్టమైన వేమిటో ఊహించవచ్చు.

## 10.2.3 డగ్లస్ మెక్ గ్రేగర్ "ఎక్స్", "వై"(X) (Y) సిద్ధాంతాలు

డగ్లస్‌మెక్ గ్రేగర్ అనే మరో నిర్వహణ శాస్త్రవేత్త ప్రతిపాధించిన రెండు భిన్న సిద్ధాంతాలు కూడా వ్యక్తి ప్రవర్తనకు సంబంధించినవే. ఈ రెండు సిద్ధాంతాలని ఎక్స్, 'వై' సిద్ధాంతాలు అంటారు. ఈ రెండు సిద్ధాంతాలకు ఒక ముఖ్యమైన బేధం ఉంది. 'ఎక్స్' సిద్ధాంతం వ్యక్తి మార్పును ప్రతిఘటిస్తాడని భావిస్తుంది. కాని 'వై' సిద్ధాంతం మటుకు భిన్నంగా భావిస్తుంది. వ్యక్తి స్వభావిక మార్పును కోరుతాడని ఈ సిద్ధాంతం ప్రతిపాదిస్తుంది. అతను వ్యవస్థ లక్ష్యసాధనకు కృషిజరుపుతాడని, వ్యవస్థ లక్ష్యసాధనకు దోహదపడే మార్పును ఆహ్వానిస్తాడని తెలుపుతుంది. ఈ రెండు సిద్ధాంతాల గురించి ఇప్పుడు స్థూలంగా తెలుసుకుందాం.

(I) ఎక్స్ సిద్ధాంతం ( Theory 'X')

వ్యక్తి బహిర్గత నియంత్రణ ఒత్తిడివల్లనే పని చేస్తాడనే సాంప్రదాయ వాదన ఆధారంగా ఈ సిద్ధాంతం రూపొందించబడింది. ఈ క్రింది భావనలు ఎక్స్ సిద్ధాంతానికి ఆధారాలు.

1. "సగటు మనిషి పనంటే సాధారణంగా ఇష్టపడడు. వీలుంటే తప్పించుకోవడానికి ప్రయత్నిస్తాడు" ఈ భావనతో ఏకీభవించే యజమాన్యాలు ఎక్కువ పుత్పత్తిని గురించి అనేక ప్రణాళికలు వేస్తారు. పనితనానికి తగిన పారితోషికాన్నిచ్చి మెచ్చుకుంటుంది. ఈ భావనలో అసలు ఉద్దేశ్యం ఏంటంటే, పని తప్పించుకోవాలనే ఉద్యోగుల స్వభావాన్ని యాజమాన్యం అన్ని మార్గాల ద్వారా ఎదుర్కోవాలి.
2. "పనిపట్ల ఈ రకమైన అయిష్టత ఉన్నందువల్లే, చాలా మందిని హింసించి, నియంత్రణ చేసి శిక్షలతో భయపెట్టి వ్యవస్థ లక్ష్యాల సాధకు సరైన కృషి చేసేట్టు చూడాలి." ఒకప్పుడు బహుమతులిచ్చి కూడా పని చేయించలేకపోవచ్చని, అవి బహుమతులిస్తుంటే యింకా అడగవచ్చునని, అందుకని, ఒక్క బహుమతులతో కాకుండా శిక్షలతో కూడా ఉద్యోగులు పనిని ఎగవేసే స్వభావాన్ని అరికట్టవచ్చు.
3. "సగటు మనిషి నిర్దేశమంటే యిష్టపడతాడు. బాధ్యతను తప్పించుకో చూస్తాడు. అతనికి కోరికలు ఎక్కువగా ఉండవు. అతనికి అన్నింటికంటే ముఖ్యంగా కావాల్సింది భద్రత" మాత్రమే.

పై భావనల వల్ల తేలేదేమిటంటే, మనిషిని నియంత్రణ చేయాలి, శిక్షించాలి, నిర్దేశించాలి అతనికి తగిన ప్రతిఫలం చెల్లించాలి. మనిషి స్వతహాగా ఆలోచిస్తాడు కాబట్టి యిదంతా అవసరమవుతుంది. అతనికి వ్యవస్థ లక్ష్య సాధన గురించి అంతగా పట్టింపు ఉండదు. అతను మార్పును ప్రతిఘటిస్తాడు. అందుకని, వ్యవస్థ లక్ష్యసాధనకు కృషిచేసేటట్లు అతన్ని తయారుచేయాలి.

ఎక్స్ సిద్ధాంతం కొంతమంది పారిశ్రామిక కార్మికుల ప్రవర్తనను గురించి వివరిస్తుంది. ఏ మాత్రం ఆధారం లేకపోయినట్లయినా, ఈ సిద్ధాంతం తిరస్కరింపబడేదే. ఏదేమైనా, చాలా విషయాల్లో ఈ సిద్ధాంత భావనలు కొంత అసందర్భంగాను, అనుచితంగా కూడా అనిపిస్తున్నాయని కొందరి వాదన. గత ఇరవై ఐదు సంవత్సరాల కాలంలో సమాజ శాస్త్రాల్లో జరిగిన అభివృద్ధి మానవ స్వభావం ప్రవర్తనల గురించి ఉన్న భావనలు తిరిగి రూపొందించుకోవడంలో తోడ్పడుతోంది.

BRAOU

## ఎక్స్ సిద్ధాంతం పై విమర్శ

ఎక్స్ సిద్ధాంతం వ్యవస్థ ఒకానొక ప్రత్యేక వ్యూహాన్ని తెలుపుతుంది. ఈ సిద్ధాంతం మానవ సంబంధాలకు చెందినదే ఐనా, మానవ స్వభావాన్ని విశ్లేషించడానికిగాని, వివరించడానికి గాని ప్రయత్నించదు. నిర్దేశత్వం, నియంత్రణను నమ్ముకున్న వ్యవస్థ వ్యక్తులను ప్రేరేపించజాలదు. వ్యవస్థలు వ్యక్తుల అవసరాలు తీర్చడానికి ఏర్పాటు చేయబడతాయి. ఈ సిద్ధాంతం అటువంటి అవసరాలకు ప్రాధాన్యత యిచ్చినట్లు కనబడదు. వ్యక్తి అవసరాలు తీరనంత వరకు అతడు వ్యవస్థ లక్ష్యసాధనకు కృషిజరుపకపోవచ్చు. వ్యవస్థ అవసరాలు అతని అవసరాలకంటె ఎక్కువని అతను అనుకోకపోవచ్చు కదా! అందుచేత, నిర్దేశకత్వం, నియంత్రణ దృష్టిగల వ్యవస్థకు ఆధారమైన ఎక్స్ సిద్ధాంతం సర్వదా ఆమోదయోగ్యం కాదు. అంతేగాక, ఈ సిద్ధాంతం వ్యవస్థలోని అతి చిన్న స్థాయిలోని ఉద్యోగిని ఆధారంగా చేసుకొని ప్రతిపాదించబడింది.

## (II) వై సిద్ధాంతం (Theory 'Y')

ఎక్స్ సిద్ధాంతంలోని మానవ స్వభావం గురించి వెలిబుచ్చిన భావనలను మెక్‌గ్రేగర్ ప్రశ్నించాడు. ఎక్స్ సిద్ధాంతాన్ని ఆధారం చేసుకొని రూపొందించబడిన యాజమాన్య పద్ధతులు చాలామందిని సంస్థాగత లక్ష్య సాధనకు కృషి చేసేట్టు చేయటంలో విఫలం కావచ్చని అతను భావించాడు. మానవ స్వభావం, ప్రేరణలను సరైన విధంగా అవగాహన చేసుకొని, వాటి ఆధారంగా యాజమాన్యం, తన పర్యవేక్షణ పద్ధతులను రూపొందించుకోవాలని అతను అభిప్రాయపడ్డాడు. తదనుగుణంగా, అతను మానవ ప్రవర్తనకు చెందిన 'వై' సిద్ధాంతాన్ని రూపొందించాడు. చాల రంగాల్లో సాధించిన కృషినాధారం చేసుకొని ఈ సిద్ధాంతం రూపొందింపబడింది.

## 'వై' సిద్ధాంత భావనలు

1. సగటు మనిషి స్వాభావికంగా పనంటే అయిష్టపడడు. అనుకూల పరిస్థితులు కల్పించినట్లయితే పని చేయటం వల్ల తృప్తిని పొందుతాడు. నియంత్రణా పద్ధతులను బట్టి పనంటే తృప్తి కలగవచ్చు, లేక శిక్షగా మారవచ్చు. తృప్తి కలిగించినట్లయితే తనంతట తానే పని చేస్తాడు. శిక్షగా భావించినట్లయితే తప్పించుకోడానికి ప్రయత్నిస్తాడు.

2. వ్యవస్థా లక్ష్య సాధనకు కృషి చెయ్యడానికి కేవలం బహిర్గత నియంత్రణ, శిక్ష సాధనాలు కాకూడదు. నిబద్ధత (Commitment) ఉన్న వ్యక్తి స్వయం నిర్దేశకత్వం, స్వయం నియంత్రణ పద్ధతులను అవలంబించి పని చేస్తాడు.

3. లక్ష్యాలను సాధించుటకు కావల్సిన నిబద్ధత, వాటిని సాధించడం వల్ల లభించే బహుమతులబట్టి ఉంటుం. "అహంభావం, స్వీయ సంతృప్తి, మనం ఇక్కడ ప్రస్తావించవచ్చు. ఇవి లభించిన వ్యక్తులచే వ్యవస్థ లక్ష్యాల సాధనకు కృషి చేయించవచ్చు."

4. సరైన పరిస్థితులు కల్పించినట్లయితే, సగటు మనిషి, బాధ్యతలను స్వీకరించడమే కాదు, బాధ్యతలను కోరుకుంటాడు కూడా. బాధ్యతను తప్పించుకోవడం, భద్రత కొరకు ప్రాకులాడటం వంటివి మనిషి స్వాభావిక లక్షణాలు కావు.

5. వ్యవస్థ సమస్యలను పరిష్కరించడంలో అవసరమైన, ఉన్నతమైన భావనా శక్తి, తెలివితేటలు, సృజనాత్మకత చాలామందికి ఉంటాయి. అవి కొందరికే ఉంటాయి అకోవడం సరికాదు.

6. ఆధునిక పారిశ్రామిక యుగంలో సగటు మనిషికి గల మేధా సంపత్తి పాక్షికంగానే ఉపయోగించబడుతుంది.

భావనలు చైతన్యవంతమైనవి. అవి మానవ అభివృద్ధిని, పెరుగుదలను సూచిస్తున్నాయి. ఒకవేళ ఉద్యోగులు సోమరులైనా, శ్రద్ధాశక్తులు కనబరచకపోయినా, బాధ్యతలను స్వీకరించడానికి అంగీకరించకపోయినా, సహకరించకపోయినా, 'వై' సిద్ధాంతం ప్రకారం, దానికి కారణం యాజమాన్యం పాటించే నియంత్రణా పద్ధతులేనని మెక్‌గ్రేగర్ వాదించాడు.

వై సిద్ధాతంలో ఇంకొ ముఖ్యాంశం ఐక్యీకరణ సూత్రం. సరైన పరిస్థితులు కల్పించినట్లయితే, సంస్థ సభ్యులు తమ లక్ష్యాలను సాధించుకోవడం కోసం సంస్థాగత లక్ష్యాలను సాధించడానికి కూడా ప్రయత్నిస్తారు. తమ అవసరాలు తీర్చడానికి సర్దుబాటు జరిగినట్లయితే తమ వ్యవస్థ లక్ష్యాలను స్వయం నియంత్రణ, ఐక్యీకరణ ద్వారా సాధించడానికి సభ్యులు యింకా కృషి చేస్తారనేది ఐక్యీకరణ సూత్రం ముఖ్య ఉద్దేశ్యం. సత్ఫలితాలు సాధించడానికి వ్యవస్థ వ్యక్తి అవసరాలు గుర్తించి, ఆ రెండింటినీ ఏకీకరించి కృషి చెయ్యాలి. లేనట్లయితే, వ్యవస్థ నష్టపోతుంది. పైగా వ్యక్తి తన శక్తినంతా ఉపయోగించి పని చేయడు కూడా.

'వై' సిద్ధాంత భావనల వలన వ్యక్తికి స్వయం ప్రేరణాశక్తి, మేధా సంపత్తి ఉన్నట్టుగా తెలుస్తుంది కదా! పాలకులు వాటిని వ్యక్తిలో కలిగించనవసరం లేదు.

'వై' సిద్ధాంత భావనలు వ్యక్తిని అభివృద్ధి పరచవచ్చని తెలుపుతాయి. నియంత్రణ ఒకే రీతిగా ఉండనక్కర్లేదని, పరిస్థితులకు అనుగుణంగా సవరించబడాలని 'వై' సిద్ధాంత భావం కూడా. 'వై' సిద్ధాంతం బహిర్గత నియంత్రణను తగ్గించడానికి ప్రయత్నిస్తుంది. అంతేకాని, యజమాన్యానికున్న నియంత్రణాధికారాన్ని తగ్గించదు. మానవ ప్రవర్తనకు చెందిన యాజమాన్య సిద్ధాంతాలకు ఈ సిద్ధాంతం సమీపంలో ఉంది. కాని యిది పూర్తిగా ఆచరణీయం కాదు. అయితే ఇక్కడ ఒక హెచ్చరిక అవసరం. 'ఎక్స్' సిద్ధాంత భావనలో నమ్మకం ఉన్న నిర్వాహకులు అన్ని సమయాల్లో వాటిననుసరించి నడుచుకోవాలని లేదు. 'ఎక్స్' సిద్ధాంత స్వభావం ఉన్న వ్యక్తులు, 'వై' సిద్ధాంత స్వభావాలని అలవరచుకునేంత వరకు వారిని నిర్దేశించడం, నియంత్రించడం అవసరం. అన్ని వ్యవస్థల్లో 'ఎక్స్,' 'వై' సిద్ధాంత స్వభావాలున్న వ్యక్తులుంటారు. వ్యవస్థ సఫలత దృష్ట్యా 'ఎక్స్' సిద్ధాంత ప్రవర్తనగల వ్యక్తులను 'వై' సిద్ధాంత ప్రవర్తనలవరుచుకునేట్టు చేయడానికి, వ్యవస్థలు కృషి చేయాలి.

మానవ స్వభావం గురించి మెక్ గ్రెగర్ ప్రతిపాదించిన 'ఎక్స్', 'వై' సిద్ధాంతాల భావనలు పట్టిక రూపంలో తెలుసుకుందాం.

| 'ఎక్స్' సిద్ధాంతం | 'వై' సిద్ధాంతం |
|---|---|
| 1. చాలామంది పనంటే స్వాభావికంగా అయిష్టత చూపుతారు | 1. అనువైన పరిస్థితుల్లో పనంటే ఆట లాంటిది. |
| 2. చాలామందికి ఉత్సుకత తక్కువ. బాధ్యతలను స్వీకరించడానికి ఇష్టపడరు, నిర్దేశించడాన్ని కోరుతారు. | 2. సంస్థాగత లక్ష్యాలను సాధించడానికి స్వయం నియంత్రణ తప్పనిసరి. |
| 3. చాలామందికి వ్యవస్థ సమస్యలను సాధించడానికి తగిన సృజనాత్మకశక్తి తక్కువగా ఉంటుంది. | 3. వ్యవస్థ సమస్యలను సాధించడానికి అవసరమైన సృజనాత్మక శక్తి చాలా మంది కుంటుంది. |
| 4. భౌతిక, భద్రతావసరాలు తీర్చడం ద్వారానే ప్రేరణ కలిగించవచ్చు. | 4. సామాజిక, అహంభావ, స్వయం సంతృప్తి అవరాలు భౌతిక, భద్రతా అవసరాలు, తీర్చడం ద్వారానే ప్రేరణ కలిగించడానికి వీలౌతుంది. |
| 5. సంస్థాగత లక్ష్యాలను సాధించడానికి చాలా మందిపై ఎక్కువగా నియంత్రణ చెలాయించాలి. దండించాలి. | 5. సరైన ప్రేరణ లభించినట్లయితే వ్యక్తులు తమ పనిని స్వయం నిర్దేశకతతో, సృజనాత్మకతతో చేయగలరు. |

**మీ అవగాహనను పరీక్షించుకోండి- అభ్యాసం 2**

1. ప్రేరణ శక్తి అంటే ఏమిటి?

.......................................................................................

.......................................................................................

2. అబ్రహం మాస్లో గుర్తించిన మానవ అవసరాలు ఏమిటి?

...............................................................................................................................

...............................................................................................................................

...............................................................................................................................

3. అవసరాల క్రమానుగత శ్రేణి సిద్ధాంతానికి, ప్రేరణ- ఆరోగ్య కారకాల సిద్ధాంతానికి గల భేదం ఏమిటి?

...............................................................................................................................

...............................................................................................................................

...............................................................................................................................

4. ఎక్స్, వై సిద్ధాంతాల మధ్యగల ప్రధాన భేదం ఏమిటి?

...............................................................................................................................

...............................................................................................................................

...............................................................................................................................

## 10.3 సారాంశం

డగ్లస్‌మెక్ గ్రేగర్ 'ఎక్స్, వై' సిద్ధాంతాలు మాస్లో, హెర్జ్‌బర్గ్‌లు ప్రేరణకు సంబంధించి నిర్వహించిన అధ్యయనాల ఆధారంగా ప్రతిపాదించబడ్డాయి. ఈ సామాజిక మనస్తత్వవేత్తల అధ్యయనాల ఆధారంగా గ్రేగర్ మానవ ప్రవర్తనకు సంబంధించిన రెండు సిద్ధాంతాలు ప్రతిపాధించాడు. మెక్ గ్రేగర్ మొదట సంప్రదాయ యాజమాన్య పద్ధతులకు మూలమైన 'ఎక్స్' సిద్ధాంతాన్ని వివరించాడు. ఈ సిద్ధాంతం వ్యక్తులపై బహిర్గత ఒత్తిడి, నియంత్రణ ఉంటేనే పని చేస్తారని, లేనట్లయితే పనిని ఎగవేసే ధోరణి కలిగి ఉంటారని భావిస్తుంది. ఈ భావనలో నమ్మకం ఉన్న యాజమాన్యాలు వ్యక్తులలోని సృజనాత్మక శక్తులను కనుక్కోలేవని మెక్ గ్రేగర్ అంటారు. తర్వాత వ్యక్తి, సంస్థ అవసరాల ఏకీకరణ ఐక్యత నొక్కి చెప్తూ, 'వై' సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. తమ అవసరాలను గుర్తించి, వాటిని వ్యవస్థ అవసరాలతో ఐక్యపరిచినట్లయితే, వ్యక్తులు తమ శక్తి యుక్తులను సంస్థాగత లక్ష్యాలను సాధించుటకుపయోగిస్తారంటాడు. ఈ విధంగా అతడు సత్ఫలితాలు సాధించాలనుకునే సంస్థలకు 'వై' సిద్ధాంతాన్ని ఉదాహరణగా పేర్కొన్నాడు.

## 10.4 మీ అవగాహనను పరీక్షించుకోండి- జవాబులు

**అభ్యాసం-1**

1. డాగ్లస్ మెక్‌గ్రేగర్, అబ్రహాం మాస్లో, ఫ్రెడరిక్ హెర్జ్‌బర్గ్‌లు.

అభ్యాసం-2

1. వ్యక్తులకు ఎన్నో అవసరాలుంటాయి. ఇవి ఒకదానితో ఒకటి పోటీ పడుతూ ఉంటాయి. ఒకసారి ఒక అవసరం బలిష్టంగా ఉండవచ్చు. ఒకసారి ఒక అవసరం తీరితే అది బలహీనమై వేరే అవసరం బలంగా ఉంటుంది. దీనినే ప్రేరణ శక్తి అంటారు.

2. భౌతిక అవరాలు, భద్రత అవసరాలు, సాంఘిక అవసరాలు, గుర్తింపు అవసరాలు, స్వీయ సంతృప్తి అవసరాలు.

3. అబ్రహం మాస్లో మానవ అవసరాలను గుర్తిస్తే, హెర్జ్‌బర్గ్ మానవ అవసరాలను సంతృప్తి పరిచే గమ్యాలు, ప్రోత్సాహకాలపై దృష్టిని నిలిపాడు.

4. 'ఎక్స్' సిద్ధాంతం ప్రకారం మానవుడు మార్పును ప్రతిఘటిస్తాడని చెబితే, 'వై' సిద్ధాంతం మానవుడు మార్పును కాంక్షిస్తాడని చెబుతుంది.

## 10.5 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. 'ఎక్స్' సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలింపుము.
2. 'వై' సిద్ధాంతాన్ని వివరించుము.
3. 'ఎక్స్' మరియు 'వై' సిద్ధాంతాల తారతమ్యాన్ని తెలుపుము.

II. కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. హెర్జ్‌బర్గ్ ప్రకారం 'ఆరోగ్య' కారకాలేవి?
2. 'ఎక్స్' సిద్ధాంత ప్రమేయాలను వివరించుము
3. మాస్లో అవసరాల క్రమానుగత శ్రేణి సిద్ధాంతాన్ని వివరించండి.

## 10.6 సంప్రదింపు గ్రంథాలు


1. D. Ravindra Prasad, V. S. Prasad, P. Satyanarayana : Administration Thinkers
2. Mc. Greger : Human side of Enterprise
3. Fred Luthans : Organisation Behaviour, MacGraw Hill, New Delhi, 1988.


రచయిత : పి. నరసయ్య

BRAOU

# ఖండం - 3
# ప్రభుత్వ వ్యవస్థీకరణ సూత్రాలు

ఈ ఖండంలో 12 భాగాలున్నాయి (భాగం11 నుండి 22 వరకు). ఇవి ప్రభుత్వ వ్యవస్థీకరణకు సంబంధించిన వివిధ సూత్రాల గూర్చి వివరిస్తాయి. ప్రతి వ్యవస్థ ఒక లక్ష్యసాధనకోసం ఏర్పరచబడుతుంది. ఈ వ్యవస్థలు తమ లక్ష్యాలను సకాలంలో, సమర్థవంతంగా సాధించాలంటే అందులో పనిచేసే మానవ సముదాయాన్ని ఒక్క త్రాటిపై నడిపించడమేగాక వారందరు సమిష్టిగా కలిసిపనిచేసేటట్లు చూడాలి. అందుకు ఈ సూత్రాలు అత్యంతావశ్యకాలుగా భావించబడుతున్నాయి. ఈ సూత్రాలు ప్రతి వ్యవస్థకు రెండు రకాలుగా ఉపయోగపడతాయని భావించబడుతుంది. ఇందులో మొదటిది వ్యవస్థలో పనిచేసే మానవుల ప్రవర్తనకు మార్గదర్శకంగా ఉండటం, రెండవది ఈ వ్యక్తులందరి ప్రవర్తనారీతులు ఒక సన్నివేశంలో ఒకే రకంగా ఉండేటట్లు ఏకీకృతంచేయడానికి వ్యవస్థ నిర్వాహకులకు కూడా మార్గదర్శకంగా ఉంటాయి. అయితే ఆచరణలో ఈ సూత్రాలు ఎంతో చర్చకు, విమర్శలకు గురైనప్పటికి వాటి అన్వయింపు నేటికిని అన్ని వ్యవస్థలలోనూ కొనసాగుతున్నందున ఈ వ్యవస్థా సూత్రాలను అధ్యయనం చేయడం అవసరమవుతుంది.

BRAOU

BRAOU

# భాగం-11 : పని విభజన

విషయక్రమం


11.0 లక్ష్యాలు

11.1 పరిచయం

11.2 అర్థ వివరణ

11.3 వ్యవస్థ నియమాల ఆవశ్యకత

11.4 పని విభజనకు కారణాలు

11.4.1 పనివిభజన లాభాలు

11.4.2 పనివిభజన నష్టాలు

11.5 సారాంశం

11.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

11.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

11.8 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 11.0 లక్ష్యాలు

వ్యవస్థా నియమాలలో మొదటిదైన పని విభజనకు సంబంధించిన అంశాలను వివరించడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు వివరించగలుగుతారు.

- పని విభజన నిర్వచనం,
- పని విభజనకు కారణాలు,
- పని విభజన ప్రయోజనాలు, నష్టాలు.

## 11.1 పరిచయం

ప్రతి వ్యవస్థకు, చిన్నదైనా లేక పెద్దదైనా, ఒక లక్ష్యం ఉంటుంది. ఆ లక్ష్యం నాగార్జున సాగర్ కంటే పెద్ద ప్రాజెక్టు నిర్మాణం కావచ్చు లేక ఒక చిన్న ఇల్లే కావచ్చు. ఆ వ్యవస్థ ఒక దేశమంతటి క్లిష్టమైనది కావచ్చు లేక ఒక దుకాణమంతటి చిన్నదే కావచ్చు. దాన్ని నడపడానికి చాలా మంది స్త్రీ, పురుషుల అవసరముంటుంది. చాలా మంది స్త్రీ, పురుషులు ఒక చోట చేరి పనిచేసేటప్పుడు, వారి మధ్య కార్యవిభజన జరపాల్సి ఉంటుంది. ఆ విధంగా పని విభజన జరుపడం వల్ల అందరికి పని లభించడమే కాకుండా సత్ఫలితాలను కూడా పొందవచ్చు. కార్య విభజన ఎలా చేయాలో నిర్ణయించనిదే సంస్థాగత లక్ష్యాలను సాధించడం వీలుపడదు. అందువల్ల పని విభజన వ్యవస్థకు పునాదివంటిదని, వాస్తవంలో వ్యవస్థ పుట్టుకకు కారణమని లూథర్ గల్లిక్ భావించాడు

## 11.2 అర్థవివరణ

పని జరిపించడాన్నే వ్యవస్థ అంటారు. వ్యవస్థీకరించుట అనగా పనిచేయు క్రమాన్ని ఏర్పరచడం. ఇప్పుడు కొన్ని నిర్వచనాలను పరిశీలిద్దాం.

1. "ఒక లక్ష్య సాధనకు ఏర్పాటు చేయబడే మానవ సముదాయమే వ్యవస్థ."

- జె. డి. మూని

2. "వ్యవస్థ అంటే అంగీకరించిన లక్ష్యసాధనకై సిబ్బందిని ఎన్నుకొని, వారికి విధులను, బాధ్యతలను అప్పగించడం."

- ఎల్. డి. వైట్

3. "వ్యవస్థ అంటే, సంస్థ లోని సిబ్బంది మధ్య సంబంధాలు ఏర్పరచి, తద్వారా సంస్థ యొక్క లక్ష్యాలను సాధించడం."

- గ్లాడెన్

పాలన శాస్త్రం గురించి మొదట రాసిన ఊర్విక్, మూనీ, లూథర్ గల్లిక్ వ్యవస్థను 'సాంకేతిక' లేక యాంత్రిక, దృక్పథంతో చూశారు. వారు వ్యవస్థలో పనిచేసే మానవుని ప్రవర్తనను నిర్లక్ష్యం చేశారు. కాని తరువాత వచ్చిన మేరి పార్కర్ ఫాలెట్, హెర్బర్ట్ ఏ.సైమన్, చెస్టర్ బెర్నార్డ్ తదితర రచయితలు వ్యవస్థను మానవ దృక్పథంతో చూశారు. వీరి ఉద్దేశంలో మానవులు యంత్రము లోని భాగాలు కారు. వారికి భీతి, అసూయ అనేవి ఉంటాయి. అందుకని, వ్యవస్థ అధ్యయనం మానవ ప్రవర్తనను దృష్టిలో ఉంచుకొని జరగాలి.

వ్యవస్థ అంటే ఒక నిర్మాణమే కాదు. వ్యవస్థ అంటే ఒక నిర్మాణమూ మరియు దాన్ని నడిపించే మానవుల సముదాయం కూడా. వ్యవస్థ అంటే ఒక చట్రం అనుకొని దాన్ని నడిపించే మానవుల పాత్రను నిర్లక్ష్యం చేయడం యధార్ధ దృక్పథమనిపించుకోదు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి. - అభ్యాసం 1**

1. వ్యవస్థ అంటే ఏమిటో వివరించండి.

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

## 11.3 వ్యవస్థ నియమాల ఆవశ్యకత

వ్యవస్థను మానవతా దృక్పథంతో చూసిన రచయితల ప్రకారం వ్యవస్థీకరణ నియమాలనేవి లేవు. పరిపాలనా కార్యం మానవ సమస్యకు చెందింది. దాన్ని పరిష్కరించడంలో ముందే నిర్ణయించుకొం చుకున్న యాంత్రిక నియమాలు పనిచేయవని వీరి అభిప్రాయం. వ్యవస్థలో మానవతా దృక్పథాన్ని సమర్థించిన రచయితల్లో ఒకడైన హెర్బర్ట్ ఏ.సైమన్ నియమాలను "కల్పితాలు", "సామెతలు" అని వర్ణించాడు. ప్రతి నియమానికొక వ్యతిరేక నియమముంటుందని అతను వాదించాడు. ఉదాహరణకు ఐక్యీకరణ నియమానికి వ్యత్యిరేకంగా అనైక్యీకరణ, కేంద్రీకరణకు వ్యతిరేకంగా వికేంద్రీకరణ, ఆజ్ఞా ఏకత్వ నియమానికి వ్యతిరేకంగా ఆజ్ఞాభిన్నత్వం (multiplicity of command) మొదలైనవి.

BRAOU

కాని వ్యవస్థను యాంత్రిక దృక్పథంతో చూసిన రచయితలు వ్యవస్థకు కొన్ని నియమములు ఉంటాయని చెప్పారు. ఉదాహరణకు, అజ్ఞాఏకత్వం, క్రమానుగత శ్రేణినే తీసుకోండి. ఎల్.డి. వైట్ అభిప్రాయం ప్రకారం ఈ నియమాలు వ్యవస్థను నడిపించడానికి ఉపయోగపడతాయన్న విషయాన్ని మన అనుభవమే నిర్ధారించింది అంటాడు. హెన్రీఫెయల్ ఉద్దేశ్యంలో అవి ఆధారపడగల నిరూపిత సత్యాలు. సైమన్, తదితరులు వ్యవస్థీకరణ నియమాలను వ్యతిరేకించినప్పటికీ, ఏ నియమాలు లేకుండా ఒక వ్యవస్థ మనలేదు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి — అభ్యాసం 2**

1. వ్యవస్థ నియమాలు ఎందువల్ల సామెతలుగా పోల్చబడ్డాయి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 11.4 పని విభజనకు కారణాలు

ఈ కింది కారణాల దృష్ట్యా పనివిభజన అవసరమవుతుంది.

ఒకటి స్వభావికంగా, శక్తి సామర్థ్యాలు స్త్రీ పురుషులందరికి ఒకే విధంగా ఉండవు. ఒక్కొక్కరికి ఒక్కొక్క స్వభావముండటం మనం ఎరగనిది కాదు కదా! ఒకరికి టైప్ చేయడం నచ్చవచ్చు. మరొకరికి వ్రాతపని (desk work), యిష్టం ఉండవచ్చు. అదే విధంగా శక్తి సామర్థ్యాలలో వ్యత్యాసాలున్న వ్యక్తులుండటం కూడ జరుగుతుంది. ఒకరికి వ్యవస్థలో పనిచేసే కార్మికుల జట్టుకు నాయకత్వం వహించగల శక్తిసామర్థ్యాలు ఉండవచ్చు. మరొకరికి నియకుడిని అనుసరించే శక్తి సామర్థ్యాలుండవచ్చు, కాని నడిపించలేకపోవచ్చు. ఇంకొకరికి బోధనలో శక్తి సామర్థ్యాలుండవచ్చు, పరిశోధనలో అంతంత మాత్రమే కావచ్చు. ఎవరికే విషయంలో శ్రద్ధాశక్తులుంటాయో ఆ విషయాలను అప్పగించాలంటే, పనివిభజన అవసరంకదా.

రెండు, ఏకకాలంలో ఒక వ్యక్తి రెండుచోట్ల ఉండలేడు. ఒక వ్యవస్థలో టైప్, చేయడం, షార్ట్‌హేండ్‌లో రాసుకోవడం తెల్సిన ఒక ఉద్యోగి ఉన్నాడనుకుందాం. అతను ఏక కాలంలో వ్యవస్థకు చెందిన పనిని టైప్ చేయటం, తన పైఅధికారి ఇచ్చే ఉత్తరాలు, నోట్స్‌కు చెందిన విషయాలు వ్రాసుకోవడం చేయలేడు. ఆ విధంగా, అతను టైపింగ్ గదిలోనూ, తన పైఅధికారి కార్యాలయంలోనూ, రెండుచోట్లా, ఏక కాలంలో ఉండలేడు. అందుకని పనివిభజన అవసరమవుఉతుంది.

మూడు, ఒక వ్యక్తి తన జీవితకాలం మొత్తం కృషిచేసినా ఎంతోవిస్తారమైన విజ్ఞానంలో వీసమైతైన తెలుసుకోలేడు. అందుకే జీవితమెంతో చిన్నది. విజ్ఞానం అతి విస్తారమైనదన్నారు. కాబట్టి, ఈ కారణం దృష్ట్యా కూడ పనివిభజన అవసరమవుతుంది.

నాలుగు, పనివిభజనకు మరో కారణం ప్రత్యేకీకరణ ఆవశ్యకత. ఇవి ప్రత్యేకీకరణ రోజులు. ఉదాహరణకు, వైద్యరంగంలోని ప్రత్యేకీకరణను పేర్కొనవచ్చు. పూర్వం అన్ని రోగాలకు ఒకే వైద్యుని సంప్రధించే వారు. నేడు కంటిరోగం గూర్చి కండ్లవైద్యుని, గుండె జబ్బులకు సంబంధించి హృద్రోగ నిపుణుని, పంటి జబ్బులకు సంబంధించి దంతవైద్యుని దగ్గరకు వెళ్ళుచున్నారు. ఈ ఉదాహరణ వైద్యవిజ్ఞానంలోని ప్రత్యేకీకరణ పెరుగుదలను సూచిస్తుంది.

అతి త్వరగా విజ్ఞానం విస్తరిస్తున్న ఈ రోజుల్లో ఏ వ్యక్తి కూడ ఒకటి కంటే ఎక్కువ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకోవడం సాధ్యంకాదు. ఒకవేళ ఏ వ్యక్తి అయినా అన్ని విషయాలు తెలుసుకుందామని ప్రయత్నించినా, అదికొంత యిదికొంత తెలుసుకోవడం తప్ప ఏదీ పూర్తిగా తెలుసుకోలేడు.

BRAOU

అందుకని, పని విభజన మానవ "స్వభావానికి, కాలానికి" చెందిన ప్రశ్న అని లూథర్ గర్లిక్ అభిప్రాయపడ్డాడు. ఈయన, ఒక పాదరక్షల కర్మాగారాన్ని ఉదాహరణగా తీసుకొని, కార్యవిభజన అవసరాన్ని, దాని వలన కలిగే లాభాలను ఈ కింది విధంగా వివరించాడు.

"ఒక పాదరక్షలు తయారుచేసే కర్మాగారంలో వెయ్యిమంది చర్మకారులు ఉన్నారనుకోండి. ఒక్కొక్క కార్మికునికి పాదరక్షలు తయారుచేసే బాధ్యతను అప్పగిస్తే ప్రతి వ్యక్తి తనకు కావాల్సిన చర్మాన్ని కత్తిరించుకుంటాడు. రంధ్రాలు చేసుకుంటాడు, పై కప్పులు కుట్టుకుంటాడు, అడుగు కుట్టుకుంటాడు, మడమకు మేకులు కొట్టుకుంటాడు. నాడాలు తొడుగుతాడు, ఒక డబ్బాలో ప్రతి జతను పెట్టి మూటకడతాడు. ఈ పనంతా చేయడానికి రెండురోజులు పట్టవచ్చు వెయ్యిమంది కార్మికులు ఒక రోజులో ఐదువందల జతల పాదరక్షలు తయారుచేస్తారు.

దానివల్ల తెలిసేదేమంటే, ప్రతివ్యక్తికి తన శక్తి, సామర్థ్యం స్వభావంతో సంబంధంలేకుండా, ఒకజత పాదరక్షలు తయారుచేసే పని అప్పగించబడుతుంది. ఒకజత పాదరక్షలు తయారు చేయడానికి సంబంధించిన పనంతా ఒక్కడే చేసుకోవలసి ఉంటుంది. ఈ విధంగాచేయడం వలన చర్మం నష్టంకావచ్చు. పని తెలిసితెలియని పద్ధతిలో చేయాల్సిరావచ్చు.

పాదరక్షలు తయారు చేయాల్సిన ఆ పనిని అదే వ్యక్తులకు వేరే విధంగా పనివిభజన జరిపారు అనుకోండి. వారివారి స్వభావం, నేర్పు, సామర్థ్యాన్ని దృష్టిలోఉంచుకొని ఆ వ్యక్తులందరిని జట్లుగా విభజిస్తారు. గర్లిక్ ప్రకారం "ఒక జట్టు వ్యక్తులకు చర్మాన్ని కత్తిరించుకునే పనిని, మరొక జట్టుకు రంధ్రాలు చేసే పనిని, మరో జట్టుకు పై కప్పులు కుట్టుకునే పనిని, మరో జట్టుకు అడుగు కుట్టే పనిని, మరో జట్టుకు మడమకు మేకులుకొట్టే పనిని, మరో జట్టుకు నాడాలుతొడిగి పాదరక్షలజతలను మూటకట్టే పనిని అప్పగించాలి".

## 11.4.1 లాభాలు

ఈ విధంగా పనివిభజన ఆధారంగా పనిచేయడంవలన కొన్ని లాభాలున్నాయి. అవి:

1. వివిధ కార్మికుల వేరు వేరు తెలివితేటలను, దృక్పథాలను బాగా వాడుకోవచ్చు. ప్రత్యేకీకరణను ప్రోత్సహించవచ్చు. మనం పై ఉదాహరణలో చెప్పుకున్న కార్మికులకున్న వివిధ శక్తి సామర్థ్యాలను, దృక్పథాలను గుర్తించి, వారికి నచ్చిన పనినే అప్పగించాలి. ఒకరికి చర్మాన్ని కత్తిరించడం, మరొకరికి మూటకట్టడం నచ్చవచ్చు. వారికి నచ్చిన, వారు మెచ్చిన పనినే వారికి అప్పగించి నట్లయితే, దాన్ని వారు బాగా చేస్తారు. చేసిన పనినే పదేపదే చేయడం ద్వారా తమంతట తామే ఆపనిలో ప్రత్యేకత సంపాదిస్తారు.

2. అన్ని పనులు ఒక్కడే చేయాల్సివచ్చినపుడు, వ్యక్తి కత్తిరించి రంధ్రాలు చేసే పంచ్, సూది, ఆరె లేక కదురు, సుత్తికోసం, తన ధ్యాసనుమరల్చాల్సుంటుంది కదా! అంతేగాక, టేబుల్ నుంచి బెంచి దగ్గరకు నాగలి లేక పట్టెడ నుంచి స్టూల్ వరకు పోవాల్సుంటుంది. పరికరాల కోసం వెళ్ళడంతో కాలం వృధా అవుతుంది. అంతేగాక, ప్రత్యేకీకరణ సాధించిన వ్యక్తి అన్ని పనిముట్లను ప్రత్యేకీకరణ సాధించిన వ్యక్తిలాగ సమమైన సామర్థ్యంతో వాడలేడు కూడా.

3. పనివిభజనవల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ పనిని సాధించవచ్చు. నాడాలు తొడగడం, మూట కట్టడం వంటి పనులు సామర్థ్యం లేని, తక్కువజీతం పొందే వ్యక్తులతో చేయడంవల్ల పొదుపును సాధించవచ్చు కూడా.

చర్మాన్ని కత్తిరించడం విషయంలోకూడా పొదుపు సాధించవచ్చు. తక్కువ సామర్థ్యం ఉన్న వ్యక్తులను తొలగించి వారికి వేరే పనిని అప్పగించాలి. నిపుణులకే చర్మాన్ని కత్తిరించే పనిని అప్పగించడం వల్ల కలిగే వృధాను తగ్గించవచ్చు.

BRAOU

ఇక్కడ మనం గ్రహించవలసిన విషయం ఏంటంటే, ఈ లాభాలన్ని ఎటువంటి యంత్రాలను ప్రవేశపెట్టకుండానే సాధించవచ్చు.

ఇది 'యంత్రయుగం'. ప్రతిచోట మానవ శక్తికి బదులుగా యంత్రశక్తిని వాడడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమంతటామే నడిచే యంత్రాల వాడకం విరివిగా కొనసాగుతోంది. విద్యుచ్ఛక్తి బిల్లులు తయారు చేయడానికి, పరీక్షా ఫలితాలకి, ఉద్యోగుల జీతాల పట్టికల కోసం కంప్యూటర్లు విరివిగా వాడుతున్నారు. క్యాలుక్యులేటర్ల వాడకం ఎక్కడ చూసిన కనిపిస్తుంది. అన్ని కార్యాలయాల్లో టైపు చేసే యంత్రాలు, సైక్లోస్టయిలింగ్ యంత్రాల వాడకం సాధారణ విషయమైపోయింది. యంత్రాలను వాడడానికి ప్రత్యేక తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు కావాలి. అందువలన యంత్రాల వాడకాన్ని ప్రవేశ పెట్టినట్టయితే పని విభజన అవసరం యింకా పెరుగుతుంది. యంత్రాల ప్రవేశం కార్మికులను యంత్రాలను నడిపగలిగినవారు, నడపలేనివారని రెండు తరగతులుగా విభజిస్తుంది.

ప్రతి వ్యవస్థలో కర్ర, పేయింట్, సిమెంట్ లేక స్టీల్ లాంటి వివిధ రకాల వస్తువులు వాడుతారు. పదేపదే ఒకే వస్తువును ఒకే వ్యక్తిగాని, వ్యక్తులుగాని వాడటం వల్ల ఆ వస్తువును వాడడంలో నిపుణత పెరుగుతుంది. యంత్రాలు, పనిముట్లు వాడడంలో కాకుండా, వస్తువులు వాడటంలో కూడా ప్రత్యేక సామర్థ్యాన్ని పెంపొందించవచ్చు.

శాస్త్ర, సాంకేతిక రంగాలలో వచ్చిన అభివృద్ధివల్ల కొత్త యంత్రాలను కనుక్కోవడానికి దారితీ స్తుంది. "ప్రతి శాస్త్రరంగంలో జరుగుతున్న విస్తారమైన అభివృద్ధి, విస్తృత కార్యకలాపాలన్నింటెని వ్యక్తి సన్నిహితంగా తెలుసుకొని, అందులో నిపుణత్వం సాధించడం సాధ్యంకాదు. అందుకని సూక్ష్మరంగాల్లో ప్రత్యేకీకరణ సాధించాల్సివస్తుంది. విజ్ఞానం, నిపుణత్వం పెరుగుతుంటే, మనిషి చూస్తూ ఊర్కోలేడు".

పై చర్చవల్ల కేవలం మానవ స్వభావం వల్లే పనివిభజన అవసరమేర్పడదని, మానవుడు కనుగొనే యంత్రాలు, వాటి వాడకం కూడ పని విభజనకు దారితీస్తాయని తెలుస్తుంది. అందుకని, పని విభజన అవశ్యకమూ, ఆచరణీయం కూడ.

## 11.4.2 నష్టాలు.

పూర్తి పనివిభజన సాధించడానికి కూడా కొన్ని పరిమితులున్నాయి. అవి:

1. కొన్ని పరిమితులకు మించి పని విభజన జరిగినట్టయితే అది లాభదాయంకాదు. ఒకవ్యక్తి పూర్తికాలాన్ని వినియోగించలేనప్పుడు పని విభజనను చేయకూడదు. పాక్షిక సమయంలో చేయగల పనికి పూర్తికాల ఉద్యోగిని నియమించడం వల్ల పొదుపు చేయలేం కదా! పని విభజన చేయడం వల్ల పాక్షిక పని మాత్రమే ఏర్పడినట్లయితే, ఆ పనిని చేయడానికి తన మిగిలిన కాలాన్ని వినియోగించడానికి వీలుగా, ఒక 'పార్ట్ టైమర్'ను నియమించడం మంచిది.

2. పని విభజన భౌతిక హద్దులను దాటకూడదు. ఈ విషయాన్ని లూథర్ గల్లిక్ ఈ క్రింది విధంగా వివరించాడు. "ఆవు మొదటిభాగం మైదానంలో గడ్డిమేస్తుంటే వెనుక భాగానఉన్న పొదుగు నుంచి ఇంట్లో పాలు పితకడం వీలయితే బాగానే ఉంటుంది". కాని, అటువంటి పనివిభజన విఫలమవుతుంది. ఆవు మొదటి బాగాన్ని, వెనుకబాగాన్నించి వేరుచేయలేం, ఆదేవిధంగా ఒక కవరును అంటించాలంటే, ఆ కవరుకు జిగురు అంటించే పనిని ఒకరు. దానిని అతికించడం మరొకరు చేయరుకదా! జిగురు అంటించడం, అతికించడమనేవి పరస్పర సంబంధం ఉన్న పనులు. భాగాలు కలిపితే ఒక మొత్తం అవుతుందనే మాట నిజమే. కాని, కేవలం భాగాలే మొత్తంకాలేవు. ఉదాహరణకు ఒక టైప్‌మిషన్ తీసుకుందాం. అందులో కొంత ఇనుము, అద్దం, పేయింట్, రబ్బర్ కలిపితేగాని టైప్‌మిషన్ తయారుకాదు కదా! అలాగే కొంత ఇనుము, ఇటుక, సిమెంట్, స్టీల్ కలిస్తేకాని ఇల్లు కాదు. ఇల్లు కట్టడానికి ఇవన్ని అవసరమే. అంటే, పరస్పర సంబంధంలేని భాగాలు అర్థవంతమైన, ఉపయుక్తమైన వస్తువులను తయారు చేయవు. కేంద్ర లక్ష్యానికి, డిజైన్‌కు సంబంధం లేకుండా ఏ పనిని విభజనచేయకూడదు.



BRAOU

# భాగం-12 : సమన్వయం

## విషయక్రమం


12.0 లక్ష్యాలు

12.1 పరిచయం

12.2 అర్థవివరణ, నిర్వచనలు

12.3 సమన్వయానికి, సహకారానికి మధ్య బేధం

12.4 సమన్వయం - ప్రాధాన్యత

12.4.1 సమన్వయం - రకాలు

12.4.2 సమన్వయ సాధనాలు

12.5 సమన్వయ సాధనలో అడ్డంకులు

12.6 సారాంశం

12.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

12.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

12.9 సంప్రదింపు గ్రంథాలు


## 12.0 లక్ష్యాలు

ఈ భాగం సమన్వయానికి సంబంధించిన వివిధ అంశాలను పరిశీలిస్తుంది. ఇది చదివితే మీరు కింది విషయాలను తెలుసుకోగలుగుతారు.

- సమన్వయం అంటే?
- వ్యవస్థలో దాని ప్రాధాన్యత,
- సమన్వయంలో రకాలు, సమన్వయ సాధనాలు.

BRAOU

## 12.1 పరిచయం

ఒక వ్యక్తి గాని, విభాగం కాని వ్యవస్థ పనంతా చేయలేడని ముందు భాగంలో తెలుసుకున్నాం. అందువల్ల ప్రతి వ్యవస్థలో వ్యక్తుల మధ్య విభాగాల మధ్య పనివిభజన జరుగుతుంది. ప్రభుత్వ వ్యవస్థలో ఒక పని ప్రభుత్వ శాఖలు, ఉపశాఖల ద్వారా జరుగుతుంది. ప్రత్యేకీకరణ సాధించాలంటే వ్యక్తుల మధ్య, శాఖలమధ్య పనివిభజన అవసరం. పనివిభజన వ్యక్తుల మధ్య, ఉపశాఖలమధ్య సత్సంబంధాలను తెలియపరుస్తుంది. సత్సంబంధాలను సాధించడాన్నే సమన్వయం అంటారు. పాలన ఒక సమిష్టి కార్యక్రమం. ప్రతి సమిష్టి కార్యక్రమానికి సమన్వయం అవసరమౌతుంది.

## 12.2 అర్థ వివరణ, నిర్వచనాలు

సమన్వయానికి రెండర్థాలున్నాయి. మొదటిది అనుకూలార్థం. రెండవది ప్రతికూలార్థం. అనుకూలార్థం ప్రకారం సమన్వయం అంటే వ్యవస్థలో ఉద్యోగులు విభాగాలు పరస్పర సహకారంతో కలిసికట్టుగా పనిచేసేట్టు చూడటం. ప్రతికూలార్థంలో సమన్వయమంటే వ్యవస్థలోని వ్యక్తుల మధ్య, విభాగాల మధ్య పనిచేసేటప్పుడు, ఘర్షణ, అతివ్యాప్తి, అసంగతత్వం, రాపిడి లేకుండా చూడటం.

మొత్తంమీద చెప్పాలంటే సమన్వయ ఉద్దేశ్యం వ్యవస్థలోని వ్యక్తులు, భాగాలు వ్యవస్థ లక్ష్య సాధన కోసం ఒకరితో ఒకరు కలిసి పనిచేయటం. అంతేకాని, ఒకరికొకరు వ్యతిరేకంగా పనిచేయటం కాదు.

ఇప్పుడు మనం సమన్వయానికి చెందిన కొన్ని నిర్వచనాలు తెలుసుకుందాం. న్యూమన్ అనే పాలనా శాస్త్రవేత్త ప్రకారం సమన్వయమంటే, "కృషినంత సమపద్ధతిలో మేళవించి, సరైన సమయానికి అవసరమైన ధనం, సమయం, మార్గదర్శకత్వం చూపి చేరవలసిన గమ్యాన్ని చేరడానికి అవిరుద్ధ, ఏకరూప కృషి జరిగేట్టు చూడటం. టెర్రి అనే రచయిత ప్రకారం "భాగాలను ఒకదానితో ఒకటి సర్దుబాటు చేయటాన్ని, సకాలంలో భాగాలు కదలడాన్ని, వాటిని పనిచేయించడాన్ని, తద్వారా ప్రతి భాగం తనవంతు పనిచేసి మొత్తాన్ని సాధించే కృషి"నే సమన్వయమంటాడు.

వైట్ ఉద్దేశ్యంలో సమన్వయమంటే "వివిధ భాగాల మధ్య సరైన సర్దుబాటు చేసి ప్రతి భాగం సరైన సమయానికి విధులను నిర్వహించేట్టుగా చేసి, గమ్యం చేరడానికి పాటుపడేట్టుచేయడం."

చార్లెస్ వర్త్ అభిప్రాయం ప్రకారం సమన్వయం అంటే "వివిధ భాగాలను ఒక మొత్తానికి ఏకీకరించి వ్యవస్థ లక్ష్యాలని సాధించడం."

సెక్లర్ హెడ్సన్ అనే రచయిత్రి సమన్వయానికి సంభందించి సులభమైన నిర్వచనమిచ్చింది. ఆమె ప్రకారం సమన్వయం అంటే, "పనిలో వివిధ భాగాలను ఒకటితో మరొకటి పరస్పరం జోడించుట." మూనీ ప్రకారం సమన్వయం "వ్యవస్థ ప్రథమ నియమం, మిగిలిన నియమాలన్ని దానికి సంబంధించి, దాని ద్వారానే అమలుజరుగుతాయి."

కాబట్టి, వ్యవస్థ లక్ష్యసాధనకు ఒక భాగం యింకొక భాగంతో, ఒక వ్యక్తి యింకొక వ్యక్తితో, ఒక వ్యవస్థ యింకొక వ్యవస్థతో సామరస్యంతో ఘర్షణలు, ప్రతికూలత లేకుండా పని చేయడాన్ని సమన్వయం అని చెప్పొచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. సమన్వయం అంటే ఏమిటో వివరించండి.

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

## 12.3 సమన్వయానికి, సహకారానికి మధ్య భేదం

సమన్వయం, సహకారం రెండూ ఒకటి కావు. సమన్వయం అంటే " కృషి మేళవింపు", సహకారం అంటే "ఒక వ్యక్తి, యింకొక వ్యక్తితో లేక వ్యక్తులతో సమిష్టి లక్ష్యసాధన కోసం జరిపే సమిష్టి చర్య". సమన్వయం లేకుండా సహకారం ఉండవచ్చు. అలాగే సహకారం లేకుండా కూడా సమన్వయం ఉండవచ్చు. ఒకడు తన పని చేసుకొని యితరులకు వారిపని చేసుకోవటంలో సహాయపడొచ్చు. ఇది సహకారం. సమన్వయ అంటే ఒకడు తనపని చేయడమేకాక అతని పని మరొకరి పనికి అడ్డుపడకుండా, మరొకని పనిని రద్దుకాకుండా చూడటం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి — అభ్యాసం 2**

1. సమన్వయానికి, సహకారానికి మధ్య గల ప్రధాన భేదం ఏమిటి?

.............................................................................................................

.............................................................................................................

BRAOU

6. పాలనా పద్ధతులను సరైన పద్ధతిలో ప్రమాణీకరించుట ద్వారా కూడా సమన్వయం సాధించవచ్చు. ప్రమాణీకరింపబడిన పాలనాపద్ధతులున్న వ్యవస్థలలో ప్రతీ ఉద్యోగి ఒక నిర్ణీత పరిస్థితుల్లో ఒకే విధంగా పనిచేస్తాడు. నియమాలు, నిబంధనలు వీటికి ఉదాహరణ.

7. అంతర్ శాఖీయ సమావేశాలు, సమన్వయకర్తల మధ్య సమావేశాలు, స్టాఫ్ ఎజన్సీల ద్వారా సమన్వయం సాధింపబడుతుంది.

8. క్రమానుగత శ్రేణి నియమం ద్వారా కూడా సమన్వయం సాధింపబడుతుంది. దీని ద్వారా ఉద్యోగుల మధ్య సరైన సంబంధం ఏర్పర్చి, పరస్పర విరుద్ధ చర్యలకు పాల్పడకుండా నిరోధించవచ్చు.

9. వ్యవస్థకు సంబంధించిన కార్యకలాపాలను కేంద్రీకరించడం ద్వారా కూడా సమన్వయం సాధించవచ్చు. భారతదేశంలో ఉద్యోగుల భర్తీ, తదితరవిషయాలలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, గణాంకశాఖ విషయంలో కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ తదితర ఏజెన్సీలు తమ తమ శాఖలలో సమన్వయం సాధించడంలో నిమగ్నమై ఉన్నారు.

ఇంతవరకు చెప్పుకున్న పద్ధతులను లాంఛనప్రాయమైన పద్ధతులుగా పిలుస్తారు. లాంఛనప్రాయం కాని పద్ధతులను కూడా ఉపయోగించి సమన్వయం సాధించబడుతుంది. వ్యక్తిగత సంబంధాలు, విందులు, వినోదాలు వగైరాలు ఇందుకు ఉదాహరణలు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి—అభ్యాసం 3**

1. సమన్వయంలోని రకాలను సూచించండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. సమన్వయాన్ని ఎలాసాధించవచ్చు.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 12.5 సమన్వయ సాధనలో అడ్డంకులు

సమన్వయం సాధించుటకుపయోగపడే పద్ధతులు ఎన్నో ఉన్నా సమన్వయం సాధించడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. లూథర్ గల్లిక్ అనే రచయిత వాటిని కింది విధంగా పేర్కొన్నాడు. అవి:

1 భవిష్యత్తులో మానవుల ప్రవర్తనను నిర్ణయించడంలో గల అనిశ్చిత, పరిస్థితి,

2 నాయకులకు సరైన విషయ పరిజ్ఞానమూ, అనుభవమూ, తెలివితేటలూ కొరవడటం, ఇవి కాకుండా పరస్పర విరుద్ధ లక్ష్యాలు, ఆలోచనలు గందరగోళ పరిస్థితి,

3 పాలనా నిపుణుత, పద్ధతులు కొరవడడం,

4 మానవులకు వారి జీవితానికి సంబంధించినంత వరకు సంపూర్ణమైన జ్ఞానం లోపించడం,

5 కొత్త ఆలోచనలు, కార్యక్రమాలు రూపొందించడంలో నవీన పద్ధతుల కొరత. సెక్లర్ హాడ్సన్ అనే రచయిత్రికూడా కొన్ని ఇబ్బందులను పేర్కొంది. అవి:



BRAOU

1. వ్యవస్థ పరిమాణం, క్లిష్టత,

2. వ్యక్తిత్వాలు, రాజకీయ కారణాలు,

3. పాలనకు సంబంధించినంత వరకు తెలివితేటలు,విషయపరిజ్ఞానము లేని నాయకులు, అంతర్జాతీయ అవదులందుకోవడానికి ప్రయత్నిస్తున్న పాలన.

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

1. సమన్వయ సాధనలోని ప్రధాన అడ్డంకులను సూచించండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 12.6 సారాంశం

ఏ వ్యవస్థలోనైన చాలామంది వ్యక్తులు ఆ వ్యవస్థ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తారు. అటువంటి పరిస్థితుల్లో ఒకరు చేసే పని మరొకరికి తెలియకపోవడం, అధికార దాహం వల్ల, పెరుగుతున్న పనివిభజన వల్ల, అధికమవుతున్న ప్రత్యేకీకరణ వల్ల సంఘర్షణలు తలెత్తడం మామూలే. అందుకని వ్యక్తుల, భాగాల కార్యక్రమాల సమన్వయం అవసరం. సమన్వయం అంటే సంఘర్షణలు తొలగించడం, సమూహ కృషిని సాధించడం. సమన్వయం పరస్పర సంప్రదింపుల ద్వారా, అంగీకారం ద్వారా, సరిపుచ్చుకునే ధోరణినవలంబించుట ద్వారా సాధించవచ్చు. సమావేశాలు, ప్రణాళిక, పద్ధతుల ప్రమాణీకరణం, అంతర్ శాఖీయ సమావేశాలు, క్రమానుగత శ్రేణి, కేంద్రీకృత కార్యక్రమాలు మున్నగునవి సమన్వయం సాధించుటకుపయోగించే ముఖ్య పద్ధతులు. వ్యక్తులు, యూనిట్లు తమ తమ పాత్రలను సరిగ్గా అర్థంచేసుకోవటం ద్వారా కూడా సమన్వయం సాధించవచ్చు. నిరంతర నిఘా, సరైన సమయంలో తీసుకొనే లేదా సరిదిద్దే చర్యల ద్వారా కూడా సంఘర్షణలు జరగకుండా చేసి, పాలన సాఫీగా జరిగేట్టు చూడవచ్చు. ఏదిఏమైన సమన్వయం సాధించే ప్రయత్నంలో కొన్ని ఇబ్బందులు లేకపోలేదు. అవి భవిష్యత్ నిర్ణయంలో అనిశ్చిత, విషయ పరిజ్ఞాన లోపం, నిపుణతలోని లోపం, సరైన పద్ధతుల లోపం వగైరా.

## 12.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

అభ్యాసం 1

1. వ్యవస్థలోని వ్యక్తుల మధ్య, విభాగాల మధ్య పనిచేసేటప్పుడు ఘర్షణ, అతివ్యాప్తి, అసంగ తత్వం రాకుండా చేసి వ్యవస్థ లక్ష్యాలను సాధించేటట్లు చేసే ప్రయత్నమే సమన్వయం అంటారు.

అభ్యాసం 2

1. ఒకరు తన పని చేసుకుంటూ ఇతరులకు సహాయపడటం సహకారమైతే, ఒకరు తన పని తాను చేసుకుంటూ ఇతరుల పనికి అడ్డు తగులకుండా చూడటం సమన్వయం. సమన్వయం అంటే కృషి మేళవింపు

అభ్యాసం 3

1. సమన్వయం రెండు రకాలు (అ) అంతర్గత సమన్వయం, (ఆ)బహిర్గత సమన్వయం.



B R A O U

2. సమన్వయాన్ని రెండు రకాలుగా సాధించవచ్చు. అవి: ఒకటి వ్యవస్థలోని ఉన్నతాధికారి వ్యవస్థ కార్యకలాపాలను తెలుసుకోవాలనే కోరికతో తనంతట తానే చేసే సమన్వయం (automatic co-ordination) ద్వారా, రెండవది, ఆలోచనాపూర్వక సమన్వయం. (deliberative co-ordination) ద్వారా. ఇది రెండు పద్ధతుల ద్వారా సాధించబడుతుంది. అవి : స్వచ్ఛంద సమన్వయం, దండనాధికారం.

అభ్యాసం 4

1. జవాబు కోసం 12.5 చూడండి.

## 12.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. సమన్వయం అనగానేమి? దాని లాభ, నష్టాలను తెలుపుము.
2. సమన్వయాన్ని సాధించు పద్ధతులను పేర్కొనుము.
3. సమన్వయ రకాలను తెలుపుము.

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. వ్యవస్థలలో సంఘర్షణలు ఎందుకు తలెత్తుతాయి?
2. సమన్వయానికి, సహకారానికి మధ్య గల తారతమ్యాన్ని వివరించండి.
3. దిగంత సమన్వయం అంటే ఏమిటి?
4. స్వచ్ఛంద సమన్వయం అంటే ఏమిటి?
5. సమన్వయ నిర్వచనాలనిమ్ము.

## 12.9 సంప్రదింపు గ్రంథాలు


Avasthi & Maheswari : Public Administration, Laxminarayan Agarwal, Agra, 1984.

M.P. Sharma & Sadhana : Public Administration: Theory and Practice, Kitab Mahal, Allahabad, 1988.


రచయిత : పి. నరసయ్య

BRAOU

# భాగం-13 : క్రమానుగత శ్రేణి

## విషయక్రమం


13.0 లక్ష్యాలు

13.1 అర్థవివరణ, నిర్వచనాలు

13.2 ప్రాధాన్యత

13.2.1 లక్షణాలు

13.2.2 లాభాలు

13.2.3 నష్టాలు

13.3 ఆచరణ

13.4 సారాంశం

13.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

13.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

13.7 సంప్రదింపు గ్రంథాలు


## 13.0 లక్ష్యాలు

వ్యవస్థలలో పని ప్రక్రియలను అర్థంచేసుకోవడానికి దోహదం చేసే క్రమానుగత శ్రేణి నియమాన్ని ఈ భాగంలో చర్చించబడింది. ఇది చదివితే మీరు కింది విషయాలు వివరించగలుగుతారు.

- క్రమానుగత శ్రేణి అర్థం, ప్రాధాన్యత,
- దాని లక్షణాలు,
- లాభ, నష్టాలు.

B R A O U

## 13.1 అర్థవివరణ, నిర్వచనాలు

ఏదో కొద్ది చిన్న వ్యవస్థలకు తప్ప ప్రతి వ్యవస్థకు క్రమానుగత శ్రేణినియమం అవసరమవుతుంది. ఎల్.డి.వైట్ అభిప్రాయం ప్రకారం "వివిధ అంచెలు గల వ్యవస్థ నిర్మాణంలో భాద్యతా రేఖలు పైనుండి క్రిందకు ప్రవహిస్తూ అధికారి–అధీనుడి సంబంధాలను కలిగియుండేదాన్నే క్రమానుగత శ్రేణి అంటారు. ఇది అధీనులపై అధికారులు నియంత్రణ కలిగివుండటానికి పటిష్టమైన సాధనమని హూవర్ అధ్యక్షతన గల పాలనా సంస్కరణల సంఘం అభిప్రాయబడింది.

పై అధికారి క్రింది ఉద్యోగుల మీద చెలాయించే నియంత్రణనే అధికార పరంపర అంటారు. పాలనా పరిభాషలో వ్యవస్థలోని వివిధ స్థాయిలను లేక వివిధ అంచెలను క్రమానుగత శ్రేణి అంటారు. క్రమానుగత శ్రేణిని "అధికార పరంపర" అని కూడా పిలుస్తారు. ఇంగ్లీషులో దీనిని 'స్కేలర్ సూత్రం' (Scalar Principle) అని అంటారు. ఇది స్కేల్ అనే పదాన్నుంచి గ్రహించబడింది. స్కేల్ అనగా నిచ్చెన అని అర్థం. నిచ్చెనలో మెట్లున్నట్లే క్రమానుగత శ్రేణిలో కూడా స్థాయిలుంటాయి. మూనీ, రేలి అనే రచయితలు దీనిని స్కేలార్ పద్ధతి లేక అధికారపరంపర అన్నారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసము 1**

1. క్రమానుగత శ్రేణి అంటే ఏమిటి?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

2. క్రమానుగత శ్రేణి నియమాన్ని " స్కేలార్ పద్ధతి లేదా అధికార పరంపరగా పోల్చిన రచయితలు ఎవరో సూచించండి.

(అ) లూథర్ గల్లిక్, ఉర్విక్

(ఆ) బర్నార్డ్, సైమన్

(ఇ) మూని, రేలి

(ఈ) టేలర్, ఫేయల్

## 13.2 ప్రాధాన్యత


వ్యవస్థలు ఒక ఉద్దేశ్యంతో ప్రారంభించబడతాయి. ఆ ఉద్దేశ్యాన్ని సాధించడం కోసం వ్యవస్థ చేయాల్సిన పనులను వేరు వేరు విభాగాలుగా విభజిస్తారు. ఈ విభాగాలను ఆఖరి దశ వరకు ఉప విభాగాలుగా విభజిస్తారు. అటువంటి వ్యవస్థల్లో అధికారం పైస్థాయినుంచి క్రింది స్థాయి వరకు అంచెలంచెలుగా దిగివస్తుంది. క్రమానుగత శ్రేణిలో ఉద్యోగి క్రింద నుంచి పైకి, పైనుంచి క్రిందకి ఒక్కొక్క మెట్టు చొప్పున దిగిరావాలి. క్రమానుగత శ్రేణిలో అధికారం, భాధ్యతలనే వేరువేరు అంచెలుంటాయి. క్రమానుగత శ్రేణిలో ప్రతి ఉద్యోగి తన పై ఉద్యోగి ఆజ్ఞలను పాటిస్తూ, అదే సమయంలో తన క్రింది ఉద్యోగులకు ఆజ్ఞలు జారీచేస్తాడు. ఆ విధంగా క్రమానుగత శ్రేణి అధికారంలోని వివిధ స్థాయిలలో సందేశాలను పంపడానికి ఆజ్ఞాపరంపర విధానంగా పనిచేస్తుంది. అంటే క్రమానుగత శ్రేణిలో అధికార రేఖలు పైనుంచి క్రిందికి ప్రవహిస్తే, ఉత్తరాధిత్యం (బాధ్యతరేఖలు) క్రింది నుంచి పైకి ప్రయాణిస్తుంది. క్రమానుగత శ్రేణిలో ముఖ్యమైనవిషయమేమిటంటే, క్రింది స్థాయిలతో గాని, పై స్థాయిలతో గాని వ్యవహారం నడిపేటప్పుడు మధ్య నున్న స్థాయిలను దాటడం గాని, తప్పించడం గాని చేయకూడదు. దీనినే 'ఉచితమార్గ' (Through Proper Channel) నియమం అంటారు. అంటే సమాచారాలన్ని వాటివాటి మార్గాలను అనుసరించి పైఉద్యోగినుంచి గాని, లేక అధీనోద్యోగి నుంచి గాని రావాలి. ప్రతి పైఅధికారి తనకుండాల్సిన అధికారాన్నుంచుకుని, మిగతాది తన క్రింది ఉద్యోగులకి దత్తత ఇస్తాడు. ఆ విధంగా క్రమానుగత శ్రేణి ద్వారా ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఏ స్థాయికైన తన ఆజ్ఞలు పంపవచ్చు, బాధ్యతను స్థిరపరచవచ్చు.

### 13.2.1 లక్షణాలు

క్రమానుగత శ్రేణికి కొన్ని లక్షణాలున్నాయి. ఒకటి, పరిపాలనంతా భాగాలుగా, ఉప భాగాలుగా విభజింపబడుతుంది. రెండు, ఈ భాగాలు ఒకదాని క్రింద ఒకటి పిరమిడ్ ఆకారంలో ఏర్పాటు చేయబడతాయి. మూడు, అధికారం పైనుంచి క్రింది అంచెలంచెలుగా దిగివస్తుంది.

(i) ఉదాహరణ

క్రమానుగత శ్రేణి నియమాన్ని కొన్ని ఉదాహరణల ద్వారా పరిశీలిద్దాం.




పైపటంలో 'ఏ' అనే వ్యక్తి వ్యవస్థ అధికారి, 'బి' అనే వ్యక్తి అతని అధీనోద్యోగి. 'సి' అనే అతను 'బి' కి తక్షణ అధీనోద్యోగి, 'బి' ద్వారా 'ఏ' కు కూడ అధీనుడే. ఇదే విధంగా క్రింది వరకు వెళ్ళినట్లయితే 'ఎఫ్' 'ఇ' కు అధీనుడు, 'ఇ' ద్వారా 'ఏ' కు కూడ అధీనుడే. ఈ విధంగా ఆజ్ఞలు పై నుంచి క్రిందికి అంటే 'ఏ' నుంచి 'బి' కి, 'బి' నుంచి 'సి' కి, 'సి' నుంచి 'డి' కి, 'డి' నుంచి 'ఇ' కి, 'ఇ' నుంచి 'ఎఫ్' కు, సందేశాలు క్రింది నుంచి పైకి అంటే ఎఫ్ నుంచి 'ఇ' కి,'ఇ' నుంచి 'డి' కి చేరుతాయి. 'ఏ', 'ఎఫ్', 'కే'(AFK) అనే త్రిభుజానికి మరోవైపున కూడ ఇదే విధంగా జరుగుతుంది. ఒక వేళ 'ఏ' ,'ఎఫ్' కు ఆజ్ఞ ఇవ్వదలచుకున్నాడంటే అది బి,సి,డి,ఇ ద్వారావెళ్ళాలి. ఒక వేళ 'ఎఫ్' ,'కే' కు పంపదలుచుకొంటే, అది ఇ,డి,సి,బి,ఏ ద్వారా అంచెలంచెలుగా 'కే' ను చేరాలి. ఇందులో 'ఎఫ్' ,'ఏ' ,'కే'(FAK) అనేది వ్యవస్థ ను కలిపే 'అధికారరేఖ' ను సూచిస్తుంది. ఆజ్ఞలు 'ఏ' నుంచి 'ఎఫ్' వరకు పై నుంచి క్రిందికి ప్రయాణించడాన్ని సందేశాలు,' ఎఫ్ 'నుంచి 'ఏ' కు క్రింది నుంచి పైకి చేరడాన్ని ఉచిత మార్గం అంటారు.

ఈ విషయాన్ని మరో ఉదాహరణ ద్వారా వివరించవచ్చు. ఒక కార్యాలయంలో సెక్షన్‌ను ఉదాహరణగా తీసుకోండి. అందులో అధికార రేఖ క్రింది విధంగా ఉంటుంది.

| | | | | |
|---|---|---|---|---|
| | ↑ | సెక్షన్ ఆఫీసర్ | ↓ | |
| | ↑ | సూపరింటెండెంట్ | ↓ | |
| సందేశాలు | ↑ | హెడ్ క్లర్క్ | ↓ | ఆజ్ఞలు |
| | ↑ | క్లర్క్ | ↓ | |

ఈ ఉదాహరణలో సెక్షన్ ఆఫీసర్ క్లర్కుకు ఆజ్ఞలివ్వదలుచుకుంటే, అవి సూపరింటెండెంట్, హెడ్‌క్లర్కు ద్వారా క్లర్కును చేరాలి. అదే విధంగా క్లర్కు సెక్షన్ ఆఫీసర్‌కు చేసే ఏప్రతిపాదనైనా హెడ్ క్లర్కు, సూపరింటెండెంట్ ద్వారా సెక్షన్ ఆఫీసర్‌కు ప్రయాణిస్తాయి.

క్రమానుగత శ్రేణి ముఖ్య సారాంశం ఏమిటంటే ఆజ్ఞ ఏకత్వం, అధికారం, బాధ్యత అంతా ఒకే బిందువు(point) వద్ద కేంద్రీకృతమైవుంటుంది. అధికార రేఖ క్రింది నుంచి పైకి పైనుంచి క్రిందికి నడుస్తుంది. వ్యవస్థలో ప్రతి పదవి తన స్థానాన్ని కలిగిఉండి తగిన అధికారం, హోదా కలిగి వుంటుంది. వ్యవస్థలో అధికారం, భాద్యత అంతా ప్రధాన కార్యనిర్వాహణాధికారికే చెందినప్పటికి దానిని క్రమానుగత శ్రేణి లోని అధీనోద్యోగులకందరికి దత్తం చేయబడుతుంది.

## 13.2.2 లాభాలు

క్రమానుగత శ్రేణి నియమంవల్ల ఆచరణలో కొన్ని లాభాలున్నాయి. క్రమానుగత శ్రేణి అనే నియమం వ్యవస్థ నియమాలలోని ఒక నియమం అని తెలుసుకున్నారు కదా. ఏ వ్యవస్థ కూడా దీనినుంచి తప్పించుకోలేదు. పని విభజన నియమం ద్వారా విభజించబడిన వ్యవస్థను ఇది ఏకీకృతం చేస్తుంది. ఎం.పి. శర్మ అనే రచయిత ఉద్దేశ్యంలో "అది వ్యవస్థను ఏకీకృతం చేయడానికి, కలసి

BRAOU

ఉండేట్లు చేయడానికుపయోగించే ఒక సాధనం. ఒక భవన నిర్మాణానికి సున్నం లేక సిమెంట్ ఎటువంటిదో, వ్యవస్థకి ఈ నియమం అటువంటిది".

రెండు, క్రమానుగత శ్రేణి నియమం సందేశాలు పైనుంచి క్రిందికి, క్రింది నుంచి పైకి పయనించడాన్ని సుగమం చేస్తుంది. క్రమానుగత శ్రేణి నియమం ద్వారా వ్యవస్థలోని ప్రతి వ్యక్తి ఏయేమెట్టు ద్వారా పైకిగాని, క్రిందికి గాని వెళ్ళాలో, ఎవరినుంచి ఆజ్ఞలు స్వీకరించాలో, ఎవరికి ఆజ్ఞలు జారీచేయాలో తెలుసుకుంటాడు.

మూడు, "ఉచిత మార్గం" అనే నిబంధన పాలన పద్ధతులను పాటించేట్లు చేస్తుంది. అడ్డదారులు పట్టనీయదు. ప్రతి పని క్రింది నుంచి పైకి, పైనుంచి క్రిందికి ఉచితమార్గం ద్వారానే జరుగుతుంది. దీనివల్ల సందేశాల గమనంలో స్పష్టత ఉంటుంది. నాలుగు ఈ నియమం పైస్థాయి క్రింద చాలా ఆధీన స్థాయీలను ఏర్పాటు చేస్తుంది. ప్రతి స్థాయి తనకు దత్తంచేసిన అధికారపరిధిలో అటువంటి అధికారాన్ని చెలాయిస్తూ ఒక ప్రత్యేక విషయం మీద గాని లేక సమస్య మీద గాని నిర్ణయాలను చేసే కేంద్రంగా పనిచేస్తుంది. ఆవిధంగా అందరికి నిర్ణయీకరణలో, నాయకత్వంలో శిక్షణ యిస్తుంది. అంతేకాకుండా, వ్యవస్థ ప్రధానాధికారి పనిభారాన్ని తగ్గించడమేకాక ఆధీనోద్యోగులలో తామంతా ఒకటనే భావన కూడా కలిగిస్తుంది. ఆఖరిగా క్రమానుగ్రత శ్రేణి వ్యవస్థలో వ్యక్తుల స్థానాన్ని స్పష్టపరుస్తుంది.

సంక్షిప్తంగా చెప్పాలంటే, క్రమానుగ్రత శ్రేణి సందేశాలను సుగమం చేస్తుంది. అధికార దత్తతకు వీలు కల్గిస్తుంది. వివిధ నిర్ణయీకరణ స్థాయీలను ఏర్పాటు చేస్తుంది. వ్యక్తులు తమ తప్పొప్పులకు ఎవరికి జవాబు చెప్పుకోవాలో కూడా నిర్ణయిస్తుంది. అంతేకాదు యిదొక నియంత్రణా సాధనంగా కూడా పనిచేస్తుంది.

## 13.2.3 నష్టాలు

క్రమానుగత శ్రేణి కొన్ని నష్టాలకు కూడా దారితీస్తుంది.

ఒకటి, ప్రతి కాగితం క్రిందికి గాని, పైకి గాని ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ కదలాలి. ప్రతి మెట్టు దగ్గరా కొంత సమయం పడుతుంది కదా! ప్రతి మెట్టు దగ్గర ఆలస్యానికి కారణం తత్సంబంధిత వ్యక్తి లేకపోవటం వల్ల కావచ్చు, లేదా అతను వేరే పనుల్లో నిమగ్నమై ఉండటంవల్ల కావచ్చు. అందువల్ల క్రమానుగత శ్రేణి నియమాన్ని ఖచ్చితంగా అమలు పరచడం వల్ల పనిలో ఆలస్యం జరుగుతుంది.

క్రమానుగత శ్రేణి నియమాన్ని పాటించడం వలన జరిగే ఆలస్యాన్ని తొలగించడానికి కొందరు మార్గాలు సూచించారు. హెన్రీ ఫేయల్ ఉద్దేశ్యంలో లాంఛన ప్రాయమైన అధికార రేఖలకు అడ్డంగా ఒక వంతెనను వేసుకున్నట్లయితే, ఒక శాఖలోని ఆధీనోద్యోగులు మరో శాఖలోని తన సమానోద్యోగులను ప్రత్యక్షంగా సంప్రదించవచ్చును. అటువంటి వంతెన మన పటంలో 'ఎఫ్‌కే' అనే చుక్కల ద్వారా సూచించబడింది. అంటే 'ఎఫ్' 'కే' ఉచిత మార్గం అనే నియమాన్ని పాటించకుండానే నేరుగా ఒకరితో మరొకరు సంప్రదింపులు జరుపుకోవచ్చు. వాళ్ళు చేయాల్సిందల్లా తమతమ పైఉద్యోగుల అనుమతితో పద్ధతిని కుదించడమే. లేకపోతే పని త్వరగా జరగాలనుకుంటే 'ఎఫ్', 'కె' ఒకరితో ఒకరు సంప్రదింపులు జరుపుకోవచ్చు. పై అధికారుల అనుమతి లేకుండా ఈ పని చేయవచ్చు, కాని వారి మధ్య జరిగిన వ్యవహారాన్ని మాత్రం ఆతరువాత పై అధికారులకు తెలియపర్చాలి.

రెండు, మన పటంలోని 'ఏ' అనే అధికారి 'సి' అనే ఉద్యోగితో నేరుగా వ్యవహారము జరుపవచ్చు. కాని 'సి' 'ఏ' కు తనకు మధ్య జరిగిన వ్యవహారాన్ని 'బి' కి తెలియపర్చాలి. ఆవిధంగా ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండడానికి ఒకటి గాని, అంతకంటె ఎక్కువగాని మధ్యనున్న అంచెలు దాటవచ్చు. ఈవిధంగా అంచెలు దాటడాన్ని "అంచెలు దాటడం లేదా నిచ్చెన వేయ్యడం" అని అంటారు. "అంచెలు దాటుటగాని" వ్యవస్థలోని అధికార రేఖకు అడ్డంగా వంతెనను ఏర్పాటుచేయడంగాని చేయడంవల్ల ఆలస్యాన్ని తొలగించకపోయినా, తగ్గించడానికి వీలౌతుంది. ఐతే ప్రతిస్థాయిలో పై అధికారులకి క్రింది



BRAOU

ఉద్యోగులకి మధ్య పరస్పర నమ్మకం, విధేయత దీనికి అవసరమౌతుంది. ఉర్విక్ అనే రచయిత ఉద్దేశ్యం ప్రకారం "ప్రతి ఇంటికి మురికి నీటి కాలువ ఎంత అవసరమో, ప్రతి వ్యవస్థకు క్రమానుగత శ్రేణి అంతే అవసరం, అయితే, మురికి కాలువలో సదా కాలం గడపడం ఎంత వృధానో, క్రమానుగత శ్రేణి ద్వారా సదాసందేశాలు పంపడం కూడా అంతే వృధా" అంటాడు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం2**

1. క్రమానుగత శ్రేణి లక్షణాలు ఏమిటి?

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

2. ఉచిత మార్గం(Through Proper Channel) అంటే ఏమిటి?

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

3. క్రమానుగత శ్రేణి నియమం పాటించడం వల్ల కలిగే నష్టం ఏమిటి?

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

## 13.3 ఆచరణ

ఈ చర్చ ముగించే ముందు అధికారం క్రమానుగత శ్రేణి ద్వారా చెలాయించబడుతుందో లేదో పరిశీలిద్దాం. అర్ల్ లాథమ్ అనే విమర్శకారుడి ఉద్దేశ్యంలో పై అధికారులు అధీనోద్యోగుల మీద అధికారాన్ని తమ యిష్టానుసారంగా చెలాయిస్తారనుకోవడం సరికాదు. పై అధికారులకు చాలా ఏండ్ల అనుభవం వల్ల తెలివితేటలు ఎక్కువగా ఉంటాయనే భావన వలననే అదినోద్యోగులు పై అధికారుల ఆజ్ఞలను పాటిస్తారనుకోవచ్చు. కొన్ని సార్లు, సమస్యలు పరిష్కరించటంలో గడించిన అనుభవం వల్ల అధీనోద్యోగులకే తమ పై అధికారులకంటే ఎక్కువ సమాచారం తెల్సుండవచ్చు. అందువలన వారి నిర్ణయాలు పై అధికారులు అంగీకరించాల్సి రావచ్చు.

## 13.4 సారాంశం

క్రమానుగత శ్రేణి నియమం విశ్వవ్యాప్తంగా ఆమోదం పొందిన నియమం. ఇది పై అధికారికీ, క్రింది అధికారికి ఉండాల్సిన సంబంధాన్ని విపులీకరిస్తుంది. ఇవి వివిధ మెట్లు గల అధికార నిచ్చెన. ఆజ్ఞలు గాని, సందేశాలు గాని అంచెలంచెలుగా క్రింది నుంచి పైకి, పైనుంచి క్రిందికి ప్రయాణించాలి. ఏమెట్టుదాటినా అవకతవక, గందరగోళం ఏర్పడుతుంది. ఒక వ్యవస్థ నియమంగా అది సందేశాలు పైకి, క్రిందికివెళ్లడాన్ని సుగమం చేస్తుంది. పద్ధతులు పాటించేట్టు చేస్తుంది. ముఖ్యకార్యనిర్వహణాధికారిని అప్రధానమైన విషయాల నుంచి తప్పిస్తుంది. ఆలస్యం జరగడం అనేది ఈ నియమంలో ముఖ్య లోపం. అతి ముఖ్యమైన విషయంలో 'అంచెలు దాటుట' వలన కాలయాపన కాకుండా చూడవచ్చు. ఈ నియమం ప్రకారం పై మెట్టులోఉన్న అధికారి తన క్రింది ఉద్యోగులమీద ఆధికారం చెలాయిస్తాడు. మన దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల్లో చూసినట్టయితే, క్రింది మెట్టులో ఉన్న ఉద్యోగి వ్యవస్థలో పై ఉద్యోగి కన్న ఎక్కువ గౌరవాన్ని పొందవచ్చు, లాంఛనప్రాయంగాని ఎక్కువ అధికారాన్ని చెలాయించవచ్చు.



BRAOU

## 13.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

1. వివిధ అంచెలు గల వ్యవస్థ నిర్మాణంలో బాధ్యతా రేఖలు పై నుండి క్రిందకు ప్రవహిస్తూ అధికారి - అధీనుడి సంబంధాలను కలిగియుండేదాన్నే క్రమానుగత శ్రేణి అంటారు.
2. మూని, రేలి అనే రచయితలు.

### అభ్యాసం 2

1. క్రమానుగత శ్రేణి లక్షణాలు ఏవనగా:

   (అ) పరిపాలన అంతా వివిధ భాగాలు, ఉపభాగాలుగా విభజింపబడటం, (ఆ) ఈ భాగాలు పిరమిడ్ ఆకారంలో ఒకదాని కింద మరొకటి ఏర్పాటు చేయబడటం, (ఇ) అధికారం పై నుండి కిందికి అంచెలంచెలుగా దిగిరావడం.

2. 'ఉచిత మార్గం' అనుసరించడం క్రమానుగత శ్రేణి ప్రధాన నియమం. దీని ప్రకారం వ్యవస్థలోని కింది స్థాయిలు లేదా పైస్థాయిలతో వ్యవహారాలు నడిపేటప్పుడు మధ్యనున్న స్థాయిలను దాటటం గాని, తప్పించడం గాని చేయరాదు.

3. క్రమానుగత శ్రేణి నియమం పాటించడం వల్ల కలిగే నష్టాలు ఏవంటే:

(అ) ప్రతి కాగితం వ్యవస్థలోని అన్ని అంచెలు దాటవలసిరావడం వల్ల కాలయాపనకు, ఆలస్యానికి దారితీస్తుంది.

## 13.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. క్రమానుగత శ్రేణి ముఖ్య లక్షణాలను వివరించి ఒక వ్యవస్థలో క్రమానుగత శ్రేణి సూత్రం ఎలా ఆచరించబడుతుందనే దానికి రెండు ఉదాహరణలిమ్ము.
2. క్రమానుగత శ్రేణి అధికార పరంపర సూత్రంగా ఎందుకు? ఎలా? తెలుపబడుతుంది.
3. క్రమానుగత శ్రేణి లాభ, నష్టాలను వివరించుము.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. లెవల్ జంపింగ్ (అంచెలు దాటటం) అంటే ఏమిటి?
2. సమాచార సాధనంగా క్రమానుగత శ్రేణి పాత్ర ఏమిటి?

## 13.7 సంప్రదింపు గ్రంథాలు


1. Avasthi and Maheswari : Public Administration
2. తెలుగు అకాడమి ప్రచురణలు : ప్రభుత్వ పాలనా శాస్త్రం : ప్రాథమిక సూత్రాలు


రచయిత : పి. నరసయ్య

BRAOU

# భాగం - 14 : ఆజ్ఞా ఏకత్వం

విషయక్రమం


14.0 లక్ష్యాలు

14.1 పరిచయం

14.2 ప్రాధాన్యత

14.3 కొన్ని మినహాయింపులు

14.4 ఉేలర్ అభిప్రాయాలు

14.5 ఆచరణ

14.6 సారాంశం

14.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

14.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

14.9 సంప్రదింపు గ్రంథాలు


## 14.0 లక్ష్యాలు

ఆజ్ఞా ఏకత్వ నియమానికి సంబంధించిన ప్రధాన భావాలను వివరించడం ఈ భాగం ముఖ్య ఆశయం. ఇది చదివితే మీరు కింది విషయాలు అర్థం చేసుకోగలుగుతారు.

- వ్యవస్థలలో ఈనియమము పాటించే తీరు ఎలాఉంది,
- ఈ నియమానికి అనుకూల, ప్రతికూల వాదనలు ఎలా ఉన్నాయి.

BRAOU

## 14.1 పరిచయం

ఒక ఆధీనోద్యోగి ఒకరి కంటే ఎక్కువ మంది తన పైఅధికారుల నుంచి ఆజ్ఞలు స్వీకరించ కూడదనేదేది ఆజ్ఞా ఏకత్వ నియమం యొక్క అర్థం. ఏవ్యక్తీ కుడా ఒకేసారి ఇద్దరు యజమానులకు సేవ చేయలేడనేదే దీని అర్థం. అంటే, ఏ ఉద్యోగిని కూడా ఒకేసారి ఇద్దరు పైఅధికారుల ఆజ్ఞలకు బద్ధుణ్ణి చేయరాదనేది. మరోవిధంగా చెప్పాలంటే, ఒక ఉద్యోగి ఒకేఉన్నతాధికారి నుంచి ఆజ్ఞలు స్వీకరించాలి.

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1. ఆజ్ఞ ఏకత్వం అంటే ఏమిటి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 14.2 ప్రాధాన్యత

ఒక వేళ ఒక ఉద్యోగి ఒకరి కంటే ఎక్కువ మంది ఉన్నతాధికారుల నుంచి ఆజ్ఞలు స్వీక రించినట్లయితే, వారి వద్ద నుంచి పరస్పర విరుద్ధమైన ఆజ్ఞలు స్వీకరించవలసి రావచ్చు. అతను

సందిగ్ధావస్థ ఎదుర్కొన వలసి రావచ్చు. ఎవరిననుసరించాలో, ఎవరిననుసరించకూడదో తెలియకపోవచ్చు. అతను ఒక పైఅధికారికి ఇంకొక పై అధికారికి కీచులాట పెట్టచ్చు. ఒక టైపిస్టునే ఉదాహరణకు తీసుకోండి, అతను ఇద్దరు పై అధికారుల క్రింద పని చేయాల్సివచ్చినట్టయితే, ఏ ఒక్కరి పని కూడా చేయకపోవచ్చు.మొదటి అధికారి తన పని గురించి అడిగితే, రెండవ అధికారి పనిచేస్తున్నానని చెప్పి తప్పుకోవచ్చు. అదేవిధంగా రెండవ అధికారి అడిగినప్పుడు మొదటి అధికారి పని చేస్తున్నట్టు చెప్పొచ్చు. ఆ విధంగా అతను ఎవరి పని చేయకుండా తప్పించుకొని తిరగవచ్చు. ఈ ఉదాహరణలో టైపిస్టు ద్వంద్వ నియంత్రణకు లోనయ్యాడు. దీన్నిబట్టి ద్వంద్వ నియంత్రణవల్ల బాధ్యతారాహిత్యం, సందిగ్ధపరిస్థితులేర్పడతాయని తెలుస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. అధీనుడు ఒకరి కంటే ఎక్కువ మంది ఉన్నతాధికారులచే ఆజ్ఞలు స్వీకరిస్తే ఏమవుతుంది ?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 14.3 కొన్ని మినహాయింపులు

సిద్ధాంతరీత్యా చూసినట్టయితే, అజ్ఞాఏకత్వనియమం పటిష్టంగా, సబబుగా తోచవచ్చు. కాని, ఆచరణలో దీనికి కొన్ని మినహాయింపులున్నాయి. ఒక ఉద్యోగి తరచుగా ద్వంద్వ నియంత్రణకు, ఆజ్ఞలకు గురవుతుండడం సర్వసాధారణం. అవి పాలనా సంబంధమైనవి కావచ్చు. లేదా సాంకేతికపరమైనవి కావచ్చు లేదా వృత్తిపరమైనవి కావచ్చు. ఉదాహరణకు పంచాయితీ సమితిలో పనిచేసే వ్యవసాయ విస్తరణాధికారి పాలనాపరంగా బ్లాక్ విస్తరణాధికారి, సాంకేతికపరంగా జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఆజ్ఞలకు లోబడి పనిచేయాల్సుంటుంది కదా! సెలవు, హాజరు, తదితర విషయాలలో వ్యవసాయ విస్తరణాధికారి బ్లాక్ విస్తరణాధికారికి జవాబుదారిగా ఉంటాడు. నవీన వ్యవసాయ పద్ధతులను ఉపయోగించడంలో, విత్తనాల వాడకంలో, ఎరువులుపయోగించడంలో, అతను జిల్లావ్యవసాయాధికారి ఆజ్ఞలకు లోబడి పనిచేస్తాడు. ఈవిధంగా, ఏ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులైన వ్యవస్థాధిపతిపాలనా నియంత్రణకు,నిపుణుని విషయసంబంధమైన నియంత్రణకులోబడి పనిచేయాల్సుంటుంది.

ఏ ఒక్క వ్యక్తికూడ ఎక్కువ విషయాలలో నిపుణత్వం సాధించలేదు. అందువల్ల ప్రతి వ్యవస్థలో ఉద్యోగులు ద్వంద్వ నియంత్రణకు లోబడి పనిచేయక తప్పదు. పాలనాసంబంధమైన, సాంకేతికపరమైన రంగాలలో అర్హులైన, సమర్థులైన పర్యవేక్షకులుండటం కష్టం. ఈ యిబ్బందిదృష్ట్యా మిల్లెట్, మాక్ మోహన్ అనే రచయితలు "ద్వంద్వపర్యవేక్షణ" దీనినే ఇంగ్లీషులో 'Dual Supervision' అనే సిద్ధాంతాన్ని రూపొందిచారు. ఈసిద్ధాంతాన్ననుసరించి ఉద్యోగిపై పాలనాపర్యవేక్షణతోపాటు, సాంకేతికపర్యవేక్షణ కూడ ఉండాలి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. ఆజ్ఞా ఏకత్వ నియమం పైగల మినహాయింపులు ఎట్టివి.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

BRAOU

## 14.4 టేలర్ అభిప్రాయాలు

టేలర్ ఆజ్ఞా ఏకత్వ నియమాన్ని తిరస్కరించాడు. దాన్నతను 'మిలటరీ పద్ధతికి చెందిన ఫోర్ మన్'గా వర్ణించాడు. అతను 'బహు పర్యవేక్షణ'ను ప్రతిపాదించాడు. అతను ఆజ్ఞా ఏకత్వం స్థానే ఒక ఉద్యోగిపై ఎనిమిది విషయ పరిజ్ఞానంగల పర్యవేక్షకుల దర్శకత్వం, పర్యవేక్షణను ప్రవేశపెట్టాడు.

(i) గ్యాంగ్ బాస్

(ii) స్పీడ్ బాస్

(iii) పర్యవేక్షకులు

(iv) రిపేర్(మరమ్మత్తు) బాస్

(v) రూట్ క్లర్క్

(vi) శిక్షణ క్లర్క్

(vii) సమయం, ఖర్చుకు చెందిన క్లర్క్

(viii) షాప్‌కు చెందిన క్రమశిక్షణాధికారి.

టేలర్ ప్రకారం ఇందులో మొదటి నలుగురు ఖార్ఖానాలో ఉండి, వ్యక్తిగతంగా ఉద్యోగులకు సహాయాన్నందిస్తారు. మిగతా నలుగురు పనివారి విధులను రచించి, వారి ఆజ్ఞలను, సూచనలను రాత పూర్వకంగా తెలియచేస్తారు.

పైన వివరించిన విధంగా ఒక పర్యవేక్షకుడు అన్ని విషయాలలో నిపుణత్వాన్ని సాధించలేడు. కాబట్టి టేలర్ అభిప్రాయం ప్రకారం, బహు పర్యవేక్షణ ఉన్నట్లయితే, వివిధ పర్యవేక్షకుల మధ్య పని విభజన జరగటంవలన ప్రత్యేకీకరణ సాధించబడుతుంది. ప్రతి విషయంలో నిపుణతతోకూడిన పర్యవేక్షణ కూడా సాధ్యమవుతుంది.

B R A O U

టేలర్ బహు పర్యవేక్షణను పారిశ్రామిక రంగాన్ని దృష్టిలో ఉంచుకొని సూచించాడు. కాని, అది ప్రభుత్వ పాలనా రంగంలో కూడ వర్తిస్తుంది. ప్రభుత్వ పాలనలో పాలనా పర్యవేక్షణతో పాటు, సాంకేతిక పర్యవేక్షణ కూడ పెరుగుతోంది. ఈ చర్చవల్ల ఆజ్ఞాఏకత్వ నియమఉల్లంఘన సరైనదే అనిపిస్తుంది. కాని, ఆజ్ఞా ఏకత్వ నియమాన్ని సమర్థించేవారు మాత్రం ఒక ఉద్యోగి ఎక్కువ మంది పర్యవేక్షకుల ఆజ్ఞలకు లోబడి పనిచేయాల్సొచ్చినంత మాత్రాన ఆజ్ఞాఏకత్వ నియమోల్లంఘన జరుగదని వాదిస్తున్నారు. పాలనలో పలువురు పర్యవేక్షకులుండొచ్చు. ఎవరి ఆజ్ఞలు తిరస్కరించబడక పోవచ్చుకూడా. సెక్లర్ హడ్సన్ అనే రచయిత్రి ప్రకారం, ఒకరి నుంచి విధానానికి సంబంధించిన, మరొకరి నుంచి ఉద్యోగులకు సంబంధించిన, మూడవవారి నుంచి బడ్జెట్‌కు సంబంధించిన, నాలుగవ అధికారి నుంచి సప్లయిలు, పరికరాలకు సంబంధించిన ఆజ్ఞలను స్వీకరించవచ్చు. వివిధ అధికారుల నుంచి వేరువేరు ఆజ్ఞలు స్వీకరించబడతాయి. ఒకే విషయానికి సంబంధించి పరస్పర విరుద్ధమైన ఆజ్ఞలు లేనంతవరకు ద్వంద్వ పర్యవేక్షణ లేనట్టే. అందువల్ల ఆజ్ఞలలో విరుద్ధత లేనట్టె. ఆజ్ఞా ఏకత్వ నియమాన్ని సమర్థించే వారి మరోవాదన సాంకేతిక నిపుణులు వాస్తంలో నియంత్రణ చేయరు. వారు కేవలం సలహాదారులుగా, సహాయకులుగా మాత్రమే పనిచేస్తారు. విరుద్ధ ఆజ్ఞలు జారీచేయబడినట్లయితే ఉద్యోగి తన తక్షణాధికారి ఆజ్ఞలను మాత్రమే పాటించాలి.

ఈనాడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో పనిచేసే జిల్లాకలెక్టర్ ఇరవై మూడు శాఖల ఆదేశాలనందుకోవాలి. మిగతా రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి ఉండవచ్చు. అందువల్ల నేడు ఆజ్ఞా ఏకత్వం లేదు. ద్వంద్వ పర్యవేక్షణ లేదు. కాని, బహు ఆజ్ఞత్వం ఉంది.

ఈ దృష్ట్యా చూసినట్లయితే, ఒక ఉద్యోగి ఒకే ఉన్నతాధికారి నుంచి ఆజ్ఞలను స్వీకరించాలి అన్న సాంప్రదాయ పద్ధతి ఆచరణ యోగ్యం కాదు. ఆజ్ఞలలో విరుద్ధత లేనంత వరకు, ద్వంద్వ పర్యవేక్షణగాని, బహు ఆజ్ఞత్వం గాని అభ్యంతరకరం కావు. ఆజ్ఞలలో విరుద్ధత గాని, పరస్పర సంఘర్షణగాని ఉన్నప్పుడు ఉద్యోగి తన పర్యవేక్షకుడి ఆజ్ఞలను పాటించాలి. వేరువేరు ఆజ్ఞలలోని వైరుధ్యాలను అతనికి తెలియపరచాలి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4**

1. ఆజ్ఞా ఏకత్వ నియమంపైగల వ్యతిరేక భావనలు ఎట్టివి?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

## 14.6 సారాంశం

విమర్శకు గురి అయినంత మాత్రాన ఆజ్ఞా ఏకత్వ నియమాన్ని నిర్లక్ష్యం చేయలేం. పై అధికారి తన క్రింది ఉద్యోగులకు అన్ని విషయాలలో ఆజ్ఞలు జారీ చేయగలిగిన సామర్థ్యం కలిగినట్లయితే, ఈ నియమాన్ని సంపూర్ణంగా ఆచరించవచ్చు. ఇది సాధ్యంకాదు కాబట్టి, పాలనలో ద్వంద్వ పర్యవేక్షణ, బహు ఆజ్ఞత్వం కొనసాగుతుంది.

## 14.7 మీ అవగాహనను పరీక్షించుకోండి—జవాబులు

### అభ్యాసం-1

1. ఒక ఉద్యోగి ఒకే ఉన్నతాధికారి నుండి ఆజ్ఞలను పొందడం ఆజ్ఞా ఏకత్వం అంటారు.

### అభ్యాసం-2

1. ఒక ఉద్యోగి ఒకరికంటే ఎక్కువమంది ఉన్నతాధికారుల నుండి ఆజ్ఞలు స్వీకరిస్తే ఎవరి ఆజ్ఞలను ముందుగా పాటించాలనే సందిగ్ధత ఎదుర్కోవచ్చు, పరస్పర విరుద్ధమైన ఆజ్ఞలు స్వీకరించవలసి రావచ్చు, ఉద్యోగి పనిచేయడం నుండి తప్పించుకోవడానికి వీలుకలగవచ్చు. దీని ద్వారా బాధ్యతారాహిత్యం పెరుగుతుందని ఆజ్ఞా ఏకత్వ నియమాన్ని బలపరిచేవారి అభిప్రాయం.

### అభ్యాసం-3

1. జవాబుకోసం 14.3 చూడండి.

### అభ్యాసం-4

1. జవాబు కోసం 14.4. చూడండి.

## 14.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. ఆజ్ఞా ఏకత్వం అను పదాన్ని నిర్వచించి ఉదాహరణల సైతంగా దాని ఆచరణను తెలుపుము.
2. ఆజ్ఞా-ఏకత్వ నియమ ప్రాముఖ్యాన్ని విమర్శనాత్మకంగా విశ్లేషింపుము.



BRAOU

3. ఒకటి కంటె ఎక్కువ మంది ఆజ్ఞలు జారీ చేయడం వల్ల ప్రయోజనాలు ఏమిటి?

4. ద్వంద్వ నియంత్రణ అంటే ఏమిటి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. టేలర్ విద్యుక్తవాదం అంటే ఏవిటి.

2. ఆజ్ఞా ఏకత్వ సూత్రానికిఉన్న మినహాయింపులు ఎట్టివి.

3. ఆజ్ఞా ఏకత్వం అంటే ఏవిటి.

## 14.9 సంప్రదింపు గ్రంథాలు


M.P. Sharma & Sadhana : Public Administration: Theory and Practice.

Avasthi & Maheswari : Public Administration.


రచయిత : పి. నరసయ్య

BRAOU

# భాగం-15 : నియంత్రణావధి

## విషయక్రమం


15.0 లక్ష్యాలు

15.1 అర్థవివరణ

15.2 ప్రాధాన్యత

15.3 నియంత్రణావధి - క్రమానుగత శ్రేణి సంబంధం

15.4 నియంత్రణావధిని నిర్ణయించే కారకాలు

15.5 సారాంశం

15.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

15.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

15.8 సంప్రదింపు గ్రంథాలు


## 15.0 లక్ష్యాలు

నియంత్రణావధి (Span of Control)మౌలిక భావాలను ఈ భాగంలో వివరించబడ్డాయి. ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు వివరించగలుగుతారు.

- ప్రాధాన్యత, నియంత్రణావధి,
- ఆచరణలో దాని ఉపయోగం,
- క్రమానుగత శ్రేణితో దీనికి గల సంబంధం.

BRAOU

## 15.1 అర్థవివరణ

ఒక ఉన్నతాధికారి సమర్థవంతంగా నియంత్రణ చేయగల అధీనోద్యోగుల సంఖ్యను నియంత్రణావధి అంటారు. ఒక ఉన్నతాధికారి నిర్దేశించగల అధీనుల సంఖ్యను కూడా నియంత్రణావధి అంటారు. ఒక పర్యవేక్షకుడు పర్యవేక్షించగల వ్యక్తుల సంఖ్యను కూడా నియంత్రణావధి అంటారు. నియంత్రాణావధి ఏకాగ్రతావధి(Span of attention) మీద ఆధారపడుతుంది. మనమెవ్వరం కూడా ఒకసారి ఒక నిర్ణీత సంఖ్యకు మించిన పనులు చేయలేము. దీనినే మనస్తత్వ శాస్త్రవేత్తలు ఏకాగ్రతావధి అంటారు. ప్రభుత్వ పాలనా పరిభాషలో ఒక పర్యవేక్షకుని ఏకాగ్రతావధిని అతని నియంత్రణావధి అంటారు.

మానవశక్తికి భౌతిక, మానసిక హద్దులుంటాయి. అందుకని ఒక పర్యవేక్షకుడు ఒక నిర్ణీత సంఖ్య కంటె మించిన అధీనులను నియంత్రణ చేయలేడు. నియంత్రణావధి సంఖ్య గురించి రచయితలలో ఏకాభిప్రాయం లేదు. ఇయాన్ హామిల్టన్ అనే శాస్త్రవేత్త అధీనుల సంఖ్యను మూడు లేక నాలుగని నిర్ణయించాడు. లార్డ్‌హల్డన్, గ్రాహంవాలస్ ఒక పర్యవేక్షకుడు పది లేక పన్నెండు మంది అధీనులను

పర్యవేక్షించగలడని అభిప్రాయపడ్డారు. ఉర్విక్ అనే రచయిత నియంత్రణావధి పైస్థాయి మరియు క్రింద స్థాయి ఉద్యోగుల విషయంలో వేరు వేరుగా ఉంటుందన్నాడు. పై స్థాయికి చెందిన అధీనోద్యోగులను ఒక పర్యవేక్షకుడు అయిదు లేక ఆరుగురి కంటే ఎక్కువమందిని ప్రత్యక్షంగా నియంత్రణ చేయలేడని అతనన్నాడు. క్రింది స్థాయి ఉద్యోగులు చేసే పని సులభతరం, రోజూ వాడుకగా చేసుకుపోయేదవడం వల్ల నియంత్రణావధి ఎనిమిది నుంచి పన్నెండు మధ్య మారుతుంటుందని అతను అభిప్రాయపడ్డాడు. వాలన్ అనే రచయిత 1937లో నిర్వహించిన ఒక సర్వేలో ప్రధాన కార్యనిర్వాహకుని నియంత్రణావధి దేశదేశానికి మారుతుందని తేలింది. జపానులో ప్రధాన కార్యనిర్వాహకుని అధీనంలో పదమూడు శాఖలుండగా, కెనడా, జర్మనీ, ఇటలీలలో వీటి సంఖ్య పద్నాలుగు, రష్యాలో పందొమ్మిది లేక ఇరవై అని, ఫ్రాన్స్‌లో పదిహేడని, ఇంగ్లాండులో ఇరవైఐయిదని, అమెరికా సంయుక్తరాష్ట్రాలలో అరవై అని ఈ సర్వేలో తేలింది. నియంత్రణావధి సంఖ్యలో ఏకత్వం లేకున్నా ఎక్కడా కూడా పరిపాలన బీటలు వారలేదు. అందుకని వివిధ రచయితలు నియంత్రణావధి సంఖ్య మూడు నుంచి పదిహేను మధ్య ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. చాలా మంది రచయితలు ఒక పర్యవేక్షకుడు పర్యవేక్షించగల "ఆదర్శవంతమైన" వ్యక్తుల సంఖ్యను వెదకటానికి ప్రయత్నించిన వారెవరు కూడా అందరికి ఆమోదం ఉన్న సంఖ్యను సూచించలేకపోయారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. నియంత్రణావధి అంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

2. నియంత్రణావధి నియమం అవసరం ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 15.2 ప్రాధాన్యత

క్రమానుగతశ్రేణి లేక అధికార పరంపర నియమాలలో ఒక దానిపై ఒక అంచె ఉంటుదనే విషయం మనం తెలుసుకున్నాం. పర్యవేక్షకుడు క్రింది స్థాయిలలో పటిష్టంగా పర్యవేక్షించగల ఉద్యోగుల సంఖ్య మీద ఒక వ్యవస్థలోని అంచెలు ఆధారపడుతుంటాయి. దీనివల్ల అధికార పరంపరకు, నియంత్రణావధికి మధ్య సన్నిహిత సంబంధమున్నదన్న విషయం స్పష్టమౌతుంది. అందుకని, ఒక ఉన్నతాధికారి నియంత్రణావధి ఆధారంగా క్రమానుగత శ్రేణిలోని శ్రేణులను నిర్ణయించాలి. ఒకవేళ ఒక ఉన్నతాధికారి తన శక్తికి మించిన వ్యక్తులను నియంత్రణ చేయాల్సి వచ్చినట్లయితే, ఆలస్యం జరుగుతుంది. అసమర్థత ఏర్పడుతుంది. కొంతమేరకు పనితనం సమర్ధవంతమైన నియంత్రణ, పర్యవేక్షణల మీద ఆధారపడుంటుంది. అందుచేత, నియంత్రణావధి నియమం ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఏ వ్యవస్థ కూడా నియంత్రణావధి నియమాన్ని కాదని పనిచేయలేదు. నియంత్రణావధి మితిమీరినట్లయితే వ్యవస్థ బీటలు పారవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. వ్యవస్థలలో అంచెలు లేదా స్థాయిలను నిర్ణయించడం దేనిపై ఆధారపడి చేయబడుతుంది?

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 15.3 నియంత్రణావధి - క్రమానుగత శ్రేణి సంబంధం

ఇంతకు ముందే తెలుసుకున్నట్టుగా, నియంత్రణావధిని దృష్టిలో ఉంచుకుని వ్యవస్థలోని శ్రేణులను నిర్ణయించాలి. ఒకవేళ ఒక వ్యవస్థలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య ఒక వెయ్యి అనుకుందాం, పర్యవేక్షకుని నియంత్రణావధి పది అనుకుందాం, అటువంటి వ్యవస్థలో నాలుగు శ్రేణులుంటాయి. అవి:

ప్రధాన కార్యనిర్వాహకుడు
|
10 మంది ముఖ్య పర్యవేక్షకులు
|
100 పర్యవేక్షకులు
|
1000 పనివారు

అదే వ్యవస్థలో నియంత్రణావధి ఐదు అయినట్లయితే, అందులో ఈ క్రింద చూపిన విధంగా ఆరు శ్రేణులుండాలి.

ప్రధాన కార్యనిర్వాహకుడు
|
2 పర్యవేక్షకులు
|
8 పర్యవేక్షకులు
|
40 పర్యవేక్షకులు
|
200 పర్యవేక్షకులు
|
1000 పనివారు

B R A O U

నియంత్రణావధి నియమం విశ్వవ్యాప్తమైంది. ఒక పర్యవేక్షకుని ఆధీనంలో ఎంత మంది ఆధీనోద్యోగులుండాలనే విషయం చర్చనీయం కాని నియంత్రణావధి సూత్రం మాత్రం కాదు.

వ్యవస్థలో ఉండాల్సిన స్థాయిల విషయంలో రెండు అభిప్రాయాలున్నాయి. స్థాయిలసంఖ్య ఎక్కువయినట్లయితే, నియంత్రణావధి తగ్గుతుంది. పర్యవేక్షణ పెరుగుతుంది. దీనికి కొన్ని సమస్యలున్నాయి. స్థాయిలు ఎక్కువయినట్లయితే, పర్యవేక్షకుల సంఖ్య పెరుగుతుంది. వారితో పాటు ఖర్చు కూడా పెరుగుతుంది. ప్రధాన కార్యనిర్వాహకునికి, కార్యకలాపాలు జరిగే స్థలానికి మధ్య దూరం పెరుగుతుంది. సమాచారాలు ఎన్నో స్థాయిల ద్వారా పోవాల్సినందున, అవి రూపాంతరం చెంది, నిర్ణయాకరణ ప్రక్రియ కష్టతరం కావచ్చు.

స్థాయిలు తగ్గినట్లయితే, పని త్వరగా జరగవచ్చు. పర్యవేక్షకుల సంఖ్య తగ్గడంవలన, ఎక్కువ అధికార దత్తత చేయడానికి వీలవుతుంది. దీనివల్ల ఉద్యోగుల సుస్థితి పెరుగుతుంది. అందువలన వారు ఎక్కువ శ్రద్ధతో పనిచేయవచ్చు. అంతేకాదు, వారు ఎక్కువ బాధ్యతను వహించడంలో తర్ఫీదును కూడా పొందుతారు. కాని, సమన్వయం ఒక సమస్యగా తయారవుతుంది. అందుకని, చాలా వ్యవస్థల్లో నియంత్రణావధిని తక్కువలో ఉంచి, స్థాయిలను పెంచడం జరుగుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. క్రమానుగతశ్రేణికి, నియంత్రణావధికి మధ్య గల సంబంధం ఎట్టిది?

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 15.4 నియంత్రణావధిని నిర్ణయించే కారకాలు

BRAOU

నియంత్రణావధి కొన్ని అంశాల మీద ఆధారపడి ఉంటుంది. లూథర్ గల్లిక్ నియంత్రణావధి ఈ క్రింది అంశాల మీద ఆధారపడి మారుతుందన్నాడు. అవి:

(i) విధులు

(ii) కాలం

(iii) చోటు

వీటిని గూర్చి కొంత వివరంగా తెలుసుకుందాం.

(i) విధులు: విధులు అంటె ఇక్కడ పర్యవేక్షించాల్సిన పని. అధీనులందరు చేసే పని ఒకేరకమైన దైనట్లయితే పర్యవేక్షకుడు ఎక్కువమంది అధీనులను పర్యవేక్షించగలడు. ఉదాహరణకి ఒక ఇంజనీరు ఎక్కువ మంది ఇంజనీర్లను పర్యవేక్షించగలడు. ఒకవేళ పనిలో భిన్నత్వం ఉన్నట్లయితే, పర్యవేక్షణ కష్టమౌతుంది. నియంత్రణావధి తగ్గుతుంది. ఉదాహరణకు, ఒకేసారి డాక్టర్లు, ఇంజనీర్లు, టైపిస్టుల పనిని సాధ్యమైనంత పటిష్టంగా పర్యవేక్షించడం కష్టం. అందుచేత అన్ని రంగాలలో విషయపరిజ్ఞానం ఉండాలి. అంతేకాకుండా ఒక విషయాన్నుంచి మరొక విషయానికి మారడానికి సమయం కూడా పడుతుంది.

(ii) కాలం: కాలం అంటే ఇక్కడ వ్యవస్థ వయస్సు. పాత, సుస్థిరత ఏర్పడిన వ్యవస్థల్లో ఆచరణలు పరిపక్వం చెంది చేసే పనుల్లో స్థిరత్వం ఏర్పడుతుంది. అటువంటి వ్యవస్థలు వాటంతటవే పని చేస్తాయి. అటువంటి వ్యవస్థల్లో పర్యవేక్షణ వేగం హెచ్చుతుంది. నియంత్రణావధి కూడా ఎక్కువవుతుంది. అదే కొత్త వ్యవస్థల్లో అయితే, కొత్త కొత్త సమస్యలు తలెత్తడంవలన పర్యవేక్షకుడు తన ధ్యాసను, సమయాన్ని, శక్తిని ఎక్కువగా వినియోగించాల్సి వస్తుంది. అధీనోద్యోగులు ఎక్కువగా పర్యవేక్షుని మీద ఆధారపడటం వలన అతని నియంత్రణావధి తగ్గుతుంది.

(iii) చోటు: పర్యవేక్షకుడు, అధీనోద్యోగులు - అందరు ఒకేచోట ఉన్నట్లయితే, పర్యవేక్షణ సులభమౌతుంది. త్వరగా పర్యవేక్షించడానికి వీలవుతుంది. దీనివల్ల నియంత్రణావధి పెరుగుతుంది. ఒకవేళ అధీనోద్యోగులు వేరు వేరు చోట్ల దూరంగా ఉన్నట్లయితే వారందరితో విడివిడిగా వ్యవహరించవలసి రావడంవల్ల పర్యవేక్షణ కష్టమౌతుంది. దీనివల్ల నియంత్రణావధి తగ్గుతుంది. అందువలన పర్యవేక్షించాల్సిన అధీనోద్యోగుల సంఖ్య తగ్గుతూపోతుంది.

ఇదివరకు చర్చించిన వాటితోపాటు, ఈ క్రింది అంశాల ఆధారంగా కూడ నియంత్రణావధి మారుతుంది. ఆ అంశాలు:

(అ) మూర్తిమత్వం

(ఆ) అధికారదత్తత

(ఇ) పర్యవేక్షణ పద్ధతులు

(ఈ) స్టాఫ్

(ఉ) అధీనులు

(ఊ) అధీనులలోని క్రమశిక్షణ, వారందించే సహకారం

(అ) పర్యవేక్షకుని శక్తి సామర్థ్యాలను అతని మూర్తిమత్వంగా చెప్పుకోవచ్చు. శక్తిమంతుడు, సమర్థుడైన పర్యవేక్షకుడు ఎక్కువ మంది అధీనోద్యోగులను పర్యవేక్షించగలడు. అసమర్థుడైన పర్యవేక్షకుడు తనకున్న మితమైన సామర్థ్యం, శక్తివల్ల తక్కువ మంది అధీనులనే నియంత్రణ చేయగలడని వేరే చెప్పక్కరలేదు కదా !

(ఆ) నియంత్రణావధి అధికారదత్తత చేయడం మీద కూడ ఆధాపడి ఉంటుంది. కొంత మంది పర్యవేక్షకులు తమ వద్ద కొన్ని ముఖ్యమైన విధులు ఉంచుకొని, మిగతావి తమ క్రింది ఉద్యోగులకు దత్తత చేస్తారు. అందువల్ల, వారు ఎక్కువ మందిని పర్యవేక్షించగలరు. మరి కొంతమందుంటారు. వారు విధులన్ని తమ వద్దే ఉంచుకొని, వాటిని నిర్వహించలేక సతమతమవుతుంటారు. అటువంటి పర్యవేక్షకులు ఎక్కువమంది అధీనులను నియంత్రణచేయజాలరు.

(ఇ) పర్యవేక్షకుడు ఉపయోగించే పర్యవేక్షణా పద్ధతుల మీద కూడ నియంత్రణావధి ఆధారపడి ఉంటుంది. పర్యవేక్షణా పద్ధతులు ప్రమాణీకరించబడినట్లయితే అధీనోద్యోగులు పర్యవేక్షకుడిని తరచు సంప్రదించనవసరం ఉండదు. అందువల్ల నియంత్రణావధి పెరుగుతుంది. పర్యవేక్షకుని ప్రత్యక్ష పర్యవేక్షణ కావల్సినచోట నియంత్రణావధి తగ్గుతుంది.

(ఈ) నియంత్రణావధి సిబ్బంది మీద కూడ ఆధారపడి ఉంటుంది. సమర్థులైన, సహాయకారులైన సిబ్బంది ఉన్నచోట పర్యవేక్షకుని నియంత్రణావధి ఎక్కువగా ఉంటుంది.

(ఉ) శిక్షితులైన, అనుభవజ్ఞులైన అధీనోద్యోగుల మీద కూడ నియంత్రణావధి ఆధారపడి ఉంటుంది. శిక్షితులైన, అనుభవజ్ఞులైన అధీనోద్యోగులు తరచుగా పర్యవేక్షకుని సంప్రదించకుండానే, తమ విధులను తాము నిర్వహిస్తుంటారు. అందువల్ల పర్యవేక్షకుడు ఎక్కువ మంది పనిని పర్యవేక్షించగలడు.

(ఊ) క్రమశిక్షణ కలిగి, సహకారాన్నందించే అధీనోద్యోగులున్న పర్యవేక్షకుడు ఎక్కువ మంది పనిని పర్యవేక్షించగలడు.



BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

1. నియంత్రణావధిని నిర్ణయించే కారకాలను సూచించండి.

.............................................................................................................
.............................................................................................................
.............................................................................................................
.............................................................................................................
.............................................................................................................

## 15.5 సారాంశం

ఒక ఉన్నతాధికారి సమర్థవంతంగా నియంత్రణ చేయగల అధీనోద్యోగుల సంఖ్యనే నియంత్రణావధి అంటారు. నియంత్రణావధి పర్యవేక్షకుని ఏకాగ్రతావధి మీద ఆధారపడి ఉంటుంది. ఒకవేళ పర్యవేక్షకుడు నియంత్రణ చేయగల అధీనుల సంఖ్యకంటె ఎక్కువ మందిని నియంత్రణ చేయాల్సి వచ్చినట్టయితే, ఆలస్యమవుతుంది. అసమర్థత చోటుచేసుకుంటుంది. నియంత్రణావధి మితిమీరినట్లయితే, పరిపాలనా బీటలు వారవచ్చు. నియంత్రణావధి వ్యవస్థలోని స్థాయిలను కూడా నిర్ణయిస్తుంది. నియంత్రణావధికి శారీరక, మానసిక హద్దులు ఉన్నాయి. ఒక పర్యవేక్షకుడు పర్యవేక్షించగల ఆదర్శప్రాయమైన ఉద్యోగుల సంఖ్యాంటూ ఏది లేదు. నియంత్రణావధి విధి, కాలం, చోటు అనే అంశాలమీద ఆధారపడి కూడా మారుతుంటుంది. పర్యవేక్షకుని మూర్తిమత్వం, అతను దత్తత చేసే అధికారం, అతని అధీనోద్యోగులు, పర్యవేక్షణా పద్ధతులపై కూడా నియంత్రణావధి ఆధారపడివుంటుంది.

## 15.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

1. ఒక ఉన్నతాధికారి సమర్థవంతంగా నియంత్రణ చేయగల అధీనుల సంఖ్యను నియంత్రణావధి అంటారు.

2. వ్యవస్థలలో పర్యవేక్షకుడు అధీనోద్యోగులపై నియంత్రణ కలిగి ఉండాల్సిన అవసరం ఉంటుంది. అయితే మానవ శక్తి సామార్థ్యాలకు భౌతిక, మానసిక పరమైన హద్దులుంటాయి. పర్యవేక్షకుడు తన శక్తి సామార్థ్యాలకు మించి ఉద్యోగులను నియంత్రణ చేయలేడు. కాబట్టి వ్యవస్థ లక్ష్యాలను సాధించడానికి ఉద్యోగులను నడిపించాలంటే నియంత్రణ కలిగి వుండటం అవసరమవుతుంది. అయితే ఏకకాలంలో పర్యవేక్షకుడు ఎంత మంది అధీనులపైనియంత్రణ చేయగలడు? అనే విషయంలో ఇతమిద్దమైన సంఖ్యను నిర్ణయించవలసి రావడం మూలంగా నియంత్రణావధి నియమానికి ప్రాధాన్యత ఏర్పడింది.

### అభ్యాసం 2

1. క్రింది స్థాయి ఉద్యోగులను పటిష్టంగా పర్యవేక్షించే పర్యవేక్షకుడి సామర్థ్యంపై, పనితనం నియంత్రణ శక్తి పై వ్యవస్థ స్థాయిల నిర్ధారణ ఆధారపడివుంటుంది.

### అభ్యాసం 3

1. జవాబుకోసం 15.3 చూడండి.

### అభ్యాసం 4

1. నియంత్రణావధిని నిర్ణయించే కారకాలలో ముఖ్యమైనవి (అ) పర్యవేక్షించాల్సిన పని, (ఆ) వ్యవస్థ వయస్సు, (ఇ) పర్యవేక్షించాల్సిన ప్రదేశం, (ఈ) పర్యవేక్షకుడి శక్తి సామర్థ్యాలు, (ఉ)

BRAOU

పర్యవేక్షకుడి అధికార దత్తత స్థాయి, (ఉ) పర్యవేక్షణ పద్ధతులు, (ఋ) పర్యవేక్షకుడి క్రిందగల ఆధీనుల సంఖ్య, (ౠ) ఆధీనులు పర్యవేక్షకుడికి అందించే సహకారం మొదలగునవి.

## 15.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయుండి.

1. నియంత్రణావధిని నిర్వచించి, దాని ప్రాముఖ్యాన్ని వివరింపుము.
2. లూథర్ గల్లిక్ ప్రకారం నియంత్రణావధిని నిర్ణయించే అంశాలేమిటి?
3. నియంత్రణావధి, క్రమానుగత శ్రేణికి గల సంబంధాన్ని చర్చింపుము.
4. నియంత్రణావధిని ప్రభావమొనరించే కారకాలను సూచింపుము.

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయుండి.

1. ఏకాగ్రతావధి అంటే ఏమిటి?
2. నియంత్రణావధిని నిర్ణయించు కారకంగా స్థలం ప్రాధాన్యత ఎట్టిది?

## 15.8 సంప్రదింపు గ్రంథాలు


1. Avasthi & Maheswari : Public Administration
2. M.P. Sharma & Sadhana : Public Administration: Theory & Practice


రచయిత : పి. నరసయ్య

BRAOU

# భాగం-16 : లైన్, స్టాఫ్ ఏజెన్సీలు

విషయక్రమం

16.0 లక్ష్యాలు
16.1 పరిచయం
16.2 అర్థవివరణ
16.3 లైన్ ఏజెన్సీలు - రకాలు
16.3.1 శాఖలు
16.3.2 ప్రభుత్వ కార్పొరేషన్‌లు
16.3.3 స్వాధీన వినిమాయక సంఘాలు
16.4 స్టాఫ్ ఏజెన్సీ
16.4.1 ప్రాధాన్యత
16.4.2 విధులు
16.4.3 రకాలు
16.4.4 భారతదేశంలో స్టాఫ్ ఏజెన్సీలు
16.5 లైన్, స్టాఫ్ ఏజెన్సీల మధ్య భేదం
16.6 సారాంశం
16.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
16.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
16.9 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

## 16.0 లక్ష్యాలు

వివిధ ఏజెన్సీల వర్గీకరణను, వర్గీకరణ ఆధారాలను గూర్చి ఈ భాగంలో వివరించబడింది. ఈ భాగం చదివితే మీరు ఈక్రింది అంశాలు గుర్తించగలుగుతారు.

- లైన్, స్టాఫ్ ఏజెన్సీల మధ్యగల భేదం,
- లైన్, స్టాఫ్ ఏజెన్సీల ప్రాధాన్యం,
- లైన్, స్టాఫ్ ఏజెన్సీల పైగల పరిమితులు.

## 16.1 పరిచయం

ఒక వ్యవస్థలో వివిధ హోదాలలో పనిచేసే వారిని సమీకరించి వారివారి విధులు, బాధ్యతులు నిర్ధారించడం అవసరం. ఇంకొక విధంగా చెప్పాలంటే, ఏ సంస్థలోనైన పనిని వివిధ భాగాలుగా విభజించడం తప్పనిసరి. సాధారణంగా ఒక వ్యవస్థను రెండు రకాలుగా విభజించవచ్చు. ఒకటి దాని పరిమాణం ఆధారంగా, రెండు పని స్వభావం ఆధారంగా. వ్యవస్థను పరిమాణం ఆధారంగా శాఖలు, ఉపశాఖలు, సెక్షన్‌లు, చివరికి వ్యక్తుల హోదాలుగా విభజించడం మనం చూస్తున్నదే. అయితే పని స్వభావాన్ని బట్టి చేసే విభజనలో లైన్, స్టాఫ్ అని రెండు రకాలుగా విభజించడం జరుగుతుంది.

## 16.2 లైన్, స్టాఫ్‌ల అర్థ వివరణ

లైన్ ఏజన్సీలు కార్యనిర్వాహణకు సంబంధించినవైతే, స్టాఫ్ ఏజన్సీలు సలహా, సహాయ ఏజిలుగా పనిచేస్తాయి. 'లైన్' అంటే పని నిర్వహణ భాధ్యతలో ఆధీన (subordinate) భాగం'గా చెప్పవచ్చు. లైన్ ఏజన్సీలు వ్యవస్థ లక్ష్యాలు సాధించడంలో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగివుంటాయి. అవి వాటి విధుల నిర్వర్తనకు సంబంధించిన ఆజ్ఞలను, నిర్దేశాలను జారీచేయవచ్చు. అదే స్టాఫ్ ఏజన్సీలు సలహా స్వభావాన్ని కలిగివుంటాయి. 'స్టాఫ్' అను పదానికి 'కర్ర' (stick) అని అర్థం. ముసలివారు, సరిగా నిలబడలేనివారు 'కర్ర' సహాయంతో ఎలా నిలబడతారో అలాగే పరిమాణంలోనూ, విధులలోను బాగా పెరిగిపోతున్న ప్రభుత్వ వ్యవస్థలో ముఖ్య కార్యనిర్వహణాధికారి (Chief Executive) కి ప్రత్యేకమైన స్టాఫ్ అవసరం ఉంటుంది. అంటే ముఖ్య కార్యనిర్వాహకుడు లేదా లైన్ ఏజన్సీకి విధి నిర్వాహణలో సలహా, సహాయాలందించడానికిస్టాఫ్ ఏజన్సీ అవసరం ఉంటుంది. స్టాఫ్ ఏజన్సీ ఆజ్ఞలుగానీ, నిర్దేశాలు గాని యివ్వడానికి వీలులేదు. ఇవి దాదాపు అనామకంగానే, లైన్ ఏజన్సీల వెనుక ఉండి పనిచేస్తాయి. వీటిని ముఖ్యకార్యనిర్వాహకునికి తన విధి నిర్వహణకు వీలుగా అతనికి మరింత బలాన్ని చేకూర్చడానికి చేసిన విస్తరణగా చెప్పవచ్చు. అందుకే, ప్రభుత్వ పాలనలో ఒకే ఆజ్ఞా రేఖలు విస్తరించి వ్యవస్థీకరించిన వ్యవస్థ లైన్ ఏజన్సీగాను, ఆ రేఖలో (లైనులో) కాకుండా ప్రక్కగా వుండే లైన్ ఏజన్సీకి పనిలో సౌలభ్యాన్ని కలిగించేదానిగా స్టాఫ్ ఏజన్సీగా చెప్పవచ్చు.

లైన్, స్టాఫ్ భావన మిలిటరీ పాలన నుండి తీసుకోవడం జరిగింది. మిలిటరీ వ్యవస్థలో లైన్ విభాగాలు వాటి అధికారులు ఇతర వ్యక్తులతో కలసి యుద్ధరంగంలో పాల్గొంటాయి. మిలిటరీ జనరల్ నుండి సైన్యంలోని రెండవ లెఫ్టినెంట్ వరకు ఆజ్ఞాపరంపర విడదీయరానిదిగా ఉంటుంది. వీరికి ఆహారం, మందుగుండు సామగ్రి, ముఖ్య సమాచారం వంటివి అందించడానికి వేరే అధికారులు, వ్యక్తులు ఉంటారు. వాటిని స్టాఫ్ ఏజన్సీ అంటారు. సైన్యం యుద్ధంలో గెలవాలంటే వారికి తగిన సమయానుకూలమైన స్టాఫ్ సహాయం తప్పనిసరిగా కావాలి. మిలిటరీలో క్రింది నుండి పైకి, అనగా ప్లాటూన్ లీడర్‌నుండి కంపెనీ కమాండర్, రెజిమెంటర్ కమాండర్, డివిజనల్ కమాండర్ చివరికి కమాండర్ - ఇన్ చీఫ్ వరకు పోయేసరికి స్టాఫ్ చాలా పెద్దదవుతుంది. బ్రిటన్‌లో సాధారణంగా యుద్ధరంగంలో పాల్గొనేవారిని మ్యూల్స్ (Mules) అని, వారికి సహాయపడే స్టాఫ్‌ను మేల్స్ (Males) అని అంటారు.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1. లైన్, స్టాఫ్ ఏజెన్సీల అర్థాలను వివరించండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

2. లైన్, స్టాఫ్ ఏజెన్సీల భావనకు ఆధారం ఏది?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 16.3 లైన్ ఏజెన్సీలు - రకాలు

వ్యవస్థ లక్ష్యాలతో ప్రత్యక్ష సంబంధం ఉండడం వల్ల లైన్ ఏజెన్సీల ప్రాముఖ్యం చాలా ఉంది. ప్రభుత్వ పాలనలో ఇవి చట్టాలను, నియమనిబంధనలను అమలుపరుస్తాయి. అంతే కాక ప్రభుత్వం చేపట్టే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరుస్తాయి. ప్రభుత్వానికి రావలసిన పన్నులు, యితర ఆదాయాలను వసూలు చేస్తాయి. ప్రజలు ప్రభుత్వం నుండి సేవలను ఆశించడం దినదినం పెరిగిపోతున్నది. అందుకే లైన్ ఏజన్సీల కార్యక్రమాలు, పరిమాణం పెరుగుతున్నాయి. వారు ప్రజలకు ఎన్నో రకాల సేవలను అందిస్తున్నాయి. లైన్ ఏజన్సీలు తప్పనిసరిగా ప్రజలతో, ప్రత్యక్ష సంబంధం పెట్టుకోవలిసి ఉంటుంది. లైన్ ఏజన్సీల పని బట్టే ప్రజల ప్రభుత్వ సామార్థ్యాన్ని నిర్ణయిస్తారు. ప్రజలు వీటి పనులను గుణాత్మకంగాను, పరిమాణాత్మకంగాను అంచనా వేయడమేకాక, అవి ఎంతవరకు ప్రజాభిరుచులకు అనుగుణంగా ఉన్నాయో లేవో కూడా అంచనా వేస్తారు. అందువలన వాటి పని ముఖ్యమైనదే కాకుండా వారి ప్రాముఖ్యంకూడా పెరిగిపోతున్నది. అందుకే లైన్ ఏజన్సీలను పాలనలో అతి కీలకమైనదిగా పేర్కొనడం జరుగుతున్నది.

లైన్ ఏజన్సీలను శాఖలు (Departments) గాను, ప్రభుత్వ కార్పోరేషన్‌లు గాను, స్వాధీన వినిమాయక సంఘాలు(Independent Regulatory Commissions) గాను విభజించవచ్చును. వాటిని గురించి కొంచెం తెలుసుకుందాం.

### 16.3.1 శాఖలు

ప్రభుత్వ వ్యవస్థలో శాఖలు చాలా కాలంగా ఉంటున్నాయి. శాఖ ప్రభుత్వ పాలనలో ఒక పెద్ద పాలనా ఉప విభాగం. ఇందులో పైఅధికారి అయిన శాఖాధిపతి నుండి అతి తక్కువ స్థాయిలో పనిచేసే ఉద్యోగి వరకు అధికారం తెంపులేకుండా కొనసాగుతుంది. పోలీస్ శాఖలో డైరక్టర్ జనరల్ నుండి సాధారణ పోలీస్ కానిస్టేబుల్ వరకు ఉండే తెంపు లేని అధికార పరంపర మనకు తెలుసుకదా! నియంత్రణ, సమన్వయ సాధింపులో ఇది చాలా పనిచేస్తుంది. దీని రూపం కూడా స్పష్టంగా కన్పిస్తుంది. ఏశాఖ ఏరకం పనులను నిర్వహిస్తుందో ప్రజలకు తెలిసే ఉంటుంది. శాఖ మొత్తం ఒకే ముఖ్య కార్యనిర్వహణాధికారి యాజమాన్యంలో, ఒకే ఆజ్ఞల పరంపరలో పనిచేస్తుంది. ఇది సమీకృత పాలనకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

### 16.3.2 ప్రభుత్వ కార్పోరేషన్‌లు

ఇది ప్రభుత్వరంగ సంస్థ మరోరకమైన లైన్ ఏజన్సీ. దీని వ్యవస్థీకరణ పద్ధతులను ప్రైవేటు పాలననుండి తీసుకోవడం జరిగింది. ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే పారిశ్రామిక వ్యాపార, రవాణ, ఆర్థిక సంస్థలను సమర్థవంతంగా నడిపించడానికి ఈ ప్రభుత్వరంగ సంస్థలు ఏర్పడ్డాయి. హెర్బర్ట్ మోరీసన్ "ప్రభుత్వ యాజమాన్యం, ప్రభుత్వ జవాబుదారీ (Accountability) ప్రభుత్వ లక్ష్యాలకోసం వ్యాపార నిర్వహణ అనే అంశాల కలయికయే ప్రభుత్వ కార్పోరేషన్" అని నిర్వచించాడు. ఇది చట్టబద్ధమైన సంస్థ. అనగా శాసన శాఖ ఆమోదించిన శాసనం ప్రకారం నెలకొల్పబడింది. ఇది ఒక కార్పోరేట్ సంస్థ కూడా. అంటే చట్టబద్ధమైన వ్యక్తిగత హోదా కలిగివుంటుంది. ఇంకొక విధంగా చెప్పలంటే, ఇది ఆస్థిని సంపాదించవచ్చును, అమ్మవచ్చు లేదా ఎవరికైనా ఇవ్వవచ్చు . దీనికి ఒక సాధారణ ముద్ర (Seal) ఉంటుంది. ఇది ఎన్నో విధాలుగా స్వతంత్రతను కలిగివుంటుంది. ఇది ముఖ్య కార్యనిర్వాహకుని ప్రత్యక్ష నియంత్రణలో ఉండదు. ప్రభుత్వ విధానాలలో నిర్ణయింపబడిన పరిధికి లోబడి అంతర్గత నిర్వహణలోనూ, రోజు వారి కార్యకలాపాలలోనూ స్వతంత్రంగా వ్యవహరిస్తుంది. ఈ స్వతంత్రత అన్ని ప్రభుత్వరంగ సంస్థలకు ఒకేవిధంగా ఉండదు.

ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చుటకు పని చేస్తాయి. ఉదాహరణకు, సరైన రవాణా సౌలభ్యం (ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ), సమర్థవంతమైన విద్యుత్తు సరఫరా (ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్తు బోర్డు) వంటి ప్రజోపయోగ పనులు నిర్వహిస్తాయి. వివిధ ప్రభుత్వరంగ

B R A O U

సంస్థలు ఎన్నోరకాలైన ఉత్పాదక, పంపిణీ, ఇతర ఆర్థిక కార్యక్రమాలకు సంబంధించిన పనులను చేపడుతున్నాయి. ప్రభుత్వ కార్పోరేషన్ ప్రభుత్వ శాఖకు రెండు విధాలుగా భిన్నంగా ఉంటుంది. ఒకటి, చట్టబద్ధమైన, వ్యక్తిగత హోదాలోనూ, రెండు, ముఖ్యకార్యనిర్వాహకుని నుండి స్వతంత్రత కలిగి ఉండడంలోనూ ప్రభుత్వశాఖలో ఉన్నట్లు ప్రభుత్వ కార్పోరేషన్‌పై కార్య నిర్వహణాధికారి అధికారం ప్రత్యక్షంగా ఉండదు. ప్రభుత్వకంపెనీల ద్వారా ప్రభుత్వ యాజమాన్యంలోని పరిశ్రమలను నడిపించడం ఈ రోజుల్లో పరిపాటి అయ్యింది. ప్రభుత్వకంపెనీ కూడా ప్రభుత్వ కార్పోరేషన్ వలె ఒక లైన్ ఏజన్సీయే. లైన్ ఏజన్సీలకు ఉదాహరణగా, అమెరికాలోని టెన్నిస్ వాలీ అథారిటీ, బ్రిటన్‌లోని బ్రిటిష్ బ్రడ్‌కాస్టింగ్ కార్పోరేషన్, మన దేశంలో జీవిత భీమా సంస్థ, అహార సంస్థ, వివిధ రాష్ట్రాలలోని రాష్ట్ర రవాణా సంస్థలు, రాష్ట్ర విద్యుత్తు బోర్డులను చెప్పవచ్చు.

### 16.3.3 స్వాధీన వినిమాయక సంఘాలు (Independent Regulatory Commission)

ఇది అమెరికాలో ఉద్భవించిన మరొక లైన్ ఏజెన్సీ. ఇవి ప్రభుత్వ శాఖతో సంబంధం లేకుండా ముఖ్య కార్య నిర్వాహకుని నుండి స్వతంత్రతను కలిగి ఉంటాయి. ఇవి ముఖ్య కార్య నిర్వాహకునికి బాధ్యత వహించవు. వీటి పనిలో కొన్ని శాసన నిర్మాణశాఖ లక్షణాలు, మరి కొన్ని న్యాయశాఖ లక్షణాలు ఇమిడిఉంటాయి. సామాజిక శ్రేయస్సు దృష్ట్యా పౌరుల కార్యకలాపాలపై, వారి ఆస్తులపై అదుపు, నియంత్రణ చేయడం వీటిపని. ఇందులో కొన్ని పరిశ్రమలను అదుపుచేయడానికి ఉంటాయి. ఉదాహరణకు, అంతర్‌రాష్ట్ర వ్యాపార సంస్థ (Inter-State Commerce Commission) , సమాఖ్య విద్యుచ్ఛక్తి సంఘం (Federal Power Commission), అమెరికాలోని ఫెడరల్ కమ్యూనికేషన్ కమీషన్, సివిల్ ఏరోనాటిక్స్ బోర్డులను మరికొన్ని ఉదాహరణలుగా చెప్పవచ్చు. అమెరికాలో ఈ సంఘాలు అధ్యక్షుడు అధికార దుర్వినియోగం చేయకుండా చూస్తాయి. అమెరికాలో ఉన్నటువంటి స్వతంత్ర వినిమాయక సంఘాలు భారతదేశంలో లేవు. కొంతవరకు ఎన్నికల సంఘం, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌లను ఉదాహరణలుగా చెప్పవచ్చును. ఇవి విధినిర్వహణలో స్వతంత్రత కలిగి ఉన్న రాజ్యాంగబద్ధమైన సంస్థలు. అలాగే యూనివర్సిటి గ్రాంట్ల సంఘం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి చట్టబద్ధమైన సంస్థలు కూడా విధి నిర్వహణలో స్వతంత్రాన్ని కలిగి ఉన్నాయి. చివరి రెండు సంస్థలు వృత్తిపరమైన ప్రమాణాలను కొనసాగిస్తూ వరుసగా, న్యాయ, వైద్య వృత్తులపై నియంత్రణ కలిగి ఉంటాయి. అందుకే, స్వతంత్ర వినిమాయక సంఘాలు కూడా, వాటి చట్టబద్ధమైన లక్షణం చేత, ముఖ్య కార్యనిర్వాహకుని నియంత్రణకు దూరంగా ఉండడం వల్ల అవి ప్రభుత్వ శాఖలకు భిన్నంగా పనిచేస్తున్నాయి. ఇవి ప్రభుత్వరంగ సంస్థల కంటే కూడా ముఖ్య కార్యనిర్వాహకుని నుండి ఎక్కువ స్వతంత్రతను కలిగి ఉంటాయి.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. లైన్ ఏజెన్సీల ప్రధాన రకాలను సూచించండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

2. శాఖీయ వ్యవస్థ (departmental form) లాభాలు ఎట్టివి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

ఇక్కడ మనం గ్రహించవలసిన విషయం ఏంటంటే, ఈ లాభాలన్ని ఎటువంటి యంత్రాలను ప్రవేశపెట్టకుండానే సాధించవచ్చు.

ఇది 'యంత్రయుగం'. ప్రతిచోట మానవ శక్తికి బదులుగా యంత్రశక్తిని వాడడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమంతతామే నడిచే యంత్రాల వాడకం విరివిగా కొనసాగుతోంది. విద్యుచ్ఛక్తి బిల్లులు తయారు చేయడానికి, పరీక్షా ఫలితాలకి, ఉద్యోగుల జీతాల పట్టికల కోసం కంప్యూటర్లు విరివిగా వాడుతున్నారు. క్యాలుక్యులేటర్ల వాడకం ఎక్కడ చూసిన కనిపిస్తుంది. అన్ని కార్యాలయాల్లో టైపు చేసే యంత్రాలు, సైక్లోస్టయిలింగ్ యంత్రాల వాడకం సాధారణ విషయమైపోయింది. యంత్రాలను వాడడానికి ప్రత్యేక తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు కావాలి. అందువలన యంత్రాల వాడకాన్ని ప్రవేశపెట్టినట్టయితే పని విభజన అవసరం యింకా పెరుగుతుంది. యంత్రాల ప్రవేశం కార్మికులను యంత్రాలను నడిపగలిగినవారు, నడపలేనివారని రెండు తరగతులుగా విభజిస్తుంది.

ప్రతి వ్యవస్థలో కర్ర, పేయింట్, సిమెంట్ లేక స్టీల్ లాంటి వివిధ రకాల వస్తువులు వాడుతారు. పదేపదే ఒకే వస్తువును ఒకే వ్యక్తిగాని, వ్యక్తులుగాని వాడటం వల్ల ఆ వస్తువును వాడడంలో నిపుణత పెరుగుతుంది. యంత్రాలు, పనిముట్లు వాడడంలో కాకుండా, వస్తువులు వాడటంలో కూడా ప్రత్యేక సామర్థ్యాన్ని పెంపొందించవచ్చు.

శాస్త్ర, సాంకేతిక రంగాలలో వచ్చిన అభివృద్ధివల్ల కొత్త యంత్రాలను కనుక్కోవడానికి దారితీస్తుంది. "ప్రతి శాస్త్రరంగంలో జరుగుతున్న విస్తారమైన అభివృద్ధి, విస్తృత కార్యకలాపాలన్నింటిని వ్యక్తి సన్నిహితంగా తెలుసుకొని, అందులో నిపుణత్వం సాధించడం సాధ్యంకాదు. అందుకని సూక్ష్మరంగాల్లో ప్రత్యేకీకరణ సాధించాల్సివస్తుంది. విజ్ఞానం, నిపుణత్వం పెరుగుతుంటే, మనిషి చూస్తూ ఊర్కోలేడు".

పై చర్చవల్ల కేవలం మానవ స్వభావం వల్లే పనివిభజన అవసరమేర్పడదని, మానవుడు కనుగొనే యంత్రాలు, వాటి వాడకం కూడ పని విభజనకు దారితీస్తాయని తెలుస్తుంది. అందుకని, పని విభజన అవశ్యకమూ, ఆచరణీయం కూడ.

## 11.4.2 నష్టాలు.

పూర్తి పనివిభజన సాధించడానికి కూడా కొన్ని పరిమితులున్నాయి. అవి:

1. కొన్ని పరిమితులకు మించి పని విభజన జరిగినట్టయితే అది లాభదాయంకాదు. ఒకవ్యక్తి పూర్తికాలాన్ని వినియోగించలేనప్పుడు పని విభజనను చేయకూడదు. పాక్షిక సమయంలో చేయగల పనికి పూర్తికాల ఉద్యోగిని నియమించడం వల్ల పొదుపు చేయలేం కదా! పని విభజన చేయడం వల్ల పాక్షిక పని మాత్రమే ఏర్పడినట్లయితే, ఆ పనిని చేయడానికి తన మిగిలిన కాలాన్ని వినియోగించడానికి వీలుగా, ఒక 'పార్ట్ టైమర్'ను నియమించడం మంచిది.

2. పని విభజన భౌతిక హద్దులను దాటకూడదు. ఈ విషయాన్ని లూథర్ గల్లిక్ ఈ క్రింది విధంగా వివరించాడు. "ఆవు మొదటిభాగం మైదానంలో గడ్డిమేస్తుంటే వెనుక భాగానఉన్న పొదుగు నుంచి ఇంట్లో పాలు పితకడం వీలయితే బాగానే ఉంటుంది". కాని, అటువంటి పనివిభజన విఫలమవుతుంది. ఆవు మొదటి బాగాన్ని, వెనుకబాగాన్నించి వేరుచేయలేం, ఆదేవిధంగా ఒక కవరును అంటించాలంటే, ఆ కవరుకు జిగురు అంటించే పనిని ఒకరు. దానిని అతికించడం మరొకరు చేయరుకదా! జిగురు అంటించడం, అతికించడమనేవి పరస్పర సంబంధం ఉన్న పనులు. భాగాలు కలిపితే ఒక మొత్తం అవుతుందనే మాట నిజమే. కాని, కేవలం భాగాలే మొత్తంకాలేవు. ఉదాహరణకు ఒక టైప్‌మిషన్ తీసుకుందాం. అందులో కొంత ఇనుము, అద్దం, పేయింట్, రబ్బర్ కలిపితేగాని టైప్‌మిషన్ తయారుకాదు కదా! అలాగే కొంత ఇనుము, ఇటుక, సిమెంట్, స్టీల్ కలిస్తేకాని ఇల్లు కాదు. ఇల్లు కట్టడానికి ఇవన్ని అవసరమే. అంటే, పరస్పర సంబంధంలేని భాగాలు అర్థవంతమైన, ఉపయుక్తమైన వస్తువులను తయారు చేయవు. కేంద్ర ఐక్యానికి, డిజైన్‌కు సంబంధం లేకుండా ఏ పనిని విభజనచేయకూడదు.



BRAOU

అర్థవంతమైన పని విభజన చేయడంవల్ల ఒక పనిలో చాలామంది స్త్రీ, పురుషులు పనిచేసేటట్లు చేయవచ్చు. చాలమంది స్త్రీ, పురుషులు ఒక వ్యవస్థలో పనిచేసేటప్పుడు ఏం చేయాలి. ఎప్పుడు చేయాలో వారుతెలుసుకొని ఉండాలి. లేనట్టయితే చాలా కాలం వృధా కావచ్చు, ఒకరి పనికి ఇంకోరు అడ్డురావచ్చు. పనులు సరిగా జరగక పోవచ్చు. ఎక్కువ పని విభజన జరపడంవల్ల ఎక్కువ గందరగోళ పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి పూర్తి పర్యవేక్షణ, సమన్వయం అవసరమవుతుంది. సమన్వయకర్త ఏ పనిముందు చెయ్యాలో, ఏది తర్వాత చేయాలో నిర్ణయిస్తాడు. మరో విధంగా చెప్పాలంటే, అతను పనిని "సమన్వయ పరుస్తాడు" ఆ విధంగా, పని విభజన సమన్వయానికి దారి తీస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి--అభ్యాసం 3**

1. పని విభజనకు గల కారణాలను సంక్షిప్తంగా పేర్కొనండి.

...........................................................................................................

...........................................................................................................

...........................................................................................................

...........................................................................................................

2. పని విభజన మరీ ఎక్కువగా చేయడం వల్ల కలిగే ఫలితాలు ఎట్టివి?

...........................................................................................................

...........................................................................................................

...........................................................................................................

...........................................................................................................

BRAOU

## 11.5 సారాంశం

ఎక్కడైతె, ఎప్పుడైతే ఒక వ్యవస్థలో చాలా మంది స్త్రీ, పురుషులు పని చేస్తారో అక్కడ వారిమధ్య పనివిభజన జరుపడం అవసరమవుతుంది. ఆ విధంగా పని విభజన జరుపడంవల్ల అందరికి పని లభిస్తుంది. ప్రత్యేకీకరణ సాధ్యమవుతుంది కూడా. వ్యక్తులు వివిధ స్వభావాలు కలిగి ఉంటారు. కాబట్టి, ఒకే సమయంలో ఒక వ్యక్తి ఒక పని కంటే ఎక్కువ పనులు చేయలేడు. ఒకే సమయంలో చాలా చోట్ల ఉండలేడు. దీనివల్ల పని విభజన అవసరమవుతుంది. పని విభజన మానవ స్వభావానికి, కాలానికి, చోటుకు సంబంధించిన ప్రశ్న. ఏదేమైనా, ఒకవ్యక్తి పూర్తికాలాన్ని వినియోగించలేనప్పుడు, పని విభజన చేయకూడదు. పనివిభజన భౌతిక హద్దులను దాటకూడదు. భాగాలు కలిపితేనే ఒక మొత్తమయ్యే మాట నిజమైనా కేవలం భాగాలు ఒక మొత్తం కాలేవన్నది గుర్తుంచుకోవాలి.

## 11.6 మీ అవగాహనను పరీక్షించుకోండి--జవాబులు

**అభ్యాసం-1**

1. "ఒక లక్ష్యసాధనకై నియమించబడిన వ్యక్తులను కొన్ని గణాలుగా విభజించి, వారికి అధికారాలను, విధులను, భాద్యతలను అప్పగించడం" లేదా "ఒక లక్ష్యసాధనకు ఏర్పాటు చేయబడిన మానవ సముదాయమే" వ్యవస్థ.

**అభ్యాసం-2**

1. లూథర్ గల్లిక్ వ్యవస్థలు పాటించదగు కొన్ని నియమాలను రూపొందించాడు. అయితే ఆచరణలో ప్రతి నియమానికి వ్యతిరేకమైన మరో నియమం ఉన్నట్లు హెర్బర్ట్ సైమన్ గుర్తించి వాటిని సామెతలుగా పోల్చాడు.

**అభ్యాసం-3**

1. పని విభజనకు కారణాలు ఏవనగా:

   (అ) వ్యక్తుల శక్తి, సామర్థ్యాల మేరకు పనిని అప్పగించి, ఎక్కువ ఫలితాలను రాబట్టటానికి,

   (ఆ) ఒకే సమయంలో అన్ని రకాల పనులు నిర్వహించడం సాధ్యంకానందున,

   (ఇ) ఒక పనిలో సంపూర్ణత సాధించడానికి, ఎక్కువ అనుభవం గడించడానికి,

   (ఈ) ఎక్కువ ప్రత్యేకీకరణ సాధించడానికి,

   (ఉ) విషయాన్ని కూలంకషంగా అవగాహన చేసుకోవడానికి.

2. కోరదగిన దానికంటే మరీ ఎక్కువగా పనిని విభజిస్తే వ్యవస్థలో గందరగోళపరిస్థితి ఏర్పడి, పర్యవేక్షణ, సమన్వయం లాంటి సమస్యలు తలెత్తుతాయి.

## 11.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. పని విభజనకు గల కారణాలను చర్చింపుము.
2. పని విభజన ప్రయోజనాలను విశదీకరించుము.
3. పని విభజనే వ్యవస్థ ఆధారంగా గల్లిక్ ఎందుకు భావించాడు.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. పని విభజనకు సంబంధించిన ఒక ఉదాహరణనిమ్ము.
2. పని విభజనకు గల పరిమితులను తెలుపుము.

## 11.8 సంప్రదింపు గ్రంథాలు

1. Luther Gulick and Lyndal Urwick : Papers on Science of Administration.

రచయిత : పి. నరసయ్య

BRAOU

# భాగం-12 : సమన్వయం

## విషయక్రమం

12.0 లక్ష్యాలు
12.1 పరిచయం
12.2 అర్థవివరణ, నిర్వచనలు
12.3 సమన్వయానికి, సహకారానికి మధ్య బేధం
12.4 సమన్వయం - ప్రాధాన్యత
12.4.1 సమన్వయం - రకాలు
12.4.2 సమన్వయ సాధనాలు
12.5 సమన్వయ సాధనలో అడ్డంకులు
12.6 సారాంశం
12.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
12.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
12.9 సంప్రదింపు గ్రంథాలు

## 12.0 లక్ష్యాలు

ఈ భాగం సమన్వయానికి సంబంధించిన వివిధ అంశాలను పరిశీలిస్తుంది. ఇది చదివితే మీరు కింది విషయాలను తెలుసుకోగలుగుతారు.

- సమన్వయం అంటే?
- వ్యవస్థలో దాని ప్రాధాన్యత,
- సమన్వయంలో రకాలు, సమన్వయ సాధనాలు.

BRAOU

## 12.1 పరిచయం

ఒక వ్యక్తి గాని, విభాగం కాని వ్యవస్థ పనంతా చేయలేదని ముందు భాగంలో తెలుసుకున్నాం. అందువల్ల ప్రతి వ్యవస్థలో వ్యక్తుల మధ్య విభాగాల మధ్య పనివిభజన జరుగుతుంది. ప్రభుత్వ వ్యవస్థలో ఒక పని ప్రభుత్వ శాఖలు, ఉపశాఖల ద్వారా జరుగుతుంది. ప్రత్యేకీకరణ సాధించాలంటే వ్యక్తుల మధ్య, శాఖలమధ్య పనివిభజన అవసరం. పనివిభజన వ్యక్తుల మధ్య, ఉపశాఖలమధ్య సత్సంబంధాలను తెలియపరుస్తుంది. సత్సంబంధాలను సాధించడాన్నే సమన్వయం అంటారు. పాలన ఒక సమిష్టి కార్యక్రమం. ప్రతి సమిష్టి కార్యక్రమానికి సమన్వయం అవసరమౌతుంది.

## 12.2 అర్థ వివరణ, నిర్వచనాలు

సమన్వయానికి రెండర్థాలున్నాయి. మొదటిది అనుకూలార్థం. రెండవది ప్రతికూలార్థం. అనుకూలార్థం ప్రకారం సమన్వయం అంటే వ్యవస్థలో ఉద్యోగులు విభాగాలు పరస్పర సహకారంతో కలిసికట్టుగా పనిచేసేట్టు చూడటం. ప్రతికూలార్థంలో సమన్వయమంటే వ్యవస్థలోని వ్యక్తుల మధ్య, విభాగాల మధ్య పనిచేసేటప్పుడు, ఘర్షణ, అతివ్యాప్తి, అసంగతత్వం, రాపిడి లేకుండా చూడటం.

మొత్తంమీద చెప్పాలంటే సమన్వయ ఉద్దేశ్యం వ్యవస్థలోని వ్యక్తులు, భాగాలు వ్యవస్థ లక్ష్య సాధన కోసం ఒకరితో ఒకరు కలిసి పనిచేయటం. అంతేకాని, ఒకరికొకరు వ్యతిరేకంగా పనిచేయటం కాదు.

ఇప్పుడు మనం సమన్వయానికి చెందిన కొన్ని నిర్వచనాలు తెలుసుకుందాం. న్యూమన్ అనే పాలనా శాస్త్రవేత్త ప్రకారం సమన్వయమంటే, "కృషినంత సమపద్ధతిలో మేళవించి, సరైన సమయానికి అవసరమైన ధనం, సమయం, మార్గదర్శకత్వం చూపి చేరవలసిన గమ్యాన్ని చేరడానికి అవిరుద్ధ, ఏకరూప కృషి జరిగేట్టు చూడటం. టెర్రి అనే రచయిత ప్రకారం "భాగాలను ఒకదానితో ఒకటి సర్దుబాటు చేయటాన్ని, సకాలంలో భాగాలు కదలడాన్ని, వాటిని పనిచేయించడాన్ని, తద్వారా ప్రతి భాగం తనవంతు పనిచేసి మొత్తాన్ని సాధించే కృషి"నే సమన్వయమంటాడు.

వైట్ ఉద్దేశ్యంలో సమన్వయమంటే "వివిధ భాగాల మధ్య సరైన సర్దుబాటు చేసి ప్రతి భాగం సరైన సమయానికి విధులను నిర్వహించేట్టుగా చేసి, గమ్యం చేరడానికి పాటుపడేట్టుచేయడం."

చార్లెస్ వర్త్ అభిప్రాయం ప్రకారం సమన్వయం అంటే "వివిధ భాగాలను ఒక మొత్తానికి ఏకీకరించి వ్యవస్థ లక్ష్యాలని సాధించడం."

సెక్లర్ హడ్‌సన్ అనే రచయిత్రి సమన్వయానికి సంభందించి సులభమైన నిర్వచనమిచ్చింది. ఆమె ప్రకారం సమన్వయం అంటే, "పనిలో వివిధ భాగాలను ఒకటితో మరొకటి పరస్పరం జోడించుట." మూనీ ప్రకారం సమన్వయం "వ్యవస్థ ప్రథమ నియమం, మిగిలిన నియమాలన్ని దానికి సంబంధించి, దాని ద్వారానే అమలుజరుగుతాయి."

కాబట్టి, వ్యవస్థ లక్ష్యసాధనకు ఒక భాగం యింకొక భాగంతో, ఒక వ్యక్తి యింకొక వ్యక్తితో, ఒక వ్యవస్థ యింకొక వ్యవస్థతో సామరస్యంతో ఘర్షణలు, ప్రతికూలత లేకుండా పని చేయడాన్ని సమన్వయం అని చెప్పొచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. సమన్వయం అంటే ఏమిటో వివరించండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 12.3 సమన్వయానికి, సహకారానికి మధ్య భేదం

సమన్వయం, సహకారం రెండూ ఒకటి కావు. సమన్వయం అంటే " కృషి మేళవింపు", సహకారం అంటే "ఒక వ్యక్తి, యింకొక వ్యక్తితో లేక వ్యక్తులతో సమిష్టి లక్ష్యసాధన కోసం జరిపే సమిష్టి చర్య". సమన్వయం లేకుండా సహకారం ఉండవచ్చు. అలాగే సహకారం లేకుండా కూడా సమన్వయం ఉండవచ్చు. ఒకడు తన పని చేసుకొని యితరులకు వారిపని చేసుకోవటంలో సహాయపడొచ్చు. ఇది సహకారం. సమన్వయ అంటే ఒకడు తనపని చేయడమేకాక అతని పని మరొకరి పనికి అడ్డుపడకుండా, మరొకని పనిని రద్దుకాకుండా చూడటం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి — అభ్యాసం 2**

1. సమన్వయానికి, సహకారానికి మధ్య గల ప్రధాన భేదం ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

BRAOU

.....................................................................................................

.....................................................................................................

## 12.4 సమన్వయం ప్రాధాన్యత

1. ఒక వ్యవస్థ పనిచేయుటంలో తలెత్తే పరస్పర వైరుద్ధ్యాలను అరికట్టడానికి సమన్వయం అవసరమౌతుంది. అటువంటి వైరుద్ధ్యాలు కొన్ని కారణాల వలన ఉత్పన్నమౌతాయి. అవి:
   (అ) ఒకరు చేసే పని యింకొకరికి తెలియకపోవడం వల్ల చేసిన పనే తిరిగి చేయొచ్చు. లేదా పరస్పర విరుద్ధమైన నిర్ణయం చేయవచ్చు.
   (ఆ) తమ పనే ముఖ్యమనే భావన గల వ్యక్తులు యితరుల పనిని ఖాతరు చేయకుండా వారు చేసే పనిలోనికి నిమగ్నమౌతారు. అటువంటి వారు తమ పని మొత్తం పనిలో ఒక భాగంగా గుర్తించరు.
   (ఇ) అధికార దాహంగల వ్యక్తులు, యూనిట్‌లు యితరుల పనిలో లేక వ్యవస్థలో జోక్యంచేసుకోవడానికి పరిధిని విస్తరించడానికి ప్రయత్నించడం.

2. ఇది ప్రత్యేకీకరణ కోరుతున్న, దానికి ప్రాముఖ్యత నిస్తున్న యుగం అని ముందు భాగంలో తెలుసుకున్నాం. వివిధ నిపుణులు వివిధ పనులు చేస్తుంటారు. వీరు తమ పనికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, సంకుచిత ధోరణిని అలవరచుకొని, మొత్తాన్ని మరచి తమ భాగం పనే ముఖ్యమని భావిస్తారు. వారు చేసే పని మొత్తం పనిలో ఒక భాగంగా గుర్తించరు. అటువంటి ధోరణులను అరికట్టడంలో సమన్వయం అవసరమౌతుంది.

3. శ్రేయోరాజ్య స్థాపన లక్ష్యంగా ప్రభుత్వ కార్యక్రమాలు రోజురోజుకు విస్తరిస్తున్నాయి. ఇలా పెరుగుతున్న కార్యక్రమాలకోసం క్రొత్త క్రొత్త వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాల్సుంటుంది. వ్యవస్థలు పెరుగుతున్న కొద్ది, సమన్వయం సాధించవలసిన అవసరం పెరుగుతుంది.

4. క్రొత్తగా ఏర్పాటుచేయబడ్డ వ్యవస్థలో లేక క్రొత్తగా ఏవైన శాఖలు ఏర్పాటైనప్పుడు సమన్వయం అవసరమవుతుంది. బాపట్ అనే రచయిత సమన్వయ ప్రాధాన్యతను ఈక్రింది విధంగా సంక్షిప్తంగా వివరించాడు. అతని ప్రకారం.
   (అ) సంబంధిత వ్యక్తులు భిన్న మార్గాలలో నడవకుండా చూడడానికి,
   (ఆ) ఒకరి పనిలో మరొకరు జోక్యం కల్పించుకోవడాన్ని అరికట్టడానికి,
   (ఇ) కలసికట్టుగా పనిచేయుడానికి,
   (ఈ) సరైన మనుషులు, సరైన వస్తువులు, సరైన పరిమాణంలో, సరైన సమయంలో, సరైన స్థలంలో లభించేటట్టు చూడడానికి సమన్వయం అవసరమౌతుంది.

### 12.4.1 సమన్వయ రకాలు

సమన్వయంలో రెండు రకాలున్నాయి. అందులో మొదటిది అంతర్గత లేక పనికి సంబందించినది. రెండోది బహిర్గత లేక వ్యవస్థాపరమైనది.

అంతర్గత సమన్వయం ఒక వ్యవస్థలో పనిచేసే వ్యక్తుల కార్యకలాపాలకు సంబందించినది. బహిర్గత సమన్వయం ఒక వ్యవస్థలోని వివిధ భాగాలకు సంబందించినది. అంతర్గత, బహిర్గత సమన్వయం దిగంత సమంగా, నిలువుగా జరుగుతుంది. ఒక సెక్షన్‌కు యింకొక సెక్షన్‌కు మధ్య, ఒక శాఖకు యింకొక శాఖకు మధ్య, ఒక ఉప శాఖకు యింకొక ఉపశాఖకు మధ్య జరిగే సమన్వయాన్ని దిగంతసమ సమన్వయం అంటారు.

BRAOU

ఒక అధికారి అతని ఆధీనోద్యోగి మధ్య, ఒక అధికారి అతని పైఅధికారి మధ్య, ఒక శాఖకు దాని ఉపవిభాగానికి మధ్య జరిగే సమన్వయాన్ని నిలువు సమన్వయం అంటారు.

## 12.4.2 సమన్వయ సాధనాలు

సమన్వయం రెండు విధాలుగా సాధించవచ్చు. మొదటిది తనంతటతానే (automatic) సాధించే పద్ధతి. రెండవది ఆలోచనా పూర్వక (deliberative) పద్ధతి. ఈ రెండిటి గురించి కొంచెం తెలుసుకుందాం.

**(అ) తనంతటతానే సాధించే పద్ధతి :** వ్యవస్థలోని ఉన్నతాధికారికి వ్యవస్థలో జరుగుతున్న కార్యకలాపాలన్నింటిని తెలుసుకొని, ఒకదానితో యింకొకటి అర్థవంతమైన విధంగా జోడించే బాధ్యతను అప్పగించినట్టయితే సమన్వయం దానంతట అదే సాధ్యమౌతుంది. కాని, యిటువంటి సమన్వయం చిన్న చిన్న వ్యవస్థల్లోనే చూస్తాం. అటువంటి వ్యవస్థల్లో వ్యవస్థాధిపతికి ప్రతివ్యక్తి, ప్రతివస్తువు గుర్తుంటుంది. కాబట్టి అటువంటి వ్యవస్థల్లో ఈ రకమైన సమన్వయం కూడా సాధ్యమవుతుంది. అలాగే చిన్న వ్యవస్థల్లో ఉన్నతాధికారులు ప్రతి ఉద్యోగికి తెలుస్తారు. పనులు అందులో ఎదురయ్యే సమస్యల గురించి తెలుసుకోవడం కోసం తరచుగా సమావేశాలు జరుపుతారు. కాబట్టి సమన్వయంకోసం చేసే కృషి కష్టసాధ్యం కాదు.

తనంతట తానే సమన్వయం సాధించడం పెద్ద వ్యవస్థల్లో సాధ్యపడదు. ఎందుకంటే, పెద్ద వ్యవస్థల్లో ఒకరు మరొకరిని, ఒకరి కార్యకలాపాలని మరొకరు తెలుసుకొనుట సాధ్యపడదు. అటువంటి సందర్భాలలో సమన్వయాన్ని సాధించే పద్ధతిని ఆలోచించి రూపుదిద్దుకోవాలి.

**(ఆ) ఆలోచనపూర్వక సమన్వయం:** ఈ రకమైన సమన్వయం రెండు పద్ధతుల్లో సాధించవచ్చు. ఇందులో మొదటిది దండనాధికారం రెండోది స్వచ్ఛంద పద్ధతి

**దండనాధికార పద్ధతి:** దండనాధికారం ద్వారా ఉద్యోగులకు ఆజ్ఞలిచ్చి, పనులు చేయించి సమన్వయం సాధించవచ్చు. అటువంటి ఆజ్ఞలను తిరస్కరించిన వ్యక్తులమీద లేక విభాగం మీద క్రమశిక్షణ చర్య తీసుకోవచ్చు. కాని, వ్యవస్థల్లో అటువంటి ఉదాహరణలు అరుదుగా ఉంటాయి. వాటిని వాడడం కూడా తక్కువ.

**స్వచ్ఛంద సమన్వయం:** స్వచ్ఛంద సమన్వయం సాధించడానికి కొన్ని పద్ధతులు అవలంభిస్తారు అవి:

1. వ్యవస్థీకరణ ఏర్పాటులోనే సమన్వయ సాధనకు వీలుకల్పించడం. అంటే ఎవరు ఏ అధికారాలను చెలాయించాలో, వారి బాధ్యతలు ఏమిటో, వారి మధ్య సంబంధాలు ఎలా ఉండాలో బాగా ఆలోచించి, ఒక పద్ధతి ప్రకారం నడిస్తే సంఘర్షణలకు తావుండదు.
2. ఉద్యోగులందరిలో సంస్థాద్యేయం కలిగిస్తే, సమన్వయం దానంతట అదే సాధ్యమవుతుంది.
3. ఉద్యోగుల మధ్య తరచుగా సమావేశాలు జరపటం వల్ల సమన్వయం సాధించటం. అటువంటి సమావేశాల్లో సమస్యలను చర్చించి, పరిష్కారమార్గాలు అన్వేషించి, సంఘర్షణలను తొలగించి, సమన్వయం సాధించడం జరుగుతుంది. దాన్ని సాధించడానికి సమన్వయ సంఘాలను, సమన్వయాధికారులను నియమించుట కూడా మామూలుగా చూస్తుంటాము. రాష్ట్ర ముఖ్యమంత్రులు, రాష్ట్ర గవర్నరులు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రుల, వ్యవసాయశాఖ మంత్రుల సమావేశాలు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. ఈ సమావేశాల ఉద్దేశ్యం ప్రభుత్వ కార్యకలాపాలను సమన్వయ పరచడమే.
4. పరస్పర సంప్రదింపుల ద్వారా, వ్యక్తులకు విషయాలని తెలియవరుచుట ద్వారా, సంబంధిత వ్యక్తుల నుంచి స్పష్టపరుచుకోవడం ద్వారా సంఘర్షణలను, దుబారాను అరికట్టవచ్చు. ఉదాహరణకు ఆర్థిక సంబంధమైన విషయాలను ఆర్థిక శాఖతో సంప్రదించి స్పష్టపరచుకుంటేనే బావుంటుంది.
5. ప్రణాళికరచన సమన్వయం సాధించుటకు ఉపయోగించే మరోపద్ధతి. ప్రణాళికల అమలులో ఎంతో మానవశక్తి, సంపద, వస్తువులు ఉపయోగించబడతాయి. వీటన్నింటిని సరైన మార్గాల ద్వారా ఉపయోగం జరిగితేనే వ్యవస్థల లక్ష్యాలు సాధింపవీలౌతుంది.

BRAOU

6. పాలనా పద్ధతులను సరైన పద్ధతిలో ప్రమాణీకరించుట ద్వారా కూడా సమన్వయం సాధించవచ్చు. ప్రమాణీకరింపబడిన పాలనాపద్ధతులున్న వ్యవస్థలలో ప్రతి ఉద్యోగి ఒక నిర్ణీత పరిస్థితుల్లో ఒకే విధంగా పనిచేస్తాడు. నియమాలు, నిబంధనలు వీటికి ఉదాహరణ.

7. అంతర్‌శాఖీయ సమావేశాలు, సమన్వయకర్తల మధ్య సమావేశాలు, స్టాఫ్ ఏజన్సీల ద్వారా సమన్వయం సాధింపబడుతుంది.

8. క్రమానుగత శ్రేణి నియమం ద్వారా కూడా సమన్వయం సాధింపబడుతుంది. దీని ద్వారా ఉద్యోగుల మధ్య సరైన సంబంధం ఏర్పర్చి, పరస్పర విరుద్ధ చర్యలకు పాల్పడకుండా నిరోధించవచ్చు.

9. వ్యవస్థకు సంబంధించిన కార్యకలాపాలను కేంద్రీకరించడం ద్వారా కూడా సమన్వయం సాధించవచ్చు. భారతదేశంలో ఉద్యోగుల భర్తీ, తదితరవిషయాలలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్, గణాంకశాఖ విషయంలో కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ తదితర ఏజెన్సీలు తమ తమ శాఖలలో సమన్వయం సాధించడంలో నిమగ్నమై ఉన్నారు.

ఇంతవరకు చెప్పుకున్న పద్ధతులను లాంఛనప్రాయమైన పద్ధతులుగా పిలుస్తారు. లాంఛనప్రాయం కాని పద్ధతులను కూడా ఉపయోగించి సమన్వయం సాధించబడుతుంది. వ్యక్తిగత సంబంధాలు, విందులు, వినోదాలు వగైరాలు ఇందుకు ఉదాహరణలు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి--అభ్యాసం 3**

1. సమన్వయంలోని రకాలను సూచించండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

2. సమన్వయాన్ని ఎలాసాధించవచ్చు.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 12.5 సమన్వయ సాధనలో అడ్డంకులు

సమన్వయం సాధించుటకుపయోగపడే పద్ధతులు ఎన్నో ఉన్నా సమన్వయం సాధించడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. లూథర్ గల్లిక్ అనే రచయిత వాటిని కింది విధంగా పేర్కొన్నాడు. అవి:

1 భవిష్యత్తులో మానవుల ప్రవర్తనను నిర్ణయించడంలో గల అనిశ్చిత, పరిస్థితి,

2 నాయకులకు సరైన విషయ పరిజ్ఞానమూ, అనుభవమూ, తెలివితేటలూ కొరవడటం, ఇవి కాకుండా పరస్పర విరుద్ధ లక్ష్యాలు, ఆలోచనలు గందరగోళ పరిస్థితి,

3 పాలనా నిపుణత, పద్ధతులు కొరవడడం,

4 మానవులకు వారి జీవితానికి సంబంధించినంత వరకు సంపూర్ణమైన జ్ఞానం లోపించడం,

5 కొత్త ఆలోచనలు, కార్యక్రమాలు రూపొందించడంలో నవీన పద్ధతుల కొరత. సెక్లర్ హడ్సన్ అనే రచయిత్రికూడా కొన్ని ఇబ్బందులను పేర్కొంది. అవి:



BRAOU

1. వ్యవస్థ పరిమాణం, క్లిష్టత,

2. వ్యక్తిత్వాలు, రాజకీయ కారణాలు,

3. పాలనకు సంబంధించినంత వరకు తెలివితేటలు,విషయపరిజ్ఞానము లేని నాయకులు, అంతర్జాతీయ అవధులందుకోవడానికి ప్రయత్నిస్తున్న పాలన.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4**

1. సమన్వయ సాధనలోని ప్రధాన అడ్డంకులను సూచించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 12.6 సారాంశం

ఏ వ్యవస్థలోనైన చాలామంది వ్యక్తులు ఆ వ్యవస్థ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తారు. అటువంటి పరిస్థితుల్లో ఒకరు చేసే పని మరొకరికి తెలియకపోవడం, అధికార దాహం వల్ల, పెరుగుతున్న పనివిభజన వల్ల, అధికమవుతున్న ప్రత్యేకీకరణ వల్ల సంఘర్షణలు తలెత్తడం మామూలే. అందుకని వ్యక్తుల, భాగాల కార్యక్రమాల సమన్వయం అవసరం. సమన్వయం అంటే సంఘర్షణలు తొలగించడం, సమూహ కృషిని సాధించడం. సమన్వయం పరస్పర సంప్రదింపుల ద్వారా, అంగీకారం ద్వారా, సరిపుచ్చుకునే ధోరణినవలంబించుట ద్వారా సాధించవచ్చు. సమావేశాలు, ప్రణాళిక, పద్దతుల ప్రమాణీకరణం, అంతర్ శాఖీయ సమావేశాలు, క్రమానుగత శ్రేణి, కేంద్రీకృత కార్యక్రమాలు మున్నగునవి సమన్వయం సాధించుటకుపయోగించే ముఖ్య పద్దతులు. వ్యక్తులు, యూనిట్లు తమ తమ పాత్రలను సరిగ్గా అర్థంచేసుకోవటం ద్వారా కూడా సమన్వయం సాధించవచ్చు. నిరంతర నిఘా, సరైన సమయంలో తీసుకొనే లేదా సరిదిద్దే చర్యల ద్వారా కూడా సంఘర్షణలు జరగకుండా చేసి, పాలన సాఫీగా జరిగేట్టు చూడవచ్చు. ఏదిఏమైన సమన్వయం సాధించే ప్రయత్నంలో కొన్ని ఇబ్బందులు లేకపోలేదు. అవి భవిష్యత్ నిర్ణయంలో అనిశ్చిత, విషయ పరిజ్ఞాన లోపం, నిపుణతలోని లోపం, సరైన పద్ధతుల లోపం వగైరా.

B R A O U

## 12.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

**అభ్యాసం 1**

1. వ్యవస్థలోని వ్యక్తుల మధ్య, విభాగాల మధ్య పనిచేసేటప్పుడు ఘర్షణ, అతివ్యాప్తి, అసంగ తత్వం రాకుండా చేసి వ్యవస్థ లక్ష్యాలను సాధించేటట్లు చేసే ప్రయత్నమే సమన్వయం అంటారు.

**అభ్యాసం 2**

1. ఒకరు తన పని చేసుకుంటూ ఇతరులకు సహాయపడటం సహకారమైతే, ఒకరు తన పని తాను చేసుకుంటూ ఇతరుల పనికి అడ్డు తగులకుండా చూడటం సమన్వయం. సమన్వయం అంటే కృషి మేళవింపు

**అభ్యాసం 3**

1. సమన్వయం రెండు రకాలు (అ) అంతర్గత సమన్వయం, (ఆ)బహిర్గత సమన్వయం.

2. సమన్వయాన్ని రెండు రకాలుగా సాధించవచ్చు. అవి: ఒకటి వ్యవస్థలోని ఉన్నతాధికారి వ్యవస్థ కార్యకలాపాలను తెలుసుకోవాలనే కోరికతో తనంతటతానే చేసే సమన్వయం (automatic co-ordination) ద్వారా, రెండవది, ఆలోచనాపూర్వక సమన్వయం. (deliberative co-ordination) ద్వారా. ఇది రెండు పద్ధతుల ద్వారా సాధించబడుతుంది. అవి : స్వచ్ఛంద సమన్వయం, దండనాధికారం.

అభ్యాసం 4

1. జవాబు కోసం 12.5 చూడండి.

## 12.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. క్రింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. సమన్వయం అనగానేమి? దాని లాభ, నష్టాలను తెలుపుము.
2. సమన్వయాన్ని సాధించు పద్ధతులను పేర్కొనుము.
3. సమన్వయ రకాలను తెలుపుము.

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. వ్యవస్థలలో సంఘర్షణలు ఎందుకు తలెత్తుతాయి?
2. సమన్వయానికి, సహకారానికి మధ్య గల తారతమ్యాన్ని వివరించండి.
3. దిగంత సమన్వయం అంటే ఏమిటి?
4. స్వచ్ఛంద సమన్వయం అంటే ఏమిటి?
5. సమన్వయ నిర్వచనాలనిమ్ము.

## 12.9 సంప్రదింపు గ్రంథాలు


Avasthi & Maheswari : Public Administration, Laxminarayan Agarwal, Agra, 1984.

M.P. Sharma & Sadhana : Public Administration: Theory and Practice, Kitab Mahal, Allahabad, 1988.


రచయిత : పి. నరసయ్య

B R A O U

3. స్వాధీన వినిమాయక సంఘాల లక్షణాలు ఎట్టివి

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 16.4 స్టాఫ్ ఏజెన్సీ

ఆధునిక కాలంలో, ప్రభుత్వ వ్యవస్థల ముఖ్యకార్యనిర్వాహకులు - ప్రధాన మంత్రి, రాష్ట్రముఖ్య మంత్రి లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ - అసంఖ్యాకమైన విధుల నిర్వహణలో సతమతమౌతున్నారు. వీరు తరచుగా ఎదుర్కొనే బహుముఖ సమస్యలకు పరిష్కారాన్ని వెదకడానికి తగిన సమయం, అవకాశం దొరుకక పోవచ్చు. సమస్యకు తగిన నిర్ణయం తీసుకోవాలంటే, దానిని లోతుగా పరిశీలించి, ప్రత్యామ్నాయ మార్గాలను, వాటి ఫలితాలను అంచనా వేయగలగాలి. ఎవరి సహాయం లేకుండ ముఖ్యకార్యనిర్వాహకుడు ఒక్కడే ఇవన్నీ నిర్వహించలేడు. అందుకే ప్రత్యేక స్టాఫ్ అవసరం ఏర్పడింది. స్టాఫ్ ఏజన్సీల ఆవశ్యకత గురించి హెన్రీ ఫేయల్ ఈవిధంగా చెప్పాడు "పెద్ద సంస్థలలో సంస్థ అధిపతికి తగిన సమయం దొరకనందున వ్యూహరచన సామర్ధ్యం ఉన్న కొంతమంది వ్యక్తులపై ఆధారపడకతప్పదు. అందుకే స్టాఫ్ ఏజన్సీ సంస్థ అధికారికి తన విధి నిర్వహణలో దోహదం చేయడానికి సహాయకారిగానూ, అతని వ్యక్తిత్వాన్ని విస్తరింపజేసేదిగానూ చెప్పవచ్చు." ఒక్కోసారి లైన్ అధికారులకు ఈ స్టాఫ్ పనులు ఎందుకు అప్పగించరనే ప్రశ్న ఉదయిస్తుంది. దీనికి సమాధానం చాలా సులభం. చాలా సార్లు లైన్ అధికారులు పరిష్కారానికై సమస్యలను ముఖ్యకార్య నిర్వాహకుని ముందుంచుతారు. అయితే వారికి కూడా ఏదో ఒక ప్రత్యేక మార్గం పట్ల ఆశక్తి ఉండవచ్చు. అంతేకాక, వారికి కేవలం వారి శాఖలకు సంబంధించిన జ్ఞానం మాత్రమే ఉంటుంది. సాధారణ విధానాలపై వీరికి తగిన జ్ఞానం ఉండకపోవచ్చు. వారి నిర్ణయం ప్రభావం ఇతర లైన్ ఏజన్సీలపై ఎలా ఉంటుందో వారికి సాధారణంగా తెలిసిఉండదు. ఉదాహరణకు ఒక లైన్ అధికారికి తన శాఖలోనే ఉద్యోగులు ఏదో ఒక సమస్యపై ఆందోళనకి దిగవచ్చు. ఆసమస్యను ఆయనకేగనుగ వదిలేస్తే ఆ ఉద్యమాన్ని నిషేదించడమో లేదా, కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా పరిష్కరించాలని చూడవచ్చు. కాని, అది అంత సులభమైన పరిష్కారంకాదు. ఆ పరిష్కారం వల్ల కలగబోయే రాజకీయ న్యాయపరిస్థితులను తెలుసుకోవాలనీ, దానికి తగిన సలహాదారులు కావాలనీ ముఖ్యకార్యనిర్వాహకుడు ఆశిస్తాడు. కొన్నిసార్లు తగిన పరిశోధన జరిపిన తరువాతే విధాన నిర్ణయాలు చేయవలసిఉంటుంది. దీనికితోడు, రోజూవారి పాలనలో నిమగ్నమైన లైన్ ఏజన్సీకి ఆలోచించి సలహాలిచ్చే సమయంగాని అలాంటి శిక్షణ అవకాశం గాని ఉండదు. అందుకే పెద్ద పెద్ద ప్రభుత్వ సంస్థలలో ప్రత్యేక స్టాఫ్ ఏజన్సీలు ఉండవలసిన అవసరం ఉన్నది.

### 16.4.1 స్టాఫ్ ఏజెన్సీల ప్రాముఖ్యం

ముఖ్య కార్యనిర్వహకుని వ్యక్తిత్వపు విస్తరణే 'స్టాఫ్' గా ఇంతకు ముందు పేర్కొనడం జరిగింది. స్టాఫ్, ముఖ్య కార్యనిర్వహకునికి విధి నిర్వహణలో అవసరమైన సలహా, సహాయాలను అందించడానికి ఏర్పరచబడింది. ఇవి పరిశోధన, నిశిత పరిశీలన, ప్రణాళికా బద్దంగా సమస్యలను అధ్యనం చేయడం ద్వారా సరైన పరిష్కారాలను సూచిస్తుంది. స్టాఫ్ ఏజన్సీల ముఖ్య లక్షణాలు: ఒకటి అవి ఆజ్ఞారేఖ (line of order)లో లేవు. దానికి బయటఉంటూ ముఖ్య కార్యనిర్వాహకునికి అనుబంధంగా పనిచేస్తాయి. రెండు ఇవి కార్యనిర్వహకులు ఉద్దేశించిన సంస్థలు కావు. ఇవి వ్యవస్థ లక్ష్యాలకోసమై ప్రత్యక్షంగా నిర్వహించడం లేదు. మూడు, ఇవి ఆజ్ఞలను జారీచేయలేవు. నాలుగు, ఇవి పైకి కనిపించకుండ ప్రచ్ఛన్నంగా పనిచేస్తాయి. చివరిగా, వీటి పని సలహారూపకమైనవే. ఇవి ప్రణాళికల రూపొందిస్తాయి, సలహాలిస్తాయి, సూచనలిస్తాయి, సహాయపడతాయి. వీటి విధి పరోక్షంగా ఉన్నప్పటికి వాటి పాత్ర చాలా ముఖ్యమైంది. ముఖ్యకార్యనిర్వహకుని సామర్ధ్యం అతని స్టాఫ్ ఏజన్సీ సామర్ధ్యం, ఉత్పత్తులపై

ఆధారపడి ఉంటుంది. అందుకే, స్టాఫ్ అధికారులు చాలా తెలివిగలవారై ఒక సమస్యను పాలన అవసరాల దృష్టితో పరిశీలించగల శక్తిగలవారై ఉండాలి. వారు ఊహాత్మక ప్రపంచంలో జీవించే పూర్తి ఆదర్శవాదులుగా కూడా ఉండరాదు. యదార్థ దృష్టిని కలిగివుండాలి. వారు పేరు సంపాదించడం కోసం కాకుండా చాలా కష్టపడి పనిచేసినవారై ఉండాలి.

### 16.4.2 విధులు

పిఫ్నర్ అనే పాలనా తత్త్వవేత్త దృష్టిలో స్టాఫ్ ఏజన్సీలు దిగువ విధులను నిర్వహిస్తాయి.

1. సలహాలివ్వడం (ముఖ్య కార్యనిర్వాహకునికి, లైన్ విభాగాలకు), బోధనావిధులను నిర్వహిస్తాయి,
2. ప్రణాళికా రచన ద్వారా కాకుండా మానవ సంబంధాల ద్వారా కూడా సమన్వయాన్ని సాధించడం (వ్యక్తిగత సంబంధాలను పెంచుకొని వ్యవస్థా నిర్ణయాలపట్ల, వ్యక్తుల మధ్య విభేధాలు లేకుండా చేయడం),
3. నిజనిర్ధారణ, పరిశోధన,
4. ప్రణాళిక రచన,
5. ఇతర సంస్థలు, వ్యక్తులతో సంబంధాలు నెలకొల్పడం, మధ్యవర్తిత్వం వహించడం,
6. లైన్ ఏజన్సీలతో పనిచేస్తూ వారి అధికారానికి భంగం కలుగకుండా వారికి సహాయపడడం,
7. ఒక్కొక్కసారి నిర్ణీత పనికి లోబడి లైన్ అధికారులు దత్తం చేసిన అధికారాలను నిర్వహించడం.

ఎల్.డి.వైట్ ప్రకారం సమస్యల గురించి ముందుచూపుతో ఆలోచించడంలోనూ కార్యక్రమాలను రూపొందించటంలోనూ, తగిన సమాచారాన్ని అందిస్తూ, విధి నిర్వహణలో ముఖ్య కార్యనిర్వాహకునికి సహాయపడటమే స్టాఫ్ ఏజన్సీల ముఖ్య విధి. అంతేకాక, ముఖ్యనిర్వాహణాధికారి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా స్టాఫ్ ఏజన్సీ జాగ్రత్తపడాలి. అధీనోద్యోగులు కార్యనిర్వాహణాధికారి నిర్దేశనలకు, నిర్ణయించబడిన సంస్థా విధానాలకు అనుకూలంగా పని చేసేలా చూడాలి.

మూనీ దృష్టిలో స్టాఫ్ ఏజెన్సీమూడు విధాలుగా పనిచేస్తుంది. అవి: 1. సమాచారాన్ని అందించడం, 2 సలహా లివ్వడం, 3. పర్యవేక్షణ జరపడం. మొదటి విధి ప్రకారం ముఖ్య కార్యనిర్వాహకుడు నిర్ణయాలు తీసుకోవటానికి కావలసిన సమాచారాన్ని సేకరించాలి. అలా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి, అనువైన రీతిలో క్లుప్తంగా అందించాలి. ఉదాహరణకు భారతప్రభుత్వానికి ఏ కమిటీ లేదా కమీషన్ తన నివేదికను సమర్పించినప్పుడు కాబినేట్ సచివాలయం దానిని విశ్లేషించి, అందులోని సారాంశాన్ని కాబినెట్‌కు సమర్పిస్తుంది. స్టాఫ్ ఏజన్సీ ముఖ్య కార్యనిర్వాహకుని ప్రత్యామ్నాయాలను సూచిస్తూనే ఏ నిర్ణయం సరైనదో కూడా సూచిస్తుంది. అట్టి సలహాలను త్రోసిపుచ్చాలంటే ముఖ్య కార్యనిర్వాహకుడు చాలా ఆలోచించవలసివుంటుంది. ఇక పర్యవేక్షణ విధిలో ముఖ్యకార్యనిర్వాహకుడు తీసుకున్న నిర్ణయాలు లైన్ ఏజన్సీకి చేరి అవి సరిగా అమలుజరుపబడుతున్నాయా లేదా చూడటం స్టాఫ్ ఏజన్సీ విధి.

### 16.4.3 రకాలు

పిఫ్నర్ ప్రకారం, స్టాఫ్ ఏజెన్సీలు మూడు రకాలు. అవి: సాధారణ స్టాఫ్, సాంకేతిక స్టాఫ్, సహాయక (auxiliary) స్టాఫ్. వీటిని గూర్చి కొంత వివరంగా తెలుసుకుందాం.

#### (అ) సాధారణ స్టాఫ్ (General Staff)

సాధారణ స్టాఫ్ అవసరమైన సమాచార సేకరణలోనూ, దానికి తగిన రూపం ఇవ్వడంలోనూ, అనేక సమస్యలలో ముఖ్యమైనవాటిని గుర్తించడంలోనూ, పరిశోధన, సలహా వంటి విషయాలలోనూ ముఖ్యకార్యనిర్వాహకునికి సహాయపడుతుంది. దీనికి క్యాబినెట్ సచివాలయాన్ని మంచి ఉదాహరణగా చెప్పవచ్చు.

BRAOU

### (ఆ) సాంకేతిక స్టాఫ్ (Technical Staff)

సాంకేతిక స్టాఫ్‌లో ప్రత్యేక విషయాలలో నైపుణ్యంగల డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రజ్ఞుల వంటి వారు ఉంటారు. వీరు సాంకేతిక విషయాలలో ముఖ్య కార్యనిర్వాహకునికి సలహానివ్వడమేకాకుండా కొన్ని సార్లు లైన్ ఏజన్సీలోని సాంకేతిక సిబ్బంది పనిని పర్యవేక్షణ కూడా చేస్తారు. సాంకేతిక స్టాఫ్‌కు ఉదాహరణగా కేంద్ర నీరు, విద్యుచ్ఛక్తి సంఘం (Central Water and Power Commission), రక్షణ మంత్రికి శాస్త్రీయసలహాదారు (Scientific Adviser to Defence Minister) లను చెప్పవచ్చును.

### (ఇ) సహాయక స్టాఫ్ (Auxiliary Staff)

సహాయక స్టాఫ్ వివిధ లైన్ ఏజన్సీలకు అవసరమైన సాధారణ పనులను నిర్వహిస్తుంది. సమర్థత, పొదుపు ప్రత్యేకీకరణను దృష్టిలో ఉంచుకొని కొన్ని పనులను ప్రత్యేక సహాయక సంస్థలకు అప్పగించడం జరుగుతుంది. ఉదాహరణకి కేంద్ర ప్రజాపనుల శాఖ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లైస్ అండ్ డిస్‌పోసల్స్, ముద్రణ స్టేషనరీ కొనుగోలు నిల్వల డైరెక్టర్ మొదలైనవి. సహాయక సంస్థలు స్టాఫ్ ఏజన్సీలలాగ సలహాల నివ్వలేవు. కాబట్టి వీటిని స్టాఫ్ ఏజన్సీలుగా పిలువలేం. అవి సాధారణ సంస్థాగత, కార్యకలాపాలు మాత్రమే. వాటినే సంస్థాగత (institutional) లేదా హౌస్‌కీపింగ్ ఏజన్సీలని కొందరు పిలిస్తే, సహాయక సేవలని మరికొందరు వర్ణించారు. తరచుగా సహాయక సంస్థలకు లైన్ ఏజన్సీల డిమాండులపై పరిశీలనా, నియంత్రణాధికారాలను ఇవ్వడం జరుగుతుంది. అదే స్టాఫ్ ఏజన్సీలు నియంత్రణను నిర్వహించలేవు. అందుకే వీటిని సహాయక సంస్థలు అను వేరే పేరుతో గుర్తించడం జరిగింది. మిలటరీలో వీటిని సేవా సిబ్బంది (Service Staff) అని పిలుస్తారు.

## 16.4.4 భారతదేశంలో స్టాఫ్ ఏజెన్సీలు

మన దేశంలో ఎన్నో స్టాఫ్ ఏజెన్సీలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి: 1. క్యాబినెట్ సచివాలయం, 2. ప్రధానమంత్రి సచివాలయం, 3. ప్రణాళికా సంఘం, 4. రాష్ట్రపతి సచివాలయం, క్యాబినెట్ సచివాలయం, క్యాబినెట్‌కి, దాని కమిటీలకు కావలసిన సేవలను, సహాయాన్ని అందిస్తాయి. ప్రధానమంత్రి సచివాలయం, ప్రధానమంత్రికి నిఘా విభాగము నివేదికలు మొదలుగుకొని పారిశ్రామిక సంస్థల వరకు అన్ని విషయాలలో తగిన సలహాలిస్తుంది. ప్రధాని తన విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో కావలసిన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుంది. ప్రణాళికా సంఘం, పంచవర్ష ప్రణాళికను రూపొందించి, ఎప్పటికప్పుడు దేశ ప్రగతిని పరిశీలిస్తుంది. రాష్ట్రపతి సచివాలయం, రాష్ట్రపతి తన రాజ్యాంగ, ఇతర విధులను నిర్వహించుటలో అవసరమైన సహాయాన్ని అందిస్తుంది.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి- అభ్యాసం 3**

1. స్టాఫ్ ఏజెన్సీ విధులను సంక్షిప్తంగా పరీక్షించండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. స్టాఫ్ ఎజెన్సీ రకాలు ఎన్ని?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

3. స్టాఫ్ ఏజెన్సీ అవసరం ఎట్టిది?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

4. సహాయక ఏజెన్సీల స్వభావం ఎట్టిది?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 16.5 లైన్, స్టాఫ్ ఏజెన్సీల మధ్య తేడా

లైన్, స్టాఫ్ ఏజెన్సీల మధ్య చాలా తేడా వుంది. అదేమంటే 1. లైన్ ఏజెన్సీలు పని నిర్వహణా బాధ్యతగల ఆధీన సంస్థలు. స్టాఫ్ ఏజెన్సీలు ముఖ్యకార్యనిర్వాహకుని మూర్తిమత్వపు విస్తరణగా చెప్పవచ్చు. 2. లైన్ విభాగాలు సంస్థ లక్ష్యాలను ప్రత్యక్షంగా నెరవేరుస్తాయి. స్టాఫ్ విభాగాలు సంస్థ లక్ష్యాల సాధనకు పరోక్షంగా కృషి చేస్తాయి. 3. లైన్ ఏజన్సీలు కార్యనిర్వాహణకు సంబంధించినవి. స్టాఫ్ ఏజన్సీలు సలహాపూర్వకమైనవి మాత్రమే. ఆలివర్ షెల్డన్ అనే శాస్త్రవేత్త అభిప్రాయంలో స్టాఫ్ ఏజన్సీ ఆలోచించే సంస్థ. లైన్ ఏజన్సీ అమలుపరిచే సంస్థ. 4. విధి నిర్వహణకు సంబంధించి లైన్ ఏజన్సీలు ఆజ్ఞలను, నిర్దేశాలను జారీచేయవచ్చు, కాని స్టాఫ్ ఏజన్సీలు ఆజ్ఞలను జారీచేయలేవు. అవి వాటిని ప్రభావితం చేయగలవు మాత్రమే. 5. లైన్ విభాగాలు ముఖ్యంగా క్షేత్రస్థాయి అధికారులు, ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండి, ప్రచారాన్ని పొందుతారు. స్టాఫ్ విభాగాలు ప్రజలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండవు. అవి పరోక్షంగా పనిచేస్తాయి. 6. లైన్ విభాగాలు రకరకాల కార్యక్రమాలను నిర్వహిస్తాయి. అవి నియమ నిబంధనలను అమలు చేస్తాయి, పన్నులు వసూలు చేస్తాయి, విధానాలను అమలు చేస్తాయి, వివిధ రకాల సేవలను అందిస్తాయి. స్టాఫ్ ఏజన్సీలు సమాచారాన్ని అందించేవిగా, సలహాలిచ్చేవిగా, పర్యవేక్షించేవిగా మాత్రమే పనిచేస్తాయి. ఇవి ముఖ్య కార్యనిర్వాహకునికి అతని విధినిర్వహణలో సలహాలిస్తు సహాయపడతాయి. 7. లైన్ ఏజన్సీలను పాలకులకు కీలకమైనవి గానూ, స్టాఫ్ ఏజన్సీలను పరోక్ష స్వభావం కలవిగానూ చెప్పవచ్చు. అందుకే లైన్, స్టాఫ్ ఏజన్సీలను వేరు చేయడాన్ని వ్యవస్థలో ఒక భాగంగా చెప్పవచ్చును.

### 16.5.1 లైన్, స్టాఫ్‌ల అంతర్గత సంబంధాలు

లైన్, స్టాఫ్ ఏజన్సీలను వేరు చేయడాన్ని చాలా మంది విమర్శిస్తారు. వ్యవస్థలోని భాగాలను ఇలా దేనికదే విభజించడం ఆచరణయోగ్యం కాదు. ఆల్‌బెర్ట్ లెపాస్కీ అభిప్రాయం ప్రకారం లైన్, స్టాఫ్ ఏజన్సీలు క్రమానుగతశ్రేణిలోనూ ఒకదాని ఆధీనంలో మరొకటి గానూ పనిచేయడం లేదు. అవి ముఖ్యకార్యనిర్వాహకుని ఆధీనంలో సమాన అధికార రేఖపై పనిచేస్తాయి. పెద్ద పెద్ద ప్రభుత్వ, ఇతర సంస్థలలో మాత్రమే లైన్, స్టాఫ్‌ల మధ్య విభజన స్పష్టంగా ఉంటుంది. చిన్న సంస్థలలో ముఖ్య కార్యనిర్వాహకుడే లైన్, స్టాఫ్ విధులను నిర్వహిస్తాడు. పంచాయితి సమితుల్లోని బ్లాకు అభివృద్ధి అధికారి లైన్, స్టాఫ్ విధులను నిర్వహించవలసి ఉంటుంది. సైమన్ అనే పాలనా శాస్త్రవేత్త దృష్టిలో లైన్, స్టాఫ్‌లను విడదీయడం ఆచరణయోగ్యంకాదు. ఈ రోజుల్లో అధికారాన్ని ఆజ్ఞాపించడంగా కాకుండా ప్రభావితం చేయడంగా మాత్రమే గుర్తించడం జరుగుతుంది. సలహా సంస్థ మాత్రమే అయిన

BRAOU

ప్రణాళిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాలపై ఏవిధంగా తన అధికారాన్ని, ప్రభావాన్ని చూపుతున్నదో మనకు తెలుసుకదా! అందుకే దీనిని తరచు 'సూపర్ క్యాబినెట్' గా వర్ణిస్తారు. ప్రధాన మంత్రి సచివాలయం వంటి కొన్ని స్టాఫ్ ఏజన్సీలను భారత ప్రభుత్వ ఆధీనంలోని ఒక శాఖగా పరిగణించడం జరుగుతుంది. అంతేకాక, లైన్ ఏజన్సీల అధిపతులైన చీఫ్ ఇంజనీర్ (నీటి పారుదల), వ్యవసాయ శాఖ డైరెక్టర్‌లు, వారిపని సాంకేతిక స్వభావం కలిగినది అయినప్పటికీ, మంత్రికి, ప్రభుత్వానికి ఎటువంటి సలహాలను ఇవ్వరు. ప్రణాళికా సంఘం వంటి కొన్ని స్టాఫ్ ఏజన్సీలలో అంతర్గతంగా ఆజ్ఞలను జారీచేసి, నియంత్రణను చెలాయిస్తారు. చివరగా, ఆలోచనాత్మక విధిని నిర్వహించడం ద్వారా స్టాఫ్ ఏజన్సీలు అధికారాన్ని, నియంత్రణను చెలాయిస్తాయి. వ్యవస్థాపక విభాగం, బడ్జెట్ విభాగం వంటి స్టాఫ్ ఏజన్సీలు, లైన్ ఏజన్సీలపై అధికారాన్ని చెలాయిస్తాయి. అందుకే లైన్, స్టాఫ్‌ల మధ్యగల తేడా సాపేక్షికమే (relative) కానీ నిరపేక్షకం (absolute) కాదు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4**

1. లైన్, స్టాఫ్ ఏజెన్సీల మధ్య గల భేదాన్ని వివరించండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 16.6 సారాంశం

లైన్, స్టాఫ్ ఏజన్సీలు వ్యవస్థలో వాటి పని ప్రభావాన్ని బట్టి ఏర్పడ్డ విభాగాలు. లైన్, స్టాఫ్ భావన మిలిటరీ పాలననుండి తీసుకోబడింది. వ్యవస్థ లక్ష్యసాధనతో ప్రత్యక్ష సంబంధం కలిగివున్నందున లైన్ విభాగాలకు ప్రాముఖ్యం అధికంగా ఉండటం జరిగింది. లైన్ ఏజన్సీలు మూడు రకాలు. అవి: శాఖ, కార్పోరేషన్, స్వతంత్ర వినిమాయక సంఘం. ఆధునిక కాలంలో, ముఖ్య కార్యనిర్వాహకుని విధులలో పెరుగుదల, సంక్లిష్టత ఏర్పడడంవల్ల ప్రత్యేక స్టాఫ్ అవసరం ఏర్పడుతుంది. స్టాఫ్‌ను ముఖ్య కార్యనిర్వాహకుని మూర్తిమత్వపు విస్తరణగా పరిగణించడం జరిగింది. సమాచారాన్ని అందించడం, సలహాలివ్వడం, పర్యవేక్షణ జరపడం స్టాఫ్ ఏజన్సీల ముఖ్య విధులు. స్టాఫ్ ఏజన్సీలను తరచుగా సాధారణ స్టాఫ్, సాంకేతిక స్టాఫ్, సహాయక స్టాఫ్ అని విభజించడం జరిగింది. సహాయక ఏజన్సీలు సలహాలను ఇవ్వలేవు. కాబట్టి వాటిని సహాయక స్టాఫ్ అని పిలవడానికి వీలులేదని చాలామంది రచయితలు భావించారు. లైన్, స్టాఫ్ మధ్య ఎన్నో తేడాలున్నాయి. అయినప్పటికీ, క్షుణ్ణంగా పరిశీలిస్తే ఈ రెండింటిని విడదీయడం ఆచరణ యోగ్యం కాదు. అధికారాన్ని, ప్రస్తుత కాలంలో ఆజ్ఞాపించేదిగా కాక, ప్రభావాన్ని చూపేదిగా పరిగణించడం జరుగుతుంది.

## 16.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

1. కార్యనిర్వాహణకు సంబంధించి, వ్యవస్థ లక్ష్యాలను సాధించడంలో ప్రత్యక్ష సంబంధం కలిగి, విధుల నిర్వర్తణలో ఆజ్ఞలను, నిర్దేశాలను జారీ చేసే అధికారం గలవి లైన్ ఏజెన్సీలు గానూ,

   ముఖ్యకార్యనిర్వాహకునికి లేదా లైన్ ఏజన్సీకి, విధి నిర్వహణలో సలహా, సహాయాన్ని అందించేవి స్టాఫ్ ఏజన్సీలుగా పిలవబడుతున్నాయి.

2. లైన్, స్టాఫ్ ఏజన్సీలనే భావన మిలటరీ పాలన నుండి తీసుకోబడింది.

BRAOU

# భాగం-17 : కేంద్రీకరణ, వికేంద్రీకరణ

విషయక్రమం

17.0 లక్ష్యాలు
17.1 పరిచయం
17.2 అర్థవివరణ, నిర్వచనాలు
17.3 కేంద్రీకరణ, వికేంద్రీకరణ: కొన్ని సమస్యలు
17.4 వికేంద్రీకరణ: కొన్ని అంశాలు
17.5 కేంద్రీకరణ, వికేంద్రీకరణను నిశ్చయించే కారకాలు
17.5.1 బాధ్యతా కారకాలు
17.5.2 పాలనా కారకాలు
17.5.3 విధ్యుక్త కారకాలు
17.5.4 బహిర్గత కారకాలు
17.6 కేంద్రీకరణ
17.6.1 లాభాలు
17.6.2 నష్టాలు
17.7 వికేంద్రీకరణ
17.6.1 లాభాలు
17.7.2 నష్టాలు
17.8 సారాంశం
17.9 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
17.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
17.11 సంప్రదింపు గ్రంథాలు

B R A O U

## 17.0 లక్ష్యాలు

ఈ భాగంలో కేంద్రీకరణ, వికేంద్రీకరణలకు సంబంధించిన వివిధ అంశాలను గురించి చర్చించబడింది. ఈ భాగం చదివితే మీరు క్రింది విషయాలను తెలుసుకోగలుతారు.

- కేంద్రీకరణ, వికేంద్రీకరణ నిర్వచనాలు,
- పాలనావ్యవస్థ సామర్థ్యాన్ని సాధించడంలో వాటి ఉపయుక్తత,
- వాటి లాభనష్టాలు.

## 17.1 పరిచయం

వ్యవస్థలో అధికారాలు కేంద్రీకరించబడి ఉండాలా? లేదా వికేంద్రీకరించబడి ఉండాలా? అనేది నేటి వ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్యలలో ఒకటిగా చెప్పవచ్చు. వాస్తవంగా చెప్పాలంటే నేడు ప్రభుత్వానికి, పాలనకు ఎదురయ్యే సమస్యలలో ఇది ప్రధానమయినది. సామాజిక - ఆర్థిక ప్రణాళిక

అవసరాలు, జాతీయ సమగ్రత ఆవశ్యకత, రక్షణ వ్యూహం ఆలోచనలు మొదలైనవి కేంద్రీకరణ వైపు మొగ్గుచూపిస్తుంటే, స్వేచ్ఛ కోసం స్థానిక ప్రాంతీయ వత్తిడులు, ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం కల్పించాలనే రాజకీయ ఆలోచన మొదలగునవి వికేంద్రీకరణను కోరటం జరుగుతుంది. ఈ విధంగా మనం విభిన్నమైన ఒత్తిడులకు లోనుకావల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. భారతజీవిత భీమ సంస్థ (Life Insurance Corporation of India) ను స్వయంప్రతిపత్తి గల సంస్థలుగా విభజించడానికి తీసుకున్న నిర్ణయం వికేంద్రీకరణ వైపు జరిగే ఒత్తిడిని తెలియపరుస్తుంది. ఇంకోవిధంగా, దేశంలోని ప్రభుత్వ రంగంలో స్టీలు ఉత్పత్తి చేసే సంస్థలన్నింటి కార్యకలాపాలను నడిపే ఒక కేంద్రసంస్థగా స్టీలుఅథారిటీఆఫ్ఇండియాలిమిటెడ్ ను ఏర్పాటుచేయడం కేంద్రీకరణ వైపు జరిగే వత్తిడిని తెలియపర్చుతుంది. అవస్థీ, మహేశ్వరీల మాటలలో చెప్పాలంటే, ప్రణాళికా సంఘం కేంద్రీకరణ తీరుకు, పంచాయితీరాజ్ వ్యవస్థ పాలనావికేంద్రీకరణ తీరుకు, నిదర్శనమని చెప్పవచ్చు.

## 17.2 అర్థవివరణ, నిర్వచనాలు

వ్యవస్థా నిర్మాణంలో స్థానం, నిర్ణయాలు చేసే అధికారం ఈ కేంద్రీకరణ, వికేంద్రీకరణల సమస్యతో ముడిపడి ఉంటుంది. ఒక వ్యవస్థలో నిర్ణయాలు చేసే అధికారం పై స్థాయి లేదా స్థాయీలలో లేదా ప్రధాన కార్యాలయంలో ఉండి, క్రింది స్థాయి లేదా స్థాయీలతో లేక క్షేత్ర కార్యాలయాలలో నిర్ణయాలవల్ల ఏర్పడే సమస్యను పైస్థాయి లేదా స్థాయీలకు తెలియపర్చవలసి ఉంటే అటువంటి వ్యవస్థను కేంద్రీకృత వ్యవస్థగా చెప్పవచ్చును. కొన్ని ప్రధానమైన నిర్ణయాలను పై స్థాయీలకు లేదా ప్రధాన కార్యాలయానికి వదిలి, మిగిలిన విషయాలకు సంబంధించిన నిర్ణయాలన్ని క్రింది స్థాయీలలో లేదా క్షేత్ర కార్యాలయాలలోనే తీసుకోవటానికి వీలుంటే అటువంటి వ్యవస్థను వికేంద్రీకృత వ్యవస్థగా చెప్పవచ్చు. ఏ పాలనా వ్యవస్థను కూడా పూర్తిగా కేంద్రీకరించినదిగా లేదా పూర్తిగా వికేంద్రీకరించినదిగా చెప్పలేము. ఒక వేళ అది పూర్తిగా కేంద్రీకరించబడిన వ్యవస్థ అయినట్లయితే సమస్యలను పంపటం తప్ప క్రింది స్థాయీలలో ఏమి ఉండదు. ఆవిధంగా కాకుండా, ఒకవేళ పూర్తిగా వికేంద్రీకరించబడిన వ్యవస్థ అయితే కేంద్రకార్యాలయం అవసరం ఉండదు. దీనిని కేవలం అభిప్రాయాలలో తేడాగా చెప్పవచ్చును. అంతేకాకుండా, ఇది అరాచకానికే కాని, మంచికి దారి తీయదని కూడా కొందరంటారు. ఈవిధంగా కేంద్రీకరణ, వికేంద్రీకరణ మధ్య గల భేదం కేవలం సాపేక్షమైనదే కాని సంపూర్ణమైనది, నిర్దిష్టమైనదికాదు.

కేంద్రీకరణ, వికేంద్రీకరణల గురించి ఇంకా చర్చించే ముందు వాటి అర్థాలు, నిర్వచనాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. ప్రధానంగా, ఒక వ్యవస్థలో అధికారమంతా పై స్థాయి లేదా స్థాయీలలో లేదా క్షేత్ర కార్యాలయాలలో విస్తరించి వుండటాన్ని వికేంద్రీకరణగాను చెప్పవచ్చును.

వైట్ అనే పాలనాతత్వవేత్త అభిప్రాయం ప్రకారం ప్రభుత్వ పాలనా అధికార మార్పిడి ప్రవృత్తి క్రింది స్థాయి నుండి పైస్థాయికి జరగ టాన్నే 'కేంద్రీకరణ' గాను, పై స్థాయినుండి క్రింది స్థాయికి జరగడాన్నే 'వికేంద్రీకరణ' గాను చెప్పవచ్చు.

డేవిడ్ లెనిన్ థాల్ అనే ఇంకొక శాస్త్రజ్ఞుడి అభిప్రాయంలో వికేంద్రీకరణ అన్నది మూడు విషయాలతో కూడుకుని ఉంటుంది. అవి: (1) చాలా వరకు నిర్ణయాలు క్రింది స్థాయీలలోనే తీసుకోడం, (2) ప్రజలు ప్రభుత్వ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేటట్లు చేయడం, (3) క్రింది స్థాయీలలో జరిగే పనిని క్రింది స్థాయీలలోనే సమన్వయపరచడం. ఈవిధంగా క్రిం ది స్థాయీలలో అధికారం విస్తరించి ఉండటమే వికేంద్రీకరణ అని అన్నాడు.

ఒకవేళ కేంద్రీక రణ క్రమబద్ధంగా జరిగినట్లయితే వ్యవస్థ పై స్థాయీలలో అధికారం కేంద్రీక్రతమై ఉంటుందని ఎం.ఏ ముత్తాలిబ్ అభిప్రాయపడ్డాడు. అంతేకాకుండా, కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొనే అధికారం పైస్థాయీలో వుంచుకొని, మిగిలిన అధికారాలన్ని క్రింది స్థాయీలకు దత్తత చేయడమే వికేంద్రీకరణ అని కూడా అతడు అభిప్రాయపడ్డాడు.

BRAOU

హెన్రీ ఫెయల్ కేంద్రీకరణ, వికేంద్రీకరణ గురించి ప్రశంసనీయంగా వివరించాడు. అతడు చెప్పినట్లుగా, "అధీనోద్యోగి పాత్ర ప్రాధాన్యతను పెంచేది వికేంద్రీకరణ అయితే అధీనుని ప్రాధాన్యతను తగ్గించేది కేంద్రీకరణ అవుతుంది".

ఫెశ్లర్ దృష్టిలో ఒక ప్రభుత్వ వ్యవస్థ కేంద్రీకరణ లేదా వికేంద్రీకరణ వైపు మొగ్గుచూపడమనేది ఎన్నో కారకాల మీద ఆధారపడి వుంటుంది. అవి, (1) క్రిం ది స్థాయిాలలోని వారు నిర్ణయాలు చేసే అధికారం కలిగివున్న విషయాల ప్రాధాన్యత; (2) కేంద్ర కార్యాలయాలలో అంతకు ముందే నిర్ణయించిన విషయాలలో క్రింది స్థాయిాలలోని వారిని పై స్థాయీ వారు సంప్రదించే విధానం; (3) క్రింది స్థాయి ఉద్యోగులు కేంద్రకార్యాలయాలకు పంపవలసిన విషయాలు పంపే విధానం; (4) క్షేత్ర స్థాయిలో నిర్ణయాలు చేయడానికి కేంద్రస్థాయి నియమనిబంధనల సంఖ్య, వాటి స్వభావం; (5) క్షేత్రస్థాయిలో తీసుకొనే నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రధాన కార్యాలయానికి అప్పీలు చేసుకోవడానికి వీలుండడం; (6) క్షేత్ర అధికారుల పరిమాణం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. కేంద్రీకరణ అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. వికేంద్రీకరణలో ఇమిడి ఉన్న అంశాలు ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 17.3 కేంద్రీకరణ, వికేంద్రీకరణ: కొన్ని సమస్యలు

కేంద్రీకరణ, వికేంద్రీకరణలలో ఏది మేలు అనే సమస్య అయిదు స్థాయిలకు సంబంధించినదిగా ఉంటుంది. అవి: (1) ఉన్నత, అధీన అధికారులు, (2) వ్యవస్థ ప్రధాన కార్యాలయం దాని అనుబంధ - అధీనకార్యాలయాలు, (3) ప్రధాన కార్యాలయం, క్షేత్ర కార్యాలయాలు, (4) ప్రధాన కార్యనిర్వాహణాధికారి, విద్యుక్త విభాగాలు, (5) అధికారులు, అనధికారులు. మొదటి రెండు పాలనకు సంబంధించినవి, మూడవది భౌగోళిక పరిస్థితులకు, నాల్గవది విధి నిర్వహణకు, అయిదవది రాజకీయాలకు సంబందించినది. ఇంకా వివరంగా చెప్పాలంటే ఒక వ్యవస్థలో అధీనులు చాలావరకు నిర్ణయాలు తీసుకునే అధికారం కలిగి ఉంటే దానిని పాలనా పరమైన వికేంద్రీకరణగా చెప్పవచ్చు. ప్రధానకార్యాలయంతో పోల్చినప్పుడు ఆధీనకార్యాలయానికే ఎక్కువ నిర్ణయాలు తేసుకొనే అధికారం ఉన్నట్లయితేదాన్ని కూడా పాలనాపరమైన వికేంద్రీకరణ అనవచ్చు. ఒకవేళ కొన్ని ముఖ్యమైన విషయాలకు సంబంధించిన నిర్ణయాలను ప్రధాన కార్యాలయానికి వదిలి మిగిలిన చాలా నిర్ణయాలు తీసుకొనే అధికారం క్షేత్ర కార్యాలయాలే కలిగి ఉంటే అది భౌగోళిక పరమైన వికేంద్రీకరణ అవుతుంది. ఉదాహరణకు రైల్వేపాలనలో మండలాలు (zones), విభాగాల (divisions)కు ఎక్కువ అధికారాలు కల్పించే తీరును భౌగోళిక పరమైన వికేంద్రీకరణగా చెప్పవచ్చు. ఒకవేళ విద్యుక్త విభాగాలు ఎక్కువ



B R A O U

అధికారాలు కలిగివుంటే దానిని విధినిర్వాహక వికేంద్రీకరణ అనవచ్చు. దీని ప్రకారం సాంకేతిక, వృత్తిపరమైన విషయాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకొనే అధికారం చాలా వరకు వాటికి సంబంధించిన విభాగాలకే వదిలివేయడం అవుతుంది. అదే విధంగా ఒక వ్యవస్థలోని అధికార - అనధికారులలో, అనధికారులే ఎక్కువ అధికారం కలిగివుంటే అది రాజకీయపరమైన వికేంద్రీకరణ అవుతుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో గల పంచాయితీరాజ్ వ్యవస్థను దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. పైవన్నీ వ్యతిరేకంగా చూస్తే కేంద్రీకరణ గురించి తెలుస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. కేంద్రీకరణ, వికేంద్రీకరణకు సంబంధించిన సమస్యలు ఎట్టివి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 17.4 వికేంద్రీకరణ: కొన్ని అంశాలు

సాధారణంగా "అధికార వికేంద్రీకరణ" , "అధికార సమర్పణ" , "అధికార దత్తత", "అధికారాన్ని వదిలివేయడం" అనేవి ఒకే అర్థాన్నిచ్చినప్పటికి వాటిలో కొంత భేదం కన్పిస్తుంది. అధికార వికేంద్రీకరణ, అధికార సమర్పణ, అధికారాన్ని వదిలివేయడం అనేవి అధికార మార్పిడికి సంబంధించినవి. ఏదిఏమైనప్పటికి ఎం.ఏ ముత్తాలిబ్ ప్రకారం అధికార వికేంద్రీకరణ అనేది పాలనా చర్యపైన, అధికార సమర్పణ అనేది రాజకీయ, న్యాయబద్ధమైన చర్యపై న, అధికారాన్ని వదలటం అనేది రాజకీయ, న్యాయ, పాలనా చర్యలపైనా ఆధారపడివుంటుంది. అధికార వికేంద్రీకరణలో అధికారం అధీనులలో విస్తరించి వుంటే, అధికార దత్తతలో కొన్ని నిర్ణీతమైన కార్యకలాపాలు, అధికారాలను అధీనులకు దత్తం చేసి, వాటిని ఏ పరిస్థితిలోనైన తిరిగితీసుకొనే లేదా అధిగమించే అధికారాన్ని ఉన్నతులు కలిగివుండటం జరుగుతుంది. ముత్తాలిబ్ తెలియపర్చినట్టుగా "ఒక వేళ అధికార వికేంద్రీకరణ అధీనునికి న్యాయంచేకూ ర్చేఉద్దేశ్యంతో కూడినదైతే అధికార దత్తత ఉన్నతునికి న్యాయం చేకూర్చుటకు ఉద్దేశించినది అవుతుంది. అధికార వికేంద్రీకరణ వలన అధీనుడు యధాతథంగా ఉంటే, అధికార దత్తతలో ఉన్నతుడు తనంతట తాను విశ్రాంతిని కల్పించుకుంటాడు". కొన్ని ఉదాహరణల ద్వారా వీటి మధ్యగల భేదాన్ని తెలిపర్చవచ్చు. పంచాయతీరాజ్ వ్యవస్థను 'అధికార వికేంద్రీకరణ 'కు, భారత దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ అధికారాలు కోరడం 'అధికార సమర్పణ' కు ఉదాహరణగాను, జిల్లాలోని అభివృద్ధి విభాగాలపై జిల్లా కలెక్టర్ అజమాయిషీ కలిగివుండే విధంగా చేయడం 'అధికారాన్ని వదలడానికి' ఉదాహరణగాను, ప్రజాసదస్సులు జరుపుకోవడానికి అనుమతినిచ్చే అధికారం పోలీస్ కమిషనర్ ఆ ప్రదేశానికి సంబంధించిన సహాయ పోలీస్ కమిషనర్‌కు అప్పచెప్పడం అధికార దత్తతకు ఉదాహరణలు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. అధికార దత్తతకు, అధికార వికేంద్రీకరణకు మధ్యగల భేదం ఏమిటి?

.................................................................................................

.................................................................................................

.................................................................................................



B R A O U

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

## 17.5 కేంద్రీకరణ, వికేంద్రీకరణలను నిశ్చయించే కారకాలు

కేంద్రీకరణ, వికేంద్రీకరణలను కొన్ని కారకాలు నిర్ణయిస్తాయి. అవి: (1) బాధ్యతాకారకాలు, (2) పాలనాకారకాలు, (3) విద్యుక్త కారకాలు, (4) బహిర్గత కారకాలు. ఇప్పుడు ఒక్కొక్కదానిని గురించి తెలుసుకుందాం.

### 17.5.1 బాధ్యతా కారకాలు

ప్రభుత్వ వ్యవస్థలు లేదా విభాగాలు సమర్థవంతంగా నడిచేవిధంగా చూసే బాధ్యత ఆ వ్యవస్థల అధిపతుల పైననే ఉంటుంది. కాబట్టి సాధారణంగా ముఖ్యమైన అధికారాలన్ని వారిచేతుల్లోనే ఉంచుకొంటారు. బాధ్యతా కారకం తప్పనిసరిగా అధికార వికేంద్రీకరణ జరుగకుండా చూస్తుంది. అధికారం, భాద్యత ఈరెండు కలిసివుంటాయనేవి తెలిసినవిషయమే కదా! ఇంకొక విధంగా చెప్పాలంటే, బాధ్యత ఎంత ఉంటే అధికారం అంత ఉంటుందని చెప్పవచ్చును.

### 17.5.2 పాలనాకారకాలు

వ్యవస్థ వయస్సు, దాని సుస్థిరత, క్షేత్ర సిబ్బంది సమర్థత మొదలైన పాలనాకారకాలు వ్యవస్థ కేంద్రీకరణ, వికేంద్రీకరణలను ప్రభావితం చేస్తాయి. ఒక వ్యవస్థ చాలా కాలం క్రిందట ఏర్పాటు చేయబడిందైతే, అందులోని పాలనాపద్ధతులు సరిగా రూపొందించబడి, పాలనా ప్రవర్తనకు వ్యవస్థ లక్ష్యాలకు అనుగుణంగా రూపుదిద్దటం జరుగుతుంది. అలాంటి వ్యవస్థలో అధికార కేంద్రీకరణకంటే అధికార వికేంద్రీకరణకే ఎక్కువ అవకాశం ఏర్పడుతుంది. కొత్తగా ఏర్పడ్డ వ్యవస్థలో కొంత అధికార కేంద్రీకరణ తప్పనిసరి అవుతుంది. విధాన స్థిరత్వం తప్పనిసరిగా అధికార వికేంద్రీకరణను సులభతరం చేస్తుంది. భూపరిమితులకు సంబంధించిన పాలనావిధానంలో తరచు మార్పులు జరిగినట్లయితే అది అధికార కేంద్రీకరణకు దారి తీస్తుంది. క్షేత్ర సిబ్బంది సమర్థత వికేంద్రీకరణపై ఎంతో ప్రభావాన్ని కలుగజేస్తుంది. క్షేత్ర సిబ్బంది ఎంత సమర్థవంతంగా పనిచేస్తే అంత అధికార వికేంద్రీకరణకు వీలవుతుంది. కొంత మంది రచయితల అభిప్రాయంలో పాలనా సంక్లిష్టత కూడా అధికార వికేంద్రీకరణను సులభతరం చేస్తుంది. ఇంకొక విధంగా చెప్పాలంటే, ఒక వ్యవస్థ అధిపతి ఆవ్యవస్థ సమస్యలను వివేకంతో పరిశీలించి, వ్యవస్థలో పనిచేసే ఇతర వ్యక్తుల సహాయ, సహకారాలను పొంది నిర్మాణాత్మక నిర్ణయాలు తీసుకోవాలి.

### 17.5.3 విద్యుక్త కారకాలు

ఒక వ్యవస్థ నిర్వహించవలసిన విధుల స్వభావంపై కూడా అధికార వికేంద్రీకరణ స్థాయి ఆధారపడి వుంటుంది. దీనినే విధినిర్వహణకు సంబంధించిన కారకాల ఆధిపత్యంగా చెప్పటం జరిగింది. ఒకవేళ పని జాతీయప్రయోజన స్వభావం గలదైతే అన్నిచోట్ల అది ఒకే విధంగా అమలు చేయవలసిన అవసరం ఉన్నప్పుడు అది అధికారకేంద్రీకరణకు దారితీస్తుంది. ఒకవేళ ఆపని వ్యవసాయం, పంటల భీమావంటి భిన్నత్వం గలదైతే అధికారవికేంద్రీకరణకు దారితీస్తుంది. అంతేకాకుండా ఒకేవిధిని నిర్వహించే వ్యవస్థలో కంటె అనేక విధులను నిర్వహించే వ్యవస్థలో అధికార వికేంద్రీకరణకు ఎక్కువ అవకాశం వుంటుంది.

### 17.5.4 బహిర్గత కారకాలు

ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం కల్పించడం, ప్రాంతీయ అభిరుచులను కాపాడటం వంటి బహిర్గత కారకాలు కూడా అధికార వికేంద్రీకరణకు దారితీస్తాయి.

BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

1. కేంద్రీకరణ, వికేంద్రీకరణను నిశ్చయించే కారకాలు ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 17.6 కేంద్రీకరణ

కేంద్రీకరణ, వికేంద్రీకరణలను శాసించే కారకాల గురించి తెలుసుకున్న తరువాత వీటివలన గల లాభ - నష్టాల గురించి తెల్సుకోవలసిన అవసరం ఉంది.

పారిశ్రామిక విప్లవానంతరం, శాస్త్ర- సాంకేతిక రంగాలలో ఎంతో ప్రగతిని సాధించిన తరుణంలో, ఒక వైపు పాలనావ్యవస్థలలో అధికార వికేంద్రీకరణను బహిరంగంగా- ఒప్పుకుంటూనే మరోవైపు పాలనావ్యవస్థలలో అధికార కేంద్రీకరణ పెరిగిపోతూ వచ్చింది. ఈ అంశాన్ని గురించి తెలియపరుస్తు, వికేంద్రీకరణ కేవలం మాటలలో చెప్పటం వరకే కాని వాస్తవంగా ఆచరణలో కేంద్రీకరణనే అనుసరించటం జరుగుతుందని వి. సుబ్రమణ్యం వివరించాడు. నేటి నవ్య ప్రపంచంలో మూడు కారకాలు కేంద్రీకరణను తప్పనిసరి చేస్తున్నాయని అతని అభిప్రాయం. మొదటిది దూరాన్ని (distance) సాధించగల సాంకేతిక విజ్ఞానం నిర్వహణను యాంత్రిక పర్చడానికి తోడ్పడమే కాకుండా ఎంతటి సమాచారాన్నయినా కంప్యూటర్ వంటి సాధనాల ద్వారా క్రోడీకరించడానికి వీలు కల్పిస్తుంది. ఇంకొక విధంగా చెప్పాలంటే, అధికార కేంద్రీకరణను కుంటుపర్చే 'దూరాన్ని' వేగంగా సమాచారాన్ని చేరవేయగల సాధనాల ద్వారా సాధించబడిందని చెప్పవచ్చును. రెండవది, అన్ని సామ్రాజ్యవాద విజయాల చరిత్రలలో, జాతీయవిముక్తి పోరాటాలలో నిర్ణయాలుచేసే అధికారం కొంత మంది వ్యక్తుల దగ్గరే కేంద్రీకరించబడి ఉన్నట్లు తెలుస్తుంది. మూడవది, నేటి ప్రపంచపు పోటీ ఆర్థిక విధానానికి, అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలకు కేంద్రీకృత ఆర్థిక ప్రణాళిక తప్పనిసరి అవుతుంది.

### 17.6.1 లాభాలు

కేంద్రీకరణ వలన ఎన్నో లాభాలు ఉన్నాయి. మొదటిగా, కేంద్రీకృతమైన పర్యవేక్షణ, క్రమపర్చడం, నియంత్రణవల్ల సగటు మనిషి మీద పెట్టే ఖర్చు తగ్గుతుంది. తద్వారా ఒక వ్యవస్థ పొదుపు, సమర్థత పెరుగుతాయి. కేంద్రీకరణ ద్వారా ఎన్నో నియంత్రణలను ఏర్పాటు చేయడంవల్ల పాలనా దుర్వినియోగం చాలా తక్కువగా ఉంటుందని భావించడం జరిగింది. రెండవది, కేంద్రీకరణ వ్యవస్థ పూర్తి పరిధిలో ఒకవిధమైన ప్రామాణీకరణ ఏకత్వాన్ని సాధిస్తుంది. వేరే విధంగా చెప్పాలంటే, వ్యవస్థ రూపొందించు కొన్ని సాధారణ విధానాలకు, సూత్రాలకు అనుగుణంగా పని జరిగే విధంగా చేస్తుంది. మూడోది, చాలా ప్రాధాన్యత కలిగిన ఏ కార్యక్రమాన్నైనా త్వరితగతిన అమలు పర్చవలసిన ఏ కార్యక్రమమైనా కేంద్రీకృతం చేయడం ద్వారా సాధించగలం. ఇంకో విధంగా చెప్పాలంటే, అలాంటి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో లేదా వ్యవస్థపై స్థాయిల ఆధీనంలో ఉంచడం జరుగుతుంది. నాల్గోది, ఆర్థిక సంబంధమైన ఆలోచనలుగల నేటి పరిస్థితులు కేంద్రీకరణనే కోరుతాయి. ఆర్థికంగా చూసినట్లయితే చిన్నచిన్న పరిధులు సరియైనవి కావు. ఇవి ఆర్థికంగా వాటికవి ఆధారపడి ఉండలేవు. ఐదోది, జాతీయ ఆర్థిక ప్రణాళికాదృష్టిలో కేంద్రీకరణ తప్పనిసరి అవుతుంది. భారత దేశంలో చిన్న నీటి పారుదల విద్యుశ్శక్తి, భూసంస్కరణలు మొదలైన విషయాలలో రాష్ట్రాలకు రాజ్యాంగపరమైన ఆధికారం ఉన్నప్పటికి అవి కేంద్ర ప్రభుత్వ ఆజ్ఞానుసారంగానే ప్రవర్తించడం అనుభవంలో చూస్తున్న

BRAOU

## 17.9 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

1. "వ్యవస్థలోని పై స్థాయిలలో అధికారాన్ని కేంద్రీకరించడాన్ని, ఆధీన స్థాయిల పాత్రను తగ్గించేదాన్ని, నిర్ణయాలు చేసే అధికారం పైస్థాయి లేదా ప్రధాన కార్యాలయంలో ఉండటాన్ని కేంద్రీకరణగా" చెప్పవచ్చు.

2. వికేంద్రీకరణలో ఇమిడి ఉన్న అంశాలు ఏవనగా: (అ) చాలా వరకు నిర్ణయాలు క్రింది స్థాయిలలోనే తీసుకోవడం, (ఆ) ప్రజలను ప్రభుత్వ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేటట్లు చేయడం, (ఇ) క్రింది స్థాయిలో జరిగే పనిని క్రింది స్థాయిలోనే సమన్వయ పరచడం.

### అభ్యాసం 2

1. జవాబు కోసం 17.3 చూడండి

### అభ్యాసం 3

1. కొన్ని నిర్ణీత అధికారాలు, విధులను ఆధీనులకు దత్తం చేయడాన్ని అధికార దత్తత అంటారు. ఇందులో ఉన్నతాధికారి ప్రధాన నిర్ణయాధికారాలను తనలోనే ఉంచుకొని మిగిలినవి ఆధీనులకు కాలానుగుణంగా దత్తత చేయడం జరుగుతుంది. దత్తత చేసిన అధికారాలను దత్తం చేసిన వారు తిరిగి ఎప్పుడైనను తీసుకోవచ్చు. ఉన్నతాధికారి తన పనిలో ఉపశమనం పొందుటకు ఇది దోహదం చేస్తుంది. అధికార దత్తత ఉన్నతాధికారికి న్యాయం చేకూర్చడానికి ఉద్దేశింప బడింది. అయితే అధికార కేంద్రీకరణలో ఆధీనుడికి న్యాయం చేకూర్చబడుతుంది. అధికార వికేంద్రీకరణలో అధికారం ఆధీనుడికి విస్తరించబడుతుంది.

### అభ్యాసం 4

1. కేంద్రీకరణ, వికేంద్రీకరణను నిశ్చయించే కారకాలు నాలుగు. అవి: (అ) బాధ్యతా కారకాలు, (ఆ) పాలనా కారకాలు, (ఇ) విద్యుక్త కారకాలు, (ఈ) బహిర్గత కారకాలు.

BRAOU

### అభ్యాసం 5

1. కేంద్రీకరణ వలన నష్టాలు ఏవనగా:

   (అ) పై స్థాయిలో అధికారం కేంద్రీకరించబడటం వలన పనిలో జాప్యానికి దారి తీస్తుంది.

   (ఆ) నిర్ణయాలు చేయడంలో సరళత భావం ఉండదు. నిర్ణయాలు అవి ప్రభావం చూపే ప్రాంతాలకు దూరంగా ఉంటాయి.

   (ఇ) నిర్ణయీకరణలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించదు.

### అభ్యాసం 6

1. వికేంద్రీకరణ వల్ల ప్రయోజనాలు ఏవనగా:

   - నిర్ణయీకరణ క్షేత్రస్థాయిలో జరుగుతుంది.
   - నిర్ణయీకరణ ప్రక్రియను వికేంద్రీకరించడం వల్ల పాలనలో జాప్యం తగ్గుతుంది.
   - నిర్ణయాలు చేయడంలో ప్రజల భాగస్వామ్యన్ని ప్రోత్సహిస్తుంది.

– పనులు త్వరత్వరగా జరిగి పాలనా సామర్థ్యం పెరుగుతుంది.

– పై స్థాయిలో పనుల వత్తిడిని తగ్గిస్తుంది.

## 17.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.**

1. కేంద్రీకరణను సమర్థిస్తూ, విమర్శిస్తూ చేసిన వాదన లెట్టివి?
2. "వికేంద్రీకరణ అధికార అస్తవ్యస్తానికి దోహదం చేస్తుంది" వ్యాఖ్యానించండి.
3. కేంద్రీకరణ, వికేంద్రీకరణను నిశ్చయించే కారకాలెట్టివి.
4. కేంద్రీకరణ వల్ల గల లాభాలు ఎట్టివి?

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. వికేంద్రీకరణపై గల విమర్శ ఎట్టిది.
2. కేంద్రీకరణ, వికేంద్రీకరణల మధ్యగల భేదం ఏమిటి?
3. అధికార దత్తత అంటే ఏమిటి?

## 17.11 సంప్రదింపు గ్రంథాలు


1. M.P. Sharma & Sadhana : Public Administration: Theory and Practice
2. Avasthi & Maheswari : Public Administration



రచయిత: పి.కృష్ణమూర్తి



BRAOU

# భాగం-18 : నాయకత్వం

విషయక్రమం

18.0 లక్ష్యాలు
18.1 పరిచయం
18.2 స్వభావం, ప్రాధాన్యత
18.3 కొన్ని నాయకత్వ సిద్ధాంతాలు
18.3.1 గుణాల సిద్ధాంతం
18.3.2 దారి లక్ష్యం సిద్ధాంతం
18.3.3 సన్నివేశ సిద్ధాంతం
18.3.4 అనుచరుల సిద్ధాంతం
18.3.5 లైకర్ట్ నమూనాలు
18.4 నాయకత్వరీతులు
18.5 నాయకత్వం
18.5.1 లక్షణాలు
18.5.2 గుణాలు
18.5.3 విధులు
18.6 సారాంశం
18.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
18.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
18.9 సంప్రదింపు గ్రంథాలు

B R A O U

## 18.0 లక్ష్యాలు

ఈ భాగంలో నాయత్వం అంటే ఏమిటి, వ్యవస్థలో దాని ప్రాధాన్యత ఏమిటి? దీనికి సంబంధించిన దృక్పథాలు మున్నగు విషయాలు వివరించబడ్డాయి. ఈ భాగం చదివితే మీరు క్రింది అంశాలు వివరించగలుగుతారు.

- నాయకత్వం అర్థం, దాని తీరు,
- నాయకత్వానికి సంబంధించిన వివిధ సిద్ధాంతాలు,
- ఆదర్శవంతమైన నాయకులను ఆశించడంలో పరిమితులు.

## 18.1 పరిచయం

ఒక వ్యవస్థ జయాపజయాలు, చాలా మట్టుకు చైతన్యవంతమైన, పటిష్టమైన న్యాయకత్వం మీద ఆధారపడి వుంటాయి. నిఘంటువు ప్రకారం 'నడిపించుట' అనే పదానికి రెండు వేరు వేరు అర్థాలు ఉన్నాయి. ఒక అర్థం ప్రకారం నడిపించుట అంటే 'ప్రాముఖ్యత కలిగి వుండుట'. ముందుండుట.

మరో అర్థం ప్రకారం 'త్రోవచూపుట' అంటే 'ఇతరులను తీసికొని పోవుట'. 'ఒక వ్యవస్థకు అధిపత్యం వహించుట', ఆజ్ఞాపించుట ఒక్క మాటలో చెప్పుకోవాలంటే, నాయకత్వం అంటే దారి చూపడం.

వివిధ రచయితలు నాయకత్వం గురించి వివిధ రకాలుగా నిర్వచించారు. ఈ క్రింద కొన్ని నిర్వచనాలు పరిశీలిద్దాం. వీరి ప్రకారం నాయకత్వమంటే :

(1) కూంజ్, ఒడొనెల్ "సమిష్టి లక్ష్య సాధనకు వ్యక్తులు సహకరించేట్టు చేసే ప్రయత్నం." (2) టెర్రి "సమిష్టి లక్ష్య సాధనకై వ్యక్తులను యిష్టపూర్తిగా పనిచేసేట్టు ప్రభావితం చేసే ప్రక్రియ." (3)"పెద్ద వ్యవస్థలో నాయకత్వం అంటే వ్యవస్థ లక్ష్య సాధనకు వ్యక్తులను కలసికట్టుగా, సమిష్టి కృషి జరిపేట్టు ప్రభావితం జేయడం శక్తి వంతులను చేయడమే" సెక్లర్ హడ్సన్. (4) బెర్నాడ్ "నాయకత్వం అనేది వ్యవస్థీకృత కృషిలో వ్యక్తుల కార్యకలాపాలకు దారిచూపేవారి ప్రవర్తనకు చెందినది." (5) జెడి. మూనీ "అధికారం ఆచరణ పొందే రూపాన్నే" నాయకత్వం అన్నాడు.

పై నిర్వచనాల ప్రకారం నాయకుడనేవాడు వ్యక్తులను లక్ష్య సాధనకు బ్రతిమిలాడాలని, ప్రభావితం చేయాలని, ప్రోత్సాహించాలని, శక్తివంతులను చేయాలని, ప్రేరేపించాలని స్పష్టమౌతోంది. ఆ విధంగా, నాయకత్వం అంటే వ్యక్తుల లేక బృందాల కార్యకలాపాలను వ్యవస్థ లక్ష్యాలను సాధించడానికి ప్రభావితం చేసే ఒక ప్రక్రియని తెలుస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. నాయకుడంటే మీరు ఏమి అర్థంచేసుకున్నారు?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 18.2 స్వభావం, ప్రాధాన్యత

నాయకత్వం ఏవేమి కలిగి ఉండాలనే విషయంలో ఏకాభిప్రాయం లేదు. నాయకత్వం అంటే, వ్యక్తిగత అగ్రగణ్యత మాత్రం కాదు. అది ఆజ్ఞ లేక భయం కూడ కాదు. బెర్నాడ్ అభిప్రాయంలో నాయకత్వం మూడు విషయాలమీద ఆధారపడిఉంటుంది. అవి: 1. వ్యక్తి, 2. అనుచరులు, 3. పరిస్థితులు. దారి చూపే వాడు ముఖ్యమే అయినా, నాయకత్వమనేది వ్యక్తిగత విషయం కాదు. నాయకుడు మాత్రమే తన సహచరులకు ప్రభావితం చేయడని, సహచరులు కూడా నాయకున్ని ప్రభావితం చేస్తారన్న విషయం ఈనాడు బాగా గుర్తించబడింది. కాబట్టి ఈ పరస్పరం యిచ్చిపుచ్చుకొనే సంబంధం నాయకత్వంలోని ముఖ్య అంశంగా భావించాలి. దీన్నే మేరీ ఫార్కర్ ఫాలేట్ ప్రత్యుత్తర భ్రమనం (circular response) గా పిలిచింది. సమాచారాలు రెండు వైపుల ప్రవహించాలి. ఈ రచయిత ఉద్దేశ్యం ప్రకారం మనం 'నాయకుడు జట్టుకు ఏమి చేస్తాడనే కాక, జట్టునాయకునికి ఏమి చేస్తుందనేది కూడా ఆలోచించాలి అంటుంది'. నాయకుడు పనిచేసే పరిస్థితులను మూడవ విషయంగా పరిగణించాలి. మిల్లెట్ అనే రచయిత ప్రకారం, నాయకత్వాన్ని పరిస్థితులే 'ఉంచటమో లేక తుంచడమో' చేస్తాయి. నాయకుడనేవాడు బహిర్గత రాజకీయ దర్శకత్వానికి, నియంత్రణకు ప్రత్యుత్తరమివ్వాలి. అంతర్గత పరిపాలనా వ్యవస్థ నడపడానికి అవసరమయ్యే చర్యలు తీసికోవాలి.

అన్ని వ్యవస్థలు అంటే చిన్నివి, పెద్దవి, మామూలివి లేక క్లిష్టమైనవి - నాయకత్వాన్ని కోరుకుంటాయి. అన్ని రకాల వ్యవస్థలకు నాయకత్వం అనేది తప్పనిసరిగా కావాల్సింటుంది. కార్యక్రమాలు విజయవంతంగా అమలుజరపడమనేది నాయకత్వం మీద ఆధారపడి వుంటుంది. వ్యవస్థ లక్ష్య సాధనకై వ్యక్తులు, బృందాలు జరిపే కృషిని సమన్వయ పరచడానికి నాయకత్వం అవసరం.

వ్యక్తుల శక్తియుక్తులను వెలికితీయడానికి, ఉపయోగించుకొవడానికి నాయకత్వం అవసరం. మానవ
సముదాయాలన్నింటికి తమతమ లక్ష్యాలను సాధించుకోవడానికి, వారికి దారిచూపడానికి, ప్రేరేపిం
చడానికి నాయకత్వం అవసరం. దీన్నిబట్టి అన్ని యాజమాన్యాలకు నాయకత్వం అవసరం అని
తెలుస్తుంది. నిర్వహణలో ప్రధానాంశం, నాయకులు సహచరులను ప్రేరేపించడమే కాదు, వారిని
వ్యవస్థ లక్ష్యసాధనకు కార్యోన్ముఖులను కూడా చేయాల్సుంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. మేరీ ఫార్కర్ ఫాలెట్ ప్రకారం ప్రత్యుత్తర భ్రమణం అంటే ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

2. నాయకత్వానికి బర్నార్డ్ సూచించిన మూడు ఆధారాలను తెలపండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 18.3 కొన్ని నాయకత్వ సిద్ధాంతాలు

అన్ని రకాల మానవ సముదాయ కార్యకలాపాలకు నాయకత్వం అవసరం ఉన్న దృష్ట్యా, దానికి సంబంధించి చాలా పరిశోధనలు జరిగాయి. నాయకత్వానికి సంబంధించి ఎన్నో రకాల సిద్ధాంతాలు ప్రతిపాదించబడ్డాయి. అందులో కొన్నిటిని గూర్చి తెలుసుకుందాం.

BRAOU

### 18.3.1 గుణాల సిద్ధాంతం (Trait Theory)

'నాయకులు జన్మిస్తారు, కాని తయారుచేయబడరు' అనేది నాయకత్వానికి సంబంధించిన పురాతన సిద్ధాంతం. ఈ సిద్ధాంతాన్ని 'Great Man' (గొప్ప మనిషి) సిద్ధాంతం అంటారు. ఈ సిద్ధాంతం నాయకున్ని ఒక గొప్ప మనిషిగా భావిస్తుంది. పరిశోధకులు నాయకుల శారీరక, మానసిక, మూర్తీమత్వ గుణాలను గుర్తించడానికి కృషి చేశారు.

నాయకుల గుణాలకు సంబంధించి చాలా అధ్యయనాలు జరిగాయి. అందులో ఆర్డ్ వే టెడ్, చెస్టర్ బెర్నాడ్ జరిపిన పరిశోధనలు చెప్పుకోదగ్గవి. వీరిని ప్రముఖ గుణాల సిద్ధాంత కర్తలుగా చెప్పుకుంటారు. ఆర్డ్ వే టెడ్ నాయకుని కుండాల్సిన ఈ పది లక్షణాలను సూచించాడు. అవి: 1. శారీరక, మానసిక శక్తి, 2. లక్ష్యం - నిర్దేశనాల పరిజ్ఞానం, 3. ఉత్సాహం, 4. స్నేహశీలత - వాత్సల్యం, 5. చిత్తశుద్ధి, 6. సాంకేతిక శ్రేష్టత, 7. ధృడ నిశ్చయత, 8. మేధాసంపత్తి, 9. సాంకేతిక ప్రావీణ్యం, 10. విశ్వాసం.

చెస్టర్ ఇ. బెర్నాడ్ నాయకత్వ లక్షణాలకు సంబంధించిన రెండు ముఖ్యాంశాలను పేర్కొన్నాడు. మొదటిది శారీరకంగా, సాంకేతికంగా, నైపుణ్యరీత్యా, విజ్ఞాన రీత్యా, ఊహారీత్యా, జ్ఞాపక శక్తి రీత్యా వ్యక్తి ఉన్నతిని తెలుపుతుంది. ఈ గుణాలు అధీనోద్యోగుల మెప్పును పొందటానికి వీలును కలిగిస్తాయి. రెండవది నాయకుని చర్యల విలువను తెలిపే పట్టుదల, ఓపిక, ధైర్యం వంటి లక్షణాలు.

అర్.ఎమ్. స్టాగ్‌డిల్ అనే రచయిత వివిధ పరిశోధకులు నాయకత్వ గుణాల గురించి కనుగొన్న సంగతి తెలిపాడు. అతని ప్రకారం పరిశోధకులు నాయకులకు శక్తి, ఆకారం, ఎత్తు, మేధస్సు,

సామర్థ్యం తదితర అయిదు శారీరక లక్షణాలు; తెలివితేటలు, శక్తిసామర్థ్యాలు అనే నాలుగు లక్షణాలు; సర్దుకుపోవడం, పౌరుషపడటం, ఉత్సాహం, ఆత్మనిబ్బరం తదితర పదహారు లక్షణాలు; సాధించాలనే పట్టుదల, పూనిక, నిరంతర కృషి, లక్ష్యసాధనకు చెందిన ఆరు లక్షణాలూ; సహకారం, పాలనాశక్తి, పరస్పర వ్యక్తిగత, సాంఘిక సంబంధమైన తొమ్మది లక్షణాలుంటాయని కనుగొన్నారని తెలిపాడు.

ఈ సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలిస్తే ఇది నాయకత్వాన్నీ వివరించడానికి రూపొందించ బడిన ఫలవంతమైన సిద్ధాంతంగా తోచదు. నాయకులందరు పై అన్ని గుణాలు కలిగిఉండకపోచ్చు, నాయకులు కాని చాలామంది ఈ లక్షణాలు కలిగి ఉండవచ్చు. నాయకుడనేవాడికి ఏ లక్షణం ఎంత మోతాదులో ఉండాలనేది ఇది తెలియచేయదు. ఈ లక్షణాలలో చాల మెరకు నాయకుని కుండాల్సిన ప్రవర్తనారూపాలు మాత్రమే. ఆల్విన్, డబ్ల్యు గౌల్ట్నర్ గుణాల సిద్ధాంతంలో కొన్ని లోపాలను పేర్కొన్నాడు. అవి: (1) విశ్వవ్యాప్తంగా పనికొచ్చే నాయకత్వ లక్షణాలు లేవు. (2) తులనాత్మక పరిశీలన జరిపి ఏయే లక్షణాలు మిగతా లక్షణాల కంటే ప్రముఖమైనవో తెలియచేయదు. (3) నాయకత్వార్హత పొందడానికి ఏవి అవసరమో, నాయకత్వాన్ని నిలుపుకోవడానికి ఏమి అవసరమో ఇది చెప్పలేదు.

### 18.3.2 దారి-లక్ష్యం సిద్ధాంతం (Path-Goal Approach)

ఈ నాయకత్వ సిద్ధాంతాన్ని రాబర్ట్ హౌజ్ రూపొందించాడు. అతను ఈ సిద్ధాంతాన్ని యితర రచయితలు రూపొంధించిన ప్రేరణ, నాయకత్వ సిద్ధాంతాలూ, తనసొంత పరిశోధన ఫలితాల ఆధారంగా రూపొందించారు. అతని ఈ సిద్ధాంతం ప్రకారం ఏ నాయకులయితే అధీనులకు తమ స్వంత లక్ష్యాలు, వ్యవస్థ లక్ష్యాలను సాధించుటలో సహాయపడతారో వారే అతి పటిష్టమైన నాయకులుగా రూపొందుతారు. డబ్బు, పదోన్నతి, అభివృద్ధిచెందే అవకాశాలు అధీనుల స్వంత లక్ష్యాల క్రిందికి వస్తాయి. ఈ రకానికి చెందిన నాయకులు పనిచేయడంలో ఎదురయ్యే అడ్డంకులు తొలగిస్తారు. వ్యక్తిగత తృప్తినిచ్చే అవకాశాలను ఎక్కువ చేస్తారు. పనిలో ఎదురయ్యే అనవసర ఒత్తిడులను, యిబ్బందులను తగ్గిస్తారు.

BRAOU

### 18.3.3 సన్నివేశ సిద్ధాంతం (Situational Theory)

గుణాల సిద్ధాంతం మూర్తిమత్వానికి ఎక్కువ విలువ నిస్తుంది కాని, సన్నివేశ సిద్ధాంతం నాయకులు సన్నివేశం (Situation) నుంచి ఉద్భవిస్తారని నమ్ముతుంది. పరిస్థతులను బట్టి నాయకత్వం మారు తుంది. అనుచరులకు, నాయకునికి మధ్య పరస్పర సంబంధాన్ని ఈ సిద్ధాంతం నొక్కి చెపుతుంది. ఈ సిద్ధాంతం ప్రకారం పరిస్థితులను బట్టి నాయకత్వం మారుతుంటుంది.

సన్నివేశ సిద్ధాంతాన్ని ప్రతిపాధించిన ఎఫ్.ఇ.ఫీల్డర్ (F.E.Fielder) వ్యక్తులు తమతమ మూర్తిమత్వ లక్షణాల ద్వారానే నాయకులు కారని, వివిధ సన్నివేశాల వల్ల నాయకునికి, సన్నివేశానికి మధ్యన జరిగే పరస్పర సంపర్కంవలన కూడా నాయకులవుతారని అభిప్రాయపడ్డాడు. సమర్ధవంతమైన, సమర్ధవంతం కాని నాయకులని మాట్లాడు కోవడం అర్ధరహితం. ఒక సన్నివేశంలో సమర్ధుడైన నాయకుడు మరొక సన్నివేశంలో అసమవర్థుడు కావచ్చని ఫీల్డర్ అన్నాడు. అంటే నాయకత్వరీతుల్లో 'మంచి' గాని, మరొకటిగాని లేవు. పటిష్ట నాయకత్వం చాలా విషయాల మీద ఆధారపడుంటుంది.

### 18.3.4 అనుచరుల సిద్ధాంతము (Followers Theory)

ఇంతవరకు తెలుసుకున్న నాయకత్వ సిద్ధాంతాల్లో ఉన్న లోపాల దృష్ట్యా ఎఫ్.హెచ్. సాన్‌ఫోర్డ్ (F.H. Sanford) తన దృష్టిని అనుచరుల మీదికి మరల్చాడు. ఈ అనుచరుల సిద్ధాంతం ప్రకారం తమ సాంఘిక, వ్యక్తిగత అవసరాలను తీర్చే నాయకులనే అనుచరులు అనుసరిస్తారు. ఏ నాయకులైతే తమ అవసరాలను తీరుస్తూ, వ్యవస్థ లక్ష్యాలను సాధించడానికి ప్రేరేపిస్తారో వారికే అనుచరులు తమ సహకారాన్నందిస్తారూ, యిష్ట పూర్తిగా తమ మద్దతునందిస్తారు.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

1. నాయకులు చెలాయించే అధికారం ఆధారంగా నాయకత్వరీతులను ఎన్ని రకాలుగా వర్గీకరించారు? అవి ఏవి?

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 18.5 నాయకత్వం

ఒక ఆదర్శవంతమైన నాయకుడికుండాల్సిన లక్షణాలు, గుణాలు, విధులు కూడా పేర్కొన బడ్డాయి. వాటిని గూర్చి వివరంగా తెలుసుకుందాం.

### 18.5.1 నాయకత్వ లక్షణాలు

నాయకత్వ లక్షణాలలో కొన్ని: (అ) అనుచరులతో సహజీవనం, (ఆ) అనుచరుల భావాలను, సమస్యలను అర్థం చేసుకోవడం, (ఇ) పూర్తి బాధ్యతను వహించడం, (ఈ) అనుచరులతో నిష్పక్షపా తధోరణితో, వ్యవహరించడం, (ఉ) తన యిష్టాలు బలహీనతలు తనే తోలుసుకోవడం. వీటిని గురించి మనం కొంత వివరంగా తెలుసుకుందాం.

(అ) అనుచరులు లేని నాయకుడు ఉండడు. సాధారణంగా నాయకుడు అనుచరులపై అధికారాన్ని చెలాయిస్తాడు. ఒక వేళ అటువంటి అధికారాన్ని అనుచరులు యిష్ట పూర్తిగా ఒప్పుకొన్నట్టయితే, అది పెత్తనంగా భావించబడుతుంది. నాయకులు తమ అనుచరులు యిష్టపూర్తిగా అందించే సహకారం, చూపించే విధేయత, కనబరచే నమ్మకం ద్వారా నడిపించాలిగానీ, పెత్తనం చెలాయించి కాదు. నాయకులు తమ నాయకత్వాన్ని అనుచరుల నుంచి సంపాదించుకోవాలి. అంటే, నాయకులు తమ సహచరులతో కలిసి జీవించాలి.

(ఆ)అనుచరుల భావాలు, భయాలు అర్థం చేసుకోవడంలోనే నాయకుని బలం యిమిడి ఉంటుంది. నాయకుడు తన అనుచరుల అవసరాలు తీర్చడానికి, 'భయాలను దూరంచేయడానికి ప్రయత్నించాలి. తమ వ్యక్తిగత అవసకాలు ఎక్కువగా తృప్తి పరిచే నాయకులనే అనుచరులు అనుసరిస్తారు. నాయకులు తమ అధీనుల అవసరాలను గుర్తెరిగి, వారిని ప్రేరేపించినట్లయితే, అనుచరులు నాయకులతో సహకరిస్తారూ, వారి ఆజ్ఞలను పాటిస్తారుకూడా.

(ఇ) అన్ని పరిస్థితులల్లో కూడ నాయకుడు పూర్తి బాధ్యతను వహించాలి. తన అనుచరుల పనికి, చర్యలకు నాయకుడు పూర్తి బాధ్యత వహించాలి. బృందాన్నంతటిని వ్యవస్థ లక్ష్యాలు సాధించడానికి ప్రేరేపించాలి.

(ఈ) నాయకుడు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. తన అనుచరులకు చెందిన అన్ని విషయాలను సమదృష్టితో, సక్రమంగా చూడాలి. తన నిర్ణయాలపై అనుచరులకు సందేహం కలిగినట్టయితే, తన నాయకత్వానికే ముప్పు ఏర్పడవచ్చు. సహచరుల సహకారం, విధేయత లోపించిన నాయకుడు తన అనుచరులను వ్యవస్థ లక్ష్యాలను సాధించే మార్గంలో నడిపించలేడు.

(ఉ) నాయకుడు తన యిష్టాలు, బలహీనతలను కూడా ఎరిగుండాలి. దీనివల్ల తన చర్యలు తన అనుచరుల మీద కలిగించే ప్రభావాన్ని తెలుసుకోవీలవుతుంది. అతను లక్ష్యాల గురించి, తన చర్యల ఫలితాలను గురించి స్పష్టమైన అవగాహన కలిగుండాలి. దీని వల్ల తన అనుచరులను ఆత్మవిశ్వాసంతో నడిపించడానికి, ప్రేరేపించుటకు అతనికి వీలవుతుంది. జ్ఞానమే శక్తి, జ్ఞానం ఉన్న నాయకుడు తన

అనుచరుల నుంచి గౌరవాన్ని పొందడమేకాకుండా, వారిని వ్యవస్థ లక్ష్యాలను సాధించడానికి స్పష్టమైన అవగాహనతో, తెలివితో తనేం చేస్తున్నాడో, ఎందుకు చేస్తున్నాడో తెలుసుకొని నడిపించగలడు.

### 18.5.2 నాయకత్వ గుణాలు

గుణాలే నాయకున్ని సమర్థవంతుడిగా చేయలేవు. అయినా, తన బృందాన్ని నడిపించడానికి నాయకుడు కొన్ని గుణాలను కలిగి ఉండడం అవసరం. నాయకుని కుండాల్సిన గుణాల గురించి నాయకత్వం మీద వ్రాసిన ప్రతి రచయిత పేర్కొన్నాడు. ఉదాహరణకు బెర్నార్డ్ నాయకునికి నాలుగు లక్షణాలుండాలన్నాడు. అవి: (1) చేతనత్వం, ఓపిక, (2) దృఢ నిశ్చయం, (3)బోధించి నమ్మతపరచే లక్షణం, (4) బాధ్యత, తెలివితేటలు. మిల్లేట్ అనే ఇంకో రచయిత నాయకునికుండాల్సిన లక్షణాలను ఈ విధంగా పేర్కొన్నాడు. అవి : (1) మంచి ఆరోగ్యం, (2) కార్యార్థ శక్తి, (3) ఇతరుల యెడల శ్రద్ధ, (4) తెలివి, (5) నీతి, (6) బోధించి నమ్మతపరచు లక్షణం, (7) వివేకం, (8) విధేయత.

ఆపిల్‌బి అనే మరో రచయిత ప్రకారం ఒక మంచి నాయకుడు (పాలకుడు) బాధ్యతను వహించాలి, స్వయం అభివృద్ధిని కొనసాగించాలి; చర్యలను యిష్టపడాలి; యితరులు చెప్పేది వినాలి, సరైన ప్రశ్నలు వేయాలి, అన్ని రకాల వ్యక్తులతో పని చేయగలిగి ఉండాలి, ఉన్న వాళ్ళలో అతి సమర్థులైన అధీనులను ఎన్నుకోవాలి. సంస్థాగత వనరులను వినియోగించుకోవాలి; తన పనులను పటిష్టంగా నిర్వహించడానికవసరమైనంతవరకే శక్తిని వినియోగిస్తాడు; ఎప్పుడోకాని తన అధికారాన్ని వాడుతాడు; ఆత్మవిశ్వాసం కలిగిఉంటాడు; తన హద్దులను తప్పులను అంగీకరిస్తాడు; మంచి, చెడు వార్తలయెడల సమభావం కలిగివుంటాడు; తన అధీనోద్యోగులను పై అధికారులతో సమంగా ఆదరిస్తాడు; సంస్థాగత పనితనాన్ని నిరంతరం మెరుగుపరచడానికి యత్నిస్తాడు; ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో రాజకీయ ప్రక్రియలను, భాద్యతలను గౌరవిస్తాడు.

### 18.5.3 విధులు

బెర్నార్డ్ ప్రకారం నాయకుడు ముఖ్యమైన నాలుగు విధులను నిర్వహించాలి. అవి: 1. లక్ష్యాల నిర్ణయీకరణ, 2. మార్గాలను మలచుకోవడం, 3. కార్యనిర్వాహణ భాగాలపై నియంత్రణ, 4. సమన్వయ చర్యను ప్రేరేపించడం.

తను నాయకత్వం వహించే జట్టును ప్రేరేపించి, దర్శకత్వం వహించడం నాయకుడు చేయాల్సిన ముఖ్య పని. వ్యక్తులను ప్రేరేపించటానికి, వారి బలమైన కోరికలేవో, తీరిన కోరికలేవో నాయకుడు తెలుసుకోవాలి. వాళ్ళ అవసరాలు తీర్చడం ద్వారానే నాయకుడు తన సహచరులకు దారిచూపగలడు, వారిని ప్రేరేపించగలడు, ప్రోత్సహించగలడు. తమ అవసరాల గురించి తమ నాయకుడు జాగ్రత్త వహిస్తాడనే భావన గల సహచరులను నాయకుడు ప్రేరేపించడం సులభం.

తన సహచరులను అర్థంచేసుకొని, వారి సహకారాన్ని పొందడం నాయకుని మరోవిధి. తన సహచరులను అర్థంచేసుకోవాలంటే, నాయకుడు వారితో పాటు కలిసి పని చేయాలి, కలిసి తిరగాలి. తను వారికంటే గొప్పవాడననే భావన ఎప్పుడూ రానీయకూడదు. వారినుంచి తను ఏమి కోరుకుంటాడో వారికి స్పష్టంగా తెలియచెప్పాలి. వారు తననుంచి ఏమి ఆశిస్తున్నారో తెలుసుకోవాలి. ఈ 'యిచ్చి-పుచ్చుకొనే' ధోరణి వల్ల వారి సహకారాన్ని పొందడం సులభమౌతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5**

1. నాయకత్వ లక్షణాలను సంగ్రహంగా వివరించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................



BRAOU

2. బర్నార్డ్ ప్రకారం నాయకుడి విధులేట్టివి?

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

## 18.6 సారాంశం

అన్ని వ్యవస్థలకు నాయకత్వం అవసరం. వ్యక్తులను ఇష్టపూర్తిగా, ఉత్సాహంతో పనిచేసేట్టు చేసి, వ్యవస్థ యొక్క లక్ష్యాలు సాధించడాన్ని ప్రభావితం చేసే ఒక ప్రవృత్తే నాయకత్వం. అంటే, నాయకత్వం అనుచరులకు దారిచూపి వారిని ప్రేరేపించుతుంది. ప్రతి వ్యవస్థకు నాయకత్వం తప్పనిసరి. వ్యవస్థలలో దానికున్న ప్రాముఖ్యత దృష్ట్యా విజయవంతమైన లేక, సమర్థవంతమైన నాయకుడెవరు? ఆ విజయానికి, సమర్థతకు గల కారణాలేమిటి? అనేవి తెలుసుకోవడానికి చాలా పరిశోధనలు జరిగాయి. ఫలితంగా వివిధ నాయకత్వ సిద్ధాంతాలు రూపొందించబడాయి. ఇందులో ఒక సిద్ధాంతం నాయకత్వ రీతులు మూడు రకాలని, అవి - అధికారయుత నాయకత్వం, ప్రజాస్వామ్య నాయకత్వం, జోక్య రహిత నాయకత్వం అని పేర్కొన్నది. అలాగే లైకర్ట్ నాయకత్వం లేదా మేనేజ్ మెంట్ పద్ధతులు నాలుగని అవి అధికారయుత - దోపిడి యాజమాన్య, దయార్ద్ర అధికారయుత యాజమాన్య, సంప్రధింపుల యాజమాన్య, అనుచరులు పాల్గొనే యాజమాన్య పద్ధతులు అని పేర్కొన్నాడు. ఈ నాలుగు నాయకత్వ పద్ధతులు చాలాపటిష్టమైనవని లైకర్ట్ పేర్కొన్నాడు.

దారి-లక్ష్యం అనే నాయకత్వ సిద్ధాంతం ఏ నాయకుడయితే అనుచరులకు వారి స్వంత లక్ష్యాలను సాధించడానికి తోడ్పడుతాడో, అతనే అతి సమర్థవంతమైన నాయకుడుకాగలడని సూచిస్తుంది. నాయకుడు సన్నివేశాలనుంచి ఉద్భవిస్తారని మరో సిద్ధాంతం భావిస్తుంది. ముందు చెప్పినట్లు అందరికి ఆమోదం అయిన నాయకత్వ రీతి లేదని దీనివల్ల తెలుస్తుంది. 'ఆదర్శవంతమైన' నాయకత్వరీతి గురించి వెతకడం అవాస్తవమని కూడ అనిపిస్తుంది. సమర్థవంతమైన, లేక అసమర్థవంతమైన నాయకత్వం అనుచరులమీద, సన్నివేశాలమీద ఆధారపడుంటుంది. "ఏ నాయకుడు కూడా తనెందుకు నాయకునిగా వుండగలిగాడో, లేదా అనుచరులు తామెందుకు నాయకుడిని అనుసరిస్తున్నారో నచ్చేవిధంగా చెప్పడం తను వినలేదని" బెర్నార్డ్ పేర్కొన్నాడు.

## 18.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

**అభ్యాసం 1**

1. నాయకుడంటే వ్యక్తులను లేదా తన బృందాన్ని (Team) నడిపించేవాడు. వ్యవస్థలోని వ్యక్తులందరు కలిసి మెలిసి పని చేస్తు వ్యవస్థ లక్ష్యాలను సాధించేటట్లు వారిని ప్రేరేపించాల్సిఉంటుంది.

**అభ్యాసం 2**

1. మేరీ పార్కర్ ఫాలెట్ ప్రకారం 'ప్రత్యుత్తర భ్రమణం' అంటే ఇచ్చిపుచ్చుకొనే ధోరణి. నాయకుడు తన సహచరులను ప్రభావితం చేస్తూ, వారిచే ప్రభావితం కాబడటం అని అర్థం.

2. బర్నార్డ్ ప్రకారం నాయకత్వం మూడు అంశాలపైన ఆధారపడివుంటుంది. అవి: 1. వ్యక్తి 2. అనుచరులు 3. పరిస్థితులు.

**అభ్యాసం 3**

1. ఈ సిద్ధాంతం నాయకుడిని ఒక 'గొప్ప మనిషి' గా గుర్తిస్తుంది. నాయకులు జన్మిస్తారు. కాని తయారు చేయబడరని ఇది నమ్ముతుంది.

2. 1 - ఆ, 2 -ఈ, 3 - ఇ, 4 - అ

3. గుణాల సిద్ధాంతం వ్యక్తి మూర్తిమత్వానికి ఎక్కువ విలువనిస్తే, సన్నివేశ సిద్ధాంతం నాయకులు సన్నివేశం (situation) నుండి ఉద్భవిస్తారని నమ్ముతుంది.

అభ్యాసం 4

1. నాయకులు చెలాయించే అధికారం ఆధారంగా నాయకత్వ రీతులను మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:

(అ) అధికారయుత (Authoritarian) నాయకులు,

(ఆ) ప్రజాస్వామ్య (Democratic) నాయకులు,

(ఇ) జోక్యరహిత (Laissez - Faire) నాయకులు.

అభ్యాసం 5

1. జవాబు కోసం 18.5.1 చూడండి.
2. నాయకులు నాలుగు రకాల విధులు కలిగి ఉంటారని బర్నార్డ్ పేర్కొన్నాడు. అవి:

(అ) లక్ష్యాల నిర్ణయం,

(ఆ) మార్గాలను మలచుకోవడం,

(ఇ) కార్య నిర్వాహక భాగాలపై నియంత్రణ,

(ఈ) సమన్వయ చర్యను ప్రేరేపించడం.

## 18.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. నాయకత్వంపై గల ప్రధాన సిద్ధాంతాలను సంక్షిప్తంగా వివరింపుము.
2. అన్ని రకాల వ్యవస్థల నిర్వహణకు ఒకే విధమైన నాయకత్వ పద్ధతి ఉందా? ఉంటే వివరించండి. లేనిచో అన్ని రకాల వ్యవస్థలకు అనువైన ఒకే విధమైన నాయకత్వ విధానం ఎందుకు ఉండకూడదు.
3. గుణాల నాయకత్వ సిద్ధాంతాన్ని చర్చించండి.
4. "నాయకులు పరిస్థితుల నుండే పుట్టుకొస్తారు" వ్యాఖ్యానించండి.

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. అనుచరుల నాయకత్వ సిద్ధాంతం గూర్చి రాయండి.
2. రెన్సిస్ లిక్కర్ట్ యాజమాన్య పద్ధతులు వివరించండి.
3. 'దారి-లక్ష్యం' (Path-Goal) దృక్పథాన్ని వివరించండి.

## 18.9 సంప్రదింపు గ్రంథాలు


1. Fred Luthans : Organisation Behaviour, Mc Graw Hill Book Co, New Delhi, 1987.
2. Koontz and O'Donell: Essentials of Management, Tata Mc Graw Hill, Publishing Co., New Delhi, 1984.


రచయిత: పి. వరసయ్య



B R A O U

# భాగం-19 : ప్రసారాలు

విషయక్రమం


19.0 లక్ష్యాలు

19.1 పరిచయం

19.2 ప్రాధాన్యత

19.3 రకాలు

19.3.1 సాధారణ ప్రసారాలు

19.3.2 వ్యక్తిగత ప్రసారాలు

19.4 ప్రసార ప్రవృత్తి

19.5 ప్రసార ప్రవాహం

19.5.1 అధఃముఖ ప్రసారం

19.5.2 ఊర్ధ్వముఖ ప్రసారం

19.5.3 పార్శ్వముఖ ప్రసారం

19.6 ప్రసార పద్ధతులు

19.6.1 వ్రాతపూర్వక

19.6.2 మౌఖిక

19.6.3 సంజ్ఞాపూర్వక

19.7 ప్రసారంలో అడ్డంకులు

19.8 పటిష్టమైన ప్రసారాలకు అవసరాలు

19.9 సారాంశం

19.10 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

19.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

19.12 సంప్రదింపు గ్రంథాలు


BRAOU

## 19.0 లక్ష్యాలు

ప్రభుత్వ వ్యవస్థలలో ప్రసారాల ప్రాధాన్యతను వివరించడం ఈ భాగం ప్రధాన ఆశయం. ఇది చదివితే మీరు కింది అంశాలు గుర్తించగలుగుతారు.

- ప్రసారాల రకాలు,
- ప్రసారాలు ప్రవహించే విధానం,
- పటిష్టమైన ప్రసారాలకు గల అడ్డంకులు.

## 19.1 పరిచయం

ప్రసారం (Communication) అన్ని వ్యవస్థల్లో అంటే కుటుంబం, వ్యాపారం, ప్రభుత్వంలో ఉంటుంది. ప్రసార ఉద్దేశ్యం వ్యవస్థలో జరిగే పనిని వేగిర పరచడం, ప్రభావితం చేయడం. ప్రసారం అంటే పంపేవాడి నుంచి, స్వీకరించే వారికి సమాచారాన్ని బదలాయించడం. వ్యవస్థీకృత చర్యను ఇది

ఐక్యీకరణ చేస్తుంది. వ్యవస్థ లక్ష్యాలను సాధించడానికి ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రతి వ్యవవస్థకు ప్రసారం అత్యంతావశ్యకం.

(1) ప్రసారం అంటే కూన్జ్, ఓడానెల్ ప్రకారం "సమాచారాన్ని పంపేవాడి నుంచి, స్వీకరించేవాడికి బదలాయించడం. అయితే అటువంటి సమాచారము పంపేవాడికి, స్వీకరించేవాడికి యిద్దరికి అర్థమై ఉండాలి". (2) మిల్లెట్ "పరస్పర ఉద్దేశ్యాలను పరస్పరం అర్థంచేసుకోవడం". (3) టెడ్ "సాధారణ సమస్యలపై మతుల కలయికయే ప్రసారంలో యిమిడియున్న ఉద్దేశ్యం "అంటారు . కాబట్టి ప్రసారం అంటే, పై ఉద్యోగి నుంచి, తన అధీనోద్యోగికి, పై కార్యాలయాన్నుంచి క్షేత్ర కార్యాలయాలకు, కేంద్ర కార్యాలయం నుంచి, శాఖలకు సమాచారాన్ని అందించడం లేదా సమాచారాన్ని బదలాయించడం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి- అభ్యాసం 1**

1. ప్రసారం అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు.

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

## 19.2 ప్రాధాన్యత

ఒక వ్యవస్థ విజయం ఆ వ్యవస్థలో పనిచేస్తున్న వ్యక్తులు దాని లక్ష్యాలను, గమ్యాలను అర్థంచేసుకోవడంపై ఆధారపడి ఉంటుంది. ప్రసారం వ్యవస్థలో పనిచేస్తున్న వ్యక్తులు తమ నాయకుని నుంచి సమాచారాన్ని స్వీకరించడానికి ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రసారలేమి వారి పనిని ఆలస్యం చేయవచ్చు. పనిలో ఆలస్యం జరిగినట్లయితే, అది వ్యవస్థ గమ్యాలను చేరుకోవడంలో ఆలస్యానికి దారి తీయవచ్చు.

B R A O U

మానవ శరీరంలో రక్త ప్రసరణ శరీరాన్ని, శరీరంలోని అన్ని భాగాలను పనిచేసేస్థితిలో ఉంచుతుంది. ఏ భాగానికైతే రక్త ప్రసరణ జరుగదో, ఆ భాగం పని చేయడం ఆగిపోతుంది. శుద్ధిలేని రక్త ప్రసరణ శరీరానికి యింకా హాని కల్గిస్తుంది. అదే విధంగా ప్రసారం ప్రవాహం వ్యవస్థ అంతటిలో జరగటం వల్లనే అది పని చేయగలుగుతుంది. ప్రసారంలో ఏ లోపం జరిగినా, ఆ లోపం వ్యవస్థ పనిచేసే తీరులో అసమర్థతకు దారితీస్తుంది. అందుకని పటిష్టమైన ప్రసారం ఏ వ్యవస్థకైనా ముఖ్యం. కాబట్టే మిల్లెట్ "ప్రసారం అనేది పాలనా వ్యవస్థకు రక్తప్రవాహం లాంటిది." అన్నాడు.

ఒక వ్యవస్థ విజయం ఆ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తమవంతు పనిచేయడంపై, వారి సహకారంపై, వారు బృందంగా పనిచేయడంపై కూడా ఆధారపడి ఉంటుంది. ప్రసారం వ్యవస్థలోని ఉద్యోగులు యిష్టపూర్వకమైన సహకారం పొందడంలో వారిచే పూర్తిగా పని చేయించుటలో ఒక ముఖ్యపాత్ర వహిస్తుంది.

సమిష్టి లక్ష్యసాధనకు వ్యవవస్థలో పనిచేస్తున్న వ్యక్తులను ఒకరితో మరొకరిని జోడించడంలో ప్రసారం ఒక కొక్కి (Link)గా పనిచేస్తుంది. నిజంగా కూడ ఒక వ్యక్తి నుంచి మరోవ్యక్తికి సమాచారం బదలాయించనట్లయితే, ఏ సమిష్టి కార్యక్రమం కూడ సాధ్యం కాదు.

కూన్జ్, ఓడానెల్ ల ప్రకారం ప్రసారం ఈక్రింది కారణాలవల్ల అవసరమవుతుంది. అవి:

1. వ్యవస్థ యొక్క గమ్యాలను స్థాపించడానికి, వ్యాపింపజేయడానికి, వాటి సాధనకు ప్రణాళికలు వేయడానికి,

జరుగుతుంది. అందుకని తిరిగి అందించడం అవసరమౌతుంది. దానివల్ల(feed back) పంపినవాడి ఉద్దేశం స్వీకరించినవాడు అర్థం చేసుకున్నది, లేనిది తెలుస్తుంది. దీని వలన కాలయాపన జరుగుతుంది.

### 19.5.2 ఊర్ధ్వముఖ ప్రసారం (Upward communication)

అధఃముఖ ప్రసారానికి ఊర్ధ్వముఖ ప్రసారము వ్యతిరేకం. ఊర్ధ్వముఖ ప్రసారంలో సమాచారం ఆధీనోద్యోగుల నుంచి పై అధికారులవరకు ప్రయాణంచేస్తుంది. ఊర్ధ్వముఖ ప్రసారంలో సూచనలు, అప్పీళ్ళు, ఫిర్యాదులు, సామూహికసభలు, సుస్థితిపై ప్ర శ్నావళులు, వగైరాలు ప్రసార సాధనాలుగా వాడబడతాయి.

ఊర్ధ్వముఖ ప్రసారంలో తరచుగా సమాచారం వడగట్టబడుతుంది. అనుకూలంగాలేని సమాచారం పైఅధికారుల వరకు చేరకుండా ఆపబడుతుంది. ఊర్ధ్వముఖ ప్రసారసాధనం సమర్థవంతంగా వాడదలచుకుంటే, ఆధీనోద్యోగులు స్వేచ్ఛగా మసలుకునే వాతావరణం కల్పించాలి. అటువంటప్పుడు వాళ్ళు స్వేచ్ఛగా భావాలను వ్యక్తపరచడానికి వీలుపడుతుంది. పై అధికారులే అటువంటి వాతావరణాన్ని కలిగించాలి.

### 19.5.3 పార్శ్వముఖ ప్రసారం (Crosswise Communication)

ఇటువంటి ప్రసారం దిగంతసమంగా లేకా ఒక మూలనుండి ఎదురుమూలకు (Diagonal)గా ఉంటుంది. ఒకే హోదాగల అధికారులు లేదా వ్యవస్థల్లోని సమాన స్థాయిలలో ఉండే వ్యక్తులతో, జరిపే ప్రసారాన్ని దిగంతసమ ప్రసారమంటారు. వేరువేరు స్థాయిలలో ఉన్న వ్యక్తులతో, నివేదించాల్సిన సంబంధం లేని వారితో జరిపే ప్రసారాన్ని డయాగ్నల్ ప్రసారం అంటారు. 'సమాచార ప్రవాహాన్ని వేగిర, రచడం, అవగాహనను మెరుగుపరచడం వ్యవస్థ ఐక్యసాధనకు కృషిని సమన్వయపరుచుట' ఈ రకపు ప్రసారం ఉద్దేశ్యం. ఈ అడ్డ ప్రసారంలో లాంఛన ప్రాయంకాని, మౌఖిక, సమావేశాలు సాధనంగా వాడుతారు. కంపెనీ వార్తాపత్రికలు, మాగజైన్‌లు, బుల్లెటిన్ బోర్డులు వ్రాతపూర్వక ప్రసార సాధనాలుగా వాడతారు. అడ్డ ప్రసారంలో సమాచారం అజ్ఞాపరంపరను పాటించదు. అందుకని సమస్యలు అరికట్టడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ రకపు ప్రసారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూన్జ్ ఓడొనెల్ ఈ విధంగా పేర్కొన్నారు. అవి:1. ఎక్కడెక్కడైతే సమంజసమో అక్కడే పార్శ్వముఖ సంబంధాలను ప్రోత్సహించాలి, 2.తమ అధికారాన్ని మించి ఆధీనోద్యోగులు మాటివ్వరాదు, 3. ఆధీనోద్యోగులు ముఖ్యమైన అంతర్ శాఖీయ కార్యకలాపాల గురించి తమ పై అధికారులకు తెలియచేయాలి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి- అభ్యాసం 4**

1. వ్యవస్థలలో ప్రసారం ఎన్ని రకాలుగా ప్రవహిస్తుంది?

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

## 19.6 ప్రసార పద్ధతులు (Methods of Communication)

ప్రసార పద్ధతుల్లో ముఖ్యమైనవి మూడు. అవి: (అ) లిఖిత, (ఆ) మౌఖిక, (ఇ)సంజ్ఞలు దాదాపు అన్ని వ్యవస్థల ప్రసార పద్ధతిక్రమంలో ఈ పద్ధతులు అనుసరించబడుతున్నాయి.

## 19.6.1 లిఖిత పూర్వక ప్రసారం (Written Communication)

అన్ని వ్యవస్థల్లో ఈ పద్ధతిని వాడుతారు. దీనివల్ల అనేక మందికి సమాచారాన్నందించవచ్చు. ఆజ్ఞలు, ఆదేశాలు, సర్క్యులర్లు, నివేదికలు వగైరా వ్రాతపూర్వకంగానే పంపించబడతాయి. వ్రాత పూర్వక ప్రసారాన్ని రికార్డుగా వాడుకోవచ్చు. రెఫరెన్స్‌కు న్యాయ సంబంధమైన విషయాల్లో ఉపయోగిస్తుంది. వ్రాత పూర్వక ప్రసారంలో మరో లాభమేమిటంటే విధానం, ప్రక్రియలో ఏకత పెంపొందుతుంది. విషయంలో అనధికార మార్పులు జరగకుండా దీనివల్ల అరికట్టవచ్చు.

వ్రాతపూర్వక ప్రసారంవల్ల కలిగే నష్టాలేమిటంటే, 'గుట్టలకొద్ది' కాయితాలు పేరిఉంటాయి. సరిగ్గా వ్రాయబడకపోవచ్చు, వెంటనే తిరిగి సరిదిద్దుకోవడానికి సమాచారాన్ని అందించకపోవచ్చు. వ్రాతపూర్వక ప్రసారాన్ని మెరుగుపరచడానికి కేత్ డేవిస్ అనే శాస్త్రవేత్త కొన్ని సూచనలు చేసాడు. అవి: (1) మామూలు పదాలను, పదసముదాయాలను వాడాలి, (2) చిన్న, తెలిసిన పదాలను వాడాలి, (3) ఎక్కడైతే సరిపోతుందో అక్కడ వ్యక్తిగత, అంటే 'నీవు,మీరు' అనే సర్వనామాలను వాడాలి, (4) ఉదాహరణలు, పటాలను, చిత్రాలను వాడాలి, (5) చిన్న వాక్యాలను పరిచ్ఛేదాలు వాడాలి, (6) "మేనేజర్ ప్లాన్" చేస్తున్నాడు లాంటి చురుకైన క్రియలను వాడాలి, ( 7) విశేషణాలను తగ్గించాలి, (8) భావాలను తర్కశాస్త్రానుసారంగా ప్రత్యక్ష పద్ధతిలో చెప్పాలి, (9) అనవసర పదాలను వదిలేయాలి.

## 19.6.2 మౌఖిక ప్రసారం (Oral communication)

వ్రాతపూర్వక ప్రసారానికంటే మౌఖిక ప్రసారం చాలా పటిష్టమైనది. మౌఖిక ప్రసారమంటే, యిద్దరువ్యక్తుల ముఖాముఖి సమావేశం కావచ్చు, లేక నాయకుడు సమూహాన్నుద్దేశించి చేసే ప్రసంగం కావచ్చు. అది లాంఛనప్రాయమైనది కాదు. లాంఛనప్రాయం కానిది కావచ్చు. ఒక ప్రణాళిక ద్వార నిర్ణయించింది కావచ్చు లేక యాదృచ్ఛికం కావచ్చు. ఎమ్. హెచ్. బెర్నర్ మరియు ఎస్. బి. సిగ్‌బండ్ నిర్వహించిన ఒక అధ్యయనంలో డెబ్బైశాతం(70%) మంది తమ పైఅధికారులు తమకు డెబ్బై ఐదు శాతము(75%) పనిని మౌఖికంగానే అప్పగిస్తారని తెలియచేసారు.

B R A O U

వ్రాతపూర్వక ప్రసారంలో ఉన్నట్టుగానే, మౌఖిక ప్రసారంలోకూడ లాభ నష్టాలున్నవి. మౌఖిక ప్రసారం ద్వారా భావాలను గమనించవచ్చు. సమూహం ప్రత్యుత్తరం వెంటనే తెలుసుకోవచ్చు, సమాచారాన్ని త్వరితగతిన పరస్పరం మార్చుకోవచ్చు, ప్రశ్నలు అడుగవచ్చు, సందేహాలు తీర్చుకోవచ్చు.

మౌఖిక ప్రసారాన్ని దగ్గరున్న అధీనోద్యోగుల విషయంలో వాడవచ్చు. సమయం తక్కువున్నప్పుడు కూడ ఈ రకం ప్రసారాన్ని ఉపయోగిస్తారు. కాని, దూరంగా ఉన్న అధీనోద్యోగులతో ఈ రకం ప్రసారాన్నుపయోగించి సమాచారాన్ని అందించలేరు. సమాచారం నిడివి ఎక్కువగా ఉన్నప్పుడు, చాలామంది వ్యక్తుల కోసం ఉద్దేశించినప్పుడు కూడ మౌఖిక ప్రసారం వాడలేము.

## 19.6.3 సంజ్ఞాపూర్వక ప్రసారం(Non-verbal Communication)

మౌఖిక ప్రసారానికి మద్దతుగా సంజ్ఞాపూర్వక ప్రసారాన్ని వాడతారు. ముఖంలో భావాలు వ్యక్తపరుచడం, అంగిక ప్రదర్శన ఈ రకపు ప్రసారసాధనాల క్రిందికి వస్తాయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 5**

1. వ్రాతపూర్వక ప్రసారం అంటే ఏమిటి, దాని ప్రయోజనాలెట్టివి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

ప్రసారాన్ని పటిష్టపరుచుటకు పెర్రి ఈ క్రింది ఎనిమిది సూచనలు చేసాడు. అవి:

1. నీవు ముందుపూర్తిగా తెలుసుకో;
2. పరస్పర నమ్మకాన్ని ఏర్పర్చుకో;
3. సాధారణ అనుభవాన్ని గుర్తించుకో;
4. పరస్పరము తెలిసిన పదాలను వాడు;
5. సందర్భోచితాన్ని గుర్తించు;
6. స్వీకరించేవాడి శ్రద్ధను నిలిపి ఉంచు;
7. ఉదాహరణలు, దృశ్యాల సహాయాన్ని తీసుకో;
8. కాలయాపన జరిపే ప్రతి చర్యలను అభ్యాసం చేయి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 7**

1. ప్రసారాలు పటిష్టంగా ఉండటానికి తగిన సూచనలివ్వండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 19.9 సారాంశం

ప్రసారము అంటే వ్యవస్థలో మార్పును ప్రభావితం చేసే ఒక ప్రవృత్తి. పంపేవాడి నుంచి, స్వీకరించేవాడికి సమాచారాన్ని అందించడం, దాన్ని పంపేవాడు, స్వీకరించేవాడు యిద్దరు అర్థం చేసుకోవాలి. దాన్ని స్వీకరించేవాడికి వ్రాతపూర్వకంగా గాని, మౌఖికంగా గాని, లేదా సంజ్ఞల ద్వారాగాని పంపబడుతుంది. అది అధఃముఖంగా, ఊర్ధ్వముఖంగా, పార్శ్వముఖంగా ప్రవహిస్తుంది. ప్రతి ప్రసార రూపం లాభనష్టాలతో కూడుకుని ఉంటుంది. ప్రసారం లాంఛన ప్రాయమైన మార్గం ద్వారానే కాక, లాంఛన ప్రాయం కాని 'గ్రేప్‌వైన్' ద్వారా కూడ పయనించవచ్చు. పటిష్టమైన ప్రసారానికి భాష, వ్యవస్థపరిమాణం, దూరం లాంటివి అవరోధాలుగా నిలుస్తున్నవి. ఈ అవరోధాలు అవగాహన చేసుకొని, పటిష్టమైన ప్రసారానికవసరమైన మార్గదర్శక నియమాలు పాటించినట్టయితే ప్రసారము సుగమము, సులభమవుతుంది.

## 19.10 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

**అభ్యాసం 1**

1. సమాచారాన్ని పంపేవాడి నుండి, స్వీకరించేవాడికి బదలాయించడాన్ని, ప్రసారం అంటారు. సమాచారం పంపేవాడికి, స్వీకరించేవాడికి ఇద్దరికి అర్థమయ్యేలా ఉండాలి.

**అభ్యాసం 2**

1. వ్యవస్థ లక్ష్యాలు సాధించడానికి ప్రసారాలు సాధనాలుగా ఉపయోగపడతాయి. వ్యవస్థ లక్ష్యాలను అందులోని వ్యక్తులకందరికి తెలుపబడతాయి. వ్యవస్థలో ప్రసార వ్యవస్థ పటిష్టంగా ఉంటే దాని లక్ష్యాలను సత్వరంగా చేరుకోవడానికి వీలవుతుంది.(దీనితోపాటు కూన్జ్, ఓడొనెల్‌ల ప్రసార కారణాలుకూడా వ్రాయాలి).

### అభ్యాసం 3

1. ఫీడ్‌బ్యాక్ ద్వారా సమాచారాన్ని పంపిన అధికారి దాన్ని స్వీకరించే వారు తన ఆజ్ఞలను తాను అనుకున్న ప్రకారమే పాటించారా లేదా అనేది తెలుస్తుంది. దీనివల్ల ప్రసారం అర్థం చేసుకోవాల్సిన విధంగా అర్థం చేసుకున్నది లేనిది తెలుస్తుంది.

2. ప్రసార ఉద్దేశం నెరవేరాలంటే ప్రసారాన్ని పంపేవాడు, స్వీకరించేవారు ఒకేరకంగా అర్థం చేసుకోవాలి.

### అభ్యాసం 4

1. వ్యవస్థలలో ప్రసారం మూడు రకాలుగా ప్రవహిస్తుంది. అది (అ) అధఃముఖంగా, (ఆ) ఊర్ధ్వముఖంగా, (ఇ) పార్శ్వముఖంగా.

### అభ్యసం 5

1. సమాచారాన్ని వ్రాతపూర్వకంగా ప్రసారంచేయడాన్ని వ్రాతపూర్వక లిఖితపూర్వక ప్రసారం అంటారు. వ్రాతపూర్వక ప్రసారం వల్ల విధానం, ప్రక్రియలలో ఏకరూపత సాధించబడుతుంది. భవిష్యత్ అవసరాలకు దీనిని రికార్డుగా, న్యాయసంబంధ విషయాల్లో రెఫరెన్సుగా వాడుకోవచ్చు.

2. మౌఖిక ప్రసారం అంటే నోటిమాటల ద్వారా చెప్పేది. దీనివల్ల నష్టాలేమిటంటే దూరంగా ఉన్న అధీనోద్యోగులకు దీని ప్రకారం సమాచారాన్ని అందించడం కష్టమవుతుంది.

### అభ్యాసం 6

1. ప్రసారాలలోని ప్రధాన అడ్డంకులు ఏవనగా:

   (అ) భాషాపరమైన సంక్లిష్టతలు,

   (ఆ) ప్రసారాన్ని ప్రణాళికా బద్ధంచేయక పోవడం,

   (ఇ) వ్యవస్థ పరిమాణం పెద్దగా ఉండి, ప్రసారం ప్రయాణించే దూరం ఎక్కువగా ఉన్నపుడు,

   (ఈ) భావాలు అస్పష్టంగా వివరించడం,

   (ఉ) సమాచారాన్ని ఎక్కువకాలం జ్ఞాపకము ఉంచుకోకపోవడం.

2. గ్రేప్‌వైన్ (Grape wine) అంటే లాంఛప్రాయంకాని ప్రసార మార్గాలు.

### అభ్యాసం 7

1. జవాబు కోసం 19.8 చూడండి.

## 19.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. "వ్యవస్థల యాజమనికి సమర్ధవంతమైన ప్రసారాలు అత్యవసరం" చర్చించండి.

2. వివిధ రకాల ప్రసారాలను పేర్కొని, సమర్ధవంతమైన ప్రసారాలసాధింపులో గల పరిమితులను వివరింపుము.

BRAOU

పర్యవేక్షణ నిర్దేశనక్రమావళిని, నిబద్ధతను, సాధారణ అంగీకారాన్ని వ్యక్తులలో కల్గింపచేసి వారిని లక్ష్యాల వైపు మళ్ళించడంలో దోహదపడే ప్రక్రియగా భావించాలి. జె.డి.మిల్లెట్ పర్యవేక్షణను నిర్వచిస్తూ, ఈ నియమం రెండు ప్రధానమైన భాగాలను కల్గిఉంటుందని అభిప్రాయపడ్డాడు. అవి: నిర్దేశించుకున్న వ్యవస్థ లక్ష్యాలను సాధించడంకోసం విభాజ్యమై ఉన్నటువంటి వివిధ వ్యవస్థ భాగాలను సమన్వయీకరించడం. రెండవది, వ్యవస్థలోని వివిధభాగాలను సమన్వయీకరించే క్రమంలోని ఒక్కొక్క యూనిట్ ఆయా వాటిని అప్పగించబడిన ప్రకటిత లక్ష్యాలు నెరవేర్చబడ్డాయా? లేదా? అనే అంశాన్నికూడా నిర్ధారించడం. ఈ రెండు అంశాల పొందికను కలిపి నిర్వహణ శాస్త్రంలో పర్యవేక్షణగా భావించవచ్చు నంటాడు మిల్లెట్. వ్యవస్థ నిర్మాణ క్రమంలో భిన్నదశలలో, వివిధ అంచెలలో ఉన్నటువంటి వ్యక్తులు తమ తమ ఆధీన స్థాయీలలో పర్యవేక్షణను కలిగిఉంటారు. వ్యవస్థ మొత్తంగా పర్యవేక్షణ సూత్రం పాటింపబడుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి—అభ్యాసం 1**

1. వ్యవస్థలలో పర్యవేక్షణ అవసరం ఎట్టిది?

 ....................................................................................................

 ....................................................................................................

 ....................................................................................................

## 20.2 అర్థవివరణ, నిర్వచనాలు

జూనియర్ రియంగ్ హెన్రీ అభిప్రాయపడుతూ "నిర్వహణ దృక్పథాన్ని అనుసరించి పర్యవేక్షకుడు అనేవాడు వ్యవస్థలోని తన ఆధీన, తత్‌సంబంధిత కార్యకలాపాలను నిర్దిష్ట మార్గంలో పయనింపచేయుటకు ఆదేశ అధికారాన్ని వ్యవస్థ నుంచి పొందేవాడు అని, అదే విధంగా ఆధీన ఉద్యోగి లేదా వ్యక్తికి పర్యవేక్షకుడే మొత్తం వ్యవస్థ ప్రతిబింబముగా మిగులుతాడు". అందువల్ల పర్యవేక్షణ అనేది పర్యవేక్షకుని పాత్ర వ్యవస్థ సంబంధాలతో అతను పోషించే, వ్యవహరించేతీరు ఇతరత్రా అంశాలపైనా ఆధారపడి ఉంటుంది. అయితే పర్యవేక్షణ-పర్యవేక్షకుల సహసంబంధము క్రింది స్థాయిల నుంచి అంత్య అధికారపు స్థాయిల చివరకు ఒక అంచే మరొక అంచే కలుపబడి 'సమిష్టిగా సహసంబంధాన్ని' కల్గిఉంటుంది. పర్యవేక్షణ అనేది వ్యవస్థలో విభిన్నస్థాయిలలో పనిచేసే అధికారుల-వారి సంబంధిత అధీనుల మధ్య లక్ష్య నిర్మాణానికి, సాధనకు సంబంధించిన విజ్ఞానాన్ని, నిపుణతను, అనుభవాన్ని పరస్పరంగా ఉపయోగిస్తూ తమ తమ సామర్థ్య స్థాయిలను అధికం కావడానికి ఉపకరించుకుంటూ తమ వ్యవస్థ పరమైన బాధ్యతలను సంతృప్తికరంగా నిర్వహించుకోవడానికి దోహదపడే ప్రక్రియగా భావించాలి. క్లుప్తంగా నిర్వహణలో, పర్యవేక్షణ అంటే 'ఫలితాలను పరిశీలించడమేనని' గుర్తించుకోవాలి.

పర్యవేక్షణ నియంత్రణ, నిర్దేశన వంటి నిర్వహాక విధులన్నింటికన్నా వివిధ సందర్భాలలో భిన్న అర్థాలను కల్గిఉంటుంది. ఎందుకంటే పర్యవేక్షకుడు తన ఆధీనులను నియంత్రించడమో, నిర్దేశించడమోకాక శిక్షణను, సలహాను, సూచనలను అందిస్తూ, వారిని తమ తమ విధులను నిర్వర్తించేలా అడుగడుగున ప్రేరణగా ఉంటూడు. ఇంతటి ప్రధానమైన పర్యవేక్షణ విధి పాత్రను గతంలో చాలాకాలం క్రితమే గుర్తించినప్పటికీ, దాని పుట్టుక, ఆవిర్భావం పైన తగినంత సమాచారం పొందుపరచబడలేదు. అయితే మారుతున్న వ్యవస్థల స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుంటూనే పర్యవేక్షణ తన విధి స్వభావాన్ని సందర్భానుసారంగా మార్చుకుంటూ వచ్చింది.

శాస్త్రీయ నిర్వహణకు పితామహుడుగా గుర్తించబడిన టేలర్ తన 'ఫంక్షనల్ ఫోర్‌మెన్' ప్రతిపాదనలో పర్యవేక్షకుని ప్రాధాన్యతను నొక్కిచెపుతాడు. పర్యవేక్షణా నైపుణ్యం కలిగిన ఫోర్‌మెన్ శ్రామికుల నుంచి అత్యధిక ఉత్పాదక శక్తిని రాబట్టుకోగల నైపుణ్యం కలిగి ఉంటాడు. తరువాత నిర్వహణ శాస్త్రవేత్తలు బహుళ నిర్దేశన సూత్రాన్ని పాటించాలని మొగ్గు చూపెట్టినా పర్యవేక్షణ సూత్ర ఉనికి పట్ల ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



BRAOU

పర్యవేక్షణ ఆధునిక వ్యవస్థల్లో బహుళమైన విధులను పోషిస్తుంది. సమగ్రత ఏకరూపకత కల్గిన సమన్వయీకరణ ప్రక్రియ, నిర్దేశన, నియంత్రణ, సలహా ఇత్యాదివిధులను ఏకకాలంలో కల్గిఉండి సూచించ గల్గిన నిర్వహణ విధి పద్ధతే పర్యవేక్షణ. పర్యవేక్షకుని లేదా పర్యవేక్షణ విధి ఏ వ్యవస్థలోనైనా పాటించబడనప్పుడు, తక్షణంగా కలిగే ఫలితం వ్యవస్థలోని కార్యకలాపాలు చిన్నాభిన్నంగావడం సవ్యత, నిలకడకలిగిన దీర్ఘకాలిక-స్వల్పకాలిక వ్యవస్థ ప్రయోజనాలను నిరాటకంగా సాధించగలుగాన్నప్పుడు పర్యవేక్షణ వ్యవస్థ కొనసాగుదలకు ప్రధానమైనదిగా పరిణిమిస్తుంది.

## 20.3 పర్యవేక్షణ పరిధి (Scope of Supervision)

నిర్వహణకు సంబంధించిన నిర్ణయాల, విధానాల, మార్గదర్శక సూత్రాల సమగ్రజ్ఞానానికి సంబంధించిన వివరణ అంతాకూడా పర్యవేక్షణలో ఇమిడి ఉంటుంది. ఈ వివరణలో భవిష్యత్తులో చేయాల్సిన పనులకు సంబంధించిన సమాచారం కూడా ఉంటుంది. ఈ నిర్వహణ విధానాల ప్రక్రియలపరిధికి లోబడి వ్యక్తులను పనిచేయాల్సిందిగా పర్యవేక్షణ పురికోల్పుతుంది. పర్యవేక్షకుడు ఏంచెయ్యాలో తెలుపుతూ ఎఫ్.యం. మార్క్స్ ఈ కింది విధంగా తెలుపుతాడు.

“పర్యవేక్షకుని విధులు- లక్ష్య నిర్మాణానికీ, సాంకేతిక విషయాలకు సంబంధించి ఉంటాయి. అవి: (1) చేయాల్సిన పనికి సంబంధించిన నియమాలను, సూత్రాలను స్పష్టపరచడం, (2) సూత్రాలలో ఇమిడి ఉన్న సాంకేతికతను విడమర్చడం, (3) వ్యక్తిగతంగా నడుస్తున్న, జరుపాల్సిన పనిపట్ల నిమగ్నత కల్గి ఉండడము.

పైరకంగా బహుళమైన విధుల స్వభావాన్ని పర్యవేక్షకుడు కల్గిఉన్నప్పటికీ, పని స్వభావాన్ని, క్రమాన్ని, పని పరిస్థితిని, వ్యవస్థలో ఉండే స్థాయిని బట్టి పర్యవేక్షకుని విధి స్వభావం మారుతూ ఉంటుంది. కానీ, సాధారణంగా, పర్యవేక్షకుడు సాంకేతికమైన, విద్యుక్తమైన వ్యక్తిగతమైన పాత్రలను మిళితం చేస్తూ వ్యవస్థా పురోగతికి పాటుపడవలసి ఉంటుంది.

పై విధంగా పర్యవేక్షణా పరిధి, స్వభావం వైవిధ్యంతో కనబడినప్పటికీ, పర్యవేక్షణ దాని పద్ధతులను భిన్నమైన వ్యవస్థలలో విస్తృతంగా అన్వయింపబడటం జరుగుతూనే ఉన్నది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి—అభ్యాసం 2**

1. పర్యవేక్షణ అంటే ఏమిటో నిర్వచించండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. ఫంక్షనల్ ఫోర్ మెన్ అంటె ఎవరు?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

BRAOU

## 20.4 పర్యవేక్షణ పద్ధతులు

జె.డి.మిల్లెట్ ప్రకారం పర్యవేక్షణ విధిలో ఆరు శిల్పపద్ధతులు (techniques) ఉన్నట్లుగా భావించవచ్చు. అవి:

1. క్రియారూపంలో పెట్టబోయే ముందు, ఒక యూనిట్ లోభాగమైన ఒక్కొక్క పథకానికి సంబంధించి ప్రారంభ ఆమోదాన్ని పొందడం,
2. ఉద్యోగ ప్రమాణాలను నిర్వచించడం అమలులో పెట్టడం,
3. వివిధ చర్యలపై విత్తపరంగా పరిమితులను విధించడం,
4. కీలకమైన హోదాల్లో ఉండే ఆధీన అధికారుల నియామకం,
5. నిర్వర్తించబడిన పనిపై తిరిగి పంపే నివేదిక,
6. ఫలితాలను పరిశీలించడం.

పై శిల్ప పద్ధతులను ఒక్కొక్కటిగా ఇప్పుడు పరిశీలిద్దాం.

### 20.4.1 పూర్వామోదం పొందడం (Prior Approval)

వాస్తవానికి ఏ వ్యవస్థలోనైనా ఆమోదించబడన లక్ష్యాల నెరవేరికలో పని విభజించబడుతుంది. వ్యక్తిగతంగా చేయాల్సిన పని స్పష్టపరచబడుతుంది. సూక్ష్మంగానో, స్థూలంగానో ఏ వ్యవస్థకయినా ఈ క్రమం తప్పనిసరి. ఈ దశలో వ్యవస్థ సాధారణ లక్ష్యాలను నెరవేర్చాలనుకున్నపుడు ప్రత్యేకంగా పథకాలు రూపొందించబడుతాయి. ఈ రకమైన సాధారణ వ్యవస్థా పరిధిలోని సూత్రాలకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో అధికారులకు బాధ్యతలు అప్పగించబడుతాయి. అవిధంగా బాధ్యతలు అప్పగించబడే క్రమంలోనే సంబంధిత క్షేత్ర అధికారుల ఆమోదాన్ని(పథక అమలుకు సంబంధించి) పరోక్షంగానో, ప్రత్యక్షంగానో పొందినట్లవుతుంది. వారు పథకసాఫల్యతకు అంతిమ బాధ్యులుగా ఉంటారు. ప్రారంభములో పర్యవేక్షణ స్థాయిలనుండి ప్రారంభ సంకేతం వచ్చేదాకా వారు (ఆధీనులు) వేచిచూడాల్సినప్పటికీ, అమలులో విస్తృతమైన బాధ్యత ఆధీన పర్యవేక్షణ స్థాయిల రెండింటిపైనా ఆధారపడుతుంది. ఈ పద్ధతిని అవలంభించడం ద్వారా నిర్వాహణకు కొన్ని ప్రయోజనాలున్నాయి. అవి:

(అ) ఆచరణకు సంబంధించిన సమగ్ర విజ్ఞానం ఈ శిల్ప పద్ధతిని ఉపయోగించడం ద్వారా నిర్వహణకు క్షేత్రస్థాయిలలో ఏం జరుగుతుందో వివరంగా తెలుస్తుంది. క్షేత్రానికి సంబంధించిన ఈ విషయ పరిజ్ఞానం తెలుసుకోవడం ద్వారా క్షేత్ర కార్యరంగానికీ, సాధారణ ప్రణాళికా లక్ష్యాలకు మధ్య ఏవైనా అంతరాలు వచ్చినపుడు, తేడాగానీ సంభవించినపుడు వాటిని తొలగించే అవకాశముంది.

(ఆ) అంటే ఈ పద్ధతిని అవలంభించడం ద్వారా ఆచరణ స్థాయిలో సంభవించిన సాధారణ ప్రణాళికల అన్వయింపు, అపసవ్యతలను సరిదిద్ది సవరించవచ్చును. ఈ సవరణను ఉన్నత స్థాయి నిర్వహణ ఆమోదానికై పంపబడుతుంది. ఈ విధంగా క్షేత్ర స్థాయిలలో అనుభవరీత్యా వచ్చేటటువంటి సవరణ ప్రతిపాదనలను స్వీకరించడం వల్ల నిర్వహణకు ప్రణాళికా బాధ్యత సులభతరమవుతుంది.

(ఇ) వ్యవస్థలో ఉండే సాధారణ ప్రణాళికలన్నీ ప్రాథమికంగా సూక్ష్మరూపంలో ఉంటూ యూనిట్లకన్నింటికి సమానంగా అన్వయింపబడుతాయి. ఈ పని క్షేత్రయూనిట్లన్నీ వాటివాటికి కావాల్సిన కోరికలు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఒక నిర్దిష్ట చర్యారూపాన్ని సూచించగల్గాలి. క్షేత్రానుభవాధారంగా సూచించుకోగల్గిన సూచనలు ఎల్లప్పటికీ కూడా నిజానికి దగ్గరగా ఉండి పనిని, లక్ష్యాలను సాధించడం సులభతరం చేస్తాయి. అయితే క్షేత్ర యూనిట్లు పంపిన ఈ సూచనలను, సలహాలను పంపే సమయంలోనే ఒక్కసారి పరిశీలించగల్గితే మరింత పకడ్బందీగా ఉండవచ్చు.

(ఈ) నిర్వహణలోని ఉన్నత స్థాయిలకు ఎల్లప్పుడు క్షేత్రస్థాయిలలో ఉన్న సమస్యలన్నీ అర్థం చేసుకోవడం సాధ్యపడకపోవచ్చు. ఒక్కొక్క యూనిట్ ఒక్కొక్కసారి ప్రత్యేక సమస్యల స్వభావాన్ని కలిగి ఉండవచ్చు. వాటిని ముందే నిర్ణయించిన ప్రణాళికల ద్వారా పరిష్కరించబోవడం వివేచనతో కూడిన పని అనిపించదు. క్షేత్రస్థాయిలలోని యూనిట్లు తమ సమస్యలను తేల్చేవిధంగా సవివరంగా తెల్పే 'భవిష్యత్ కార్యకలాపాల' ప్రణాళిక ఇద్దరికీ సర్వత్రా అభిలషించదగ్గది. అందువల్ల ఏ ఒక్క (విధాన నిర్ణయ) క్షేత్రస్థాయి కూడా పరిమితులకు బయట ఉండదు. ఒకటి ఎలా చెయ్యాలో తెల్పితే ఏ విధంగా చెయ్యవచ్చునో ఇంకొక స్థాయి తెలుపుతుంది.

పై రకమైన ప్రయోజనాల పథకాన్నీ ముందే క్రియాత్మక యూనిట్లచే ఆమోదింపబడేటట్లుచేసే క్రమంలో ఇమిడి ఉన్నప్పటికీ కొన్ని ఇబ్బందులు కూడా ఉన్నాయి. అవి: (1) సమయం, శ్రమ వృథా అవుతుంది, (2) అనవసరమైన కాగితపుపని, (3) క్షేత్ర వివరాలవల్ల ఉన్నత స్థాయిలలో నిర్ధారించబడే లేదా నిశ్చయించబడే నిర్ణయాలలో ఏర్పాటువంటి వైరుధ్య సంక్లిష్టత, (4) ఉన్నత స్థాయిలలో ఇమిడి ఉన్న విలువైన సమయం వృథాకావడం, (5) నిర్వహణ క్షేత్రస్థాయిలకు వివిధ అంశాలపైనా ప్రతికూలమైన భిన్నాభిప్రాయాలు అభివ్యక్తీకరింపబడటం, (6) ఉన్నత స్థాయిల నుండి క్షేత్ర స్థాయిలకు తిరిగి యథాతథా మార్గం ద్వారా క్రింది స్థాయిల నుండి పై స్థాయిలకు ప్రసరింపబడే ప్రణాళికా సమాచారం- తదితర క్రమం అంత ఒక్కొక్కసారి కష్టతరమైనదిగానూ, సంక్లిష్టమైనదిగా భావింపబడ్తుండవచ్చు. ఈ ఇబ్బందులన్నీ కూడా సులభంగానే తొలగింపవచ్చును. కాని, దానికి అనుకూలంగా కొన్నిసార్లు ఆధీన అధికార్లకు అధికారం దత్తత చేయబడవలెను. ఫలితంగా వారిపై విశ్వాసం, స్వయం బాధ్యత మోపడంవల్ల ఆచరణ సక్రమంగా జరగడం తమ సహజమైన విధిగా భావించడం జరుగుతుంది. ఎక్కువ వయస్సు కలిగిన వ్యవస్థలో పని సూత్రాలు పటిష్టమవుతాయి. ఫలితంగా కార్య రంగములో ఎదురయ్యే సమస్యలు పరిమితమవుతాయి. కార్యరంగము స్పష్టపరచబడి తనంతట తానే పనులు చేసుకొంటుపోవడం జరుగుతుంది. ఇక చిన్న చిన్న వ్యవస్థలో పైన ఉదాహరించబడిన సమస్యలు ఉద్భవించడం అంత అరుదైన అంశము. కాబట్టి ఈ శిల్ప పద్ధతి అన్వయింపు వల్ల కల్గే దుష్ప్రయోజనాలు నియంత్రించబడేవి, అదుపులో ఉంచబడేటువంటివి, వీలయినంత వరకు తప్పించవచ్చు కూడా.

## 20.4.2 ఉద్యోగ ప్రమాణాలను విధించడం (Formulation of Service Coditions)

పర్యవేక్షణ విధి పటిష్టవంతంగా నిర్వహించబడవలెనన్న ఉద్యోగి ప్రమాణాలను విధించడం కూడా ఒక మార్గము. ఫలితాలను సాధించే క్రమంలో ప్రతి ఉద్యోగి తన నిర్వర్తనకు సంబంధించిన నిబంధనలను నిర్వచింపబడుతాడు. ఫలితంగా క్షేత్ర ఏజన్సీలలోని ఆధీన ఉద్యోగుల విద్యుక్తనిర్వహణ పటిమలను నిర్వర్తన స్థాయిలపై అంచనా ఉండటాన్ని ఇది సులభతరము చేస్తుంది. అది అనేక సందర్భాలలో లక్ష్యనిర్మాణం అప్పగించబడి అవి సాధించబడ్డాయా లేదా అన్నప్రమాణాన్ని వ్యవస్థలు ఎక్కువగా దృష్టిలోకి తీసుకొంటాయి. ప్రధానంగా సంక్షేమ కార్యక్రమాల అమలు అప్పగించబడ్డ ఏజన్సీల నిర్వర్తనపై ఈ ప్రమాణాలు ఒక చక్కటి నిఘగా ఉపయోగపడ్తాయి. నిర్దేశించబడిన 'సేవా ప్రమాణాలు' సంక్షేమకార్యక్రమాల్లో సాధించబడ్డాయా లేదా అన్న పరిశీలన అనేది ఈ సేవా స్వభావ కార్యకలాపాలపై ఉండే ఒక పెద్ద నిఘగా భావించాలి.

జె.డి.మిల్లెట్ అభిప్రాయపడ్తూ "ఏదేని ఒక పెద్ద వ్యవస్థలో సేవలను అందించడం కన్న యాంత్రికంగా పనులు జరిగిపోయే ధోరణి పెరిగే అవకాశముంది. కార్యకలాపాలపైన ఒక నిరంతరమైన నిలకడ కల్గిన సేవాప్రమాణికతల నిర్ధారిస్తే తప్ప పనులలో జాప్యము" అంతరించదని అభిప్రాయపడ్డాడు. కొన్ని కొన్ని వ్యవస్థల్లో పనిస్వభావాన్ని బట్టి ప్రమాణాలను నిర్ధారించడం కొన్ని సార్లు వీలుపడకపోవచ్చు. అయినప్పటికీ, ఇట్టి వ్యవస్థలో వాటివాటి గతానుభవానుసారంగా, ప్రత్యేక సందర్భాలలో సంభవించిన సంఘటనల ఆధారంగా పరిమితమైన మేరకు ప్రమాణాలను విధించవచ్చు. 'ప్రమాణాల విధింపు' వల్ల నిర్వహణ స్థాయిల అభిమతాలు ఏమిటో క్షేత్రస్థాయిలు తెల్సుకోవడానికి దోహదపడే 'సమాచారం' అవుతుంది. అట్లాగే క్షేత్రస్థాయిల నిర్వర్తన పటిమను కొలువడానికి కొలబద్దగా ఉపయోగపడుతుంది. రెండు రకాలుగా అటు నిర్వహణకు, క్షేత్రపరిధికి లంకెగా పనికొస్తుంది. చాల వ్యవస్థల్లో "సేవా

BRAOU

ప్రమాణాల విధింపు' నిర్వహణకు పని తీరుపై పంపే 'నివేదనగా' కూడా భావించబడుతుంది. ఫలితంగా ఏట్లాగు నిఘా వేసి లేదా పర్యవేక్షించాలనుకునే నిర్వహణ ఉన్నత స్థాయిలకు, క్షేత్రస్థాయిలలో జరిగే పనికి ఎటువంటి వైవిధ్యం కలుగదు.

## 20.4.3 బడ్జెట్ పరమైన పరిమితులు (Budgetory Limitations)

వ్యవస్థలోని ప్రతియూనిట్‌కు సంబంధించి అప్పగించబడిన పని స్వభావాన్ని బట్టి బడ్జెట్ నిధులు కేటాయించడం జరుగుతుంది. సాధారణంగా పని స్వభావాన్ని, నడుస్తున్న తీరుపై ఈ నిధుల కేటాయింపు ఒక 'నియంత్రణ కారకంగా' పనిచేస్తుంది. నిర్దిష్ట నియమాల కనుగుణంగా, ప్రతి యూనిట్‌లో ఇమిడి ఉండే పనికి ప్రతి ఒక్కటి చొప్పన 'బడ్జెట్ మొత్తాలు' కేటాయించబడటం వల్ల అతివ్యాప్తికాని, నిధుల ఆలస్యం వంటి సమస్యలు ఉండవు. పని సాఫీగా జరుగుతుంది. ప్రభుత్వ వ్యవస్థల్లో ఈ 'నిధుల కేటాయింపు' ప్రధాన పర్యవేక్షణా సాధనంగా గుర్తించబడుతున్నది. అందువల్ల కార్యకలాపాల నిర్వర్తన సామర్థ్యాన్ని అంచనా వేయడమైనా, వ్యవస్థ లక్ష్యాల సాధించడమైనా బడ్జెట్ నియమాలను అమలు పరిచే రీతిపైనే విస్తృతంగా ఆధారపడి ఉంటుందని గమనించాలి.

## 20.4.4 ఆధీనోద్యోగుల ఎంపిక ఆమోదం (Approval of subordinate personnel)

కీలకమైన-ఆధీన ఉద్యోగి బృందాన్ని ప్రత్యక్ష నియంత్రణలోకి తేవడం, వ్యవస్థలోని ఉద్యోగి బృందాన్ని అధికార నియంత్రణలోకి తేవడం ద్వారా వ్యవస్థ యావత్తు సంసిద్ధపరచబడుతుంది. భర్తీ, ఎంపిక, నియమాలు, పదోన్నతి, బదిలీలవంటి ఉద్యోగిబృంద విషయాలన్నిటికి వ్యవస్థ నిర్వహణే బాధ్యత వహిస్తుంది. కొన్నికొన్ని సార్లు అవసరమైన చోట కొన్ని ప్రత్యేక ఏజెన్సీలచే పని చేపట్టబడుతుంది. దానికి అనుకూలంగా వారికి అధికారం దత్తత చేయబడుతుంది. ఆయా ప్రత్యేక ఏజెన్సీలు, అదికారులు అవసరమైన సిబ్బందిని ముందు తేల్చిగానీ, నియామకం చేసి నిర్వహణకు తెల్పడం గానీ చెయ్యవచ్చు. ఈ క్రియాస్థాయి స్వేచ్ఛ ఆయా ఏజెన్సీలకు, అధికారులకు ఇవ్వబడుతుంది. ఈ రకమైన స్వేచ్ఛవల్ల క్షేత్రస్థాయి సమస్యలు చాలావరకు సమసిపోతాయి.

## 20.4.5 పురోగతి నివేదికలు (Sound Reporting System)

వ్యవస్థల్లోని ప్రతి యూనిట్ కూడా తాను నిర్వర్తించిన పనిపట్ల నియతకాలిక (పిరియాడికల్) పురోగతి నివేదికలను పంపాల్సి ఉంటుంది. పనితీరులో, పనిచేపట్టడంలో ఒక ప్రత్యేక యూనిట్‌లో ఎదుర్కొన్న సమస్యలను, అనుభవంలో తేలిన సాధారణ సూత్రీకరణలను, పని సమీక్షను ఈ నివేదికలు పొందుపరుస్తాయి. ఫలితంగా నిర్వహణకు భవిష్యత్ అంచనా వేయడం సులభమవుతుంది. అవసరమైన సహాయసహకారాలు అందించడం కష్టం కాకుండా పోతుంది. నిర్వహణ స్థాయిలు ఏ సందర్భంలోనైనా ఏ విషయంపైనైనా నిర్ణయం తీసుకోవడమో, మార్చడమో, సవరించడమో జరగాల్సి ఉంటే ఈ నివేదికలు సమాచార శకలాలుగా పనిచేస్తాయి.

## 20.4.6 ఫలితాల సమీక్ష (Analysis of Results)

పురోగతి నివేదికలను ఫలితాల సారాంశాన్ని పర్యావలోకించడం ప్రతి వ్యవస్థకు పరిపాటి. ఈ పద్ధతి పర్యవేక్షణలో ఒక రకమైన నిజనిర్ధారణ స్వభావం కల్గి ఉండేటువంటిది. ఈ నిర్ధారణ క్రియవల్ల నిర్వహణకు క్షేత్రస్థాయిల సమాచారంపై స్వయం అనుభవం లభ్యమవుతుంది. ఒక్కొక్కసారి కొన్ని వ్యవస్థల్లో ఆకస్మిక తనిఖీలతోపాటు క్రమం తప్పకుండా 'వార్షిక సాధారణ తనిఖీ' ఉంటుంది. ఈ రకమైన తనిఖీ పని స్థలంలోనే విజయాలపైనా, వైఫల్యాలపైనా ఒక అవగాహనకు రావడానికి దోహదకారి అవుతుంది. వాటి వాటి స్థాయిని బట్టి పరిష్కార మార్గాలను ఆలోచించే అవకాశముంటుంది. కాని ఇటువంటి తరుచుగా జరిగే అధికార 'తనిఖీలు' ఆధీన సిబ్బందికి అంతగా రుచించకపోవచ్చు. కొన్ని కొన్ని సార్లు కొంతవైముఖ్యం ఉన్నప్పటికీ తనిఖీ సమయాల్లో సంభవించే తప్పిదాల సంఖ్య అతి నామమాత్రమై తనిఖీ కేవలం 'నిర్ధారణక్రియ' మాత్రమేనన్న భావన ప్రబలినప్పుడు తనిఖీ



BRAOU

ప్రయోజనాలు నెరవేర్తాయి. లేదా 'తప్పిదాల నిర్ధారణ' పర్యవేక్షణలో భాగమైన సాధనమైన తనిఖీ భావన అని భావిస్తే అసలు 'పర్యావలోకపు' ప్రయోజనం నెరవేరకపోవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. జె.డి. మిల్లెట్ సూచించిన పర్యవేక్షణ శిల్ప పద్ధతులను పేర్కొనండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 20.5 సమర్థవంతమైన పర్యవేక్షణకు అవసరాలు

ఏ రకంగా పర్యవేక్షణకు పద్ధతులు ఉన్నాయో, అట్లాగే 'పర్యవేక్షణా విధి' ఫలప్రదంగా సమ ర్థవంతంగా ఉండాలంటే ఈ క్రింది అంశాలు ముఖ్యం.

సమర్థవంతమైన పర్యవేక్షణలో కొన్ని ప్రభావకారకాలు ఉన్నాయి. అవి: 1. మానవ సంబంధాలు, 2. మంచి నాయకత్వం, 3. విశిష్టమైన సాంకేతిక నిర్వహణ విజ్ఞానం-దాని అవగాహన, 4. క్షేత్ర-ప్రధాన కేంద్రకార్యాలయ సంబంధాలు, 5. పర్యవేక్షణా స్వభావం, పర్యవేక్షించే తీరు; 6. సాంకేతికమైన విధిగా పర్యవేక్షణ మారాల్సి ఉండడం,7. శిక్షణ ఇత్యాది అంశాలన్నీ సమర్థవంతమైన పర్యవేక్షణకు ప్రధాన కారకాలుగా ఉపయోగవడ్తాయని చెప్పాలి.

### 20.5.1 మానవ సంబంధాలు (Human Relations)

పర్యవేక్షణ ఫలవంతము కావడం ప్రధానంగా ఆయావ్యవస్థలలోని ఉన్నత, దిగువస్థాయిల్లో ఉండే ఆంతరంగిక సంబంధాలపైన ఆధారపడి ఉంటుంది. పర్యవేక్షణాధికారం ఒక ప్రత్యేకాధికారికి అప్ప గించడం. అంటే ఆ అధికారాన్ని నిర్బంధమైన రీతిలో తన అహంభావంకు తగినట్లుగానో ఇతరులను కించపరచే విధంగానో ఉండడమని కాదు. అందరిని కలుపుకునే విధంగా సామూహిక భాగస్వామ్యాన్ని ప్రేరేపించే విధంగా ఉండాలి. సమర్థవంతమైన పర్యవేక్షణ మార్గదర్శకత్వాన్ని చూపెట్టడమే కాకుండా అధీనాధికారులకు వివిధ అంశాలపై సూచనలివ్వడం మాత్రమే కాక ఆధీన అధికారులకు స్వచ్ఛందమైన పని సంసిద్ధతను పొందుపర్చేలాగా, వ్యవస్థ లక్ష్యాలను సాధించే విధంగా పర్యవేక్షకుడు ప్రేరేపించగల్గాలి. అధీనస్థాయిల సమస్యలను సమయస్ఫూర్తితో అర్థం చేసుకొని వ్యవవహరించగలిగే పరిణతి పొందిన నాయకత్వం పర్యవేక్షకుడు అందించగల్గాలి. ఆధీన అధికారుల భావాలకు, అభిప్రాయాలకు, ఆవేశాలకు, ఆలోచనలకు తగు ప్రాధాన్యత ఇవ్వబడి, వారి ఉమ్మడి వ్యక్తిగత ధోరణులను సమిష్ట దృక్పథంలో మిళితం చేయగల్గె విధంగా పర్యవేక్షణ పద్దతి ఉండాలి. ఇట్లా చేయుబడడం వల్ల వారివారి భాగస్వామ్యాన్ని వ్యవస్థ కార్యకలాపా లో రూఢిగా అమలు పరచవచ్చు. దని వల్ల సవ్యమైన పర్యవేక్షణ విధానం' ఆధీనస్థాయిలలోని అధికారులు, ఉద్యోగుల పట్ల ప్రదర్శించబడాల్సిన అనుకూల ధోరణిపైన, మానవీయ దృక్పథంపైన ఆధారపడిఉంటుందని చెప్పాలి. జె.డి.మిల్లెట్ ఈ సందర్భములో చెపుతూ, "వ్యవస్థలో ఉండే వ్యక్తులను అర్థం చేసుకోవడంద్వారా, వారి సామర్థ్యాల పట్ల చూపాల్సిన తగు దృష్టిని కేటాయించడం ద్వారా వారి వారి ఉత్పాదకశక్తి సామార్థ్యాలను పూర్ణంగా వినియోగించుకోవడం సాధ్యమవుతుంది. పర్యవేక్షణ కార్యసాధకమవుతుంది".

### 20.5.2 మంచి నాయకత్వం (Leadership)

ఈ అంశము కూడా పర్యవేక్షణలో అతి ముఖ్యమైన భాగము. పర్యవేక్షకుడు క్షేత్రస్థాయిలలోని సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ, ఆయా స్థాయిలలో ఉండే అధికారులు వారికి ఎదురయ్యే

BRAOU

కార్య సందేహాలను నివృత్తి చేసేవాడుగా, సలహాదారుగా, సమిష్టికార్యాచరణ కర్తగా, సమస్యలను ఛేదించే సాధకుడుగా మూర్తిమత్వలక్షణాలతో ఉండగలిగితే, ఒకే త్రాటిపైన ఆధీనులను నడిపించగలిగే చొరవ నాయకత్వపు లక్షణాలను కల్గిఉండాలి. ఈ నాయకత్వ లక్షణాలు పర్యవేక్షక పునాదిని పటిష్టం చేస్తాయి.

### 20.5.3 నిర్వహణ, సాంకేతికవిజ్ఞానం (Managerial & Technical Competence)

సాంకేతికమైన, నిర్వాహణ పరమైన అవగాహన (వ్యవస్థ సమస్యల పట్ల) ఉండడంవల్ల వ్యవస్థలో పర్యవేక్షణ సులభమవుతుంది. వ్యవస్థ ప్రకటిత లక్ష్యాలకు అనుగుణంగా నడుపబడుతున్నదా, కార్యక లాపాలు ఆయా నిర్దిష్ట మార్గాలలో ఆచరింపబడుతున్నావా? లేదా? అనే యోచన, అనుభవాధారిత అవగాహన పర్యవేక్షకునికి కల్గి ఉండి ఆధీన ఉద్యోగులకు ఆ యోచన విలువ ఎంత అవసరమో తెల్పుగలగాలి.

### 20.5.4 కేంద్ర, క్షేత్ర కార్యాలయాల సంబంధాలు

కేంద్ర కార్యాలయానికి, క్షేత్రకార్యాలయానికి మధ్య పని సూత్రాల అన్వయింపులో కానీ, వివిధ రకాలలో ఏర్పరచబడిన సంప్రదాయాలు, కట్టుబాట్లను సందర్భానుసారంగా గౌరవించడం జరగాలి. వీటి ఉల్లంఘన, ఈ రెండింటి కార్యకలాపాల పని ప్రవృత్తిలో ఇబ్బందులను తెచ్చి పెడ్తాయి. అలాగే తప్పిదాలు దొర్లినప్పుడు చిత్తశుద్ధిగా పర్యవేక్షకుడు ఒప్పుకోగల్గాలి. అట్లా అయినప్పుడే ఆధీనులు తాము చేసిన ఒడుదుడుకులను స్పష్టపరచ గలుగుతారు. ఈ విధమైన పరస్పర ఒప్పుకోలు పర్యవేక్షణను పటిష్టం చేస్తుంది.

పర్యవేక్షక రీతులు ఎప్పుడూ కూడా ఖచ్చితంగానూ, నిర్ద్వంద్వంగానూ ఉండకూండా సమయోచి తంగా ఉండాలి. ఆధీనులను నిరుత్సాహపరిచే విధంగానో, బాధపెట్టేదిగానో ఉండకూడదు. అనవసర వివరాల జోలికి పోకుండా ఏర్పరచబడిన మార్గదర్శక సూత్రాల నేపథ్యంలో నిర్దేశనను అందించగల్గితే పర్యవేక్షక పద్ధతిని సమయస్ఫూర్తిగా పాటించినట్లవుతుంది. పర్యవేక్షణను ప్రత్యేకమైన నిపుణకళగా చూడాలి. నిర్వహణలో పర్యవేక్షణ అనేది అతి సాధారణమైనదిగా చూపబడరాదు. మనఃప్రవృత్తి నుండి వ్యవస్థాగత స్థితిగతులను అర్థం చేసుకొనే విధంగా వ్యవహరించడం కాబట్టి ఆధీన, ఉన్నత స్థాయిలలో అనవసరపు జాప్యాన్ని, కాగితపు పనివల్ల దీర్ఘకాలికంగా సమయాన్ని వృథాచేయటాన్ని తప్పించగల్గి, సమయస్ఫూర్తిగా అక్కడికక్కడే పరిస్థితులాధారంగా నిర్ణయీకరణ చేయగల్గాలి. దీనికి సాధారణమైన అనుభవంకాక, పరిస్థితులను అర్థం చేసుకోగల్గే 'ప్రజ్ఞ' అవసరం అవుతుంది.

### 20.5.5 శిక్షణ (Training)

పర్యవేక్షకులు తగు అర్హతలు కల్గి ఉన్నప్పటికి వాటిని మరింతగా పదునెక్కించడానికి శిక్షణ అవసరం. సాంకేతిక పరిజ్ఞానం, మానవ సంబంధాలు, సమాచార ప్రసారం, వాటికి సంబంధించిన విజ్ఞానం; ఆత్మస్థైర్యం, సమయానుకూలత, స్ఫూర్తి, ప్రేరణ, మంచి నాయకత్వ లక్షణాలను కల్గి ఉండడం అవసరం. ఇవన్నీ శిక్షణ కార్యక్రమాలవల్ల సాధించవచ్చు. అందువల్ల పర్యవేక్షణానుభవం ఏర్పరచబడే శిక్షణా రీతిపైన ఆధారపడి ఉంటుందని భావించాలి. అందువల్ల పర్యవేక్షణపై అధిక ప్రభావం ఉంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 4**

1. సమర్థవంతమైన పర్యవేక్షణకు కావలసిన అవసరాలను పేర్కొనండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

BRAOU

## 20.6 సారాంశం

పర్యవేక్షణ వ్యవస్థ లక్ష్యాలను సాధించగలగటానికి ఉపయోగపడే అనేకమైన నిర్వహణ విధులలో ఒకటి. పని స్థలాలలో పర్యవేక్షణ నిర్వహణను ప్రతిబింబిస్తుంది. అధీనుల ప్రవర్తనను మార్చి వారిని కార్యోన్ముఖులను చేస్తుంది. సమర్థవంతమైన పర్యవేక్షణ నిర్వహణకు, అధీనాధికారులకు, ఉద్యోగి బృందానికి మధ్య ఉన్న సమాచార అంతరాన్ని తొలిగిస్తుంది. గరిష్టమైన పాలనా సామర్థ్యాన్ని, సమర్థవంతమైన నిర్వహణకు వెన్నెముకగా పర్యవేక్షణ పనిచేస్తుంది. పర్యవేక్షణ నిర్వహణ రంగంలోనూ, విధులలో విశిష్టస్థానాన్ని కల్గిఉంటుంది.

## 20.7 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

### అభ్యాసం 1

1. వ్యవస్థ లక్ష్యసాధనలో నిమగ్నమైన వ్యక్తుల పనిలోగాని, లక్ష్యసాధనలోగాని అతివ్యాప్తి, ప్రతిరూపణలు రాకుండా వ్యక్తులందరిని సమన్వయం చేయాలంటే వ్యవస్థలో 'పర్యవేక్షణ' అవసరం ఉంటుంది.

### అభ్యాసం 2

1. నిర్దేశిత లక్ష్యాల సాధనలో విభాజ్యమైన వ్యవస్థ వివిధ భాగాలను సమన్వయం చేయడం, ఈ క్రమంలో వ్యవస్థలోని ప్రతి విభాగం వాటికి అప్పగించబడిన లక్ష్యాలు నెరవేర్చాయా లేదా అనేది నిర్ధారించడం లేదా ఫలితాలను సమీక్షించడమే పర్యవేక్షణగా చెప్పవచ్చు.
2. ఒక ప్రత్యేక పనిలో నిపుణత కలిగిన పర్యవేక్షకుడిని ఫంక్షనల్ ఫోర్ మెన్ అని శాస్త్రీయ నిర్వహణ పితామహుడిగా పేరుపొందిన టేలర్ అభిప్రాయం.

### అభ్యాసం 3

1. జవాబుకోసం 20.4 చూడండి.

### అభ్యాసం 4

1. సమర్థవంతమైన పర్యవేక్షణకు కావలసిన అవసరాలు ఏవనగా:

   (అ) సువ్యవస్థితమైన మానవసంబంధాలు,

   (ఆ) మంచినాయకత్వం,

   (ఇ) నిర్వహణ, సాంకేతిక విజ్ఞానం,

   (ఈ) కేంద్ర, క్షేత్రకార్యాలయాల మధ్య మంచి సంబందాలునెలకొనడం,

   (ఉ) పర్యవేక్షకులకు తగు శిక్షణ సౌకర్యాలు కల్పించడం.

## 20.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

### I. క్రింది వాటికి 20 పంక్తులలో జవాబు రాయండి

1. సమర్థవంతమైన పర్యవేక్షణను నిర్ణయించు అంశాలను చర్చించండి.
2. వివిధ వ్యవస్థలలో అన్వయించబడే లేదా పాటించబడే సాధారణ పర్యవేక్షణా శిల్ప పద్ధతుల గూర్చి వ్రాయండి.

B R A O U

3. వ్యవస్థలో పర్యవేక్షణ ఎందుకు అవసరమో తెల్పండి?

4. నియంత్రణ - పర్యవేక్షణకు మధ్య ఉన్న తేడాను వివరించండి?

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. పర్యవేక్షణ అంటే ఏమిటి?

2. ఒక వ్యవస్థలోని పర్యవేక్షణ పరిధిని వివరించండి?

## 20.9 సంప్రధింపు గ్రంథాలు


1. Koontz and O'Donnell : Esseentials of Management.
2. Avasthi and Maheswari : Public Administration.


రచయిత: కె. మురళిమనోహర్

B R A O U

# భాగం-21 : ప్రజాసంబంధాలు

విషయక్రమం


21.0 లక్ష్యాలు

21.1 పరిచయం

21.2 అర్థవివరణ, నిర్వచనాలు

21.3 ప్రజాసంబంధాలు - ప్రాపగాండ

21.4 ప్రజాసంబంధాలు - ప్రచారం

21.5 ప్రజాసంబంధాల ఆవశ్యకత

21.6 ప్రజాసంబంధాల ప్రక్రియ

21.6.1 సమాచార సేకరణ

21.6.2 కార్యక్రమ ప్రణాళిక

21.6.3 ప్రసారాలు

21.6.4 సమీక్షా, మూల్యాంకనం

21.7 ప్రజాసంబంధాల పద్ధతులు

21.8 విమర్శనాత్మక పరిశీలన

21.9 సారాంశం

21.10 మీఅవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

21.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

21.12 సంప్రదింపు గ్రంథాలు


B R A O U

## 21.0 లక్ష్యాలు

వ్యవస్థలలో ప్రజాసంబంధాల ప్రక్రియ, పద్ధతులు, దాని ఆవశ్యకత గూర్చి వివరించడానికి ఈ భాగం ప్రయత్నిస్తుంది. ఈ భాగం చదివితే మీరు కింది అంశాలు వివరించగలుగుతారు.

- ప్రజాసంబంధాలు అంటే ఏమిటి,
- వ్యవస్థలలో దాని ఆవశ్యకత,
- ప్రజాసంబంధాల ప్రక్రియ ఎలా జరుగుతుంది,
- ప్రజాసంబంధాలలో పాటించే పద్ధతులు.

## 21.1 పరిచయం

వ్యవస్థా నిర్వహణ కార్యకలాపాల నియంత్రణ కేవలం వ్యవస్థలోని పై స్థాయిలకే పరిమితం అవుతాయనే భావన అర్థరహితమని ప్రస్తుతం అంతటా చెలామణిలో వున్నది. నిర్వహణ తప్పనిసరిగా, తన వ్యవస్థకు సంబంధించిన ప్రజలతో నిరంతర సంబంధాలు ఏర్పాటుచేసుకోవడమే కాకుండా వారిని

సంతృప్తిపరిచే లక్ష్యం కలిగివుండటం గమనించవచ్చు. ఈ సందర్భంలోనే "ప్రజాసంబంధాలు" అనే భావన మొత్తం వ్యవస్థ నిర్వహణలోనే అతి ముఖ్య పాత్ర వహిస్తున్నదని చెప్పవచ్చు.

ప్రజాసంబంధాల గురించి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో చర్చలు జరుగుతున్నప్పటికి ఈ అంశానికి సంబంధించిన పరిశోధనలో అనుకున్నంత పురోగతి సాధించలేదని చెప్పవచ్చు. అందువల్లనే ఈ భావనకు సంబంధించిన సమాచారం అసంపూర్ణంగానే వున్నట్లు పేర్కొనవచ్చు. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాల పరిశోధనాంశాల గుర్తింపులో దీనికి తగిన స్థానం లభించలేదనే చెప్పాలి. అయితే ఈ మధ్య కాలంలో "ప్రజాసంబంధాల" పై ఎంతో శ్రద్ధ కనపరుస్తున్నట్లు గమనించవచ్చు. పారిశ్రామిక విప్లవం తరువాత పారిశ్రామిక ఉత్పత్తులు, వాటి వ్యాపారం విపరీతంగా పెరగడం వల్ల వ్యవస్థానిర్వహణ విధులలో ప్రజా సంబంధాలకు సంబంధించిన విధులను తప్పనిసరిగా చేర్చవలసిన అవసరం ఏర్పడింది. ప్రభుత్వాలకు సంబంధించినంతవరకు ఎంతో మంది దయార్ద్ర రాజ్యాధీశులు 'ప్రజావాణి' ని వినటానికి ముఖ్యంగా వారి కోరికలు పరిశీలంచటానికి, ఫిర్యాదులు విచారించటానికి ఏదోఒక రూపంలో ప్రజాసంబంధ వ్యవస్థను ఏర్పరిచినట్లు చరిత్రలో తార్కాణాలున్నాయి. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడ్డతరువాత ఈ ప్రజాసంబంధాల భావనకు మరింత ప్రాచుర్యమేర్పడి మొత్తం రాజకీయ వ్యవస్థ 'ప్రజాప్రాతినిధ్యంపై' ప్రజా సంబంధాలపై ఆధారపడి అభివృద్ధిచెందే క్రమమేర్పడింది.

## 21.2 అర్థవివరణ, నిర్వచనాలు

సామాజిక శాస్త్రాలలో ఇతర భావన మాదిరిగానే 'ప్రజాసంబంధాలు' అనే భావన నిర్వచన విషయంలో ఏకాభిప్రాయం లేదు. సామాజిక శాస్త్రాలకు సంబంధించిన 'అంతర్జాతీయ విజ్ఞానదర్శిని(Encyclopaedia)' ప్రజాసంబంధాలు అంటే సమాచారాన్ని తెలియజేయడానికి తద్వారా తన ఆశ్రితుల అభిప్రాయాలను, ప్రవర్తనను అనుకులంగా మలచుకోవడానికి చేసే వ్యవస్థీకృతమైన ప్రయత్నమని భావించింది. అందువల్ల ప్రజాసంబంధాలలో 'కార్యకరణ', 'ప్రభావ' అంశాలుంటాయని వ్యవస్థకార్యకలాపాలు కారణరూపం దాల్చినప్పుడు, దానికి సంబంధించిన విషయంలో ఆ ప్రజల ప్రవర్తన లేదా ప్రతిస్పందన 'ప్రభావ' మవుతుంది. అందువల్ల 'ప్రజాసంబంధాల' నే భావనలోకార్యకర్తల ప్రభావ సంబంధాలకు చెందిన ప్రక్రియగా భావించవచ్చును. ఈ విషయాన్ని ఇంకా స్పష్టపరచాలంటే ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్, లండన్ నిర్వచించినట్లు ప్రజాసంబంధాలంటె వ్యవస్థకు దాని ప్రజలకు మధ్య పరస్పర అవగాహనను ఏర్పరచి నిర్వహించుటకు శాశ్వత ప్రాతిపదికపై చేసే ప్రణాళికా బద్ధమైన ప్రయత్నం. అందువల్ల ప్రజాసంబంధాలంటే తనకు సంబంధించిన ప్రజల సౌహార్ద అవగహనను పెంపొందించుకుంటు కావలసిన సహకారం పొందటం. డెన్నీ గ్రీన్‌వార్ట్ చెప్పినట్లు ప్రజాసంబంధాలనేది ప్రజల అభిరుచిని తెలుసుకొని వాటికి తగిన విధానాలను పద్ధతులను రూపొందించి ప్రజావగాహనను పొందుటకు వీలుగా ప్రణాళికాబద్ధమైన, ఆచరణాత్మక కార్యక్రమాన్ని అమలుజరపడం. అదే విధంగా ఎడ్వర్డ్ ఎల్ బెనర్జి, "సమాచారం అందించడం, ఒప్పించడం, సర్దుబాట్లద్వారా ఒక కార్యకలాపానికి లేదా సంస్థకు ప్రజల మద్దతును సాధించేందుకు చేసే ప్రయత్నమే ప్రజాసంబంధాలు అనవచ్చు" అని పేర్కొన్నాడు.

సామ్ బ్లాక్ దృష్టిలో "సత్యము, విజ్ఞానం, పూర్తి సమాచారాల ఆధారంగా పరస్పర భేదాలను రూపుమాపి పరస్పర అవగాహనను పెంపొందించుటకు పరస్పరం తెలియజేసుకోవడానికి తోడ్పడేదే 'ప్రజాసంబంధాల'ని" అనవచ్చును. 'ప్రజాసంబంధాలలో' ఈ విధంగా వ్యవస్థనుండి అందుకు సంబంధించిన ప్రజలకు స్వేచ్ఛగా సమాచార ప్రసరణ జరిగి విభేదాలను, వైరుధ్యాలను తొలగించి పరస్పర అవగాహనను పెంపొందిస్తుంది.

ప్రజా సంబంధాలు వ్యవస్థ నిర్వహణలో ఒక అనిర్వచనీయమైన అంతర్భాగం. ప్రజలలో సదవగాహనను పెంపొందించి వ్యవస్థ తన లక్ష్యాన్ని సాధించడంలో ఇది ఎంతో తోడ్పడుతుంది. ఈ విధంగా మొత్తం వ్యవస్థనే ప్రభావితం చేసే స్థాయిలో ప్రజాసంబంధాలనే భావన విస్తరించుకొని ఉంటుంది. ఈ సందర్భంలో - ఎడ్వర్డ్ జె. రాబిన్‌సన్ ప్రజా సంబంధాలను విపులంగా నిర్వచించి అందులోని

BRAOU

## 16.9 సంప్రదింపు గ్రంథాలు


1. M.P. Sharma & Sadhana : Public Administration: Theory and Practice.

2. Avasthi & Maheswari : Public Administration.


రచయిత : పి. కృష్ణమూర్తి

BRAOU

# భాగం-17 : కేంద్రీకరణ, వికేంద్రీకరణ

విషయక్రమం

17.0 లక్ష్యాలు
17.1 పరిచయం
17.2 అర్ధవివరణ, నిర్వచనాలు
17.3 కేంద్రీకరణ, వికేంద్రీకరణ: కొన్ని సమస్యలు
17.4 వికేంద్రీకరణ: కొన్ని అంశాలు
17.5 కేంద్రీకరణ, వికేంద్రీకరణను నిశ్చయించే కారకాలు
17.5.1 బాధ్యతా కారకాలు
17.5.2 పాలనా కారకాలు
17.5.3 విధ్యుక్త కారకాలు
17.5.4 బహిర్గత కారకాలు
17.6 కేంద్రీకరణ
17.6.1 లాభాలు
17.6.2 నష్టాలు
17.7 వికేంద్రీకరణ
17.6.1 లాభాలు
17.7.2 నష్టాలు
17.8 సారాంశం
17.9 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
17.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు
17.11 సంప్రదింపు గ్రంథాలు

## 17.0 లక్ష్యాలు

ఈ భాగంలో కేంద్రీకరణ, వికేంద్రీకరణలకు సంబంధించిన వివిధ అంశాలను గురించి చర్చించబడింది. ఈ భాగం చదివితే మీరు క్రింది విషయాలను తెలుసుకోగలుతారు.

- కేంద్రీకరణ, వికేంద్రీకరణ నిర్వచనాలు,
- పాలనావ్యవస్థ సామర్ధ్యాన్ని సాధించడంలో వాటి ఉపయుక్తత,
- వాటి లాభనష్టాలు.

## 17.1 పరిచయం

వ్యవస్థలో అధికారాలు కేంద్రీకరించబడి ఉండాలా? లేదా వికేంద్రీకరించబడి ఉండాలా? అనేది నేటి వ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్యలలో ఒకటిగా చెప్పవచ్చు. వాస్తవంగా చెప్పాలంటే నేడు ప్రభుత్వానికి, పాలనకు ఎదురయ్యే సమస్యలలో ఇది ప్రధానమయినది. సామాజిక - ఆర్థిక ప్రణాళిక

BRAOU

అంతా లైన్ కార్యకలాపాలకే పరిమితం కాకుండా నిర్ణయాలు చేయడం, వాటిని అమలుపర్చడంలో ఒక విధమైన ప్రయోగానికి వీలు కలుగుతుంది. చార్లెస్ వర్త్ అభిప్రాయం ప్రకారం, 'వికేంద్రీకరణ కేవలం పాలనాసామర్థ్యాన్ని పెంచడానికే కాకుండా మరెన్నో విధాలుగా ఉపయోగాలు కలిగివుంది. ఇది పౌరునిలో తాను వ్యక్తిగతంగా తగినవాణ్ణే అనే భావనను పెంపొందిచడంలో చక్కటి ప్రభావాన్ని చూపుతుంది. ఇది ఉత్తేజపర్చు భావాలను కలిగివుంది.'

## 17.7.2 నష్టాలు

వికేంద్రీకరణ కొన్ని నష్టాలను కూడా కలిగివుంది. ఈ పద్ధతి స్థానిక సంకుచిత భావనలను పెంచుతుందని కొందరి అభిప్రాయం. దాని వల్ల జాతీయ భావన లోపించడం జరుగుతుంది. ఎక్కువ వికేంద్రీకరణ అరాచకానికి దారితీసి కార్యకలాపాల సమన్వయం కష్టతరం చేస్తుంది. ధారణంగా ప్రభుత్వ పాలనలోని అధీన అధికారులలో తగినంత పరిజ్ఞానం ఉండకపోవడం వల్ల ఈ వికేంద్రీకరణ అసమర్థతకు దారితీస్తుంది. అంతేకాకుండా, ఈ పద్ధతిలో లంచగొండితనం, అసమర్థత ఎక్కువగా కనబడుతుంది. పాలనతో ప్రజలు విసుగుచెందడమే కాకుండా విఫలమవుతారు కూడా. పంచాయితీరాజ్ పాలనలోని లంచగొండితనం, అసమర్థతకు ప్రజలెంతవరకు విసుగుచెందినారనేది మనకు తెలిసిందే కదా! వికేంద్రీకరణ ఎక్కువ ఖర్చుకు దారితీస్తుంది. ఇది ఆర్థికంగా దానికది ఆధారపడేవిధంగా కూడా ఉండదు. అక్షరాస్యత, తలసరి ఆదాయం, జీవన ప్రమాణం మొదలైన వాటికి సంబంధించిన జాతీయ కనీస ప్రమాణాలను సాధించాలనే రాజకీయ ఆరాటం ఈ పాలన వికేంద్రీకరణ పద్ధతిలో నిరుత్సాహపడి, అవేవి సాధించుటకు వీలుపడదు. వికేంద్రీకరణ ప్రజాస్వామ్యాన్ని తీసుకురాలేదనేది చరిత్ర తేల్చిన విషయం. కె. శేషాద్రి అభిప్రాయంలో వికేంద్రీకృత పాలన ప్రజాసేవలను ప్రయివేటు సేవలుగా మారుస్తుంది. ఎందుకంటే గ్రామ ప్రాంతాలలో అట్టడుగు ప్రజలను పెత్తందార్లు పెట్టే కష్టాలకు వ్యతిరేకంగా అప్పీలు చేసుకోవడానికి ఏ న్యాయస్థానం ఉండదు. ఈ విధమైన పాలనా వికేంద్రీకరణ లోపాలను తగ్గించడం కోసం ప్రతి వ్యవస్థ స్థాయికి ఒక నిర్దిష్టమైన పరిధిని స్పష్టంగా, సరియైన పర్యవేక్షణ వంటి రక్షణలను పాలనా వ్యవస్థలో ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతగానో ఉంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 6**

1. వికేంద్రీకరణ వల్ల కలిగే ప్రయోజనాలేమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 17.8 సారాంశం

వ్యవస్థ నిర్మాణంలో నిర్ణయాలు చేసే అధికారం ఏస్థాయిలో ఎంతవుందనే విషయంతో కేంద్రీకరణ, వికేంద్రీకరణ సమస్య ముడిపడివుంటుంది. దానిపై జరిగిన చర్చ ద్వారా వీటి లాభ-నష్టాలు సమపాళ్ళల్లో ఉన్నాయని తెలుస్తుంది. కాబట్టి కేంద్రీకరణ, వికేంద్రీకరణ, ఈ రెండింటిలో ఏ ఒక్కదాన్ని మంచి వ్యవస్థా సూత్రంగా పరిగణించడానికి వీలులేదు. అవి సందర్భానుసారం ప్రయోజనాన్ని కలిగి ఉంటాయి. విధాన రూపకల్పనని కేంద్రీకరించి, దాని అమలును వికేంద్రీకరించాలి. ప్రణాళికలు పారిశ్రామికాభివృద్ధి, ప్రసారాలు, రవాణా వంటి జాతీయ ఏకరూపత, జాతీయ ప్రమాణాలు సాధించవలసిన విషయాల్లో కేంద్రీకరణే సరియైనదని కొందరు అంటారు. నిర్ణయాల అమలు తగిన ఆధీన స్థానాలకు వికేంద్రీకరించాలి. అంతేకాకుండా, ప్రతి ప్రభుత్వ వ్యవస్థలో క్షేత్ర అధికారులకు నిర్ణయాలు తీసుకోవడంలో తగిన అధికారాలిచ్చి, ఆ అధికారం న్యాయసమ్మతంగా ఉన్నదీ, లేనిదీ పై అధికారులు చూసే విధంగా ఉండాలి. ఒక స్థిర వ్యవస్థలో కేంద్రీకరణ, వికేంద్రీకరణ సక్రమంగా జరపడానికి ఉపయోగపడాలి, కాని సమస్యలు సృష్టించటానికి కాదని ముత్తాలిబ్ అభిప్రాయం.

B R A O U

## 17.9 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

**అభ్యాసం 1**

1. "వ్యవస్థలోని పై స్థాయిాలలో అధికారాన్ని కేంద్రీకరించడాన్ని, ఆధీన స్థాయిాల పాత్రను తగ్గించేదాన్ని, నిర్ణయాలు చేసే అధికారం పైస్థాయీ లేదా ప్రధాన కార్యాలయంలో ఉండటాన్ని కేంద్రీకరణగా" చెప్పవచ్చు.

2. వికేంద్రీకరణలో ఇమిడి ఉన్న అంశాలు ఏవనగా: (అ) చాలా వరకు నిర్ణయాలు క్రింది స్థాయిాలలోనే తీసుకోవడం, (ఆ) ప్రజలను ప్రభుత్వ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేటట్లు చేయడం, (ఇ) క్రింది స్థాయిలో జరిగే పనిని క్రింది స్థాయిాలోనే సమన్వయ పరచడం.

**అభ్యాసం 2**

1. జవాబు కోసం 17.3 చూడండి

**అభ్యాసం 3**

1. కొన్ని నిర్ణీత అధికారాలు, విధులను ఆధీనులకు దత్తం చేయడాన్ని అధికార దత్తత అంటారు. ఇందులో ఉన్నతాధికారి ప్రధాన నిర్ణయాధికారాలను తనలోనే ఉంచుకొని మిగిలినవి ఆధీనులకు కాలానుగుణంగా దత్తత చేయడం జరుగుతుంది. దత్తత చేసిన అధికారాలను దత్తం చేసిన వారు తిరిగి ఎప్పుడైనను తీసుకోవచ్చు. ఉన్నతాధికారి తన పనిలో ఉపశమనం పొందుటకు ఇది దోహదం చేస్తుంది. అధికార దత్తత ఉన్నతాధికారికి న్యాయం చేకూర్చడానికి ఉద్దేశింప బడింది. అయితే అధికార కేంద్రీకరణలో ఆధీనుడికి న్యాయం చేకూర్చబడుతుంది. అధికార వికేంద్రీకరణలో అధికారం ఆధీనుడికి విస్తరించబడుతుంది.

**అభ్యాసం 4**

1. కేంద్రీకరణ, వికేంద్రీకరణను నిశ్చయించే కారకాలు నాలుగు. అవి: (అ) బాధ్యతా కారకాలు, (ఆ) పాలనా కారకాలు, (ఇ) విద్యుక్త కారకాలు, (ఈ) బహిర్గత కారకాలు.

**అభ్యాసం 5**

1. కేంద్రీకరణ వలన నష్టాలు ఏవనగా:

   (అ) పై స్థాయిాలో అధికారం కేంద్రీకరించబడటం వలన పనిలో జాప్యానికి దారి తీస్తుంది.

   (ఆ) నిర్ణయాలు చేయడంలో సరళత భావం ఉండదు. నిర్ణయాలు అవి ప్రభావం చూపే ప్రాంతాలకు దూరంగా ఉంటాయి.

   (ఇ) నిర్ణయీకరణలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించదు.

**అభ్యాసం 6**

1. వికేంద్రీకరణ వల్ల ప్రయోజనాలు ఏవనగా:

   – నిర్ణయీకరణ క్షేత్రస్థాయిలో జరుగుతుంది.

   – నిర్ణయీకరణ ప్రక్రియను వికేంద్రీకరించడం వల్ల పాలనలో జాప్యం తగ్గుతుంది.

   – నిర్ణయాలు చేయడంలో ప్రజల భాగస్వామ్యన్ని ప్రోత్సహిస్తుంది.

B R A O U

స్వీకరించేవాడు సందేశాన్ని స్వీకరించడానికి సన్నద్ధుడై ఉండాలి. ప్రసారాన్ని పంపేవాడు, స్వీకరించేవాడు ఒకే రీతిలో అర్థం చేసుకోనట్టయితే, ఆ ప్రసారం పూర్తికాదు.

స్వీకరించేవాడు ప్రసారాన్ని అపార్థం చేసుకున్నా, తప్పుగా అర్థం చేసుకున్నా ప్రసారంలో అంతరాయం కలుగుతుంది. మనం యింతకు ముందే తెలుసుకున్నట్టుగా, ప్రసార ఉద్దేశ్యం వ్యవస్థ ధ్యేయాన్ని సాధించడానికి దాని క్రియలో మార్పుతేవడం. అందుకని, ప్రసార పటిష్టతను తెలుసుకోవడానికి తిరిగి అందించడం ముఖ్యం. దీన్నే ఇంగ్లీషులో ఫీడ్ బాక్ (Feed back) అంటారు. దీనివల్ల అర్థంచేసుకోవాల్సిన విధంగా ప్రసారం అర్థం చేసుకుంది లేనిది, ఆశించిన విధంగా వ్యవస్థలో మార్పువచ్చింది, లేనిది తెలుసుకోవీలవుతుంది. ఇది, పంపినవాడికి, స్వీకరించినవాడికి మధ్యనున్న "ప్రసారలోపం" (Communication gap) పూడ్చడానికి వీలవుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి-అభ్యాసం 3**

1. ఫీడ్‌బ్యాక్ (Feed back) అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. ప్రసార ఉద్దేశ్యం నెరవేరాలంటే ఏమిచేయాలి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 19.5 వ్యవస్థలో ప్రసార ప్రవాహం

ఇటీవల సంవత్సరాలలో సమాచారం చాల పెరగడంవలన అది సమాచార భారం(over load)గా మారింది. అందుకని, వయవస్థకు కావాల్సింది సమాచారము కాదు. సరైన సమాచారము. సమర్థవంతమైన నిర్ణయాకరణకు ఏ సమాచారము కావాలో నిర్ణయించాల్సింది నాయకుడు. వ్యవస్థలో ప్రసారం అధఃముఖంగా, ఊర్ధ్వముఖంగా, అడ్డంగా ప్రవహిస్తుంది. ఈ ప్రసారాల గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

### 19.5.1 అధఃముఖ ప్రసారం (Downward communication)

ఇది సాంప్రదాయ ప్రసార ప్రవాహా పద్ధతి. అధఃముఖ ప్రసారం వ్యవస్థలో పైనుంచి, క్రిందికి, లేక పై అధికారులనుంచి అధీనోద్యోగులకు ప్రవహిస్తుంది. ఇటువంటి ప్రసార ప్రవాహం అధికారయుత వ్యవస్థల్లో కనిపిస్తుంది. అధఃముఖ ప్రసారం మౌలికంగా, వ్రాతపూర్వకంగా ఉంటుంది. సూచనలు ఉపన్యాసాలు, సమావేశాలు వగైరాలు, అధఃముఖ ప్రసారంలో మౌలిక ప్రసారం సాధనాలుగా రాబడుతాయి. వ్రాతపూర్వక అధఃముఖ ప్రసారం లేఖల ద్వార, చేతి పుస్తకాల ద్వార జరుగుతుంది.

అధఃముఖ ప్రసారంలో సమాచారం తరుచుగా పోతుంది లేక అసలు అర్థాన్నుంచి వేరుచేయబడుతుంది. చాల సూచనలు లేక ఆదేశాలు చదువబడక పోవడమో, చదివినా అర్థం కాకపోవడమో

జరుగుతుంది. అందుకని తిరిగి అందించడం అవసరమౌతుంది. దానివల్ల(feed back) పంపినవాడి ఉద్దేశం స్వీకరించినవాడు అర్థం చేసుకున్నది, లేనిది తెలుస్తుంది. దీని వలన కాలయాపన జరుగుతుంది.

### 19.5.2 ఊర్ధ్వముఖ ప్రసారం (Upward communication)

అధఃముఖ ప్రసారానికి ఊర్ధ్వముఖ ప్రసారము వ్యతిరేకం. ఊర్ధ్వముఖ ప్రసారంలో సమాచారం ఆధీనోద్యోగుల నుంచి పై అధికారులవరకు ప్రయాణంచేస్తుంది. ఊర్ధ్వముఖ ప్రసారంలో సూచనలు, అప్పీళ్ళు, ఫిర్యాదులు, సామూహికసభలు, సుస్థితిపై ప్ర శ్నావళులు, వగైరాలు ప్రసార సాధనాలుగా వాడబడతాయి.

ఊర్ధ్వముఖ ప్రసారంలో తరచుగా సమాచారం వడగట్టబడుతుంది. అనుకూలంగాలేని సమాచారం పైఅధికారుల వరకు చేరకుండా ఆపబడుతుంది. ఊర్ధ్వముఖ ప్రసారసాధనం సమర్థవంతంగా వాడదలచుకుంటే, ఆధీనోద్యోగులు స్వేచ్ఛగా మసలుకునే వాతావరణం కల్పించాలి. అటువంటప్పుడు వాళ్ళు స్వేచ్ఛగా భావాలను వ్యక్తపరచడానికి వీలుపడుతుంది. పై అధికారులే అటువంటి వాతావరణాన్ని కలిగించాలి.

### 19.5.3 పార్శ్వముఖ ప్రసారం (Crosswise Communication)

ఇటువంటి ప్రసారం దిగంతసమంగా లేకా ఒక మూలనుండి ఎదురుమూలకు (Diagonal)గా ఉంటుంది. ఒకే హోదాగల అధికారులు లేదా వ్యవస్థల్లోని సమాన స్థాయిాలలో ఉండే వ్యక్తులతో, జరిపే ప్రసారాన్ని దిగంతసమ ప్రసారమంటారు. వేరువేరు స్థాయిలలో ఉన్న వ్యక్తులతో, నివేదించాల్సిన సంబంధం లేని వారితో జరిపే ప్రసారాన్ని డయాగ్నల్ ప్రసారం అంటారు. సమాచార ప్రవాహాన్ని వేగిర, రచడం, అవగాహనను మెరుగుపరచడం వ్యవస్థ లక్ష్యసాధనకు కృషిని సమన్వయపరుచుట' ఈ రకపు ప్రసారం ఉద్దేశ్యం. ఈ అడ్డ ప్రసారంలో లాంఛన ప్రాయంకాని, మౌఖిక, సమావేశాలు సాధనంగా వాడుతారు. కంపెనీ వార్తాపత్రికలు, మాగజైన్‌లు, బుల్లెటిన్ బోర్డులు వ్రాతపూర్వక ప్రసార సాధనాలుగా వాడతారు. అడ్డ ప్రసారంలో సమాచారం ఆజ్ఞాపరంపరను పాటించదు. అందుకని సమస్యలు అరికట్టడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ రకపు ప్రసారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూన్ట్జ్ ఓడానెల్ ఈ విధంగా పేర్కొన్నారు. అవి:1. ఎక్కడెక్కడైతే సమంజసమో అక్కడే పార్శ్వముఖ సంబంధాలను ప్రోత్సహించాలి, 2.తమ అధికారాన్ని మించి ఆధీనోద్యోగులు మాటివ్వరాదు, 3. ఆధీనోద్యోగులు ముఖ్యమైన అంతర్ శాఖీయ కార్యకలాపాల గురించి తమ పై అధికారులకు తెలియచేయాలి.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి- అభ్యాసం 4

1. వ్యవస్థలలో ప్రసారం ఎన్ని రకాలుగా ప్రవహిస్తుంది?

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 19.6 ప్రసార పద్ధతులు (Methods of Communication)

ప్రసార పద్ధతుల్లో ముఖ్యమైనవి మూడు. అవి: (అ) లిఖిత, (ఆ) మౌఖిక, (ఇ)సంజ్ఞలు దాదాపు అన్ని వ్యవస్థల ప్రసార పద్ధతిక్రమంలో ఈ పద్ధతులు అనుసరించబడుతున్నాయి.

అంశాలను గురించి పేర్కొన్నాడు. అతని దృష్టిలో ప్రజాసంబంధాలనే భావన ఒక అప్లయిడ్ సామాజిక ప్రవర్తనా శాస్త్రంగా ఈ క్రింది విధులు కల్గి ఉంటుంది. అవి:

- వ్యవస్థకు సంబంధించిన ప్రజల దృక్పథాలకు కొలమాన మేర్పరచి, వాటిని సమీక్షించి వ్యాఖ్యానిస్తుంది.
- వ్యవస్థ ఉత్పత్తుల, ప్రణాళికలు, విధానాలు ఉద్యోగుల విషయంలో ప్రజల మద్దతును అంగీకరించి కలిగించే విధంగా, వ్యవస్థ లక్ష్యాలను నిర్వచించి ప్రజల అవగాహనను పెంపొందిస్తు నిర్వహణకు సహాయపడుతుంది.
- వ్యవస్థకు సంబంధించిన ప్రజల ఆసక్తుల, అవసరాల, దృక్పథాల పరిధిలో వ్యవస్థా లక్ష్యాలను పొందుపరచడం.
- ప్రజాభిష్టాన్ని అనుకులంగా ఏర్పరచుకుని వారి అంగీకారాన్ని సంపాదించాటానికి కావాల్సిన కార్యక్రమాన్ని రూపొందించి అమలు జరిపి, సమీక్షించడం.

ఎడ్వర్డ్ రాబిన్ సన్ నిర్వచనం ప్రజాసంబంధాలకు సంబంధించినంత వరకు ఎన్నో మౌలికమైన ప్రశ్నలను రేకెత్తిస్తుంది. వ్యవస్థ ఎన్నో రకాల ప్రజాసమూహాల నుండి వ్యవస్థ ముందుగా తనకు సంబంధించిన ప్రజలను గుర్తించాలి. ఆతరువాత వారి సహకారం పొందడానికి వ్యవస్థ లక్ష్యాలని నిర్వచించి వారి ముందుంచాలి. అదే విధంగా పరస్పర అవగాహనను పెంపొందించి, వ్యవస్థపై అందుకు సంబంధించిన ప్రజలలో నమ్మకాన్ని కల్గించాలి. అవసరమైతే వ్యవస్థ ప్రజాభీష్టానికనుగణంగా తన కార్యక్రమాన్ని సవరించి మరీ దగ్గరవడానికి ప్రయత్నించాలి. ఈ విధంగా ప్రభుత్వ వ్యవస్థలలో పౌరులను దృష్టిలోకి తీసుకోవలసి వుంటే, ఒక ఆటోమొబైల్ కంపెనీ తనకు సంబంధించిన మోటార్ వాహనాల అధిపతులను, ఒక ఐస్‌క్రీమ్ కంపెనీ అయినట్లయితే ఐస్‌క్రీమ్ వినియోగదారులతో సంబంధాలు పెట్టుకోవాల్సిఉంటుంది.

ఏ వ్యవస్థ అయిన తనకు సంబంధించిన ప్రజా సముదాయాలను గుర్తించిన తరువాత వారితో ఏ విధంగా, ఎటువంటి సంబంధాలు ఏర్పరుచుకోవాలి అన్నది ఆతరువాత ముఖ్యమౌతుంది. అయితే వ్యక్తులకు భిన్నాభిప్రాయాలు, చిన్న చిన్న పేచీలుంటాయి. కనుక ఒక్కొక్కప్పుడు వారిలో భేదాభిప్రాయం జనించే అవకాశం వున్నది. కనుక వ్యవస్థలు అన్నివిషయాలను దృష్టిలోకి తీసుకుని సాధారణంగా ప్రజలందరు ఏ విషయంలో ఏకాభిప్రాయాన్ని కలిగివుంటారో గ్రహించి వారిని వ్యవస్థకనుకూలంగా మలచుకోవడానికి ప్రయత్నించాలి. అదే స్థాయిలో తన సేవలను అందించటానికి ప్రయత్నించాలి. అందువల్ల ప్రజసంబంధాలలో పరస్పర సమాచార పంపిణీయేకాకుండా పరస్పర అవగాహనతో హద్దులనేర్పరుచుకుని సరియైన స్పృహతో కార్యకలాపాలు నిర్వహించాలి.

BRAOU

జె.డి. మిల్లెట్ పై చర్చను ముగిస్తూ విశాలతరంలో 'ప్రజా సంబంధాల' నిర్వహణలో నాలుగు ముఖ్య అంశాలు వున్నట్లు వివరిస్తాడు. అవి : 1. ప్రజల కోరికలను, ఇష్టాఇష్టాలను గురించి తెలుసుకోవడం; 2. ప్రజలు ఏవిధంగా భావిస్తే బాగుంటుందో సలహా ఇవ్వడం; 3. ప్రజలకు, వ్యవస్థకు సంబంధించిన ఉద్యోగులకు మధ్య సంబంధాలను ఏర్పరచడం; 4. వ్యవస్థకు సంబంధించిన వివిధ యూనిట్లు ఏ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయో ప్రజలకు తెలియపరచడం.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1. ప్రజాసంబంధాలు అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. ప్రజా సంబంధాలలో ఇమిడివున్న ప్రధానాంశాలు ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 21.3 ప్రజా సంబంధాలు - ప్రాపగాండా (Propaganda)

ప్రజాసంబంధాలకు - ప్రాపగాండకు మధ్య ఎంతో భేదం వుంది. ప్రాపగాండకూడా ఒక మానసిక స్వభావంతో కూడిన ప్రక్రియ అయినప్పటికి దానిలో కేవలం ప్రజలను ఏవిధంగా ఆకట్టుకోవాలి అనే ధోరణే ఎక్కువగా ఉంటుంది. దీనిలో కేవలం మద్దతుదారులను, అనుచరులను ఏవిధంగా పెంపొందించుకుని నిరంతరం వ్యవస్థను అనుకులంగా మార్చుకోవాలి? అనే ఆలోచనే వుంటుంది. నాజీ ప్రచార వ్యవస్థ నాయకుడైన గోబెల్స్ ప్రాపగాండ గురించి చెబుతూ అది ఒక రాజకీయ సాధనగా, సామాజిక నియంత్రణ శక్తిగా వర్ణించాడు. ప్రజాసంబంధాలు ఆవిధంగా కాకుండా వ్యవస్థయొక్క లక్ష్యాలను విశాల తరంలో గుర్తిస్తూ పరస్పర సహకారాన్ని ప్రోత్సాహిస్తూ, ప్రజల సంపూర్ణ అంగీకారాన్ని నిరంతరంగా పొందేట్లు చూస్తుంది. అయితే ప్రాపగాండా అప్రజాస్వామ్య ధోరణులతో, నిరంకుశ ప్రవృత్తిని కలిగి ఉండి, వ్యవస్థ లక్ష్యాలను ఏ పరిస్థితిలోనైన సాధించాలనే ఉద్దేశంతో, అవసరమైతే తప్పుడు సమాచారాన్ని అందిస్తూ, అసత్యాలను ప్రచారంచేసే అవకాశముంది. ప్రజా సంబంధాల భావనలో అటువంటి దురుద్దేశాలకు తావులేదు.

## 21.4 ప్రజా సంబంధాలు, ప్రచారం (Publicity)

ఈ మధ్యకాలంలో ప్రజా సంబంధాలు, ప్రచారం రెండూ ఒకే అర్థంలో వాడుతున్నప్పటికి వాటి మధ్యకూడ బేదం కలదు. ప్రచారంలో కేవలం ఏక పక్ష నిర్ణయంతో వ్యవస్థ యొక్క సాధక బాధకాలను మాత్రమే దృష్టిలో పెట్టుకొని ప్రజాభిప్రాయాన్ని ఆకట్టు కోవడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఈ మధ్యకాలంలో 'ప్రచారము' అనేది ఒక కళగా అభివృద్ధిచెంది వివిధ పద్ధతులు, మార్గాల ద్వారా, అవసరమైతే వాస్తవాన్ని అతిశయంగా విరుద్ధ వ్యాఖ్యానం ద్వారా ప్రజలను ఆకట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్టు గమనించవచ్చు. ఈ కళ ప్రస్తుతం ప్రజాభిరుచులను, వ్యవస్థకనుకూలంగా మార్చుకునేట్లు చేసేస్తాయి కెదిగింది. ప్రజాసంబంధాలు ఆ విధంగా కాకుండా వివిధ ప్రచారసాధనాలను ఉపయోగించుకుని వివిధ పద్ధతులద్వారా ప్రజలముందుకెళ్ళినప్పటికి కేవలం సత్యసమాచారంతో, విజ్ఞానదాయకంగా, ప్రజా అవగాహనను పెంపొందించి పరస్పర సహకారానికి నాంది పలుకుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. ప్రజాసంబంధాలకు, ప్రాపగాండాకు మధ్యగల భేదం ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

BRAOU

## 21.5 ప్రజా సంబంధాల అవశ్యకత

మారుతున్న సామాజిక పరిస్థితుల్లో ప్రజా సంబంధాల అవశ్యకత ఎంతో ఉంది. సామాజిక అవసరాల కొరకు అనేక నూతన వ్యవస్థలు ఏర్పాటుచేయబడుతున్నాయి. వ్యవస్థల విధుల్లో, కార్యక్రమాల్లో కూడా ఎంతో మార్పులేర్పడుతుండడంవల్ల తప్పనిసరిగా వాటి గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరాన్ని కూడా గుర్తించడం జరిగింది. ఇటువంటి సందర్భాలలో సాధారణంగా ఏర్పడే అవ్యక్తిక పరిస్థితులను తొలగించి వ్యవస్థకు, అందుకు సంబంధించిన ప్రజలకు మధ్య పెరుగుతున్న అంతరాలను రూపుమాపవచ్చనే ఆలోచన కూడా ఆచరణలో గమనించడం జరిగింది. అందువల్ల ఇటువంటి లక్ష్యాలను సాధించటానికి 'ప్రజాసంబంధాలు' సమర్థవంతమైన పాత్ర నిర్వహిస్తుంది. వ్యవస్థకు, అందుకు సంబంధించిన ప్రజలకు మధ్య నిరంతర సంబంధాలను నెలకొల్పి, మధ్యమధ్య ఏర్పడే మనస్పర్థలను, అడ్డంకులను తొలగించి కార్యక్రమాలు సాఫీగా నిర్వర్తించటానికి కావల్సిన వాతావరణాన్ని ఏర్పరుస్తుంది. ఈ విధంగా వ్యవస్థ పేరు ప్రతిష్టలను రక్షిస్తూ అందుకు సంబంధించిన ప్రజా సమూహాలలో మంచి తనాన్ని సంపాదించి పెడ్తుతుంది. ప్రజలకు కావల్సిన సమాచారమందించి, వారిని విజ్ఞానవంతులుగా చేయడమే కాకుండా నిర్వాహకులకు ప్రజాభిప్రాయాలను, ఆలోచనావిధానాన్ని, అవసరాలను తెల్పి పరస్పర అవగాహనను పెంపొందిస్తుంది. అభివృద్ధి చెందుతున్న మార్కెట్ వాతావరణంలో వివిధ వ్యవస్థలు తప్పనిసరిగా ఒకదానితో ఒకటి పోటీపడాల్సిన పరిస్థితులేర్పడటం వల్ల, వాటికి సంబంధించిన ప్రజాసంబంధ అధికారుల చాకచక్యం, నేర్పరితనం వ్యవస్థలను నిలదొక్కుకునేట్లు చేసి వాటి ఆధిక్యతను పెంపొందించుకొనేట్లు చేయగలుగుతారు.

ప్రజాస్వామ్య దేశాలలో 'ప్రజాసంబంధాలు' ప్రభుత్వ ప్రధాన లక్ష్యమేగాక, ముఖ్యమైన విధిగా కూడా భావించాల్సిన అవసరం వుంది. ఈ దేశాలలో ప్రభుత్వాలు తమ విధానాలను, కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసి, ఆ విషయాలలో వారి ఆమోదం పొందేట్లు చేయడం కాకుండా, వాటిని అమలు జరపడం, ప్రజలు అత్యధికంగా పాల్గొనేట్లు చేయాల్సిన అవసరం కూడా ఉంది. ప్రజల అభిప్రాయాన్ని, ఆలోచనా విధానాన్ని బట్టి అవసరమైన ప్రభుత్వవిధానాలను సవరించుకొని వారి అవసరాలకు తగినట్లుగా ప్రవర్తించవలసిన అవసరం కూడా ఎంతో ఉంది. దీనివల్ల ప్రభుత్వాలు ప్రజలలో మంచి పేరును పెంచుకోవడమే కాకుండా, తమ కార్యకలాపాలను సమర్థవంతంగా కొనసాగించడానికి కూడా అవకాశం కలుగుతుంది. అయితే ఇటువంటి అనుకూలమైన వాతావరణాన్ని రూపొందించడంలో 'ప్రజాసంబంధాల' పాత్ర ఎంతైన ఉంటుంది.

B R A O U

ఈ విధంగా సమాజంలో ఏ వ్యవస్థైనా తన మనుగడను కొనసాగించాలంటే తప్పనిసరిగా ప్రజలతో సంబంధాలను పెట్టుకొని, వారి సహకారాన్ని నిరంతరంగా పొందాలి. 'ప్రజాసంబంధాలు' ఈ భాధ్యతను స్వీకరించి, అటువంటి వ్యవస్థల భాధ్యతలను అందుకు సంబంధించిన ప్రజల బాధ్యతలను కూడా గుర్తింపజేస్తుంది. ప్రైవేటు సంస్థలు 'లాభ దృష్టి కల్గి ఉంటాయి, కనుక అధిక లాభాలు సంపాదించాలంటే, నిరంతరంగా తనకు సంబంధించిన ప్రజలను తప్పనిసరిగా సంతృప్తి పరచాల్సిన అవసరముంటుంది. కనుక 'ప్రజాసంబంధాల' ద్వారా వీటిని సాధించడం జరుగుతుంది. ఇంకో విధంగా భావిస్తే 'ప్రజాసంబంధాల' ద్వారా అటు 'లాభాలకు', ఇటు వ్యవస్థ 'నిర్వాహకులకు', అటు వ్యవస్థకు సంబంధించిన ప్రజలను సమానంగా సంతృప్తి పరచడానికి అవకాశముంటుందని పేర్కొనటం జరిగింది. ఈ విధంగా ఆధునిక సమాజంలో ప్రజా సంబంధాల పాత్ర అనిర్వచనీయమైనదని చెప్పవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. వ్యవస్థలలో ప్రజాసంబంధాల ఆవశ్యకతను సంక్షిప్తంగా చర్చించండి.

.............................................................................................

.............................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 21.6 ప్రజాసంబంధాల ప్రక్రియ

ప్రజాసంబంధాల ప్రక్రియలో ఈ క్రింద పేర్కొన్న నాలుగు ముఖ్య దశలుంటాయి.

1. సమాచార సేకరణ(Collection of Factual data)
2. కార్యక్రమ ప్రణాళికీకరణ (Programming )
3. ప్రసారాలు(Communications)
4. సమీక్ష, మూల్యాంకనం (Feedback and evaluation)

### 21.6.1 సమాచార సేకరణ

ప్రజా సంబంధాల పాత్ర వ్యవస్థకు సంబంధించిన ప్రజలను గుర్తించి, వ్యవస్థ పని చేయాల్సిన ప్రదేశాన్ని నిర్ధారించడంతో మొదలవుతుంది. ఆ తరువాత వాస్తవ సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియలోనే వ్యవస్థకు సంబంధించిన ప్రజల అభీష్టాలను, ఆలోచనారీతులను, అభిరుచులను గుర్తించడం జరుగుతుంది. అదేవిధంగా వ్యవస్థ వల్ల వారి దృక్పథాలను విశ్లేషించి ఎక్కడా ఏ మార్పులు చేయాల్సిన అవసరముందో కనుక్కోవడం జరుగుతుంది. ఈ విధంగా ఎన్నో అంశాలకు సంబంధించిన సమాచారాన్ని వివిధ ఆధారాల నుండి గ్రహించి, అవసరమున్నప్పుడు వాడుకోనడానికి ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియల్లో వివిధ వినియోగదారుల సంఘాలను, ఇతర అనధికార బృందాలను, అభిప్రాయ చోదకులతో సంబంధాలేర్పరుచుకొని వారి నుండి కూడా కావల్సిన సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది. ఈ విధంగా వివిధ పద్ధతులలో వివిధ సాధనాలనుపయోగించి సమాచారాన్ని సేకరించి వ్యవస్థ నిర్వాహకులకు సహాయపడటం జరుగుతుంది.

### 21.6.2 కార్యక్రమ ప్రణాళిక

ప్రజా సంబంధాల నిర్వహణలో రెండవ దశ చేపట్టాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన ఒక ప్రణాళికను రూపొందించడం. ఇందులో దీర్ఘకాల లేదా స్వల్పకాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వివిధ కార్యక్రమాలను రూపొందించాల్సి ఉంటుంది. వ్యవస్థ యొక్క లక్ష్యాలను విశాల తరంలో సాధించడానికి వీలుగా దీర్ఘకాల ప్రయోజిత కార్యక్రమాలను రూపొందిస్తే, స్వల్పకాల ప్రయోజిత కార్యక్రమాలను వ్యవస్థ దైనందిన అవసరాలు తీర్చడానికి ఉద్దేశించబడి ఉంటాయి. అయితే ఏ కార్యక్రమాన్ని రూపొందించదలచినప్పటికీ, వ్యవస్థలోని అంతర్గత నిర్మాణాలలోని అన్ని స్థాయిలను సంప్రదించి, వారి అభిప్రాయాలు సేకరించి, వారిని అందులో పాల్గొనునట్లు చేయడం జరుగుతుంది. వ్యవస్థలోని అందరి వ్యక్తులను పాల్గొనేట్లు చేయలేకపోయినా లేదా సమాచారం కావలసిన స్థాయిలకు అందించలేకపోయినా, అనుకున్న లక్ష్యాల ప్రకారం కార్యక్రం ప్రణాళికీకరణ చేయడం సాధ్యం కాకపోవచ్చు. అందువల్ల కార్యక్రమ ప్రణాళికీకరణ ద్వారా వ్యవస్థలోని వ్యక్తులలో చైతన్యాన్ని పురికొల్పి, కార్యక్రమ ప్రణాళికను రూపొందించడమే కాకుండా, లక్ష్య సాధనకు కావల్సిన వాతావరణాన్ని నెలకొల్పడం సాధ్యమౌతుంది. ఈ సందర్భంలో ఆర్.సి. మల్హోత్ర వివరిస్తూ ప్రజా సంబంధాలలో గతాన్ని పరిశోధనా దృష్టితో, అవలోకించడం సరియైన దృష్టితో లోతుగా పరిశీలించడం, పరిసరాలపై విశాల దృక్పథం కలిగివుండటం, అన్వేషణతో ముందు చూపు కల్గి ఉండడం ఉంటాయని పేర్కొన్నాడు.

### 21.6.3 ప్రసారాలు (Communications)

ప్రజాసంబంధాల ద్వారా సమాచారం వ్యవస్థ బయటినుండి లోపలికి, లోపలినుండి బయటికి స్వేచ్ఛగా ప్రసరించటానికి ఏర్పాట్లుచేయడం జరుగుతుంది. కనుక వ్యవస్థ నిర్వహణలో కూడా కమ్యూ

BRAOU

నికేషన్ ప్రధాన పాత్ర వహిస్తుంది. వ్యవస్థలోని అంతర్గత నిర్మాణాల్లో పైనుండి క్రిందికి, క్రింది నుండి పైకి అన్ని వైపులకూ సమాచార ప్రసరణను ఏర్పరచి వ్యవస్థ బహిర్గత స్థాయిల్లోని సంబంధం గల ప్రజాసమూహాలకు, ఇరువైపుల సమాచార సంబంధాలు ఏర్పరచడం ఈ దశలో ముఖ్యమైన అంశం. అందువల్ల వ్యవస్థ అన్ని స్థాయిల్లో లోపల, బయట బహుళార్థక సాధకమై కమ్యూనికేషన్ వసతిని ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఈ ప్రక్రియ వలన ఈ క్రింద పేర్కొనబడిన ఎన్నో ప్రశ్నలకు సమాధానం లభిస్తుంది. ఎవరు ఏమిటి? ఎవరు ఏమిచెపుతున్నారు? ఎందుకు? ఏమి తెలియాలి? ఎవరు ఎవరికి చెబుతున్నారు? ఎక్కడ నుండి ఎక్కడికి ఎవరికి? అసలు చెప్పాల్సి నదేమిటి? చెప్పవల్సింది స్పష్టంగా చెప్పటం జరుగుతుందా? సమాచార విషయాలలో చెప్పవలసిన వారు స్వీకరించేవారు స్పష్టంగా వున్నారా? సమాచార ప్రసరణ వల్ల తక్షణ ఫలితాలేమిటి? దీర్ఘ ప్రభావాలేమిటి? కమ్యూనికేషన్ ప్రక్రియల ద్వారా ఈ అన్ని ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంటుంది. అదే విధంగా కమ్యూనికేషన్‌లో చివరగా సమాచారం, విజ్ఞానం ప్రసారవ్యాప్తినొందటం, అనుభవాలను పంచుకోవడానికి అవకాశం కల్పించడం, ఆలోచనలను విస్తరింపజేసి, విశాల ప్రాతిపదికపై చర్చలకు అవకాశం కల్పించడం మొదలగు లక్ష్యాలను సాధించడం జరుగుతుంది.

## 21.6.4 సమీక్షా, మూల్యాంకనం

ప్రజా సంబంధాల నిర్వహణ ఇంతటితో పూర్తి కాకుండా వ్యవస్థా కార్యక్రమాలలోని, ఆతరువాత ఫలితాలలో ఉండే మంచి చెడులను సమీక్షించి బయలుపరచాల్సి ఉంటుంది. అందువల్ల ఈ దశలో వ్యవస్థ యొక్క కార్యకలాపాలను నిరంతరంగా సమీక్షించాల్సిఉంటుది. దీనివల్ల వ్యవస్థ యొక్క లాభ, నష్టాలను బేరీజు వేయడమే కాకుండా గతం నుండి సరియైన పాఠాలను నేర్చుకోడానికి, భవిష్యత్‌ను తీర్చిదిద్దుకొనడానికి వీలవుతుంది. అయితే వ్యవస్థను అన్ని దృక్కోణాల నుండి అన్ని స్థాయిలలో మూల్యాంకన మొనర్చడం అతికష్టమైన పని కనుక లాభనష్టాలను అన్ని చోట్లా బేరీజు వేయడం చాలా సంక్లిష్టమైన పని. అవుతుంది. అయినప్పటికి సాధ్యమయినంత వరకు ఈ ప్రక్రియ ద్వారా వ్యవస్థ భవిష్యత్తును నిర్ధారించవచ్చు. ఈ దశలో వ్యవస్థ బలహీనతలు తొలగింప జేయడానికి తనకు తాను సమర్థవంతంగా తీర్చిదిద్దుకోడానికి అవకాశం కల్పించడం జరుగుతుంది. ఈ దశలో ప్రజాసంబంధాలు ఒక ప్రక్రియను పూర్తి చేసుకోవడం జరుగుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4**

1. ప్రజాసంబంధాల ప్రక్రియలో గల దశలను పేర్కొనండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

B R A O U

## 21.7 ప్రజాసంబంధాల పద్ధతులు

ప్రజాసంబంధ నిర్వహణ ఎన్నో సాధనాల ద్వారా, ఎన్నో పద్ధతులను ఉపయోగించి కొనసాగించ వచ్చును. ఈ వివిధ సాధనాలు, పద్ధతుల సామర్థ్యం వివిధ వ్యవస్థల స్వభావంపై, కార్యకలాపాలపై ఆధారపడి ఉంటుంది. అయితే వ్యవస్థ అవసరాల దృష్ట్యా వివిధ పద్ధతులు, సాధనాలు విడివిడిగా కానీ, సమిష్టిగా కానీ ఉపయోగించవచ్చును. ఈ క్రింద కొన్ని ముఖ్యమైన పద్ధతులను, సాధనాలను పేర్కొనడం జరిగింది. అవి:

**(అ)ముద్రిత సమాచార ప్రచురణలు:** వ్యవస్థకు, అందుకు సంబంధించిన ప్రజలకు మధ్య ఇది ఒక ముఖ్య సాధనం. అదేవిధంగా వ్యవస్థల్లో అంతర్గత సమాచార ప్రసరణలో కూడా ఇది సమర్థవంతంగా

పనిచేస్తుంది. ఈ పద్ధతిలో లెటర్ హెడ్‌లు, రసీదులు, కరపత్రాలు, పుస్తకాలు, నివేదికలు, సాంకేతిక సమాచారదర్శినిలు, విషయ ప్రకటనలు మొదలగునవి ఉంటాయి. ఏ విషయం పైనైనా వ్యవస్థ యొక్క అభిప్రాయాన్ని, దృక్పథాన్ని ఈ పద్ధతి ద్వారా తెలుసుకోవచ్చును.

(అ) **పత్రిక సంబంధాలు:** పత్రికా సంబంధాల ద్వారా ఏ వ్యవస్థనైనా ఎక్కువ మంది ప్రజానీకానికి సేవ చేయవచ్చును. పత్రికా సమావేశం ద్వారా లేదా పత్రికా ప్రకటన ద్వారా కావాల్సిన ప్రజలకు సమాచార మందించడం కానీ, సమాచార ప్రకటన చేయడానికి కానీ దీనివల్ల వీలవుతుంది. మిగతా పనులు పత్రికలు చూసుకొంటాయి. దీనివల్ల ప్రజలకు సరియైన, సరికొత్త సమాచారాన్ని తరచుగా అందించడానికి వీలవుతుంది.

(ఇ) **ప్రకటనలు:** ప్రకటన ద్వారా వ్యవస్థలు తమ ఆలోచనలు, ఉత్పత్తులను వ్యాపింపచేసుకోవడానికి అవకాశం కలుగుతుంది. ప్రకటనా పద్ధతులు ఇప్పుడు ఒక కళగా వృద్ధి చెంది వినూత్న ప్రక్రియలద్వారా ప్రజాభిమానాన్ని పొందడానికి ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది. ఒక అంచనా ప్రకారం అమెరికాలో ఉత్పత్తుల ధరలో 40 శాతం ప్రకటనలకయ్యే ఖర్చు ఇమిడి ఉంటుందని పేర్కొనటం జరిగింది. అందువల్ల అమెరికాలో ఈ సాధనానికి ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నారో బోధపడ్తుంది.

(ఈ) **రేడియో, టెలివిజన్:** సాంకేతిక అభివృద్ధి విపరీతంగా పెరగడం దృష్ట్యా రేడియోలు, టెలివిజన్ల ప్రాముఖ్యత పెరిగి వ్యవస్థలు తమ ప్రజా సంబంధ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించడానికి తగిన అవకాశమేర్పడింది.

(ఉ)**ఫోటోగ్రఫీ:** వ్యవస్థ కార్యకలాపాలకు, విజయోత్సవాలకు సంబంధించిన ఫోటోలు, తదితర సంబంధిత అంశాలకు చెందిన ఫోటోలు విస్తృత ప్రచారం ద్వారా ప్రజల ముందు వాస్తవంగా ముందుంచటానికి వీలవుతుంది. ఎంతో అభివృద్ధి చెందిన ఈ 'కళ' ఇప్పుడు అత్యంత ప్రాచుర్యాన్ని పొందింది.

(ఊ) **సినిమాలు:** సినిమాలు, డాక్యుమెంటరీల ద్వారా సమాచార ప్రసరణ మరింత సులభ సాధ్యమవుతుంది. ప్రస్తుతం వివిధ దేశాలలో, సినిమా టాకీసులు, థియేటర్ల సంఖ్య విపరీతంగా పెరగటంవల్ల, ఈ పద్ధతిని అనుకున్న రీతిలో వాడుకోవచ్చు. వ్యవస్థను ప్రజల ముందు కళ్ళకు కట్టినట్లు వాస్తవధోరణిలో చూపించటానికి ఇక్కడ ఎంతో వీలుకలుగుతుంది.

(ఋ) **ప్రసంగాలు, మౌఖిక ప్రకటలు:** బహిరంగ సమావేశాల ద్వారా, ప్రజాప్రదర్శనల ద్వారా వ్యవస్థలు తమ సమాచారాన్ని ప్రజలకు అందించవచ్చు. వారి అభిప్రాయాలను తెలుసుకోవచ్చు. ఈ పద్ధతి ఎంతో ప్రాచీనమైనప్పటికీ ప్రస్తుతం దీన్ని విస్తృతంగా పాటిస్తూనే వున్నారు.

(ౠ) **సమావేశాలు, విందులు:** ప్రజా ప్రతినిధులను, వినియోగదారుల సంఘాల నాయకులతో సమావేశాలు, సదస్సులు ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా సంభాషణలు, చర్చలు కొనసాగించవచ్చును. విందులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రతినిధులతో స్వేచ్ఛా వాతావరణంలో సావకాశ చర్చలు జరప డానికి, తమ అభిప్రాయాలను తెలుసుకుని పరస్పర అవగాహనను పెంపొందించుకోడానికి వీలవుతుంది. అయితే ఈ పద్ధతి ద్వారా వ్యవస్థలు తమ 'ప్రజాసంబంధాల' పాత్రను దుర్వినియోగపరుస్తున్నట్లు ఒక విమర్శ వుంది.

(ఎ) **కంప్లైంట్ పుస్తకాలు, సలహాసూచికలు:** కంప్లైంట్ పుస్తకాలు, సలహాసూచికలు వివిధ ప్రదేశాలలో ఏర్పాటుచేసి ప్రజాభిప్రాయాన్ని, వారి ఆలోచన సరళిని తెలుసుకోవడానికి వీలవుతుంది. వ్యవస్థ గురుంచి వారేమనుకుంటున్నారో తెలుసుకోవడమే కాకుండా ఈ కంప్లైంట్‌లను త్వరితంగా పరిశీలించి సమాధానపరిచినట్లయితే, ప్రజలిచ్చిన సలహాలను మంచి దృష్టితో స్వీకరించినట్లయితే ప్రజలలో వ్యవస్థపైన మంచి పేరుండే అవకాశముంది. వ్యవస్థలు తమను తాము ఈ పద్ధతి ద్వారా సరిదిద్దుకోవడానికి కూడా వీలవుతుంది.



BRAOU

(ఏ) ప్రదర్శనలు: అన్ని రకాల వ్యవస్థలు ప్రదర్శనలను ఉపయోగించుకోవచ్చును. వాటి ద్వారా ప్రజలను విజ్ఞానదాయకంగా ఆకట్టుకోవచ్చును. ఆకర్షణీయ పద్ధతులతో తమ తమ ఉత్పత్తులను తమకు సంబంధించిన విషయాలను ప్రదర్శించడం ద్వారా ప్రత్యేక గుర్తింపును పొందవచ్చు.

(ఐ) ఒక ప్రత్యేక సంస్థ ద్వారా: గతంలో ఎన్నో వ్యవస్థలలో కేవలం ఉన్నతధికారులే ఈ ప్రజాసంబంధ బాధ్యతను నిర్వహించేవారు. కాని ఆధునిక సమాజంలో ప్రత్యేక ప్రకటనా సంస్థలు వెలువడడంతో, వ్యవస్థల విధుల, ఆచరణ, పరిధి పెరగడం వల్ల వ్యవస్థలోని ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు చేసుకుని గాని లేదా ప్రత్యేక ప్రకటనా సంస్థతో ఒప్పందము చేసుకోవడం జరుగుతుంది. ప్రజాసంబంధాల పాత్ర విపరీతంగా పెరగడంవల్ల కూడా అందుకు సంబంధించిన ప్రత్యేక సంస్థలు ఎన్నో ఉద్భవించాయి. అయితే, పెద్ద పెద్ద వ్యవస్థలు చాలా వరకు ప్రత్యేక యూనిట్‌లను తామే ఏర్పాటు చేసుకుంటున్నాయి.

## 21.8 విమర్శనాత్మక పరిశీలన

ప్రజా సంబంధాల ప్రాముఖ్యత విపరీతంగా పెరిగినప్పటికి, దానిపై ఎన్నో పరిశోధలు జరుగుతున్నప్పటికి ప్రజాసంబంధాల 'ఆచరణాత్మకమైన విలువ' పట్ల ఎన్నో అనుమానాలు కొనసాగుతున్నాయి. వ్యవస్థల ఆచరణను, దాని ఫలితాలను నిర్ధారించడంలో, పరిశీలించడంలో ఉండే కష్టాలు, సమస్యల వల్ల అవిధమైన ఆలోచన ధోరణి ఎక్కువగా ప్రబలింది. వ్యవస్థలయొక్క ఎన్నో కార్యక్రమాల తక్షణ ఫలితాలను గమనించడం కష్టం కమక, కొన్ని విషయాలలో లాభ, నష్టాల బేరీజు వేయడం సాధ్యంగాదు. కనుక దీని విలువను గుర్తించడం సంక్లిష్టమైంది. అయితే ఈ విషయంలో ఎంతో పరిశోధన ఇంకా జరగాల్సిఉంది. కనుక, వ్యవస్థా ఫలితాల పరిశీలన ఇంకా శాస్త్రీయంగా చేయడానికి అవకాశాలు కనుగొనే పరిస్థితులు వున్నాయి. కనుక 'ప్రజా సంబంధాలను' విమర్శించే అవకాశం లేదు. అయితే నూతనంగా ఏర్పడ్డ వ్యవస్థ లేదా చిన్న చిన్న వ్యవస్థలలో 'ప్రజా సంబంధాల' పై చేయబోయే ఖర్చు ఒక్కొక్కప్పుడు భరించలేని విధంగా ఉంటుందనో లేదా తగిన స్థాయినిబట్టి ఉండకపోతుందనో విమర్శ ఉంది. అదే విధంగా 'ప్రజాసంబంధ భావనను' దుర్వినియోగ మొనర్చడం, జరుగుతుందనే విమర్శ కూడా కలదు. అదే విధంగా ప్రజాసంబంధ అధికారులు విందులు, వినోదాలతో, అనవసర ప్రకటనలతో, ప్రదర్శలనతో, ప్రజోపయోగం కొరకు చేసే డబ్బును వృధాచేయడమో లేదా వినియోగదారులపై ఉత్పత్తుల ధర భారాన్ని వేయడమో జరుగుతుందనే భావన కూడా ప్రాచుర్యంలో ఉంది. అయితే ఈ పరిమితులను సరిదిద్దుకొనె బాధ్యత వ్యవస్థ స్వలాభంపై, ప్రజలకు ఎంతో దగ్గరగా వెళ్ళవచ్చుననే భావనపై ఆధారపడి ఉంది.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5**

1. ప్రజా సంబంధాలలోని పద్ధతులను వివరించండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 21.9 సారాంశం

ఆధునిక సమాజాల్లో ప్రత్యేక వ్యవస్థ తనకు సంబంధించిన విషయాన్ని, అందుకు సంబంధించిన ప్రజలకు తెలియచేసే బాధ్యత కల్గివుంది. అదే విధంగా వ్యవస్థ పనిచేసే తీరు, అది తననుతాను ఎంతవరకు ప్రజలకు తెలియపరచటానికి సిద్ధపడి ఉందనే విషయంపై ఆధారపడి వుంది. ప్రజలకు తన విషయాలను తెలియచేసే విధంగా తానుచేసే పనిపై వారి అభిప్రాయాలను సేకరించి అందుకనుకూలంగా లేదా ప్రజల మెప్పు పొందే విధంగా కార్యక్రమ సవరణలు చేసి ప్రజలముందుకెళ్ళే విధంగా

ఉన్నప్పుడే వ్యవస్థ విజయవంతంగా నడుస్తుందని పూర్తిగా చెప్పడానికి వీలవుతుంది. ఈ బాధ్యత వ్యవస్థలో ప్రజా సంబంధాల నిర్వహణ ద్వారా చేపట్టవచ్చును. అదే విధంగా ప్రజా సంబంధాల ద్వారా ప్రజలకు వ్యవస్థ తానిదివరకు చేసిన తప్పిదాలను మళ్ళీ పునరావృత్తం చేయబోమనే అంశాన్ని చెప్పవచ్చును. ప్రజాసంబంధ, కార్యక్రమ నిర్వహణలో ఎంతో ఖర్చు ఇమిడి ఉందనటం సమంజసమై నప్పటికీ, అది సాధించబోయే ఫలితాలను దృష్టిలో ఉంచుకున్నట్లుయితే, ఆ ఖర్చు అంత ఎక్కువ కాదనే అభిప్రాయంకలుగుతుంది. స్థూలంగా చెప్పాలంటే వ్యవస్థ యొక్క రోగనిర్ధారణ చేయడంలో, వాటిని నివారించడానికి, పరిష్కార మార్గాలు చూపించడంలో, ప్రజల సహకారం పెంపొందించడంలో ప్రజా సంబంధాలు ప్రముఖ పాత్రను నిర్వహిస్తుందని చెప్పవచ్చు.

అదే విధంగా వ్యవస్థ పనిచేసే తీరును సమీక్షించి, దానిని మెరుగుపరచడంలో సహాయపడుతూనే, ప్రజాభీష్టాన్ని వ్యవస్థకనుకూలంగా మరల్చడానికి, ప్రజల మద్దతు సంపాధించడానికి సహాయపడుతుంది. అందువల్ల వ్యవస్థ నిర్వహణలో 'ప్రజా సంబంధాల' పాత్ర ఎంతైన ఉందని చెప్పవచ్చు.

## 21.10 మీ అవగాహనను పరీక్షించుకోండి- జవాబులు

### అభ్యాసం 1

1. ప్రజాసంబంధాలు అంటే సమాచారాన్ని తెలియజేయడానికి తద్వారా తన ఆశ్రితుల అభిప్రాయాలను, ప్రవర్తనను తనకు అనుకూలంగా మలచుకోవడానికి చేసే వ్యవస్థీకృతమైన ప్రక్రియ.

2. ప్రజా సంబంధాలలో ఇమిడి వున్న అంశాలు ఏవంటే: (అ) ప్రజల కోరికలను తెలుసుకోవడం, (ఆ) ప్రజలు ఏవిధంగా భావిస్తే బాగుంటుందో సలహాయివ్వడం, (ఇ) ప్రజలకు - వ్యవస్థ ఉద్యోగుల మధ్య సరైన సంబంధాలు ఏర్పరచడం, (ఈ) వ్యవస్థ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం.

### అభ్యాసం 2

1. ప్రజాసంబంధాలు వ్యవస్థ లక్ష్యాలను విశాలతరంలో గుర్తిస్తూ, పరస్పర సహకారాన్ని ప్రోత్సహిస్తూ, ప్రజల సంపూర్ణ అంగీకారాన్ని నిరంతరం పొందేటట్లు చూస్తే, ఇందుకు విరుద్ధంగా ప్రాపగాండాలో ప్రజలను ఆకట్టుకునే ధోరణి ఎక్కువగా ఉండీ, వ్యవస్థ లక్ష్యాలను ఏవిధంగానైనా సాధించాలనే ధోరణితో అవసరమైతే తప్పుడు సమాచారాన్ని అందిస్తూ, అసత్య ప్రచారాలను చేస్తుంది.

### అభ్యాసం 3

1. జవాబు కోసం 21.5 చూడండి.

### అభ్యాసం 4

1. ప్రజాసంబంధాల ప్రక్రియలో (అ) సమాచార సేకరణ, (ఆ) కార్యక్రమ ప్రణాళికీకరణ , (ఇ) ప్రసారాలు, (ఈ) సమీక్షా, మూల్యాంకనము అనే నాలుగు దశలున్నాయి.

### అభ్యాసం 5

1. ప్రజాసంబంధాల పద్ధతులలో ప్రదానమైనవి:

   (అ) ముద్రిత సమాచార ప్రచురణలు,

   (ఆ) పత్రికా సంబంధాలు,

   (ఇ) ప్రకటనలు,

   (ఈ) రేడియో, టెలివిజన్, ఫోటోగ్రఫీ, సినిమాలు, ప్రదర్శనలు,

   (ఉ) ప్రసంగాలు, మౌఖిక ప్రకటనలు,



BRAOU

(ఊ) సమావేశాలు, విందులు,
(ఋ) కంప్లైట్ పుస్తకాలు, సలహాసూచికలు,
(ౠ) ప్రత్యేక సంస్థలు.

## 21.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. ఆధునిక సమాజంలో 'ప్రజాసంబంధాల' ఆవశ్యకతను వివరింపుము.
2. ప్రజాసంబంధాల పద్ధతులను వివరించి అవి ఎంతవరకు ఉపయోగపడగలవో వివరింపుము.
3. సమర్థవంతమైన ప్రజాసంబంధాల ఏర్పాటులోవుండే పరిమితులను వివరింపుము.
4. ప్రజాసంబంధాల స్వభావం - పరిధిని వివరింపుము.

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. ప్రజా సంబంధాలకు - ప్రాపగాండాకు మధ్య గల బేధమును వివరంపుము.
2. ప్రజా సంబంధాలకు - ప్రచారానికి మధ్య గల భేధాన్ని తెల్పుము.

## 21.12 సంప్రదింపు గ్రంథాలు


1. M.P. Sharma & Sadhana : Public Administration : Theory and Practice
2. Avasthi & Maheswari : Public Administration



రచయిత: కె. మురళిమనోహర్



BRAOU

# భాగం-22 : ప్రణాళికీకరణ

విషయక్రమం


22.0 లక్ష్యాలు
22.1 పరిచయం
22.2 కొన్ని నిర్వచనాలు
22.3 లక్షణాలు
22.4 ప్రణాళికీకరణలోని ప్రాథమికాంశాలు
22.4.1 లక్ష్యాలు
22.4.2 విధానాలు, కార్యక్రమాలు
22.4.3 టార్గెట్లు
22.4.4 పద్ధతులు
22.4.5 బడ్జెటింగ్
22.5 ప్రణాళికీకరణలో దశలు
22.6 ప్రణాళికీకరణ రకాలు
22.6.1 భౌతిక ప్రణాళికీకరణ
22.6.2 ఆర్థిక ప్రణాళికీకరణ
22.6.3 విధాన ప్రణాళికీకరణ
22.6.4 పాలన ప్రణాళికీకరణ
22.6.5 కార్యక్రమ ప్రణాళికీకరణ
22.7 ప్రణాళికీకరణ వల్ల లాభాలు
22.8 ప్రణాళికీకరణ పరిమితులు
22.9 సారాంశం
22.10 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
22.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు
22.12 సంప్రదింపు గ్రంథాలు


## 22.0 లక్ష్యాలు

ఈ భాగం ప్రణాళికీకరణ(Planning) భావనను, ఆధునిక వ్యవస్థలలో దాని ఆవశ్యకతను గూర్చి వివరిస్తుంది. ఈ భాగం చదివితే మీరు క్రింది విషయాలు వివరించగలుగుతారు.

- ప్రణాళికా లేదా ప్రణాళికీకరణ అంటే ఏమిటి?
- ప్రణాళికా లక్షణాలు,
- ప్రణాళికలోని దశలు,
- ప్రణాళికల వల్ల లభాలు, నష్టాలు.



BRAOU

## 22.1 పరిచయం

మానవ కార్యకలాపాల్లో ప్రణాళికీకరణ ఒక విశిష్ట ప్రాధాన్యతను కలిగి వున్నది. వివిధ సమాజాల్లో ఆర్థిక వ్యవస్థలు ఏ రూపంలో ఉన్నప్పటికిని అవి తమ కార్యకలాపాల్లో ప్రణాళికీకరణకు తప్పనిసరిగా ప్రాధాన్యతను నిర్వహించవలసిన అవసరంగుర్తించడం జరిగింది. వ్యవస్థ నిర్వహణ, ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో ప్రణాళికీకరణ ఒక ముఖ్యసాధనంగా ఆవిర్భవించి, లక్ష్యసాధనలో అనిర్వచనీయమైన పాత్రను నిర్వహించడం గమనించవచ్చు. చారిత్రికంగా పరిశీలిస్తే, ప్రణాళికీకరణ భావనను మొదటిగా రష్యాలో ప్రవేశపెట్టి, అమలు జరిపినప్పటికీ, ఆతరువాత దాని సత్ఫలితాలను దృష్టిలో పెట్టుకొని మిగత సమాజాలలో కూడా ప్రణాళికీకరణను చేపట్టడం జరిగింది. పెట్టుబడిదారీ దేశాలుమొదట్లో దీనిని సోషలిస్టు భావనగా పరిగణించి, విమర్శించినప్పటికి ఆతరువాత ఈ దేశాలు తప్పని సరిగా దీనిని అన్ని స్థాయిల్లో అమలు జర్పవలసిన అవసరాన్ని గుర్తించడం జరిగింది. ఈ విధంగా వ్యక్తి కార్యకలాపాల స్థాయి నుండి, సామాజిక కార్యకలాపాల నిర్వహణ స్థాయి వరకు ప్రణాళికీకరణ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నది.

వ్యవస్థీకరణ, నిర్వహణ అంగాల్లో ప్రణాళికీకరణ భావనను 20వ శతాబ్దపు మొదటి భాగంలోనే సాంప్రదాయిక సిద్ధాంతకారులు ప్రవేశపెట్టటం జరిగింది. హెన్రీ ఫెయల్, యఫ్.డబ్ల్యూ.టేలర్, లూథర్ గల్లిక్, ఊర్విక్ మొదలగు సాంప్రదాయిక సిద్ధాంతకారులు నిర్వహణ శాస్త్రంలో ప్రణాళికీకరణను ఒక ముఖ్య అంశంగా చర్చించడం జరిగింది. ప్రవర్తనావాద సైద్ధాంతికులైన మేరీ పార్కర్ ఫాలెట్, చెస్టర్ బెర్నార్డ్, హెర్బర్ట్ సైమన్ మొదలగువారు ఈ భావనను మరింత ముందుకు తీసుకెళ్ళి వ్యవస్థా కార్యకలాపాల్లో దీనిని ఒక ముఖ్య అంగంగా పేర్కొనటం జరిగింది.

విజ్ఞానం అభివృద్ధిచెందుతున్న కొద్దీ ప్రకృతిపై మానవుని నియంత్రణ పెరుగుతున్న కొద్ది సమాజంలో ప్రణాళికీకరణ ప్రాముఖ్యం కూడా విపరీతంగా పెరుగుతూ వచ్చింది. ఒక సైద్ధాంతికుడు భావించినట్లు పెరుగుతున్న విజ్ఞానంతో మానవుడు తన భౌతిక, సాంఘిక వాతావరణాన్ని చైతన్యవంతంగా సరిదిద్దుకుంటున్న తరుణంలో ప్రణాళికీకరణ అత్యధిక ప్రాధాన్యత నొంది అందుబాటులో ఉన్న అన్నిరకాల వనరులకు లక్ష్యపరిపూర్తితో, సమర్థవంతంగా వినియోగించుటకు సహాయపడుతుంది. ఈ విధంగా శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంలో మార్పులు జరుగుతున్న కొద్ది ప్రణాళికీకరణ ప్రాముఖ్యత కూడా పెరుగుతూ ఉంటుంది.

ప్రణాళికీకరణ లేక పోవడం వల్ల వ్యవస్థలలో క్రమశిక్షణ, సయోధ్య లోపించి అతివ్యాప్తి ఏర్పడి ఒక్కొక్కప్పుడు అగమ్యగోచర పరిస్థితులేర్పడడం గమనించవచ్చు. సరియైన ప్రణాళికవల్ల అసౌకర్య పరిస్థితులను తొలగించి, సమర్థవంతమైన కార్య సాధన సాధ్యమవుతుంది. కూంజ్, ఓడానెల్ దృష్టిలో ప్రణాళికీకరణ లోపించడంవల్ల వ్యవస్థాకార్యనిర్వహణ, ఒక అనిశ్చిత అంశంగా మారి, నిర్ణయీకరణ అర్థరహితంగా, తాత్కాలిక ఎంపిక ప్రక్రియగా ఏర్పడుతుందని భావించడం జరిగింది. ప్రణాళికీకరణ అనుకున్న ఫలితాలను పొందడంలో లక్ష్యాలను నిర్ణయించి, మార్గదర్శకత్వం వహిస్తూ నిర్దిష్టమైన చర్యను ప్రోత్సహిస్తుంది. అందువలన వ్యవస్థలో ప్రణాళికీకరణ యొక్క ప్రాధాన్యతను తక్కువగా అంచనా వేయడానికి వీలులేదు.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1. ప్రణాళికా విధానాన్ని మొట్టమొదట అమలుపరచిన దేశం ఏదో సూచించండి.

   (అ) అమెరికా

   (ఆ) రష్యా

   (ఇ) ఇండియా

BRAOU

2. నిర్వహణ శాస్త్రంలో ప్రణాళికీకరణను ఒక ముఖ్య అంశంగా భావించిన సాంప్రదాయిక సైద్ధాం తికులెవరు?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 22.2 కొన్ని నిర్వచనాలు

ప్రణాళికీరకణ భావన ఎంతో బహుళ ప్రచారం పొంది, ఎంతో వివరంగా నిర్వచింపబడినప్పటికి, దాదాపు అన్ని నిర్వచనాలలో ఒకేవిధమైన అర్థాన్ని కలిగివున్నట్లు గమనించవచ్చు. ఊర్విక్ చెప్పి నట్లు, ప్రణాళికీకరణ అంటే "కార్యక్రమాలను ఒకపద్ధతిలో నిర్వహించడానికి ఉట్టుట్టి ఆలోచనల మీద కాకుండా, యదార్థాలపై ఆధారపడి, చర్య కార్యక్రమానికి ముందుగా యోచించే మేధా ప్రక్రియగా భావించవచ్చు. అందువలననే ఇది జూద ప్రక్రియలకు, అనవసర ఊహాల్ల నిర్ధారణకు భిన్నంగా ఉంటుంది". ఈ విధంగా ప్రణాళికీకరణ ఒక చర్యకు ముందే ఆలోచింపచేసే ప్రక్రియ. మేధా శక్తితో చైతన్యవంతంగా చేపట్టే ప్రత్యామ్నాయ ప్రక్రియ అని భావించవచ్చు. జే.డి. మిల్లెట్ అభిప్రాయంలో "వ్యవస్థ లక్ష్యాలను సాధించే పాలనా ప్రక్రియలను నిర్ధారించి, లక్ష్యాలను సమర్థవంతంగా సాధించే క్రమాన్నే ప్రణాళికీకరణగా" భావించాడు. అందువల్ల ప్రణాళికీకరణ 'చర్యకు తయారుగా ఉండటానికి నిర్ధారించే సాధనం. యోచించే భవిష్యత్ కార్యకలాపాలను నిర్ధారించడం ఇందులో ఇమడి వున్న ముఖ్య అంశం. ఈ విధంగా ప్రణాళికీకరణ ద్వారా కలుగబోయే ఫలితాలను ముందే ఊహించుకొని, వాటిని అనుకున్నట్లుగా సాధించటానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవడం సాధ్యమ వుతుంది. అదే విధంగా లక్ష్యసాధనకు కావాల్సిన నిర్మాణాత్మకమయిన అమరికను కుదుర్చుకొని, రాబోయే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ప్రణాళికీకరణతోనే సాధ్యమౌతుంది. కావున ప్రణాళికీకరణ అనగా సమస్యలను చైతన్యపూరితంగా అర్థం చేసుకోవడం, పరిష్కారానికి కావలసిన ప్రత్నామ్యాయాలలో సమర్థవంతమైన దాన్ని ఎన్నుకోవడం, భవిష్యత్ ఫలితాలను వాస్తవీకరంచడం.

సైమన్ మరియు ఇతరులు భావించినట్లు ప్రణాళికీకరణ అనగా, పథకాలను రూపొందించడానికి సంబంధించిన కార్యకలాపాలే కాకుండా, ఆ పథకాలకు సంబంధించిన లక్ష్యాలను సాధించడానికి పాటిం చాల్సిన పద్ధతులను 'రూపొందించడం', వ్యవస్థ తక్షణ, సుధీర్ఘ లక్ష్యసాధనలో అందుకు సంబంధించిన మానవ సముదాయం భవిష్యత్ పరివర్తనను సూచించేదే ప్రణాళికీకరణ. కావున ప్రణాళికీకరణ ప్రక్రియకు లోనుకాని సమర్థవంతమైన నిర్వహణ ఏవ్యవస్థలో కూడా వుండదు.

ప్రణాళికీకరణ వ్యవస్థ నిర్ణయాకరణలో హేతుబద్ధతను సాధించే ఒక చైతన్యవంతమైన ప్రక్రియ. వ్యవస్థ లక్ష్యసాధనలో వ్యూహాలకు సంబంధించిన సాంకేతిక వివరణను ప్రణాళికీకరణ అందిస్తుంది. ఈ విధంగా ప్రణాళికీకరణ వ్యవస్థ లక్ష్యసాధనలో తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించిన ఒక నిరంతర ప్రక్రియ

మైకల్ బార్బర్ చెప్పినట్లు "పాలనా ప్రక్రియల్లో ప్రణాళికీకరణ ఒక విడదీయలేని అంశం. ఎందుకంటే పరిమితమైన వనరులుండుంట వల్ల వ్యవస్థ అనుకొన్న లక్ష్యసాధనకు సంబంధించిన నిర్ణయాకరణలో పాలనాధికారికి పరిమితమైన ప్రత్యామ్నాయాలు మాత్రమే ఉంటాయి. కనుక, ఈ విధంగా పరిమితమైన వనరులను అధిక లాభదాయకంగా వినియోగించుకోవడం దీనిద్వారా మాత్రమే సాధ్యమవుతుంది". టెర్రి దృష్టిలో ప్రణాళికీకరణ అంటె "యదార్థాలను ఎంపిక చేసుకొని అందుకు సంబంధించిన విధంగా భవిష్యత్ కార్యకలాపాలను నిర్ణయించి, వాటి ద్వారా లక్ష్యాలను సాధించటానికి కావల్సిన ప్రతిపాదనలను రూపొందించి అందించడం". సిసిల్ హడ్సన్ ఇంతకు ముందు పేర్కొన్న

BRAOU

అన్ని నిర్వచనాలను క్రోడీకరించి విశాలతరంగా ప్రణాళికీకరణ నిర్వచనాన్ని ఈ విధంగా పేర్కొన్నాడు. అతని దృష్టిలో, ప్రణాళికీకరణ అంటే "భవిష్యత్ చర్యకు సంబంధించిన పథకాన్ని పూపొందించడం; అనుకున్న వ్యయంతో, అనుకున్న సమయంలో అనుకున్న ఫలితాలను సాధించడం, మార్పును తీసు కురావడమే కాకుండా అందుకు సంబంధించిన అంశాలను చైతన్యవంతంగా ప్రభావితంచేసి సమగ్రంగా నియంత్రించడం. ఒక రంగంలోని మార్పు ఇంకో రంగంలోని మార్పును ప్రభావితంచేస్తుంది. కనుక, మార్పులను సమర్థవంతంగా అదుపు చేయడం ప్రణాళికీకరణతో సాధ్యమౌతుంది. ప్రతి నిర్వాహకుని, పర్యవేక్షకుని స్థాయిలో ప్రణాళికీకరణ ఉంటుంది. అందువల్ల వ్యవస్థకు సంబంధించిన సమగ్రమైన ప్రణాళికీకరణ పై స్థాయిల్లో జరిగి, ఉప ప్రణాళికీకరణ లక్ష్యాల పరిధిలో ఇతర స్థాయిలలో రూపొం దించడం జరుగుతుంది. ఈ విధంగా ప్రణాళికీకరణ భవిష్యత్తులో అనుకున్న లక్ష్య సాధనకు రూపొందించుకుంటున్న కార్యసాధనం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. ప్రణాళికీకరణ లేక ప్రణాళికా రచన అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 22.3 లక్షణాలు

ప్రణాళికీకరణ క్రింది లక్షణాలు కలిగివుంటుంది.

**1. లక్ష్యాలలో స్పష్టత** (Clarity of Objectives) : ప్రతి వ్యవస్థ కొన్ని లక్ష్యాల సాధనకు ఏర్పడుతుంది. కనుక ప్రణాళికీకరణ ద్వారా ఆ లక్ష్యాలలో స్పష్టత చేకూర్చడమేకాకుండా వాటి సాధనకు సరియైన మార్గాన్ని సూచించడం.

**2.క్లుప్తత** (Precision) : ప్రణాళికీకరణ సులభంగా వుండి, క్లుప్తత కలిగి వుంటుంది. ప్రణాళికీకరణ దాని పరిధిలో స్పష్టతను కలిగివుంటుంది. అదే విధంగా వాస్తవికతను కలిగివుంది. సమస్యలను నిర్ధారించి పరిష్కారాలను సూచిస్తు అనుకున్న ఫలితాల సాధనకు కార్యక్రమాన్ని రూపొందిస్తుంది. భవిష్యత్ సంఘటనలను ఊహించి, వాటికనుకూలంగా తీర్చిదిద్దటానికి ప్రయత్నిస్తుంది.

**3. నిరంతరత** (Continuity) : ప్రణాళికీకరణ నిరంతరంగా కొనసాగే ప్రక్రియ. దీనిలో పరస్పర సంబంధిత శాశ్విత కార్యకలాపాలు, తాత్కాలిత కార్యక్రమాలు ఇమిడివుంటాయి. క్రమానుగత శ్రేణిలోని వివిధ స్థాయిలకు సంబంధించిన ప్రణాళిక కార్యక్రమాలు ఒక పద్ధతిలో ఇమిడి వుండి, వ్యవస్థ వున్నంతవరకు కొనసాగుతూనే వుంటాయి.

**4. సరళత** (Flexibility) : ప్రణాళికీకరణ ఎన్నో ప్రత్యామ్నాయ చర్యలను పరిశీలించిన తరువాత అందులో అత్యున్నతమైనదానిని ఎంపికచేసుకుంటుంది. అదే విధంగా ఈ ప్రక్రియలు ఎంతో సరళతను కల్గివుండి అనుకున్న మార్పులు కావల్సినప్పుడు చేయటానికి తోడ్పడుతుంది. వ్యవస్థకు అత్యధికంగా ఉపయోగపడేవిధంగా, ముఖ్యంగా వివిధ కార్యక్రమాలు అమలుజరుపుతున్నప్పుడు ఉత్పన్నమయ్యే సమస్యలు తీర్చడానికి మూలప్రణాళికలో కూడా అనువైన మార్పులు తీసుకురావడానికి కావల్సిన సరళత్వాన్ని కూడా కల్గి ఉంటుంది. అనుభవము నుండి నేర్చుకున్న తప్పిదాలను మళ్ళీ పునరావృతం కాకుండా, తనంతట తానే సహజంగానే నూతనత్వాన్ని కల్గివుంటుంది. అయితే సరళత్వమనగానే ఎప్పుడూ మార్పుకులోనవుతుందని చెప్పడం కాదు. అవసరమైన దృఢత్వంతో, సమయసందర్భానుకూలంగా మార్పు చెందుతూనే స్థిరత్వాన్ని కల్గివుంటుంది.

BRAOU

5. **ఏకరూపత** (Uniformity) : ప్రణాళికీకరణ వివిధ కాలాల్లో, వివిధ దశల్లో, వివిధ స్థాయిల్లో రూపొందించడం జరుగుతుంది. కనుక సహజంగానే ఇది కొన్ని సంక్లిష్ట పరిస్థితులను కల్గివుంటుంది. అదేవిధంగా వివిధ రకాలైన పూర్వ రంగ పరిజ్ఞానం, సాంకేతక అనుభవాలతో ఉన్న వివిధ నిపుణులు ప్రణాళికీకరణలో పాల్గొంటారు. కనుక వారు వ్యవస్థ ప్రణాళికీకరణను భిన్న మార్గంలో రూపొందించే ప్రమాదముందని భావించవచ్చు. అయితే ప్రణాళికల రూపకల్పనలో అన్ని జాగ్రత్తలు తీసుకోబడతాయి. కొన్ని వ్యవస్థ లక్షణాలలో ఐకమత్యముంటుంది కనుక లక్ష్యసాధనకు రూపొందించే ప్రణాళికల్లో కూడా ఏకరూపత కల్గి ఉంటాయి.

6.**వాస్తవికత** (Practical) : ప్రణాళికీకరణ వాస్తవికతను ప్రతిబింబిస్తూ ఆచరణయోగ్యమైన వివిధ కార్యక్రమాలతో కూడి ఉంటుంది. అందుకే ప్రణాళికా రచనలు ఆతరువాత వివిధ కార్యక్రమాల అమలులో వుండే పరిమితులను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమావళి రూపొందించడం జరుగుతుంది.

7.**దూరదృష్టి, సమన్వత** (Balanced and Straightforward) : ప్రణాళికీకరణ ఎంతో దూరదృష్టి కలిగివుండి ఏ అంశానికి అనవసరప్రాధాన్యత ఈయకుండా అనన్యమైన సమానత్వాన్ని కలిగివుంటుంది. ఏ అంశాన్ని విస్మరించకుండా ప్రతి చిన్న అంశాన్ని కూడా దృష్టిలోకి తీసుకొని అవసరమైన ప్రాధాన్యతను కల్పించి లోటుపాట్లను సవరిస్తుంది.

8.**విశాలత్వం, సమగ్రత** (Comprehensive and Integrated) : వ్యవస్థ అంతటికి, వ్యవస్థ అన్ని విషయాలను ప్రభావితం చేసే విధంగా, ప్రణాళికీకరణ విశాల స్వభావంతో సమగ్రతను కల్గి ఉంటుంది. ఇది ఒక కార్యసాధనం కనుక సహజంగానే ఇది తన వివిధ కార్యక్రమాలను ఐక్యీకరణ మొనర్చి సమన్వయాన్ని సాధిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. ప్రణాళికా లక్షణాలను సంగ్రహంగా వివరించండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 22.4 ప్రణాళికీకరణ లోని ప్రాథమికాంశాలు

ప్రణాళికీకరణలో ఎన్నో అంశాలు ఇమిడి వున్నాయి. వాటిని ఈ క్రింది విధంగా చర్చించడమైనది.

### 22.4.1 లక్ష్యాలు (Objectives)

ప్రణాళికీకరణలో కొన్ని ప్రత్యేక లక్ష్యాలు కలిగి వుంటాయి. అవి వ్యవస్థ గమ్యాలను ప్రతిబింబిస్తాయి. ప్రణాళికీకరణ వాటిని వివరిస్తూనే వాటి సాధనకు మార్గాన్ని సూచిస్తుంది.

### 22.4.2 విధానాలు కార్యక్రమాలు (Policies and Programmes)

ప్రణాళికీకరణలో విధాన నిర్ణయీకరణ కూడా మిగిలివున్నది. ఈ విధానాలు అమలుజరపటానికి వీలుగా వివిధ కార్యక్రమాల రూపంలో విభజింపబడి ఉంటుంది. ఒక్కొక్కప్పుడు ఈ విధానాలే ప్రణాళికీకరణకు మార్గదర్శకత్వం వహించవచ్చు. కార్యక్రమాలు వివిధ కార్యకలాపాలను క్షుణ్ణంగా పేర్కొంటుంది.

### 22.4.3 టార్గెట్లు ( Targets)

ప్రణాళికీకరణ కాల ప్రమాణాన్ని కలిగివుండి లక్ష్య సాధన కాలపరిమితి ని వివరిస్తుంది. అందువల్ల వ్యవస్థలోని వివిధ స్థాయిల్లో అందుకు సంబంధించిన వివిధ వ్యక్తులకు టార్గెట్స్ విధిస్తుంది.

### 22.4.4 పద్ధతులు (Procedures)

విధాన నిర్ణయంలో కార్యక్రమాల అమలులో పాటించవలసిన పద్ధతులను, తీసుకోవల్సిన చర్యలను పద్ధతులు నిర్ధారిస్తాయి. పద్ధతులు, ప్రణాళికీకరణ స్వభావం గురించి వివరణ నిస్తాయి. వ్యవస్థలో పని చేసే వివిధ వ్యక్తులు తమ విధి నిర్వహణలో ఏకత్వాన్ని కల్గిఉండటానికి వీటిని పాటించటం గమనించవచ్చు.

### 22.4.5 బడ్జెటింగ్ (Budgeting)

ప్రణాళికీకరణలో బడ్జెటింగ్ ఒక ప్రధాన అంశం. విధానాలు, కార్యక్రమాలు రూపొందించినప్పుడు వాటితోపాటే అవి అమలు జరపటానికి కావల్సిన విత్త వివరాలు పేర్కొనటం జరుగుతుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4**

1. ప్రణాళికీకరణలో ఇమిడి వున్న ప్రాథమికాంశాలను పేర్కొనండి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## 22.5 ప్రణాళికీకరణలో దశలు

ప్రణాళికీకరణలో ఎన్నో దశలుంటాయి. జె.డి మిల్లెట్ దృష్టిలో ప్రణాళికీకరణలో మూడు దశలుంటాయి అవి: (అ) వ్యవస్థ లక్ష్యాలను నిర్ధారించడం; (ఆ) ఈ లక్ష్యసాధనకు అవసరమయ్యే వనరులను నిర్ధారించడం; (ఇ) ఈ లక్ష్యాలను సాధించడానికి కావల్సిన కార్యక్రమాలను రూపొందిచడం. ఈ దశలు ఒక్కొక్కపుడు వరుసగా, ఒక్కొక్కపుడు ఒకే దశలో చేపట్టడం జరుగుతుంది.

క్యాథరిన్ సెక్లార్ హడ్‌సన్ ఈ క్రింది ఆరు దశలను సూచిస్తుంది. అవి : (అ) సమస్యను జాగ్రత్తగా నిర్వచించి, పరిమితులను నిర్ధారించడం; (ఆ) సమస్యకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని సేకరించడం; (ఇ) సమస్యను పరిశీలించి పరిష్కరించటానికి పనికి వచ్చే అన్ని ప్రత్యామ్నాయాలను కనుగొనడం; (ఈ) అనుభవంలోని ఫలితాలకు సంబంధించిన అనుభవంతోని పాఠాలను సమీక్షించి నిరంతర పరిశోధనను, నూతన మార్పులను, అభివృద్ధిని మూల్యాంకణ మొనర్చడం, (ఉ) వివిధ ప్రత్యామ్నాయాలలోని ఒక సరియైన పరిష్కార మార్గాన్ని నిర్ధారించి అమలులో పెట్టడం, (ఊ) సమస్యను మరొక్కసారి పరిశీలించి, ఫలితాలను సమీక్షించి అవసరమయితే నిర్ణయాలను పునఃపరిశీలించడం.

పై అంశాలను పరిశీలించినట్లయితే జె.డి. మిల్లెట్ ప్రణాళికీకరణలో ముఖ్యమైన దశలను విశాలతరంలో పేర్కొంటే, క్యాథరిన్ సెక్లార్ హడ్‌సన్ వాటినే వివరణాత్మకంగా పేర్కొన్నట్లు కన్పడుతుంది. అయితే వాటి అర్థం మాత్రం ఒకే విధంగా ఉన్నట్లు కన్పడుతుంది. ప్రస్తుతం ప్రణాళికీకరణలోని వివిధ దశలను వివరణాత్మకంగా పరిశీలించటానికి ఈ క్రింద పేర్కొన్న అంశాలు ఉదహరించవచ్చు.

BRAOU

సాధారణంగా ఏ వ్యవస్థలోనైనా ప్రణాళికీకరణ లక్ష్య నిర్ణయీకరణతో ప్రారంభమౌతుంది. లక్ష్య నిర్ధారణలో స్పష్టత లేనట్లయితే అది ముందు ముందు కొన్ని సమస్యలు సృష్టించవచ్చు. లక్ష్య నిర్ధారణ తరువాత ప్రాధాన్యతలను గుర్తించినట్లయితే, ముఖ్య అవసరాలను ముందు తీర్చుకొని ఆ తరువాత మిగతా విషయాలపై శ్రద్ధ వహించవచ్చు. లక్ష్యాలను సాధించటానికి ఎన్నో ప్రత్యామ్నాయ మార్గాలుండవచ్చు. వాటినన్నింటిని పరిశీలించిన తరువాత వాటిలో అన్నింటిలో ఉత్తమమైన దాన్ని ఎంపిక చేసుకోవాలి. అదే దృష్టితో వ్యవస్థ యొక్క వనరులను నిర్ధారించాలి. ఈ సందర్భంలో వ్యవస్థ తను కల్గి ఉన్న వనరులను, లక్ష్యసాధనకు కావలసిన వనరులను పరిశీలించి వీటిని దృష్టిలో ఉంచుకొని మరొక్కసారి ప్రాధాన్యతలను గుర్తించాలి. ఈ విధంగా లక్ష్యాలు, వివిధ ప్రాధాన్యతలు, వనరులు దృష్టిలో పెట్టుకొని లక్ష్యసాధనకు కావల్సిన విధానాన్ని రూపొందించాలి. ఇందులోనే దీర్ఘకాల కార్యక్రమాలనుకూడా, రూపొందించుకోవాలి. ఈ దశలలోనే ఆచరణాత్మకమైన ప్రణాళిక రూపొందించటం పూర్తవుతుంది. అయితే ప్రణాళికను అమలు జరుపడానికి కావల్సిన పద్ధతులను ఏర్పరచుకొని ముందు ముందు అతివ్యాప్తి పునరావృతం కావడాన్ని నిరోధించి ఏకరూపతను సాధించవచ్చు. అయితే దీనితో ప్రణాళికీకరణ పూర్తికాదు. ప్రణాళికను అమలుపర్చేప్పుడు, ఆ తరువాత ప్రతి స్థాయిలో దాన్ని సమీక్షించవలసి ఉంటుది. ఈ సందర్భంలో కార్యక్రమాలు లక్ష్యాల కనుకూలంగా మలచుకోవడం జరుగుతుందా పరిశీలించవచ్చు. అవసరమయితే కార్యక్రమానుకరణకు కావల్సిన మార్పులో ఈ దశలో కూడా రూపొందించవచ్చు. ఈ విధంగా ప్రణాళికీకరణలో తప్పనిసరిగా ఈ దశలన్ని పాటించాల్సి ఉంటుంది. అప్పుడే వ్యవస్థ సమర్థవంతంగా తమ లక్ష్యాలను సాధిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5**

1. మిల్లెట్ ప్రకారం ప్రణాళికీకరణ ప్రక్రియలోని ప్రధాన దశలను పేర్కొనండి.

..............................................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

## 22.6 ప్రణాళికీకరణ రకాలు

కాల ప్రామాణికతను బట్టి ప్రణాళికీకరణను రెండు భాగాలుగా విభజించవచ్చు. అవి స్వల్పకాలిక ప్రణాళికీకరణ, దీర్ఘకాలిక ప్రణాళికీకరణ. స్వల్పకాలిక ప్రణాళికీకరణ వ్యవస్థ యొక్క తక్షణ అవసరాలను తీర్చడానికి ఉపయోగిస్తారు. దీర్ఘకాలిక ప్రణాళికీకరణ మొత్తం వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని లక్ష్యాలను సాధించటానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. 'ప్రాదేశికతను' దృష్టిలో ఉంచుకొని ప్రణాళికీకరణను స్థూలస్థాయి ప్రణాళికీకరణ, సూక్ష్మస్థాయీ ప్రణాళికీకరణ అనే రెండు రకాలుగా విభజించవచ్చు. స్థూలస్థాయి ప్రణళికీకరణ మొత్తం వ్యవస్థకు సంబంధించిన అంశాలకు వర్తించే విధంగా ఉంటే, సూక్ష్మస్థాయి ప్రణాళికీకరణలో ఒక ప్రత్యేక అంశంపై కేంద్రీకరించడం జరుగుతుంది. అదే విధంగా వ్యవస్థకు సంబంధించిన వివిధ అంశాలను, వాటి ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికీకరణను ఈ క్రింది సూచించిన విధంగా వివిధ రకాలుగా విభజించవచ్చు.

### 22.6.1 భౌతిక ప్రణాళికీకరణ (Physical Planning)

ఇందులో ముఖ్యంగా వ్యవస్థ యొక్క భౌతిక వనరులు, వాటి సదుపాయాలు, ప్రాముఖ్యతతోపాటు వాటిని ఉపయోగించుకొనే పద్ధతుల గురించే శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది.

### 22.6.2 ఆర్థిక ప్రణాళికీకరణ (Economic Planning)

ఆర్థిక ప్రణాళికీకరణను దేశ లేదా జాతీయ ప్రణాళికీకరణకు ప్రత్యామ్నాయంగా వుపయోగిస్తారు. సాధారణంగా ఇది మొత్తం దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించినదై ఉంటుంది. వనరులను దృష్టిలో ఉంచుకుంటూనే దేశ సమస్యలను పరిష్కరించడానికి, ప్రజల అవసరాలను తీర్చడానికి ఈ ప్రణాళికారచన ఉద్దేశించబడింది. ఈ విధమైన ప్రణాళికీకరణ ముందుగా సోషలిస్టు దేశాలలో ప్రారంభమై సామ్యవాద వ్యవస్థ లక్ష్యాలు సాధించటానికి ఉపయోగపడింది.

### 22.6.3 విధాన ప్రణాళికీకరణ (Policy Planning)

విధాన ప్రణాళికీకరణ ముఖ్యంగా వ్యవస్థ యొక్క సాధారణ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని పాలనా ఎత్తుగడలను రూపొందించుకోవడానికి ఉపయోగపడుతుంది. ప్రణాళికీకరణ పరిధిని, లక్ష్యసాధన పద్ధతులను ఇందులో రూపొందించడం జరుగుతుంది. ఈ రకపు ప్రణాళికీకరణ సాధారణార్థంలో వ్యవస్థలో ఉన్నతస్థాయిలో మాత్రమే రూపొందించడం జరుగుతుంది.

### 22.6.4 పాలనా ప్రణాళికీకరణ (Administrative Planning)

ఇది విధాన ప్రణాళికీకరణ పద్ధతిలోనే ఉంటుది. విధానాల అమలుకు కావల్సిన పాలనా నిర్మాణాలను రూపొందించటానికి, వాటిలో వివిధ స్థాయిలనేర్పరచి, అవసరమున్న నిపుణులను ఎంపిక చేయడానికి, ఆ నిర్మాణాలు సక్రమంగా పనిచేయడానికి కావల్సిన పాలనా ప్రక్రియలను రూపొందించటానికి ఉపయోగించబడుతుంది.

### 22.6.5 కార్యక్రమ ప్రణాళికీకరణ (Programme Planning)

ఈ తరహా ప్రణాళికీకరణలో ప్రతి కార్యక్రమం చాలా విపులంగా రూపొందించబడి విషయస్పష్టత కల్గి ఉంటుంది. ప్రతి అంశాన్ని కూలంకశంగా వ్యక్తీకరించటానికి, అందుకు సంబంధించిన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు జరుపటానికి దీనిద్వారా వీలవుతుంది. వ్యవస్థలోని వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న వ్యక్తుల బాధ్యతలను గుర్తించటానికి ఈ పద్ధతి ద్వారా సాధ్యమవుతుంది. అదే విధంగా ఆర్థిక వనరుల విభజన, గమ్యాలను ఏర్పాటు చేయడం, వాటి సాధనకు మార్గాలను రూపొందిచడం కూడా ఇందులో చర్చించడం జరుగుతుంది.

పైన పేర్కొన్న ప్రణాళికా రచనా పద్ధతులే కాకుండా ఈ మధ్యకాలంలో నిర్దిష్టసమయ లక్ష్య ప్రణాళికా విధానం (Perspective Plan), నిరంతర ప్రణాళికీకరణ మొదలగునవి రూపొందించబడుతున్నాయి. అయితే అవి సాధారణ ఆర్థిక ప్రణాళికీకరణకు దగ్గరగా ఉంటాయి. అన్ని రకాలయిన ప్రణాళికలు కూడా ప్రతిదేశంలో విడివిడిగా లేదా సమిష్టిగా ఉపయోగపడతాయి.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 6

1. ప్రణాళికలను వివిధ రకాలుగా వర్గీకరించడానికి గల ఆధారాలేవి?

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

BRAOU

2. స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలకు గల భేదం ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 22.7 ప్రణాళికీకరణ వల్ల లభాలు

ప్రణాళికీకరణ ప్రాముఖ్యం గురించి, వ్యవస్థలో దాని అవసరం గురించి ప్రపంచ వ్యాప్తంగా ఏలాంటి వ్యతిరేకత లేదు. అయితే వివిధ వ్యవస్థలు ప్రణాళికీకరణ దృక్పథానికి సంబంధించినంత వరకు వివిధ ఎత్తుగడలు రూపొందిస్తున్నప్పటికీ సమర్థవంతమైన వ్యవస్థనిర్వహణకు ఇది తప్పనిసరి అని భావించడం గమనించవచ్చు. ప్రణాళికీకరణ లాభాలను ఈ క్రింద పేర్కొన్న విధంగా తెలియపరచవచ్చును.

1. ప్రణాళికీకరణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు జరిపి, వ్యవస్థ లక్ష్యాలను అనుకున్నట్లుగా సాధించడం వీలవుతుంది.

2. వ్యవస్థ యొక్క వనరులను శక్తివంతంగా వినియోగించడం ప్రణాళికీకరణ వల్ల సాధ్యమవుతుంది.

3. వ్యవస్థలో అతివ్యాప్తి పునరావృతం కావడాన్ని, ప్రణాళికీకరణవల్ల నిరోధించవచ్చు.

4. వ్యవస్థలో పనిచేసే ఉద్యోగుల సుస్థితిని పెంచి, వారిలో ప్రేరణ కల్పించడానికి ప్రణాళికీకరణ ఎంతో ఉపయోగపడుతుంది.

5. వ్యవస్థ లక్ష్య నిర్ధారణకు, మార్గదర్శకత్వానికి తోడ్పడుతుంది.

6. వ్యవస్థలో తొందరపాటు నిర్ణయాకరణను తొలగించి, కార్యక్రమ రూపకల్పనలో స్థిరత్వాన్ని చేకూరుస్తుంది.

7. వ్యవస్థలో నూతనత్వానికి, అన్వేషణకు అందులో పనిచేసే వ్యక్తులు తమ శక్తులను బయలు పర్చడానికి ఉపయోగపడుతుంది.

8. వ్యవస్థ లక్ష్యసాధనలో పోటీతత్వాన్ని పెంపొందిస్తుంది.

9. మార్పుకు, దూరదృష్టికి, అనుకూలతత్వాన్ని రూపొందించి వ్యక్తుల దృక్పథాల్లో అనుకూల స్వభావాన్ని పెంపొందిస్తుంది.

10. వ్యవస్థలో నియంత్రణ సమన్వయాన్ని సాధించటానికి ఇది పునాదిగా పనిచేస్తుంది.

11. అడ్డంకులను తొలగించి, సందిగ్ధలను, అగమ్యగోచర పరిస్థితులను నిరోధిస్తుంది.

12. వ్యవస్థ పాలనా సామర్థ్యాన్ని పెంపొందించడానికి నూతన పద్ధతులను రూపొందిస్తుంది.

13. గతంలోని తప్పులను గ్రహించి, ఆ నేపథ్యంలో ప్రస్తుతం వాటిని పునరావృతం కానీయకుండా చూచి భవిష్యత్తుకు అనుకూలంగా మల్చుకోవడానికి సహాయపడ్తుంది. ఈప్రక్రియలో వ్యవస్థకు సంబంధించి వివిధ సంక్లిష్టతలను పరిష్కరించే శక్తిని ఇది కలుగచేస్తుంది.

14. వ్యవస్థలో సరియైన సమాచార ప్రసరణకు తోడ్పడుతుంది.

BRAOU

15. వ్యవస్థను హేతుబద్ధంగా నిర్వహించడానికి నిర్వాహకులకు కావలసిన అనుభవాన్ని, శిక్షణను కల్గిస్తుంది.

16. అధికార విభజనను, వికేంద్రీకరణను ప్రోత్సహించి ప్రజా భాగస్వామ్యానికి ప్రణాళికీకరణ పెంపొందించుకుంటుంది.

17. చివరగా, వ్యవస్థ సామర్థ్యాన్ని క్రమేపి పెంపొందింపజేసి, స్వయం పోశకత్వాన్ని పెంపొందించుకుంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 7**

1. ప్రణాళికారచన లేదా ప్రణాళికీకరణ వల్ల కలిగే ప్రధాన లాభాలు ఎట్టివి?

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

## 22.8 ప్రణాళికీకరణ పరిమితులు

ప్రణాళికీకరణవల్ల ఎన్నో లాభాలున్నప్పటికీ అది కొన్ని పరిమితులను కల్గి ఉంది. అయితే వీటిని వ్యవస్థలు అభివృద్ధి చెందుతున్న కొద్ది తొలగించడానికి వీలు కలుగుతుంది. వీటిని ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

(అ) ప్రణాళికీకరణ సాధారణంగా భవిష్యత్‌ను గురించిన ఊహలపై ఆధారపడి ఉంటుంది. అయితే కొన్ని కొన్ని సార్లు ఈ ఊహలు సరియైనవిగా లేకపోవడం వల్ల వ్యవస్థకు ప్రమాదం ఏర్పడవచ్చు. కొన్ని కొన్ని వ్యవస్థలలో 'ఊహలను' ఏర్పరచుకోవడం సాధ్యమేకాకపోవచ్చు.

(ఆ) కార్యక్రమాలను రూపొందించి, వాటి అమలుకు ముందే లక్ష్యాలను, వాటి ఫలితాలను రూపొందించడం వల్ల కొన్ని నష్టాలు, అడ్డంకులు ఏర్పడవచ్చు. ముందే లక్ష్య నిర్ధారణ చేయడంవల్ల, మధ్యలో అవసరమయితో కార్యక్రమాలను సవరించటానికి వీలయినప్పటికి లక్ష్యాన్ని మార్చటానికి అవకాశం లేదు. ఇది ప్రణాళికీకరణ మొత్తం పైనే ఒక పరిమితిగా ఏర్పడవచ్చు.

(ఇ) ప్రణాళికీకరణలో ఎంతో కాలం, మానవశ్రమ, ఆర్థిక వనరుల అవసరము ఉంటుంది. చిన్న చిన్న వ్యవస్థల్లో దానికయ్యే ఖర్చు భరించలేనిదిగా ఉండవచ్చు. కొన్ని కొన్ని ప్రణాళికల కయ్యే ఖర్చు, వ్యవస్థ ఇతర విషయాలకయ్యే మొత్తం ఖర్చుకన్నా లేదా వ్యవస్థలక్ష్యసాధనకు సంబంధించిన కార్యక్రమాల అమలుకయ్యే మొత్తం ఖర్చుకన్నా ఎక్కువగా ఉండే అవకాశముంది.

(ఈ) ప్రణాళికీకరణ పాలనా జటిలత్వానికి, అనవసర ఆలశ్యానికి దారితీయవచ్చు. అట్టి పరిస్థితుల్లో ప్రణాళికీకరణ దశలన్నీ పూర్తి చేసే సమయముండక పోవచ్చు. దాన్ని రూపొందించడంలో ఏర్పడ్డ కాలాపహరణం, కార్యక్రమ అమలుపై మరింత ప్రభావాన్ని చూపుతుంది.

(ఉ) వ్యవస్థను, దాని బయటి వాతావరణం తెలియకుండానే తప్పనిసరిగా ప్రభావిత మొనరిస్తుంది. ప్రణాళికీకరణ ఈ విషయాలన్నీ దృష్టిలోకి తీసుకోకపోయినట్లయితే వ్యవస్థకెన్నో అడ్డంకులేర్పడి, లక్ష్యసాధన కుంటుపడుతుంది.

BRAOU

(ఊ) వ్యవస్థ వనరులపై, సమాచార నియంత్రణపై ప్రణాళికీకరణ ఎక్కువగా ఆధారపడుతుంది. ఈ రెండూ లోపించినపుడు ప్రణాళికీకరణ వల్ల ఏ మాత్రం ఉపయోగముండదు.

(ఋ) ప్రణాళికీకరణ వ్యవస్థలో వ్యక్తుల దృక్పథంపై కూడా ఆధారపడి ఉంటుంది.

వ్యవస్థలోని వ్యక్తుల ప్రవర్తన, దాని లక్ష్యాల కనుగుణంగా లేకపోయినట్లయితే, ప్రణాళికీకరణ ఎంతో సమర్థవంతంగా రూపొందించినప్పటికి దాని అమలు అనిశ్చితంగా ఉంటుంది. ఈ విధంగా అంతర్గత ప్రభావం వ్యవస్థ సామర్థ్యంపైబడి సత్ఫలితాలను సాధించలేకపోవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 8**

1. ప్రణాళికీకరణ పరిమితులను సంగ్రహంగా వివరించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 22.9 సారాంశం

నిర్వహణలో ప్రణాళికీకరణ ప్రముఖ పాత్రవహించి లక్ష్యసాధనలో మొత్తం వ్యవస్థనే కదిలించి వేస్తుంది. వ్యవస్థ లక్ష్యాలను నిర్ధారించే దగ్గర నుండి వాటి అమలు, సమీక్షవరకు ప్రణాళికీకరణ ఎన్నో ప్రక్రియలతో కూడుకొని ఉంటుంది. కొన్ని వ్యవస్థలలో ప్రణాళికీకరణ కొరకు వెచ్చించిన వనరులు 'భారంగా' తోచినప్పటికి అది సాధించే దీర్ఘకాల ప్రయోజనాలు వ్యవస్థకు అమిత లాభం చేకూర్చేవిగా ఉంటాయి. ఎన్ని పరిమితులున్నప్పటికి ప్రణాళికీకరణకు వేరే ప్రత్యామ్నాయం లేదు. అయితే ప్రణాళికీకరణే వ్యవస్థ సమస్యలన్నిటికీ సమాధానం కాకపోవచ్చు. కానీ ఆయా సమస్యలను అర్థంచేసుకోవడానికి, సాధ్యమయినంత మేరకు వాటిని తొలగించడానికి ప్రయత్నిస్తుంది. ఇక్కడ జార్జ్ ఆస్టేనర్స్ భావనను తప్పనిసరిగా పేర్కొనవలసి ఉంటుంది. ఆయన దృష్టిలో ప్రణాళికీకరణ నిర్వాహకుని అన్ని సమస్యలను తొలగిస్తుందనుకోవడం పొరపాటు. అదేవిధంగా ఇది వ్యవస్థ విజయానికి పూర్తి బాధ్యత వహించదు. కొన్ని వ్యవస్థల్లో సమయానుసందర్భంగా రేకెత్తె నూతన ఆలోచనలు సమర్ధతను పెంపొందించవచ్చు, మరి కొన్నింటిలో ఎంత సమర్థవంతంగా ప్రణాళికారచన జరిగినప్పటికీ అనుకోని సంఘటన వల్ల విజయవంతం కాకపోవచ్చు. కొన్ని ప్రణాళికీకరణ లేకుండా విజయవంతం కావచ్చు. అయితే ఇవన్నీ ఉన్నప్పటికీ కూడా ప్రణాళికీకరణ లేకుండా వ్యవస్థ నడవడికను వ్యూహించడం కష్టం. వ్యవస్థకు కావాల్సిన నూతన అన్వేషణ శక్తిని, సమగ్రదృష్టిని, నిర్ణయాకరణ సామర్థ్య పెంపుదలను కలిగిస్తుంది. అందువల్ల తప్పనిసరిగా ప్రణాళికీకరణ లేని దానికన్నా, ఉన్నందువల్ల వ్యవస్థ తప్పనిసరిగా లాభపడుతుంది.

## 22.10 మీ అవగాహనను పరిక్షించుకోండి - జవాబులు

**అభ్యాసం 1**

(అ) రష్యా

2. నిర్వహణ శాస్త్రంలో ప్రణాళికను మొదటిసారిగా ఒక ముఖ్యఅంశంగా ప్రవేశపెట్టిన సాంప్రదాయిక సైద్ధాంతికులలో ముఖ్యులు, హెన్రిఫెయల్, టేలర్, లూథర్ గల్లిక్, లిండాల్ ఊర్విక్‌లు.

## అభ్యాసం 2

1. 'ప్రణాళిక' అంటే భవిష్యత్ చర్యకు సంబంధించిన పథకాన్ని రూపొందించడం, అనుకున్న సమయంలో, అనుకున్న ఫలితాలను సాధించడం, మార్పును తీసుకురావడమే గాక అందుకు సంబంధించిన అంశాలను, వ్యక్తులను ప్రభావితంచేసి నియంత్రించడం.

## అభ్యాసం 3

1. జవాబు కోసం 22.3 చూడండి.

## అభ్యాసం 4

1. ప్రణాళికలో ఉన్న ప్రాథమిక అంశాలు ఏవంటే:

   (అ) ప్రతి ప్రణాళిక కొన్ని లక్ష్యాలు కలిగి ఉంటుంది.

   (ఆ) విధానాలను అమలు జరుపడానికి వీలుగా ప్రణాళికను వివిధ కార్యక్రమాలుగా విభజించబడతాయి.

   (ఇ) ప్రణాళిక సాధారణంగా కాలపరిమితి కలిగి ఉంటుంది. కాబట్టి దాని సాధనకు కొన్ని టార్గెట్లు నిర్ణయించబడుతాయి.

   (ఈ) ప్రణాళికా విధాన నిర్ణయంలో, కార్యక్రమాల అమలులో పాటించవలసిన పద్ధతులు, తీసుకోవలసిన చర్యలకు పద్ధతులు నిర్ణయిస్తాయి.

   (ఉ) ప్రణాళికల అమలుకు కావలసిన విత్తవ్యవహారాలకు బడ్జెటింగ్ రూపొందించుకోవాలి. కాబట్టి ప్రణాళికలో లక్ష్యాలు, విధానాలు, కార్యక్రమాలు, టార్గెట్లు, పద్ధతులు, బడ్జెటింగ్, అనే అంశాలు ఇమిడి ఉన్నాయి.

## అభ్యాసం 5

1. ప్రణాళికీకరణలోని ప్రధాన దశలను మిల్లెట్ అనే రచయిత మూడు రకాలుగా వర్గీకరించాడు. అవి:

   (అ) వ్యవస్థ లక్ష్యాల నిర్ధారణ,

   (ఆ) లక్ష్యసాధనకు అవసరమయ్యే వనరుల నిర్ధారణ,

   (ఇ) లక్ష్యాల సాధనకు కావలసిన కార్యక్రమాల రూపకల్పన.

## అభ్యాసం 6

1. ప్రణాళికలను వివిధ రకాలుగా వర్గీరించడానికి మూడు రకాల ఆధారాలున్నాయి. అవి:

   1. కాల ప్రమాణం (Time), 2. ప్రాదేశికత (Space), 3. ఒక విషయాంశాన్ని (subject matter) బట్టి. ఇందులో కాలాన్ని బట్టి (అ) స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలను; ప్రాదేశికతను బట్టి (ఆ) సూక్ష్మ స్థాయి (Micro), స్థూలస్థాయి (Macro) ప్రణాళికలని; విషయాంశాన్ని బట్టి (ఇ) భౌతిక ప్రణాళిక, ఆర్థిక ప్రణాళిక, విధాన ప్రణాళిక, పాలనా ప్రణాళిక, కార్యక్రమ ప్రణాళిక అని వర్గీకరించవచ్చు.

## అభ్యాసం 7

1. జవాబు కోసం 22.7 చూడండి.



B R A O U

అభ్యాసం 8

1. ప్రణాళికీకరణ కలిగియున్న పరిమితులు ఏవనగా:

(అ) ఇది భవిష్యత్‌కు సంబంధించిన ఊహాలపైన ఆధారపడి ఉన్నందున, ఊహాలు కొన్నిసార్లు సరియైనవిగా లేకపోవడం, ఊహాలు ఏర్పరుచుకోవడం కూడా కష్టమే.

(ఆ) ముందే లక్ష్యాలను నిర్ధారించడం వల్ల అవసరమైతే మధ్యలో కార్యక్రమాలను సవరించడానికి వీలున్న లక్ష్యాలను మార్చటానికి అవకాశంలేదు.

(ఇ) ప్రణాళికీకరణ జరిలత్వానికి, అనవసర కాలయాపనకు దారితీస్తుంది.

(ఈ) ప్రణాళికీకరణలో ఎంతో కాలం, మానవశ్రమ, ఆర్థిక వనరులు అవసరమున్నందున చిన్న వ్యవస్థలకు ఇది భరించరానిదిగా మారవచ్చు.

(ఉ) వ్యవస్థలపైన బహిర్గత పరిసరాల ప్రభావం ఉంటుంది. ఈ అంశాన్ని దృష్టిలోకి తీసుకోకుండా ప్రణాళికారచన గావిస్తే అది విఫలమవడానికి దారితీస్తుంది.

(ఊ) ప్రణాళికా రచనలో అవసరమైన సమాచారం, దానిపై పూర్తి నియంత్రణ లేకుంటే ప్రణాళిక విజయవంతమవదు.

(ఋ) ప్రణాళిక విజయంపై వ్యవస్థలోని వ్యక్తుల ప్రవర్తన ప్రభావం ఉంటుంది. వ్యక్తుల ప్రవర్తనను దృష్టిలోకి తీసుకోకుండా ప్రణాళికా రచన చేస్తే అది విజయవంతమవదు.

## 22.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. ప్రణాళికలోని ప్రధానాంశాలను వివరించండి.
2. ప్రణాళికా స్వభావాన్ని, ప్రాధాన్యతను వివరించండి.
3. ప్రణాళిక రకాలను చర్చించండి.
4. ప్రణాళికలోని పరిమితులెట్టివి?

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. ప్రణాళికీకరణలోని దశలను వివరించండి.
2. ప్రణాళికీకరణ వల్ల లాభాలెట్టివి.
3. ప్రణాళికీకరణ లక్షణాలను చర్చించండి.
4. ప్రణాళికీకరణ అర్థాన్ని, నిర్వచనాలను తెలపండి.

## 22.12 సంప్రదింపు గ్రంథాలు


1. Avasthi & Maheswari : Public Administration, Laxminarayan Aggarwal, Agra, 1984.
2. Mohit Bhattacharya : Public Administration, The World Press, Calcutta, 1981.




రచయిత: కె. మురళీమనోహర్

BRAOU

# ఖండం - 4
# ఉద్యోగిస్వామ్యం

ఈ ఖండంలోని మూడు భాగాలు (భాగం 23 నుండి 25 వరకు) ఉద్యోగిస్వామ్యం గూర్చి వివరిస్తాయి. ఇందులోని 23వ భాగంలో ఉద్యోగిస్వామ్యంపై మాక్స్ వెబర్ భావాలను, 24వ భాగంలో ఉద్యోగిస్వామ్యంపై కార్ల్ మార్క్స్ భావాలను వివరించడానికి ఉద్దేశిస్తే, సామాజిక మార్పు సాధనలో ఉద్యోగిస్వామ్యం నిర్వహించు పాత్రను 25వ భాగంలో వివరించబడింది. ప్రతి వ్యవస్థకు ఉద్యోగిస్వామ్యం ఆవశ్యకత ఉన్న దృష్ట్యా వెబర్ ప్రతిపాదించిన ఉద్యోగిస్వామ్యం నమూన ప్రాధాన్యతను సంతరించుకుంది. వెబర్ మాదిరిగా గాక కార్ల్‌మార్క్స్ ఉద్యోగిస్వామ్యం అధ్యయనానికి "వర్గ దృక్పథాన్ని" ఆపాదించాడు. అతని ప్రకారం ఉద్యోగిస్వామ్యం అంటే "పేదవర్గాన్ని" అణచివేతకు గురిచేయడానికి "సంపన్నవర్గం" ఉపయోగించే సాధనాలలో ఒకటిగా భావించాడు.

సామాజిక మార్పుక్రమంలో ఉద్యోగిస్వామ్యం నిర్వహించాల్సిన పాత్ర ఎంతో ఉందని భావించినప్పటికి, ఉద్యోగిస్వామ్యం ఆచారణలో నిర్వహించే పాత్రలో అనేక లోపాలున్నందున అది సామాజిక మార్పుకు దోహదం చేస్తుందని కూడా భావించబడుతుంది. మొత్తం మీద ఉద్యోగిస్వామ్యం అంటే ఏమిటనేది ఈ ఖండంలో వివరించబడింది.

B R A O U

BRAOU

# భాగం-23 : ఉద్యోగిస్వామ్యం - మాక్స్ వెబర్ భావాలు

విషయక్రమం


23.0 లక్ష్యాలు

23.1 పరిచయం

23.2 అధికారం

23.2.1. అధికారం - ప్రాథమికాంశాలు

23.3 అధికారం - రకాలు

23.3.1 సమ్మోహనాత్మక/ఆకర్షిత అధికారం

23.3.2 సాంప్రదాయిక అధికారం

23.3.3. న్యాయ, హేతుబద్ధ అధికారం

23.4 ఉద్యోగిస్వామ్యం: వెబర్ భావనలు

23.4.1 ఉద్యోగిస్వామ్య లక్షణాలు

23.5 ఉద్యోగి స్వామ్యంపై విమర్శ

23.6 సారాంశం

23.7 మీ అవగాహనను పరిక్షించుకోండి - జవాబులు

23.8 మాదిరి పరిక్షా ప్రశ్నలు

23.9 సంప్రదింపు గ్రంథాలు


## 23.0 లక్ష్యాలు

ఈ భాగంలో ఉద్యోగిస్వామ్యం (Bureaucracy)పై మాక్స్‌వెబర్ భావాలు వివరించ బడ్డాయి. ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- ఉద్యోగిస్వామ్య భావనకు వెబర్ చేసిన కృషి,
- వివిధ రకాల అధికారాల మధ్యగల భేదాలు,
- ఉద్యోగి స్వామ్యంపై గల విమర్శ.

## 23.1 పరిచయం

పాలన సిద్ధాంతాల అధ్యయనంలో పాలనా యంత్రాంగ నిర్మాణాన్ని ఒక నిర్దిష్టమైన, శక్తివంతమైన సైద్ధాంతిక పునాదితో వెబర్ ఉద్యోగిస్వామ్య భావనను తెలపడానికి కృషి చేసిండనే చెప్పాలి. గత 80 సంవత్సరాల పాలన తత్వశాస్త్ర పరిణామంలో దాదాపు జరిగిన కృషి అంతా ఈ సిద్ధాంతం లేదా భావనను సమర్థిస్తూనో లేక విమర్శిస్తూనో జరిగినటువంటిదిగా మిగిలిందనే భావన అతిశయోక్తి కాకపోవచ్చు. ఆయన ప్రతిపాదించిన ఉద్యోగిస్వామ్యం, సైద్ధాంతిక నమూనాలు సామాజిక శాస్త్రాలైనటువంటి రాజనీతి శాస్త్రం, సామాజిక శాస్త్రం లాంటి శాస్త్రాలలో కూడ చర్చను ఆహ్వానించాయి, భావ సంఘర్షణకు దారితీసినాయి. అందువల్లనే సామాజిక శాస్త్రాలలో వెబర్ సుప్రసిద్ధుడుగా ప్రఖ్యాతిగాంచాడు.

వెబర్, ఉద్యోగిస్వామ్య నమూనాను ప్రధానంగా హేతుబద్ధమైన అధికారం - దానిపైన జరిగిన అతని భావ వివేచన ఆధారంగా నిర్మించినాడని చెప్పవలసి ఉంటుంది. "హేతుబద్ధ అధికారం" భావన పైన వివరణకు ముందు **'అధికారం'**,**'శక్తి'**, **'నియంత్రణల'** మీద వెబర్ ప్రతిపాదించిన భావజాలాన్ని ప్రతిపాదించడం ఈ సందర్భంలో సముచితంగా పేర్కొనవచ్చు.

"మానవ ప్రవర్తన" అనేది క్రమానుగతంగా ఒక నిర్దిష్టమైన నియమ సముదాయానికి కట్టుబడి వుంటుందనేది వెబర్ విశ్వాసం. ఈ నియమావళే ఒక ఖచ్చితమైన ప్రవర్తనావళిని ఏర్పరుస్తుంది. వ్యవస్థా నియమ సముదాయాన్నే వెబర్ పాలనా ఆజ్ఞలుగానూ, "పాలన" గానూ వెబర్ విశ్వసించినాడు. ఈ సందర్భములోనే వెబర్ పాలనా-అధికారం పరస్పరంగా సన్నిహిత సంబంధాన్ని కలిగివున్న అంశాలుగా భావిస్తాడు. అతని మాటల్లో "ప్రతిపాలనాచర్య - నిర్మితి ఏదో ఒక రకంగా అధికారయుతమై ఉంటుంది. ఎందువలనంటే, ప్రతిపాలనాచర్య కార్యరూపం దాల్చడంలో ఆజ్ఞ నిర్దేశితమై వుంటుంది. ఈ నిర్దేశన-అంతర్లీనమైన అధికారపు సూచన ఆధారంగా ఎవరో ఒక వ్యక్తి ముఖంగా ఇవ్వబడుతుంది. అందువల్ల మానవ సముదాయంతో నిర్మితమైన వ్యవస్థ రూపంలో ఎవరు, ఎవరికి ఆజ్ఞాపించవలెనో తెల్పడం వీలవుతుంది." ఈ అధికారం ఏ విధంగా అధికారయుతమైంది. ఎవరి ద్వారా ఎవరికి ఏ పనిమీద చెలాయించబడుతున్నదో తెల్పే పాలనా నిర్మాణపు అరమరికలను అర్థం చేసుకోవడం ద్వారా సాధ్యమవుతుంది. అందువల్ల, వెబర్ సూచించిన వ్యవస్థరూపంలో ప్రతివ్యక్తి ఆజ్ఞలను ఇవ్వడమో, స్వీకరించడమో చేస్తూ ఉంటాడు. ఈ క్రమం, దానిమీది ఆధారపడిన వ్యవస్థ, దానితోని అంతర్లీనంగా వున్న 'అధికారం' స్వభావ ఆధారంగానే నాయకత్వ రూపం, స్వభావం కూడా ఆవిర్భవిస్తాయని భావించాలి. అయితే వెబర్ కేవలం, నాయకత్వం వర్తమాన అంశంగానే భావించలేదు. చారిత్రికంగా వివిధ వ్యవస్థలలో నాయకత్వరూపాల ఆవిర్భావంపై మతం ఇత్యాది సామాజిక రూపాల ప్రభావాన్ని, స్థితిగతుల అనివార్య సంబంధాన్ని అంచనా వేసినాడు. వ్యవస్థ అన్నప్పుడు ఒక రాజకీయపార్టీ లేదా చర్చియో, ఒక తెగనో, కంపెనీయో ఏదో ఒక లక్ష్యం కోసం ఏర్పరచబడ్డ మానవ సముదాయమోకావచ్చు. వ్యవస్థ ఉనికి, స్వభావంపై వివరిస్తూ వెబర్"ఒక వ్యవస్థ అనేది సామాజిక సంబంధాల క్రమంపై, అది నడుపబడుతున్న తీరుపై ఆధారపడివుండి, అందులోని వ్యక్తుల ప్రవర్తనను తదనుగుణ్యంగా కార్యసాధనకై నియుక్తం చేస్తుంది. అందులో నడిపించే నిర్దేశన శక్తి రూపం అయిన నాయకత్వం కార్యసాధన నిమిత్తమైన పాలనా సిబ్బంది, వారివారి ఆచరణ స్వభావం విశాలంగా ఆయావ్యవస్థ లక్ష్య స్వభావాలను నిర్ధారిస్తుందని భావించాలి.

అందువల్ల పై వ్యవస్థ ఆవిర్భావ విశ్లేషణ నేపథ్యంలోనే వెబర్ సైద్ధాంతిక పరమైన వర్గీకరణలు అయినటువంటి, ప్రధానంగా "అధికారం" శక్తి, ఆధిపత్యం, నియంత్రణల వంటి అంశాలపై చర్చను కొనసాగించినాడు. అందువల్లనే, ఉద్యోగిస్వామ్యంపై జరిపే ప్రస్తావన పరోక్షంగా వీటిపైన చర్చ జరపడానికి వీలుకల్పిస్తుంది.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. సామాజిక శాస్త్రవేత్తలలో వెబర్ ఎందువల్ల సుప్రసిద్ధుడుగా ఖ్యాతిగడించాడు.

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

## 23.2 అధికారం

వెబర్ నాయకత్వం, అధికారం సిద్ధాంతాలపై సమానంగా చర్చ కొనసాగిస్తూ ఈ రెండు పరస్పర అన్యోన్య సంబంధాన్ని కల్గి వుంటాయని భావించాడు. కానీ నాయకత్వాన్ని వహిస్తున్నవారు కొన్నికొన్ని సార్లు అధికారాన్ని, శక్తిని కల్గి ఉండకపోవచ్చునంటాడు. వారు అధికారాన్ని కల్గిఉండేది, లేనిది మానవ

సముదాయాల మధ్య వుండే సాంఘిక సంబంధాల కారక ప్రభావంమీద ఆధారపడి వుంటుందని భావిస్తాడు. ఈ సందర్భంలోనే వెబర్ శక్తిని, అధికారాన్ని వాటి మధ్య వున్న తారతమ్యాన్ని విశదీకరిస్తాడు. శక్తి (Power) కలిగివున్న వ్యక్తి యావత్ సామాజిక సంబంధాల స్వరూపంలో తన "ఇచ్ఛ" (will)ను బాహ్య పరిస్థితుల నుండి నిరోధించబడుతున్న దానిని సాధించడానికి ప్రయత్నం చేస్తాడు, సఫలీకృతుడు కూడా కాగలుగుతాడు. అంటే "శక్తి" సారాంశం ప్రస్ఫుటంగా ఒక నిర్దుష్టమైన అనిరోధకమైన ఉత్తర్వు. ఆజ్ఞ స్వభావం కల్గి ప్రత్యేక వ్యక్తుల విధేయతను ఒకానొక పనికి తప్పనిసరిగా "వర్తింప చేసేటటువంటిదిగా భావించాలి. దీనికి భిన్నంగా, అధికారం అనేది "ఒక వాస్తవం" అంటాడు వెబర్. అతిసహజంగానే వాస్తవమైన ఈ అధికారం న్యాయబద్ధమైనది, చట్టబద్ధమైనది కూడా. ఫలితంగా ఒక వ్యక్తి వ్యవస్థలో ఆక్రమించి ఉండే హోదా చట్టపరమవుతుంది. దానివల్ల అతడు జారీచేసే ఆజ్ఞకాని, ఉత్తర్వుకాని చట్టపరమైన సహేతుకమైనదిగా మారుతుంది. శక్తిలో మాదిరిగా కాకుండా, అధికారంలో "అంగీకారమైన సమ్మతి" (Willing obedience) అంతర్భాగంగా వుండి, అధికార స్వభావాన్ని సహేతుకరిస్తుంది.

### 23.2.1 అధికారం - ప్రాథమికాంశాలు

వెబర్ "అధికార" స్వభావాన్ని చర్చించేటప్పుడు దానిలో ఇమిడి ఉన్న లక్షణాలను కూడా చర్చించాడు. అవి:

1. ఒక వ్యక్తిగానీ, వ్యక్తుల సముదాయంగానీ "పాలిత స్వభావం" కల్గివుండేవారు.
2. ఒక వ్యక్తిగానీ, వ్యక్తుల సముదాయంగానీ "పాలక స్వభావం" కల్గివుండేవారు.
3. పాలిత స్వభావం కలిగివున్న వ్యక్తుల సముదాయ ప్రవర్తనావళిని ప్రభావితం చేసేటటువంటి ప్రతిఫల రూపంగా మిగిలిన "ఆజ్ఞ"లు.
4. ఉత్తర్వు లేదా ఆజ్ఞారూపంలో పాలకులు జారీచేసే అధికారపు ఉత్తర్వులు, ఆజ్ఞాక్రమం.
5. జారీచేయబడ్డ ఆజ్ఞారూపానికి స్వీయాత్మక ఆమోదాన్ని తెల్పుతున్నట్లుగా పరిగణించే పాలితుల నుండి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆజ్ఞా స్వభావానికి ప్రభావకారకంగా పనిచేస్తున్నదన్న అంశానికి సాక్ష్యాన్ని, నిదర్శనాన్ని రాబట్టడం.

పై విధంగా అధికారంలో పాలకులు (ఆజ్ఞలు జారీ చేసేవారు), పాలితులు (ఆజ్ఞలను స్వీకరించే వారు), పాలకుల "ఇచ్ఛ" (పాలనా పరమైన ఆజ్ఞలు), పాలనాపరమైన ఆజ్ఞలను స్వీకరించుటకు పాలితుల ప్రకటితమయ్యే సమ్మతి మొదలగు అంశాలు ప్రాథమికమైనవిగా భావించాలి. అందువల్ల అధికారం "సమ్మతి మౌలికాంశంపై ఆధారపడి "సమ్మతిని " పొందడం ద్వారా తన"ఉనికి"నీ, సహేతుకతను సంతరించుకుంటుంది. ఈ సందర్భంగా వెబర్ చేసిన వ్యాఖ్యానం పేర్కొనుట సమంజసంగా ఉంటుంది. "ఆజ్ఞలకు పునాదిగానూ, అనుసరికంగానూ, అనుసరించబడే అధికారంవల్ల ఆజ్ఞలన్నీ అధికార ఆజ్ఞలుగా మారి ఒకానొక ప్రత్యేక అధికార హోదాను ప్రస్ఫుటం చేయడం ద్వారా పాలకునికి లేదా పాలకవర్గానికో ప్రయోజనాన్ని చేకూర్చడంలో దోహదకారి అవుతుంది". అధికారపు సహేతుకతలో ఇమిడివుండే భిన్నరూపాల సమ్మతి భిన్నమైన"అధికార, నిర్మాణాలలో" అన్యోన్యత కల్గి వుండటంతో దానికి అనుగుణ్యంగానే అధికార, వ్యవస్థ రూపాలు బయల్పడుతాయి.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

1. శక్తి (Power), అధికారాని (authority)కి మధ్యగల భేదం ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................



BRAOU

2. వెబర్ ప్రకారం అధికారంలో ఇమిడి ఉన్న ప్రాథమికాంశాలు ఏవి?

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

## 23.3 అధికారం - రకాలు

వెబర్ అధికారాన్ని (సహేతుకతను, అవి కలిగివుండే అంశాల ఆధారంగా) మూడు రకాలుగా వర్గీకరించాడు. అవి: (1) సమ్మోహాత్మక ఆకర్షిత అధికారం, (2) సాంప్రదాయిక అధికారం, (3) న్యాయ, హేతుబద్ధ అధికారం. వీటిని గూర్చి కొంత వివరంగా తెలుసుకుందాం.

### 23.3.1 సమ్మోహనాత్మక/ఆకర్షిత అధికారం

ఆకర్షిత అధికారం అత్యధిక ప్రజామోదం, మన్ననలు పొందే నిర్మితిమీద, స్వభావంమీద ఆధారపడి ఉంటుంది. ఈ క్రమంలో నాయకుడు ప్రధానంగా అనుచరుల "ఆరాధన" (devotion) మీద ఆధార పడతాడు. ఆరాధించడం ద్వారా సమ్మతి ఎందుకు సాధ్యపడుతుందంటే అనుసరించేవారు నాయకున్ని అనితర సాధ్యమైన లక్షణాలు పుణికి పుచ్చుకున్న వ్యక్తిగా గుర్తించడంవల్లనేనని భావించాలి. ఆకర్షిత అధికారంవల్ల ఆవిర్భవించే నాయకుడు ఒక ప్రవక్తో, హీరోగానో నియంతగానో మారిపోతాడు. ఈలాంటి నాయకత్వం ప్రధానంగా మూర్తిత్వ లక్షణాల మీద ఆధారపడి ఉంటుంది. ఏ విధమైన "లాంఛనప్రా యమైన ఏర్పాట్ల ద్వారా" అధికారాన్ని అనుభవించడు. తన వ్యక్తిత్వ లక్షణాలే ఆధిపత్యం వహిస్తాయి. ఫలితంగా పాలనా ప్రవర్తన స్వరూపంలో ప్రత్యేకించి ఏ విధమైన పద్ధతులు పాటించబడువు. వెబర్ ఈవిషయాన్ని వివరిస్తూ ఇతర అధికార పునాదుల మీద నిర్మింపబడ్డటువంటి ఉద్యోగిస్వామ్య వ్యవస్థ, కార్యాలయాల్లో మాదిరిగా కాకుండా, ఆకర్షిత అధికారం నియామక, తొలగింపునకు అన్వయింపబడే ఏ వ్యవస్థాగత పద్ధతులను గురించి పట్టించుకోదు. ఒక రకంగా ఈ విషయాలన్నింటిలో ఆకర్షిత నాయకుడికిగానీ, లేదా అతని అనుచరులకు, నియమబద్ధతగానీ, నిపుణ శిక్షణగానీ కలిగి ఉండరు. ఇతమిద్ధమైన నియంత్రణా పద్ధతులనుగానీ, కచ్చితమైన విద్యుక్త నిర్వహణ పరిధులను నిర్వహించడం గానీ, శాశ్వత ప్రాతిపదికగా నిర్మించబడేటటువంటి శాశ్వతోద్యోగిక శాఖల నిర్మితిని రూపొందించక సర్వస్వతంత్ర వ్యక్తి, సమ్మోహనాత్మక, ఆకర్షణను ఆధారంగానూ ఉంటుందని వెబర్ తెలుపుతాడు.

ఆకర్శిత అధికారంలో మరొక ముఖ్యాంశమేమంటే ఈ రకం నాయకత్వం ఎల్లప్పుడూ తన అను చరులకు వారివారి అర్హతలను, సామర్థ్యాలను, ప్రమాణాలనుబట్టిగాక, తనపట్ల వారు ప్రస్ఫుటంచేసే "అందవిశ్వాసాన్ని" "అనుసరణను "ప్రాతిపదికగా పెట్టుకుంటారు. ఈ "అంధ విశ్వాసం" కూడా నాయకుడిలో "ఆకర్షణ" ఉన్నంత మేరకే కొనసాగుతుంది, పిమ్మటకొనసాగదు. ఏ చిన్న తాకిడి, మార్పు ఈ ఆకర్షణ స్థాయిలో కనుక సంభవిస్తే "అనుసరణ" కూడా విపరీతమైన మార్పులకు లోనై, నాయకత్వం బలహీనమవుతుంది.

### 23.3.2 సాంప్రదాయిక అధికారం

సాంప్రదాయిక అధికారం గత సంప్రదాయాలమీద, ప్రతిష్ఠించబడిన ఆచారాలమీద దాని ఫలితంగా కలిగిన "హోదా"ఆధారంగా అధికారాన్ని కొనసాగిస్తుందని చెప్పవచ్చు. ఈ రకమైన అధికారంలో ఆజ్ఞ, సంప్రదాయాల నుండి, మర్యాద నుండి, పూర్వాచారాలనుండి, విశ్వాసాల నేపధ్యంలోనుండి ఇవ్వబడి కొనసాగుతుంది. ఈ ఆధికార ఆధారంగా నిర్మితమైన వ్యవస్థ మౌలికంగా "భూస్వామ్య అనువంశిక" ధోరణులను కలిగివుంటుంది. వ్యవస్థ మొత్తం అభిమానులు, బంధువులు, మిత్రులు,

వందిమాగధులు మాత్రమే వివిద పాలనా స్థానాలలో నియమించబడి "పాలనా నిర్వాహణ", వ్యవస్థా "ఆకృతి యావత్తు స్వంత యింటి భాగోతంలా" మార్చబడుతుంది. ఫలితంగా, ఒక ఖచ్చితమైన నిర్మాణం, ప్రవర్తనారీతులు వ్యవస్థలో ప్రస్ఫుటం కాకపోవచ్చు. సహేతుకత పూర్తిగా లోపించవచ్చు. సంప్రదాయాలు, ఆచారాలు పట్టుకొనసాగినంత మేరకు ఈ అధికార నిర్మాణాలు, నాయకత్వాలు కొనసాగుతున్నాయి.

## 23.3.3 న్యాయ, హేతుబద్ధ అధికారం

న్యాయబద్ధమైన అధికారాన్ని వెబర్ న్యాయహేతుబద్ధమైన అధికారంగా వర్ణిస్తాడు. ఈ రకమైన అధికారంలో, అధికారం చట్టపరమైన స్వభావం కల్గి ఉండి, చట్టపరంగా "ఆజ్ఞలను జారీచేసే వీలు కల్పించబడుతుంది. చట్టం ఆధారంగా 'ఆజ్ఞలను' కొనసాగించే విధానాన్ని ఈ అధికారం కలిగి ఉంటుంది. కనుక 'హేతుబద్ధమైనదిగా' కూడా భావించాలని వెబర్ తెల్పుతాడు. ఈ విధమైన అధికారంలో ఆజ్ఞలు స్వీకరించేవారు, ఆజ్ఞ లిచ్చేవారిని వారివారి చట్టపరమైన విధి నిర్వహరణ పరిధిలో వ్యవహరిస్తున్నాడనే భావనకు లోబడి పనిచేస్తారు. అయితే అధీనులు లేదా ఆజ్ఞలు స్వీకరించేవారు ఆజ్ఞలను పంపే వ్యక్తులను పరమోత్కృష్టంగా భావించక వారి వెనక గల చట్టాన్ని ఉన్నతంగా భావిస్తారు. ఈ చట్టపరిధిలో వ్యవహరించినంత కాలం అధికారి తన ఆజ్ఞలను పాటింప చేయగలుతాడు. అందువల్ల ఈ అధికారం ఆధారంగా నిర్మితమైనటువంటి వ్యవస్థలోని అన్ని స్థాయిలకు (క్రింది నుండి పై స్థాయివరకు) ఈ చట్టపరమైన అన్వయింపు సమానంగా వర్తిస్తుంది. విస్తృతంగా ఈ సూత్రాలు లేదా చట్టమే వ్యవస్థ ప్రవర్తనను నిర్ణయిస్తుంది.

పై వివరణతో పాటు, న్యాయ హేతుబద్ధ అధికారానికి ప్రకారం ఆధారమైన ఐదు అంశాలను వెబర్ స్పష్టపరచినాడు. అవి:

- వ్యవస్థలోని సభ్యులందరి నుండి 'విధేయతను' రాబట్టడానికి చట్టబద్ధమైన నియమ నిబంధనావళి లేదా ప్రవర్తనా నియమావళిని ఏర్పరచడం.
- చట్టాన్ని ఒక ప్రత్యేక విషయానికి వర్తింపజేసే సందర్భంలోకాని, సాధారణ అంశాల కొనసా గింపులో కానీ వ్యవస్థ ఆసక్తులను చట్టపరిధిలో పరిరక్షించడం,
- అధికారాన్ని చెలాయించే వ్యక్తి కూడా 'అవ్యక్తిగత క్రమాన్ని పాటించడం.
- వ్యవస్థలోని వ్యక్తి ఒక సభ్యుడుగా మాత్రమే చట్టాన్ని విధేయతగా పాటిస్తాడు,
- విధేయత వ్యక్తికిగాకుండా, ఆయనపైన సహజంగా అనుయాయంగా ఉన్న 'అవ్యక్తిగత క్రమానికి' భాధ్యుడుగా ఉండడం వంటి తదితర అంశాలను న్యాయ హేతుబద్ధ అధికారానికి ప్రధానమైన అంశాలుగా వెబర్ భావించాడు.

పై విధంగా ఆకర్షిత, సాంప్రదాయిక, న్యాయ హేతుబద్ధ అధికారాలకు అనేక ఉదాహరణలను రూపొందిస్తూ వెబర్ విశ్లేషించినాడు. అధికార స్వభావాలు, వ్యవస్థరూపాలు మారుతున్న సందర్భాలు, సమాజిక సంఘటనల ఫలితంగా ఒక్కొక్కసారి మిశ్రమంగానూ, మరొకసారి ప్రత్యేకించి ఏదో ఒక అధికారాన్ని పుణికి పుచ్చుకొనేవిగానూ నిర్మాణం, ప్రవర్తనలోని, మార్పులకు వ్యవస్థలు లోనవుతూ వచ్చాయని భవించాడు. అత్యంత ప్రాధాన్యతను ఇచ్చాడు. ఆధునిక వ్యవస్థలకు పునాది ఇదేనని కూడా భావించాడు. ఫలితంగా ఉద్యోగిస్వామ్యం ఈ అధికారానికి (న్యాయ-హేతుబద్ధాధికారం) పునాదిగా ఉండాలని భావించాడు.

**మీ అవగాహనను పరిక్షించుకోండి - అభ్యాసం 3**

1. సమ్మోహనాత్మక లేదా ఆకర్షిత అధికారం అంటే ఏమిటి?

..........................................................................................

..........................................................................................

BRAOU

.....................................................................................................

.....................................................................................................

2. కిందివాటిని జతపరచండి.

| | | |
|---|---|---|
| (అ) నాయకుడు ప్రధానంగా అనుచరుల "ఆరాధన మీద ఆధారపడుతాడు". | ( ) | 1. న్యాయ, హేతుబద్ధ అధికారం |
| (ఆ) ఈ నాయకుడి అధికారం గత సంప్రదాయాల మీద, ఆచారాల మీద సమాజంలో అతడికి గల హోదా మీద ఆధారపడి కొనసాగుతుంది. | ( ) | 2. సమ్మోహనాత్మక, ఆకర్షిత అధికారం |
| (ఇ) ఈనాయకత్వం చట్టబద్ధమైన ఆజ్ఞలను జారీచేస్తూ, కొనసాగించే విధానంపై ఆధారపడి ఉంటుంది. | ( ) | 3. సాంప్రదాయిక అధికారం |

3. వెబర్ ఉద్యోగిస్వామ్య నమూనా కింది వాటిలో దేనిపై ఆధారపడి రూపొందించబడింది?

(అ) ఆకర్షిత/సమ్మోహనాత్మక అధికారం

(ఆ) సాంప్రదాయిక అధికారం

(ఇ) న్యాయ, హేతుబద్ధ అధికారం

## 23.4 ఉద్యోగిస్వామ్యం - వెబర్ భావనలు

ఉద్యోగిస్వామ్యాన్ని, దాని స్వభావాన్ని వెబర్ ఎప్పుడూ నిర్వచించలేదు. కానీ ప్రభుత్వ వ్యవస్థల నేపథ్యంలో సాధారణార్థంలో, అంటే కొన్నికొన్ని ప్రత్యేక విషయాల ప్రత్యేకార్థంలో ఉద్యోగిస్వామ్యాన్ని వివరించి విశ్లేషించాడు.

ఉద్యోగిస్వామ్య లక్షణాలను కూలంకషంగా వివరించినాడు. ఉద్యోగిసామ్యాన్ని గురించి తెలుపుతూ "నియుక్తమైన అధికారుల సమూహామైన పాలనా నిర్మాణంగా" భావించాడు. నియుక్తమైన అధికారులతో కూడిన శాశ్వత ఒప్పందం కుదుర్చుకునే స్వభావంలేని అధికార నిర్మాణం కూడా పూర్తిగా ఔద్యోగికం కాలేదు, ఉద్యోగిస్వామ్య పరంగా ఉండజాలదు. అందువల్ల ఉద్యోగిస్వామ్యానికి కొన్ని ప్రధానమైన లక్షణాలను వెబర్ సూచించాడు.

### 23.4.1 ఉద్యోగిస్వామ్య లక్షణాలు

- నియమాల ఆధారంగా నిర్మితమైనటువంటి వ్యవస్థ, అందులోని అధికారులు విధులు నిర్వచించ బడటం.
- ఇతమిద్ధమైన సామార్థ్య పరిధిని కల్గి ఉండటం. దీనిలో (a) పనివిభజన సూత్రం ఆధారంగా, క్రమబద్ధంగా విభాజ్యమైనటువంటి విధుల ప్రత్యేకీకరణ, (b) విభాజ్యమై, విధులు అప్పగించబడిన వ్యక్తి వాటిని నిర్వహించడానికి ఏర్పరచబడే వీలు, (c) ఏయే ప్రత్యేక షరతులకు లోబడి ఆయా విధులను ఎట్లా నిర్వహించబడాలో తెల్పెటటువంటి సాధనాల స్పష్టత.
- వ్యవస్థనిర్మాణం క్రమానుగత శ్రేణి సూత్రంతో ముడివడి కార్యాలయాల్లోని దిగువస్థాయిలు, ఎగువస్థాయిల పర్యవేక్షణ నియంత్రణకు లోబడి ఉండటం.

BRAOU

- కార్యాలయ ప్రవర్తన నియమావళిని ఉద్దేశించినటువంటి సాంకేతిక నియమావళిని పొందు పరచుకోవడం.

- పాలన నుండి, ఉత్పత్తి సాధనాల నుండి పాలనా సిబ్బంది వేరుచేయబడుటం.

- పాలనా చట్టాలు, నిర్ణయాలు, నియమాలు తప్పని సరిగా వ్రాతపూర్వకంగా 'రికార్డు' చేయబడి ఉండటం.

- ఆయా సాంకేతిక ప్రమాణాల, అర్హతల ఆధారంగా ఉద్యోగులు ఎంపికచేయబడి నియమించబడటం. వారికి కావలసిన జీతభత్యాలు, పెన్షన్ సౌకర్యాలు ఇత్యాదివన్నీ కల్పించబడటం. ఉద్యోగ నియామకం ఒక 'కాంట్రాక్టు' ఆధారంగా ఒప్పందం చేయబడాలి.

- వ్యవస్థ ఉద్యోగిస్వామ్యం అనేది ఒక వృత్తిపరమైనది. పదోన్నతి సౌకర్యం కల్పించబడాలి. దీనికి యోగ్యత, సీనియారిటీ ప్రధాన సూత్రాలుగా ఉండాలి.

- వ్యవస్థలో అధికారికంగా పనచేసేల వినియోగానికి ఉద్యోగులు బాధ్యులుగా వ్యవహరించవలసి ఉంటుంది. వ్యక్తిగత, అధికారిక వ్యవహారాల మధ్య ఖచ్చితమైన విభజన ఉంటుంది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యకలాపాల మధ్య తేడాను పాటించడం, బాధ్యతనునొక్కి చెప్పినట్లు అవుతుంది.

- కార్యాలయ నిర్వహణలో ఎదురయ్యే నియంత్రణా, క్రమశిక్షణా చర్యలకు ఉద్యోగి బాధ్యుడుగా లోబడి ఉండటం. మున్నగునవన్నీ ఉద్యోగిస్వామ్యానికి ప్రధాన లక్షణాలుగా భావించవచ్చు.

పై లక్షణాలున్న ఉద్యోగిస్వామ్యమే సహేతుకమైనదని వెబర్ భావించాడు. సామాజికప్రక్రియలలో ఆధునిక ప్రపంచాన్ని సహేతుకరించడంలో వెబర్ ప్రతిపాదించిన ఆదర్శ నమూనా అయిన ఉద్యోగిస్వామ్యం ప్రధానమైన సాధనంగా తాను భావించాడు. మార్టిన్ ఆల్బ్రో ప్రకారం, 'నేటి సామాజిక వ్యవస్థకు అనివార్యంగా ఇప్పటికీ ఇవే సూత్రాలు వర్తిస్తున్నాయని' భావించాడు. సంక్షిప్తత, నిరంతర క్రమశిక్షణ, పటిష్టత, నమ్మకత్వం (Reliability) వంటి విషయాలు వ్యవస్థను సాంకేతికంగా సుసంపన్నం చేయడానికి దోహదపడ్డాయని కూడా ఆల్బ్రో భావించాడు. యాంత్రీకరణ కావించబడి అత్యున్నత అభివృద్ధి చెందిన వ్యవస్థలలోని ఉత్పత్తుల మాదిరిగానే, పై లక్షణాలు కలిగివున్న ఉద్యోగస్వామ్యం సమాన ఫలితాలను సాధించవచ్చునని భావించాడు. రాజ్యం, చర్చి, ఆర్మి, పార్టీ, ఆర్థిక వ్యవస్థ, నిర్బంధ సమూదాయాలు, స్వచ్ఛంద సేవాసంస్థలు, దాతృత్వ సంస్థల వంటి భిన్న వ్యవస్థ ఆకృతులు వృద్ధి కావడం ఒక రకంగా ఉద్యోగిస్వామ్యం పాలనావృద్ధి కావడానికి సంకేతంగా భావించవచ్చునని వెబర్ భావించాడు. వ్యవస్థ లక్ష్యాలను సాధించడానికి, నిరంతర ప్రత్యామ్నాయాల అన్వేషణలో అధికారం, క్రమానుగతశ్రేణులలో సమన్వయీకరించబడి, సాంకేతిక నిపుణ పరిజ్ఞానాన్ని, అనుభవాన్ని పుణికిపుచ్చుకున్న క్రమశిక్షణాయుత నిర్వర్తన కలిగివుండే నిపుణులను కలిగివున్న ఉద్యోగిస్వామ్యమే అత్యున్నతమైన, సమర్థవంతమైన పాలనా రూపమని కూడా వెబర్ భావించాడు. అందువల్ల పాలనాలక్ష్యాలను సమర్థవంతంగా సాధించుటకు సహేతుకమైన వ్యవస్థ రూప ప్రతిపాదనా, అన్వేషణా ఫలితమే ఉద్యోగిస్వామ్య ఉనికికి దారితీసిందని భావించాలి.

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

1. వెబర్ ప్రకారం 'ఉద్యోగిస్వామ్యం' అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. వెబర్ చెప్పిన ఉద్యోగిస్వామ్య లక్షణాలను పేర్కొనండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 23.5 ఉద్యోగిస్వామ్యంపై విమర్శ

ఉద్యోగిస్వామ్య ప్రతిపాదనపై విమర్శ కూడా చాలా తీవ్రంగానే జరిగింది. కొన్ని కొన్నిసార్లు ఆయన నమూనాలలోని లోపాలే విమర్శకు ప్రధానాధారంగా మిగిలిపోయినాయి. ఈ విమర్శ ప్రధానంగా, అతని ఉద్యోగిస్వామ్య ఆదర్శనమూనాపైనా, దాని సహేతుక భావనపైన, పాలనా సామర్థ్యం, లాంచనత్వం, మారుతున్న కాలంలో ఉద్యోగిస్వామ్య ఉనికి మొదలగు అంశాలపైనా భిన్నాభిప్రాయాలు వెలువడినాయి.

విమర్శకులలో పీటర్‌బ్లా, చెస్టర్ బెర్నార్డ్, వారెన్‌జి బెన్నిస్, సైమన్, మార్క్స్, ఆర్.వి. ప్రెస్థస్, డబ్ల్యు. డిలానీ రాబర్ట్‌మెర్టన్, టాల్‌కట్‌పార్సన్, లాపలంబర, ఫిలిప్ సెల్జెనిక్ మొదలగువారు ప్రముఖులుగా భావించాలి. వీరి విమర్శ ఇతివృత్తాన్ని ఈ క్రింది విధంగా తెల్పవచ్చును.

- కార్యాలయాల్లో వ్యక్తి అతి విభాజ్యమైన పనిని అప్పగించబడి, వాటిని మాత్రమే నిర్వర్తించడంలో నిమగ్నం అవుతాడు. వ్యవస్థలోని యావత్ కార్యాకలాపాలమీద అవగాహన కలిగివుండే అవకాశం లేక తాను చేస్తున్న పనిని యాంత్రికంగా కొనసాగిస్తూ, మౌలికంగా పనినుండి "పరాయీకరించబడుతాడు".
- వెబర్ దృష్టిలో సహేతుకమైన వ్యవస్థ నిర్మితి క్రమానుగత శ్రేణి వంటి నియమాలు ఒక్కొసారి వ్యవస్థలో అనూహ్యమైన సమస్యలకు, ఫలితాలకు దారి తీయవచ్చుననే భావనకూడా వుంది.
- అధికారిక ప్రవర్తన క్రమబద్ధం చేయబడటం వల్ల, లాంఛనంగా వ్యవహరించవలసి రావడంవల్ల మారుతున్న సామాజిక స్థితిగతులకు (అధికారుల అవగాహన చేసుకోలేక పోవడంవల్ల) వాటికి అనుగుణ్యంగా మారడం (ఉద్యోగికి) వీలు పడక పోవచ్చు.
- ఉద్యోగిస్వామ్యవ్యవస్థ ప్రధానాంశాలకు, నియమాలకు విపరీతమైన ప్రాధాన్యత ఇవ్వడంవల్ల ఏ పని చెయ్యాలన్న పిరికితనం, సాంకేతిక చిక్కులు, ఇత్యాదివన్నీ ఎక్కువై 'సామర్థ్యం' బదులు పాలనారంగంలో 'అసమర్థత' ప్రబలవచ్చు.
- ఆశ్రితులతో అవ్యక్తిక సంబంధాలు, తోటి అధికారులతో లాంఛనప్రాయమైన విధంగా 'ద్వంద్వప్రవర్తనల' వల్ల దారుణమైన ఫలితాలు కలగవచ్చు. అధికులపట్ల 'లాంఛనప్రాయంకాని సంబంధాలు' కలిగి ఉండడాన్ని వెబర్ పూర్తిగా విస్మరించినాడు. వాస్తవానికి ఈ రకమైన సంబంధాలే కొంతవరకు సత్ఫలితాలనిస్తాయి.
- వృత్తి నిపుణతలకు, ఆజ్ఞా రేఖలకు, వ్యవస్థలోని హోదాలకు సమభావన కల్గివుండాలని అయితే పాలనా సిబ్బంది సాంకేతికపరంగా ఆధిక్యత కల్గి ఉండాలని భావిస్తాడు. దీనివల్ల వైరుధ్యాలు ప్రబలడమేగాక, ఉన్నత స్థాయిలో ఉన్నవారంతా ఆధిక్య ప్రమాణాలకు దీటుగా భావించడంసమంజసం కాని దవుతుంది.
- ఉద్యోగిస్వామ్యానికి నిర్వచించినటువంటి 'నిర్మాణాత్మకమైన లక్షణాలు' చాలా మేరకు స్వయం వైరుధ్య స్వభావాన్ని కల్గి ఉన్నటువంటివి. యోగ్యతాసూత్రం ఆధారంగా నియామకాలు జరగాలని

- సూచించినప్పటికి, కార్యాలయంలో నియామకం చేయబడ్డప్పుడు ఉండే సూత్ర సముదాయానికి, ప్రవచించిన యోగ్యతా సూత్రానికి పొంతన లేకుండా ఉండటం కనబడుతూ ఉంటుంది.

- అస్థిరత, మారుతున్న పరిస్థితులను ఎదుర్కోనడంలో ఉద్యోగిస్వామ్యం నమూనా వైఫల్యం చెందేటటువంటిది. సాధారణ పరిస్థితుల్లో, సాధారణ కార్యనిర్వహణకు సరిపోయేటటువంటిదే ఉద్యోగిస్వామ్యం.

- వ్యవస్థా నిర్వహణలో, విధి నిర్వర్తనలో, ప్రవర్తనలో పరిసరానుగుణ్యమైన కారకాలను వెబర్ విస్మరించినాడని తెలుపవచ్చు.

- పాశ్చాత్యేతర దేశాల పరిసరాలకు సరిపోనటువంటి ప్రేరణాంశాలను తన ఉద్యోగిస్వామ్యం విధి నిర్వహణలో ప్రధానమైనటువంటి వాటిగా పేర్కొన్నాడు.

- వర్ధమాన దేశాలలో వెబర్ ఉద్యోగిస్వామ్య నమూనా కేవలం కింకర్తవ్య మూఢత్వాన్ని అవాస్త వికతను ప్రోత్సహించేదిగా మారి కేంద్రీకృత ధోరణులకు దారితీసి, సాంకేతికంగా, సమర్థవంతులైన వారి ఇష్టారాజ్యంగా మారవచ్చు. ఫలితంగా ప్రాథమిక ప్రజాస్వామికత లోపించవచ్చు.

- ఉద్యోగిస్వామ్యంవల్ల జాప్యం, అనవసర కాలయాపన, వృధా ఎక్కువగా జరగవచ్చు. వర్ధమాన దేశాలు వీటన్నింటిని భరించే స్థితిలో ఉండకపోవచ్చు.

- అందువల్ల ప్రగతిపాలనలో, సంక్షేమ భావనతో కూడిన పాలనా లక్ష్యాల నెరవేర్చుటలో ఉద్యోగిస్వామ్య ధోరణి వ్యతిరేకమైనదే కానీ అనుకూలంగా ఉండకపోవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5**

1. వెబర్ ఉద్యోగిస్వామ్య ప్రతిపాదనను విమర్శించిన వారి పేర్లను సూచించండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 23.6 సారాంశం

విమర్శ తీవ్రంగా ఉన్నప్పటికినీ, ఆల్‌బ్రో అన్నట్లు ఎంతోమంది సామాజిక శాస్త్రవేత్తలను 'ఉద్యోగిస్వామ్యంపై' చర్చించడానికి ఉద్యమింప చేసిన వెబర్ శాస్త్ర ప్రతిపాదన ప్రేరణ గణనీయమైనటువంటిది. కానీ అతను ప్రతిపాదించిన విషయాలమీద జరగాల్సిన నిశిత విమర్శ, చర్చ అసంపూర్ణంగా మిగిలిందనే చెప్పాలి.

విమర్శ విస్తృతంగా ఉన్నప్పటికినీ నేటికి కూడా పాలనా శాస్త్రరంగంలో ఆధిపత్యం వహిస్తున్న ఏకైక అధ్యయన విషయము వెబర్ ఉద్యోగిస్వామ్యమనే చెప్పాలి. వెబర్ సామాజిక వ్యవస్థలను అర్థం చేసుకోవడానికి ఒక పద్ధతిని చూపెట్టినటువంటివాడు. ఉదార ప్రజాస్వామ్య విలువలకు, వాటిని పరిష్కరించడానికి ఏర్పరచబడ్డ ఉద్యోగిస్వామ్య వ్యవస్థల అవగాహనలో విలువైన అంశాలను మనకు అందించడానికి ప్రయత్నం చేశాడు. అందువల్ల వెబర్ సానుకూల, ప్రతికూల ఫలితాలను తన రచనల ద్వారా అందించాడు. వర్ధమాన దేశాల సామాజిక, ఆర్థిక స్థితిగతులకు వెబర్ అసందర్భమైనప్పటికీ ప్రభుత్వ పాలనా విద్యార్థులకు ప్రత్యేకంగా, సామాజికశాస్త్ర విద్యార్థులకు సాధారణార్థంలో ప్రేరణ ఇవ్వగల భావాలు కల్గినటువంటి వ్యక్తి వెబర్.



BRAOU

## 23.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

1. పాలనా తత్వశాస్త్ర పరిణామంలో ఎక్కువ విమర్శలు ప్రశంసలు పొందింది ఉద్యోగిస్వామ్య భావనయే. వెబర్ ప్రతిపాదించిన ఉద్యోగిస్వామ్య నమూనాలు అన్ని సామాజిక శాస్త్రాలలో చర్చకు, భావ సంఘర్షణకు దారి తీశాయి. కాబట్టే సామాజిక శాస్త్రాలన్నింటిలో వెబర్ సుప్రసిద్ధుడయ్యాడు.

### అభ్యాసం 2

1. వెబర్ ప్రకారం 'శక్తి' (power) అంటే ఒక నిర్దిష్టమైన నిరోధించబడని ఆజ్ఞ. వ్యక్తుల విధేయతను ఒక పనికి తప్పని సరిగా వర్తింపజేసే స్వభావం కలిగి ఉంటుంది. అలాగాక, అధికారం న్యాయ సమ్మతమైనది, చట్టబద్ధమైనది. అధికారంలో అంగీకృత సమ్మతి అంతర్భాగంగా ఉంటుంది.

2. వెబర్ ప్రకారం అధికారంలో ఇమిడి ఉండే ప్రాథమికాంశాలు ఏవంటే:

   (అ) అధికారాన్ని కలిగి ఉండే వ్యక్తి లేదా వ్యక్తుల సముదాయం,

   (ఆ) అధికారాన్ని అంగీకరించే వ్యక్తి లేదా వ్యక్తుల సముదాయం,

   (ఇ) పాలించబడే స్వభావం గల వ్యక్తుల ప్రవర్తనాసరళిని ప్రభావం చేసే ఆజ్ఞలు,

   (ఈ) ఆజ్ఞల రూపంలో పాలకులు జారీచేసే అధికార ఉత్తర్వులు, ఆజ్ఞాక్రమం,

   (ఉ) పాలనా పరమైన ఆజ్ఞలను స్వీకరించడానికి పాలితుల ప్రకటిత సమ్మతి.

B R A O U

### అభ్యాసం 3

1. జవాబు కోసం 23.3.1 చూడండి.

2. అ - 2, ఆ - 3, ఇ - 1

3. న్యాయ, హేతుబద్ధ అధికారం

### అభ్యాసం 4

1. నియమించబడిన అధికారుల సమూహంతో కూడిన పాలనా నిర్మాణమే 'ఉద్యోగిస్వామ్యం' అని వెబర్ అభిప్రాయం

2. జవాబు కోసం 23.4.1 చూడండి.

### అభ్యాసం 5

1. పీటర్ బ్లా, చెస్టర్ బర్నార్డ్, మెర్టన్, బెన్నిస్ ఆర్. వి. ప్రెస్టస్, డబ్ల్యూ డిలాని మొదలగువారు.

## 23.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. వెబర్ ప్రకారం ఉద్యోగిస్వామ్య లక్షణాలేమిటి?
2. వెబర్ చెప్పిన మూడు రకాల అధికారాన్ని గూర్చి చర్చించుము.
3. వెబర్ ఉద్యోగిస్వామ్య భావనలపై గల విమర్శను వివరింపుము.
4. అధికారం యొక్క ముఖ్యసూత్రాలను వివరించుము.

II. కింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. న్యాయ, హేతుబద్ధ అధికార మనగానేమి?
2. ఉద్యోగిస్వామ్య ప్రాధాన్యం ఎట్టిది?

## 23.9 సంప్రదింపు గ్రంథాలు


1. D. Ravindra Prasad, V.S. Pradad & P. Satyanarayana. : Administrative Thinkers, Sterling Publishers, New Delhi, 1989
2. Mohit Bhattacharya : Public Administration, The World Press, Culcutta, 1981.
3. D.S. Pugh : Organisation Theory, Penguin Books, London, 1971.



రచయిత: కె. మురళీమనోహర్



B R A O U

# భాగం-24 : ఉద్యోగిస్వామ్యం : కార్ల్‌మార్క్స్ భావాలు

విషయక్రమం

24.0 లక్ష్యాలు
24.1 పరిచయం
24.2 పూర్వచరిత్ర
24.3 హెగెల్ భావాలపై మార్క్స్ పరిశీలన
24.4 ఉద్యోగిస్వామ్యంపై మార్క్స్ అభిప్రాయాలు
24.4.1 తొలిభావాలు
24.4.2 మలి భావాలు
24.5 రాజ్యం, ఉద్యోగిస్వామ్యం అంతరించిపోవడం
24.6 సారాంశం
24.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
24.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు
24.9 సంప్రదింపు గ్రంథాలు

## 24.0 లక్ష్యాలు

ఉద్యోగిస్వామ్యంపై కార్ల్ మార్క్స్ అభిప్రాయాలను తెలుసుకోవడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. ఈ భాగం చదివితే మీరు క్రింది విషయాలు వివరించగలుగుతారు.

- ఉద్యోగిస్వామ్యంపై మార్క్స్ ప్రధాన భావాలు,
- రాజ్యానికి, ఉద్యోగిస్వామ్యానికి మధ్యగల సంబంధం.

## 24.1 పరిచయం

మార్క్సిస్ట్ దృక్పథం నుంచి ఉద్యోగిస్వామ్యంపై జరిగే చర్చ సాపేక్షికంగా 'రాజకీయాల' వంటి విషయాధ్యయనాల మాదిరి అంత ప్రాధాన్యమైంది కాకపోవచ్చునని చాలా మంది భావిస్తారు. వాస్తవానికి ఉద్యోగిస్వామ్యంపై మార్క్స్ తన అభిప్రాయాలను నిర్ద్వందంగా ప్రస్ఫుటం చేశాడు. పెట్టుబడి దారీ వ్యవస్థలో ఉద్యోగిస్వామ్యం ఎటువంటి పాత్ర వహిస్తుందో స్పష్టంగా తెల్పాడు. మాక్స్ వెబర్ లాగ ఈ అంశాన్ని విశ్లేషించే ప్రయత్నాన్ని చెయ్యలేదు.

"మార్క్స్ దృష్టిలో దోపిడి వర్గపాలనను నిరంతరాయంగా కొనసాగించడానికి 'రాజ్యాంగ యంత్రాంగం' ఉపయోగించే సాధనాలలో ఉద్యోగిస్వామ్యం ప్రధానమైంది. ఆధునిక రాజ్యాన్ని అర్థం చేసుకోవడంలో ఉద్యోగిస్వామ్యం కేంద్ర బిందువుగా పనిచేస్తుంది. అందువల్లే రాజ్యస్వభావాన్ని అర్థం చేసుకోవడానికి ఉద్యోగిస్వామ్యాన్ని చారిత్రికంగానూ, అది నిర్వర్తించే కార్యకలాపాల స్వభావాన్ని, ఉనికిని అర్థం చేసుకోవడం ద్వారా రానున్న వర్గపాలన దోపిడీ పర్యవసానాన్ని ఊహించడం వీలవుతుంది" అని వ్యాఖ్యానించాడు.

B R A O U

మాక్స్ వెబర్ కంటే ముందే కార్ల్‌మార్క్స్ 1843 లో హెగెల్ భావాలను విమర్శిస్తూ ప్రచురించిన వ్యాసంలో ఉద్యోగిస్వామ్యాన్ని గురించి ప్రస్తావించాడు. ఈ వ్యాసంలోనే గాక, ఆయన ప్రచురించిన అనేకమైన రచనలలో కూడా ఉద్యోగిస్వామ్య ప్రస్తావన విశ్లేషణ వుంది. మార్క్స్ భావాలను తెలుసుకోవడానికి ఇవి ఆధారాలు.

## 24.2 పూర్వ చరిత్ర

మార్క్స్ కంటే ముందు 'రాజ్యం-నిర్వహించే కార్యనిర్వాహణాధికారాలు', అనే భావనపై హెగెల్ కొన్ని అభిప్రాయాలను వెలిబుచ్చాడు. వీటిని ఖండిస్తూ 'హెగెల్స్ పిలాసపి ఆఫ్ ది రైట్' అనే గ్రంథం ద్వారా కార్ల్ మార్క్స్ ఉద్యోగిస్వామ్యంపై తన ఆలోచనలను వ్యక్తపరిచాడు. సమాధివృద్ధి క్రమంలో కుటుంబం ఆరంభదశ, పౌర సమాజం తరువాతదిగా, రాజ్యావిర్భావం కడపటిదిగా ఉంటుందని హెగెల్ భావన. పౌర సమాజానికి, రాజ్యాంగ యంత్రాంగానికి తేడాను తెలుపుతూ పౌరసమాజం సాధారణ ప్రయోజనాలను ప్రతిభిందిస్తుందని అన్నాడు. ఈ దశలోనే ఉద్యోగిస్వామ్యం పౌరసమాజానికి, రాజ్యానికి మధ్య లంకెగా వుంటుందని అభిప్రాయబడుతూ, సాధారణ ప్రయోజనాలకు సంబంధించిన వాటిని అమలుపరిచే బాధ్యతను ఉద్యోగిస్వామ్యం స్వీకరిస్తుందని అన్నాడు. వీటి అమలు రాజ్యాధిపత్యంలో ఉన్న సలహాసంఘాలు, రాజ్యాధికారులు, విభిన్న పాలనా విభాగాల మధ్య ఉన్న కార్యవిభజన సూత్రం ఆధారంగా జరుగుతుందన్నా డు. అయితే ఈ యంత్రాంగం మొత్తం క్రమానుగతంగా నిర్మితమై, మంత్రుల సలహాలతో వ్యవస్థీకృతమై చేయబడుతుందని కూడా భావించాడు. కార్యకలాపాల నిర్ణయాల అమలుకు సంబంధించిన అధికారులు ఒక 'సార్వజనికమైన ప్రయోజనాన్ని' పరిక్షించేందుకు పనిచేస్తున్నామని భావించేలా శిక్షణ ఇవ్వబడి, తగిన ఆర్థిక సౌకర్యాలు సమకూర్చి 'సార్వజనీన ఆసక్తులను' పరిరక్షించడానికి కల్పించబడిందని కూడా అభిప్రాయబడ్డారు. స్వయం ప్రయోజనాపేక్ష, అస్థిర దృక్పథం గల మధ్యతరగతి వర్గప్రజలు, ఉద్యోగిస్వామ్యంలో భర్తీ చేయడంవల్ల, ఉద్యోగిస్వామ్య ఉనికిలో అంతర్భాగమైన వీరు ప్రజల 'సాధారణ ప్రయోజనాలను' పరిరక్షించడంలో విఫలమౌతారని, అందువల్లే అధి కారులు " అనుకున్న రీతిలో" ప్రవర్తించడానికి నియంత్రణ చేయబడాలని హెగెల్ అభిప్రాయపడ్డాడు. అంతర్గతమైన నియంత్రణా పద్ధతులు అంటే వివరిస్తూ, ఉద్యోగిస్వామ్యంలో "క్రమానుగతంగా ఉండే అధికారం" "ప్రవర్తన నియమావళి", అనే అంశాలను పేర్కొన్నాడు.

ప్రతిరోజు వచ్చే సాధారణ ఆజ్ఞలు, ప్రజానీకంనుంచి పంపబడు సమస్యల దరఖాస్తులు, ఫిర్యాదులు, మొదలగు బహిర్గతమైన నియంత్రణా రూపాలు ఈ పరిస్థితిలో కూడా ఉద్యోగిస్వామ్యం కావాల్సిన మేరకు ఆచరణ స్వేచ్ఛను పొం ది ఒక రకంగా పౌరసమాజంపై "అధుపుగా" మారుతుందంటాడు హెగెల్. అందువల్లే ఒక దశలో "ఉద్యోగిస్వామ్యం " అనేది ఒక భావన ప్రతిరూపమని అంటాడు. కాని కొన్ని "నిర్దిష్టమైన లక్షణా లు" కలిగివున్న సామాజిక అంశంగా హెగెల్ గుర్తించలేక పోయాడు. ఫలితంగా ఒక్కొక్కసారి వెబర్-హెగెల్ కు మధ్య ఉద్యోగిస్వామ్యంపైన, "వస్తూ ఆశయత్వం" లేకపోవడం, నిక్కచ్చిగా నియమానుసారంగా వ్యవహరించడంపైన వీరిద్దరిమధ్య ఉండే ఏకాభిప్రాయాన్ని గమనించవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. హెగెల్ అభిప్రాయంలో అంతర్గత నియంత్రణ, బహిర్గత నియంత్రణ అంటే ఏమిటి?

.............................................................................................

.............................................................................................

.............................................................................................

.............................................................................................



B R A O U

## 24.3 హెగెల్ భావాలపై మార్క్స్ పరిశీలన

పౌరసమాజానికి, రాజ్యానికి మధ్య ఉండే సంబంధాలపై హెగెల్ వెలిబుచ్చిన అభిప్రాయాలపై మార్క్స్ తన ప్రాథమిక అనంగీకారాన్ని, అసమ్మతిని తెల్పాడు. పౌర సమాజం, రాజ్యం శాశ్వతంగా విడివడి ఉండేటటువంటి అంశాలుకావు అని మార్క్స్ అన్నాడు. ప్రజలందరి వుమ్మడి ప్రయోజనాలను, ఆపేక్షలను, పోరాటాలను, పౌర సమాజం ప్రతిభింబిస్తూ వుంటుంది. హెగెల్ ప్రకారం, రాజ్యాంగ యంత్రం ప్రజల మధ్య సంభవించే వైరుధ్యాలను పరిష్కరింపజేసే మధ్యవర్తిగా ప్రవర్తిస్తుందని బావించాడు. ఎందుకంటే, రాజ్యాంగ యంత్రం 'ఏ ప్రత్యేకమైన ప్రయోజనాన్ని' ఆశించి ప్రవర్తించకపోవడం వల్లనే.

కార్లమార్క్స్ హెగెల్ అభిప్రాయంతో ఏకీభవించలేదు. రాజ్యం పౌరసమాజం సృష్టేనని, అందువల్ల సామాజిక ప్రక్రియలో వుత్పన్నమయ్యే వైరుధ్యాలను సమర్ధవంతంగా పరిష్కరించడంలో సలహాలివ్వలేదని, పౌరసమాజపు ప్రయోజనాలకు భిన్నంగా ప్రవర్తించడం రాజ్యానికి వీలుకాదని వాదించాడు. 'హెగెల్ ఫిలాసఫీ ఆఫ్ ది రైట్' లో మార్క్స్ ఇలా వ్రాసాడు. "హెగెల్ రాజ్య నేపథ్యం నుంచి మానవ పురోగమనాన్ని అర్థం చేసుకొనే ప్రయత్నంలో రాజ్యంతో మానవుణ్ణి సంబంధింపచేయడానికి ప్రయత్నించాడు. ఒక మాదిరిగా చేప్పాలంటే మానవ నైజంపై మత ప్రభావం పడవచ్చు కానీ రాజ్యాన్ని మాత్రం ప్రజలే సృష్టించుకుంటారు గదా?" అంటూ హెగెల్ బావన తలక్రిందులుగా వున్నదని, వాస్తవిక అంశాలను వక్రమార్గంలో అర్థం చేసుకోవడం అవుతుందని బావించాడు. అందువల్ల పౌరసమాజంలో వ్యక్తి పౌరుడుగా వుంటూనే, అతని కోరికలను, ఆంక్షలను ఫలప్రదం చేసుకోవడంలో వర్గపాలన దోపిడికి సాధ్యమైన రాజ్యం రాజకీయంగా పోరాటం చేస్తోందని భావించి, హెగెల్ నమ్మినటువంటి పౌరసమాజం ద్వంద్వ దశల పరిణామాన్ని తిరస్కరించాడు. అంతేగాక, ప్రజల ప్రయోజనాలకు ఉద్యోగిస్వామ్యం ప్రాతినిధ్యం వహిస్తుందనే హెగెల్ భావన అవాస్తవికమైనదేనని కూడా భావించాడు. సాధారణ ప్రయోజనాలు, ప్రత్యేక ప్రయోజనాల వునికి వేర్వేరుకావని, ఈ విభజన కేవలం ఉద్యోగిస్వామ్యం ప్రత్యేక ప్రయోజనాల పరిరక్షణ కోసం వుద్దేశించినవేనని, మార్క్స్ భవించాడు. రాజ్యం-సమాజం మధ్యన హెగెల్ భావించిన 'ఐక్యత' ఒక రకంగా ధృవీకరింపబడేదికాదని, పైగా వైరుద్యాలతో ప్రస్ఫుటంగా కనబడుతుందని మార్క్స్ వివరించాడు.

ఉద్యోగిస్వామ్యంలో వుండే వివిధ హోదాలలో జరిగే నియామకాలలో వివిధ "యోగ్యతా ప్రమాణాలు" వ్యక్తిని తన "సమాజం" నుంచి వేరుచేసే క్రమంలో ఆరంభ చిహ్నాలుగా మార్క్స్ అభిప్రాయపడ్డాడు. ఇలా వేరుపడి వుండడమేకాక, వాస్తవికంగా బలీయంగా రాజ్యంలో వ్యక్తి లేదా ఉద్యోగి అంతర్లీనింపబడతాడు. సంక్షిప్తంగా, రాజ్యరహస్య కదలికలో భాగమై, యాంత్రిక చర్యలో నిమగ్నమై, అధికార విశ్వాసాల్లో అచంచలమైన భక్తిని, నమ్మకాన్ని ప్రదర్శించి నిరంతరం పదవీ అధిరోహణ క్రమంలో వున్నత శిఖరాలను అధిష్టింపచేయాలన్న తపన వ్యక్తిని అవహించి, సమాజం నుండి వేరుపరచి రాజకీయనీడల్లో ఉద్యోగి "దోపిడి సాధనంగా" మారతాడు. ఉద్యోగిస్వామ్య ప్రయోజనాలు, ప్రైవేట్ ప్రయోజనాలు రాజ్యంపై స్వతంత్రంగా పడక, రాజ్యలక్ష్యాల సంరక్షణకు ప్రతిరూపమై అందులో భాగంగానే ఉద్యోగిస్వామ్యం కూడా వుంటుందని భావించాలి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. హెగెల్ భావాలపై మార్క్స్ చేసిన విమర్శను పరిశీలించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 24.4 ఉద్యోగిస్వామ్యంపై మార్క్స్ అభిప్రాయాలు

మార్క్స్ హెగెల్ తత్వంపై 1843లో, రాసిన "క్రిటిక్ ఆన్ హెగెల్స్ ఫిలాసఫీ ఆఫ్ రైట్" అనే గ్రంథంలో ఉద్యోగిస్వామ్యం ఏ విధంగా ఒక సామాజిక రూపమో, అది ఏ రకమైన ప్రయోజనాలను పరిరక్షించడానికి ఏలాంటి "సంబంధాలను" కల్గి వుంటుందో స్పష్టీకరించడానికి ప్రయత్నించాడు. పౌర సమాజం-రాజ్యాంగ యంత్రం మధ్య వుండే "విభజన" పైన ఆధారపడి పౌర సమాజంలో, కార్పొరేషన్ (కార్పోరేషన్ అంటే పారిశ్రామిక రంగాలు, వర్తక, వ్యాపార సంస్థలు మరియు లాభాన్ని ఆర్జించే ఇతర సంస్థలు) లలో విభాజ్యమైవున్న ప్రయోజనాలను ఉద్యోగిస్వామ్యం పరిరక్షిస్తుందని మార్క్స్ అభిప్రాయపడ్డాడు.

### 24.4.1 తొలిభావాలు

మార్క్స్, ఆధునిక రాజ్యంలో కార్య నిర్వహక వర్గానికి వుండే స్వభావాన్ని ఈ రకంగా తెలిపాడు. "రాచరిక వ్యవస్థా రూపమైన రాజు లేదా చక్రవర్తి తీసుకొనే విధాన నిర్ణయాలకు, వాటి అన్వయింపుకు, అమలు, వర్తింపుల దశలలో నైతేనేమి, అతని గత నిర్ణయాలను, చట్టాలను, రూపకల్పన చేయడమో, వాటిని అమలు పరుస్తూపోవడంలో తేడా వుంటుంది. భిన్నత్వం కనప డ్తుంది. ప్రత్యేకమైన వర్గ ప్రయోజనాలు సార్వజనీకరింపబడటం జరిగి "కార్యనిర్వాహక అధికారం"గా గుర్తింపబడుతుంది. ఈ కార్యనిర్వాహణాధికారంలోనే పోలీసు, న్యాయవ్యవస్థలు అంతర్భాగంగా వ్యవహరిస్తాయి. ఈ అంతర్భాగాలే ప్రత్యేక ఆసక్తులను సార్వజనీన ప్రయోజనాలుగా రూపాంతరం చెందింప చేసి 'ప్రత్యేక ప్రయోజనాలను' సాధించడానికి పౌర సమాజంలో 'అధికారిగా' వ్యవహరిస్తాయి. మరింత క్షుణ్ణంగా వివరిస్తూ మార్క్స్, సార్వజనీన ప్రయోజనాల ప్రాతినిధ్యానికై రాజ్యప్రతినిధిగా వ్యవహరించడంలో కానీ, చట్ట బద్ధతను పొందడంలో కానీ, ప్రత్యేక ప్రయోజనాలను సార్వజ నీన ప్రయోజనాలుగా పునఃరూపాంతరం చెందింపచేయడం కాని, వాటన్నిటిని పర్యవేక్షించడం కానీ ప్రధానకార్య నిర్వహణాధికారి నిర్వర్తించే అధికారపు స్వభావ రీతులపై ఆధారపడి వుంటుంది. అధికారం - కార్యనిర్వహణరీతి (a) కార్య నిర్వాహక సివిల్ సర్వెంట్లు (b) ఉన్నతాధికార సలహా కమిటీలు. వీరే రాచరికానికి తమపై ఉన్నతాధికారుల ద్వారా ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి వుంటారు. ఈ అధికారులుగానీ, ఉద్యోగస్వామ్యం యావత్తుగానీ సాధారణంగా సమాజంలో వున్నటువంటి చిన్న బూర్జువా వర్గాలనుంచి ఎంపిక చేయబడి, నియమించబడి, అత్యంత సౌకర్యవంతమైన హోదాలు కల్పించబడటం ద్వారా బూర్జువా వర్గానికి ఆధీనం చేయబడతారు. ఇలా ఆధీనం చేయబడటంద్వారా అధికార వర్గంలో భాగస్వాములుగా మారిపోతారు" అని మార్క్స్ భావన.

పై విధమైన వర్గ స్వభావాన్ని (ఉద్యోగస్వామ్యం) మార్క్స్ మరింత వివరంగా తెల్పుతూ, ఉద్యోగిస్వామ్యం ఎక్కువగా ఉండే బూర్జువా వర్గం బహుళ ప్రాచుర్యంలో మధ్య తరగతి వర్గంగా తెలుపబడుతుంది. మితవాద చైతన్య ధోరణి, అశేష ప్రజానీక అనుభవం వుండి పురోగమనస్థాయిలో ఉన్న బుద్ధికుశలతనూ, ఈ లక్షణాలుగా గుర్తించవచ్చు. ఈ మధ్య తరగతి వర్గం సాధారణంగా విద్యావంతులు కావడంవల్లే రాజకీయ పరంగా చైతన్యవంతంగా ఉండగల్గుతారు.

మార్క్స్ అభిప్రాయపడుతూ, రాజ్యం ప్రాథమిక ఆలోచన అంతా కూడా 'ప్రత్యేకమైన ప్రయోజనాల' పరిరక్షణకై ఆయా అధికార నిర్మాణాలను సృష్టించి వాటిలో అసంఖ్యాకమైన ఉద్యోగి బృందాన్ని నియమించడం జరుగుతుంది. ఇలా నియమించబడటంవల్ల 'మధ్యతరగతి వర్గం' సంతృప్తి పరచబడి రాజ్యాంగ యంత్రాంగాన్ని విధేయీకరించబడుతుంది. ఈ విధంగా ప్రత్యేక వర్గ ప్రయోజనాలను రాజ్యాంగ యంత్రాంగం ఏ విధంగా పరిరక్షించడానికి పూనుకుంటుందో స్పష్టంగా తెలుస్తుంది. ప్రత్యేక ప్రయోజనాలు ఏ రకంగా సార్వజనీనమైనవిగా చెప్పబడుతాయో తెలుసుకోవచ్చు. ప్రతిచర్య ఒక హక్కుగా గుర్తించబడినప్పటికీ, అది కేవలం సాపేక్షికంగా స్వతంత్రంగా సృష్టించబడిన సంస్థల ఆనవాయితిగా చేపట్టబడే చర్యల పర్యవసానంగా గుర్తించుకోవాలి.

BRAOU

ఉద్యోగుల 'నియామకం' జరిగే క్రమం ఏ రకంగానూ పౌరసమాజం, రాజ్యాంగ యంత్ర 'విభజన దశ' కాకపోగా, మానవుణ్ణి తనతోటి 'సహ పౌరసమాజం' నుండి విడివడ చేసేదిగానూ, వారిచర్యల సారాంశం యావత్తు రాజ్య ప్రయోజనాల పరిధిలోకి ప్రయోగించడం జరిగి 'సాధారణ ప్రయోజనాలు' ఏ రకంగాను నెరవేర్చ లేనివిగా ఉంటాయి. అంతేగాక, ఈ నియామక పరీక్షలన్నీ కేవలం విజ్ఞానాన్ని ఉద్యోగిస్వామ్యీకరించడంలో మతాంతీకరణ చేయడంలా ఉంటాయి. కాబట్టి నిశితమైన శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రత్యేక సాంకేతిక విజ్ఞానం సంతరింప చేసుకొన్న వర్గం ప్రజల సాధారణ ప్రయోజనాలను పరిరక్షిస్తుందనడం కేవలం ఒక మిధ్య. ప్రత్యేకంగా ఇవ్వబడ్డ నైపుణ్యం సాంకేతిక శిక్షణ ప్రత్యేక వర్గాల ప్రయోజనాలు కాపాడబడటం కోసమేనని భావించాలి. రాజ్యంకూడా మరోలా ప్రవర్తించడానికి వీలు లేనిది. దాని వునికి, స్వభావం ప్రత్యేకమైన వర్గాలే కాబట్టి, వీటిని కాపాడటమే దీని పరమావధి. హెగెల్ అనుయాయులు రాజ్యం ఒక హేతువుకు కారకమని, సామాజిక, వైరుధ్యాలకు సంబంధం లేదని భావించినప్పటికి మార్క్స్ ఈ అభిప్రాయాలను ఖండించి, రాజ్యాంగ యంత్రంలో అంతర్గతంగా ఏ రకంగా భిన్నమైన నిర్మాణాలు వైరుధ్యాల ఫలితంగా పుట్టుకొచ్చాయో తెల్పుతూ రాజ్యం హేతువు ఆధార అవిర్భావమనే వాదనను త్రోసిపుచ్చాడు. దీనికి అనుభవాధారమైన ఉదాహరణను చూపెడుతూ ఇలా అంటాడు "నిజమైన నిబద్ధతో, మానవనైజంతో, వాస్తవిక అభిలాషతో తన అసాధారణ ప్రజ్ఞా పాటవాలతో కూడుకొన్న పాలనాధికారులు తాత్కాలిక, వైరుధ్యాలను పరిష్కరించడంలో ఫలప్రధమైనారేకాని వాస్తవానికి, పాలనా సూత్రాలకు మధ్యవున్న శాశ్వతమైన వైరుధ్యాలను పరిష్కరించడంలో వైఫల్యం చెందినారని." మార్క్స్ భావిస్తాడు. ఈ వైఫల్యం కూడా, ఎందుకు సంభవిస్తుందో కూడా తెలుపుతు, తాము సాధించదల్చుకున్న 'మంచిలక్ష్యాలు' వారు జరిపే కార్యకలాపాల్లో ఇమడ్చబడక పోవడంవల్లకానీ, వాస్తవికమైన వైరుధ్య వర్గసంబంధాల ఆచూకీ తెల్పుకోవడంలో విఫలం కావడం వల్లకాని ఇది జరుగుతుందని భావిస్తాడు.

## 24.4.2 మలిభావాలు

హెగెల్ భావజాలంపై రాసిన విమర్శ గ్రంథం తర్వాత మార్క్స్ తన తరువాతి రచనల్లో 'ఉద్యోగిస్వామ అధ్యయనం' పై అంతగా దృష్టిని కేంద్రీకరించలేదు. చాలా అరుదుగా అక్కడక్కడ 'బ్యూరోక్రాట్స్' అనే పదాన్ని ఏదో ఒక సందర్భంగ వుపయోగించడం తప్ప ఈ అంశాన్ని నిశితంగా పరిశీలించడం జరగలేదని ఇక్కడ చెప్పాలి. కాని రాజ్యంపై తాను ప్రస్ఫుటం చేసిన భావాలను మనం అర్థం చేసుకోవడం ద్వారా ఉద్యోగి స్వామ్యంపై అతని భావాలను అర్థం చేసుకొనే వీలుంది. మొదటినుంచి కూడా మార్క్స్ 'ఉద్యోగిస్వామ్యాన్ని' ఉత్పత్తి- రాజకీయ సంబంధాల ఫలితంగా ఆవిర్భవించి వృద్ధిచెందిందనే భావనతో ఉద్యోగిస్వామ్య వునికిని విశ్లేషించ పూనుకొన్నాడు. అందువల్లే ఉద్యోగిస్వామ్య నిర్మాణ దశలోకి నిర్మాణపరమైన వివరాల జోలికిపోకుండా, అది నడిచే తీరును వివరించే ప్రయత్నం చేసాడు.

'రాజ్యం' భావనపై మార్క్స్ విస్తృతంగానూ, వివరణాత్మకంగానూ (తన ఇతరత్రా రచనలవలే) రాసే ప్రయత్నం చేయకున్న ఈ భావనపై తనకున్న ఆరంభ భావాలే తర్వాతి దశలో "ఉద్యోగిస్వామ్య" భావనను అవగాహన చేసుకోవడానికి ఉపకరించాయనీ చెప్పాలి. 'రాజ్యం' భావనలో మార్క్స్ ప్రధానంగా ఐదు మౌలిక అంశాలను పొందుపరచినాడు. అవి:

- ఆర్థిక ఆధిపత్యం కల్గిన వర్గాలు మైనారిటీ అయినప్పటికి అసంఖ్యాకమైన మెజరిటీ శ్రామికవర్గంపైన రాజకీయాధిపత్య సాధనంగా వారి చేతుల్లో ఇమడ్చబడి ఉంటుంది.
- రాజ్యం పరాధీనమైన సామాజిక శక్తి. ఇది ఏరకంగానూ అత్యున్నత 'నైతిక శక్తిగా ఉండజాలదు. సమాజంలోని వైరుధ్యాలను పరిష్కరించలేదు. వైరుధ్యాల ఐక్యత దీని ద్వారా ఎంతమాత్రం సాధ్యంకాజాలదు.
- సమాజం నుండి రాజ్యం వేరుపడి ఉండదు. మొత్తం సమాజాన్ని వ్యవస్థీకృతం చేయజాలదు. భిన్న ప్రయోజనాల మధ్య ఐక్యత కుదర్చడం వీలుపడదు. ప్రైవేట్ వర్గాల ప్రయోజనాల పరిరక్షణ స్వేచ్ఛగా కొనసాగటానికి, బూర్జువా సమాజపు పురోగమనానికి వీలు కల్పించేందుకు 'రాజ్యం'

ఆవిర్భవించి కొనసాగుతుంది. కొన్ని సందర్భాలలో ఏ వర్గపు ప్రయోజనాలకు చెందకుండా 'అతీతంగా' ఉండడానికి 'రాజ్యం' ప్రయత్నిస్తున్నట్లుగా కనబడుతుంది. కాని వాస్తవంగా ఇది ఎంతమాత్రం సాధ్యపడకపోగా అది కేవలం ఒక భ్రమ అని గుర్తించుకోవాలి.

- వైరుధ్యాలను మరింతగా పదును పడకుండా వాటిని మెత్తపరిచే విధంగా ఒక క్రమాన్ని సృష్టించి దానిని చట్టబద్ధంచేసి 'అణిచివేతను' సహజమైన అంశంగా ఆమోదింపచేయడానికి 'రాజ్యం' ఒక సాధనంగా ఉపయోగపడుతుంది.

- 'రాజ్యం' తాత్కాలికమైనది. వర్గాలు, వాటి మధ్య వైరుధ్యాలు సమసిపోవడంతో పాటు 'రాజ్యం' కూడా దానంతట అదే సహజంగానే సమసి పోతుంది. గతంలో 'రాజ్యరహితసమాజాలు కొనసాగినట్లే భవిష్యత్‌లో 'రాజ్య ప్రమేయం' లేని సమాజాలు కూడా కొనసాగుతాయి. వర్గరహిత సమాజం, రాజ్యరహిత సమాజానికి నాంది గానూ, పునాదిగానూ మిగిలి రాజ్యం దానంతట అదే కూలిపోతుంది. దీనిలో భాగంగానే ఇంతవరదాకా 'రాజ్యాంగ యంత్రం' రాజకీయపరమైన, నిర్మాణపరమైన సాధనంగా మిగిలిన ఉద్యోగిస్వామ్యం రాజ్యం కదిలికలతోపాటుగా ఆవిర్భవించి, పెరిగి, వృద్ధిచెంది రాజ్యంతోపాటు సమసిపోతుంది.

మార్క్స్ పదజాలంలో ఉద్యోగిస్వామ్యం పాలన బాధ్యతలను నిర్వర్తించే ఉద్యోగుల, వ్యక్తుల గురించి ప్రస్తావించేదిగా భావించాడు. మార్క్స్ మాటల్లో 'రాజ్యం చైతన్యంగానూ, దాని అంశంగానూ, కోరికగానూ, దానికున్న శక్తిగానూ, (కార్పోరేషన్ రూపంలో) ఉద్యోగిస్వామ్యం ప్రతిఫలిస్తుంది. పై రూపాలన్నింటిని కలిగి ఉండడం ద్వారా ఉద్యోగిస్వామ్యం రాజ్యంలో 'అంతర్లీనమైన' సామాజిక శక్తిగా పనిచేస్తూ ఉంటుంది. తాను ప్రత్యేక వర్గ ప్రయోజనాలకు వాస్తవంగా ప్రాతినిధ్యంవహిస్తు ఊహాజనికంగా మాత్రమే సర్వజన శ్రేయస్సు తన లక్ష్యసాధనంగా చెప్పుకుంటుంది. ఇలా ప్రస్ఫుటం చేయటం అవసరం ఎందుకంటే తనను, తన ఉనికిని సమర్థించుకోవడం వల్ల కార్పోరేషన్ అవలంభించే ఊహాజనితమైన సార్వజనీన, ప్రత్యేక ఆసక్తులను కాపాడే అవసరం వల్లనే అని భావించాలి. మొదటి అవసరం తనది కావడం వల్ల, రెండవది తన అవసరానికి అనివార్యంగా మిగిలిపోయే అంతిమ రూపం కావడం వల్ల ఈ రెండింటిని ఉద్యోగస్వామ్యం పోషిస్తూ ఉంటుందని గుర్తించుకోవాలని మార్క్స్ తన అభిప్రాయాలను తెలుపుతాడు.

ఉద్యోగిస్వామ్యం రాజ్యం అధ్యాత్మిక భావన. నిజమైన రాజ్యాంగ యంత్ర ఉనికితోపాటు, ఊహాజనితంగా మిగిలి కొనసాగే రూపమే కాబట్టి ప్రతిది ద్వంద్వంగా ఉంటుంది. రెండు అర్థాలను ఇస్తుంది. ఒకటి నిజమైనది అయితే రెండవది బ్యూరోక్రటిక్ (Bureaucratic)గా మిగులుతుంది. అందువల్ల ఉద్యోగిస్వామ్యం అనేది "అధ్యాత్మీకరించబడిన రాజ్య సాధనమై తన ఉనికిలో ప్రవేట్ ప్రయోజనాల ఉనికిని అనివార్యమైన అంశముగా కలిగి ఉంటుంది. ఈ రకంగా వివరిస్తూ మార్క్స్, ఉద్యోగిస్వామ్య అతిసాధారణ ఆశయం 'నిగూఢత్వం' గుంభన, అంతుచిక్కని తనం మొదలగు లక్షణాలను కల్గి క్రమానుగతంగా లంకెంచబడి బహిర్గతంగా ఒక కట్టుదిట్టమైన కార్పొరేషన్‌గా కనబడుతుందని భావించాడు. రాజ్యం కదలికలు బట్టబయలుచేయడం నేరంగా భావించబడుతుంది. ఉద్యోగిస్వామ్యం పోషించి కొనసాగింపబడటం అనేది ఒకరకంగా పౌర సమాజాన్ని ప్రవేటీకరించడంగా భావించాలి. తన వ్యవహారాలను ప్రజలకు తెలియకుండా అంతర్గతంగా కొనసాగించడంవల్ల, ప్రజలకు తన కదలిక పట్ల ఎలాంటి సమాచారాన్ని పొందుపర్చకుండా, అధిపత్యాన్ని ఉద్యోగిస్వామం కొనసాగిస్తుంది.

మార్క్స్ వివరిస్తూ, ఉద్యోగిస్వామ్యానికి అధికారం సర్వేసర్వత్ర పరివ్యాప్తంగా ఉంటూ తన విజ్ఞానం అంతా అధికారం, కొనసాగించే ధ్యేయంగా, విజ్ఞానాధిపత్యం పునాదిగా కల్గిన ఉద్యోగిస్వామ్యం అధికారం లేకుండా మనజాలదు. లాంఛనప్రాయమైన ప్రవర్తనా రీతులు, ధృఢమైన సూత్రలు, భావనలు, సంప్రదాయాలు, ప్రశ్నించజాలని విధేయత, అధికారంలో విశ్వాసం మున్నగు అంశాలతో పరాయీకరించబడిన పరిసరాల కదలికలలో మసలుతూ ప్రజాస్వామ్యం నుండి ఉద్యోగిస్వామ్యం దూరంచేయబడి చేరువ గాకుండా పోతుంది. పై రకంగా, ఉద్యోగిస్వామ్యం ప్రజలనుండి వేరుపడి తనాన్ని "పరాయీకరణ క్రమాన్ని" ప్రతిభించిస్తుంది. ఫలితంగా ప్రజల నుండి ఉద్యోగులు, ఉద్యోగుల నుండి ప్రజలు పరస్పరం పరాయీకరించబడతారు.

BRAOU

ప్రైవేట్ ఆస్తి ఎటువంటి పాత్రను పోషిస్తుందో, అధికారపు పునాదిగా కల్గినక్రమానుగత అధికార నిర్మాణాలు వాటి వాటి అజ్ఞాపరమైన అధికార యంత్రాంగ పాత్రను ఉద్యోగిస్వామ్యం పోషిస్తున్నాయని ఇక్కడ చెప్పాలి. మార్క్స్ మాటల్లో చెప్పాలంటే "అధికారి తన పదవి ఆరోహణ క్రమంలో, ఉన్నత స్థితికి ఎగబ్రాకే క్రమంలో జరిగే అన్వేషణలో రాజ్య ప్రయోజనమే తన వ్యక్తిగత ప్రయోజనమని భావిస్తాడు. ఈ క్రమంలో మొదటిగా అతడు తన జీవితం వస్తుమయ భౌతిక అంశంగా భావించి ఉద్యోగిస్వామ్యం తన జీవిత పరమార్థంగా భావిస్తాడు. అందువల్ల ఉద్యోగిస్వామ్యంలో భిన్నమైన ఉనికిని కలిగి ఉంటాడు. ఇంకో దశలో తన వాస్తవిక వస్తుమయ జీవితమే తన ఉద్యోగిస్వామ్య చర్యలకు నిర్దేశనగా ఉంటూ, ఈ ప్రేరణ శక్తుల ఉనికి ఉద్యోగిస్వామ్యం ఉనికిగా మారుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో, రాజ్యం అధీనత-విధేయత అనే అంధ విశ్వాస అంశాలతో మిళితమై భిన్న ప్రవృత్తిలో "బూరోక్రాట్ల" మేదో రూపంగా మిగులుతుది. వాస్తవికమైన విజ్ఞానం మతప్రాయంగా చూడబడి, భౌతిపరకమైన అంశాలే అతిగా గౌరవించబడి అత్యవసరమని భావించబడతాయి. ఈ సందర్భంలో రెండు అంశాలు పునరావృతం కావచ్చు.

మొదటిది ఉద్యోగి లేదా అధికారి తనంతట తానుగా పరాయీకరింపబడటం. రెండవది ఉన్నత పదవుల కెగబ్రాకే క్రమంలో మరింతగా దిగజారి తన ఆశయమే రాజ్య ఆశయంగా మారాలనుకోవడం. ఈ వ్యక్తిగతమైన 'వృత్తివాదం'లో హెగెల్ సూచించిన బహిర్గతమైన నియంత్రణ ఏర్పాట్లు ఏ రకంగానూ పనికిరావు. వ్యక్తిగత వృత్తి ఆకాంక్షలను అరికట్టలేవు. అందువల్ల "ఉద్యోగిస్వామ్యం ఒక వృత్తం. నిరంతరం తిరిగే ఈ గుండ్రని చక్రరూపం నుండి ఏ వ్యక్తి దాని ప్రభావం నుండి తప్పించుకోలేడు" అంటాడు మార్క్స్. ఉద్యోగిస్వామ్యంలో ఉండే సంచారాలు అన్నీ క్రమానుగతమైనవి. ప్రధానంగా విజ్ఞానపరంగా, క్రమానుగతంగా అవిభాజ్యమైనవి. ఉన్నతాధికారులు క్రిందిస్థాయి అధికారులను అర్థం చేసుకోవడం, ఉన్నతాధికారులపట్ల అమితమైన అవగాహన కల్గి ఉంటారనే అభిప్రాయం కల్గి ఉండునట్లుగా కనపడుతూ, వాస్తవానికి ఒకరికొకరు మోసగించుకొంటారు. ఇందులో అందరూ భాగస్వాములే అని మార్క్స్ పరస్పర సంబంధాల గురించి విశ్లేషిస్తాడు. ఈ రకమైన ధోరణులను అరికట్టడంకోసం చేపట్టే ఏ పరిష్కారం సఫలీకృతం అవదంటాడు మార్క్స్.

తాము విద్య నేర్చుకొనే క్రమంలోనే క్రమంగా పరాయీకరించబడ్డ 'విద్యావంతులు రాజ్యాంగ యంత్రాంగం పెట్టె ఎన్నో "పరీక్షల తాకిడికి" తట్టుకొని ఉద్యోగిస్వామ్యంలో చేరడానికి సిద్ధమౌతారు. ఈ రకమైన పరీక్షలను తట్టుకోనే వీరంతా సాధారణంగా మధ్య తరగతి వర్గంవారో, దిగజార్చబడిన రైతాంగ కుటుంబాలవారో అయి ఉండడంవల్ల తప్పనిసరై ఒప్పుకోవడం జరిగి ఉద్యోగిస్వామ్యాన్ని పటిష్టపరుస్తారు అని మార్క్స్ అంటాడు. ఫ్రాన్స్‌లో ఉన్న పరిస్థితిని మార్క్స్ ఉటంకిస్తూ, స్వాభావికంగా చిన్న చిన్న కమతాలు గల కుటుంబాలు ఉద్యోగిస్వామ్యానికి అతి శక్తివంతమైన, స్థిరమైన పునాదిని ఏర్పరుస్తాయి. ఏకరూప సంబంధాలను ప్రోత్సహించడం ద్వారా ఏకరూప చర్యలను చేపట్టడానికి సన్నాహాలు చేస్తుంది. అశేష ప్రజానీకానికి-రాజ్యం మధ్యలో రాచరిక మధ్యస్థ స్థాయిలను నిర్మూలిస్తుంది. అన్ని రంగాలలో అనివార్యంగా రాజ్యాంగ యంత్రాంగం ప్రత్యక్ష చర్యను ఆహ్వానిస్తుంది. ఇలా ఆహ్వానించడం ద్వారా రాజ్యం మధ్యలో ఉన్న మధ్యస్థ అధికార దశలను కూలదోస్తుంది. ఫలితంగా అపరిమితమైన జనసంఖ్య నిరుద్యోగంలో నెట్టివేయబడతారు. అటు గ్రామాల్లో వ్యవసాయానికి, ఇటు పట్టణాల్లో ఇతర వృత్తులకూ పనికిరాకుండా ఈ విపరీత పరిస్థితులు సృష్టించబడి రాజ్యాన్ని ఆశ్రయించే దశకు నెట్టివేయబడుతుంది.

బ్యూరోక్రాట్ల (అధికార్ల) నియామకాంలో విజ్ఞానం ప్రధానంగానే చూసే అంశాలు. ఇవి రాజ్యానికి కావల్సిన గ్యారంటీలు. ఎవరు సివిల్ సర్వీసులకు పనికి వస్తారో ఇవే నిర్దేశిస్తాయి. ప్రతి పౌరుడు సివిల్ సర్వెంటు అయ్యే అవకాశం పౌరసమాజానికి రాజ్యం మధ్య ఉండే ద్వితీయ దశ ఉనికిగా చెప్పవచ్చు. ఈ ఉనికి కూడా ద్వంద్వమైనదే. రాజ్య కార్యాలయానికి, వ్యక్తికి ఉండే సంబంధం పౌర సమాజ విజ్ఞానానికి, రాజ్యాంగ యంత్రానికి ఉన్న విజ్ఞానానికి మధ్య ఉండే నిష్పాక్షిక సంబంధం. ఈ రెండూ ఒక రకంగా విజ్ఞానాన్ని ఉద్యోగిస్వామ్యాన్ని అంతరీకరించడంగానే భావించవలసి ఉంటుంది. అనంతమైన "విజ్ఞానంలో" కలిసిపోయేక్రమానికి అధికారికంగా గుర్తించడం అన్నమాట.



BRAOU

## మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

1. మార్క్స్ అభిప్రాయంలో ఆధునిక రాజ్యాలలో కార్యనిర్వాహక వర్గ స్వభావం ఎలా ఉంటుంది?

2. మార్క్స్ అభిప్రాయంలో రాజ్యాంగ యంత్రాంగం ప్రధాన విధి ఏమిటి?

3. ఉద్యోగాల భర్తీ కోసం జరిగే నియామకాలపై మార్క్స్ అభిప్రాయం ఎట్టిది.

BRAOU

4. రాజ్యభావనలో కార్ల్ మార్క్స్ పొందుపరచిన అంశాలు ఎట్టివి?

## 24.5 రాజ్యం, ఉద్యోగిస్వామ్యం అంతరించే క్రమం

రాజ్యాంగ యంత్రాంగం-ఉద్యోగిస్వామ్యం మౌలిక, సామాజిక, ఆర్థిక నిర్మాణానికి, సామాజిక ఉపరితలంలో ఉన్న ఉపనిర్మాణాలు. రాజ్యం సహజమైన, స్వాభావికమైన సంస్థగా కానీ, సమాజపు

సంపూర్ణ ఆమోదం కల్గిఉన్నటువంటిది కానీ కాదు. ఇది సమాజం పురోగమిస్తున్న ఒకానొక ప్రత్యేకదశగా రూపొంది పురోగమన స్థాయి ఫలితంగా ఏర్పడినటువంటిది. ఈ ప్రత్యేక దశ కూడా సమాజం వర్గాలుగా ఏర్పడి వైరుధ్యాలు సంఘర్షించుకొనే క్రమంలో దోపిడి, అణచివేసే వర్గాల ప్రయోజనం కోసం లేదా ఆధిపత్య వర్గాల అవసరార్థమై రాజ్యం ఆవిర్భవించి, శ్రామిక జన జీవితంపై అణచివేత సాధనంగా మారుతున్న దశగా భావాంచాలి. అందువల్ల రాజ్యం సమాజం కంటే ఉన్నతమైనదిగా గానీ, అత్యున్నతమైన నైతిక భావనగా భావించడానికి వీలులేదు. రాజ్యం పుట్టుకతోనే వర్గపాలనను మరింతగా ద్విగుణీకృతం చేయడానికి ఉద్దేశించి కొనసాగేదే ఉద్యోగిస్వామ్యం. రాజ్యం, ఉద్యోగిస్వామ్యం పాలన చేసే క్రమం అంతా "నిర్బంధ పద్ధతుల" ద్వారా తమ పాలనను కొనసాగిస్తాయి. శ్రామిక వర్గ విప్లవానంతరం, శ్రామిక నియంతృత్వం ఏర్పడ్డ పిదప రాజ్యాంగ యంత్రాంగాన్ని "ఉద్యోగిస్వామ్యాన్ని" రద్దు చేస్తారు. మార్క్స్ భావించినట్లుగా సమాజం శ్రామికవర్గ నియంతృత్వ నిర్దేశనలో నడిపించబడుతున్నప్పుడు ఉద్యోగిస్వామ్యం అవసరమేరాదు. ఉన్న నిర్మాణాలస్థానే క్రమేపి క్రొత్త చైతన్యవంతమైన నిర్మాణాలు సృష్టించ్యం అవసరమేరాదు. ఉన్న పాలనా నిర్మాణాల రూపాలను, స్వభావాన్ని, క్రొత్తగా ఏర్పడ్డ సామాజిక పరిస్థితుల్లో అవి ఏరకంగా వ్యవహరించాలో మార్క్స్ తన గ్రంథమైన "ది సివిల్ వార్ ఇన్ ఫ్రాన్స్" (ఫ్రాన్స్‌లో అంతర్యుద్ధం) లో వివరించాడు. ఆ రకమైన పాలనా నిర్మాణాలు శ్రామికవర్గ నియంతృత్వ లక్ష్యాలను సాధించడంలో శ్రామిక వర్గానికి చేదోడు, వాదోడుగా ఎలా పనిచేస్తుందో స్పష్టీకరించిన మహా రచయిత, మేధావి, సామాజికవేత్త కార్ల్‌మార్క్స్.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4**

1. కార్ల్‌మార్క్స్ ప్రకారం ఉద్యోగిస్వామ్యం ఉనికి ఎలా అంతరిస్తుంది?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 24.6 సారాంశం

ఉద్యోగిస్వామ్యంపై మార్క్స్ భావాలు ఆధునిక రాజ్యంలో పాలన వ్యవస్థను సరిగ్గా అర్థంచేసుకోవడానికి ఉపకరిస్తుంది. ప్రారంభంలో ఉద్యోగిస్వామ్య పునాదిపైన వివరణాత్మకంగా భావాలను తెల్పిన తరువాతి దశలో ఒక విశాల దృక్పథంలో ఉద్యోగిస్వామ్యాన్ని, విస్తరిస్తున్న రాజ్య స్వభావాన్ని సిద్ధాంతీకరించాడు. సామాజిక పురోగమన క్రమంలో, వివిధ అభివృద్ధి దశలలో ఉద్యోగిస్వామ్య స్వభావానికి సంబంధించిన అంశాలను మార్క్స్ ప్రస్తావించాడు. అందువలన ఆధునిక రాజ్యాంగ యంత్రాంగంలో పాలన నిర్వర్తనను శాస్త్రీయంగా అర్థంచేసుకోవడానికి మార్క్స్ భావనలు (ఉద్యోగిస్వామ్యంపైన) ఎంతో ఉపయోగపడుతాయని భావించవచ్చు.

## 24.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

**అభ్యాసం 1**

1. ప్రజల సాధారణ ప్రయోజనాలను పరిరక్షించడానికి ఉద్యోగిస్వామ్యం అనుకున్న రీతిలో ప్రవర్తించాలంటే వారిపై నియంత్రణ చేయాలని, ఈ నియంత్రణ రెండు రకాలుగా ఉండాలని హెగెల్ అభిప్రాయం. అది అంతర్గత నియంత్రణ, బహిర్గత నియంత్రణ. అంతర్గత నియంత్రణ అంటే ఉద్యోగిస్వామ్యంలో క్రమానుగతంగా ఉండే అధికారం, ప్రవర్తన నియమావళిని

రూపొందించడం ద్వారా బహిర్గత నియంత్రణ రూపాలలో ప్రధానమైనవి రోజువచ్చే సాధారణ ఆజ్ఞలు, ప్రజానీకం పంపే సమస్యల దరఖాస్తులు, ఫిర్యాదులు మొదలైనవి.

**అభ్యాసం 2**

1. జవాబు కోసం 24.3 చూడండి.

**అభ్యాసం 3**

1. ప్రత్యేక వర్గ ప్రయోజనాలు సార్వజనీకరింపబడి కార్యనిర్వాహక అధికారంగా గుర్తించబడుతుందని మార్క్స్ అభిప్రాయం.
2. మార్క్స్ అభిప్రాయంలో రాజ్యాంగ యంత్రాంగం ప్రధాన విధి ప్రత్యేక వర్గాల ప్రయోజనాలను కాపాడుటయే.
3. ఉద్యోగుల నియామకం వల్ల వారు తోటి పౌర సమాజం నుండి వేరుచేయబడి ప్రత్యేక వర్గ ప్రయోజనాల పరిరక్షకులుగా మారుతారు. నియామక పరీక్షలన్నీ కేవలం విజ్ఞానాన్ని ఉద్యోగిస్వామీకరించడంతో మతాంతీకరణ చేయ్యడంలా ఉంటాయని ఇతని అభిప్రాయం.
4. మార్క్స్ ప్రకారం 'రాజ్య' భావనలో ఐదు ప్రధాన అంశాలు ఉంటాయి. అవి:
   (అ) ఆర్థిక ఆదిపత్యం గల వర్గాలు అల్ప సంఖ్యాకులైనప్పటికి అధిక సంఖ్యన శ్రామిక వర్గంపై రాజకీయాధిపత్యం కలిగి వుంటారు.
   (ఆ) రాజ్యం పరాధీనమైన సామాజిక శక్తిగా ఉంటుంది.
   (ఇ) సమాజం నుండి రాజ్యం వేరుపడి వుండదు. ప్రత్యేక వర్గ ప్రయోజనాల కోసం రాజ్యం ఏర్పరచబడి కొనసాగింపబడుతుంది.
   (ఈ) వైరుధ్యాలను పదును పడకుండా చేసి వాటిని మెత్తపరచటానికి ఒక క్రమాన్ని సృష్టించి, చట్టబద్ధంచేసి అణిచివేతను సహజమైన అంశంగా ఆమోదింప జేయటానికి రాజ్యం ఒక సాధనంగా ఉపయోగపడుతుంది.
   (ఉ) రాజ్యం తాత్కాలికమైనది.

B R A O U

**అభ్యాసం 4**

1. జవాబు కోసం 24.5 చూడండి.

## 24.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.**

1. ఉద్యోగిస్వామ్యంపై కార్ల్ మార్క్స్ భావాలను చర్చించండి.
2. కార్ల్ మార్క్స్ ప్రకారం ఉద్యోగిస్వామ్య లక్షణాలేమిటి.
3. హెగెల్ అధికార భావనను వివరించండి.
4. మార్క్స్ చెప్పిన పాలనా వ్యవస్థ ముఖ్య సూత్రాలను చర్చించండి.

**II. కింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.**

1. 'రాజ్యం అంతరించడం' అంటే నీ వేమని అర్థం చేసుకున్నావు?
2. రాజ్యం యొక్క మౌలిక సూత్రాలేమిటి.

## 24.9 సంప్రదింపు గ్రంథాలు


1. Mohit Bhattacharya : Public Administration, The World Press, Calcutta, 1981.
2. D. Ravindra Prasad, V.S. Prasad & P. Satyanarayana : Administrative Thinkers, Sterling Publishers, New Delhi, 1989.


రచయిత: కె. మురళీ మనోహర్

BRAOU

# భాగం-25 : ఉద్యోగిస్వామ్యం-సామాజిక మార్పు

## విషయక్రమం

25.0 లక్ష్యాలు
25.1 పరిచయం
25.2 సామాజిక మార్పు అంటే ఏమిటి?
25.3 సామాజిక మార్పు-కొన్ని సిద్ధాంతాలు
  25.3.1 పరిణామాత్మక సిద్ధాంతం
  25.3.2 సంస్కరణవాద సిద్ధాంతం
  25.3.3 విప్లవాత్మక సిద్ధాంతం
25.4 సామాజిక మార్పులో ఉద్యోగిస్వామం పాత్ర
  25.4.1 పెట్టుబడిదారీ సమాజంలో
  25.4.2 సామ్యవాద సమాజంలో
  25.4.3 నిరంకుశ, వలస పాలనలో
  25.4.4 అభివృద్ధి చెందుతున్న సమాజాలలో
25.5 సారాంశం
25.6 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు
25.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు
25.8 సంప్రదింపు గ్రంథాలు

## 25.0 లక్ష్యాలు

సామాజిక మార్పు సిద్ధాంతాలను, సామాజిక మార్పు తెచ్చే క్రమంలో వివిధ సమాజాలలో ఉద్యోగిస్వామ్యం నిర్వహించు పాత్రను విశదీకరించడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. ఈ భాగం చదివితే మీరు కింది అంశాలు వివరించగలుగుతారు.

- సామాజిక మార్పు అంటే ఏమిటి,
- సామాజిక మార్పుకు సంబంధించిన సిద్ధాంతాలు,
- వివిధ సమాజాలలో ఉద్యోగిస్వామ్యం నిర్వహించు పాత్ర.

## 25.1 పరిచయం

ఇరవయ్యవ శతాబ్దంలో సామాజిక మార్పుకు సంబంధించిన అధ్యయనం ఎంతో విశిష్టతను సంతరించుకుంది. సామాజిక పరిసరాలలో శీఘ్రగతిన సంభవిస్తున్న మార్పులను ప్రతిరోజు మనం గమనిస్తూనే ఉన్నాం. ఈ మార్పు అనేది మానవ మనుగడ, సాంఘిక జీవనానికి సంబంధించిన సహజక్రమం అని భావించబడింది. అయితే మార్పు అనేది సార్వజనీన దృగ్విషయమే అయిన దాని స్వభావం, పరిధి అనేది ఒక సమాజం నుండి మరొక సమాజానికి మారుతూ ఉంటుంది. ఇందుకు ఎన్నో వివరణలు కూడా ఉన్నాయి. సామాజిక శాస్త్రవేత్తలు దీనిని వివిధ దృక్కోణాల నుంచి పరిశీలిస్తారు. అందులో సామాజిక మార్పు అనే పదాన్ని అర్థం చేసుకోవడంలోనే ఎన్నో

BRAOU

వైరుధ్యాలున్నాయి. అందువల్ల సామాజిక మార్పును తెచ్చుటలో ఉద్యోగిస్వామ్యం యొక్క పాత్ర ఎట్టిది అనే అంశాలన్ని మనం ఈ భాగంలో తెలుసుకుంటాం.

## 25.2 సామాజిక మార్పు అంటే?

టి.యస్. మదన్ సామాజిక మార్పును నిర్వచించడంలో సామాజిక శాస్త్రవేత్తల మధ్య ఏకాభిప్రాయం లేదని భావిస్తాడు. కొంతమంది, సామాజిక సంబంధాలలో జనించే మార్పును సామాజిక మార్పుగా భావిస్తే, మరికొంతమంది సామాజిక మార్పును వస్తుమయ-వస్తుమయంకాని సాంస్కృతి రంగాలలో సంభవించునదిగాను, అలా సంభవించే మార్పునే సామాజిక మార్పుగానూ పరిగణిస్తారు.

రోజర్స్ ప్రకారం 'ఒక సామాజిక వ్యవస్థలోని నిర్మాణంలో కానీ, అది నిర్వర్తించే విధులలో కానీ సంభవించే పునర్ నిర్మితి జరిగే క్రమాన్ని సామాజిక మార్పుగా గుర్తిస్తారు.

ఒక నిర్దిష్టకాలంలో ఒకానొక సామాజిక దృగ్విషయానికి సంబంధించి ప్రస్ఫుటంగా కనిపించే ప్రక్రియను, క్రమాన్ని 'సామాజిక మార్పు' అనవచ్చునని కొందరి అభిప్రాయం. సామాజిక మార్పు సంస్కృతి రంగంలో కానీ, ప్రవర్తనా గమనంలో కాని ప్రతిబింబిస్తుందంటాడు మూర్. ఇంకా స్పష్టంగా వివరిస్తూ, సామాజిక నిర్మాణంలో సామాజిక చర్యా-ప్రతి చర్యా రూపాల్లో గుర్తించబడ్డ విధంగా మార్పుక్రమం జరిగి, ఆయా నిర్మాణంలోని ప్రతిఫలించిన సామాజిక మార్పు పర్యవసానాలు సామాజిక విలువల్లోనూ, కట్టుబాట్లలోనూ, నియమాలలోనూ కూడా గుర్తించతగ్గ స్థాయిలో ప్రభావాన్ని చూపెడ్తాయి. ఈ విధమైన సర్వ వ్యాపితమైన సామాజికంగా పురోగమించే స్వభావం కల్గివున్న ప్రభావ ఫలితమే సామాజిక మార్పుగా మూర్ చెబుతాడు. భౌగోళిక పరిసరాల్లో జరిగే మార్పువల్ల కానీ, సమూహాల్లో, ప్రజా బహుళ్యంలో, ప్రజా జీవన నిర్మాణంలో కానీ, విస్తృతలవల్ల సంభవించి ఒక క్రొత్త నిర్మాణాన్ని రూపకల్పన చేయడం జరిగి సామాజిక మార్పు అనివార్యమౌతుంది. దాదాపు ఇదే అర్థంలో గిన్స్‌బర్గ్ సామాజిక మార్పును నిర్వచించాడు. అతని ప్రకారం 'సామాజిక మార్పు అంటే మొత్తం సామాజిక నిర్మాణంలోని సంస్థల విలువలు, విశ్వాసాల ఉనికిలో పరివర్తన జరిగి వాటిని నూతన పరావర్తనదశగా పయనింప చేసుకోవడం' అని భావిస్తాడు.

మెక్ ఐవర్ క్లుప్తంగా "సామాజిక మార్పు అంటే సామాజిక సంబంధాల్లో జరిగే మార్పు అని చెబుతాడు. కార్ల్‌మార్క్స్ పైన చెప్పిన సామాజిక మార్పు సిద్ధాంతాలను, నిర్వచనాలను తిరస్కరించి" పరస్పర భిన్నమైన రెండు వర్గాల మధ్య (పీడక-పీడిత) అనివార్యంగా సంభవించే వైవిధ్యాల ఫలితమే" సామాజిక మార్పుగా నిర్వచిస్తాడు. అందువల్ల వివిధ రచయితలు 'సామాజిక మార్పు'ను నిర్వచించేటప్పుడు తమతమ వ్యక్తిగత దృక్కోణాలనుంచి పరిశీలించారని అర్థం చేసుకోవాలి. రామకృష్ణ ముఖర్జీ అనే రచయిత సామాజిక మార్పుకు సంబంధించిన విభిన్న భావాలను, పై నిర్వచనాలను కింది విధంగా క్రోడీకరించాడు. అవి:

- లూడెన్‌బర్గ్ తదితరులు సూచించిన విధంగా, సామాజిక దృగ్విషయానికి సంబంధించి రెండు భిన్నమైనకాలరీతుల్లోని తేడాల ఫలితంగా ఏర్పడే సామాజిక మార్పు సిద్ధాంతం.
- రోజర్ సూచించిన విధంగా సామాజిక మార్పు ఒక ప్రక్రియన? లేక ఒక ప్రక్రియల తుది ఫలితమా? ఒకేవిధమైన ప్రక్రియకు పరిమితమైందా? అనే క్రమ పరిణామ భావజాల సిద్ధాంతమా.
- సామాజిక మార్పు అనే అంశము అన్ని రంగాలకు సంబంధించి, సంస్కృతీపరమై నాగరికత స్వభావం కల్గినటువంటిదా? నాగరికత, సంస్కృతీ రంగాల్లో మార్పు సామాజిక మార్పుగా (మాక్ ఐవర్, పేజ్ భావించినట్లుగా) భావించవచ్చా? అట్లయినట్లయితే గిన్స్‌బర్గ్, ఫిర్త్, మరియు మూరే భావించినట్లుగా భిన్న సామాజిక రంగాలలో సవరించే మార్పు క్రమంలో ఇమిడి వుండే 'సహ సంబంధాన్ని' ఎట్లా అర్థం చేసుకోవాలనే యోచన కల్గిన 'భిన్న సామాజిక రంగాల మార్పు క్రమావళిని' ఏకకాలంలో చూసేటటువంటి సిద్ధాంతము.

- పై విధాలయిన భిన్న భావనలతో కూడిన సామాజిక మార్పును పరిశీలించడానికి ఉపయోగింపబడే ప్రధానంగా సామాజిక కొలబద్దలు ఏమిటి? సమీక్షాసారంలో ఎటువంటి అంశాలు ఉండాలన్నది ప్రధానంగా సామాజిక మార్పుకు కీలకమైన వాటిగా పరిగణించాలి. వీటిని దృష్టిలో ఉంచుకొన్నప్పుడు మాత్రమే సామాజిక మార్పులో సంలీనంగా ఉన్న సంక్లిష్టలు బోధపడ్తాయి. పై భావనలో ప్రధానంగా తన దృక్పథాన్ని 'సామాజిక వైరుధ్యాలను, వాటి పరిష్కారాన్ని, వైరుధ్యాలు సమసిపోవడం'పై కేంద్రీకరించేటటువంటి మార్క్సియన్ భావన ఇమడ్చబడలేదు. ఈ భావన ఒక ప్రధానమైన ఆలోచన ధారతో, నిర్దిష్టమైన సామాజిక అవగాహన కల్గిన ప్రాపంచిక దృక్పథంతో సామాజిక మార్పును నిర్వచిస్తుంది.

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1. సామాజిక మార్పు అంటే మీరు ఏమర్థం చేసుకున్నారు?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. కార్ల్‌మార్క్స్ ప్రకారం సామాజిక మార్పు అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 25.3 సామాజిక మార్పు-కొన్ని సిద్ధాంతాలు

సామాజిక మార్పుపై వివిధ సామాజిక శాస్త్రవేత్తలు వివిధాలైన సిద్ధాంతాలను ప్రతిపాదించారు. కొంతమంది ఏ ఒక్క అంశాన్ని ఆధారంగానో, మరి కొంత మంది కొన్ని అంశాలను దృష్టిలోకి తీసుకోవడం ద్వారానో, మరి కొంతమంది మొత్తం సమాజాన్ని తమ విశ్లేషణ అంశగా తీసుకోవడం ద్వారానో సామాజిక మార్పును వివరించే ప్రయత్నం చేశారు. ఇలాంటి శాస్త్రవేత్తలలో ప్రముఖంగా టార్గొట్, సేయింట్ సైమన్, కామ్టే, స్పెన్సర్, భకల్, లుభాక్, మోర్గాన్, డర్కీహామ్, వార్డ్, కార్ల్‌మార్క్స్, ఏంగెల్స్ మున్నగువారిని చెప్పవచ్చు.

పైరచయితలందరి సామాజిక మార్పు భావనలను సంక్షిప్తంగా మూడు రకాలుగా విభజించవచ్చు. (వీటిలో కూడా కొన్ని సాధారణ లక్షణాలను పరస్పరంగా కల్గి ఉండవచ్చు) అవి : 1. పరిణామవాద దృక్పథం, 2. సంస్కరణవాద దృక్పథం, 3. విప్లవాత్మక దృక్పథం.

### 25.3.1 పరిణామవాద దృక్పథం

'పరిణామక్రమంలో పురోగతి' అనే భావన మానవ సమాజ పరిణామ క్రమాన్ని విశ్లేషించిన ప్రముఖ జీవశాస్త్రవేత్త డార్విన్ తన 'సర్వైవల్ ఆఫ్ ఫిట్టెస్ట్' భావనద్వారా పరిణామ వాదాన్ని బహుళ ప్రాచుర్యంలో పెట్టినాడు. డార్విన్ అభిప్రాయాలకు అనుగుణ్యమైన వాటినే సామాజిక శాస్త్రవేత్తలైన కామ్టే, స్పెన్సర్, వార్డ్ తదితరులు కూడా సామాజిక మార్పుపై తమ భావాలను వెల్లడించినారు. వీరి ప్రకారం సామాజిక మార్పు అనేది అనివార్యము, అయితే ఇది మానవ సంకల్పితంగానైనా, అసంకల్పితంగానైనా ఒక క్రమపరిణామం చోటు చేసుకుంటూనే ఉంటుందని భావిస్తాడు. ఈ సామాజిక

BRAOU

మార్పు దృక్పథము రెండు ప్రధానాంశాల ఆధారంగా విమర్శించబడిందని చెప్పాలి. మొదటగా, సామాజిక మార్పు కార్యక్రమం యాదృచ్ఛికంగానూ, బహు రూపాలుగా పరివర్తనం చెందుతూ కొన్ని సాధారణ లక్షణాలను సంతరించుకుంటుందనే భావనకు లోనవ్వడం. రెండవది భిన్నమైన సమాజాల స్వభావాన్ని స్పష్టీకరించడంలోనూ, అవి పరావర్తనం చెందే క్రమంపైన సరియైన స్పష్టత లేకపోవడం వంటి కారణాలవల్ల పరిణామవాద దృక్పథం అసంపూర్ణంగా మిగిలిపోయిందని చెప్పాలి.

## 25.3.2 సంస్కరణవాద దృక్పథం

ఈ దృక్పథం కూడా ప్రధానంగా పాశ్చాత్య సిద్ధాంతకారులచే ప్రతిపాదించబడినటువంటిదే. దీని ప్రకారం సామాజిక మార్పు అవసరాలకు (సామాజిక) తగ్గట్టుగా ప్రేరేపించబడి, నిర్దేశించబడాలి. సామాజిక మార్పు అనివార్యమే అయినా సామాజిక అవసరాలకు అనుగుణంగా మాత్రమే మార్చబడాలి. ఈ విధమైన సామాజిక మార్పు నిమిత్తమై సామాజిక నిర్మాణంలో కొన్ని 'సంస్కరణలు' ప్రవేశపెట్టడం అవసరం అని కూడా ఈ దృక్పథం విశ్వసిస్తుంది. అట్లాగే సామాజిక మార్పు స్థాయి అనేది సమాజంలో వుండే వ్యక్తుల "అనుకూల స్వభావం" పైనా ఆధారపడి ఉంటుందని కూడా భావిస్తుంది. ఈ దృక్పథం, విప్లవాత్మకమైన దృక్పథాన్ని తిరస్కరిస్తుంది. విప్లవాత్మకమైన దృక్పథం ప్రస్తుత యధాతధ స్థితిని చిన్నాభిన్నం చేస్తుందని సంస్కరణవాద దృక్పథం భావిస్తుంది. సామాజిక సుస్థిరత ఈ దృక్పథంలోని కేంద్ర బింధువు కాబట్టి సామాజిక వ్యవస్థలో మార్పులు కేవలం కొంతమోస్తారులోనే ప్రవేశపెట్టాలని, సంస్కరణలు అంచెలంచెలుగా ప్రవేశపెట్టాలనీ, అదికూడా సామాజిక ఉపరితలంలో ప్రవేశపెట్టడం ఆమోదయోగ్యమైనటువంటిదని దృక్పథం నమ్ముతుంది. ఏ విధమైన మార్పు "మౌలికమైన పునాది" నిర్మాణంలో ప్రభావాన్ని చూపెట్టదు. ఈ దృక్పథం ప్రధానంగా మార్పు ఎప్పుడు సాధ్యమౌతుంది? ఎట్లావీలవుతుంది? ఎవరిద్వారా సాధించబడుతుంది? అనే ప్రశ్నలకు సమాధానాలు పొందుపరచడంలో నూతన ప్రాపంచిక దృక్పథాన్ని ఏర్పరచడంలోనూ విఫలమైనదనే భావన, విమర్శకూడా బలీయంగా ఉంది.

## 25.3.3 విప్లవాత్మక దృక్పథం

ఈ దృక్పథం కార్ల్‌మార్క్స్ అతని సహచయితల చేత ప్రతిపాదించబడింది. ఈ రకమైన మార్పు దృక్పథం 'గతి తార్కిక భౌతికవాద' నేపథ్యంలో నుంచి ప్రతిపాధించబడింది. వీరి ప్రకారం, సామాజిక నిర్మాణం యావత్తు ప్రధానంగా ఆర్థిక పునాది కలిగినట్టిదిగా వుంది. ఈ ఆర్థిక నిర్మాణాత్మక మార్పులకు అనుగుణంగానే సామాజిక మార్పులు సంభవిస్తాయనే భావన ఈ దృక్పథంలో బలీయంగా వుంటుంది. అట్లాగే సామాజిక మానవ సాంకేతిక పురోగమన స్థాయి ఆయా ఉత్పత్తి విధానాలను నిర్ణయిస్తుంది. అట్లా నిర్ణయించడమేగాక దానికి తగ్గట్టుగానే 'ఉత్పత్తి సంబంధాలను' తన ఆర్థిక వ్యవస్థలోని విభిన్న రంగాల్లో ప్రవేశపెడ్తుంది. ఈ రకమైన సంబంధాల రూపమే ఆయా ప్రత్యేక సామాజిక రూపంగా పిలువబడ్తుంది. మార్క్స్ చెపుతూ ఈ ఉత్పత్తి సంబంధాల రూపమే ఒక ఖచ్చితమైన ఆర్థిక నిర్మాణాన్ని ఏర్పరచి దాని ఆధారంగా మౌలిక పునాదిగా వుంటారు. ఒక నిర్దిష్టమైన రాజకీయ, న్యాయ వ్యవస్థలతో కూడిన 'ఉపరితలాన్ని' సృష్టిస్తుంది. ఈ ఉపరితల ప్రభావాలే మౌలిక పునాదిలో ఉన్న సంపర్కం వల్లకానీ, లేదా దానిద్వారా కల్గిన అన్యోన్య చర్య ఫలితంగా ఒక ప్రస్ఫుటమైన ప్రజా చైతన్య స్థాయి కూడా ఏర్పడుతుంది. మానవుడి సాంస్కృతిక జీవితం, బౌద్ధిక శక్తి సామర్థ్యాలు, అధ్యాత్మిక భావన, జీవితం, అతని తత్త్వం, అవసరాలు ఇత్యాదివన్నీ కూడా ఆయా నిర్దిష్ట ఆర్థిక నిర్మాణ ప్రతిఫలాలేనని మార్క్స్ తెలుపుతాడు.

భౌతిక ఉత్పత్తి శక్తులతో స్వభావికంగానే దాగి వున్న సహజ వైరుధ్యం పట్ల ఆర్థిక కారకాల మధ్య ఆర్థిక సంబంధాల మధ్య, తీవ్ర స్పర్థ ఏర్పడుతుంది. ఉత్పత్తి శక్తుల డిమాండ్ల అవసరం ఫలితంగానే ఏర్పడే ఆర్థిక శక్తుల పరావర్తనము వల్ల సామాజిక ఉపరితలం కూడా క్రొత్త ఆర్థిక సంబంధాల ఏర్పాటుకు దారితీయడం జరుగుతుంది. కేవలం సామాజక ఉపరితలంలో ఏర్పడిన మార్పు ఫలితంగా మౌలిక ఆర్థిక సామాజిక క్రమంలో సావధానంగా ఏర్పడే ఆర్థిక డిమాండ్ పుట్టుకను గుర్తించదు. ఎందుకంటే ఈ సామాజిక ఆర్థిక క్రమము తనకంటూ కొన్ని ప్రయోజనాలను, వర్గస్వభావాన్ని (తొందరగా వదిలింపబడలేని) సంతరించుకుంటుంది. ఈ వర్గ స్వభావం దోపిడి పరమైనది కనుక,

ఈ సామాజిక, ఆర్థిక చట్రంచే వేసారి పోయినవారు చైతన్యవంతులైన పిమ్మట దానిని కూలద్రోస్తారు. ఫలితంగా విప్లవం రూపుదాల్చి ప్రతి దశలోనూ సమాజాన్ని పునర్ నిర్మించడం జరుగుతుంది. తమను తాము విముక్తి చేసుకోవడానికై విజృంభిస్తున్న శ్రామిక వర్గాల సైద్ధాంతిక పునాదిని, ప్రాపంచిక దృక్పథాన్ని ఆధిపత్య వర్గాలు వ్యతిరేకిస్తాయి. వర్గ సంఘర్షణ అనివార్యమైన వర్గ పోరాటాలు బద్ధలవుతాయి. అందువల్ల "ప్రతి సమాజాల సామాజిక మార్పు యొక్క సారాంశం యావత్తు ప్రజల జీవన్మరణ సంఘర్షణకు పునాదైన వర్గ పోరాటాల చరిత్రే" నని ఈ దృక్పథం భావిస్తుంది.

పై విధంగా ప్రతి దృక్పథం తనకున్న 'భావజాల నేపథ్యంలో' సామాజిక మార్పును నిర్వచించడానికి ప్రయత్నించి, దానికి అనుగుణంగానే ఆయా పరిష్కార మార్గాలను సూచించాయి. విప్లవాత్మక దృక్పథం 'విప్లవాత్మక మార్పు' పై ఆధారపడితే, సంస్కరణవాద దృక్పథం స్వచ్ఛంద సేవాసంస్థల, ఉద్యోగి స్వామ్యం ద్వారా ప్రవేశపెట్టబడే సంస్కరణలమీద ఆధారపడుతుంది. ఈ దృక్పథంలో సూచించబడిన 'అభివృద్ధి వ్యూహాలన్నీ' కూడా ఇటీవలకాలంలో పాశ్చాత్య దేశాల సైద్ధాంతికులు ప్రతిపాదించినట్టివి. వీరు ఉద్యోగిస్వామ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి 'మార్పు-ప్రతినిధి స్వభావం దానికి అప్పగించినారు. అంతేగాక ఉద్యోగిస్వామ్య పునర్నిర్మాణంవల్ల మూడవ ప్రపంచదేశాలు సాపేక్షికంగా అధిక ప్రాధాన్యతను పొందుతాయి అనే భావన వీరిలో ప్రబలమైన రీతిలో ఉంది.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2

1. పరిణామాత్మక, సంస్కరణవాద సిద్ధాంతాలకు మధ్యగల భేదం ఏమిటి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

2. సంస్కరణవాద, విప్లవాత్మక సిద్ధాందాలకు మధ్యగల భేదం ఏమిటి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

3. విప్లవాత్మక సిద్ధాంతం ప్రకారం మార్పు సాధించడం అనేది క్రింది వాటిలో ఎవరి ద్వారా సాధ్యపడుతుందని భావిస్తుంది.

(అ) ప్రజలు

(ఆ) ఉద్యోగిస్వామ్యం

(ఇ) స్వచ్ఛంద సంస్థలు

## 25.4 సామాజిక మార్పులో ఉద్యోగిస్వామ్యం పాత్ర

వర్ధమాన దేశాలలో ప్రగతిసాధనకై ఏర్పరచబడిన అనేక కార్యక్రమాల అమలులో ఉద్యోగిస్వామ్యం కీలకమైన పాత్ర వహిస్తుంది. అంతేగాక పురోగతిని, మార్పును సాధించే భావనతో మార్పు ప్రతినిధి స్వభావం కల్గి, అర్హతగల వారిని ఉద్యోగిస్వామ్య స్థానాల్లో ఎంపిక చెయ్యాలనే తలంపు నానాటికి బలీయమైనది. రెండవ ప్రపంచ యుద్ధానంతరము, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలు



BRAOU

విముక్తి పొందిన తరువాత సంప్రదాయ ఉద్యోగిస్వామ్యం పరిధి దాటి క్రొత్తగా ఎదురయ్యే సామాజిక సవాళ్ళను ఎదుర్కోవడంలో విఫలమైంది. అందువల్ల పాలనా వ్యవస్థల ఇటీవల ప్రధాన ప్రవృత్తి సమాజంలో నూతనత్వాన్ని, మార్పును అన్వేషించగల్గి కార్యక్రమాలను అమలుపరచడం ప్రధానమైన ధోరణిగా పరిణమించింది. యఫ్.డబ్ల్యు.రిగ్స్, మిల్టన్ జె. ఈస్మన్ రాల్ఫ్ బ్రెబోటి, అల్ఫ్రెడ్ డైమాంట్, ఫెర్రిల్ హెడి, కైత్ హెండర్సన్స్ మున్నగువారు వర్ధమాన దేశాలలో మారుతున్న ఉద్యోగిస్వామ్య పాత్రను వివరంగా చర్చించారు. అందువల్ల వివిధ సామాజిక, ఆర్థిక నేపధ్యాలలో మార్పు ప్రక్రియకు దోహదకారిగా ఉండడములో పాలనా వ్యవస్థ పాత్రను అర్థం చేసుకోవడంవల్ల మన అవగాహన సంపన్నమౌతుంది.

### 25.4.1 పెట్టుబడిదారీ సమాజంలో

పెట్టుబడిదారి వ్యవస్థలో రాజ్యం, ఉద్యోగిస్వామ్యం పాత్ర పరిమితమై ఈ వ్యవస్థలలోని 'స్వేచ్ఛ విఫణి' సాధారణంగా ప్రజలకు అవసరమయ్యే సేవలను అందిస్తుంది. అత్యధికంగా పురోగమి చెందిన సాంకేతిక పరిజ్ఞానంవల్ల ఈ సమాజంలోని వ్యక్తి ఆధునిక సమాజపు అవసరాలను అర్థంచేసుకోవడం ద్వారా సులభంగా ఒక అవగాహనకు వస్తాడు. ఈ వ్యవస్థలో ఉద్యోగిస్వామ్య ప్రధాన ఆశయం 'సామాజిక స్థిరత్వాన్ని, యధాతథ స్థితిని కాపాడడమే ప్రధానమై కేవలం కొన్ని పరిమితమైన కార్యకలాపాలను మాత్రమే నిర్వర్తించడానికి పూనుకుంటుంది. అంతేగాక పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణాలను చిన్నా భిన్నమయ్యే పరిస్థితిలో దానిని కాపాడడానికి ఒక్కొక్కసారి ఉద్యోగిస్వామ్యం ప్రతికూలమైన పాత్రను కూడా పోషిస్తుంది.

### 25.4.2 సామ్యవాద సమాజంలో

అదే విధంగా సామ్యవాద రాజ్యాల్లో కూడా ఉద్యోగిస్వామ్యం పాత్ర చాలా వరకు పరిమితమై, పార్టీ, ప్రజాసంస్థలు, ట్రేడ్ యూనియన్లలో ఉండే ప్రజాభీష్టానికి అనుకూలంగా వాటి నిర్దేశాన్ని అనుసరించే స్వభావాన్ని ఉద్యోగిస్వామ్యం కలిగి ఉంటుంది. ఈ సమాజంలో ప్రధానంగా ఉద్యోగిస్వామ్యం అంటే సామాజిక మార్పుకు ప్రతికూలమైనదిగా భావించడం జరుగుతుంది. కాబట్టి క్రమేపి ఉద్యోగిస్వామ్య పాత్రను తగ్గించడమే సమంజసమైన లక్షణంగా కనపడ్తుంది. ఈ సమాజంలో పై చర్యను బట్టి గమనించదగ్గ విషయమేమిటంటే, అటు పెట్టుబడిదారీ సమాజంలోనూ, ఇటు సామ్యవాద సమాజంలోను ఉద్యోగిస్వామ్యం పాత్ర పరిమతమైనదిగానే ఉంటుంది.

### 25.4.3 నిరంకుశ, వలస పాలనలో

నియంతృత్వ, వలసవాద రాజ్యాలలో రాజ్యంగ, ఉద్యోగిస్వామ్యం పాత్ర మిగతా వాటన్నిటికన్నా భిన్నంగా ఉంటుంది. ప్రధానంగా ఉద్యోగిస్వామ్య స్వాభావం ఇక్కడ ప్రతికూలంగా ఉంటుంది. సామాజిక మార్పుకై శ్రమించే, పోరాడే ప్రజలపైన మితిమీరిన దౌర్జన్యాలను కొనసాగించడానికి కూడా ఉద్యోగిస్వామ్యం వెనుకాడదు. తాను సామాజిక మార్పుకు సహకరించకపోగా, ప్రజలను సామాజిక మార్పును తీసుకురావడానికి అనుమతించదు. పాలక వర్గాల ప్రయోజనాలను భంగపర్చేవిగా ఉన్నటువంటి దోపిడి వర్గ స్వభావాన్ని అలవర్చుకొన్న రాజ్యాంగ యంత్రాన్ని కూలదోయడంలో భూమికంగా ఉండే సామాజిక మార్పును ఈ ఉద్యోగిస్వామ్యం సమ్మతించక ఇంగా వ్యతిరేక స్వభావాన్ని కలిగి వుంటుంది.

### 25.4.4 అభివృద్ధి చెందుతున్న సమాజాలలో

వర్ధమాన దేశాల్లో ఉద్యోగిస్వామ్యము సామాజిక మార్పు కొరకు, ప్రగతికొరకు అనుకూల స్వభావమైన పాత్రను పోషించవలసి వుంటుంది. ఈ దేశాలలో గత రెండు దశాబ్దాలలో ఉద్యోగిస్వామ్యం విపరీతంగా పెరుగుతూ వచ్చింది. అనేకానేక సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రధానంగా ఉద్యోగిస్వామ్య భుజస్కంధాలపైన మోపడంవల్ల ఉద్యోగిస్వామ్య పాత్ర బాధ్యతాయుతమైనదిగా మారింది. అంతేగాక ఈ రాజ్యాల్లో ఉత్పత్తుల పంపిణీలో ప్రభుత్వాలు ప్రధానమైన భాగాన్ని అధీనం చేసుకోవడం వల్ల

జాతీయకరణ వంటి ప్రక్రియలవల్ల ఉద్యోగిస్వామ్యం పాత్ర నానాటికి అధికంకావడం ప్రారంభిం చింది. అట్లాగే విధాన రూపకల్పన ప్రక్రియల్లో కూడా ఈ రాజ్యాల్లో ఉద్యోగిస్వామ్య ప్రాధాన్యతవల్ల దీనియొక్క నిర్వర్తనమీదనే ఈ సమాజాల మార్పు ఆధారపడి ఉంటుందని చెప్పాలి. కానీ ఈ నిర్వర్తనానుభవం' చాలాసార్లు నిరుత్సాహంగానూ, ప్రతికూలంగానూ ఉన్నట్లే చెప్పాలి.

అధికారంలో ఉన్నవర్గం మార్పులు ప్రవేశ పెట్టడానికి సుముఖంగా ఉన్నట్లే కనిపించి అవి కేవలం నామ మాత్రమైనవిగా ఉండేటట్లుచేసి, మార్పును సాధించడంలో సరియైన స్వేచ్ఛను ఉద్యోగిస్వామ్యా నికి ఇవ్వరు. అవసరమైతే అనేక అంతరాలు కల్పిస్తారు. ఈ క్రమంలో సామాజిక మార్పు క్రమంపైన అనేకానేం ఆంక్షలను విధించడమేగాక అవసరమైతే నిరోధాలు విధించేటట్లుగా వీలు కల్పించబడుతుంది. ఈ సందర్భంగా కె. శేషాద్రి అనే రచయిత అభిప్రాయంలో, "అసంఖ్యాకమైన జీత భత్యాలను తీసుకొనే పాలనా యంత్రాంగాన్ని, వారు నిర్వర్తించే విభిన్నమైన విధులతో పాటుగా, వారిని ఎలా నియంత్రించాలి, వారి నైతికవిలువలు, దిగజారకుండా చూడటమెట్లా, 'రాజకీయాల నుంచి' వారిని 'దూరంగా' ఉంచడమెట్లా, అన్నదే పాలక వర్గాల ప్రధానమైన 'దుగ్ధగా' ఉంటుంది. రాజకీయ ఉదాసీనత ప్రాపంచిక దృక్పథం లోపించడం, సామ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థలమధ్య పొంతన, వక్రచైతన్య రూపాలైన వాటిని ప్రోత్సహించి మతపర విశ్వాసాలను అత్యధికంగా అంతర్లీనంగా మద్దతు నివ్వడం. విద్వేషం, ప్రాంతీయ దురభిమానాలు, లంచాలు, పరాధీనత, గూఢచారి కార్యకలాపాలు, అసందర్భచట్ట వివేచనలు. అస్థిరత, బహిరంగానే ఉద్యోగిసామ్య వ్యవహారాల్లో జోక్యం ఇత్యాది వన్నీ పాలనా యంత్రాంగం పుణికి పుచ్చుకొన్న నిరంతరానుగతమైన అవలక్షణాలు" అంటాడు. అందువల్ల సామాజిక, ఆర్థిక సంబంధాలను ప్రభావితం చేసే ఏ చర్యనైనా అడ్డుకోవడానికి అటు అంతర్గతంగానూ, ఇటు బహిరంగానూ వత్తిడులు ఉద్యోగిస్వామ్యంపై అధికం చేయబడతాయి.

ఈ సమాజాల్లో ప్రవచించబడిన లక్ష్యం సామాజిక మార్పును సాధించడమే అయినా ఆచర ణలోని సామాజిక సంబంధాలు దానిని సాధించడానికి దోహదం చెయ్యవు. సాధారణార్థంలో, ఉద్యోగిస్వామ్యం "రాజకీయాధిపత్యం" ప్రబలంగా ఉన్న చోట దానికి అధీనమవుతూ, లేదా సంపన్న వర్గాల ప్రయోజనాల పరాధీనమై, కొన్ని సార్లు సామ్రాజ్యవాదానికి పనికి వచ్చే ప్రతినిధిగానూ పనిచేస్తుంది. వలసపాలనలో రూపొందించబడిన ఈ పాలనా వ్యవస్థలు విముక్తి సాధించిన పిమ్మటకూడా గుణాత్మకమైన మార్పుకు లోనుకాలేదని భావించాలి. ప్రజాసేవల రక్షణార్థం, సౌలభ్యం కొరకు ఏర్పరచబడినవేనన్న అభిప్రాయం ఉన్నప్పటికీనీ, వాస్తవంలో వ్యతిరేక ప్రవర్తనావళి, పరిమిత ధోరణి ప్రస్ఫుటంగా ఉద్యోగిసామ్యంలో కనబడుతుంది. ఈ రోజుల్లోని ఉద్యోగిస్వామ్యం కూడా ప్రజాపరంగా సంఖ్యను అనుసరించి భిన్న వర్గాలకు ప్రాతినిధ్యం వహించదు. కేవలం అత్యధిక సంపన్న, అగ్రవర్గాల, నగరాధిపత్య, అక్షరాస్య వర్గమే ఉద్యోగిస్వామంలో ఆధిపత్యం వహించి "పాక్షిక ప్రాతినిధ్యాన్ని" వహిస్తూ ఉంటుంది. ఉద్యోగిసామ్యంలోని వివిధ నియామకాల్లో జరిగే భర్తీవిధానం కూడా పై వర్గాలకు అనుకూలంగా వుంటూ, జ్ఞాపకశక్తి, భాషా, ఉచ్ఛారణ, అధికార సంబంధాల ఆధారమై, సామాజిక బాధ్యతను స్వీకరించే వ్యక్తిత్వ లక్షణాలను పరిగణనలోకి తీసికొనేవిగా ఉండదు. ఫలితంగా ఆయా సామాజిక నేపథ్యాలనుంచి పుణికి పుచ్చుకొన్న స్వభావానికీ అనుగుణంగానే "ప్రజాసేవలపట్ల" అనాసక్తతనే చూపిస్తూ మరొక రకంగా రానున్న సామాజిక మార్పుకు అడ్డుగోడగా నిలుస్తుంది.

అటు సహేతుక విలువలను పొందివుండక, ఇటు ప్రజాసేవలను నిర్వహించే "సామాజిక నిబద్ధతను" కల్గి ఉండక పాలనా యంత్రాంగం బహుళ జాతీయ, బహుసూత్ర స్వభావాన్ని కల్గిఉంటుంది. ఆధునిక సంప్రదాయరీతులు వారి ప్రవర్తనా శైలిలో ప్రతిఫలింబిస్తూ స్వప్రయోజన మూలకమై నడుస్తూ ఉంటుంది. పాలనా విధులను నిర్వర్తించడంలో, వివిధ పదవుల్లో జరిగే నియామకాల్లో కుటుంబ సంక్షేమం ప్రధాన పాత్ర వహించి అవినీతి, బంధుప్రీతి, లంచగొండితనం బహుళ వ్యాప్తిలో ఉంటాయి. ఫలితంగా ఈ అధికారులు సామాజిక మార్పుకన్న వ్యక్తిగత జీవన సౌఖ్యానికి ఎక్కువగా ప్రాధాన్యత నిస్తారు. సంకుచిత తత్త్వము, విశాల భావాలు ఉండక నయావంచనత్వం వారి ప్రవర్తనను నియంత్రించే రకాలుగా మిగులుతాయి. పై పరిస్థితుల్లో ఆయా లక్షణాలు కల్గివున్న ఉద్యోగిస్వామ్యం సహజంగానే తన స్వభావానికి అనుగుణ్యమైన పాత్రనే పోషిస్తుంది.

BRAOU

పై అవలక్షణాలతోపాటుగా, ఉద్యోగిస్వామ్యం ఏ రకమైన మౌలికమైన విప్లవాత్మక మార్పును ఆహ్వానించదు. తమ స్వప్రయోజనాలు, అదనపు సౌకర్యాలు, ప్రాచుర్యంలో ఉన్న తమ అధికార హోదా తగ్గించబడుతుందన్న సందేహానికి, భయానికి లోనవుతారు. ఇట్లాంటి సందర్భాల్లో మార్పు కొరకు చేస్తున్న ఉద్యమాలను వ్యతిరేకిస్తారు. రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామికంగా ఉండటం తన లక్ష్యంగా ప్రకటించినా విపరీతమైన అధికార డాబును ప్రదర్శిస్తారు. అయితే ఉద్యోగిస్వామ్యంలో ఉండే అధికారులు కొంతమంది ఈ లక్షణాల నుండి, ప్రభావాలనుండి మినహాయించబడే వారు కూడా ఉంటారు. ఈ రకమైన అధికారులు చిత్తశుద్దిగా తమ విద్యుక్త విధినిర్వహణను కొనసాగించినా అనతికాలంలోనే ఈ వ్యవస్థనే సృష్టించబడిన భ్రమలనుండి తేరుకొని వాస్తవాన్ని తెలుసుకొంటారు. చాలావరకు అట్లా తెలుసుకొన్నవారు తిరిగి ఆ పాలనా వ్యవస్థలోనే సర్దుబాటు చేసుకొంటారు. అతి కొద్దిమంది తాము కొనసాగలేక నిస్పృహతో పదవుల్ని త్యజిస్తారు. ఈలాంటి సందర్భాలు మూడవ ప్రపంచ దేశాలలో అన్నింటా అక్కడక్కడకొన్ని దృష్టాంతాలుగా కనబడ్తాయి. అందువల్ల ఉద్యోగిస్వామ్యం సామాజిక మార్పును సాధించే సాధనంకన్నా, సామాజిక మార్పుకు అవాంతరంగా మిగిలిన సంఘటనలే ఎక్కువగా ఉంటాయని ఇటీవల కాలంలోని ఈ దేశాల సామాజిక వాస్తవం చెపుతున్నది.

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3

ఖాళీలను పూరించండి

1. పెట్టుబడిదారి సమాజంలో ఉద్యోగిస్వామ్యం నిర్వహించు పాత్ర ...................... ఉంటుంది.

   అ) పరిమితంగా

   ఆ) అపరిమితంగా

2. సామ్యవాద దేశాలలో ఉద్యోగిస్వామ్యం పాత్ర........................ ఉంటుంది.

   అ) పరిమితంగా

   ఆ) అపరిమితంగా

3. అభివృద్ధి చెందుతున్న దేశాలలో సామాజిక మార్పు అనేది చాలా మేరకు ఉద్యోగిస్వామ్యం పనితనంపైనే ఎందువల్ల ఆధారపడి ఉంటుంది?

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

4. ప్రజలకు సేవ చేయడంలో ఉద్యోగిస్వామ్యం ఎక్కువ శ్రద్ధతీసుకోదని ఎందువల్ల భావించబడుతుంది.

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................

   ..........................................................................................



BRAOU

## 25.5 సారాంశం

స్వభావరీత్యా, స్థాయిరీత్యా వేగంగానో, నెమ్మదిగానో ఉన్న అన్ని సమాజాల్లో సామాజిక మార్పు అనేది అనివార్యమైన లక్షణం. కానీ 18వ శతాబ్ది ప్రారంభం నుండి ఈ సామాజిక మార్పు గమనం వేగస్థాయి అందుకుందనే భావించాలి. దీనికి రెండుప్రధాన కారణాలను సూచించవచ్చు. మొదటిది అత్యంత గణనీయమైన స్థాయిలో వృద్ధిచెందిన శాస్త్రీయ సాంకేతిక పురోగతి. రెండవది వస్తుమయ సంస్కృతిని ప్రజలు సులభశైలిలోనే అస్వాదించగల్గడం. సాంకేతిక ప్రగతి మానవుడి శ్రమను, సమయాన్ని పని మూల్యాన్ని తగ్గించి జీవితాన్ని ఫలప్రదం చేయడానికి ఉపక్రమిస్తుంది. యాంత్రికమైన మార్పులేకాక, మానవుడి బుద్ధివికాసం వల్ల, సామర్థ్యంవల్ల ప్రవేశపెట్టబడిని సాంకేతిక పరిజ్ఞాన మార్పులు సమస్త సామాజిక విలువల్లో, సగటు మానవ జీవన వయస్సులో, గుణాత్మకమైన మార్పుకు దోహద పడ్తాయి. అందువల్ల సామాజిక మార్పు అనేది ఒక నిర్దిష్ట సమాజంలోని ప్రజలు చేపట్టే సంకల్పిత చర్యల పర్యావసానంగా ఏర్పడేటటువంటిది".

కొంతమంది దృష్టిలో ఉద్యోగిస్వామ్యం సమాజంలో సానుకూల మార్పులు తేవడానికి ఉపకరించే సాధనం. కాని అనుభవంవల్ల తేలేదేమంటే ఉద్యోగిస్వామ్యం ఎన్నో నిర్మాణాత్మకమైన పరిమితు లను ఎదుర్కోవడం వల్ల సామాజిక మార్పు తేవడంలో తనవంతు పాత్రను సరియైన విధంగా నిర్వహించడంలేదు.

## 25.6 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

**అభ్యాసం 1**

1. సామాజిక మార్పు అంటే ఏమిటనే విషయంలో వివిధ రచయితలు వివిధ రకాలుగా నిర్వ చించారు. సామాజిక మార్పు అంటే "సామాజిక సంబంధాలలో మార్పుగా, సామాజిక వ్యవస్థ నిర్మాణం, విధులలో కలిగే మార్పు ప్రక్రియగా, అంతకు ముందున్న జీవన విధానంలో మార్పుగా" పేర్కొనడం జరుగుతుంది.

2. కార్ల్ మార్క్స్ ప్రకారం సామాజిక మార్పు అంటే పీడించేవర్గం, పీడింపబడే వర్గమనే పరస్పర భిన్నమైన రెండు వర్గాల మధ్య అనివార్యంగా సంభవించే వైవిధ్యాల ఫలితామే సామాజిక మార్పు.

**అభ్యాసం 2**

1. సామాజిక మార్పు అనివార్యమే అయిన అవసరాలకు తగ్గట్టుగా ప్రేరేపించబడి, నిర్దేశించ బడాలని, సంస్కరణవాద దృక్పథం నమ్ముతుంది. ఈ విధమైన సామాజిక మార్పు కోసం కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టబడుతాయి. అయితే ఈ రకమైన సామాజిక మార్పు వ్యక్తుల అనుకూల స్వభావంపై ఆధారపడుతుందని ఈ దృక్పథం నమ్ముతుంది. ఇది విప్లవాల ద్వారా సాధించే మార్పును వ్యతిరేకిస్తుంది. ఇందులో మార్పు చాలా మేరకు స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగిస్వామ్య వ్యవస్థల ద్వారా సాధించబడుతుంది. విప్లవాత్మక దృక్పథం ద్వారా మార్పు తేవాలని భావించే సైద్ధాంతికులు సామాజిక మార్పు క్రమంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని భావిస్తారు. ఇది ముఖ్యంగా కార్ల్ మార్క్స్ భావాలపై ఆధారపడి వర్గ పోరాట స్వభావం కలిగి ఉంటుంది.

3. అ) ప్రజలు

**అభ్యాసం 3**

1. పరిమితంగా ఉంటుంది.
2. పరిమితంగా ఉంటుంది.



BRAOU

3. ఈ దేశాలలో సంక్షేమ కార్యక్రమాల అమలు బాధ్యతను ఉద్యోగిస్వామ్యానికి అప్పగించబడటం, ఆర్థిక కార్యక్రమాలలో ప్రభుత్వజోక్యం విస్తృతంగా ఉండటం, విధాన నిర్ణయంలో కూడా ఉద్యోగిస్వామ్యం నిర్వహించే పాత్ర అధికంగా ఉండటం మూలంగా అభివృద్ధి చెందుతున్న సమాజాలలో మార్పు క్రమంలో ఉద్యోగిస్వామ్యం పాత్ర ఎక్కువగా ఉంది.

4. ఉద్యోగిస్వామ్యం ఉదాసీన వైఖరి, ఆశ్రిత పక్షపాతం కలిగివుండి చిత్తశుద్ధిలోపించడం, అవినీతి, లంచగొండితనం లాంటి అవలక్షణాలను కలిగి ఉండటం వల్ల ప్రజా సంక్షేమం యెడల అంతగా శ్రద్ధ వహించదు.

## 25.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.**

1. సామాజిక మార్పుకు సంబంధించిన కొన్ని నిర్వచనాలనిమ్ము, సామాజిక మార్పు ప్రాధాన్యతను వివరించుము.
2. సామాజిక మార్పు సాధనలో ఉద్యోగిస్వామ్యం పాత్ర ఎట్టిదో వివరించుము.
3. సాంప్రదాయిక సమాజాలలో మార్పులు తెచ్చుటకు గల సాధారణ సమస్యలను పేర్కొనుము.
4. అభివృద్ధి చెందుతున్న సమాజాలలో సామాజిక మార్పు తెచ్చు ప్రధాన సాధనాన్ని వివరింపుము.

**II. ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.**

1. సామాజిక మార్పు అంటే అర్థం ఏమిటి?
2. పెట్టుబడిదారి సమాజాలు అంటే ఏమిటి?

## 25.8 సంప్రదింపు గ్రంథాలు

1. Mohit Bhattacharya : Public Administration, The World Press, Calcutta, 1981.
2. C. P. Bhambri : Bureaucracy and Politics in India.

రచయిత: కె. మురళీమనోహర్

B R A O U

# ఖండం - 5
# ప్రభుత్వ జవాబుదారీతనం

ఈ ఖండంలో 4 భాగాలున్నాయి. (భాగం 26 నుండి 29 వరకు). ఇవి ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వాలు వారి యజమానులైన ప్రజలకు జవాబుదారీ వహించే అంశాలను వివరిస్తాయి. ముఖ్యంగా పాలనలోని లోపాలను, అస్తవ్యస్తాలను తొలగించి అది సమర్థవంతంగా, సక్రమంగా నడుచుకునేలా చేయాలంటే పౌరులు పాలనా యంత్రాంగంపై ఏదో కొంతమేరకు నియంత్రణ కలిగియుండటం అవసరమవుతుంది. దీని వల్ల ఉద్యోగిస్వామ్యం సమర్థవంతంగా పని చేయడానికి వీలుపడుతుంది. అయితే పాలనపై నియంత్రణ చేయు సాధనాలలో శాసన నిర్మాణశాఖ, న్యాయశాఖ చేయు నియంత్రణ ప్రధానమైంది. ఇవి ప్రభుత్వ పాలనలో అంతర్భాగంగా ఉంటూనే పాలనపై నియంత్రణ చేయు అధికారాన్ని కలిగి ఉంటే, అంబుడ్స్‌మన్, లోక్‌పాల్, లోకాయుక్తా అనే యంత్రాంగాలు ప్రభుత్వ అజమాయిషీకి బయటఉంటూ పాలనపై నియంత్రణచేయు అధికారాన్ని కలిగి ఉండే స్వతంత్ర సంస్థలు. ప్రతి వ్యవస్థకు కొన్ని పరిమితులుంటాయి. అయినప్పటికి ప్రభుత్వం చేయు తప్పిదాలను, అధికార దుర్వినియోగాన్ని నియమోలంగనను అరికట్టడానికి ఏదో ఒక రకంగా ఈ సంస్థలు దోహదం చేస్తాయి.

BRAOU

BRAOU

# భాగం-26 : పాలన - ప్రభుత్వవిధానం

విషయక్రమం


26.0 లక్ష్యాలు

26.1 పరిచయం

26.2 అర్థవివరణ, నిర్వచనాలు

26.3 విధాన ప్రక్రియలు

26.4 ప్రభుత్వ విధానం-పాలన

26.4.1 ఉద్యోగిస్వామ్య రాజకీయాలు

26.4.2 ఉద్యోగిస్వామ్య నిర్మాణం

26.4.3 ఉద్యోగుల వ్యక్తిగత లక్షణాలు

26.5 ప్రభుత్వ జవాబుదారీ

26.6 సారాంశం

26.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

26.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

26.9 సంప్రదింపు గ్రంథాలు


## 26.0 లక్ష్యాలు

ప్రభుత్వ విధాన రూపకల్పన, అమలులో ఉద్యోగి స్వామ్యం పాత్రను వివరించడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. ఇది చదివితే మీరు కింది విషయాలు గుర్తించగలుగుతారు.

- ప్రభుత్వ విధానం అంటే అర్థం,
- విధాన ప్రక్రియలు,
- విధాన రూప కల్పనపై పరిసరాల ప్రభావం,
- విధానానికి, పాలనకు మధ్యగల భేదం.

## 26.1 పరిచయం

సంక్షిప్తంగా విధానమంటే 'కార్యకలాపాలకు సాధారణ మార్గదర్శిగా' నిర్వచింపవచ్చు. ఒక వ్యక్తి ఏ మార్గంలో వెళ్ళాలో సూచించినా ఖచ్చితంగా అతను ఏంచెయ్యాలో విధానం చెప్పదు. నిర్ణయాలను చేసే సంస్థ బాధ్యత వహించే కార్యకలాపాలకు మార్గనిర్దేశకానికి, సందర్భకల్పనకు, నిరంతరకు వుపయేగపడేటట్లు యీ విధానం రూపకల్పన చేయబడింది. కార్యకలాపాలు, పథకాలను రచించటంలో విధానాల ఉపయోగం చాలా ముఖ్యమైంది. సమాజాన్ని ఒక లక్ష్యం వైపు అంటే ఉదాహరణకు మన రాజ్యాంగంలో ప్రస్తావించబడిన కొన్ని లక్ష్యాల వైపు నడపటానికి సాధనాలుగా అతి జాగరూకతతో రూపొందింపబడినవే ప్రభుత్వ విధానాలు.

## 26.2 అర్థవివరణ, నిర్వచనాలు

ప్రభుత్వ విధానం అన్నది ప్రభుత్వ ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు సంబంధించింది. ప్రభుత్వ పాలనలో విధాన నిర్మాణ క్రమం కూడా ఒకటి. ఆపిల్ బి ప్రకారం "ప్రభుత్వ పరిపాలన సారాంశం అంతా విధాన రూపకల్పనే". ప్రభుత్వం ఏమి చెయ్యాలనుకుందో, ఏమి చెయ్యకూడదనుకుందో ప్రభుత్వ విధానాల నిర్మాణంలో కీలక సూత్రంగా ఉంటుంది. రక్షణ, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, పారిశ్రామికీకరణ మొదలైన రంగాలకి సంబంధించిన ముఖ్యమైన విధాన నిర్ణయాలను ప్రభుత్వమే తీసుకుంటుంది. విధాన నిర్ణయాలు ముఖ్యమైన విస్తృత పరిధుల్లో పర్యవసానాలకు దారితీస్తుంది. సమాజ భావరూపాన్ని ప్రభుత్వ విధానాలు నిర్ణయించగలగటం వల్ల విధాన రూపకల్పనకు సంబంధించి శాస్త్రీయ విజ్ఞాన అవసరం ప్రధానంగా గుర్తించ బడింది.

**ప్రభుత్వవిధానం అంటే?**

ఏదైన విషయానికో, సమస్యకో సంబంధించి ఒకరు లేదా కొందరు నిర్వహించే నిశ్చయాత్మక కార్యకలాపాలే విధానం అనవచ్చు. ప్రభుత్వ సంస్థలచే ప్రభుత్వ అధికారులచే రూపొందింపబడేవే ప్రభుత్వ విధానాలు. ప్రభుత్వం విధానం అన్న భావన నుంచి అంతర్నిహితంగా కానవచ్చేవి చాలా వున్నాయి. ప్రభుత్వ విధానం:

1. ప్రయోజనాత్మకమైంది, లక్ష్య సహితమైంది;
2. అది కార్యకలాపాల తరహా లేక రీతి సామాన్య నిర్ణయం మాత్రమే కాదు;
3. ప్రజా సంబంధమైన విషయాలగురించి ప్రభుత్వం నిజంగాచేసే కార్యకలాపమే ప్రభుత్వ విధానం అంతేగాని ప్రభుత్వం వుద్దేశించే లేదా ప్రకటించే కార్యకలాపాలు కావు;
4. విధానంలో సానుకూలమైన లేదా వ్యతిరేకమైన కార్యరూపాలు చోటు చేసుకోవచ్చు. అంటే, ప్రభుత్వం సానుకూల చర్య లేదా వ్యతిరేక చర్య లేదా ఏ చర్యా తీసుకోకుండానూ ఉండవచ్చు;
5. ఇదిచట్టం మీద ఆధారపడిఉంటుది.

ప్రభుత్వం చేసే చర్యలన్నినూ స్పష్టమైన లక్ష్యాలను, ఉద్దేశాలను కలిగి ఉండాలనీ లేదు. కాని, సామాన్యంగా ప్రభుత్వ చర్యలు ప్రయోజనాత్మకంగానూ, లక్ష్య సహితంగానూ వుండాలనే ఆపేక్షింపబడుతుంది. థామస్ ఆర్. డై అనే విధాననిపుణుడు ప్రభుత్వ విధానం అంటే "ప్రభుత్వాలు చేయదల్చినవీ, చేయదలచనివీ"అని నిర్వచించాడు. ప్రభుత్వ విధానం అన్నది ప్రభుత్వాలు వాస్తవంగా చేయదల్చుకున్న కార్యకలాపాలకు సంబంధించింది (లేదా చేయదలచని కార్యకలాపాలకు సంబంధించింది.). ఈ విధమైన అర్థంలో విధానక్రమం అన్నది విధానరూపకల్పనతో మాత్రం ఆగిపోదు, విధానం అమలు కూడా అందులో కలిసి వుంటుంది. విధానం అమలు అన్నది ప్రభుత్వ ప్రాధికారికి సంబంధించిన విచక్షణను ఆపేక్షిస్తుంది. ఇలా ఆపేక్షించిన ప్రతి సందర్భంలో విచక్షణను విధాన రూపకల్పనలో ప్రాధికారి వుపయోగించడం జరుగుతుంది. కాబట్టే విధాన క్రమంలో విధాన రూపకల్పన, అమలు కూడా యిమిడి వుంటుంది. విధానప్రక్రియ అంటే వివిధకార్యవిధుల వర్గీకరణ కలిగి వున్న కార్యకలాపాల తరహాల అనుక్రమంగానూ ఒక దృష్టిలో మనం అర్థం చేసుకోవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. ప్రభుత్వ విధాన నిర్మాణాలలోని ప్రధాన సూత్రం ఏది?

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

BRAOU

2. ప్రభుత్వ విధానంలో అంతర్నిహితమైన అంశాలు ఏమిటి?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

3. ప్రభుత్వ విధానం అంటే ఏమిటి?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

## 26.3 విధాన ప్రక్రియలు

విధానక్రమంలో కింది అంశాలు ఇమిడి ఉంటాయి.

1. **సమస్యను గుర్తించటం** : విధానం గురించిన ఆలోచన జరిగేముందు సమస్యను గుర్తించే ప్రయత్నం జరుగుతుంది. ఈ ప్రయత్నంలో భాగంగా అవసరమైన సమాచార సేకరణ వుంటుంది.

2. **రూపకల్పన:** సమస్యను గుర్తించటం అయినతర్వాత సమస్యకు సంబంధించిన సమాచారము కూడా వుంటుంది. కాబట్టి వివిధ ప్రత్యామ్నాయాలను పరిగణిస్తూ అభిమతాంశాలను ఏర్పరచటం జరుగుతుంది.

3. **ఎంపిక:** ఈ స్థాయిలో విధాన ప్రయ్యమ్నాయాలనుంచి ఒక దానిని ఎన్నుకోవటం, దానిని గురించిన కార్యక్రమాన్ని అనుసరించటం.

4. **అమలు:** డబ్బు, మనుషులు, వస్తువులు మొదలైనవి యీ విధానం అమలులో పెట్టే కార్యక్రమం కోసం తరలింపబడతాయి.

5. **అంచనా:** ఈ స్థాయిలలో ప్రభుత్వ విధాన ప్రభావం, ప్రాముఖ్యత అంచనా వేయబడతాయి.

ఏదైనా ఒక ప్రభుత్వ సంస్థ ఈ పునర్విరణ సమాచారాన్ని సేకరించి పద్దుల గుణాంకాల నియత కాలిక నివేదికల్లో ప్రచురిస్తుంది. కొన్ని సందర్భాల్లో అనధికార సంస్థలైన పరిశోధనా సంస్థలు మొదలైనవి కూడా విధాన ప్రభావాన్ని అంచనా వేసేపనిని స్వీకరించవచ్చు.

విధాన క్రమం చివరి దశలో అంటే అంచనా స్థాయిలో కొన్ని సార్లు విధానం మార్పిడికి, రద్దుకు అభ్యర్థనలు రావచ్చు. విధాన రూపకల్పనకు, అమలుకూ మధ్య సమయము ఉండటంవల్ల, పరిసరాలలో (సామాజిక, ఆర్థిక పరిస్థితిల్లో) మార్పుల కారణంగా మారిన లక్ష్యాల దృష్ట్యా విధానం మార్పు లేదా రద్దుకు అభ్యర్థనలు సమర్థించబడుతాయి. అంచనాస్థాయిలో ఒక కొత్త సమస్య గుర్తించబడవచ్చు. అది ప్రభుత్వ చర్చనీయాంశాల్లో చోటుచేసుకోవచ్చు. మార్పు చెందిన పరిస్థితులు, గడింపబడిన అనుభవాల వెలుగులో విధానం పునఃరూపకల్పన చేయబడుతుంది. మరోమాటల్లో చెప్పాలంటే విధాన రూపకల్పన అన్నది ఎడతెగని బాధ్యతలాగా కనిపిస్తుంది. ఆ విధంగా ప్రభుత్వవిధానం గతిశీలం. ఒక క్రమం కూడా.

ప్రభుత్వ విధానంలో మరొక అంశం ఏమిటంటే విధానరూపకల్పనపై పరిసరాల (అంటే సామాజిక, ఆర్థిక, రాజకీయ) ప్రభావం ఉండటం. విధాన నిర్మాతలు విధాన రూపకల్పను తమ యిష్టానుసారం చేయటానికి వీలులేదు. ఎన్నో అంశాలు, అంటే పరిసరాలు, ప్రయోజనాకాంక్షితులైన సమూహాల పాత్ర యీ విధానరూపకల్పనను ప్రభావితం చేస్తాయి. న్యాయశాస్త్ర వ్యాఖ్యాన్ననుసరించి, విధానమండలి చేసే చట్టాల కనుగుణంగా రాజ్యాంగ ఆశయాలకు అనుగుణంగా విధాన రూపకల్పన



B R A O U

జరగాలి. సామాజిక శక్తులూ, అంశాలైన, విద్యాస్థాయీ సమాజంలో మతపరమైన తరహా, సామాజిక సంప్రదాయాలు, నీతులు, వివిధ విషయాలపై ప్రజాభిప్రాయాలు మొదలైనవన్నీ విధాన రూపకల్పనలో పరిగణనకు తీసుకోబడతాయి. ఆధునిక విధానాన్ని గురించి హెరాడ్ స్టెయిన్ ప్రశస్తంగా యిలా అన్నారు. "ఆసక్తుల మధ్య, వ్యక్తుల, సంస్థల భావాలమధ్య జరిగే పరస్పర చర్యల నుంచి పుట్టేదే విధానం". విధానం అనేది కార్యకలాపాలకు మార్గదర్శకం మాత్రమే కాకుండా ప్రజల ఆసక్తులను వివిధ కోణాలనుంచి యిముడ్చుకోగల్గిన సర్వజన సమ్మత భావాన్ని కూడా కలిగి వుంటుంది.

విధాన సంబంధమైన దృఢ నిర్ణయాలు జాతీయ సామాజిక, ఆర్థిక, రాజకీయ లక్ష్యాలకు అనుగుణమై ఉండాలి. అంతేకాకుండా ఈ విధానం కేవలం స్వల్పకాలానికి మాత్రమే పనికివచ్చే అప్పటికప్పుడు చేసే అనుకూల నిర్ణయాల ఫలితంగా కాకుండా నిర్మాణాత్మక అభివృద్ధి అంతిమ ఉత్పత్తిగా వుండాలి. విధాన రూపకల్పన అన్నది ఒక పరిష్కృత క్రమంగా, లేక విరామం (Stop gap) లాగా కాకుండా కొత్తగా మొలకెత్తే, కొన్ని శక్తులను, పరిస్థితుల అమరికను ముందుగానే పసిగట్టగలిగి పరిసరాల గతిశీలతలో క్రియాత్మక ప్రమేయాన్ని కల్పించగలిగి వుండాలి.

దృఢమైన విదానానికి సంబంధించిన మరొక లక్షణం ఏమిటంటే అది నిశ్చయాత్మకంగా విశదంగా వుండటం. విధాన రూపకల్పన అన్నది పొరపాటు వ్యాఖ్యానానికి తావిచ్చేదిగా వుండకూడదు.

అస్పష్టమైన, గందరగోళమైన విధాన నిర్దేశం వ్యక్తిగత వివేచన, ఆసక్తులు వాస్తవికతను కప్పివేసినప్పుడు విధానం అమలులో విచక్షణకు వీలు కల్పిస్తుంది. ఇది ప్రభావవంతమైన విధాన ఆచరణను వక్రం చేయటానికి లేదా అడ్డు కల్పించటానికి దారి తీస్తుంది. దృఢమైన విదాన నిర్ణయం అన్నది ప్రభుత్వ స్థిరత్వానికి, సుసంగత్వానికి దోహదం చేయాలి. విధానంలో అసంగతానికి కారణం అన్నది విదాన రూపకల్పనలు చేసేవారు అన్ని వర్గాలవారి ప్రయోజనాలుగాక ఏదో ఒక సమూహాన్ని తృప్తి పరచడానికో లేదా సంతోషపెట్టడానికో చేసే ప్రయత్నంవల్ల సంభవిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. విధాన ప్రక్రియలలోని ప్రధాన అంశాలు ఏమిటి?

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

## 26.4 ప్రభుత్వ విధానం, పాలన

'పాలనా అధ్యయనం' అనే వ్యాసంలో ఉడ్రోవిల్సన్ విదానం, పాలన మధ్య ఒక అసరళమైన ప్రత్యేకతను సూచించాడు. అప్పటి నుండి విధాన రూపకల్పన అన్నది రాజకీయ సంబంధమైన విధి అని, పాలన అన్నది కేవలం విధానాలను అమలుపరచటంతో సంబంధం కలిగి వుండేదని అనుకోవటం జరిగింది. కాని ఈ దృక్కోణం అనంగీకారానికి, నిరాకరణకు గురయ్యింది. పరిపాలకులు కేవలం ఆచరణ స్థాయిలో మాత్రమే విధాన క్రమంలో జోక్యం చేసుకోవటం చేయరు. విధానం అన్నది ఒక నిరంతర క్రమం విధానం లోని రూపకల్పన దశలోనే కాకుండా, ఆచరణ, అంతటా దశల్లోనూ ఉద్యోగిస్వామ్య ప్రమేయం వుంటుంది.

విధాన నిర్ణయాలకు సంబంధించిన ప్రధాన బాధ్యత రాజకీయ వ్యవస్థ కుంటుంది. ఏదేలాగున్నా రాజకీయ వ్యవస్థ పాలన, వ్యవస్థ రెండూ సన్నిహితంగా విధి నిర్వహణ చేయవలసి వుంటుంది. వాటి మధ్య స్పష్టమైన భేదాన్ని గుర్తించటం కొన్ని సమయాల్లో కష్టంగా వుంటుంది. ఉద్యోగిస్వామ్యం దాని విస్తృత అనుభవంతో, సునిశిత జ్ఞానంతో విధాన రూపకల్పనలో నిర్ణాయకమైన పాత్రను నిర్వహిస్తుంది. ఏదైనా పార్టీకి ప్రాతినిధ్యం వహించే రాజకీయ నిష్ణాతులు వారి సొంత ఆసక్తులతోనూ, సాధారణంగా వారి అంచనాలలోనూ విధాన రూపకల్పనను ప్రభావితం చేస్తారు.

BRAOU

మరొక కోణం నుంచి చూసినప్పుడు విధాన నిర్దేశాలు కొన్ని సందర్భాల్లో అస్పష్టంగా అసంగతంగా వుండటం. ఉద్యోగిస్వామ్యం తన విచక్షణను విధానం అమలులో వినియోగించే అవకాశాన్ని కల్పిస్తుంది.

## 26.4.1 ఉద్యోగిస్వామ్య రాజకీయాలు

విధాన రూపకల్పనలో ఉద్యో స్వామ్యం పాత్రను సన్నిహితంగా పరిశీలించినపుడు, రాజకీయ పాలకవర్గం, (ఉదాహరణకు ప్రధానమంత్రి, మంత్రిమండలి) శాశ్వత కార్యనిర్వాహక వర్గం నిర్వహించే పాత్రలు మనం గుర్తించవచ్చు. ఇంతకుముందే చెప్పినట్లు రాజ్యాంగపరంగా వారి వారి చర్యలకు బాధ్య తనువహించే రాజకీయ కార్య నిర్వాహకవర్గం విధాన నిర్ణయాలను తీసుకొంటుంది. ఉద్యోగిస్వామ్యం ప్రధానంగా విధానాల అమలుకు సంబంధించి పైన పేర్కొన్న వర్గాలకి సహాయం చేస్తుంది. రాజకీయ పాలక వర్గం ఒకసారి విస్తృతలక్ష్యాన్ని వెల్లడించిన తర్వాత విధాన రూపకల్పనా క్రమంలో తరువాత అంశం ఏమిటంటే, ప్రత్యామ్నాయాలను, ఎంపికలను పట్టికగా తయారుచేయటం. అందుకోసం వాటికి సంబంధించి లభ్యమయ్యే సమాచారాన్నంతటినీ సేకరించటం, వివిధ ప్రత్యామ్నాయ విధానాల ఆర్థికపరమైన చిక్కులను పరిశీలించిన తరువాత ఉత్తమమైన విధానం ఎంపిక, అమలు జరుగుతుంది. ఇంతకుముందు ప్రస్తావించినట్లుగానే విధాన రూపకల్పన చేసేవారికి సమాచారాన్ని అందివ్వటం, వివిధ ప్రత్యామ్నాయాలను సూచింపటం ఉద్యోగిస్వామ్యం బాధ్యత. ఉద్యోగిస్వామ్యం అన్నది విధాన రూపకల్పన చేసేవారికి సమాచారం అందివ్వటం, ఎంపిక చేయడంలో ఉపకరించే తటస్థ సాధనంగా మిగిలి వుండనక్కరలేదని కొంతమంది వాదిస్తారు. విధాన రూపకల్పన చేసేవారికి ఉద్యోగిస్వామ్యం సమర్పించే వివిధ ప్రత్యామ్నాయాలను ప్రభావితం చేసే మరికొన్ని అంశాలలో ఉద్యోగిస్వామ్య స్వరూపం, ఉద్యోగుల వ్యక్తిగత లక్షణాలు ముఖ్యమైనవి. వాటిని గూర్చి వివరంగా తెలుసుకుందాం.

## 26.4.2 ఉద్యోగిస్వామ్య నిర్మాణం

ఉద్యోగిస్వామ్య విభాగాల నియత సంబంధాల స్వభావం, ప్రతినిధి వర్గాలలో ఉపయుక్తమయ్యే సామాజిక కార్యవర్తనా పద్ధతులూ సమాచారాన్ని ప్రభావితం చేయవచ్చు. కింది స్థాయినుంచి పై స్థాయివరకు సమాచారం ప్రసరించే వ్యవస్థలో అధికారి క్రమశ్రేణి ఒక సుదీర్ఘ వార్తా పరంపరను సృష్టించవచ్చు. వార్తాక్రమం సుదీర్ఘమయ్యే కొద్ది వాస్తవాలను మరుగుపరిచే అవకాశాలు పెరుగుతూ వస్తాయి.

## 26.4.3 ఉద్యోగుల వ్యక్తిగత లక్షణాలు

ఆత్మ ప్రకర్ష, ఇతర మానసిక అవసరాలు మొదలైనవి కూడా నిర్ణయాలను రూపకల్పన చేసేవారికి సేకరించండి, అందివ్వబడే సమాచార స్వభావాన్ని కొంతమేరకు ప్రభావితం చేయవచ్చు.

విధాన కార్యకలాపాలలో పరిపాలన విశిష్ట పాత్రను నిర్వహిస్తుంది. ప్రభుత్వానికి సంబంధించిన ధనాన్ని, వస్తువులను ఉద్యోగిస్వామ్యం నియంత్రణ చేస్తుంది. వారు కార్యపాలక వర్గంనుంచి, శాసనసభ నుంచి, న్యాయశాఖనుంచి ఆచరణ నిర్దేశాలను అందుకుంటూ వుంటారు. ఒకసారి విధాన నిర్ణయం చేయబడిన తర్వాత ఉద్యోగిస్వామ్యం దానిని అమలు చేయాల్సి ఉంటుంది. రూపకల్పన చేయబడిన విధానం చాలా విస్తృత పరిధిలో వుండవచ్చు. ఈ స్థాయిలో పరిపాలకులు కార్యనిర్వహణలో ప్రమేయం కల్పించుకుని విధానం అమలుకు వివిధ వ్యూహాలను కూడా పన్నుతారు. విధానం అమలు క్రమంలో విధాన లక్ష్యాలను సాధించటానికి వివిధ ప్రణాళికల రూపకల్పన చేయటం, కార్యనిర్వహణకు సంబంధించిన పథకాన్ని వేయటం, చివరగా కార్యవర్తన స్థాయిల్లో ప్రణాళికను సిద్ధంచేయటం మొదలైనవన్నీ వుంటాయి. ఈ సన్నాహాలు చేయటం ప్రారంభం కాగానే విధానానికి సంబంధించిన కార్యవర్తన విషయాలు ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటాయి. ఈ స్థాయిలో కూడాపరిపాలనకు విస్తృతమైన పరిధిలో విచక్షణను కలిగివుంటారు. విధానాన్ని అమలుపరిచేవారు విధాన నిర్ణయాలను చేసే నామమాత్ర పర్యవేక్షకులనుంచి చాలా విధాల స్వతంత్రంగానే ఉంటారు. స్థానిక అధికారులచేత జాతీయ రాష్ట్ర విధానాలు అమలు చేయడంవల్ల ఈ స్వతంత్రత చాలా సమయాల్లో అతిశయించబడుతూ వుంది.



BRAOU

అందువల్ల పరిపాలకులు విస్తృత పరిధిలో విచక్షణను కలిగివుంటారు. వారు విధానాన్ని గమనించే తీరు, సాధారణ, వ్యక్తిగత, వ్యవస్థాగత ప్రయోజనాలపై విధాన ప్రభావాలను ప్రణాళికగా రూపుదిద్దే తీరు మొదలైనవి అమలు పరచబడిన విధానాన్ని ప్రభావితంచేసే అతిముఖ్యమైన అంశాలు. అమలు సమస్య గూర్చిన స్పృహ కలిగిన విధాన నిర్మాతలు అమలు చేయడానికి చాలా ముఖ్యమైనచర్యలను తప్పనిసరిగా తీసుకోవాల్సి వుంటుంది.

పై చర్యలవల్ల ప్రభుత్వ అధికారులకు విధాన రూపకల్పనలోనూ, కార్యనిర్వాహణలోనూ సముచితమైన పాత్ర ఉందన్న విషయం విశదమవుతోంది. పీటర్ ఒల్‌గార్డు ప్రకారం "విధానం, పరిపాలన రెండూ రాజకీయానికి పుట్టిన కవల పిల్లలు" విధాన రూపకల్పన అన్నది ప్రభుత్వ కార్యరంగం. కాబట్టి రాజకీయ కార్యపాలకులు, శాశ్వత కార్యపాలకులు సన్నిహిత సహకారాన్ని సాధించుకుంటూ సాధ్యమైనంత అవగాహనతో కలిసి పనిచేయవలసి వుంటుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. పాలన, విధానానికి మధ్య విభజన ఉండాలని సూచించింది ఎవరు?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

2. విధాన రూపకల్పనలో రాజకీయ కార్యనిర్వాహకుడు, శాశ్వత కార్యనిర్వాకుడు ఎటువంటి పాత్రను కలిగి ఉన్నారు?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

3. ప్రభుత్వ విధానాల అమలులో ఉద్యోగిస్వామ్యం నిర్వహించే పాత్ర ఎట్టిది?

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

## 26.5 ప్రభుత్వ జవాబుదారీ తనం

పై చర్చల్లో ప్రభుత్వ విధానాలన్నీ చట్టంమీద ఆధారపడినవే అన్న విషయం గుర్తుంచుకోవాలి. ఈస్టన్ పేర్కొనట్లు ప్రభుత్వ విధానాలు ప్రాధికారులచేత అంటే నియత రాజకీయ శిష్టులచేత, ప్రభుత్వ అధికారులచేత రూపొందింపబడి అమలు చేయబడతాయి. సాధారణంగా రాజకీయ కార్యకలాపాలు ప్రభుత్వ విధానంతో అంతిమ నిర్ణయాన్ని చెప్పటం, విధానం అమలును అనుశ్రవణం చేయటమూ చేస్తారు. రాజకీయ శిష్టవర్గం, శాసనసభ, ముఖ్యంగా రాజకీయ కార్యపాలక వర్గం కార్యకలాపాలు చాలా సమయాల్లో సమాజంలోని చాలామంది సభ్యులచేత అంగీకృతమై ఉంటాయి. ఎలాగైనా దేశ రాజ్యాంగానికిగానీ లేదా ప్రాథమిక చట్టానికి, నిబంధనలకు లోబడేవారు కార్యనిర్వహణ చేయాల్సి ఉంటుంది. తమ పాత్రను ప్రాధికారులు తమ పరిమితిలో నిర్వహించేట్లు ప్రజాభిప్రాయం చూడగల్గుతుంది. కాని, ప్రజలకు ప్రభుత్వ విధానాలను నిర్లక్ష్యంనుంచి, అవినీతినుంచి తప్పించి అన్వేషంచటానికి తగిన వనరులుకాని, సమాచారం కాని ఉండవు. ప్రభుత్వ విధానాలు సృష్టించే విస్తృత ఆర్థికపరమైన

BRAOU

విశాల పర్యవసానాల వెలుగులో రాజకీయ శిష్టుల్ని ముఖ్యంగా రాజకీయ కార్యపాలక వర్గాన్ని వారి కార్యకలాపాలకు, విధానాలకు బాధ్యులుగా ఉండేట్లు చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది.

ఇప్పుడు కార్యపాలకవర్గం (ఉదాహరణకు కాబినెట్) జవాబుదారీగా ఎలా రూపొందించబడుతుందో పరిశీలిద్దాము. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వున్న భారతదేశంలోమంత్రిమండలి (క్యాబినెట్) శాసనసభకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. విధానాలపై పార్లమెంటరీ నియంత్రణలను నెరపే సందర్భాలు వివిధంగా ఉంటాయి. అవి, చట్ట నిర్మాణం, అధ్యక్షుని ఉపన్యాసం, బడ్జెటుమీద సాధారణ చర్చ, గ్రాంట్లకోసం అనుదానాలమీద ఓటుచేయటం, పరస్పర సంబంధాలు, వాయిదా తీర్మానాలు మొదలైనవి. ప్రతి ప్రభుత్వ విధానము శాసనసభచేత చట్టంగా తయారుకానక్కర్లేదు. శాసనసభ సభ్యులు చట్టనిర్మాణంలో సాధారణంగా చొరవతీసుకోవటంగానీ, బాధ్యత వహించటంకానీ చేయరు. కాని యింతకు ముందు చెప్పినట్లు శాసనసభ విధాన రూపకల్పనలో తుది రూపాన్ని నిర్ణయించటంలో ప్రాముఖ్యతను వహిస్తుంది. అదేవిధంగా విధానసభ విధానం అమలును అత్యంత శ్రద్ధతో పర్యవేక్షించి, కార్యపాలక వర్గాన్ని, దాన్ని కార్యకలాపాలకు జవాబుదారీగా చేస్తుంది. ఈ విధి విస్తృతంగా పార్లమెంటరీ కమిటీలచే నిర్వహింపబడుతుంది. వాటిలో ముఖ్యమైనవి: 1. ప్రభుత్వ హామీల సంఘం. 2. ప్రభుత్వ ఖాతాల సంఘం. 3. అంచనాల సంఘం. 4. ప్రభుత్వరంగ సంస్థల సంఘం మొదలైనవి. ఈ కమిటీల సభ్యులందరూ శాసన సభాధ్యక్షుడి చేతగానీ లేదా శాసనసభ ఎన్నుకొన్న ఒకానొక సభ్యునిచేతగాని నియమింపబడుతారు. వారు అధికారిక పత్రాలను, నివేదికలను అడగటం ద్వారా సాక్ష్యలను పిలిపించేందుకుగానీ, ఆధారాలను సేకరించేందుకుగాని అధికారం కలిగి ఉంటారు.

ప్రభుత్వ హామీల సంఘం అనేది శాసనసభ స్థాయీ కమిటీ అనవచ్చు. ఇది భారతీయ రాజకీయ వ్యవస్థ నూతన సంకల్పన. నిమిష నిమిషానికి మంత్రులు యిచ్చే హామీలను పరిశీలించి, (1) ఆ హామీలు ఎంతవరకు అమలు చేయబడ్డాయి? (2) ఎక్కడ అమలు చేయబడ్డాయి? అలాంటి అమలు చర్యలు ప్రయోజనానికి తగిన పరిమితకాలంలో చేయబడ్డాయా? మొదలైన విషయాలపై నివేదిక సమర్పించటం పైన పేర్కొన్న కమిటీ విధులు.

ప్రభుత్వ ఖాతాల సంఘం, కంప్ట్రోలర్, ఆడిటర్ జనరలు, నియంత్రణాధిరుల ఆడిటు నివేదికలను కార్యవర్తనలను, సాంకేతిక క్రమరాహిత్యాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయటమేకాక, దుబారాకు సంబంధించిన విషయాలను, అవినీతిని, అసమర్ధతను, కార్యవర్తనలో అసంపూర్ణతను కనిపెట్టడంలో ఆసక్తి కనపరుస్తుంది. ఆ విధంగా ప్రభుత్వ ఖాతాల సంఘం కేవలం వ్యయానికి సంబంధించిన లాంఛన పరిశీలనకు పరిమితం కాకుండా, ఆ వ్యయానికి సంబంధించిన అర్థికాంశాలు విధేయత, వివేచన మొదలైన విషయాలను కూడా పరిశీలిస్తుంది. సంవత్సర నివేదికలో చర్చించబడిన వాటిద్వారా కొన్ని అంశాల క్రమరాహిత్యాన్ని కూడా గుర్తించి పార్లమెంటు దృష్టికి తెస్తుంది. మోరిస్ జోన్స్ అనే రచయిత ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని "అధికారుల నిర్లక్ష్యం, అవినీతుల నుంచి ప్రజలను రక్షించే సంస్థగా" వర్ణించాడు.

రాజకీయ కార్యనిర్వాహక వర్గాన్ని, శాశ్వత కార్యనిర్వాహక వర్గాన్ని నిరంతర జాగరూకతలో తమ కనుసన్నలలో వుంచే పార్లమెంటు కమిటీలు 1. అంచనాల సంఘం, 2. ప్రభుత్వరంగ సంస్థల సంఘం. అంచనాల సంఘం సంవత్సరిక అంచనాలను పరిశీలిస్తుంది. పరిపాలనలో మిత వ్యయాన్ని, సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ విధానాలను సూచిస్తుంది. ప్రభుత్వరంగ సంఘం ప్రభుత్వ రంగసంస్థల కార్యకలాపాలను, వాటి ఆర్థిక విషయాలను కూడా పరిశీలిస్తుంది. ఆ విధంగా ఏదో ఒక రకంగా విధాన నిర్మాతలు విధానసభ లేదా ప్రజా ప్రతినిధుల పరిశీలన పరిధిలోనే ఉంటారు. అంటే విధాన రూపకల్పనలోను, దాని అమలులోనూ, విధాన నిర్ణేతలు అనేవారు ప్రజాభిప్రాయాన్ని గాక పార్లమెంటు దాని కమిటీల మన్నికను చూరగొనవలసి ఉంటుంది.

మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4

1. ప్రభుత్వ విధానాలు ప్రాధికారుల (నియత రాజకీయశిష్టుల) చేత, ప్రభుత్వ అధికారుల చేత రూపొందింపబడి అమలు చేయపడుతాయని ఎవరు చెప్పారు?

(అ) థామస్ ఆర్. డై

(ఆ) డేవిడ్ ఈస్టన్

(ఇ) ఉడ్రోవిల్సన్

2. ప్రభుత్వ విధానాలకు సంబంధించి భారతదేశంలో రాజకీయ కార్యనిర్వాహకుడిపై నియంత్రణాధికారం కలిగి ఉండే సంస్థలేవి?

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

## 26.6 సారాంశం

ఉద్యోగిస్వామ్యం విధాన రూపకల్పనలోనూ, అమలులోనూ ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తుంది. ఉద్యోగిస్వామ్యం రాజకీయ కార్యనిర్వాహక వర్గంనుంచి మార్గదర్శకత్వాన్ని పొందుతుంది. తానే లక్ష్యాలను సాధించేందుకు కొన్ని మార్గాలను సూచిస్తుంది. దాని విస్తృత అనుభవంతో విధానాలను రూపుదిద్దటంలో కార్యనిర్వాహక వర్గానికి సహాయం చేస్తుంది. అవసరమైనచోట హెచ్చరిస్తుంది. రాజకీయ కార్యనిర్వాహక వర్గం నిర్వహించే పాత్రలో నూతన కల్పనను కూడా ప్రోత్సహిస్తుంది. కొంతమంది పరిశీలకులు విధాన క్రమంలో పాలకుల వైయక్తిక ఆసక్తులు ప్రతిబింబిస్తున్నాయని గుర్తించారు. విధాన రూపకల్పనలో, అమలులో మంత్రి-ప్రభుత్వ ఉద్యోగి సంబంధాలను చూపే ప్రభావం సర్వవిదితమైందే. అది **'భారతదేశ పాలన'** (కోర్సు-2)లో వివరింపబడింది.

విధాన రూపకల్పన, అమలులో పాలనకు తగిన పాత్ర కలిగి వున్నదన్న విషయంపై చర్చవల్లవిశదమౌతుంది. కాబట్టి (ప్రభుత్వ) పాలన సారాంశం ప్రభుత్వ విధానం అని ఆపిల్ బి అన్నమాట ఎంతమాత్రము అతిశయోక్తి కాదు.

BRAOU

## 26.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

(1) ప్రభుత్వం ఏమి చెయ్యాలి, ఏమి చెయ్యకూడదనేది ప్రభుత్వ విధానంలో కీలకమైన అంశంగా ఉంటుంది.

(2) జవాబు కోసం 26.2 చూడండి

(3) ప్రభుత్వ విధానం అంటే ప్రభుత్వం చేయదలిచినవి, చేయదలచనివి. ప్రభుత్వం వాస్తవంగా చేయదలిచిన కార్యక్రమాలకు సంబంధించింది, కార్యకలాపాలకు మార్గదర్శిగా కూడా నిర్వచింపవచ్చు.

### అభ్యాసం 2

1. విధాన ప్రక్రియలోని ప్రధాన అంశాలు ఏవంటే:

(అ) సమస్యను గుర్తించుట,

(ఆ) రూపకల్పన,

(ఇ) ఎంపిక,

(ఈ) అమలు,

(ఉ) అంచనా.

అభ్యాసం 3

1. ఉడ్రోవిల్సన్

2. విధాన నిర్ణయాలు తీసుకోవడం రాజకీయ కార్యనిర్వాహకుడి విధి అయితే, విధాన నిర్ణయానికి అవసరమైన సమాచారాన్ని అందించడం, విధానాలను అమలు చేయడం శాశ్వత కార్యనిర్వాహకుడి విధి.

3. ప్రభుత్వ విధానాల అమలులో ఉద్యోగిస్వామ్యం విశిష్టమైన పాత్రను కలిగి ఉంటుంది. ఉద్యోగిస్వామ్యం ప్రభుత్వ సిబ్బంది, ద్రవ్యం, వస్తుసామాగ్రిపై నియంత్రణ కలిగి ఉంటుంది. విధాన రూపకల్పనకు ఒక రూపం కల్పించబడిన తరువాత దాని అమలుకు సంబంధించి ద్యోగిస్వామ్యం తగిన వ్యూహాన్ని రూపొందిస్తుంది.

అభ్యాసం 4

1. (అ) డెవిడ్ ఈస్టన్

2. పార్లమెంటరీ కమిటీలైన ప్రభుత్వ ఖాతాల సంఘం, అంచనాల సంఘం, ప్రభుత్వ రంగ సంస్థల సంఘం చేత నియంత్రణ చేస్తుంది. అలాగే పార్లమెంటు బడ్జెట్ ప్రతిపాదనలు, తీర్మానాలు, చర్చలు వంటి ఇతర సాధనాల ద్వారా కూడా నియంత్రణ చెలాయిస్తుంది.

## 26.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయుండి.**

1. విధాన ప్రక్రియలో పాలనా పాత్రను వివరించుము.
2. పాలనా వ్యవస్థ తన నడివడిలో ఎలా జవాబుదారిగా ఉంటుందో వివరించుము.
3. విధాన రూపకల్పనలోను, దాని అమలులోను పాలన అతి ప్రాముఖ్యమైన పాత్రను కలిగి ఉంటుందనె దానితో నీవు ఏకీభవిస్తావా?
4. ప్రభుత్వ ఖాతాల సంఘం పనిచేయు విధానాన్ని క్లుప్తంగా వ్రాయుము.

**II. కింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయుండి.**

1. ఉద్యోగిస్వామ్య రాజకీయాలు
2. అంచనాల సంఘం.

## 26.9 సంప్రదింపు గ్రంథాలు


1.Thomas R. Dye : Understanding Public Policy

2. Yehezkel Dror : On becoming more of a Policy Scientist, "Policy Sciences Review" Vol.4. No.1, August, 1984. P.P. 13-21


రచయిత: ఐ. రామబ్రహ్మం

B R A O U

# భాగం-27: పరిపాలనపై పౌరనియంత్రణ

విషయక్రమం

27.0 లక్ష్యాలు

27.1 పరిచయం

27.2 నియంత్రణ అవసరం

27.3 కొన్ని భావనలు, సమస్యలు

27.4 పెరుగుతున్న ప్రజల అసంతృప్తి

27.5 క్లేషనివారణ యంత్రాంగాలు

27.5.1 అంబుడ్స్‌మన్

27.5.2 పాలనా కోర్టులు

27.5.3 ప్రొక్యూరేటర్

27.5.4 కేంద్ర విజిలెన్స్ కమీషన్

27.5.5 లోకాయుక్త

27.6 సారాంశం

27.7 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

27.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

27.9 సంప్రదింపు గ్రంథాలు

BRAOU

## 27.0 లక్ష్యాలు

పరిపాలనపై ప్రజల నియంత్రణ అవసరాన్ని గూర్చి వివరించడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. ఇది చదివితే మీరు కింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- ప్రజల నియంత్రణ అవసరం,
- ప్రజల క్లేశాలను నివారించుటకు గల సంస్థాగత ఏర్పాట్లు.

## 27.1 పరిచయం

అభివృద్ధి చెందుతున్న దేశాలలో పాలనావ్యవస్థ ఎలా పనిచేస్తుందనే విషయం మనం క్రిందటి భాగంలో చదువుకున్నాం. అయితే ప్రభుత్వ పాలనా తత్వవేత్త అయిన రిగ్స్ చెప్పినట్లు పాలనా వ్యవస్థ లాంఛనత్వం, అతివ్యాప్తి, భిన్నత్వం అనే లక్షణాలను గోచరింపజేస్తుందనే విషయం మరొకసారి గుర్తుకు తెచ్చుకోవటం ఎంతైనా అవసరం. ఎందుకంటే పౌరుల అవసరాలను తీర్చడంలో పాలనా వ్యవస్థలు నిర్లక్ష్యవైఖరిని కలిగివుంటాయనే విషయం మనం తరుచుగా వింటూఉంటాం. కనుక, అందుకు పౌరనియంత్రణ పద్ధతులను గూర్చి తెలుసుకునేముందు పౌర నియంత్రణకు సిద్ధాంత ప్రాతిపధిక నేర్పరచే ప్రమేయాలను గూర్చి మనం ముందు తెలుసుకుందాం.

## 27.2 నియంత్రణ అవసరం

ప్రజాస్వామిక విధానంలో ఎన్నికలే ముఖ్యనియంత్రణ సాధనమని చెప్పవచ్చు. ఐదు సంవత్సరాల కొకసారి ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకోవడానికి హక్కు కల్పించబడినందున వారి అవసరాలను తీర్చని ప్రభుత్వాన్ని దించివేసి వేరే ప్రభుత్వాన్ని ఎన్నుకొనే హక్కు ప్రజలకు కలదనేది నిర్వివాదాంశం. అయితే ఇది ఒక సమగ్రమైన స్థాయిలోనే జరుగుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిపాలనపై ప్రజలు కొంత నియంత్రణను కలిగి యుంటారు. కానీ నియంతృత్వం లేదా రాజరిక వ్యవస్థలలో దాని ప్రసక్తే రాకపోవచ్చు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పాలవ్యవస్థలతో ఎడతెరపిలేని పరస్పర చర్యలను కలిగి వుంటారు. దీని ద్వారా ప్రజలు పాలనావ్యవస్థల అనుకూల లేదా ప్రతికూల ప్రభావానికి లోనుకాబడతారు. అయితే పాలనా వ్యవస్థలోని ఈ ప్రతికూల కారకాలను తనిఖీ చేయుటకు పౌరుల నియంత్రణ వుండాలనేది సాధారణంగా అందరు కోరుకునేదే.

ఈ విధమైన నియంత్రణ కేవలం ఉద్యోగిస్వామ్య వ్యవస్థ సక్రమంగా పనిచేయటానికేగాక పాలనా వ్యవస్థ పనిచేయు తీరులో ఎదురౌతున్న సమస్యలను అధిగమించుటకు ప్రజలు, పాలకులు కలిసి పనిచేయడానికి కూడా దోహదం చేస్తుంది. ఇందుకు సంబంధించి ఒక సందర్భంలో మాట్లాడుతూ నెహ్రూగారు ఇలా అంటాడు. "నిఘా అనేది ప్రజాస్వామ్యానికి చెల్లించాల్సిన మూల్యం. పాలనావ్యవస్థకు, ప్రజలకు మధ్య ఉండు ఎడతెగని సంబంధమే ఏ ప్రజాస్వామిక వ్యవస్థ మనుగడకైనా కావలసిన ముఖ్యాంశం". ఈ పాఠ్యాంశంలోని మొదటి భాగంలో పేర్కొన్నట్లు అభివృద్ధి చెందుతున్న దేశాల పాలనా వ్యవస్థలు నిర్వహించు పనులు విపరీతంగా పెరిగిపోయాయి. ఒకనాడు కేవలం శాంతిభద్రతల పరిరక్షణ, శిస్తు వసూళ్ళకే పరిమితమైన పాలనావ్యవస్థల విధులు నేడు విస్తరించడమే గాక వివిధ రూపాలగా రూపొందాయి. అందువలన శీఘ్రగతిన పరివర్తన చెందుతున్న సమాజాలలోని ప్రభుత్వాలు ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నాయి. ఈ సమాజంలోని పాలనా వ్యవస్థలు లాంఛనత్వం, భిన్నత్వం, అతివ్యాప్తి అనే లక్షణాలను కలిగియున్నాయి. దీనికితోడు పౌరుల అవసరాలు లేదా ప్రజా సమస్యలయెడ నోరుమెదపని ఉద్యోగిస్వామ్యం తన అసమర్థతను ప్రదర్శిస్తోంది. ఉద్యోగులకు తగిన సమయం, కావలసిన ప్రత్యేక నిపుణతలు, ప్రజలయెడ సానుకూల భావం లేకపోవడం వలన అభివృద్ధి చెందుతున్న సమాజాలలోని ఉద్యోగిస్వామ్యం ప్రజా అవసరాలు, సమస్యలను తీర్చలేకపోతు న్నది. అందుకు ఉద్యోగులలో ప్రతికూల వైఖరిని తొలగించుటకు సంస్థాగత ఏర్పాట్లు చేయబడ్డాయి. అయితే ఆశించిన మేరకు అవి పనిచేయడంలేదు. ఉదాహరణకు మనం పురపాలక సంఘకార్యాలయం పనిచేయడాన్ని తీసుకుంటే, దేశంలోని పౌరులు తమ నిత్యజీవితంలో సాధారణంగా ఎలాంటి కష్టాలను అనుభవిస్తున్నారో అర్థమౌతుంది. మాటకు మనం ఒక ఇల్లును కట్టాలనుకుంటే అంతకుముందు మనం సంబంధిత అధికారి అనుమతి పొంది అందుకొరకు నిరాక్షేపణ పత్రాన్ని (No Objection Certificate) పొందాల్సియుంటుంది. అయితే మనమొకసారి ప్రజల అనుభవాలను పరిశీలిస్తే అంతా చిన్నవిషయానికే వారు అసంతృప్తికి గురి అయ్యారనేది తెలుస్తుంది. ఈ విధంగా పాలనా ప్రక్రియల యెడ ప్రజలు నిరాశ, ఆశాభంగం చెందినట్లు ఎన్నో ఉదాహరణలున్నాయి. అందుకు ప్రజావసరాలను తీర్చుటకు పాలన ఒక సాధనమనే విషయం ఇంకా గుర్తించాల్సియుంది. పాలనా, ప్రజలు అనే సమస్యకు సంబంధించి మొహిత్ భట్టాచార్య రెండు దృక్పథాలను గుర్తించారు. ఇందులో మొదటిది కారణకారక (Instrumentalist), రెండవది భాగస్వామ్యానికి చెందినది (Participative). ఇందులో ప్రభుత్వ ప్రక్రియ, దాని, యంత్రాంగం ప్రజలకు పాలనా ఆశీస్సులను పొందేదానిగా మొదటి దృక్పథం కలిగియుంటే, రెండవది పాలనా ప్రక్రియలలో ప్రజల భాగస్వామ్యానికి ఆధిక్యతనిచ్చి, పాలన సమర్థవంతంగా పనిచేయడానికి వారి(ప్రజల) భాగస్వామ్యం అత్యంతావశ్యకమని భావిస్తుంది. ఈ విధంగా పాలనా ప్రజలకు మధ్యగల సంబంధం కొన్ని సిద్ధాంతపరమైన సమస్యలను రేకెత్తించాయి.

BRAOU

### మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1

1. ప్రజాస్వామ్య వ్యవస్థలలో ఎన్నికలు ఒక నియంత్రణ సాధనంగా ఎలా పనిచేస్తాయో వివరించండి.

   ......................................................................................................

   ......................................................................................................

   ......................................................................................................

2. పాలనపై పౌర నియంత్రణ అవసరాన్ని వివరించండి.

   ......................................................................................................

   ......................................................................................................

   ......................................................................................................

## 27.3 కొన్ని భావనలు, సమస్యలు

పాలనా వ్యవస్థలు, వాటి ఆశ్రితులు లేదా దానిద్వారా ప్రయోజనం పొందు వారికి మధ్యయున్న సంబంధాలను నిర్దేశించుటలో ఉద్యోగిస్వామ్య వ్యవస్థల నిర్మాణాలు కొన్ని ప్రమాణాలను కలిగివున్నా యని కాట్జ్, డానెట్ (Katz and Danet) అనే రచయితలు పేర్కొన్నారు. అవి:1) నిర్దిష్టత, 2) సార్వజనీనత, 3) మానసిక తటస్థత. అంటే నిర్దిష్టత పాలనా, దాని ఆశ్రితులకు మధ్య వుండే ఒక నిక్కచ్చిత పరిమిత సంబంధాన్ని మాత్రమే తెలియజేస్తుంది. ఉదాహరణకు మనం ప్రభుత్వ పంపిణీ విధానంలో అతిప్రధాన యూనిట్ అయిన రేషన్ షాపు (Ration Shop) నే తీసుకుంటే పచ్చకార్డు (green card) కలవారు తగిన పైకమిచ్చి కొంత ప్రమాణంలో బియ్యం కావాలన్నపుడు ఈ రేషన్ షాపు ఇన్-చార్జిగా వున్న వ్యక్తి పచ్చ కార్డు గల వ్యక్తి అందులో నిర్ణయించిన మేరకు ఎంత మరియు ఎటువంటి రకం బియ్యం పొందడానికి అర్హుడో అంతే ఇచ్చేటట్లు చూస్తాడు. **సార్వజనీనత** అంటే కొన్నినియమాల ప్రకారం తెలపిన ఒక సమూహం లోని వ్యక్తులకు సమానమైన రీతిలో రేషన్‌ను పంపిణీ చేయడమన్నమాట. ఇదే వివరణను తీసుకుంటే పచ్చకార్డు కలిగిన ప్రతి వ్యక్తి కొంత మొత్తం బియ్యానికి ఒకే రకమైన ధరను చెల్లించాల్సివుంటుంది. అదేవిధంగా రేషన్ పంపిణీ చేయువ్యక్తి అందరిని ఒకే రకంగా పరిగణించాల్సియుంటుంది. **మానసిక తటస్థత** అంటే ఆశ్రితులందరియెడ నిష్పాక్షిక వైఖరిని ప్రదర్శించడమన్నమాట. దీనికి తోడు ఆశ్రితులు, పాలనావ్యవస్థల మధ్యయున్న సంబంధాన్ని ప్రభావితంచేయు ఇతర కారకాలు కూడా వున్నాయి. వీటిలో ప్రవర్తన, పద్ధతులు మార్పిడి చేసుకొను వనరులు ఇమిడి యున్నాయి. **ప్రవర్తన** అంటే మాటకు ఒక ప్రభుత్వ అధికారి ఒక పంచాయితీ లేదా పురపాలక సంఘకార్యాలయంలో ప్రజాప్రతినిధులతోటి మాట్లాడుట లేదా అతనితో పరిచయం చేసుకొనే విధానాన్ని తెలుపుతుంది. **పద్ధతులు** అంటే పరస్పర చర్యతో కూడిన పాలనా ప్రక్రియను తెలుపుకుంది. (రేషన్ కార్డును పొందడానికి ముందు చేయు లాంఛనాలు లేదా దానిని పొందడానికి పట్టిన కాలం) ఇందులో **వనరులకు** సంబంధించినది చివరి అంశం. మాటకు పచ్చ రేషన్ కార్డు పొందిన తరువాత ఒక వ్యక్తి ఆధాయం పెరిగితే అతను అదే కార్డు మీద రేషన్ పొందడానికి అర్హుడా! లేదా ఒక వ్యక్తి ఇతర వ్యక్తులెవరు పరిచయం చేయకుండానే ఒక బ్యాంకులో తన ఖాతాను తెరువగలడా?

ఈ విధంగా నిర్మాణాత్మక ప్రమాణాలు పైన చర్చించిన మూడు పరస్పర చర్యల దృక్కోణాలు ఒక ప్రత్యేక పరిస్థితులలో ఉద్యోగిస్వామ్యం ఆశ్రితుల మధ్యయున్న సంబంధాన్ని అవగాహన చేసుకోవటానికి ఉపయోగకరమైనవి.

పాలన దాని ఆశ్రితుల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొనాలని ఆశిస్తూ పౌరుల అవసరాలను తీర్చేవిధంగా ఉద్యోగిస్వామ్య వ్యవస్థలో మార్పులు తేవాలని ఎంతోమంది రచయితలు సిఫారసులు



BRAOU

చేసారు. ఇందుకు సంబంధించి ఎన్నో అధ్యయనాలు వెలువడ్డాయి. అందులో పీటర్ బ్లా అనునతడు వ్యవస్థ, ఆశ్రితుల మధ్యగల సంబంధాలను వివిధ దృక్కోణాలలో చర్చించి ఆశ్రితుల సంక్షేమాన్ని మెరుగుపరచుటకు ఉద్యోగిస్వామ్యాన్ని వృత్తిపరమైనదిగా చేయాలని భావించాడు. అదే విధంగా కాట్జ్, డానెట్ అను రచయితలు పాలనా-పౌరుల మధ్య గల సంబంధాల విషయంలో వివిధ అంశాలను గూర్చి చర్చించారు. ఇందులో వీరి సంబంధాలపై ఎక్కువ ప్రభావాన్ని చూపించే ఉద్యోగిస్వామ్య ఆధిపత్యాన్ని ప్రత్యేకంగా పేర్కొనవచ్చు. శీఘ్రగతిన మార్పులు తెచ్చుటలో ఉద్యోగిస్వామ్యం సాంఘిక, ఆర్థిక వ్యవస్థలకు ఒక సాధనంగా ఉపయోగపడాలని చెప్పబడింది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. కాట్జ్, డానెట్‌ల ప్రకారం పాలనా వ్యవస్థలు, దాని ఆశ్రితుల (beneficiaries) సంబంధాలను నిశ్చయించే కారకాలు ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

2. ఉద్యోగిస్వామ్యం, ఆశ్రితుల మధ్య గల సంబంధాలను అధ్యయనం చేసిన పరిశోధకుల పేర్లను చూపించండి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 27.4 పెరుగుతున్న ప్రజల అసంతృప్తి

ప్రభుత్వ కార్యకలాపాలను విస్తృతపరిచి, ప్రజలు పాలనలో పాల్గొనునట్లు చేయుటకు అవసరమైన సంస్థాగత ఏర్పాట్లను ప్రోత్సహించడం (ఉదా. పంచాయితీరాజ్), మరియు పాలనా ప్రక్రియలను సూక్ష్మీకరించడం ద్వారా పాలనావిధానాన్ని మార్చుటకు ప్రయత్నాలు కొనసాగాయి. ఈ ప్రయత్నాలను విశ్లేషించడానికి ముందు పాలనను గూర్చి సాధారణంగా ప్రజలు మాట్లాడేదాన్ని గూర్చి మనం కొంచెం తెలుసుకుందాం. మోహిత్ భట్టాచార్య తను రచించిన ప్రభుత్వ పాలనా శాస్త్రంలో దీన్ని గూర్చి చాలా చక్కగా చెప్పాడు. ఇందులో ఇతను కొన్ని విషయాలను పేర్కొన్నాడు. అవి: (1) ప్రభుత్వ వ్యవస్థలోని ప్రక్రియలగూర్చి పౌరులు తెలుసుకోకపోవడం, (2) క్రింది స్థాయిలోని అధికారుల నిస్సహాయ, నిర్లక్ష్యవైఖరి, (3) ప్రభుత్వ దిన వ్యవహారాలలో మితిమీరిన జాప్యం, (4) పాలనలో ఆశ్రిత పక్షపాతం, (5) అవినీతి, (6) పనులను నెరవేర్చుకోవడంలో పైరవీకారులు, మధ్యవర్తుల మీద ఆధారపడటం. అయితే భారత దేశంలోని పాలనా వ్యవస్థకు సంబంధించి పై అంశాలన్నీ సాధారణంగా ప్రజలు మాట్లాడుకునే మామూలు విషయాలే.

## 27.5 క్లేష నివారణ యంత్రాంగాలు

ఏది ఏమైనా ఆసియా, లాటిన్అమెరికా, ఆఫ్రికా వలెగాక పాశ్చాత్యదేశాలు సమర్థవంతమైన పాలనా వ్యవస్థలను రూపొందించుకున్నాయి. అయితే ఇది కేవలం ఈ దేశాలు సంపన్నవంతంగా వుండటం, బాగా వృద్ధి పొందిన అంతర్గత ప్రమాణాలు, నీతిసూత్రాల మూలంగానేకాక రాజకీయ పార్టీలు, పత్రికలు, ప్రజాభిప్రాయం అనే రాజ్యాంగేతర సంస్థల నిఘా మూలంగా కూడా అని చెప్ప వచ్చు. ఈ పాశ్చాత్య దేశాలు కూడా ఉద్యోగిస్వామిక వ్యవస్థను శోధించి ప్రభుత్వ పాలన ప్రజల

BRAOU

అవసరాలను తీర్చేవారికి సేవలను కల్పించేవిధంగా పాలను రూపొందించుటకు సంస్థాగత నియంత్రణ యంత్రంగాల అవసరాన్ని గుర్తించాయి. ఈ సంస్థాగత ప్రయత్నాలలో (1) అంబుడ్స్‌మన్, (2) పాలనా కోర్టులు, (3) ప్రొక్యూరేటర్, (4) కేంద్రవిజిలెన్స్ కమీషన్ (5) లోకాయుక్తమున్నగునవి. మనమిప్పుడు వీటిని గూర్చి తెలుసుకుందాం.

## 27.5.1 అంబుడ్స్‌మన్

పౌరుల క్లేష నివారణ కొరకు ఏర్పాటుచేసిన అంబుడ్స్‌మన్ అనే వ్యవస్థ స్వీడన్ దేశ ప్రత్యక్ష ప్రజాస్వామ్య ఫలితమని చెప్పవచ్చు. ఇది 1809 ముందే ఉనికిలోనికి వచ్చింది. నిరంకుశ పాలనా నిర్ణయాలకు వ్యతిరేకంగా వచ్చు విన్నపాలను సులభంగానూ, అతి త్వరగానూ పరిష్కరించే సాధనంగా తోచినందున రెండవ ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచములోని నలుమూలల దేశాలను ఆకర్షించింది.

స్వీడన్ భాషలో **అంబుడ్స్‌మన్** అంటే, 'పాలన న్యాయపరమైన చర్యలకు వ్యతిరేకంగా వచ్చు పిర్యాదులను పరిష్కరించుటకు శాసనసభ ద్వార నియమించబడిన అధికారి' అని అర్థం. అంబుడ్స్ మన్ అనేది శాసనాత్మకతమైన పదవి. దీనిద్వారా నియామకము చేసుకోబడేవ్యక్తి రాజకీయంగా ఇతను శాసన సభకు దూరంగా వుంటాడు. అయితే అతని ఎంపిక విషయంలో సాంప్రదాయకంగా జరిగేది ఏమిటంటే అన్ని రాజకీయ పార్టీల విశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తి ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోవటం అనే సూత్రం ఆధారంగా నియమించుకోవడం జరుగుతుంది. ఒక నిష్పాక్షికమైన పరిశోధకుడిగా అంబుడ్స్‌మన్ పరిశోధనలు జరిపి నిష్పాక్షికమైన వాస్తవాలను సేకరించి శాసన సభకు నివేదిస్తాడు. ఇతడు న్యాయస్థానాలను, పాలనా ఏజెన్సీలను తనిఖీచేయు అధికారాన్నికలిగియుంటాడు. అయితే అంబుడ్స్‌మన్ పరిశోధనలు జరిపించటంలో తనకున్న అధికారంవల్ల ఒక విషయం శాసన సమర్ధం కాదని కొట్టివేయుటకుగాని లేదా ఒక నిర్ణయాన్ని తిప్పిపంపడానికిగాని వీలులేదు. అతనికి న్యాయస్థానాలు, పాలనా ఏజెన్సీలపై ప్రత్యక్ష నియంత్రణాధికారం కూడా లేదు. కాని ఇందుకు కావలిసిన బలం అంతా ఈ విషయాలకు సంబంధించి వార్తాసాధనాలు, ఇతర రకంగా మమ్మురంగా ప్రచారం జరిపించడంపైననే ఆధారపడి ఉంటుంది. అంబుడ్స్‌మన్ సాధారణంగా పాలనా నిర్ణయాలకు వ్యతిరేకంగా తనకందిన విన్నపాలు, నిందారోపణల ఆధారంగానే కేసులను విచారణ జరిపిస్తాడు. అయితే కొన్ని సందర్భాలలో అతను చొరవ తీసుకుని కూడా కొన్ని విషయాలను పరిశోధిస్తాడు. నిరంకుశ పాలనా నిర్ణయాలకు వ్యతిరేకంగా వచ్చే విజ్ఞప్తులను అతి సులభంగా, అతి త్వరగా పరిష్కరించడానికి **అంబుడ్స్‌మన్** అనేది అతి చౌకగల సాధనం. అందువల్ల ప్రపంచంలోని అన్ని దేశాలలోనూ ఇది ప్రఖ్యాతి చెందిన సంస్థాగత ప్రయత్నంగా పేరుపొంది అధికారతత్వపు నిరంకుశవాదానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఒక పునాదిరాయిగా పనిచేస్తుంది.

BRAOU

## 27.5.2 పాలనా కోర్టులు

పౌర క్లేశ నివారణకు సంబంధించిన సంస్థాగత ప్రయత్నాలలో ఫ్రెంచి విధానానికి చెందిన పాలనా కోర్టులు ముఖ్యమైనవి. ఇవి ఒక ప్రత్యేకమైన గుర్తింపు పొంది కోర్టుల క్రమానుగత శ్రేణిలో ప్రముఖస్థానాన్ని సంతరించుకున్నాయి. ఒక ప్రభుత్వ ఉద్యోగికి వ్యక్తిగతంగా విధించే శిక్షకు, సాధారణ న్యాయస్థానాలలో అతనిపైదావా వేయువిషయాలను, ఒక ఉద్యోగి చేయుపాలనాపరమైన పొరపాట్లకు మధ్య వ్యత్యాసం చూపించబడింది. అయితే పాలనా కోర్టుల పరిధిలోకి పాలనా పరమైన పొరపాట్లు మాత్రమే వస్తాయి. పాలనా నిర్ణయాలు చెల్లవని చెప్పడానికి లేదా పాలనచే నిర్లక్ష్యము చేయబడిన ఒక విషయానికి సంబంధించిన హక్కును గుర్తించడానికి తగిన నివారణోపాయము సూచించడానికి పాలనా కోర్టులకు అధికారం ఉంది. ఇటువంటి వ్యవస్థ బెల్జియం, టర్కీ, గ్రీకు మొదలగు దేశాలకు వ్యాపించడం దీని పని సామర్ధ్యానికి నిదర్శనం.

## 27.5.3 ప్రొక్యూరేటర్

పాలనా క్లేశాలను నివారించుటకు ఏర్పరచుకొన్న ఇటువంటి వ్యవస్థలు ఉదారవాద ప్రజాస్వామ్య రాజకీయాలకు మాత్రమే పరిమితం కావు. రష్యా, చెకోస్లోవేకియా, హంగేరి, పోలాండ్, రుమేనియా

వంటి సామ్యవాద దేశాలలో కాడా 'ప్రాక్యూరేటర్' అనే వ్యవస్థలున్నాయి. సాధారణంగా ఇది ఒక కేంద్ర వ్యవస్థను, వివిధ ఇతర కార్యాలయాలను కలిగియుంటుంది. ఏదేని నష్టం జరిగిందని భావించిన పౌరుడు ఈ న్యాయాధికారి దగ్గర విన్నవించుకోవడానికి హక్కు కలదు. ఈ న్యాయాధికారి (Procurator) సంబంధిత అధికారిని చర్య తీసుకోమని ఆజ్ఞాపించవచ్చు. కొన్నిసార్లు ఈ అధికారి తన స్వంతనిర్ణయం మేరకు కేసును విచారించవచ్చు. ఇది తనకందిన ఫిర్యాదులను భద్రపరచుటకు బాధ్యత వహిస్తుంది. అదే విధంగా పాలనలోని అన్ని స్థాయిలలోను ప్రజలకు న్యాయం చేకూర్చేటట్లు చూస్తుంది.

భారతదేశం వంటి దేశాలను పరిశీలించే ఇక్కడ కార్యనిర్వాహకశాఖ అభివృద్ధిచెందిన పాశ్చాత్య సమాజాలలోని కార్యనిర్వాహక శాఖ కంటే బలిష్ఠంగా ఉంటుంది. ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చి నప్పటినుండి అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కువగా చేపట్టాలనే తపన, కొంతవరకు వలసవాద రీతులు వేళ్ళూనికొని యుండటం మూలంగానే అని చెప్పక తప్పదు. ఒకప్రక్క 'అభివృద్ధి' పంథాలో పాలనా ఏజెన్సీలు పుట్టగొడుగుల, మాదిరిగా పుట్టుకొస్తున్న, మరోప్రక్క అవి ఇంకా వలసవాద విధానాలనుండి దూరం కాలేకుండా ఉన్నాయి. మనకు తరచుగా కనిపించేదేమిటంటే పాలనా వ్యవస్థ ప్రజలకు సేవలను కల్పించడంకంటే కేవలం అధికారం పైననే దృష్టి కేంద్రీకరించే స్వభావాన్ని కలిగియున్నందున, ఇది (పాలనావ్యవస్థ) న్యాయకత్వ ఏర్పాటువాద వైఖరిని కొనసాగిస్తుంది. సామ్రాజ్యవాద పాలకుల అవసరాలను తీర్చేందుకై ఏర్పాటు చేసుకోబడ్డ భారత పాలనా వ్యవస్థ, అది ఇంకా మారే పరిస్థితులకు అనుగుణంగా మార్పుచెందే ప్రక్రియలోనే ఉంది.

## 27.5.4 కేంద్ర విజిలెన్సు కమీషన్

పై అంశాన్ని దృష్టిలో ఉంచుకొని మనం పాలనలో అవినీతి, అన్యాయాన్ని అరికట్టుటకు సంస్థాగత ఏర్పాట్లు చేయువిషయాన్ని పరిశీలించాల్సి ఉంది. పాలనాపరమైన మార్పులుచేసి కొన్ని నియంత్రణ సంఘాలను ఏర్పరచుటలో సలహాలు ఇచ్చుటకు కాలానుగతంగా ఎన్నో కమిటీలు, నియమించబడ్డాయి. అందులో అవినీతి నిర్మూలించుటకు 1964 లో ఏర్పాటుచేసిన సంతానం కమిటీ, పాలనా సంస్కరణల సంఘం (1966), కాలానుగుణంగా ఏర్పాటుచేసే లోకమీషన్లు ఇందుకు కొన్ని ఉదాహరణలు. వివిధ తరగతుల ప్రభుత్వోద్యోగులచే అవసరమైన నియంత్రణ పద్ధతులను రూపొందించుకోవడం అవసరమని సంతానం కమిటీ భావించింది. ఈ కమిటీ సిఫారసుల ననుసరించి 1964లో కేంద్రస్థాయిలోను, దాని తరువాత ఇతర రాష్ట్రాలలో 'విజిలెన్స్ కమీషన్లు' ఏర్పాటు చేయబడ్డాయి. వివిధ ప్రభుత్వ శాఖలలోను, ప్రభుత్వ యాజమాన్య సంస్థలలో అవినీతిని నిర్మూలించుటకు నిఘా విభాగాలు (విజిలెన్స్ సెల్స్) ఏర్పరచబడ్డాయి. ఇప్పుడు మనం కేంద్ర విజిలెన్స్ కమిటీ నిర్మాణాన్ని గురించి సంక్షిప్తంగా తెలుసుకుందాం.

కేంద్ర విజిలెన్స్ కమీషన్‌కు అధిపతి కమీషనర్. ఇతడు రాష్ట్రపతిచే నియమించబడతాడు. అతని విధి నిర్వహణలో తోడ్పడటానికి సచివాలయ, ఇతర సాంకేతిక సిబ్బంది ఉంటుంది. ఈ కమీషన్ పాలనా ప్రభావానికి గురికాబడిన ప్రజల ద్వారా, వార్తాపత్రికలు, నివేదికలు, ఆడిట్ నివేదికలు, పార్లమెంటు సభ్యులుచేసే ఆరోపణల ద్వారా ఫిర్యాదులను స్వీకరిస్తుంది. ఫిర్యాదులు అందిన వెంటనే ఈ కమీషన్ విషయాన్ని సంబంధిత మంత్రిత్వశాఖకు విన్నవించవచ్చు, లేదా కేసును నమోదు చెసుకొని విచారణ జరిపించమని కేంద్రనేరపరిశోధన సంస్థ (Central Bureau of Investigation) ను ఆదేశించవచ్చు. గజిటెడ్ అధికారులు, ఇతర సమానమైన హోదాగల అధికారులు ఈ కమీషన్ అధికార పరిధిలోకి వస్తారు. అయితే కేంద్ర విజిలెన్స్ కమీషన్ అంబుడ్స్‌మన్‌కు ప్రత్యామ్నాయం కాకపోవచ్చు, కాని ఇది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిస్వామ్య యంత్రాంగ విస్తరణ అని చెప్పవచ్చు. అందులోను అధికారం గల మంత్రులు, ఇతర రాజకీయ శక్తులచే దీని వ్యవహారాలు కుదించబడ్డాయి. అందుచే పౌరులక్లేశ విచారణ విషయానికి ఎక్కువ ప్రాధాన్యత నిచ్చిన 1966 పాలనా సంస్కరణల సంఘం ప్రజాస్వామ్యం సమర్థవంతంగా పనిచేయడానికి అంబుడ్స్‌మన్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని భావించింది. అందువలన పౌరుల క్లేశాలను నివారించుటకు **'లోక్‌పాల్'**, **'లోకాయుక్త'** అనే రెండంచల వ్యవస్థతో కూడిన యంత్రాంగాన్ని ఏర్పరచాలని ఈ సంఘం సిఫారసు చేసింది. ఇందులో మొదటిది,

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలోని మంత్రులు, కార్యదర్శులకు సంబంధించిన ఆరోపణలను విచారిస్తే, రెండవది (లోకాయుక్త) కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో. స్థాపించబడి ఇతర ఉద్యోగస్తుల (ఉద్యోగిస్వామ్యం) కు సంబంధించిన ఆరోపణలను విచారిస్తుంది. లోక్‌పాల్, లోకాయుక్తలను ఏర్పాటు చేయుటకు 1968, 1971, 1977 లలో పార్లమెంటులో శాసనాలను ప్రవేశ పెట్టారు. అయితే ఆయా సంవత్సరాలలో పార్లమెంటును రద్దుచేయడంతో ఈ శాసనాలన్ని నిలిపివేయబడ్డాయి. 1989లో మరల లోకపాల్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

### 27.5.4 లోకాయుక్త

భారతదేశంలోని కొన్ని రాష్ట్రాలు అంబుడ్స్‌మన్‌ను పోలిన వ్యవస్థలను స్థాపించుకొన్నాయి. ఉదాహరణకు వ్యవస్థను పట్టిపీడిస్తున్న అవినీతిని నిర్మూలించుటకు, పాలనలో జాప్యాన్ని తొలగించడానికి, ఇతర లోపాలను నివారించడానికి మహారాష్ట్రలో 1971 లోనూ, రాజస్థాన్, బీహార్ రాష్ట్రాలు 1973లో తమ తమ లోకాయుక్త వ్యవస్థలను ఏర్పరచుకొన్నాయి. అయితే ఈ నూతన వ్యవస్థల పని విధానం, ప్రభావానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించడానికి కూలంకషమైన అధ్యయనాలు ఇంకా చేయవలసివుంది.

మంత్రులు, ఉద్యోగస్తులకు సంబంధించిన అవినీతి ఆరోపణలను విచారించడానికి అధికారం కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1983లో కాయుక్తను నియమిస్తూ ఒక చట్టాన్ని రూపొందించింది. అదే సమయంలో ఉన్నత ఉద్యోగస్తులలో అవినీతిని నిర్మూలించుటకు ప్రభుత్వం ధర్మ మహామాత్రను ఏర్పాటు చేసింది. అయితే విధి నిర్వహణలో లోకాయుక్త, ధర్మమహామాత్ర మధ్యన కొన్ని సమస్య ఉత్పన్నమైనందున తరువాత ధర్మమహామాత్రను రద్దుచేయడం జరిగింది. ఇప్పుడు మనం లోకాయుక్త అధికారాలు, విధులను గూర్చి చర్చిద్దాం.

#### (1) అధికార పరిధి:

అవినీతిని నిర్మూలించి పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1983 లో లోకాయుక్త, ఉపలోకాయుక్త వ్యవస్థలను సృష్టించింది. పాలనలో ఆశ్రిత పక్షపాతం, జాప్యం, అవినీతిని నిర్మూలించడానికి విచారణ జరిపించుటకు దీనికి తగిన అధికారాలు కల్పించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా దీని అధికార పరిధిలోకి వస్తుంది. ముఖ్యమంత్రి మినహా ఆంధ్రప్రదేశ్‌కు చెంది ఇంతకుపూర్వం వివిధ మంత్రి పదవులు చేపట్టినవారు, ప్రస్తుతం వివిధ మంత్రి పదవులు నిర్వహిస్తున్నవారు, పార్లమెంటు కార్యదర్శికూడా లోకాయుక్త అధికార పరిధిలోకి వస్తారు. ఇంకా అన్ని జిల్లా పరిషత్తుల చైర్మన్లు, మున్సిపల్ కార్పోరేషన్ల మేయర్లు, అన్ని మున్సిపల్ కౌన్సిళ్ళ చైర్మన్లతోసహా అన్ని కార్పోరేషన్లు, కంపెనీలు, సహకార సంఘాల చైర్మన్లందరు కూడా లోకాయుక్త పరిధిలోకి వస్తారు. అంతేగాక 1150 రూపాయలకంటే ఎక్కువ నెలసరి జీతం పొందే అధికారులందరు కూడా దీని పరిధిలోకి వస్తారు.

#### (2) లోకాయుక్త నియామకం:

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి, గవర్నరు లోకాయుక్త, ఉపలోకాయుక్తాలను నియమిస్తాడు. అయితే 1983 లోకాయుక్తా చట్టం ప్రకారం లోకాయుక్తగా నియమించబడే వ్యక్తి తప్పనిసరిగా జడ్జి లేక పదవి విరమణచేసిన హైకోర్టు ప్రధానన్యాయమూర్తయి ఉండి, హైకోర్టు ప్రధానన్యాయమూర్తిని సంప్రదించిన తరువాత ఇతని నియామకం చేయాలి. కాని ఉపలోకాయుక్త నియామకం విషయంలో మాత్రం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూచించిన ఐదుమంది జిల్లాల మొదటి గ్రేడు జడ్జీలలో నుండి ఒకరిని ఉపలోకాయుక్తగా నియమించుకోవడం జరుగుతుంది.

BRAOU

**(3) కొన్ని నియమనిబంధనలు:**

లోకాయుక్త, ఉపలోకాయుక్తలుగా నియమించబడే వ్యక్తులు లాభంతో కూడిన పదవిని చేపట్టియుండరాదు. అంతేగాక పార్లమెంటులోగాని, శాసనసభలోగాని సభ్యుడైయుండరాదు. ఇతను ఏ రాజకీయ పార్టీలో సభ్యుడుగాకూడా ఉండరాదు.

**(4) పదవికాలం:**

లోకాయుక్త, ఉపలోకాయుక్తల పదవీకాలం ఐదు సంవత్సరాలు. వీరు పునర్నియామకానికి అనర్హులు. అదే విధంగా తమ పదవీకాలం ముగిసిన తరువాత ప్రభుత్వ లేదా స్థానిక సంస్థలు, కార్పోరేషన్ లేదా ప్రభుత్వ కంపెనీలలో ఉద్యోగం చేయడానికి అనర్హులు.

**(5) తొలగింపు:**

ఒకవేళ లోకాయుక్త, ఉపలోకాయుక్తలపై విచారణ జరిపినపుడు వారి దుష్ప్రవర్తన, అసమర్థత నిరూపించబడినప్పుడు వీరిని తొలగించడానికి గవర్నరుకు అధికారం కలదు అని లోకాయుక్త చట్టంలో ఉంది. రాష్ట్రశాసనసభ ఒక తీర్మానాన్ని ఆమోదించి వీరిని తొలగించమని గవర్నరుకు సిఫారసు చేయవచ్చు. అయితే ఆ తీర్మానాన్ని ఆమోదించడానికి హాజరైన వారిలో రెండింట మూడొంతుల సభ్యులు బలపరచాలి.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. పాలనపై ప్రజలు వ్యక్తపరిచే అభిప్రాయాలెట్టివి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. పాలనపై నియంత్రణ కలిగి యుండటానికై ప్రపంచ వ్యాప్తంగా ఉన్నకొన్ని వ్యవస్థల పేర్లను పేర్కొనండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

3. క్రింది వాటిని జతపరచండి

| | | |
|---|---|---|
| (అ) అంబుడ్స్‌మన్ | ( ) | 1. భారతదేశం |
| (ఆ) పాలనా కోర్టులు | ( ) | 2. భారతదేశం |
| (ఇ) ప్రోక్యూరేటర్ | ( ) | 3. స్వీడన్ |
| (ఈ) కేంద్ర విజిలెన్స్ కమీషన్ | ( ) | 4. రష్యా |
| (ఉ) లోకాయుక్తా | ( ) | 5. ఫ్రాన్స్ |
| (ఊ) పార్లమెంటరీ కమీషన్ | ( ) | 6. బ్రిటన్ |

4. ఆంధ్రప్రదేశ్‌లోని లోకాయుక్త విధులెట్టివి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

BRAOU

## 27.6 సారాంశం

ఈ విధంగా పౌరుల క్లేశాలను నివారించడానికై కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలలోను ఎన్నో సంస్థాగత ప్రయోగాలు చేపట్టబడ్డాయి. అయితే పౌరుల సమస్యలకు, క్లేశాలకు ఇంకా పూర్తిగా పరిష్కారం కనుక్కోబడలేదు. ప్రజలతో ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం ఉన్నచోట ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజలు చాలా అసంతృప్తిగా ఉంటున్నారు. అలాగే పాలనలో అవినీతి, అసమర్థతలు అనివార్యంగా కొనసాగుతూనే ఉన్నాయి. అవినీతి, జాప్యం, ఇతర లోపభూయిష్టాలవల్ల సాధారణ పాలన కుంటుపడకుండా చూడడానికి ఎన్నో పాలనా ఏజెన్సీలు, న్యాయస్థానం ఉన్నప్పటికి అంబుడ్స్‌మన్ వ్యవస్థ పాలనను సమర్థవంతంగా రూపొందించుటకు బాగా తోడ్పడుతుంది. అయితే క్రింది స్థాయిలోని అసమర్థతవల్ల కేసులు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి కేసులన్నింటిని అంబుడ్స్‌మన్ వ్యవస్థకే నెట్టితే అధిక పనిభారంవల్ల ఈ వ్యవస్థ పతనమయ్యే ప్రమాదముంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కేవలం ఇటువంటి అధికారులను నియమించుకొన్నంత మాత్రాన పౌరక్లేశాలు నివారించబడవని పాలనా సంస్కరణల సంఘం చెప్పింది. అందువల్ల సాధారణ ప్రభుత్వ యంత్రాంగం పరిష్కరించలేని కేసుల విషయంలో మాత్రమే ఈ వ్యవస్థలు అంతిమ క్లేష నివారణ వ్యవస్థలవలె పనిచేస్తాయి.

## 27.7 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

1. ప్రజాస్వామ్య దేశాలలో ఐదు సంవత్సరాలకు ఒక పర్యాయం తమ ప్రతినిధులను ఎన్నుకునే అధికారం ప్రజలకు ఉంది. అంటే ప్రజల ఆశలను, వారికి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చని ప్రతినిధులను, పార్టీలను తిరస్కరించే అధికారం ప్రజలకు ఉంది.

2. ఉద్యోగుల ప్రతికూల వైఖరిని అరికట్టడానికి, పాలన ప్రజాసమస్యల యెడ ప్రతిస్పందించడానికి పాలనపై పౌర నియంత్రణ అవసరం ఉంటుంది.

### అభ్యాసం 2

1. పాలనా వ్యవస్థలు-దాని ఆశ్రితుల మధ్యగల సంబంధాలను నిశ్చయించే కారకాలలో ప్రధానమైనవి (అ) నిర్దిష్టత, (ఆ) సార్వజనీనత, (ఇ) మానసిక తటస్థత.

2. పీటర్ బ్లా, కూన్జ్, జానోవిట్జ్, ఈసెన్‌స్టాడ్ (Eisenstadt) ముఖ్యులు.

### అభ్యాసం 3

1. జవాబుకోసం 27.4 చూడండి.

2. అంబుడ్స్‌మన్, పాలనా కోర్టులు, ప్రొక్యూరేటర్, పార్లమెంటరీ కమీషనర్, విజిలెన్స్ కమీషన్, లోకాయుక్త.

3. అ - 3, ఆ - 5, ఇ - 4, ఈ - 2, ఉ - 1, ఊ - 6

4. పాలనలో జాప్యం, అవినీతి వంటి ఆరోపణలు వస్తే వాటిని విచారణ చేయడానికి అధికారం ఉంది.

B R A O U

## 27.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. ఈ కింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయుండి.**

1. పరిపాలనపై పౌర నియంత్రణను గూర్చి రాయుండి.
2. ఆంధ్రప్రదేశ్ లోని లోకాయుక్త విధులను, అధికారాలను వివరించండి.
3. పరిపాలన, పౌరుల మధ్య సంబంధాల విషయంలో తలెత్తు సిద్ధాంతపర సమస్యలు పేర్కొనండి.
4. పౌరుల అవసరాలపై పాలనావ్యవస్థ సానుభూతి కలిగియుండాలని మీరెందుకు తలుస్తారు.

**II. ఈ కింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయుండి.**

1. అంబుడ్స్‌మన్ ప్రాధాన్యత ఎట్టిది.
2. పాలనా కోర్టులు పనిచేయుతీరు ఎట్టిది.
3. పౌరుల క్లేశాల (Grievances) ను నివారించడానికి ఏర్పరచిన సంస్థలను పేర్కొనండి.

## 27.9 సంప్రదింపు గ్రంథాలు


1. R.B. Jain : Contemporary Issues in Indian Administration, Vishal Publications, New Delhi. 1976.
2. Mohit Bhattacharya : Public Administration.
3. Avasthi & Maheshwari : Public Administration.


రచయిత : ఐ. రామబ్రహ్మం

BRAOU

# భాగం-28 : పరిపాలనపై శాసనశాఖ నియంత్రణ

విషయక్రమం


28.0 లక్ష్యాలు

28.1 పరిచయం

28.2 నియంత్రణ పద్ధతులు

28.2.1 పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో

28.2.2 అధ్యక్ష తరహా ప్రభుత్వంలో

28.3 నియంత్రణ పరిమితులు, ప్రభావం

28.4 సారాంశం

28.5 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

28.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

28.7 సంప్రదింపు గ్రంథాలు


## 28.0 లక్ష్యాలు

పరిపాలనపై శాసన శాఖ నియంత్రణ అవసరం, నియంత్రణ పద్ధతుల గూర్చి ఈ భాగంలో వివరించబడింది. ఇది చదివితే క్రింది విషయాలు వివరించగలుగుతారు.

- శాసన శాఖ నియంత్రణ అవసరం,
- పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలోనూ, అధ్యక్ష తరహా ప్రభుత్వంలోనూ నియంత్రణ పద్ధతులు.

## 28.1 పరిచయం

శాసనశాఖ నియంత్రణ పరిపాలనపై బాహ్య నియంత్రణ యొక్క ఒకరీతి. విశాల దృక్పథంలో, విధానాల రూపకల్పన, సవరణల, ద్వారా నిరాకరణతో సహా చట్టాలు చేయడం, ఆదాయాల పెంపుదల, సరఫరాల మంజూరీతో సహా ద్రవ్యనిధిపై అధికారం ప్రభుత్వ పాలనపై మొత్తం మీద నిర్దేశకత్వం, పర్యవేక్షణ, నియంత్రణ వహించడం ద్వారా శాసనసభ పరిపాలనపై నియంత్రణను అమలు చేస్తుంది. "సమగ్ర శాసనాన్ని (Status) రూపొందించిన శాసనసభ మెజారిటీని అనుసందిస్తూ వెనుకనున్న పార్టీ మద్దతును ప్రతిభింబించే విస్తృత ప్రజాదరణపై ఆధారపడ్డ లక్ష్యాలవైపు శక్తియుక్తుల్నీ, అధికారాన్నీ" దారి మళ్ళించడమే శాసన నియంత్రణ ముఖ్యోద్దేశం.

ఒక ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులతో కూడిన శాసన సభకు పరిపాలన జవాబుదారీ వహించడం సహజమైనదే. ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు, పరిపాలనా వ్యవహారాలకు చెందిన లోపాలను, లోటుపాట్లను గర్తించేందుకు శాసన సభ్యులకు తగినన్ని అవకాశాలు లభించాలి. ఇలా జరగకుంటే, అంతిమంగా సర్వసత్తాక ప్రతిపత్తి వహించే ప్రజల నుండి తనకు దత్తమైన ఆమోద ముద్రను శాసన నిర్మాణశాఖ అవగతం చేసుకొనలేదని చెప్పవచ్చు. శాసన నిర్మాణశాఖ చేసిన చట్టాలను అమలుచేసే పరిపాలనా వ్యవస్థ దాని విధాన నిర్ణయాలకు కార్యరూపం యిచ్చే కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది. ఈ సందర్భంలో శాసన నిర్మాణశాఖ తన వివిధ నియంత్రణ పద్ధతుల ద్వారా పాలనా వ్యవహారాలు శాసన నిర్మాణశాఖ అంతరంగాన్ని ప్రతిభింబించేట్టు జాగరూకత వహించాలి. పరిపాలనపై శాసన నియంత్రణ అంటే ప్రభుత్వం (ఆచరణలో పరిపాలకులు) "దాని

BRAOU

విధానాలు, చర్యలు శాసననిర్మాణశాఖకు అనుగుణ్యంగా వుండేట్లు చేసి, స్పష్టపరిచేందుకు శాసనసభ్యులకు వ్యాఖ్యానించేందుకు, వాటిని మెరుగుపరచేందుకు లేదా, నూతన విధానాలను చేపట్టేందుకు" వున్న విధిని (obligation) నిర్వర్తించడమన్నమాట.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. పాలనపై శాసన శాఖ చేసే నియంత్రణ ఏవిధంగా ఉంటుంది?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 28.2 నియంత్రణ పద్ధతులు

పార్లమెంటరీ తరహాప్రభుత్వమూ లేక అధ్యక్షతరహా ప్రభుత్వమా అనేవిషయంపై ఆధారపడి నియంత్రణ పద్ధతులు మారుతాయి. పార్లమెంటరీ వ్యవస్థలో యదార్థ (defacto) ప్రధాన కార్యనిర్వాహకుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సారథ్యాన మంత్రిమండలి వ్యక్తిగతంగాను, సమిష్టిగాను పార్లమెంటుకు బాధ్యత వహిస్తుంది. కార్యనిర్వాహకశాఖ మంత్రిత్వశాఖలలోని బాధ్యతల్ని నిర్వర్తించే పాలనాధికార్లచేత పనిచేస్తుంది (ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శులు ఆయా సంబంధిత మంత్రుల క్రింద వారి అజమాయిషీలో పనిచేస్తారనే విషయం చెప్పాలి). దీనినే పరిపాలనపై కార్యనిర్వాహక నియంత్రణ అంటారు. వేరే మాటల్లో చెప్పాలంటే పార్లమెంటరీ విధానంలో ప్రభుత్వాధికార్లు శాసన నిర్మాణశాఖకు మాత్రమే పరోక్షంగా బాధ్యత వహిస్తారు.

### 28.2.1 పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో

పార్లమెంటరీ విధానపు ప్రభుత్వంలో పరిపాలనపైగల శాసన నియంత్రణ పద్ధతులను ప్రధానంగా మూడు అంశాలుగా వర్గీకరించి, అధ్యయనం చేయవచ్చు. అవి: (i) ప్రశ్నోత్తరాలు, తీర్మానాలు, చర్చల మూలంగా నియంత్రణ, (ii) ప్రజా ద్రవ్యంపై నియంత్రణ, (iii) సంఘాల ద్వారా నియంత్రణ. వీటిని గూర్చి కొంత వివరంగా తెలుసుకుందాం.

B R A O U

### (1) ప్రశ్నోత్తరాలు, తీర్మానాలు

ప్రశ్నోత్తరాలు : పార్లమెంటరీ విధానపు ప్రభుత్వంలో శాసన నిర్మాణశాఖ వ్యవహారాలు సాధారణంగా ఆసక్తిదాయకమైన, సమాచారంతో కూడిన ప్రశ్నోత్తరాల సమయంతో (Question-Hour) ప్రారంభమౌతాయి. ప్రభుత్వానికి, పరిపాలనకు సంబంధించిన అనేక విషయాలపై సమాచారాన్ని రాబట్టేందుకు, అధికార లోపాలు, దుర్వినియోగంవంటి అంశాలు సభ దృష్టికి తెచ్చేందుకు, లేదా మంత్రినుండి వివరణనుగాని, విధాన ప్రకటననుగాని ఆశిస్తూ సభ్యులు మంత్రులను ప్రశ్నించే వీలున్నది. "ప్రతిపాలనా చర్య ప్రశ్నను రేపుతుంది, ప్రతి ప్రశ్న వాయిదా తీర్మానాన్ని (Adjournment motion), ప్రతి వాయిదా తీర్మానం ఒక పూర్తికాలపు చర్చను పురికొల్పుతాయి." శాసన సభ్యులు అనుబంధ ప్రశ్నలు వేసేందుకు అవకాశం ఉంది. ఈ అనుబంధ ప్రశ్నలు ఒక విధంగా, పరిపాలన నిర్వహించే మంత్రికి తన శాఖపై గల దీక్షాదక్షతలకు పరీక్ష పట్టేవిగా వుంటాయి. అయితే సభాపతి (Speaker) ప్రశ్నలకు అనుమతించే విషయంలో కొన్ని పరిమితులు వున్నాయి. సంబంధిత అంశం న్యాయవిచారణలో వున్నట్లయితే (Sub-judice)ను, మరికొన్ని పరిస్థితుల్లోను ప్రజాశ్రేయస్సు దృష్ట్యా మంత్రి ఒక ప్రశ్నకు సమాధానం యివ్వడం నిరాకరించవచ్చు. ఆ విధంగా మంత్రులపై రాజకీయ అంక్షలు (Checks), 'పాలనలో క్రమశిక్షణకు' ఈ ప్రశ్నలు బలమైన సాధనంగా ఉపయోగపడతాయి. అంటే, పరిపాలన శాసన నిర్మాణశాఖకు దానిద్వారా ప్రజలందరికీ బాధ్యత వహిస్తూ సాగాలనే పూర్తి పరిజ్ఞానంతో, అవగాహనతో నిర్వర్తించాల్సి ఉంటుందన్న మాట. డబ్లు బి. మన్రో (W.B. Manro) మాటల్లో, పార్లమెంటరీ ప్రశ్న న్యాయమూర్తుల విచారణతోను, 'ఖైదీ నిర్బంధం న్యాయసమ్మతమా'

అంటూ చేసిన తాఖీదుతోను (Writ of Habeas Corpus) సమానమన్నమాట. జాతినాడివి శీఘ్రంగా గ్రహించి, తన విధానాలపట్ల, పాలనా వ్యవహారాలపట్ల ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొని, మారుతున్న అవసరాల కనుగుణంగా తన విధానాలను మలచుకొనడానికి యీ ప్రశ్నోత్తరాల సమయం ప్రభుత్వానికి వీలు కల్పిస్తుంది. ఆ విధంగా, ప్రభుత్వ పాలనను మరింత 'ప్రజాయుక్తంగా' బాహాటంగా, ప్రజాపర మైనదిగా చేసేందుకు పార్లమెంటరీ ప్రశ్న ఒక ప్రధాన నియంత్రణ సాధనమని ఉటంకించవచ్చు. దీని ప్రభావంతో "సివిల్ సర్వీసు అధికార్లందరినీ అత్యంత జాగరూకతతో వ్యవహరించేలా చేయవచ్చు" అని పేర్కొన్నాడు.

**వాయిదా తీర్మానం :**

శాసన సభలో సాధారణ వ్యవహారాన్ని ఆటంకపరచి, శాసన సభ్యుడెవరైనా, "అత్యవసర ప్రజా ప్రాధాన్యత" గల అంశంపై ప్రశ్న లేవనెత్తవచ్చు. పోలీసు కాల్పులు, ఉద్యోగులు నిర్వహించే సమ్మెలు, యజమానులు ప్రకటించిన లాకౌట్లు తదితర శాంతి భద్రతలకు చెందిన పరిస్థితులు, పొరుగు దేశాల సైన్యాల మొహరింపువంటి అంశాలన్నింటి పైనా సాధారణ వాయిదా తీర్మానాల ద్వారా ప్రశ్నలు వేయడం జరుగుతుంది. అందుచేతనే పాలనాధికార్లు చాలా అప్రమత్తంగా మెలగుతూ, శాసనసభ సమావేశాలు జరిగే సమయంలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాల్సి ఉంటుంది.

## (2) వాదోపవాదాలు, చర్చలు

పరిపాలనా కార్యకలాపాలను, ప్రభుత్వ సంస్థల కార్యాచరణ ప్రతిభను పరీక్షించి, విపులంగా తనిఖీ చేసేందుకు శాసన నిర్మాణ శాఖకు ప్రధానమైన సాధనాలు వున్నాయి. ప్రభుత్వం తీసుకొన్న విధాన నిర్ణయాలను, కార్యక్రమాలను, పరిపాలనా వ్యవహారాలను కూడా శాసన సభ్యులు వ్యాఖ్యానించి, విమర్శిస్తారు. రాష్ట్రపతి ప్రసంగం (భారతదేశంలోని రాష్ట్రాల్లో గవర్నరు ప్రసంగం, బ్రిటన్‌లోచక్రవర్తి ప్రసంగం) ప్రవేశ పెట్టిన ఒక బిల్లు లేదా ప్రస్తుతం వున్న చట్టానికి సవరణ, వార్షిక బడ్జెట్ సమర్పణ మొదలైనవన్నీ శాసన నిర్మాణశాఖ సభ్యులు రెండు, మూడు రోజుల పాటు పూర్తికాలపు చర్చల్లో ప్రశ్నల వర్షం కురిపించేందుకు అమూల్యమైన అవకాశాన్ని కల్పిస్తాయి. కొన్ని కీలక రంగాల్లో పరిపాలనా సంబంధమైన లోపాలు, దుష్పరిపాలన కేసులు, పరిపాలన ప్రేరేపించిన అన్యాయాలు, పరిపాలకుల అసమర్థత యీ చర్చల్లో వెలుగులోకి వస్తుంటాయి. అసలు చెప్పిందేమిటో, తీరా చేసిందేమిటో యీ వాదోపవాదాల వల్లా, చర్చలవల్లా ప్రజల దృష్టికి తేవడం గమనార్హం. అదే వీటి ప్రయోజనం. ఇంత వరకు ప్రస్తావించిన వాదోపవాదాలు, చర్చలతో పాటు భారతదేశంలో, (అ) అర్థగంటచర్చ (Half-an-hour discussion), (ఆ) స్వల్ప వ్యవధి చర్చ (Short discussion), రెండు గంటల పాటు చర్చ(Two-hour discussion)లకు వీలు కల్పించారు. చర్చా సమయంలో, శాసన నిర్మాణశాఖ ప్రభుత్వం నుండి ఒక విధానానికి చెందిన అంశంపై అధిక సమాచారాన్ని రాబట్టడానికి లేదా, శాసన నిర్మాణశాఖ అభిలాషకు అనుగుణంగా విధానాన్ని వివరించవలసిందిగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి వీలుంది.

## (3) కాల్ అటెన్షన్ నోటీసు

భారతీయ శాసన నిర్మాణశాఖలకే ప్రత్యేకించి ఉన్న యీ సాధనం ద్వారా ఒక సభ్యుడు అత్యవసర ప్రజా ప్రాధాన్యంగల ఒక అంశాన్ని ఒక మంత్రి దృష్టికి తీసుకొని వచ్చి, ఆ మీదట ఒక ప్రకటన చేయవలసిందిగా అభ్యర్థించవచ్చు.

## (4) అవిశ్వాస తీర్మానం

లోక్‌సభ కంటె శాసన నిర్మాణశాఖ దిగువ సభలో మొత్తం మంత్రిమండలి పైనా, లేదా మంత్రులపై వ్యక్తిగతంగానూ అవిశ్వాసపు ఓటు లేదా అభిశంసన తీర్మానం ప్రతిపాదించవచ్చును. ప్రభుత్వ విధానాల వల్ల గానీ, మంత్రుల చర్యలవల్లగానీ, లేదా యీ రెండింటిపై సంయుక్తంగా గాని సభయొక్క విచారాన్ని, అసంతృప్తిని, లేక ఆగ్రహాన్ని వ్యక్తం చేసేందుకు దీనిని ప్రవేశపెడతారు. ఇది స్వభావికంగా రాజకీయ పరమైనది గనుక భీతి గొల్పేందుకు వినియోగిస్తారు. ప్రభుత్వాన్ని, పరిపాలనను వాటిలోని లోటుపాట్లతో కూడిన చర్యలను వేలెత్తిచూపేందుకు ఇది అవకాశం కల్గిస్తుంది.



BRAOU

## (5) ప్రజా [illegible]పై నియంత్రణ

ప్రజా ద్రవ్యంపై, ప్రజాసంబంద ఆదాయాలు, వ్యయాలపై నియంత్రణ శాసన నిర్మాణశాఖ పరిపాలనపై చేయు నియంత్రణలో అతిముఖ్యమైనది. నియంత్రణ రెండు తరహాల్లో, బడ్జెటరీ నియంత్రణ (Budgetory control) బడ్జెట్ తర్వాతి నియంత్రణ (Post Budgetory control) వుంటుంది. ఇది పార్లమెంటరీ ఆర్థిక సంఘాలద్వారా అమలవుతుంది. బడ్జట్‌పరమైన నియంత్రణ సాధారణంగా 5 దశల్లో వుంటుంది. అవి: బడ్జెట్ సమర్పణ; బడ్జెట్‌పై సాధారణ చర్చ; గ్రాంట్ల డిమాండులపై ఓటింగ్ (దిగువ సభలో మాత్రమే), ఉపకల్పన బిల్లు (Appropriation Bill) పరిశీలన, ఆమోదం; ఆర్థిక బిల్లు పరిశీలన, ఆమోదం. బడ్జెట్ సమర్పణ సాంప్రదాయకంగా, సాధారణ చర్చలో అత్యధిక సభ్యులు ప్రభుత్వ ఆర్థిక విధానాలను వ్యాఖ్యానించి, పాలనా వ్యవహారాల విషయకంగా ప్రజలకున్న యిబ్బందుల్ని, సమస్యల్ని సభ దృష్టికి తెచ్చేందుకు అవకాశం లభిస్తుంది. గ్రాంట్ల డిమాండ్లపై ఓటింగ్ కీలకమైంది. దిగువ సభ డిమాండును ఆమోదింపవచ్చు, తగ్గించవచ్చు, లేదా త్రోసి పుచ్చవచ్చు, కాని డిమాండును పెంచే వీలులేదు. సభలో డిమాండ్లను ప్రవేశపెట్టే సమయంలో, మంత్రి తన అజమాయిషిలోని శాఖ విధానాలను, పని తీరును వివరిస్తాడు. సభ్యులు ఆ శాఖ పనితీరుపై వ్యాఖ్యానించి, విమర్శించి మార్పులకు సూచనలు చేస్తారు. ఉత్తమ స్థాయి పాలనకు, వనరుల సంపూర్ణ వినియోగానికి సలహాలనందిస్తారు. ఉపకల్పన బిల్లు ఆమోదించబడితే, సంఘటిత నిధి (Consolidated Fund) నుండి డబ్బును పొందడానికి చట్టబద్ధమైన హక్కు సంక్రమిస్తుంది. ఆర్థిక బిల్లులో పన్నుల విధింపు ప్రతిపాదనలుంటాయి. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానము ఉన్న బ్రిటన్‌లో స్వల్ప మార్పులతో యిదే విధమైన ప్రక్రియను అవలంబిస్తున్నారు. మొత్తం సభల సంఘం అంటే సరఫరాల సంఘం (Committee of Supply). ద్రవ్యార్జన విధానాల సంఘం (Committee of Ways and Means) గ్రాంట్లయొక్క డిమాండ్లపైనా, పన్నుల విధింపుపైనా ఓటింగ్ జరుగుతుంది. ద్రవ్యార్జన విధానాలపై సంఘంతో బడ్జెట్‌కు సంబంధించిన ఆదాయ విభాగాన్ని ప్రవేశపెట్టిన తరువాత బడ్జెట్ ప్రసంగం చేస్తారు. శాసన నిర్మాణశాఖలో యిటువంటి చర్చ జరిగినప్పటికీ, గ్రాంట్లయొక్క డిమాండ్లు, ఉపకల్పనబిల్లు, ఆర్థికబిల్లు కూడా దిగువ సభలో అధికార పక్షానికి, అధిక సంఖ్యాకుల మద్దతు వున్నందున నిరాటంకంగా ఆమోదించబడుతాయి. పన్నుల విధింపు ప్రతిపాదనల్లో కొద్దిపాటి సవరణలతో శాసన నిర్మాణ శాఖలో బడ్జెట్ ఆమోదించబడినప్పటికీ కార్యనిర్వాహకశాఖ అజమాయిషీలో పరిపాలనా సిబ్బంది రూపకల్పన చేసిన బడ్జెట్ శాసనపరమైన తనిఖీకి లోనుకావడంలోనే, వాస్తవానికి ఎంతో విలువ వున్నది. ఈ రీత్యా పరిపాలనలో లోటుపాట్లను ఎత్తిచూపి, దీనిని కొంతవరకు క్రమశిక్షణా బద్ధంగా చేసేందుకు శాసన నిర్మాణశాఖకు మరికొన్ని అవకాశాలు లభిస్తున్నాయి.

B R A O U

## (6) సంఘాలద్వారా నియంత్రణ

బడ్జెట్‌ను చట్టబద్ధం చేయడంతోబాటు, శాసన నిర్మాణశాఖ, అంచనాల సంఘం, [illegible]త్వ ఖాతాల సంఘం, ప్రభుత్వరంగ సంస్థల సంఘం వంటి ఆర్థిక సంఘాల ద్వారా ద్రవ్యసి[illegible]త్రణను పాటిస్తుంది. అంచనాల సంఘం ఒక నిరంతర ఆర్థిక సంఘంగా పనిచేస్తుంది. ఆర్థిక [illegible] అంచనాల స్వరూపానికి చెందిన సూచనలతోనే ప్రధానంగా దీనికి సంబంధం వుం[illegible] సాధారణంగా విధానాల విషయంలో తలదూర్చదు. ప్రభుత్వ వ్యయం విషయంలో ఆరోగ్య[illegible] సవ్యమైన ప్రభావాన్ని కలగజేస్తుంది. ప్రభుత్వం చేసే వ్యయ అంచనాలను ఒక స్వతంత్ర ప్రతిప[illegible] సంస్థ పరిశీలించడంవల్ల ప్రభుత్వ వ్యయంలో దుబారా నిరోధించబడుతుంది. భారతదేశంలో ఇందులో సభాపతి నియమించిన అధ్యక్షుని సారథ్యంలో లోక్‌సభనుండి ఎన్నుకొన్న 30 మంది సభ్యులు వుంటారు. వివిధ మంత్రిత్వ విభాగాలకు, శాఖలకు చెందిన అంచనాలను సవివరంగా పరిశీలించే విషయంలో ఇది సభా నిర్ణాయక సంఘం (Select Committee of the House)గా వ్యవహరిస్తుంది.

శాసన నిర్మాణశాఖ ఏ ప్రయోజనాల కోసం ద్రవ్య మొత్తాలను ఆమోదించిందో వాటికి మాత్రమే వ్యయం చేసేట్టు చూసేందుకుగాను ప్రభుత్వ ఖాతాల సంఘం శాసన నిర్మాణశాఖ యంత్రాంగంగా పనిచేస్తుంది. ఈ సందర్భంలో; దీని విధులను నిర్వర్తించేందుకు సహాయకుడిగా పనిచేసే వ్యయ నియంత్రాధికారి, అడిటర్ జనరల్ సమర్పించిన ఆడిట్ నివేదికను ఇది పరిశీలిస్తుంది. ప్రభుత్వ ఖాతాల సంఘం అధికారం పరోక్షంగా వుంటూ దీని నివేదికవల్ల కానవచ్చే అంతర్నిహితమైన ఫలితా

లలో నామమాత్రంగా వుంటుంది. ఇది పరిశోధించే ప్రశ్నలకు ఇవ్వగలిగిన ప్రచారంలోనైతేనేం, దీని విమర్శల నైతిక ప్రభావంలోనైతేనేం ఇది కానవస్తుంది. భారతదేశంలో లోక్‌సభ నుండి 15 మంది, రాజ్యసభ నుండి 7గురు మొత్తం 22 మంది సభ్యులు ఈ సంఘానికి ఎన్నికౌతారు. సభాపతి ఈ సంఘానికి అధ్యక్షున్ని నియమిస్తాడు. సాంప్రదాయకంగా ప్రతిపక్షాల నుంచి అధ్యక్షుని ఎంపిక చేయడం జరుగుతుంది.

పబ్లిక్ రంగ సంస్థలు అధికంగా వృద్ధి చెందిన ఫలితంగా పబ్లిక్ రంగసంస్థల సంఘం ఏర్పడింది. దీనిలో లోక్‌సభనుండి 10 మంది, రాజ్యసభ నుండి 5గురు మొత్తం 15 మంది సభ్యులు ఎన్నికౌతారు. పబ్లిక్ రంగసంస్థలు సమర్పించిన నివేదికలను, పబ్లిక్ రంగసంస్థలకు సంబంధించిన వ్యయ నియంత్రాణాధికారి అయినకంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ (Comptroller and Auditor General of India) అందజేసిన నివేదికలను యీ సంఘం పరిశీలిస్తుంది. ఆరోగ్యకరమైన యాజమాన్య సూత్రాలు, వివేకయుక్తమైన వ్యాపార ధోరణుల ప్రాతిపదికగా వాటి వ్యవహారాలు నిర్వహింపబడుతున్నాయా. లేదా అనే విషయాన్ని యిది పరిశీలిస్తుంది.

ఈ మూడు పార్లమెంటరీ ఆర్థిక సంఘాలుగాక, ప్రభుత్వహామీల సంఘం, సబార్డినేట్ శాసన నిర్మితి సంఘం, విజ్ఞాపనల సంఘం వంటివి పరిపాలనపై శాసన నియంత్రణ సాధనాలుగ పనిచేసే మరికొన్ని సంఘాలు కూడా వున్నాయి. మంత్రులు ఎప్పటికప్పుడు సభలో చేసిన వాగ్దానాలు, హామీలు మొదలైన వాటిని ప్రభుత్వ హామీల సంఘం తనిఖీ చేసి, వాటి పరిధిని, అమలు తీరును పరిశీలిస్తుంది. హామీలు సకాలంలో పటిష్ఠంగా అమలు చేసేందుకు ప్రభుత్వాన్ని, పరిపాలనను అప్రమత్తం చేస్తారు. సబార్డినేట్ శాసననిర్మితి సంఘం పరిపాలనా చట్టసంబంధితంగా రూపొందించిన నిబంధనలు, నియమాలు, ఉపనియమాలు, సంస్థాగత నిబంధనల (Bye Laws)ను తనిఖీ చేస్తుంది. శాసననిర్మాణ శాఖ ఆధిపత్యం క్రింది వుండే పరిపాలన యొక్క నిబంధనల తయారీ అధికారంపై ఇది పటిష్టమైన నియంత్రణా యంత్రాంగంగా వినియోగపడుతుంది.

## 28.2.2 అధ్యక్షతరహా ప్రభుత్వంలో

అధ్యక్షతరహా పాలనపై శాసన శాఖచేయు నియంత్రణ పద్ధతులు ఏవనగా:

1. వ్యవస్థకు చట్టబద్ధమైన నిర్వచనం, పాలనాధికార్ల అధికారాలు, విధులు.

2. విధానాలు, పద్ధతులు, ప్రక్రియల రూపకల్పనచేసేది శాసన నిర్మాణ శాఖ.

3. ఉపకల్పన శాసనాలద్వారా, నిర్దిష్ట ప్రయోజనాలకు వ్యయమొత్తాలు నిర్ణయించి, పన్ను విధింపు శాసనాలు ఆమోదించి, ఖాతాల పరిశీలన, ఆడిట్, బడ్జెట్‌లో అభ్యర్థనల సమీక్ష ఆమోదం లేక నిరాకరణ ద్వారా శాసన నిర్మాణశాఖచే ప్రభుత్వ వ్యయం మంజూరీ.

4. పరిపాలనా వ్యవహారాలను పరిశోధించేందుకు, స్థాయి సంఘాలు, లేదా నిర్ణాయక సంఘాలు-సభా సంఘాల నియామకం వంటి శాసన నిర్మాణశాఖ (అమెరికాలో కాంగ్రెస్ సంబంధితమైన పరిశోధన.

5. శాఖాధిపతులు, రాయబారులు, మంత్రులవంటి ఉన్నతస్థాయి అధికార్ల నియామకానికి ఆమోదం లేక నిరాకరణ (సెనేట్ సలహా, అంగీకారంపై అధ్యక్షుడే స్వయంగా యీ నియామకాలు చేస్తారు.)

6. ఫెలిక్స్ ఎ. నీగ్రో (Felix A. Nigro) "సహ సంచాలకత్వ (co-directorship) దృక్పథం" అని చెప్పినట్లుగా పాలనాధికార్లు గత చర్యలనుగాని, భవిష్యత్తుప్రణాళికనుగాని కాంగ్రెస్‌యొక్క సంఘాలకు లేదా మొత్తం కాంగ్రెస్‌కే నివేదించడం.

ఈ విధంగా అధ్యక్షతరహా ప్రభుత్వపాలనపై శాసన శాఖచేయు నియంత్రణ పద్ధతులు, పార్లమెంటరీ తరహాలోని నియంత్రణకు పద్ధతులకు భిన్నంగా వుండటాన్ని గమనించవచ్చు. అధికార విభజన



BRAOU

(Separation of Powers) పై ఆధారపడ్డ అధ్యక్షతరహా ప్రభుత్వంలో, శాసన నిర్మాణ శాఖకు బాధ్యత వహించకుండా కార్యనిర్వాహకశాఖ స్వాధీన ప్రతిపత్తితో వుంటుంది. రెండవది, అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడుగాని, ఆయన కార్యదర్శులు గాని కాంగ్రెస్‌లో సభ్యులుకారు; దాని సమావేశాల్లో పాల్గొనరు. సహజంగానే ప్రశ్నోత్తరాల, తీర్మానాలవంటి నియంత్రణ సాధనాలు వారి ప్రమేయం లేకుండానే కొనసాగుతాయి. మూడవది, పరిపాలనా వ్యవస్థ వివరాలను శాసన నిర్మాణశాఖ పొందు పరుస్తుంది. నాల్గవది, బడ్జెట్ ఆమోదం వంటి ఆర్థిక పాలనలో శాసన నిర్మాణశాఖ పాత్ర పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో కంటే చాలా విశిష్టమైనది. చివరిగా శాసన నియంత్రణలో శాసన పరిశోధనా అధికారం చాలా ఎక్కువ ఉపయుక్తంగా వుంటుంది. శాసనపరమైన పరిశోధనల వల్ల పరిపాలనా సంస్థలు మరింత పటిష్టంగా పనిచేసేందుకు పురికొల్పి ప్రేరేపించినట్లు చెప్పబడుచున్నది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. ఎటువంటి పరిస్థితులలో మంత్రి పార్లమెంటుసభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు ఇవ్వడానికి నిరాకరించవచ్చు.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. ప్రశ్నోత్తరాల సమయం ప్రభావం ఎట్టిది?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

3. వాయిదా తీర్మానాలలో చర్చించే అంశాలు ఎట్టివి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

4. పాలనపై నియంత్రణ కలిగి ఉండే పార్లమెంటరీ విత్తకమిటీలను పేర్కొనండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 28.3 నియంత్రణ పరిమితులు, ప్రభావం

పరిపాలనపై శాసన నియంత్రణ గణనీయంగా వున్నప్పటికీ, ఇది స్వాభావింగా రాజకీయపరమైనది. పరిపాలనపై శాసన నియంత్రణకు అనేక పరిమితులు వున్నాయి. అందులో మొదటిది పరిపాలనశ్రేణి, పరిమాణం, సంక్లిష్టత అధికంగావున్న దృష్ట్యా, అత్యధికవిషయాలలో విధానా రూపకల్పన శ్రీకారం చుట్టేపని కార్యనిర్వాహక శాఖకు అప్పగించబడగా, దానినుండి అనేక విషయాల్లో ఆ పని సివిల్ అధికార్ల దత్తమౌతుంది. రెండవది, ఆధునిక పరిపాలనారంగం నానాటికి మరింత సాంకేతిక పరమౌతూ,

BRAOU

ప్రత్యేకతలలో ముందుకు వస్తుండగా శాసన నిర్మాణశాఖ సభ్యులు అధికంగా సామాన్యులు. చాలా మంది శాసన సభ్యులు, ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన వారు పరిపాలనలోని చిక్కులను ప్రక్రియాత్మక లాంఛనాలను, సభా వ్యవహార నియమాలను, ఆర్థిక పాలనలోని సాంకేతిక మెళుకువలను సంపూర్తిగా అవగాహన చేసుకోలేరు. మూడవది, శాసన నిర్మాణ శాఖ నిర్ణయాలు మరింత సార్వజనీన ప్రవృత్తిని కల్గివుంటాయి. నాల్గవది, సంవత్సరం పొడుగునా శాసననిర్మాణశాఖ సమావేశాలు కొనసాగలేవు. ఇటీవల, భారతదేశంలో కొన్ని రాష్ట్రాలలో సాధ్యమైనంతవరకు సభా సమావేశాలు జరక్కుండా దాటవేయాలనే ధోరణి అధిక మౌతున్నది. ఐదవది, శాసననిర్మాణశాఖలో ప్రభుత్వ వ్యవహారాల పరిమాణం అధికమౌతున్నది. సభలో ప్రవేశ పెట్టే బిల్లులో చాలా వరకు ప్రభుత్వానికి చెందినవే వుంటున్నాయి. ప్రయివేటు వ్యక్తుల బిల్లులు చాలాతక్కువ సంఖ్యలో ప్రవేశ పెట్టబడుతున్నాయి; అవికూడా ప్రభుత్వ మద్దతులేకుండా చట్టబద్ధమయ్యే అవకాశాలు మృగ్యం. ఆరవది, పార్లమెంటరీ తరహా ప్రభుత్వాలలో కార్యనిర్వాహకశాఖ మాత్రమే ఆర్థిక విషయాలలోచర్య ప్రారంభిస్తుంది. సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ యించుమించుగా అదే రూపంలోనే ఆమోదించబడుతుంది. చివరగా, రాజకీయ పక్షానికి విశ్వాసపాత్రత దృష్ట్యానూ, అధికార పక్షం 'విప్'ను ప్రయోగించేందువల్ల దిగువ సభను రద్దు పరచే అధికారం కార్యనిర్వాహకశాఖ కలిగి వున్నందువల్ల (పార్లమెంటరీ తరహా ప్రభుత్వంలో) పార్లమెంటరీ నియంత్రణ ప్రభావితంగా వుండలేదు. ఈ పరిమితులున్నందువల్ల శాసన నియంత్రణను కొంతమంది 'అన్నీ కబుర్లే క్రియ మాత్రం శూన్యం' అని అంటున్నారు.

ఎన్ని పరిమితులకు లోబడి వున్నా, తన మార్గంలో, పరిపాలనపై శాసన నియంత్రణ ప్రభావాన్ని కలగజేస్తూనే వుంటుంది. పరిపాలన విధానాలను, చర్యలను ప్రశ్నోత్తరాల తీర్మానాల వంటి నియంత్రణ సాధనాలు ఎలా ప్రభావానికి లోను చేస్తాయో, మారుతున్న ప్రజావసరాలకు అనుగుణ్యంగా మలుచుకొనేలా చేస్తాయో యిప్పటికే ప్రస్తావించడం జరిగింది. శాసననియంత్రణ కొంతవరకు పరిపాలనను క్రమశిక్షణాబద్ధం చేస్తుంది. అంచనాల సంఘం వంటి కొన్ని ఆర్థిక సంఘాల మూలంగా జరిగే నియంత్రణ వాస్తవానికి ఎంతో ప్రశంసనీయమైంది. శాశ్వత అధికార్లు యీసంఘాల ముందుకు వచ్చి అవి వేసేప్రశ్నలకు సముచిత సమాధానాలు యివ్వాల్సి వుంటుంది. ఒక విధంగా మౌలికమైనటువంటి సంపర్కం యిక్కడ వుంది. ప్రభుత్వ ఖాతాలసంఘం, అంచనాల సంఘాలకు సంబంధించిన అసంఖ్యాక నివేదికలు పరిపాలనపై శాసన నియంత్రణ ప్రభావాన్ని అధికంగా చేస్తున్నాయి.

BRAOU

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. పాలనపై శాసన శాఖ చేయు నియంత్రణలో గల పరిమితులు ఎట్టివి?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 28.4 సారాంశం

ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకొన్న ప్రతినిధులతో కూడినవే శాసన సభలు గనుక పరిపాలనపై శాసన నియంత్రణ అధిక ప్రాధాన్యతను సంతరించుకొంది. వివిధ (శాసన) నియంత్రణా పద్ధతుల ద్వారా పరిపాలనా కార్యకలాపాలు సభ అంతరంగాన్ని ప్రతిభింబించేలా శ్రద్ధ వహించవచ్చునన్నమాట. స్వాభావికంగా, ప్రభుత్వ తరహా ననుసరించి నియంత్రణ పద్ధతులు, వాటి ప్రభావం మారుతుంటాయి. పార్లమెంటరీ వ్యవస్థల్లో ప్రశ్నోత్తరాలు, తీర్మానాలు, వాదోపవాదాల వంటి ద్వారా శాసన నియంత్రణ ప్రధానమైందిగా పరిగణించబడుతుంది. ఆర్.బి. జైన్ (R.B. Jain) కొన్ని ప్రధానమైన ఆర్థిక విషయాలకు సంబంధించి పార్లమెంటు తన ప్రభావాన్ని చూపిన సందర్భాలను ఉటంకించేందుకుగాను చెరకు, చక్కెర, ప్రత్తి, జౌళివస్త్రాలు; ఆహార ధాన్యాలకు సంబంధించి మూడు విషయ పరిశీలనను తెలియ జేసాడు. దీని పాత్ర 'ప్రభావితం' చేయడంలో మాత్రమే ఎక్కువ వున్నది. గాని, విధానాలు

ప్రారంభించడం లేదనేది నిస్సందేహం. అధ్యక్షతరహా ప్రభుత్వంలో, పరిపాలనా సంస్థల కార్యశీలతను పటిష్టంచేయడంలో శాసన పరిశోధన ఒక పటిష్టమైన నియంత్రణ సాధనంగా పరిగణింపబడుతున్నది.

శాసన నియంత్రణ అతిగా ఉండరాదని అంటూ పాల్ ఆపిల్ బి (Paul Appleby) పరిపాలనకు సంబంధించిన చిన్న చిన్న నిర్ణయాలను సభలో విమర్శించడం వల్ల ఉద్యోగిస్వామ్యంలో విధాన నిర్ణయాలకు బాధ్యత వహించడంకంటే తప్పించుకొని, ఏదో పనులు జరిగిపోతే చాలనే ధోరణి ఏర్పడే అవకాశముందని సూచించాడు. మరో మాటల్లో చెప్పాలంటే, ఉద్యోగిస్వామ్యపు పనిచేపట్టే చురుకుదనం, చైతన్యస్ఫూర్తి సభలో విమర్శ వస్తుందేమోనన్న బెరుకుదనంతో వెనుకంజ వేస్తుంది.

చివరగా, పరిపాలనపై శాసన నియంత్రణ మరీ ఎక్కువై సివిల్ అధికార్లలో పనిచేపట్టే చురుకుదనానికి కంటకంగా పరిణమిస్తూ, విధానాల రూపకల్పన, అమలు విషయంలో అడ్డు నిలవకూడదని చెప్పాలి. సామాన్యుడైన రాజకీయవేత్తకు, ఒక ప్రతిభావంతుడైన సివిల్ అధికారికి సామరస్యం, సహకారంపైననే ప్రజాస్వామ్య విజయం ఆధారపడి వుంటుంది.

## 28.5 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు

### అభ్యాసం 1

1. విధాన రూపకల్పన, చట్టాలు, సవరణలు చేయడం, ప్రజాధనంపై నియంత్రణ కలిగి ఉండటం లాంటి పద్ధతుల ద్వారా శాసన శాఖ పాలనపై నియంత్రణను చెలాయిస్తుంది.

### అభ్యాసం 2

1. ప్రజా ప్రయోజనం దృష్ట్యాగాని, దేశశాంతి భద్రతల విషయంలో రహస్యాలు పాటించవలసిన అవసరం దృష్ట్యాగాని మంత్రి పార్లమెంటు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పడానికి నిరాకరించవచ్చు.
2. మంత్రులపై రాజకీయ ఆంక్షలు, పాలనలో క్రమశిక్షణకు ఈ ప్రశ్నలు బలమైన సాధనాలుగా ఉపయోగపడుతాయి.
3. విధాన రూపకల్పన, సమ్మెలు, లాకౌట్లు, శాంతి భద్రతల పరిరక్షణ లాంటి విషయాలు వాయిదా తీర్మానాల ద్వారా ప్రస్తావించబడుతాయి.
4. ప్రభుత్వ ఖాతాల సంఘం, అంచనాల సంఘం, ప్రభుత్వరంగసంస్థల సంఘం.

### అభ్యాసం 3

1. (అ) తగిన సమయం, సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం,

   (ఆ) నిర్ణయాలు సాధారణ స్వభావం కలిగి ఉండటం,

   (ఇ) నియంత్రణ నిరంతరంగా కొనసాగించకపోవడం.

## 28.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.**

1. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో పాలనపై శాసనశాఖ చేయు నియంత్రణ పద్ధతులను సంక్షిప్తంగా వివరించండి.
2. పాలనపై శాసనశాఖ నియంత్రణకున్న పరిమితులను వివరించండి.

BRAOU

3. పాలనపై శాసనశాఖ నియంత్రణ అత్యవసరాన్ని వివరించండి.

4. అధ్యక్ష తరహా పాలనలోని వివిధ శాసనసభ నియంత్రణ పద్ధతులను పేర్కొనుము.

**II. కింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయుండి.**

1. అంచనాల సంఘంపాత్ర
2. పార్లమెంటులో ప్రశ్నోత్తరాల ప్రాధాన్యత

## 28.7 సంప్రదింపు గ్రంథాలు


1. S.L. Sadhana : Parliamentary Proceedures and Practices.
2. R.B. Jain : Contemporary Issues in Indian Administration.
3. Avasthi & Maheswari : Public Administration.


రచయిత: పి. కృష్ణమూర్తి

BRAOU

# భాగం-29 : పరిపాలనపై న్యాయశాఖ నియంత్రణ

## విషయక్రమం

29.0 లక్ష్యాలు
29.1 పరిచయం
29.2 పరిధి
29.3 పాలనా న్యాయం, సమన్యాయం అనుసరించి ప్రభుత్వ జవాబుదారీ
29.4 నియంత్రణ పద్ధతులు
    29.4.1 న్యాయ సమీక్ష
    29.4.2 చట్టబద్ధమైన అప్పీళ్ళు
    29.4.3 ప్రభుత్వంపై పౌరుల దావాలు
    29.4.4 ప్రభుత్వాధికార్లపై దావాలు
    29.4.5 అసాధారణ ప్రత్యూపాయాలు
29.5 పరిమితులు, ప్రభావం
29.6 ప్రజాప్రయోజన వ్యాజ్యం
29.7 సారాంశం
29.8 మీ అవగాహనను పరీక్షించుకోండి - జవాబులు
29.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు
29.10 సంప్రదింపు గ్రంథాలు

B R A O U

## 29.0 లక్ష్యాలు

పాలనపై న్యాయశాఖ నియంత్రణ పద్ధతుల గూర్చి చర్చించడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. ఈ భాగం చదివితే మీరు కింది అంశాలు వివరించగలుగుతారు.

- న్యాయశాఖ నియంత్రణ పరిధి,
- న్యాయశాఖ నియంత్రణ పద్ధతులు,
- న్యాయశాఖ నియంత్రణలోని పరిమితులు.

## 29.1 పరిచయం

పరిపాలనపై బహిరంగంగా జరిగే నియంత్రణలో న్యాయశాఖ నియంత్రణ అనేది మరొక పద్ధతి. పరిపాలనపై శాసన నియంత్రణ ముఖ్యంగా ప్రభుత్వ విధానాలు, ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ నియంత్రణకు ఉద్దేశించినదికాగా, పరిపాలనపై న్యాయశాఖ నియంత్రణ లక్ష్యం విభిన్నమైనది. న్యాయశాఖ పరిపాలనా చర్యల చట్టబద్ధతను నిర్ధారిస్తూ ఆ విధంగా పౌరుల రాజ్యాంగపరమైన, హక్కులను పరిరక్షిస్తుంది. పరిపాలనపై న్యాయశాఖ నియంత్రణ అంటే, ప్రభుత్వాధికారుల చర్య చట్టబద్ధత పరిశీలనకు, పౌరులకు గలహక్కుల్ని న్యాయవిరుద్ధమైన దురాక్రమణల నుండి రక్షించుటకు న్యాయస్థానాలకు లేదా

న్యాయమూర్తుల మండలికిగల అధికారం అన్నమాట. "వాస్తవానికి న్యాయస్థానాల ముందు అధికార్ల బాధ్యత; అధికార్ల అత్యాచారాలకు, అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా పౌరులకు న్యాయ పరిహారాలు ఒకే నాణానికి గల రెండు ముఖాలు."

పాలనాధికారాలు నిర్వర్తించే విషయంలో అధికార్లలో తప్పులు, పక్షపాత వైఖరి, దుర్వినియోగం జరిగే అవకాశం వున్నంతవరకు ప్రభుత్వ మౌలిక విధానం అమలువలెనే, పౌరహక్కుల పరిరక్షణకు సైతం అంతే ప్రాధాన్యత వుంటుంది. అందువల్ల, పరిపాలన దుశ్చర్యల నుండి తమ హక్కుల పరిరక్షణకు ప్రతి పౌరుడు న్యాయశాఖపై దృష్టి సారిస్తాడు. ఈ విధంగా, స్వతంత్ర ప్రతిప్రత్తి గల, నిష్పాక్షికమైన న్యాయశాఖ ప్రజాస్వామ్య విధానానికి ఆధారశిల (Bedrock) వంటిది. ఇందువలననే లార్డ్ బ్రైస్ (Lord Bryce) కొన్ని దశాబ్దాలకు పూర్వమే న్యాయ విధానం ప్రతిభ, స్వాధీనం కంటే ఒక ప్రభుత్వం ప్రతిభను పరీక్షించడానికి ఉత్తమమైనది ఏదీ లేదన్నాడు. ప్రభుత్వ కార్యకలాపాలు నానాటికి విస్తృతమౌతున్న దృష్ట్యా, వివిధ పాలనా సంస్థలపైనా, ప్రభుత్వాధికార్లపైనా వుంచిన అధికార బాధ్యత, విచక్షణాధికారాలు పెరుగుతున్న దృష్ట్యా పౌరులు అధికారుల దురాక్రమణపాలు కాకుండా, పరిరక్షించవలసిన అవసరానికి ప్రాధాన్యత లభిస్తున్నాయి. ఎర్నెస్ట్ ఫ్రాయిడ్ (Earnest Freuend) వ్యాఖ్యానించినట్లుగా, అధికమైన పాలనాధికారాల దుర్వినియోగానికి పరిరక్షణలు కూడా అధికంగానే అవసరమౌతున్నాయి. భారత రాజ్యాంగంలో, పొందుపరచిన స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వంవంటి లక్ష్యాలను పౌరులకు సంతరింపజేయడానికి న్యాయశాఖ నియంత్రణ కీలకమైన పాత్ర వహిస్తున్నది. చివరిగా అధునిక కాలంలో ముఖ్యంగా వర్ధమాన సమాజాలలో నిమ్నజాతి, నిరుపేద వర్గాలకు సామాజిక న్యాయం అనేది ఎండమావి కాదని న్యాయశాఖ నిర్ధారించవలసి వుంది. వారి చేతిలోలేని పరిస్థితుల దయాదాక్షిణ్యానికి వారిని వదిలేసి వారి మానాన వారుంటారులే అనుకోవడం తగదు. ఈ విషయంలో పీడితులకు న్యాయ సహాయం (Legal aid to the Poor), ప్రజా ప్రయోజక వ్యాజ్యం (Public Interest Litigation) దృక్పథాలు రెండూ న్యాయ నియంత్రణ సాధనాలలో అధిక ప్రాధాన్యత వహిస్తాయి.

ఈ విధంగా ప్రభుత్వపరంగా, పాలనా సంస్థల పరంగా వివేచన, విచక్షణా పూర్వక ధోరణుల్ని అదుపు చేయడానికి, పౌరుల హక్కుల్ని పరిరక్షించడానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి, న్యాయపరిధి అతిక్రమించిన ప్రభుత్వ పరమైన పాలనాపరమైన అత్యాచారాలను అధికారపు అవధులు మించినట్లు (ultra virus)గా ప్రకటించడానికి, సాంఘిక న్యాయాన్ని సాధించేందుకు న్యాయ నియంత్రణ అధిక ప్రాధాన్యత వహిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 1**

1. పౌరులు న్యాయ శాఖ సహాయాన్ని ఎందువల్ల కోరుతారు?

.......................................................................................

.......................................................................................

.......................................................................................

.......................................................................................

## 29.2 పరిధి

పాలనా కార్యకలాపాలు విచక్షణా పూర్వకంగా వున్నప్పటికీ కూడా, నాయ్యస్థానాలు పరిపాలనా వ్యవహారాల్లో తమకు తాముగా జోక్యం చేసుకొనే వీలులేదన్న సంగతిని ముందుగా ప్రస్తావించాల్సి వుంది. వాటి జోక్యం కోసం అభ్యర్థించినప్పుడు మాత్రమే అవి పనిచేస్తాయి. స్వాభావికంగా న్యాయశాఖ జోక్యం అవధికిలోబడి వుంటుంది. దాని పరిధి పరిమితమైంది. సాధారణంగా పాలనా వ్యవహారాల్లో న్యాయశాఖ జోక్యం ఈ దిగువ సూచించిన తరగతులకు చెందిన కేసులకు నిబద్ధమై వుంటుందిఅవి:

i) **చట్టబద్ధ అధికార పరిధికి లోబడనిది** (Error of Jurisdiction): ఎవరైనా ఒక ప్రభుత్వ అధికారిగాని లేదా ఒక పాలనా సంస్థగాని తమకు నిర్దేశించిన అధికార పరిధికి మించి వ్యవహరించినట్లయితే, న్యాయస్థానాలు అటువంటి చర్యలను చట్టబద్ధ అధికారపు అవధులను అతిక్రమించినవి (Ultra virus)గా ప్రకటిస్తాయి. ఉదాహరణకి, భారతదేశంలో సర్వీసు నిబంధనల ననుసరించి, ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగిని ఆయనను ఉద్యోగంలో నియమించిన అధికారి హోదాకంటె తక్కువ స్థాయికి చెందిన హోదాలో వున్న అధికారి పదవినుండి తొలగించే వీలులేదు. ఈ నిబంధనకు విరుద్ధంగా పదవినుండి తొలగించే చర్య చట్టబద్ధ అధికార పరిధిని అతిక్రమించినది అవుతుంది.

ii) **శాసనపరమైన పొరపాటు** (Error of Law): ఒక ప్రభుత్వ అధికారి శాసనానికి తప్పుడు భావం చెప్పి, శాసనం ఆవశ్యకతలను అనుసరించి లేని విధులను, బాధ్యతలను నిర్దేశించినట్లయితే యిది శాసనగతమైన పొరపాటుగా పరిగణించబడుతుంది. ఇటువంటి కేసులను సరిదిద్దే అధికారం న్యాయస్థానాలకు ఉంది.

iii) **వాస్తవాలలో పొరపాటు** (Error of Fact) : ఒక ప్రభుత్వ అధికారి వాస్తవాలను కనుగొనడంతో తప్పటడుగువేసి, అటువంటి తప్పుడు ఊహల ఆధారంగా చర్య తీసుకున్నట్లయితే, ఇది వాస్తవాలలో తప్పుకు సంబంధించిన కేసు అవుతుంది. ఏ పౌరుడైనా యీ రీత్యా యిబ్బందికి లోనైతే, అతడు న్యాయస్థానం జోక్యానికి అభ్యర్థించవచ్చు.

iv) **ప్రక్రియలో పొరపాటు** (Error of Procedure): ప్రభుత్వ అధికార్లు వారి పరిపాలనా వ్యవహారాలు సాగించేటప్పుడు, చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించవలసి ఉంటుంది. నిర్దేశితమైన ప్రక్రియను అనుసరించకుంటే, న్యాయస్థానాలు జోక్యం చేసుకొని అటువంటి చర్యల న్యాయబద్ధతని ప్రశ్నించే వీలుంది.

v) **అధికార దుర్వినియోగం** (Abuse of authority) : ఎవరైనా ప్రభుత్వ అధికారి తన స్వార్థ ప్రయోజనాలకోసం గాని ఒకానొక వ్యక్తికి హాని కలిగించే ప్రతీకార వాంఛతోగాని, తన అధికారాన్ని వినియోగిస్తే, అది అధికార దుర్వినియోగం లేదా అధికార దుష్ప్రవర్తన క్రిందికి వస్తుంది. ఆ అధికారి నేరస్థుడిగా రుజువైతే, అతడిని న్యాయస్థానం శిక్షిస్తుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 2**

1. పాలనా వ్యవహారాలలో న్యాయశాఖ జోక్యం ఎందువలన అవసరమవుతుంది?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 29.3 పాలనా న్యాయం, సమన్యాయం అనుసరించి ప్రభుత్వ జవాబుదారీతనం

రాజ్యాంగ తరహానుబట్టి, శాసన విధానాన్ని బట్టి ఒక దేశానికి మరొక దేశానికి న్యాయనియంత్రణా రూపాలు, పద్ధతులు మారుతాయి. ప్రపంచంలోని ప్రజాస్వామ్య దేశాలలో ముఖ్యంగా రెండు ప్రత్యామ్నాయ న్యాయ విధానాలు అనుసరించబడుతున్నాయి. సమన్యాయం (Rule of Law), పాలనా న్యాయం (Droit Administration) బ్రిటన్‌లోనూ, భారతదేశంతో పాటు యితర కామన్వెల్త్ దేశాలల్లోనూ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బెల్జియంలోనూ 'సమన్యాయం' అనుసరిస్తుండగా, ఫ్రాన్సు, జర్మనీ, ఇటలీ వంటి యితర ఖండాంతర దేశాల్లోను 'పాలనా న్యాయం' పాటిస్తున్నారు. ప్రతి వ్యక్తి, అతడి అంతస్తుతో, సంపదతో ప్రమేయం లేకుండా సామాన్య న్యాయస్థానాల న్యాయ విచారణ పరిధిలోకి వచ్చే ఒక విధమైన సామాన్య న్యాయానికి లోబడి వుండాలని, ఏ అధికారి ప్రాదేశిక సర్వస

త్మాక ముసుగులో తన అధికార హోదాలో తలదాచుకొన వీలు లేదని "సమన్యాయం" అంతర్భావం. అధికార్లు తమ అధికారిక విధులు నిర్వర్తించే సమయంలో వారు పాల్పడ్డ పౌర తప్పిదాలకు (Torts) అవి ఒక పౌరునికి విఘాతం కలిగించినా సరే ప్రభుత్వం జవాబుదారి వహించాలనటం సబబుకాదు. మరో మాటల్లో చెప్పాలంటే, ఆయా అధికార్లు పాల్పడ్డ పొరపాటు చర్యలకు వారే వ్యక్తిగతంగా జవాబుదారీ వహించాల్సి వుంటుందన్నమాట. అయితే, 'పాలనా న్యాయం' పాటింపబడుతున్న దేశాలలో మాత్రం అధికార్ల పొరబాటు చర్యలకు ప్రభుత్వం జవాబుదారీ వహిస్తుందనే సత్యం సుప్రతిష్టమైంది. ఈ వ్యవస్థలలో, ప్రయివేటుగా పౌరులు సాధారణ న్యాయస్థానాలలో సాధారణ న్యాయానికి లోబడి వుండగా, ప్రభుత్వ అధికార్లు ప్రత్యేక పరిపాలనా న్యాయస్థానాలలో అమలు జరిగే పరిపాలనా న్యాయానికి కట్టుబడి వుంటారు. ఈ పరిపాలనా న్యాయస్థానాలు బాధిత వ్యక్తులకు దేశనిధుల నుండి పరిహారాన్ని (damages) చెల్లిస్తాయి. ప్రభుత్వాధికార్ల నుండి వ్యక్తుల హక్కులను పరిరక్షించే విషయంలో 'సమన్యాయం' విధానం కంటే 'పాలన న్యాయ' విధానంలోనే అధికంగా ప్రయోజనాలున్నాయనేది బాగా గుర్తింపబడింది. 'పాలన న్యాయం' అంటే 'పాలనాన్యాయ రహితం' (Administrative Lawlessness) అని నిర్వచనం చెప్పే రోజులు గతించాయి. ఇటీవలి కాలంలో 'సమన్యాయ' విధానం పాటించబడున్న అనేక దేశాలలో అధికార్ల హింసాపూరితమైన చర్యలకు ప్రభుత్వ జవాబుదారీని విస్తృతపరిచారు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 3**

1. సమన్యాయం అంటే ఏమిటి?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

BRAOU

## 29.4 న్యాయశాఖ నియంత్రణ పద్ధతులు

పరిపాలనపై న్యాయపరమైన నియంత్రణలో ప్రధాన పద్ధతులు: (i) న్యాయ సమీక్ష (Judicial Review), (ii) చట్టబద్ధమైన అప్పీళ్ళు, (Statutory Appeals), (iii) ప్రభుత్వంపై పౌరుల దావాలు, (iv) ప్రభుత్వ అధికార్లపైదావాలు, (v) అసాధారణ ప్రత్యుపాయాలు.

### 29.4.1 న్యాయ సమీక్ష (Judicial Review)

పరిపాలనా కార్యక్రమాల పరిధికి, రూపానికి సంబంధించి అవి చట్టబద్ధమైనవేనా, రాజ్యాంగ బద్ధమైనవేనా అని పరిశీలించే హక్కు న్యాయస్థానాలకున్నవని న్యాయ సమీక్ష తెల్పుతుంది. ఇది న్యాయ నియంత్రణలో ముఖ్యమైన పద్ధతి.

భారతదేశంలో నిర్దిష్ట అంశాలకు సంబంధించి పరిపాలనా నిర్ణయాలు అంతిమ నిర్ణయాలని నిర్ధారిస్తూ చేసిన చట్టాలను, రాజ్యాంగంలో పొందుపరచిన కొన్ని అంశాలకు మాత్రమే న్యాయ సమీక్ష పరిమితమై వుంది. అయితే భారతదేశంలో శాసన నిర్మాణశాఖలు సర్వసత్తాక సంస్థలు కానందున, రాజ్యాంగంలో ఆ విషయంలో పొందుపరచిన అంశంవుంటే, మినహా, కొన్ని కేసులలో న్యాయసమీక్షను తప్పించుకొనలేవు. అవి పరిధిరీత్యా లేదా, స్వరూపరీత్యా శక్తాతీతం (Ultra Virus) అని భావింపబడితే తప్ప, సంపూర్ణ పరిపాలనా చర్యలలో న్యాయస్థానాలు సాధారణంగా జోక్యం చేసుకోవు.

బ్రిటన్‌లో న్యాయ సమీక్ష పరిమితమైనందున, పరిపాలనా రంగమంతటికీ విస్తరింపబడలేదు. బ్రిటన్‌లో పార్లమెంటు సర్వసత్తాకమైనందువల్ల, పార్లమెంటరీ శాసనాలు చాలా పరిపాలనా చర్యలను, నిర్ణయాలను న్యాయసమీక్షనుండి తప్పించే వీలుంది. చాలా యితర పరిపాలనా చర్యలకు న్యాయ స్థానాలే స్వయంగా న్యాయసమీక్షనుండి తప్పిస్తాయి. దీనిని 'న్యాయ స్వయం పరిమితి విధింపు' (Judicial Self-limitation) అంటారు. అయితే అధికార విచక్షణ పరిధికి చెందిననిగాని, అధికార దుర్వినియోగం పేరిటగాని పరిపాలనా చర్యలను సవాలుచేసే వీలుంది.

అమెరికాలో కనీసం సైద్ధాంతికంగా, న్యాయ సమీక్ష పరిపాలనా వ్యవహారాల రంగానికంతటికీ విస్తరింపబడి వుంది. అయితే కార్యాచరణలో అమెరికా న్యాయస్థానాలు స్వయం నిరాకరణ (Self-denial) ప్రాతిపదికగా, అనేక మార్గాలలో అధికార పరిధిని పరిమితం చేస్తున్నాయి. ఉదాహరణకి పరిపాలనా విచక్షణకు సంబంధించిన వాటితో సహా కొన్ని తరహాల నిర్ణయాలను న్యాయస్థానాలు సహజంగా సమీక్షించవు. శిస్తుల వసూలు, మిలటరీ నిబంధనల వంటి అవశ్యక విధులకు సంబంధించిన నిర్ణయాలను కూడా సమీక్షించేందుకు అవి వెనుకాడతాయి. ప్రజారోగ్యం, భద్రతకు సంబంధించిన కేసుల్లో న్యాయశాఖ జోక్యం అతి స్వల్పంకాగా, ప్రజల సదుపాయాలకు సంబంధించిన కేసుల్లో అత్యధికంగా వుంటుంది. న్యాయగత సమీక్ష విషయంలో న్యాయస్థానాల అధికారం ప్రస్ఫుటం కానప్పటికీ విశిష్టమైనదని చెప్పాలి.

## 29.4.2 చట్టబద్ధమైన అప్పీళ్ళు

అప్పీలు చేసుకోనే హక్కున్నదని చట్టమే వీలుకల్పించినప్పుడు మాత్రమే ఇది ఉత్పన్నమౌతుంది. చట్టమే కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాల జోక్యానికి వీలుకల్పించవచ్చు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తుల చట్టం-1959 సెక్షన్ 11 ను అనుసరించి పంచాయితీ సమితుల్లో సభ్యుల అర్హతారాహిత్యం విషయంలో నిర్ణయాధికారం జిల్లా మున్సిఫ్‌కు అప్పగించబడింది.

## 29.4.3 ప్రభుత్వంపై దావాలు

కాంట్రాక్టు సంబంధిత జవాబుదారీ (Contractual Liability) విషయమై ప్రభుత్వంమీద దావాలు తేవడం వివిధ పరిమితులకు లోబడి జరుగుతుంది. ఒక దేశానికీ, మరొక దేశానికి యీ విషయంలో ఎంతో వైవిధ్యం వుంటుంది. రాజ్యాంగంలోని 300వ ప్రకరణాన్ని అనుసరించి పార్లమెంటు క్రమబద్ధం చేయదగిన శాసన పరిమితుల వేటికైనా లోబడి వ్యక్తిగతంగా పౌరుడు సాధారణ కాంట్రాక్టుల చట్టం క్రింద వ్యవహరించే విధంగానే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కాంట్రాక్టు సంబంధిత బాధ్యతవుంటుంది. సర్వసత్తాక విధులతో ప్రమేయంలేని విషయాలకు సంబంధించిమాత్రమే అధికార్ల తప్పిదపు చర్యలకు (Tortious acts) ప్రభుత్వం జవాబుదారీ వస్తుంది. బ్రిటన్‌లో, 1947 ది క్రౌన్ ప్రొసీడింగ్స్‌చట్టం (The Crown Procedings Act, 1947) క్రింద, రెండు విషయాల్లో మినహాయిస్తుంది. ప్రభుత్వాధికార్ల హానికరమైన చర్యలకు ప్రభుత్వం జవాబుదారీ వహిస్తుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో, కొద్దిపాటి విషయాల్లో మినహా, అధికార్ల తప్పిదపు చర్యలకు గాను ప్రభుత్వం మీద వ్యాజ్యం తెచ్చే శాసనపరమైన అవకాశంలేదు. అయితే, అధికార్ల తప్పిదపు చర్యలకు ప్రభుత్వం వహించే జవాబుదారీ సంపూర్ణంగా సుప్రతిష్ఠితమైంది.

## 29.4.4 ప్రభుత్వాధికార్లపై దావాలు

ప్రభుత్వాధికార్ల వ్యక్తిగత జవాబుదారీలోను, అధికారహోదాలో వారు తీసుకొన్న చర్యలను గర్హిస్తూ వారిపై దావా తెచ్చే విషయంలో ఒక దేశానికి, మరొక దేశానికి భేదముంది. భారత దేశంలో అధికార హోదాలో ఒక ప్రభుత్వాధికారి చేసిన పనుల విషయంలో అతడిపై రెండు నెలల నోటీసు జారీచేసిన మీదట సివిల్ చర్యలు తీసుకొనవచ్చును. తన అధికారహోదాలో ఒక అధికారి పాల్పడ్డ చర్యలకు వ్యతిరేకంగా క్రిమినల్ చర్యలు చేపట్టేదుంకు, ప్రభుత్వ అధినేత అయిన రాష్ట్రపతి నుండి, లేదా గవర్నరునుండి, ముందుగా ఆమోదంపొందడం అవసరం. రాష్ట్రపతికి, గవర్నర్లకు వారి వ్యక్తిగతచర్యల్లో సైతం మినహాయింపువుంది. బ్రిటన్ చక్రవర్తికి, అమెరికా అధ్యక్షునికి న్యాయపరమైన జవాబుదారీనుండి మినహాయింపు వుంది.



BRAOU

## 29.4.5 అసాధారణ ప్రత్యుపాయాలు

ఇప్పటికే చర్చించిన న్యాయశాఖ నియంత్రణ పద్ధతులతోబాటుగా, కొన్ని దావాల రూపంలో అసాధారణ ప్రత్యుపాయ పద్ధతులు కూడా వున్నాయి. అవి బంది ప్రత్యక్ష అధిలేఖ (Habeas Corpus); పరమదేశ అధిలేఖ (Mandamus); నిషేధం (Prohibition); ఉత్ప్రేక్షణ అధిలేఖ (Certiorari); అధికార పృచ్ఛ (Quowarranto). బంది ప్రత్యక్ష అధిలేఖ దావామినహా యీదావాలన్నింటినీ న్యాయస్థానాలే మంజూరు చేస్తాయి గనుక వీటిని అసాధారణ ప్రత్యుపాయాలన్నారు. ప్రత్యామ్నాయంగా వేరే పరిష్కార మార్గం లభ్యం కానప్పుడు మాత్రమే, వీటిని ఒక హక్కుగా పరిగణించకుండా వివేచనతో కోర్టులు యీ మంజూరీని ఇస్తాయి. భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన అధికరణాల క్రింద యీ దావాలకు ఆవకాశమువుంది. ఒక ప్రాథమిక హక్కుల అమలుకు మాత్రమే సుప్రీంకోర్టు, ఈ దావాలను లేదా ఉత్తర్వులను లేదా ఆదేశాలను జారీచేసే అధికారం కలిగి వుండగా, హైకోర్టులు ఒక్క ప్రాథమిక హక్కులేగాక, యితర హక్కుల అమలుకు సైతం యీ దావాలను మంజూరు చేసే అధికారం కలిగివుంది. బ్రిటన్‌లో న్యాయాధిపతి అయిన రాజు పేరిట విశేషాధికారాని (Prerogative)కి లోబడ్డ దావాలుగా పరిగణించి వీటిని జారీచేస్తారు. అమెరికా వీటిని కొంతమేరకు సామాన్యన్యాయం క్రింద, పాక్షికంగా శాసనపరంగాను కల్పిస్తారు. కోర్టు నిషేదాజ్ఞ (Injunction) దావా నిర్దిష్టంగా రాజ్యాంగంలో పొందపరచబడలేదు. అయితే భారతదేశపు న్యాయస్థానాలు వీటిని జారీ చేస్తున్నాయి. ఎవరిపైనైతే దావా అవుతున్నదో వారిపై అభియోగాన్ని ఆరోపిస్తూ కోర్టు వారిచ్చే ఉత్తరువు దావా.

- **బంది ప్రత్యక్ష అధిలేఖ** (Habeas Corpus)

దీని అర్థం "శరీరకంగా తీసుకరావా" అని, ఒకరు మరొకరిని నిర్బంధించినందుకు, ఆ నిర్బంధిత వ్యక్తిని కోర్టు ముందు హాజరుపరచి, ఉత్తర్వులకు తలవంచాలని కోర్టు జారీచేసిన ఆదేశమే యీ దావా. ఒకవ్యక్తి చట్టవిరుద్ధంగా, న్యాయ విరుద్ధంగా నిర్బంధించబడ్డాడని కనుగొన్నప్పుడు, అక్కడనే అప్పుడే అతనిని విడిచి పెడతారు. ఆ నిర్బంధిత వ్యక్తి పేరిట, స్నేహితుడుగాని, బంధువుగాని ఇందుకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చు. వ్యక్తి స్వాతంత్ర్యానికి యీ దావా కోటగోడలా రక్షణకల్పిస్తుంది. వ్యక్తిగత స్వేచ్ఛకు దీనిని మూలస్తంభంగా పరిగణించవచ్చు. ప్రథమ దృష్టిపాతం (Prima Facie) క్రిందికివస్తే, ఒక హక్కుగా యీ దావాను మంజూరుచేసి, ఆ వ్యక్తి చట్ట విరుద్ధంగా నిర్బంధితుడైనట్లు నిర్ణయిస్తారు. ముందుజాగ్రత్తగా నిర్బంధం (Preventive detention) కల్పించిన దృష్ట్యా భారతదేశానికి మాత్రమే దీని ప్రయోజనం పరిమితమైంది.

- **పరమాదేశ అధిలేఖ** (Mandamus)

ఆదేశం అని దీని అర్థం. ప్రభుత్వాధికారి ఎవరైనా తన అధికార విధుల్లో భాగమైన ఒక చర్యను తీసుకోవడంలో విఫలుడై, ఆ రీత్యా ఒక వ్యక్తి హక్కును భంగపరిచినప్పుడు యీ దావా ద్వారా ఆ చర్యను అమలుపరచాలని అతడిని ఆదేశిస్తారు. ఒక ప్రత్యామ్నాయ పరిష్కార మార్గం లభ్యమైతే, సాధారాణంగా యీ రిట్ జారీచేయరు. ప్రభుత్వాధికార్లు, న్యాయబద్ధమైన తమ విధుల్నినిర్వర్తించి తీరాలని ఆదేశించడమే యీరిట్‌కు గల ముఖ్య ప్రయోజనం. పాలనా పరమైన లోపాలపై న్యాయసంబంధమైన నియంత్రణ దృక్కోణంలోంచి పరిశీలిస్తే యిది చాలా ప్రభావం కలిగించే రిట్. భారతదేశంలో, ఒక కోర్టునుగాని, లేదా ఒక న్యాయశాఖ ట్రిబ్యునల్‌నుగాని న్యాయ విచారణ పరిధిలో వర్తించే విధంగా కూడా దీనిని జారిచేసి ఒత్తిడి తేవచ్చు.

- **నిషేధం** (Prohibition)

'మాండమస్' చర్య తీసుకోవాలని ఆదేశించేది కాగా, నిషేధం చర్య తీసుకొనరాదని ఆదేశిస్తుంది. న్యాయ విచక్షణ పరిధిని మించి వ్యవహరించకుండా న్యాయ నిర్ణయ, అర్థ-న్యాయ నిర్ణయ సంస్థలను విచారించటానికి, లేదా ఒక క్రింది స్థాయి కోర్టు పై స్థాయికి చెందిన న్యాయ విచక్షణా పరిధితో ప్రమేయం కల్పించుకొనడాన్ని నిరోధించడానికి ఈ రిట్‌ను జారీచేస్తారు. ఇందువల్ల పరిపాలనమీద న్యాయ సంబంధ నియంత్రణ పద్ధతిగా దీని ప్రభావం అంతంత మాత్రమే.



BRAOU

- **ఉత్ప్రేషణ అదిలేఖ (Certiorari)**

నిషేధం నిరోధానికి చెందినదైతే, యీ ఉత్ప్రేషణ అధిలేఖ ప్రత్యుపాయ లేదా, పరిష్కార సంబంధితం. దీని అర్థం 'ధృవీకరింపబడేందుకు అని న్యాయ నిర్ణయ లేదా, క్వాసీ-న్యాయ నిర్ణయ సంస్థ ఏదైన దాని న్యాయ నిర్ణయాధికార పరిధిని అధిగమించినట్లైతే ఆ సంస్థ ఆదేశాన్నిలేదా నిర్ణయాన్ని రద్దుచేసేందుకు యీ రిట్ వినియోగిస్తుంది. పరిపాలనా చర్యలపై న్యాయసంబంధ నియంత్రణ దృష్టితో పరిశీలిస్తే, యీ రిట్ ఏమంత విశేషమైనదికాదు.

- **అధికార పృచ్ఛ (Quo Warranto)**

'ఏ అధికారంతో' అని దీని అర్థం. ఒక వ్యక్తి తనవిధ్యుక్త ధర్మానికి చెందని ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్నప్పుడు, కోర్టువారు యీ రిట్‌ను జారీచేసి, ఆ కార్యాలయంలో ఆ వ్యక్తి పని చేయడం న్యాయబద్ధమా కాదా అనేది విచారిస్తారు. ఆ వ్యక్తి వాదనకు ఆధారాలు సముచితంగా లేవని తెలియనట్లయితే, ఆ వ్యక్తిని ఆ కార్యాలయం నుండి తొలగిస్తారు. ప్రభుత్వ కార్యాలయాల్లో చొరబడడాన్ని నిరోధించేందుకు యిది శక్తివంతమైన సాధనం.

- **నిషేధాజ్ఞ (Injunction)**

ఇది రెండు తరహాలు కర్తవ్యదేశ (Mandatory) నిషేధాజ్ఞ, నిరోధక (Preventive) నిషేధాజ్ఞ కర్తవ్య దేశ నిషేదాజ్ఞ మాండమస్‌ను పోలివుంటుంది. నిరోధక నిషేదాజ్ఞ నిషేధం రిట్‌ను సరి పోలివుంటుంది. వ్యక్తుల ప్రయోజనాత్మక హక్కులకు తీరని నష్టం అపాదించేదిగా వుండే చర్యను అమలుపరచకుండా, ఒక ప్రభుత్వాధికారిని నిరోదించడానికి యీ రిట్ వినియోగపడుతుంది. వివాదానికి సంబంధించిన పార్టీలు ఎవరైనా సరే, యీ రిట్ జారీ చేయవచ్చు.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 4**

1. న్యాయ సమీక్ష అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. బంది ప్రత్యక్ష అధిలేఖ అంటే ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

3. పరమాదేశ లేఖకు, నిషేధానికి మధ్యగల భేదం ఏమిటి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

BRAOU

4. నిషేధాజ్ఞ (Injunction) అంటే ఏమిటి?

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

## 29.5 పరిమితులు, ప్రభావం

పరిపాలనా సంబంధిత అత్యాచారాలను నివారించి, పౌరుల స్వేచ్ఛ, యితర హక్కులు పరిర క్షించేందుకు శక్తివంతమైన నియంత్రణా సాధనాలుగా న్యాయ సంబంధ నియంత్రణ పద్ధతులు లేదా న్యాయ సంబంధ పరిష్కార మార్గాలు చాలా బాగా ఉపయోగ పడతాయన్న విషయం స్పష్టమైంది. అయినా న్యాయ సంబంధ నియంత్రణకు అనేక పరిమితులున్నాయి. అవి:

మొదటిది, ప్రభుత్వాధికార్ల చర్యల మూలంగా బాధితుడైన, లేదా బాధలపాలు కానున్న ఒక వ్యక్తి అభ్యర్థించినప్పుడు మాత్రమే న్యాయస్థానాల జోక్యానికి అవకాశం కలుగుతుంది. వాటిని కదిల్చినప్పుడు మాత్రమేకోర్టులు కదుల్తాయన్నమాట. పరిపాలనకు సంబంధించి ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా కోర్టులకు ఎక్కడానికి సాధారణంగా ప్రజలు యిష్టపడరు. వాటి ముందుకు వచ్చిన ప్రత్యేక కేసులను మాత్రమే కోర్టులు సమీక్షిస్తాయి. అందువల్ల, పరిపాలనా వ్యవహారాల సాధారణగతి- క్రమంపై న్యాయశాఖ జోక్య ప్రభావం పరోక్షంగా వుంటుంది.

రెండవది, సాధారణంగా న్యాయ పరమైన నియంత్రణ శవపరీక్ష (Post mortem) వంటిదనవచ్చు. తగినంత హాని జరిగిపోయిన తరువాతనే వీటి జోక్యం ప్రసక్తి వస్తుంది.

మూడవది, కోర్టులు వాటి అధికార పరిధిలో వ్యవహరించకుండా కొన్ని రంగాలలో వాటిని చట్టబ ద్ధంగా నిరోధించే వీలుంది. కోర్టులు సమీక్షించలేని పరిపాలన చర్యలు అనేకం వున్నాయి. తొలగించబడ్డ వ్యక్తిఆస్తిచట్టం (Evacuee Property Act, 1950) అనుసరించి అంతిమ న్యాయ నిర్ణయాధికారాలు ఇవ్యాకుయి ప్రాపర్టీ సంబంధిత కస్టోడియన్లకు, కస్టోడియన్ - జనరల్ దత్తం చేసినందున, కోర్టులకు వీటిపై న్యాయ నిర్ణయాధికారం లేదు.

నాల్గవది, కొన్ని పరిపాలనా వ్యవహారాలకు సంబంధించి న్యాయ నిర్ణయాధికార పరిధిని నిరాక రించుకొని న్యాయ నిర్ణయ వర్గమే ఒక విధమైన స్వయం-నిరాకరణ ఆదేశాన్ని (Self Denying Ordinance) అనువర్తిస్తుంది.

ఐదవది, న్యాయసంబంధ ప్రక్రియ మెల్లగా యిబ్బందితో కూడినదై విసిగి వేసారేట్లు చేసే, అనంత వ్యవప్రయాసలతో కూడినదైనందున చాలావరకు యిది సామాన్యుడికి అందుబాటులో వుండదు. న్యాయమూర్తుల సంఖ్య సముచితంగా పెరగకుండా, దాఖలయ్యే కేసుల సంఖ్య మాత్రం మరీ పెరిగిపోతున్నదనో, న్యాయవాదులు తరచు వాయిదాలను కోరడంవల్లనో, తదితర కారణాల మూలంగానో, ఏళ్ళ తరబడి కోర్టులలో కేసులు పెండింగులోనే వున్నాయి. "న్యాయం ఆలశ్యమైతే న్యాయం నిరాకరించబడ్డట్టే" అన్న సూక్తి ఇప్పటికి వర్తిస్తుంది. పూడ్చ శక్యం కానంతటి నష్టం జరిగి పోయిన తరువాత కోర్టు న్యాయ నిర్ణయం చేసే సమయానికి బాదిత పార్టీ రెచ్చిపోయే అవకాశం వుంది. అందువల్ల న్యాయసంబంధమైన నియంత్రణ సార్థకత పట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతుంది.

ఆరవది, ఇటీవలి కాలంలో పరిపాలనా వ్యవహారాలలోని అత్యున్నత స్థాయి సాంకేతికవిజ్ఞత కూడా న్యాయ సంబంధ నియంత్రణకు అందనిదై న్యాయమూర్తులకు సాంకేతిక విషయాల నైపుణ్యాం, పరిజ్ఞానం లేకపోవడంవల్ల వారు న్యాయ వ్యవహార నిపుణులే కావటాన న్యాయపరమైన నియంత్రణ పరిమితమై పోతుంది. పైగా, న్యాయమూర్తులను, 'న్యాయశాస్త్ర ధర్మం' గిరిగీసి దాని పరిధిలో వుంచుతుంది.

BRAOU

ఏడవ అంశం చాలా వర్ధమాన దేశాలలో విస్తృత వర్గాల ప్రజలకు తమ హక్కులను పరిరక్షించుకొనే తరుణోపాయాల మాట అటుంచి, అసలు తమ హక్కుల విషయమే తెలియదు. అన్ని ప్రచార సాధనాల ద్వారా ప్రజలకు తమ హక్కుల సంగతిని సుబోధకం చేసి, వారికి లభ్యమయ్యే ప్రయోజనాలను, వారికి అందుబాటులో వుండే తరుణోపాయాలను విశదం చేస్తే తప్ప, అత్యధిక ప్రజల విషయంలో పరిపాలనపై న్యాయపరమైన నియంత్రణ ఎండమావిగానే మిగిలిపోతుంది.

చివరగా, పరిపాలనలో అత్యాచారాలను అలసత్వాన్ని తొలగించడానికి ఉద్దేశించిన దావాలు మినహాయించి, న్యాయ పరమైన పరిష్కారమార్గాలు ప్రజావసరాలకు తగినన్ని లేవు. ఇందువల్లనే అతి తక్కువ శాతం పరిపాలన అత్యాచారాలు కోర్టుల జోక్యానికి ముందుకు వస్తాయి.

ఈ సందర్భంలో అనేక వాంఛనీయమైన ధోరణులను ప్రస్తావించవలసి వుంది. సాధారణ న్యాయస్థానాలకు అనుబంధంగా పరిపాలనా ట్రిబ్యునళ్ళ విధానం ప్రవేశ పెట్టవలసిన అవశ్యకత సర్వత్రా గుర్తించబడింది. ఆదాయం పన్ను అపిల్లేట్ ట్రిబ్యునల్, రైల్వేరేట్ల ట్రిబ్యునల్ గాకుండా, పరిపాలనా వ్యవహారాల్లో నియామకం, బదిలీ, ప్రమోషన్ వంటి సివిల్ సర్వీసులకు చెందిన అంశాల న్యాయాన్యాయాల విచారణకుగాను, 1976లో నెలకొల్పిన ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ట్రిబ్యునల్ గురించి, ప్రత్యేకించి ప్రస్తావించాల్సి వుంది.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 5**

1. పాలనపై న్యాయశాఖ చేయునియంత్రణ 'శవపరీక్ష'గా ఎందుకు పిలవబడుతుంది?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

2. న్యాయశాఖ నియంత్రణ పటిష్టంగా ఉండాలంటే ఎటువంటి సలహాలనిస్తారు?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

BRAOU

## 29.6 ప్రజా ప్రయోజన వ్యాజ్యం

ఇటీవల, పోస్టుకార్డులు, చివరికి వార్తాపత్రికల సంపాదకీయాలు, వార్తాపత్రికల సంపాదక లేఖల ద్వారా ప్రజలనుండి అందిన విజ్ఞప్తులను, అభ్యర్థనలను కూడా సుప్రీంకోర్టు, హైకోర్టులు రిట్ దరఖాస్తులుగా పరిగణించి వెట్టిచాకిరి, ఏళ్ళ తరబడి న్యాయవిచారణ ఓ కొలిక్కి రాకుండా జైళ్ళలో మగ్గుతున్న బాధిత పార్టీలకు న్యాయం చేకూరుస్తున్నాయి. దీనినే ప్రజా ప్రయోజకవాజ్యం (Public Interest Litigation) అంటారు. విశేష ప్రాచుర్యం పొందిన ఆసియాడ్ శ్రామికుల కేసు విషయంలో జస్టిస్ భగవతి దీని ప్రాధాన్యతను యిలా వివరించారు. "....న్యాయస్థానాల ద్వారాలు ఇప్పుడు ప్రప్రథమంగా నిరుపేద, నిమ్న వర్గాల వారికోసం తెరచుకుంటున్నాయి. (న్యాయస్థానాలు) స్థిరీకృత వ్యవస్థకు, యథాపూర్వస్థితికి కొమ్ముగాచేపద్ధతిని వదులుకోవాలి. కోర్టులు యీ దేశంలో పేదరికంలో క్లిష్టపరిస్థితిలో పెనుగులాడుతున్న ప్రజల న్యాయస్థానాలుగా మారవలసిన తరుణం ఆసన్నమైంది".

న్యాయ సంబంధ పరిష్కారం కోసం బాధిత వ్యక్తికి మాత్రమే దావా తెచ్చేందుకు అనుమతించే 'స్థాయీ నియమం' (The Locus Standi Doctrine) పేదవారు కోర్టు సహాయం కోరేందుకు ఎదురౌతున్న గడ్డు సమస్యలలో ఒకటి. పేదవారి తరపున ప్రజల నుండి ఏ వ్యక్తి అయినా ప్రాతినిధ్యపు దావాలు (Representative suits), వర్గచర్యలు (Class actions), ప్రజాప్రయోజన వ్యాజ్యం (PIL) దాఖలు చేసేందుకు అనుమతించే ఉద్దేశ్యంతో సుప్రీంకోర్టు నూతన న్యాయవ్యవస్థ క్రింద యీ స్థాయి నియమాన్ని సమూలంగా సడలించింది. అటువంటి కేసులలో క్రియయొక్క యదార్థ ప్రకృతితోనే కోర్టుకు సంబంధం వుంటుంది. న్యాయపరమైన విఘాతం వాటిల్లిందని గమనించినప్పుడు, అది ప్రక్రియాత్మక ఆవశ్యకతలను సైతం ప్రక్కకు పెట్టి న్యాయ వివాదాన్ని చేపట్టేందుకు లేఖలను, పోస్టుకార్డులను, చివరికి వార్తాపత్రికల సంపాదకీయాలను సైతం రిట్ పిటీషన్లుగా స్వీకరిస్తుంది. సహజంగానే యీ విధానంవల్ల భారతదేశంలోని విస్తృత వర్గాలకు చెందిన నిరుపేద, నిరక్షరాస్య ప్రజలకు న్యాయస్థానాలు అందుబాటులోకి వచ్చి, 'సామాజిక న్యాయవ్యవస్థ' (Social Justice State)ను నెలకొల్పేందుకు దారి సుగమమైంది. పి.ఐ.ఎల్. తో బాటుగా, భారతదేశంలో పేదలకు న్యాయ సహాయం (Legal Aid to the Poor) కల్పించే ఏర్పాట్లను సంస్థాగతం చేయడం కూడా ప్రశంసనీయమైన అంశం.

**మీ అవగాహనను పరీక్షించుకోండి - అభ్యాసం 6**

1. స్థాయీ నియమం (The Locus Standi Doctrine) అంటే ఏమిటి?

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

2. ప్రజా ప్రయోజన వ్యాజ్యం అంటే ఏమిటి?

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

......................................................................................................................

## 29.7 సారాంశం

పరిపాలనా వ్యవహారాలు న్యాయబద్ధంగా కొనసాగేట్లు చూస్తూ, పరిపాలనా సంబంధిత అత్యాచారాలను ఒక కంట కనిపెట్టి, పౌరహక్కులను పరిరక్షించడమే న్యాయపరమైన నియంత్రణ ముఖ్యోద్దేశం. భారతదేశం వంటి వర్ధమాన దేశాల పౌరులలోని విస్తృత వర్గాలకు ముఖ్యంగా దుర్బరవర్గాలకు సామాజిక న్యాయం వర్తించేట్లుగా కీలకమైన 'చురుకైన ( Pro active) పాత్రను న్యాయ నిర్ణయ వర్గం వహించాల్సి వుంది. రాజ్యాంగ తరహాపై ఆధారపడి న్యాయపరమైన నియంత్రణ స్వరూపాలు మారుతుంటాయి. పరిపాలనా సంబంధిత అత్యాచారాల బారినుండి వ్యక్తుల హక్కుల పరిరక్షణ విషయంలో న్యాయశాస్త్ర నియమం' పై చేయిగ వుండటాన్ని సర్వత్రా గుర్తించారు. న్యాయశాస్త్ర నియమం విధానంలో అనేక రకాలైన న్యాయ నియంత్రణ పద్ధతులున్నప్పటికీ, పరిపాలనా సంబంధిత అత్యాచారాలను వమ్ముచేయడానికి 'రిట్లు' అతి పటిష్టమైనవని గుర్తించారు. పరిపాలనపై న్యాయపరమైన నియంత్రణతో అనేక అవధులు వున్నాయన్న విషయం సువిదితమే. న్యాయపరమైన నియంత్రణ మరింత ప్రయోజనాత్మకంగా, పటిష్టవంతంగా చేసేందుకు ముఖ్యంగా మూడు విధాలైన వాంఛనీయమైన దోరణులు ప్రారంభమయ్యాయి. అవి: (అ) పరిపాలన ట్రిబ్యునళ్ళు నెలకొల్పడం



B R A O U

(అ) ప్రజాప్రయోజకవ్యాజ్యం (PIL), (ఇ) ప్రజలకు న్యాయ సహాయం కల్పనకుగాను (భారతదేశంలో) రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో న్యాయ సహాయక కేంద్రాలను (Legal Aid Clinics) కూడా నెలకొల్పి యీ ఏర్పాట్లను వ్యవస్థాగతం చేయడం.

## 29.8 మీ అవగాహనను పరీక్షించుకోండి-జవాబులు

**అభ్యాసం 1**

1. పౌరులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులకు పాలన చర్యల ద్వారా భంగం కలిగినట్లయితే వీరు న్యాయశాఖ ఆశ్రయాన్ని కోరుతారు.

**అభ్యాసం 2**

1. ఈ క్రింది విషయాల దృష్ట్యా పాలనలో న్యాయశాఖ జోక్యంకలుగజేసుకోంటుంది. అవి:
   (అ) ప్రభుత్వోద్యోగులు చట్టబద్ధ అధికారానికి లోబడనట్లయితే,
   (ఆ) శాసన గతమైన పొరపాట్లు చేస్తే,
   (ఇ) పాలనా పరమైన ప్రక్రియలలో పొరపాట్లు చేస్తే,
   (ఈ) అధికార దుర్వినియోగానికి పాలుపడినట్లయితే.

**అభ్యాసం 3**

1. ప్రతి వ్యక్తి ఆస్తి, అంతస్తులతో సంబంధం లేకుండా న్యాయస్థానాల న్యాయవిచారణ పరిధిలోకి వచ్చే సామాన్య న్యాయానికి కట్టుబడి ఉండాలని చెప్పేది సమన్యాయం.

**అభ్యాసం 4**

1. న్యాయసమీక్ష అంటే పాలనా పరిధికి సంబంధించి అది (పాలన) నిర్వహించే చర్యలన్ని చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఉన్నది లేనిది తెలుసుకోవడానికి పాలన పై న్యాయశాఖ చేయుపరిశీలనను న్యాయ సమీక్ష అంటారు.
2. ఒక వ్యక్తి చట్ట విరుద్ధంగా నిర్బంధించబడితే ఆ వ్యక్తిని న్యాయస్థానంలో శారీరకరంగా హాజిరుపరచాలని న్యాయస్థానం జారీచేసిన ఆదేశం.
3. జవాబు కోసం 29.4.5 చూడండి.
4. జవాబు కోసం 29.4.7 చూడండి.

**అభ్యాసం 5**

1. తగినంత హాని జరిగిన తరువాతే న్యాయశాఖ ప్రస్తావన వస్తుంది కాబట్టే న్యాయశాఖ చేయు నియంత్రణను శవపరీక్షగా పోల్చారు.
2. న్యాయశాఖ నియంత్రణ పటిష్టంగా ఉండాలంటే :
   (అ) పెండింగ్ కేసులను త్వరత్వరగా పరిష్కరించాలి,
   (ఆ) ఆశ్రితులకు సత్వర న్యాయం జరగాలి,
   (ఇ) పెండింగ్ కేసుల పరిష్కార సంవత్సరం వంటివి పాటించాలి,
   (ఈ) పాలనా ట్రిబ్యునళ్ళను ఎక్కువగా స్థాపించాలి.



BRAOU

అభ్యాసం 6

1. జవాబు కోసం 29.6 చూడండి.
2. జవాబు కోసం 29.6 చూడండి.

## 29.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో సమాధానం రాయండి.

1. పరిపాలనపై న్యాయశాఖ నియంత్రణ పరిధిని పరిశీలింపుము.
2. పరిపాలనపై న్యాయ నియంత్రణ పద్ధతులను, వాటి ప్రాధాన్యతను వివరించుము.
3. పరిపాలనపై న్యాయ నియంత్రణ అంటే ఏమిటి.
4. పరిపాలనపై న్యాయ నియంత్రణకున్న పరిమితులను వివరించండి.

II. కింది వాటికి 15 పంక్తులలో సమాధానం రాయండి.

1. న్యాయ సమీక్ష అంటే ఏమిటి?
2. మాండమాస్ (పరమాదేశ అధిలేక) ఉద్దేశం ఏమిటి?
3. ప్రజా ప్రయోజన వ్యాజ్యం ప్రాధాన్యత ఎట్టిది?
4. ఉత్ప్రేక్షణ అధిలేక అంటే ఏమిటి?

## 29.10 సంప్రదింపు గ్రంథాలు


1. R.B. Jain : Contemporary Issues in Indian Administration.
2. Avasthi & Maheswari : Public Administration.


రచయిత: పి. కృష్ణమూర్తి

B R A O U

# డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

## బి.ఏ. రెండవ సంవత్సరం

## అధ్యయన విషయం : ప్రభుత్వ పాలనా శాస్త్రం

## కోర్సు - 1 : ప్రభుత్వ పాలనా శాస్త్రం - ప్రాథమికాంశాలు

### ఖండం : 1 పరిచయం

భాగం : 1 ప్రభుత్వ పాలనా శాస్త్రం - అర్థం, పరిధి
భాగం : 2 ప్రభుత్వ పాలనా శాస్త్రం ఇతర సామాజిక శాస్త్రాలతో సంబంధం
భాగం : 3 అభివృద్ధి చెందుతున్న సమాజాలలో ప్రభుత్వపాలన ప్రాధన్యత

### ఖండం : 2 ప్రభుత్వ పాలనాశాస్త్రం - వివిధ దృక్పథాలు

భాగం : 4 సాంప్రదాయిక దృక్పథం
భాగం : 5 మానవ సంబంధాల దృక్పథం
భాగం : 6 ప్రవర్తనా దృక్పథం
భాగం : 7 ఆవరణ దృక్పథం
భాగం : 8 తులనాత్మక దృక్పథం
భాగం : 9 ప్రగతి దృక్పథం
భాగం : 10 సామాజిక మానసిక దృక్పథం

### ఖండం : 3 ప్రభుత్వ వ్యవస్థీకరణ సూత్రాలు

భాగం : 11 పని విభజన
భాగం : 12 సమన్వయం
భాగం : 13 క్రమానుగత శ్రేణి
భాగం : 14 ఆజ్ఞా ఏకత్వం
భాగం : 15 నియంత్రణావధి
భాగం : 16 లైన్, స్టాఫ్ ఏజెన్సీలు
భాగం : 17 కేంద్రీకరణ, వికేంద్రీకరణ
భాగం : 18 నాయకత్వం
భాగం : 19 ప్రసారాలు
భాగం : 20 పర్యవేక్షణ
భాగం : 21 ప్రజాసంబంధాలు
భాగం : 22 ప్రణాళికీకరణ

BRAOU

## ఖండం : 4 ఉద్యోగిస్వామ్యం : కార్ల్ మార్క్స్ భావాలు

భాగం : 23 ఉద్యోగిస్వామ్యం - మాక్స్ వెబర్ భావాలు

భాగం : 24 ఉద్యోగిస్వామ్యం - కార్ల్ మార్క్స్ భావాలు

భాగం : 25 ఉద్యోగిస్వామ్యం - సామాజిక మార్పు

## ఖండం : 5 ప్రభుత్వ జవాబుదారీతనం

భాగం : 26 పాలన - ప్రభుత్వవిధానం

భాగం : 27 పరిపాలనపై పౌరనియంత్రణ

భాగం : 28 పరిపాలనపై శాసనశాఖ నియంత్రణ

భాగం : 29 పరిపాలనపై న్యాయశాఖ నియంత్రణ

BRAOU

# డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

## బి. ఎ. రెండవ సంవత్సరం

## ప్రభుత్వ పాలనా శాస్త్రం - కోర్సు 1

## ప్రభుత్వపాలనా శాస్త్రం - ప్రాథమికాంశాలు

## మాదిరి పరీక్షా పత్రం

సమయం: 3 గంటలు | గరిష్ఠ మార్కులు:100

### సెక్షన్ - ఎ

4 X 15 = 60

సూచన : క్రింది వానిలో ఏ నాల్గింటికైన 30 పంక్తులలో జవాబు వ్రాయండి.

1. ప్రభుత్వపాలనా శాస్త్ర అర్థాన్ని, పరిధిని వివరించండి.
2. సాంప్రదాయ దృక్పథం ప్రాముఖ్యతను వివరించండి.
3. 'X' 'Y' సిద్ధాంతాల మధ్యఉన్న మౌలిక భేదాలను గుర్తించండి.
4. ఉద్యోగి స్వామ్యంపై మార్క్స్ భావాలను విశ్లేషించండి.
5. నాయకత్వ భావనను నిర్వచించి, మంచి నాయకత్వ లక్షణాలను వివరించండి.
6. పాలనను శాసన నిర్మాణశాఖ ఎంతవరకు సమర్థవంతంగా నియంత్రిస్తుందో తెలుపండి.
7. ప్రభుత్వపాలనాశాస్త్ర పరిణామంలోని నూతన ధోరణులను వివరించండి.
8. ప్రగతి పాలనపై ఒక వ్యాసం వ్రాయండి.

### సెక్షన్ - బి

5 X 8 = 40

సూచన : ఈ క్రిందివానిలో ఏవైన ఐదింటికి 15 పంక్తులలో సమాధానం వ్రాయుము.

9. ఆవరణ దృక్పథమనగానేమిటి?
10. రాజకీయశాస్త్రం - పాలనాశాస్త్రం మధ్యగల సంబంధాన్ని పరిశీలింపుము.
11. నియంత్రణావధిపై ఒక లఘుటీక వ్రాయుము.
12. ప్రవర్తనా దృక్పథం గురించి తెలుపుము.
13. పని విభజనవల్ల కలిగే ప్రయోజనాలేమిటి?
14. స్టాఫ్ ఏజన్సీల రకాలను వివరింపుము?
15. సమన్వయం ప్రాముఖ్యతను గురించి వివరింపుము?
16. ప్రభుత్వపాలనాశాస్త్రం, అర్థశాస్త్రం మధ్యగల సంబంధాన్ని వివరింపుము?
17. మానవ సంబంధ దృక్పథమనగానేమి?
18. పాలనలో పౌరసంబంధాల పాత్రను వివరింపుము?

BRAOU

BRAOU

# డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

## బి. ఏ. రెండవ సంవత్సరం

## ప్రభుత్వపాలనా శాస్త్రం

## కోర్సు - 1 : ప్రభుత్వపాలనాశాస్త్రం - ప్రాథమికాంశాలు

### అభ్యాసం - 1

సూచన :

1. ప్రశ్నలకు జవాబులు రాసేటప్పుడు పుస్తకాలను చూసి రాయకూడదు.
2. జవాబులు సాధ్యమైనంతవరకు మీ స్వంత పదాలలోనే రాయాలి.
3. మీరు రాసే జవాబు సరియైనదేనని నిరూపించుకొనుటకు తగిన ఆధారాల కోసం మీరు సంప్రదించిన గ్రంథాలను పేర్కొనండి.
4. అభ్యాసాలు రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
5. మీరు రాసిన జవాబులు మూల్యాంకణం చేయడానికి మీరు ఉపయోగించే పుటల (పేజీలు) కు ఒక ప్రక్కన పరీక్షకుడి వ్యాఖ్యానం కోసం తగినంత స్థలం (Margin) వదలండి.
6. మీరు ఈ అభ్యాసం రాయడానికి రెండు గంటలకంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

BRAOU

### భాగం - ఏ

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయుండి**

1. ప్రభుత్వపాలన అర్థాన్ని, పరిధిని స్వభావాన్ని వివరించండి.
2. ప్రభుత్వపాలనా శాస్త్రానికి, రాజనీతి శాస్త్రానితో గల సంబంధం ఎట్టిదో చర్చించండి.
3. సాంప్రదాయిక దృక్పధాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.

### భాగం - బి

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయుండి**

1. పారదర్శనిక సమాజ లక్షణాలను తెలపండి.
2. తులనాత్మక ప్రభుత్వ పాలనపైగల విమర్శను వివరించండి.
3. హాథార్న్ ప్రయోగాల అధ్యయన ఫలితాలు ఎట్టివి.

ఇక్కడ కత్తిరించాలి

BRAOU

# ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

## బి. ఏ. రెండవ సంవత్సరం

## ప్రభుత్వపాలనా శాస్త్రం

## కోర్సు - 1 : ప్రభుత్వపాలనాశాస్త్రం - ప్రాథమికాంశాలు

### అభ్యాసం - 2

సూచన :

1. ప్రశ్నలకు జవాబులు రాసేటప్పుడు పుస్తకాలను చూసి రాయకూడదు.
2. జవాబులు సాధ్యమైనంతవరకు మీ స్వంత పదాలలోనే రాయాలి.
3. మీరు రాసే జవాబు సరియైనదేనని నిరూపించుకొనుటకు తగిన ఆధారాల కోసం మీరు సంప్రదించిన గ్రంథాలను పేర్కొనండి.
4. అభ్యాసాలు రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
5. మీరు రాసిన జవాబులు మూల్యాంకణం చేయడానికి మీరు ఉపయోగించే పుటల (పేజీలు) కు ఒక ప్రక్కన పరీక్షకుడి వ్యాఖ్యానం కోసం తగినంత స్థలం(Margin) వదలండి.
6. మీరు ఈ అభ్యాసం రాయడానికి రెండు గంటలకంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

### భాగం - ఏ

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. 'ఎక్స్', 'వై' సిద్ధాంతాల మధ్యగల భేదం ఎట్టిది.
2. కేంద్రీకరణ, వికేంద్రీకరణలను నిశ్చయించే కారకాలను వివరించండి.
3. వ్యవస్థీకరణ నియమాలను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

### భాగం - బి

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. అనాసక్త పరిధి అంటే ఏమిటో వివరించండి
2. సమన్వయ శిల్ప పద్ధతులను వివరించండి
3. పని విభజనకు గల కారణాలను వివరించండి.

ఇక్కడ కత్తిరించవలెను

BRAOU

BRAOU

# అంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

## బి. ఏ. రెండవ సంవత్సరం

## ప్రభుత్వపాలనా శాస్త్రం

## కోర్సు - 1 : ప్రభుత్వపాలనాశాస్త్రం - ప్రాథమికాంశాలు

అభ్యాసం - 3

సూచన :

1. ప్రశ్నలకు జవాబులు రాసేటప్పుడు పుస్తకాలను చూసి రాయకూడదు.
2. జవాబులు సాధ్యమైనంతవరకు మీ స్వంత పదాలలోనే రాయాలి.
3. మీరు రాసే జవాబు సరియైనదేనని నిరూపించుకొనుటకు తగిన ఆధారాల కోసం మీరు సంప్రదించిన గ్రంథాలను పేర్కొనండి.
4. అభ్యాసాలు రాయడానికి మీ స్వంత కాగితాలను వాడండి.
5. మీరు రాసిన జవాబులు మూల్యాంకణం చేయడానికి మీరు ఉపయోగించే పుటల (పేజీలు) కు ఒక ప్రక్కన పరీక్షకుడి వ్యాఖ్యానం కోసం తగినంత స్థలం (Margin) వదలండి.
6. మీరు ఈ అభ్యాసం రాయడానికి రెండు గంటలకంటే ఎక్కువ సమయం తీసుకోరాదు.

BRAOU

భాగం - ఏ

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి**

1. వెబర్ ఉద్యోగిస్వామ్య లక్షణాలను చర్చించండి.
2. పాలనపై శాసన నిర్మాణశాఖ చేయు నియంత్రణ పద్ధతులను వివరించండి.
3. సామాజిక మార్పు సాధనలో ఉద్యోగిస్వామ్యం నిర్వహించు పాత్రను పరిశీలించండి.

భాగం - బి

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి**

1. సమర్థవంతమైన ప్రసారాలలో గల అడ్డంకులను వివరించండి
2. ప్రజాప్రయోజన వ్యాజం అంటే ఏమిటి.
3. ప్రచారం(Publicity), ప్రాపగాండకు మద్యగల భేదం ఎట్టిది.

BRAOU